

# సహజమార్గ ఆధ్యాత్మిక విజ్ఞాన జన్మస్థలం

# సహజమార్గ ఆధ్యాత్మిక విజ్ఞాన సర్వస్వం

## మొదటి భాగం


## "విశిష్ట మూర్తిమత్వము"




లాలాజీ మహారాజ్ బాబూజీ మహారాజ్‌లో విలీనమయ్యారు

లాలాజీ మహారాజ్: " నీ మరణం ఇప్పటికే సంభవించినప్పటికీ, భౌతిక ప్రపంచంలో నీ ఏకైక భౌతిక శరీరం ఇప్పటికీ ఉంది"

# సమర్థ సత్ గురు
# లాలాజీ మహారాజ్



# బాబూజీ మహారాజ్



సహజమార్గ అభ్యసి సహచరులు అందరికి బాబూజీ గారి వచ్చే పుట్టిన రోజు సందర్భంగా మీ అందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు.

సోదర సోదరి అభ్యసిలకు, బాబూజీ గారు జన్మించి 125 సంవత్సరం వస్తున్న సందర్భంగా, (ఈ నెల 30 తారీఖు), బాబూజీ గారు వారి గురువు లాలాజీ గారు భోధించిన విషయముల నుంచి అనుభవపూర్వకంగ గ్రహించి ఆచరణలో పెట్టినవి, వారి ఉపన్యాసాలు నుంచి, ప్రశ్నలు సమాధానము నుంచి, అభ్యసిలకు ఆయన వ్రాసిన ప్రత్యుత్తరముల నుండి, 1960 మరియు 1967 ప్రిసప్టరు గైడ్ నుంచి, ఆయన జీవితం చరిత్ర (డైరీలు) నాల్గు భాగముల నుంచి, గ్రహించి ఆంగ్ల భాష అక్షరమాల క్రమంలో కూర్చి ఇక్కడ మీకు అందిస్తున్నాను, ఈ గ్రంథము ఇప్పటికే సహజమార్గ అభ్యాసము చేస్తున్న అభ్యసిలకు, ఇతరులకు సహజమార్గ పద్ధతి చెప్పుటకు, ఉపయోగిస్తారు అని తలుస్తాను.

ఆయన తరువాత ఆయన భోధనల నుంచి గ్రంథముల నుంచి గ్రహించి సంస్థలు స్థాపించి వాటిని ప్రచురించి వారి వారి సంస్థలకు సొమ్ము చేసుకుని అనుభవిస్తున్నారు ఇది ఎంత మాత్రము సరైన విధానము కాదు, మరి కొందరు ఇంకొక అడుగు ముందుకు వేసి ఆయన విధానానికి పేరు మార్పు చేసి వాడుకలోకి తీసుకుని వచ్చి వారి విధానాలుగా చెప్పుకుంటున్నారు. బాబూజీ గారి పుట్టిన రోజు వేడుకలు ఆయనను పిలిచి సత్కరించి ఇతర సొదర సోదరి అభ్యసిలను పిలిచి చేసేవారు, బాబూజీ గారు ఎప్పుడూ తన పుట్టిన రోజు జరుపుకుంటున్నను రమ్మని పిలవలేదు, సంస్థ సొమ్ము ఆయన సరదాలకు కులాసాలకు ఖర్చు చేయలేదు.

ప్రపంచంలో ఉన్న సహజమార్గ అభ్యసిలందురు వారి వారి స్థలములో గురువు గారి పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటారు అని తలుస్తాను.

దశరధుని 72 తరాలు ముందర ఒకానొక మహర్షిచేనది ప్రవేశ పెట్టబడినది. ఆ ఆధ్యాత్మిక యోగా శాస్త్ర విధానం మళ్ళీ లాలాజీ గారు ఆధ్యాత్మిక జిజ్ఞాసులు అందరికి అందుబాటులోకి తెచ్చినారు.లాలాజీ బోధించి ఆచరణలో పెట్టినది బాబూజీ గారు వివరించి ప్రపంచ మంతా విస్తృత పరిచిన ఈ విధానాన్ని 100 సంవత్సరాలు అవకుండానే కనుమరుగు చేస్తున్నారు, సహజమార్గ అభ్యసిలగా మనం బాబూజీ గారు అందుబాటులోకి తెచ్చిన సహజమార్గ విధానాన్ని ముందుకు తీసుకుని వెళ్ళడమే మనం మన గురువు బాబూజీ గారికి ఇచ్చే జన్మదిన కానుక.

పూజ్య ఆధ్యాత్మిక గురువు దేవులు  బాబూజీ మహరాజ్ గారు అందించిన, నాచే ఆచరింప చేసిన సహజమార్గ ఆధ్యాత్మిక సాధన విధానానంలో   ఏవిధమైన మార్పూ లేకుండా ఈ తరం వారికి, రాబోవు తరాలు వారికి అందించడం వారి ఆజ్ఞలు మేరకు  ఆయన శిష్యునిగా నా బాధ్యత.

ఇట్లు మీ
సహజమార్గ అభ్యసి.
24-04-2023

## ప్రార్థన

ఓ, నాథా! నీవే మానవజీవనమునకు లక్ష్యము.
మా కోరికలు ఆత్మోన్నతికి ప్రతి బంధకములై యున్నవి.
నీవే మా ఏకైక స్వామిని- ఇష్టదైవమవు
నీ సహాయము లేనిదే నిన్ను పొందుట అసంభవము.

## దశ నియమములు

1.ప్రొద్దు పొడవక ముందే నిద్రలెమ్ము. నిర్ణీత సమయమున సూర్యోదయమునకు ముందయినచో మంచిది - ఒకే ఆసనమున కూర్చొనిప్రార్థన, పూజాదికములను కావింపుము. మానసిక శారీరక పారిశుధ్ధ్యమును ప్రత్యేకముగా పాటింపుము.

2.ప్రేమ, భక్తి పూర్వకమైన హృదయముతో ఆధ్యాత్మికోన్నతి కొరకు ప్రార్థన జరిపి, పూజ నారంభింపుము.

3.భగవంతునితో సంపూర్ణ ఐక్యము పొందుటయే నీ గమ్యముగా నిర్ణయించుకొనుము. దానిని సాధించునంత వరకు విశ్రమింపకుము.

4.ప్రకృతితో సారూప్యము పొందుటకు నిష్కపటముగాను, నిరాడంబరముగాను ఉండుము.

5. సత్యసంధత కలిగి యుండుము. దుఃఖములను దివ్యమైన దీవెనలుగా భావించి, అవినీ మేలు కొరకే కలుగుచున్నవని కృతజ్ఞతా భావముతో నుండుము.

6. అందరిని సోదరులుగా భావించి, అట్లే వారి నాదరింపుము.

7. ఇతరులు కీడు చేసినచో ప్రతీకారబుద్ధి పూనకుము. దానిని దివ్య బహూకృతిగా కృతజ్ఞతతో స్వీకరింపుము .
8. ఋజువర్తన తోడను, భక్తి భావముతోడను ఆర్జించిన దానితో తృప్తి చెంది, నిరంతర దివ్య భావములతో దాని నారగింపుము.

9.ఇతరులతో భక్తి ప్రేమ భావముల మొలకెత్తించునట్లుగా నీ జీవనమును మలచుకొనుము.

10. పడుకుకొనబోవు సమయమున, దైవసాన్నిధ్య భావనతో, నీ వొనర్చిన తప్పుల గూర్చి పరితప్తుడవుకమ్ము. వాటిని మరి చేయనని వినమ్ర భావముతో భగవంతుని క్షమాపణ కోరుము.

## అభ్యాసీల సాధనకు సంబంధమైన సాధారణ సూచనలు

1. సాధకుడు మహోన్నత స్థితికై అభిలషించవలెను. శాంతి మరియు యితరములైనవి అప్రధానమైనవి.

2. అభ్యాసము క్రమబద్ధముగా నుండవలెను. ధ్యానములో శ్రద్ధ కలిగిన సగము పని పూర్తియినట్లే.

3. పూజ పూర్తి చేసిన పిదప సాధకుడు తన స్థితిపై మననము చేసుకొనవలెను. ఇది సాధకుని సునిశితత్వము వృద్ధిచెందుటకు సహాయపడును.

4. ధ్యానసమయములో లేదా యితర సమయములలో వచ్చు ఆలోచనలగురించి కలవరపడరాదు. అవి పోవుటకే పైకి వచ్చును. పూర్తిగా ఆలోచన రహితముగా నుండుట అసంభవము.

5. శాశ్వత సత్యప్రాప్తి కోసమై తపనను పెంపొందించుకొనవలెను.

6. అభ్యాసీలు వివేకముతో శిక్షకులు మంచి విషయములను లేదా చేతలను అనుకరించవలెను.

7. కోపము దైవ ప్రసాదితమైనది కావున పూర్తిగా నిర్మూలించుట సాధ్యము కాదు. దానిని సరిగా ఉపయోగించుకొనవలెను. దురాశ మనము సృష్టించుకొనినది. దానిని పూర్తిగా నిర్మూలించవలెను.

8.ఆధ్యాత్మికతకుకూడా దురాశ వుండరాదు. కొంతమంది అభ్యాసులకు వ్యక్తిగత ప్రాణాహుతి ప్రసారములను తీసుకొనుటలో దురాశకలిగి వుండుట కనబడుచున్నది.

9. మార్పు రెండు విధములుగా తీసుకొని రావచ్చును. మొదటిది. దానిని కోరుకొనినపుడు, రెండవది బలవంతముగా. కాని రెండవదానిలో స్థిరత్వముండదు. అందువలన ప్రతిసాధకుడు తన మార్పు తీవ్రతపనతో కోరుకొనవలెను.

10. అభ్యాసీ తన కార్యస్వాతంత్ర్యతను అదుపులో నుంచుకొనవలెను. దశాదేశములు దీనికొరకే వుద్దేశింపబడినవి.

11.దినచర్యకు సంబంధించిన చిన్నవిషయములు, అలవాట్లు మొదలైనవి అభ్యాసీ అదుపులో నుండవలెను. లేకపోయినచో, పెద్ద విషములపై అదుపును వారు యేవిధముగా ఆశించగలరు.

12. నిర్మలమైన జీవితమునకు ప్రాధాన్యమీయవలెను. అన్ని వ్యవహారములలో సమత్వమును కలిగియుండవలెను. నిర్మలత మరియు సమత్వము వ్యక్తి యొక్క నడవడికను తెలుపును.

13. మంచి చెడుల నడుమ భేదమును గుర్తించవలెను. భేదభావన లేకుండుట నిమ్నమైన వ్యక్తి యొక్క నడవడికను సూచించును.

14. పరిపూర్ణమైన సమత్వము సమత్వము పొందుట సాధ్యముకాదు. ఎందుచేతననగా పరిపూర్ణమైన సమత్వము మరణమును కలిగించును. కాని దాదాపు సమస్థితిని పొందిన వ్యక్తి దాని చెంతకు చేరగలడు.

15. ఒకదానిని యిష్టపడుట అహంకారము. అందువలన యిష్టము, అయిష్టతలకు అతీతముగా వ్యక్తి యెదగవలెను.

<u>ఆధ్యాత్మిక దీక్ష</u>

శిష్యునికి దీక్ష నొసంగుట సర్వశక్తిమంతుడగు భగవంతునితో అనుసంధానమేర్పడుటను సూచించును.

<u>ఆధ్యాత్మిక శిక్షణ ఉద్దేశ్యము:</u>

సాధ్యమైనంతవరకు దైవ గుణములను మానవుడు తనలో సమ్మిళితము గావించుకొనుట ఆరంభించుటే శిక్షణ యొక్క ప్రధానోద్దేశము.

<u>శిక్షణ ఫలితములు</u>

అంతర్గత శాంతి, మానసిక నిశ్చలత, నిరాడంబరత, తేలికతనము అనునవి సాధనల సహజ ఫలితముగా సమకూరకున్నచో నీవు తప్పుదారియందు పయనించుచున్నావనియు, నీవు పొందెడి శిక్షణ లోప భూయిష్టమనియు నిశ్చయముగా గ్రహింపవచ్చును.

# శ్రీ రామచంద్రజీ మహారాజ్

శ్రీ రామచంద్రజీ మహారాజ్ ఆదివారము, బైశాఖ బడీ పంచమినాడు, విక్రమ నామ సంవత్సరము 1856 (శక సంవత్సరము 1821) 30 ఏప్రిల్ 1899న భారతకాలమానము ప్రకారము ఉదయము 7 గంటల 26 నిమిషములకు భారతదేశములోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రములోని షాజహాన్పూర్లో జన్మించిరి. బాల్యమునుండియు వారి చేతలలోను, నడవడిలోను ప్రత్యేకమైన లక్షణములు గోచరించెడివి. ఆయన సమత్వస్థితిలో నుండెడి వారు. ఆయన చిన్నతనము నుండి ఆహారముపై యిచ్ఛ, కోరికలు చూపెడివారు కారు. ఎవ్వరైన ప్రేమతో సమర్పించినపుడు మాత్రమే ఆహారము తీసుకొనెడివారు. ఆయన ఆయన 2 లేక 3 నెలల పిల్లవానిగా నున్నప్పుడు వారిని చేటలో పరుండబెట్టిరి. కొన్ని సంవత్సరముల పిదప వారి ధ్యానములో ఈ దృశ్యము ఆయన దృష్టికి వచ్చెను. వారు యిది బాల్యములోని ముద్రయని తలచి వారి తల్లిగారిని దీనిని గూర్చి అడగగా ఆమె ఈ విషయము నిర్ధారణ చేసినది. ఈ విధముగా పలుమార్లు చేసినట్లు చెప్పెను. పుట్టినప్పటి నుండి మనసుపై పడిన ముద్రలకు కడు సున్నితముగా స్పందిచుటలోను, సంకల్పబలము స్వాభావికముగా కడు సున్నితమైన వారు.

శ్రీ రామచంద్ర తన 6వ సంవత్సరము నుండి ఒక గురువు వద్ద విద్యాభ్యాసము మొదలిడిరి. కాని దురదృష్టవశాత్తు వారికి సన్నిపాత జ్వరము వచ్చుట వలన వారి విద్యాభ్యాసము ఒక సంవత్సరకాలము నిలిపివేయవలసి వచ్చెను. ఆయన ఆనారోగ్యముచే ఆయన అప్పటివరకు నేర్చుకొన్నది మరిచిపోవునట్లు చేసెను. బహుశా వారు ఇతరములైన విషయములు తెలుసుకొనవలెను కాబట్టి భగవంతుడు వారి మనస్సును శుద్ధమైన స్థితిలో వుంచవలెనని ఉద్దేశించెను. అది ఎటువంటి ముద్రలు లేని మనస్సు. ఆయన విద్యాభ్యాసము పాఠశాలలో కొనసాగెను. వారు గణితములో వెనుకబడి వుండుటవలన వారి విద్యాభ్యాసము సరిగ సాగలేదు. ఒక మారు ఉపాధ్యాయుడు యింటిలో చేయమని చెప్పిన గణిత పాఠములు చేయలేదు. దీనికి కారణము చూపుటకై వారు తమ చేతులను కందిరీగ తుట్టెలో తుట్టెలో పెట్టిరి. ఉపాధ్యాయుని నుండి పొందు శిక్ష బదులు ఈ శిక్షనే వారు ఎంచుకొనిరి. తరువాత వారు ఎంచుకొనిన దానికి బాధపడిరి. ఒక కోణము నుండి పరిహాస్యాస్పదమైన కథ. కాని యిది వారి పసితనములోని అమాయకత్వమునకు నిదర్శనము.

తండ్రిగారు కొనియిచ్చిన గుఱ్ఱముపై స్వారీని నేర్చుకొని దాని మీదనే పాఠశాలకు పోవుచుండెడివారు. ఆయన దీనిలో కడునైపుణ్యము కలిగి వుండి గుఱ్ఱపురౌతు లేకుండా స్వయముగా వారే దానిపై స్వారీ చేసెడివారు. ఆయన మంచి హాకీ ఆటగాడు. వారి తరగతి హాకీ జట్టుకు ఆయన నాయకునిగా

వుండెడివారు. కాని వారి ప్రధానోపాధ్యాయులు విశ్రాంతి సమయములో ఈ ఆటకు కావలసిన పరికములు యివ్వని కారణమున వారి సున్నిత స్వభావము ఈ ఆటను వదిలివేయునట్లుగా చేసెను.

వారి ప్రార్థనాపూర్వకమైన మనస్సు గురువు కొరకు అన్వేషించసాగెను. దీనివలన వారి పసితనమునుండిగల సున్నిత స్వభావము అపరిమితముగా పెరిగినది. ఆయన బట్టల వాసనను బట్టి అవి తనవో లేక ఇతరులవో తెలుసుకొనెడివారు. అటులనే స్వేదము వాసనను బట్టి వ్యక్తుల గుణములను గ్రహించెడివారు. మనస్సులో భగవంతునికై తపన కొనసాగుతుండెడిది.

పాఠశాలలో చదువుకునే రోజులలోనే శ్రీ రామచంద్రజీ ఆధ్యాత్మికతపై కుతూహలమును వృద్ధి చేసుకొనిరి. వారి ఉపాధ్యాయులు కూడ దీనికి దోహదము చేసిరి. ఆయన ఆధ్యాత్మిక విషయములపై వ్యాసములు వ్రాసెడివారు. "మనస్సు శక్తి" అను విషయము వారికి అత్యంత ప్రీతిపాత్రమైనది. ఒక స్కూలు విద్యార్థి బి.ఏ. డిగ్రీ వారికి బోధించు విషయాలను గూర్చి వ్రాయు వ్యాసములు, వారి ఆంగ్లోపాధ్యాయుని కడు ఆశ్చర్య చకితులను చేసినది.

వారి వివాహము 1918లో వారి 19 వ సంవత్సరములో శ్రీ కృష్ణుని జన్మస్థలమైన మధుర నందు జరిగెను. ఆయన భార్య శ్రీమతి భగవతి, దుందుడుకు స్వభావము కలది. వీరిది కూడ దుందుడుకు స్వభావమైనను, ప్రతిదీ ఆ భగవంతుని వరమేనని భావించెడు వీరు ఆమెపై కోపమును తగ్గించుకొని, ఆమె సాంగత్యములో ఓరిమిని అలవరుచుకొనిరి. ఇది వారి ఆధ్యాత్మిక జీవితములో కడు ఉపరించెను.

1922వ సంవత్సరమున ఫతేఘర్ నివాసి సమర్థగురు మహాత్మరామచంద్రజీ గురించి వీరికి తెలిసెను. చిన్నతనమునుండి గురువుకోసము అంతర్గతముగా వారిలోని తపన, గురువు లభించువరకు వేచి చూడవలెనను వారి వుద్దేశ్యము వారిని ఉత్సాహపరిచి, ఫతేఘర్ వెళ్లి ఆ మహాత్ముని కలుసుకొనవలెనను కోరిక వారిలో కలిగినది. వారు శుభకరదినమైన జూన్ 3వ తేది 1922వ సంవత్సరమున వారి గురువు యొక్క పాదముల వద్దకు చేరిరి. వారి ఆదేశానుసారము ధ్యానము చేయ మొదలిడిరి. వారి గురువు ప్రాణాహుతి ప్రభావమువలన, వారి స్థితి ఎదిగి వారికి బయట వాతావరణముకంటె భిన్నముగానున్న వాతావరణములోనికి వెడలిన భావము కలిగెను. ఈ భావన కొన్ని దినములు కొనసాగినట్లు వారు చెప్పిరి. ఈ ధ్యానము వలన, వారికి సరియైన గురువు లభించెనను నమ్మకము కలిగి వారిని పూర్తిగా స్వీకరించిరి. వారి రాజయోగములో, కాంతిలేని దివ్యజ్యోతిపై ధ్యానము చేయమని చెప్పినను, ఆయన వారి గురువు ఆకృతిపై ధ్యానము చేయుట

మొదలిడిరి. ఇది ఎందువలననగా, వారు వారి గురువును పూర్తిగా స్వీకరించిరి. ఎట్టి పరిస్థితులలోను వారినుండి ఆధ్యాత్మికత తప్ప వేరేమి ఆకాంక్షించలేదు. వారి చిత్తశక్తి కడు బలమైనది, వారి సూక్ష్మతత్వము చాలా సరళమైనది. ఈ బంధము చాల బలీయమై, జీవితాంతము ప్రేమ, భక్తి అంకిత భావములతో కొనసాగినది.

వారి గురువు నుంచి తిరిగి వచ్చిన తరువాత ధ్యానము సాధనచేయుట కొనసాగించిరి. ఇది వారి స్కూలు ఫైనల్ పరీక్ష మెట్రిక్యులేషన్ పరీక్షలకు అడ్డము కాలేదు ఈ పరీక్షలలో కృతార్థులైన తరువాత 12 జనవరి 1925వ సంవత్సరములో షాజహాన్పూర్ జడ్జికోర్టులో ఉద్యోగములో చేరిరి. వారి పదవీకాలములో సహచరులతో వీరి ప్రవర్తన ఉత్తమమై వుండెడిది. వారి చిన్నతనము నుండి వారి తల్లిగారి వద్ద నేర్చుకొనిన నీతి, నిజాయితీలు వారి నడవడిక లక్షణములుగా నుండి అవియే జీవితాంతము కొనసాగినవి. ధూమపానమునకు అలవాటుపడిరి. వారి తండ్రిగారు గద్దించినను వీరు మారలేదు. వారి తండ్రిగారే మరి నికోటిన్ హానిచేయకుండ వుండుటకు, ఒక హుక్కాను కొనియిచ్చిరి.

వారి ధ్యానసాధన వారి గురువుగారి ఆధీనములో సాగుచుండెడిది, ఒక స్థితిని దాటి మరియొక స్థితికి వారు ప్రవేశించుచుండిరి. ఎల్లప్పుడు పవిత్రభావము కలిగియుండవలసిన ఆవశ్యకతను వారు గుర్తించిరి. ఎవ్వరైనను వారి ఆధ్యాత్మిక స్థితి తెలుసుకొనవలెనన్న వారికి వచ్చు స్వప్నముల ద్వారా తెలుసుకొనవచ్చునని వారు కనుగొనిరి. ఎవ్వరైన ఆధ్యాత్మికముగ ఉన్నతస్థితిలో నున్న వారికి మంచి స్వప్నములు వచ్చును. వారి అనుయాయులకు వారు తరువాత బోధించిన నిర్మలీకరణ పద్ధతి, వారి హృదయములను శుద్ధి చేసుకొనుటలో కడుతోడ్పడినది. ఆలోచన, కంఠ చక్రముతో కలిసినపుడు కలలు వచ్చునని వారు తెలుసుకొనిరి. ఒక వ్యక్తి సాధన ద్వారా కంఠ చక్రములోనికి వెళ్లినచో మేలుకొనిన స్థితిలో కూడ కలలను కనవచ్చునని ఆయన తెలుసుకొనిరి. వారి "శ్రీరామచంద్ర రాజయోగ ప్రభావము" అను పుస్తకములో వర్ణించిన చందమున ఒక వ్యక్తి హృదయస్థానములో స్థిరపడిన, అవదూతల దర్శనము సామాన్యమైన విషయమని చెప్పినారు. కాని వారి విధానములో ఈ స్థితిలోనికి ఎవ్వరిని ప్రవేశించకుండా జాగురూకత వహించిరి. లేనిచో వారు ఆ స్థితిలోనే చిక్కుకొనెదరు. హృదయస్థానములో యాత్ర ముగించిన తదుపరి, గృహస్థుల మరియు విరక్తుల స్వప్నములు, ఆభ్యాసులను కడుక సూక్ష్మమైన స్థితులను కలుగచేయను.

15వ తేది ఆగష్టునెల 1931వ సంవత్సరములో అంతర్గతముగాను, బాహ్యముగాను కూడా శక్తి ప్రవహించుచున్నట్లు వారు కనుగొనిరి. వారి

అంతర్గత వాణి దీనిని ధృవపరిచి యిది వారి గురువుగారి అనుగ్రహమని తెలియపరిచెను. 14వ తేదీ ఆగష్టు 1931వ సంవత్సరములో వారి గురువుగారు మహాసమాధిని పొందిరి. ఇది గొప్పశక్తిగ మహాయోగులు వారి శక్తిని మరియొకరికి అధీనము చేయుటకు సాధారణముగా ఆవలంభించు మార్గము. నిజానికిది వారి గురువు వారిలో ఐక్యమగుటకు ప్రారంభము.

12వ తేదీ అక్టోబరు నెల 1932వ సంవత్సరములో వారి గురువుగారు స్వప్నములో ప్రాణాహుతి ప్రసారము చేయుచున్నట్లు అనుభూతి చెందిరి. రెండు బలమైన కదలికలు వారు అనుభూతి చెందిరి. మొదటిసారి కదలికలో శిరస్సునుండి పాదము వరకు వారి శరీరమంతా ఆధ్యాత్మిక శక్తితో పొంగి పొరలుతున్నట్లు అనుభూతి చెందిరి. రెండవ దానితో తన హృదయము పూర్తిగా నిండి యించుమించుగా ఛిద్రమగు స్థితికి చేరినది. మూడవదానితో వారి జీవితమే అంతమగునని వారు భావించిరి. కాని వారి గురువుకు యీ శక్తిని యిముడ్చు కోలేనని తెలుపుతూ ప్రార్థించిరి. ఈ విధముగా వారు ఐక్యమగుట ఇంకను మెరుగుపడినది.

1944వ సంవత్సరములో వారిలో పరిపూర్ణమైన శూన్యస్థితి ఏర్పడి ప్రకృతికి వేరుమార్గములేక తనలోని శక్తులన్నిటిలోను దానిని పూరించెను. వివిధ సంస్థలకు చెందిన యోగులు వివిధ మతములకు చెందిన బోధకులు వారిలో లీనమై వారి సంస్థలను చక్కదిద్దమని కోరిరి. అటువంటి "విశిష్ట మూర్తిమత్వము" (Special Personality) మానవ చరిత్రలోనే వారి ప్రథమముగా 1944వ సంవత్సరములో ఆవిర్భవించినది. గురువుగారు వీరిలో పరిపూర్ణముగా లీనమై అప్పటినుండి వారిరువురికి భేదము లేకుండెను. "విశిష్ట మూర్తిమత్వము" (Special Personality) శక్తులు ఎటువంటివనిన, వారు ప్రకృతి శక్తులన్నింటిని ఆజ్ఞాపించి, అనుసంధానము చేసి, తమకు అవసరమైన రీతిలో ఉపయోగించు సమర్థులు. ఒక అవతార పురుషుని స్థితికి ఏ మాత్రము తీసిపోనిది అయిననూ ఇది అవతారము మాత్రము కాదు. నాశనము చేయుటయే అవతార పురుషుల బాధ్యత. కాని "విశిష్ట మూర్తిమత్వము" (Special Personality) అధీనములో మార్పు ద్వారా చక్కదిద్దబడును. అయినను శ్రీరామచంద్రజీ (షాజహాన్పూర్) ఎల్లప్పుడు వారి గురువును మరువలేదు. వీరు చేసిన పనులను కూడా వారి గురువునకు దాఖలు పరచి, వారి గురువుయొక్క సేవలో నున్న గుర్తింపులేని మనిషిగా చెప్పుకొనెడివారు.
బాధలన్నిటికి వారు సమతుల్యతతో భరించి, యివన్నియు తన మంచి గురించి భగవంతుడు ఇచ్చిన బహుమానములుగా స్వీకరించిరి. రాజయోగములో క్రొత్త పద్ధతిని ప్రచారము చేయుటకు, వారి గురువుగారి జ్ఞాపకార్థము, 31 మార్చి 1945వ సంవత్సరములో శ్రీ రామచంద్ర మిషన్ ను స్థాపించిరి. ఇపుడున్న ఆధ్యాత్మిక రహితస్థితిలో, ఆధ్యాత్మికతను ప్రవేశపెట్టి, ప్రపంచగతిని ప్రకృతి సిద్ధముగా ఉంచుటయే వారి కార్యము. మన వ్యక్తిగత

అంతర్గత మనఃస్థితిని చక్కదిద్దిన కాని, ప్రపంచ సమతుల్యత సాధ్యము కాదని వారు గ్రహించిరి. ప్రపంచశాంతి, ప్రతి ఒక్కని శాంతితో సంబంధము కలిగివున్నది. ఇంతవరకు ఆధ్యాత్మికత కొందరికి మాత్రమే ప్రత్యేకించబడినది. మతములు భంగపడిన సమయములో ఈ 'పురుషోత్తముడు' (Supreme Personality) ఆధ్యాత్మిక మార్గమును అందరికి తెరిచిరి. దీనివలన అన్ని విధములైన అంతర్గత, బాహ్య మతకలహములు అంతమవవచ్చును. ఇపుడు మతము, ఆధ్యాత్మిక తత్వముగా రూపాంతరము చెందవలెను. ఆధ్యాత్మికత అను పునాదిపై ఒక కొత్త నాగరికత పుట్టుకు వచ్చినది.

1982లో వారి ఫ్రాన్స్ పర్యటనలో తీవ్ర ఆనారోగ్యమునకు గురైనారు. వారిని భారతదేశమునకు తీసుకొని వచ్చిరి. అత్యంత ఆధునికమైన వైద్య సంరక్షణలు చేసినను వారు కోలుకొనలేదు. వారు భౌతిక శరీరమును 19 ఏప్రియల్ 1983వ సంవత్సరములో విడిచినారు.

***"నేను నా భౌతిక శరీరము విడిచిన తరువాత ఎక్కువగా వుపయోగపడతాను." నాచే మూలమునకు అనుసంధానం చేయబడినవారు, ఈ సహజమార్గ పద్ధతి ప్రకారం మూలమునకు అనుసంధానం చేయబడినవారు, అనుసంధానం చేసుకున్న వారికి ఎల్లప్పుడూ ప్రాణహుతి ప్రసారం జరుగుతుంది, అనుసంధానం కొనసాగుతు ఉంటుంది.మాస్టర్ గారు వారి వాగ్దానము ప్రకారము ఊర్ధ్వలోకముల నుండి మనకు సహాయము చేయుచున్నారు***.

## <u>బాబూజీ గారి జీవిత చరిత్రలో కొన్ని ముఖ్యమైన సంఘటనలు</u>

- జూన్ 3వ తేది 1922వ సంవత్సరమున ఫతేఘర్ నివాసి సమర్థగురు మహాత్మరామచంద్రజీ వారి గురువు యొక్క పాదముల వద్దకు చేరిరి.

- On 30-05-1944 లాలాజీ గారు బాబూజీ గారిని సహజమార్గ యోగ ప్రసార విధానాన్ని బోధించడానికి ఒక సంస్థను ప్రారంభించాలని ఆదేశించారు.

- 15-09-1944 "విశిష్ఠ మూర్తిమత్వము" (Special Personality) మానవ చరిత్రలోనే ఆవిర్భవించినది.

- 31-03-1945 బాబూజీ గారిని లాలాజీ గారి ఆధ్యాత్మిక వారసునిగా ప్రకటించారు

- 11-04-1945 లాలాజీ గారు బాబూజీ గారిలో ఐక్యమైనారు. గురువుగారు (లాలాజీ గారు బాబూజీ గారిలో) వీరిలో పరిపూర్ణముగా లీనమైనారు.

- 20-6-1945 సంస్థ పేరు ప్రకటించబడింది మరియు కమిటీ సభ్యుల పేర్లు ప్రకటించబడ్డాయి.

- 1-07-1945 శ్రీరామచంద్ర మిషన్ కేవలం సహజమార్గ ఆధ్యాత్మిక యోగ ప్రసార విధానాన్ని బోధించడానికి బరేలీలో సొసైటీ చట్టం కింద నమోదు చేయబడింది.

## సంస్థ విస్తరణ అభివృద్ధి

సంస్థ ప్రపంచములోని నలుమూలలకు విస్తరించుట మొదలిడినది. సంవత్సరములో మాస్టార్ గారిచే ప్రిసెప్టర్ నియమించబడిన శ్రీ లక్ష్మీ నరసింహన్ యూరప్ దేశములోని కోపెన్ హేగన్లో మిషన్ ను స్థాపించిరి.

మాష్టరుగారి భక్తుల అవిశ్రాంతమైన ప్రయత్నముల వలన, పార్థసారథి రాజగోపాలాచారి గారి నిరంతర యత్నములవలన సంస్థ తూర్పు, పశ్చిమ సంస్థలో సభ్యులు పెరుగుటవలన 1976లో షాజహాన్పూర్లో ఆశ్రమం నిర్మించుటకు నిర్ణయించిరి. ఈ విధానమునకు రోజురోజుకు చాలామంది ఆకర్షితులగుచుండిరి. మాస్టర్గారి ఇతర దేశముల యాత్రలు కూడ ఆధికమయినవి. ఆవిధముగా 35 సంవత్సరములు చురుకుగా, మార్పునకు ఆవిరామముగా శ్రమించిరి. వారికి వయస్సు మీరినందు వలన, ఆత్యధిక శ్రమకు వారి సున్నితమైన, బలహీనమైన శరీరము ఓర్చుకొనలేక పోయినది. వారి అంతరంగిక శిష్యులకు ఈ పద్ధతిని సరియైన రీతిలో ప్రజలకు చెప్పవలసిన ఆవశ్యకత గురించి, దీనిపై ఇంకను పరిశోధనలు జరగవలసి ఉన్నదని చెప్పుచుండెడివారు

## "సహజ మార్గము"

***మననుండి పరిమితత్వము ఏపని కోరుతుందో దానిని మనము నెరవేర్చగలిగే విధంగా మనలను తయారుచేసి, అనంతత్వం అపరిమితమైనవైపు ముందుకు సాగడానికి వీలు కల్పించే ఉద్దేశముతోనే సహజమార్గ విధానము ఏర్పడింది***.

పూజ్య గురుదేవుల లాలాజీ గారు సంస్కరించిన రాజయోగాన్ని ప్రవేశ పెట్టినారు. అదే తరువాత "సహజ మార్గము" గా రూపొందినది. మన సంస్థలో

మనమిప్పుడు అనుసరించే ఈ పద్ధతి అనంతత్వాన్ని సాధించేందుకు సహజమైన సరళమైన మార్గాన్ని మనకు అందిస్తుంది. అదుపు తప్పిన మన ఇంద్రియాల క్రమరాహిత్య చర్యలే ఈ మార్గములో మనకు ప్రధానమైన అడ్డంకులు. దీని పరిష్కారానికి, ఇంద్రియాలను అదుపు చేయడం లేదా వాటిని అణచివేయడం వంటి పాత పద్ధతులు అంత ప్రయోజనకరమైనవి కావు. నిజంగా ఈ పద్ధతులు మనలను కష్టాలనుండి గట్టెక్కించవు. ఇంద్రియాల కార్యకలాపాలను క్రమపరచుటలోనే పరిష్కారం ఉంది. మానవుని దైనందిన జీవితములో ఏమాత్రము పనికిరాని ఈ మోటు పద్ధతులను సహజమార్గము ఎప్పటికి సూచించదు. సహజమార్గ ఆధ్యాత్మిక శిక్షణా పద్ధతిలో ఇంద్రియాల కార్యకలాపాలు సహజ పద్ధతులలో సరియైన మార్గంలో క్రమపరుచబడి అవి వాటి మౌలిక స్థితికి, అంటే మనము మొదటిసారిగా మానవ రూపాన్ని సంతరించు కున్నప్పటి (శుద్ధ) స్థితికి తీసుకొని రావడం జరుగుతుంది. అంతేగాక, స్వతంత్రంగా వ్యవహరించే క్రింది స్థాయి కేంద్రాలు ఉన్నతస్థాయి చేతనా కేంద్రాల అదుపులోనికి తీసుకొని రాబడి, తద్వారా వాటి కుటిల చర్యలు నిలిపివేయబడతాయి. ఈ ఉన్నతస్థాయి కేంద్రాలు కూడ తమవంతుగా అవి దివ్యకేంద్రాల అదుపులోనికి వస్తాయి. తద్వారా సమస్తము దివ్యముగా తీర్చిదిద్దబడడము మొదలవుతుంది

సహజమార్గ విధానము యాదృచ్ఛికముగా (అకస్మాత్తుగా) ఉద్భవించలేదు. గాఢ ఆకాంక్షతో ఎదురుచూస్తున్న మానవాళికి అది దయతో ప్రసాదించబడింది. సహజమార్గము పరతత్వ ప్రాప్తికి సహజమైన విధానమును అనుసరిస్తుంది. దైనందిన జీవితంలో ప్రజలు అనుసరించడానికి ఈ విధానము ధ్యానంతో ప్రారంభమౌతుంది. పరమాత్మలో నిగూఢంగానున్న కృపను ఆహ్వానించే ప్రధాన మూలాధారము ధ్యానమే. ప్రపంచ ప్రారంభంతోనే దాని అంతము కూడ మొదలైనట్లుగా, ఈ మొదలే దాని అంతమౌతుంది.

పాత పద్ధతికి భిన్నముగా ఆధునిక సహజమార్గ విధానము అష్టాంగ యోగమునందున్న వివిధ దశలను ఒకదాని తరువాత ఒకటిగా, విడివిడిగా తీసుకొనదు. ఈ విధానమున ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులన్నియు ధ్యాన పద్ధతినందు ఒకేమాటు చెపట్టబడుచున్నవి.

సహజమార్గ పద్ధతి కేంద్రంలోను, ఉపకేంద్రాల్లోను నిద్రాణంగా వున్న శక్తులను మేల్కొలుపుతుంది. అవి సక్రమంగా పనిచేసేటట్లు చేస్తుంది. ఉన్నత కేంద్రాలు జాగృతమైతే వాటి ప్రభావం నిమ్న కేంద్రాలపై పడుతుంది. అవి దివ్యత్వంతో సంయోగం చెందినపుడు నిమ్న కేంద్రాలు వాటిలో లయమౌతాయి. ఆ విధంగా పై కేంద్రాలు కింది వాటిని అధీనంలోకి తీసుకుంటాయి. కింది కేంద్రాలు కూడా వాటిపై స్థిరపడి ఉన్న స్థూల

ప్రభావాల నుండి విముక్తి పొందుటకు క్షాళన కావింపబడతాయి. అది మాత్రమే అత్యున్నత ఫలితాన్ని తీసుకొని రాగల సరైన అత్యున్నత సహజవిధానం.

అట్టి అత్యున్నత ఫలితాలను, అతి తక్కువ కాలంలోనే, మానవ జీవితంలోని కొద్ది కాలంలోనే మనకు అందించగలది సహజమార్గ సాధన తప్ప మరే సాధన లేక పూజ లేదని నేను ధైర్యంగా, ఘంటాపథంగా చెప్పగలను. సహజమార్గమంటే అదే.

సహజమార్గ శిక్షణా విధానం చాలా ఉన్నత ప్రమాణాన్ని కలిగిన విధానం. అది సరిగ్గా మూలాన్ని తాకుతుంది. కేంద్రం నుండి పరిధి వరకు కొనసాగుతుంది. అది కేంద్రం నుండి పరిధి వరకు విస్తరించే పురోగమనం. అది లోతుగా నాటుకొని శాశ్వత ఫలితాన్ని కలిగిస్తుంది. కాని కొందరు గురువులు వేరే పద్ధతిని అనుసరిస్తారు. వారు అభ్యాసి యింద్రియాలను నిర్వీర్యం కావించడానికి వారి స్థూల చైతన్యపు బాహ్య పొరలను స్పృశించి ఆవిధంగా ఒక అపస్మారక స్థితిని సృష్టిస్తారు. ఆ విధంగా కలిగించిన ప్రభావం ఆ సమయంలో అభ్యాసికి ఆనందకరంగా ఉన్నప్పటికి దాని ఫలితంగా చివరకు మానసిక మాంద్యం కలిగి మేధాశక్తి నశిస్తుంది. సహజమార్గ విధానంలో అభ్యాసి మేధాశక్తి దివ్యజ్ఞాన శక్తిగా మార్పుచెందేటంత వరకు అద్భుతంగ వృద్ధి చెందుతుంది. తగినంత సునిశితత్వం ఉన్నవాడు తన అస్తిత్వంలో క్రమంగా వచ్చే ఈ మార్పును గమనించగలుగుతాడు.

మన ఈ పద్ధతిలో గురుదేవుల సహాయాన్ని సమృద్ధిగా పొందుతాము, అదే ఈ విధానములోని ప్రధాన లక్షణము. ఆధ్యాత్మిక యత్నంలో చివరివరకు సహాయమందివ్వడానికే సరళమైన ధ్యాన పద్ధతి నిర్దేశంపబడింది. పరీక్షించనిదే దీనిని నమ్మవద్దు. అన్వేషకులు ప్రయత్నించి, అనుభూతి చెంది దీనిపై విశ్వాసముంచడానికి వీలుగా ఈ సహజమర్గము తెరచియుంచిన పుస్తకము వంటిది.

ఎవరైనను హృదయముతో ఈ విధానమును చూచినపుడు ఆశ్చర్యమునొందెదరు. ఇపుడు సత్త్వప్రాప్తి చాలా సులభమైనది. ఇది చాల కష్టమైనదను పాత అభిప్రాయము యిప్పుడు తుడిచి పెట్టుకొని పోయినది. సహజమార్గ విధానమని పిలువబడుచున్న ఈ సాధనా విధానములో ముఖ్యమైన ప్రాణాహుతి ప్రసారమను ప్రక్రియవలన పని సులభమైనది.

అనంతుని లేదా ఈ సత్ తత్వమును ప్రాప్తించుకొనుటకై నాచే ప్రతిపాదించబడిన ఈ సహజమార్గ శిక్షణా విధానంగా ప్రసిద్ధిచెందినది. దురదృష్టవశమున సత్త్వమును ప్రాప్తించుకొనుట సామాన్య మానవుని శక్తికి అతీతమై బహుకష్టమైనదిగా యింతవరకు భావించబడినది. మత పెద్దల

బోధనలు మరియు ప్రవచనములు అనుచిత ప్రచారమువలన, ఈ దురభిప్రాయము ప్రతివాని హృదయములోను అంతర్గతముగా స్థిరపడి ఉన్నతమైన ఆశయములను అపేక్షించుట యించుమించు ప్రతివాని హృదయములోను నిర్వీర్యమైపోయినవి.

నిజము చెప్పవలెనున్న ప్రకృతియొక్క సరళతే ఒక తెరగా మన పురోగతిలో ప్రతిబంధకమైనది. సహజమార్గ విధానములో ప్రశిక్షకుని ప్రాణాహుతి సహకారముతో ఈ శ్రమతోకూడిన కార్యమును సులువుగా నిర్వర్తించవచ్చును. మన ఆలోచనలు మరియు చేతలవలన కలిగిన భావముద్రలు మనసునుండి తొలగించినపుడు యోగము స్థిరపడుట ప్రారంభించును. సహజమార్గము ప్రారంభమునుండి దీనితోనే కొనసాగును.

సహజమార్గ సాధనయందు పతంజలి యోగమందలి సహజమార్గ సాధనయందు ఏడవ అంగమైన "ధ్యానము"తో ప్రారంభించి ధ్యానసాధన చేయుటకు మనస్సును ఒకే విషయముపై లగ్నముకావింతుము. దానిముందున్న అంగములను ప్రత్యేకముగ తీసికొనము. ధ్యానముతో పురోగమించునపుడు వాటి అంతట అవియే ఆచరణలోనికి వచ్చును. ఆ విధముగ మనకాలము, శ్రమ, చాలవరకు కలసి వచ్చును

“సహజ మార్గ” పద్ధతిలో శిక్షకుడు, అభ్యాసి అభివృద్ధి మార్గములో పొందే అడ్డంకులను తొలగించుతూ, దివ్య తేజస్సును అతనిలో ప్రసరింపజేస్తాడు. అదే అభ్యాసి స్వయంగా పొందటానికి వందల ఏళ్ళు పట్టవచ్చు. అదికాక తనను పరిశుద్ధ పరచుకోవటంలో తరచూ విఫలం అవుతాడు. మనం హృదయం మీద ధ్యానంతో మొదలెట్టి, ధ్యాన విషయాన్ని సూక్ష్మాతి సూక్ష్మంగా వుంచుతాము. పూర్వపు ప్రమాణముల ఆధారంగా శ్రీ రామానుజాచార్యులు స్థూల రూపములపై ధ్యానమును నిషేధించారు.

*****

# విషయాలు

ABHYAS అభ్యాస్, సాధన 40

ABHYASI. అభ్యాసి. సాధకుడు

ABSOLUTE. సంపూర్ణ.

ABSORBENCY. శోషణము.

ABSORBENCY IN BRAHMAN బ్రాహ్మంలో శోషణం, బ్రాహ్మ

ABSORPTION శోషణ

ABUDIYAT... అత్యున్నత స్థాయి

ACTIVITY కార్యాచరణ

ACTUAL PATH వాస్తవ (సరైన ,నిజ) మార్గము

ADAPT. స్వీకరించు

ADDRESS... చిరునామా..

ADMIRE మెచ్చుకొను

ADI GURU (LALAJI) ఆది గురు (లాలాజీ)

ADITYAVARNAM TAMASAH PARASTAT
ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్

ADOPT. ఆచరించు

ADVAITA.... అద్వైత

ADVANCE ముందుకు

ADVICE... సలహా.

AFFLICTIONS బాధలు

AHAM.... అహం..

AHAM BRAHMASMI అహం బ్రహ్మాస్మి

AHANKARA / AHAMKAR అహంకార

AILMENTS... అనారోగ్యాలు...

AJAPA,. అజపా,...

AJNA CHAKRA.. అజ్ఞా చక్రం..

AJNANATA... అజ్ఞాత...

AKSI (AKSHI) AND KASBI. అక్సి మరియు కస్బి

ALERTNESS. అప్రమత్తత.

ALLUREMENT... ఆకర్షణ...

ALMIGHTY దేవుడు

AMUSEMENTS వినోదాలు

ANAHAT / ANAHAD.. అనాహత్ / అనాహద్..

ANNIHILATION వినాశనం

ANALYTICAL CAPACITY విశ్లేషణాత్మక సామర్థ్యం

ANANDAM ఆనందం

ANGER కోపం

ANNIHILATION వినాశనం

ANUBHAVA SHAKTI అనుభవ శక్తి

ANUKOOLASYA SANKAPLA అనుకూలస్య సంకప్లా

ANXIETIES ఆందోళనలు

ASAN / ASANA ఆసనం

ASHRAM.... ఆశ్రమం....

ASHTANG YOGA అష్టాంగ్ యోగా

ASPIRATION.... ఆకాంక్ష....

ASSERT(ED) నొక్కిచెప్పండి

ATMAN ఆత్మ

ATTACHMENT అనుబంధం

ATTRACT ఆకర్షణ

ATTRACTION… ఆకర్షణ…

ATTRIBUTES. గుణాలు.

AVADHUTA… అవధూత…

AVARANA అవరణ

AVATARA / AVATARS. అవతారం / అవతారాలు.

AVIDYA… అవిద్య..

AVYAKTA GATI. అవ్యక్త గతి.

AWAAZ DHIL హృదయ స్వరం

AWAKENING… మేల్కొలుపు…

BACK-BONE వెన్నెముక 68

BALANCE…. సంతులనం…. సమతుల్యం

BALANCED STATE.. సమతుల్య స్థితి..

BARKING… మొరిగే…

BARZAKH… బర్జాఖ్…

BASE… ఆధారము, మూలము

BASER PRACTICES.. బేసర్ పద్ధతులు

BASIC FACTప్రాథమిక వాస్తవం

BECOMING… మారుతోంది..

BED TIME PRAYER … పడక సమయ ప్రార్థన

BEEJ-DAGDH… బీజ్-దగ్ధ్…

BEGGAR.. బిచ్చగాడు..

BELONGINGS వస్తువులు

BHAKTA…. భక్త….

BHAKTI భక్తి

Bhakti - Anti-spiritual. భక్తి - ఆధ్యాత్మిక వ్యతిరేకమైనది

Bhakti - Degradationభక్తి - అధోకరణం

Bhakti - devotionభక్తి - భక్తి

Bhakti - flattery... భక్తి - ముఖస్తుతి..

Bhakti – purposeless భక్తి - ప్రయోజనం లేనిది

BHANDAR ... భండార్

BHANDARAS... భండారాలు..

BHARATA.. భరత..

BHAVAS భావాలు

BHOGA/ BHOG భోగా/ భోగ్

BHUMA భూమా

BIPOLAR-BEING... బైపోలార్-బీయింగ్...

BIRTH RIGHT బర్త్ రైట్

BLESSINGS. దీవెనలు.

BLIND FAITH.. గుడ్డి నమ్మకం.

BLISS. ఆనందం.

BLUNDERS తప్పులు

BODIES. శరీరాలు

BODY.. శరీరం..

BONDAGE బంధం

BONES AND ASHES ఎముకలు మరియు బూడిద

BOOKS.. పుస్తకాలు.

BOUND. బౌండ్. నిర్బంధములో పెట్టు

BOUNDEN DUTY.. కర్తవ్యం

BOW AND ARROW... విల్లు మరియు బాణం...

BRAHMAGATI..... బ్రహ్మగతి..

BRAHMALOKA బ్రహ్మలోక

BRAHMA బ్రహ్మ

BRAHMANDA MANDAL.. బ్రహ్మాండ మండలం..

BRAHMANISTHA బ్రహ్మనిష్ఠ

BRAVEST.... ధైర్యవంతుడు....

BREATH ఊపిరి,శ్వాస

BRETHREN. బ్రదర్న్

BROODING... బ్రూడింగ్.. చాలా తీవ్రంగా ఆలోచించు

BUD మొగ్గ

BUDDHI... బుద్ధి...

BUDHA బుద్ధుడు

BUFFERS / BUFFER STATESబఫర్లు /మధ్యస్థ ఆధారము

BURNING... మండుతోంది...

BURNING FLAME.. మండుతున్న మంట

CAGE పంజరం 95

CALAMITIES విపత్తులు

CALMNESS ప్రశాంతత

CAST OFF. విడనాడి.

CAUSE AND EFFECT. కారణం మరియు ప్రభావం

CAUTION/PRECAUTION జాగ్రత్త/ముందు జాగ్రత్త

CENTRAL REGION కేంద్రం స్థానం

CENTRE. కేంద్రం.

CHAITANYA MAHAPRABHU... చైతన్య మహాప్రభూ...

CHAITANYATA చైతన్యత

CHAKRAS/BRACKETS చక్రాలు/బ్రాకెట్లు

CHANCHALATA... చంచలత...

CHANCE అవకాశం

CHANGE... మార్పు...

CHARACTER గుణం

CHARMS.. అందాలు..

CHASTE LIFE.... పవిత్రమైన జీవితం

CHILD-HOOD చిన్నతనం, బాల్య దశ

CHITచిత్

CHIT- LAKE... చిత్-లేక్.

CIRCLES వృత్తాలు

CLEANING.... శుభ్రపరచడం.

CLEANING METHODS FOR ABHYASIS
CLEANING METHODS FOR PRECEPTORS
B-1 CLEANING B-1 శుభ్రపరచడం

COLOURFULNESS.. రంగురంగుల

COLOURLESSNESS రంగులేనిది

COMMANDMENTS.... ఆజ్ఞలు

COMPELLED బలవంతం చేయబడింది

COMPLAINT  ఫిర్యాదు

COMPLETE IGNORANCE పూర్తి అజ్ఞానం

COMPLEXITIES  సంక్లిష్టతలు

CONCENTRATION.. ఏకాగ్రత..

CONDITION. పరిస్థితి.

CONFIDENCE IN MASTER మాస్టర్ మీద నమ్మకం

CONFIDENTIAL. గోప్యమైనది.

CONFUSION గందరగోళం

CONSCIENCE మనస్సాక్షి

CONSCIOUSNESS అనే స్థితి

STATES OF CONSCIOUSNESS స్పృహతో కూడిన స్థితి

CONSTANT REMEMBRANCE.... నిరంతర స్మరణ....

CONTAGIOUS..... అంటుకొను

CONTROL... నియంత్రణ.

CONTROVERSY... వివాదం.

CO-OPERATION. సహకారం

COTTAGE. కుటీర.

COURAGE.... ధైర్యం

COVERINGS కప్పు

CRAVING... తృష్ణ..

CRAWL.. ప్రాకుట (వాలుట)

CREATION... సృష్టి...

CULTURE సంస్కృతి

CURSE శాపం

CURVATURE... వంకర

CYCLE OF REBIRTHS... పునర్జన్మల చక్రం.

DARSHANA దర్శనం 138

DEALINGS వ్యవహారాలు

DEBT అప్పు

DEDICATE... అంకితం

DEFICIENCY. లోపం.

DEGENERATION క్షీణత

DEJECTION... నిరుత్సాహం..

DELIVERANCE విముక్తి

DELUSION భ్రమలు

DEMANDS అధికారంతో

DEPENDENCY ... ఆధారపడడం

DEPRIVE వంచించు

DESERVING... అర్హత.

DESIRELESSNESS కోరికలేనితనం

DESIRES కోరికలు

DESPERATE RESOLVE. ... తీరని పరిష్కారం

DIVERSION OF THOUGHT. ఆలోచన యొక్క మళ్లింపు.

DIVERSITY వైవిధ్యం

DIVINE COMMAND దైవ ఆజ్ఞ

DIVINE CURRENTSదైవ ప్రవాహాలు

DIVINE DICTATE... దైవ నిర్దేశం

DIVINE DUTY దైవ కర్తవ్యం

DIVINE EFFULGENCE దివ్య ప్రకాశము

DIVINE EYE.... దైవ నేత్రం

DIVINE FLOW..... దివ్య ప్రవాహం.

DIVINE FORCE దైవ శక్తి

DIVINE GIFT. దివ్య బహుమతి.

DIVINE GRACE.... దైవకృప

DIVINE HELP.... దివ్య సహాయం.

DIVINE INTOXICATION.... దివ్య మత్తు

DIVINE JUSTICE.. దివ్య న్యాయం

DIVINE LAMP... దివ్య దీపం

DIVINE LOVE... దివ్య ప్రేమ...

DIVINE PERSONALITY దివ్య మూర్తిమత్వము

DIVINE POWERS దైవ శక్తులు

DIVINE VISION.... దివ్య దర్శనం....

DIVINE WILL... దైవ సంకల్పం

DIVINE WISDOM దివ్య జ్ఞానం

DIVINISATION. దైవీకరణ.

DIVINITY. దైవత్వం.

DOERSHIP కర్తవ్యం

DOGMAS సిద్ధాంతాలు

DOMESTIC PROBLEM గృహ సమస్యలు

DOUBT సందేహం

DUTY కర్తవ్యము

DYNAMIC METHOD.... క్రియాశీలక పద్ధతి

DYNAMOS. డైనమోస్.

EAGERNESS ఆత్రుత 179

EARNESTNESS గంభీరత

EDUCATION చదువు

EGO అహం

EGOISM. ఆత్మాభిమానం

EKAGRA-VRITTI... ఏకాగ్ర-వృత్తి...

ELAN VITAL.... సృజనాత్మకత పరిమాణం

ELEMENTS .. అంశాలు

EMBLEM* చిహ్నం

ENDEAVOUR... కృషి

ENERGY శక్తి

ENSHROUD(ED) కప్పి ఉంచుతుంది

ENTANGLEMENTS... చిక్కులు.

ENTERPRISE.... సంస్థ

ENVIRONMENT. పర్యావరణం.

ERUDITION పాండిత్యం

ETIQUETTE మర్యాద

EVOLUTION పరిణామం

EXCHANGE మార్పిడి

EXCUSES. సాకులు.

EXISTENCE ఉనికి

EXPANSION... విస్తరణ

EXPERIENCE(S).. అనుభవం

EXTRICATE... వెలికి తీయు

FACTORS.. కరణాలు, నిజాలు 195

FACULTIES.. అధ్యాపకులు

FAITH... విశ్వాసం.

FALL.. పతనం..

FAMILY LIFE.. కుటుంబ జీవితం

FAULT తప్పు

FEELING.... భావన

FIELD.... క్షేత్రము

FINAL STATE అంతిమ స్థితి

FINITE పరిమిత

FIRE.. అగ్ని

FIRST MIND... ప్రథమ మనస్సు

FITTEST OFFERING... సరైన సమర్పణ

FLARE జ్వలించు

FLEE. పారిపోవుట

FLY(ING) ఎగురు

FLYING WITH BOTH WINGS... రెండు రెక్కలతో ఎగురుట

FOLLOW... అనుసరించు...

FOMENT పుంజుకోవడం

FOOD ఆహారం

FORBEARANCE/ TOLERANCE...... సహనం

FORCE... బలము

FORESTS... అడవులు

FORGET THYSELF.... నిన్ను నీవు మరచిపో

FORGETFULNESS..... మతిమరుపు

FORGOTTEN. మర్చిపోయారు

FOUNDATION .. పునాది.

FRAGRANCE... సువాసన

FRATERNITY సోదరభావం

FREEDOM... స్వేచ్ఛ.

FUNCTIONARIES. కార్యకర్త

GATHERING సేకరణ 226

GAYATRI MANTRAM* గాయత్రి మంత్రం

GIFT. బహుమతి.

GITA గీత

COMMENTARIES ON THE GITA..... గీతపై వ్యాఖ్యానాలు.

GLORY కీర్తి

GOAL.. లక్ష్యం.

GOAL CLARITY. లక్ష్యం స్పష్టత

GOD... భగవంతుడు

GOD'S COMMAND. దేవుని ఆజ్ఞ

GODLY WORK... దైవిక పని...

GRACE OF GOD దేవుని దయ

GRANTHI... గ్రంథి

GRATITUDE కృతజ్ఞత

GREATNESS గొప్పతనం

GREED... దురాశ.

GRIHASTHASHRAM.... గృహస్థాశ్రమం

GROSSNESS... స్థూలత్వం.

GUIDANCE. మార్గదర్శకత్వం.

GURU..... గురువు

Guru - Adept. గురువు - ప్రవీణుడు.

Con-scientious guru.. చిత్తశుద్ధి గల గురువు.

Guru - Fraud. మోసము పూరిత గురు -.

Guru - Free thinker. గురువు - స్వేచ్ఛా ఆలోచనాపరుడు.

Guru - Capable guide.. గురువు - సమర్థుడైన మార్గదర్శి

Guru - Guide గురువు - మార్గదర్శి

Guru brahma గురు బ్రహ్మ

Gurudom.. గురుడమ్..

Guru-Pashuగురు-పశు

Guru - Ingenuity గురువు - చాతుర్యం

Guru - Initiation. గురువు - దీక్ష.

Guru - Knowledge.. గురువు- జ్ఞానం

Guru - Mahatma (saint)... గురువు - మహాత్ముడు

Guru - Master గురువు - మాస్టర్

Guru - Mother గురువు - తల్లి

Guru - Personal services గురు - వ్యక్తిగత సేవలు

Guru - Preachers గురువు - బోధకులు

Guru - Professional gurus. గురువు - వృత్తిపరమైన గురువులు.

Guru - Pseudo-religious leader గురువు నకిలీమత నాయకుడు

Guru - Qualities ... గురువు - గుణములు

Real Guru నిజమైన గురువు

Guru - Role గురు - పాత్ర

Sadguru సద్గురువు

Guru - Search గురు - శోధన

Guru - Selection... గురువు - ఎంపిక...

Guru - Sermons. గురువు - ఉపన్యాసాలు.

Guru - Teacher.... గురువు - టీచర్..

Guru - Types గురువు - రకాలు

Unworthy Guru... యోగ్యత లేని గురువు

Guru - Usurp గురువు - దోపిడి

Worthy Guru యోగ్యమైన గురువు

GURUMATA... గురుమఠ

HABITS. అలవాట్లు. 271

HAND AUFS HERZ
HANKERING.... ఆశయం..

HANUMAN హనుమాన్

HAPPIEST MAN సంతోషకరమైన మనిషి

HAPPINESS. ఆనందము

HATHA YOGA హఠ యోగా

HATRED ద్వేషం

HEALTH(Y)... ఆరోగ్యం

HEART REGION... హృదయ ప్రాంతం...

HEART'S EYE.....
HEAT వేడి

HEAT OF THE SUN సూర్యుని వేడి

HEAVINESS భారము

HINDUISM.. హిందూ మతం..

HOLI హోలీ

HOME LAND జన్మ భూమి

HUMAN EXPERIENCE. మానవ అనుభవం.

HUMAN NOBILITY. మానవ గొప్పతనం

HUMAN PERFECTION. మానవ పరిపూర్ణత.

HUMAN WISDOM..... మానవ వివేకం.

HUMANITY మానవత్వం

HUMILITY వినయం

HYMNS. శ్లోకాలు.

HYPNOTISM. హిప్నాటిజం.

I AM YOURS నేను నీకు సొంతం 285

IDENTITY గుర్తింపు

IDEO-MOTOR ACTION IDEO సైద్ధాంతిక -మోటార్ యాక్షన్

IDOLATRY.... విగ్రహారాధన

IGNORANCE.... అజ్ఞానం

ILLUMINE.. వికాసం కలిగించు

IMITATE... అనుకరించు.

IMPATIENCE అసహనం

IMPEDIMENTS.... ఆటంకం

IMPRESSIONABILITY. సంవేదన

IMPRESSIONS... ముద్రలు..

IMPULSE... ప్రేరణ...

INATTENTIVE అజాగ్రత్త

INCARNATION అవతారం

INDEBTED. కృతజ్ఞత గలిగియుండు

INDESCRIBABLE.... వర్ణించలేనిది

INDISPENSABLE అనివార్యమైన

INDIVIDUALITY.. వ్యక్తిగతం..

INDUCEMENT ప్రేరణ

INERTIA జడత్వం

INESS నాదనే తత్వం

INFINITE... అనంతం.

INFLUENCE, పలుకుబడి

INNER POWERS. అంతర్గత శక్తులు

INNER STATE... అంతరంగికమయిన స్థితి

INNER VOICE అంతర్గత స్వరం

INITIATION దీక్ష

INSENSIBILITY. ఉదాసీనత

INSPIRATION ప్రేరణ

INSTINCT.. ప్రవృత్తి..

INSTRUMENT. పరికరము

INTELLECTUALITY మేధస్సు

INTER-COMMUNE.... ఇంటర్‌కమ్యూనికేషన్

INTEREST ఆసక్తి

INTRICACIES. చిక్కులు.

INTRODUCTION.. పరిచయం..

INTUITION.... అంతర్ దృష్టి

INVENTION / INNOVATION ఆవిష్కరణ

INVERTENDO.. విలోమం..( తారుమారు చేయడం)

INVISIBLE MOTIONS అదృశ్య కదలికలు

IRONY OF FATE విధి యొక్క వ్యంగ్యం

JAPA.. జప.. 305

Japa – Mechanicalness జపము - యాంత్రికత

JAPA METHODS జప విధానాలు

JIVA.... జీవా..

JIVAN MOKSHA. జీవన్ మోక్ష.

JNANA/INANL.. జ్ఞాన

JNANA (GYAN) & GNANI జ్ఞాన (జ్ఞాన్) & జ్ఞాని

KAMA... కామ. 311

KANTA CHAKRA కంఠ చక్రం

KARMA కర్మ

KASBI.
KINDLE కాంతివంతం

KNOTS. ముడి

First Knot.... మొదటి ముడి....

Second Knot. రెండవ ముడి.

Third Knot మూడవ ముడి

Fourth Knot.. నాల్గవ ముడి

Fifth Knot ఐదో ముడి

Sixth Knot.... ఆరవ ముడి....

Seventh Knot.. ఏడో ముడి..

Eighth Knot.. ఎనిమిదో ముడి..

Ninth Knot. తొమ్మిదో ముడి.

Tenth Knot. పదో ముడి.

Eleventh Knot.... పదకొండవ ముడి....

Twelfth Knot పన్నెండవ ముడి

Thirteenth Knot పదమూడవ ముడి

KNOWER. తెలిసినవాడు

KNOWLEDGELESSNESS జ్ఞానం తక్కువ (అగ్యాని)

KOSA / KOSHA కోసా

KRODHA... క్రోధా..

KSHIPTA... క్షిప్త...

KSHOB.. క్షోభ్

KUNDALINI... కుండలిని...

LACK OF EARNESTNESS గంభీరత లేకపోవడం 330

LADIES. స్త్రీలు

LALAJI.. లాలాజీ..

LALAJI ERA... లాలాజీ యుగం

LAST STAGE..... చివరి దశ...

LATENT MOTIONS.. గుప్తా చలనం.

LAYA/ LAYAVASTHA. లయ/ లయవస్థ.

LAZY/LAZINESS. సోమరితనం/బద్ధకం

LEARNING.... నేర్చుకోవడం..

LEISURE తీరిక

LEISURE HOURS తీరిక సమయం

LIBERATED SOULS. విముక్తి పొందిన ఆత్మలు

LIBERATION విముక్తి

LIFE. జీవితం.

LIGHT. తేలిక

LIGHT(NESS) .... తేలిక గా

LIKES AND DISLIKES... ఇష్టాలు మరియు అయిష్టాలు

LIMITATION. పరిమితి.

LIMITLESSNESS అపరిమితత్వం

LINK బంధము

LIVING DEAD. జీవచ్ఛవము

LIVING STONES జీవన రాళ్ళు

LOBHA లోభా

LOKAS.... లోకాలు

LONGING. వాంఛ

LORD KRISHNA కృష్ణ భగవానుడు

LOTUSES కమలాలు

LOVE. ప్రేమ.

LOVE OF GOD దేవుని ప్రేమ

LOWLINESS. వంటరితనం

MACROCOSM బ్రహ్మాండం, విశ్వం 349

MADNESS పిచ్చి

MAHA PARISHAD మహా పరిషత్

MAHA-KAL-CHAKRA మహా-కల్-చక్ర

MAHAMAYA .... మహామాయా ..

MAHAPRALAYA మహా ప్రళయం

MAKING OF MAN... మనిషిగా మార్చడం

MALA చెడు

MAN ... మనిషి...

MANAS. మానస్.

MANASIC PUJA... మానసిక పూజ

MANIA... ఉన్మాదం

MANIFESTATION వ్యక్తీకరణలు

MANMATA మన్మత

MASTER మాస్టర్*

MASTER EGG/ CELL. మాస్టర్ ఎగ్/సెల్, ముఖ్య కణం

MASTER'S APPEAL. మాష్టర్ విజ్ఞప్తి, ముఖ్య కణం

MASTER'S LOVE మాస్టర్ యొక్క ప్రేమ

MASTER'S MESSAGE... మాస్టర్ యొక్క సందేశం...

MASTER'S PLEASURE మాస్టర్ యొక్క ఆనందం

MASTER'S POWER ... మాస్టర్స్ శక్తి..

MASTER'S PRESENCE... మాస్టర్ యొక్క ఉనికి

MATERIALISM భౌతికవాదం

MATERIALISTS భౌతికవాదులు

MAYA. మాయ

MAYA-MOHA. మాయా-మోహ.

MEANS అర్థం

MEAT EATING... మాంసాహారం...

MEDITATION ధ్యానం

Meditation - Atract... ధ్యానం - ఆకర్షించు.

Meditation - Contemplation... ధ్యానం - ధ్యాస.

Meditation - Divine Light. ధ్యానం - దివ్య కాంతి.

Meditation - Heart.. ధ్యానం - హృదయం

Meditation - Points A And B ధ్యానం - పాయింట్లు A మరియు B

Point 'A' పాయింట్ 'A'

Point B' .. పాయింట్ బి..

09.00 P.M. Prayer09.00 P.M. ప్రార్థన

Meditation- Form.. ధ్యానం- రూపం..

Meditation - Retain ధ్యానం - నిలుపుకోండి

Meditation- Special* ధ్యానం- ప్రత్యేకం*

Meditation - Thoughtsధ్యానం - ఆలోచనలు

## ABHYAS సాధన

దైవసంకల్పం లేనిదే ఆయన దాసుని కూడ తనవైపుకు ఆకర్షించడు. ఆయన దర్శనం కూడ అసాధ్యం. ఇది నిజం. అయినప్పటికి యీకాఠిన్యత కొంత మంచి ఫలితాన్నే తీసికొని రావచ్చును. మరిదాసుని తన వైపుకు ఆకర్షించుటకు ఆయన ఎందుకు శ్రమ పడవలెనన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. ఎందువలననగా ప్రభువునందు ఏదో ఒక ఉద్ధేశం ఉంటే ఆయన కూడ మన వలెనే సంసారిగానే వుండేవాడని అనుకుంటాను. దీనితోపాటు ఆయనతో కలయికే మన ఉద్ధేశమైనప్పుడు అటువంటి పద్ధతులను మనం అనుసరిస్తామనడం యదార్ధము. దీనినే అభ్యాసమని అంటాము.

నేను నీకు మరొక విషయాన్ని కూడ చెబుతాను. సరైన అభ్యాసానికి ఆ విద్యలో ప్రవీణుణ్ణి అన్వేషించడానికి ప్రయత్నించాలి. అభ్యాసికి అటువంటి వ్యక్తి లభించినప్పుడు సంపూర్ణంగ సమర్పించుకోవాలి.

అభ్యాసి మొట్టమొదటినుండి శ్రద్ధ, పట్టుదలతో అభ్యాసానికి అంకితం కావాలని నేను నీతో ఏకీభవిస్తాను.

నీ అభిప్రాయం మెచ్చుకోదగినది. మీ సత్సంగంలో దీనిని నీవు ప్రవేశ పెట్టాలని నాకోరిక. సాధనకు సమయం దొరకడం లేదని చెప్పేవారిని నేను సాధారణంగా చూస్తూ ఉంటాను. క్రమం తప్పకుండ పూజ చేయక పోవడానికి వారికి అది తగినంత సాకు. పూజ (ధ్యానము) కు తప్ప తమకు అభిరుచి, యిష్టము ఉన్న ప్రతి విషయానికి ప్రతి ఒక్కరు ఏదోవిధంగ తమకు సమయం లభించేటట్లు చేసుకుంటారని నేననుకుంటాను. దీనికి కారణం స్పష్టంగా ఆసక్తి లేకపోడమే తప్ప సమయం దొరకకపోవడం కాదు. కాని పూజకు ఎక్కువ కాలాన్ని నాకు నేనే ఎన్నడు వినియోగించనప్పుడు నేను యీ సందర్భంగా ఏమి చెప్పగలను? అయినప్పటికి ఏ రోజున కూడ నేను అది చేయకుండ ఉండలేదు. నా గురువర్యులకు అది తెలుసు. కాని నేను అన్ని వేళలలోను సతతస్మరణలోనే నిమగ్నమైఉండి, ఒక్క క్షణమైన దానిని విడిచి ఉండలేదు. ఈ కారణంగానే ఆయన నా స్వల్పకాల అభ్యాసానికి ఎన్నడు అభ్యంతరం చెప్పలేదు. నిజానికి నేను ఎక్కువకాలం ధ్యానానికి ఎన్నడు కూర్చోనప్పటికి, ఏ క్షణం కూడ నేను దానినుండి దూరం కాలేదు. ఫలితంగ దైనందిన క్రమంలో చేసే పూజనుండి నన్ను నాగురువర్యులు విముక్తుణ్ణి చేసినప్పుడు నేను అపరిమితమైన ఆనందాన్ని అనుభవించాను. అయినా నిజానికి అది ఆచరణార్ధంలో మినహాయింపు కాదు, విధానంలో మార్పు మాత్రమే.

నీవు నీకుగా ప్రతిస్పందిస్తేనే గాని అంతర్గత సంక్షోభాన్ని, అలజడులను క్రమబద్ధము కావించడం ఎన్నటికి సాధ్యం కాదు. శాంతి నిశ్చలతలతో కూడిన వాతావరణాన్ని నెలకొల్పడానికి వాటిని కనీసం తాత్కాలికంగానైనా నిలిపివేయాలి. వాటిని నిలిపివేయనట్లయితే జీవిత విధానాలు క్రమబద్ధము కావించడం సాధ్యం కాదు. సరైన రీతిలో క్రమబద్ధము లేనంతవరకు, సమత్వము ఉండదు. అందువలన సమతుల్యత ఉండదు. అది లేనట్లయితే మనం ప్రకృతి ప్రక్కన నిలబడలేము. మనం ప్రకృతితో సన్నిహితంగ సంబంధాన్ని పొందినప్పుడు మాత్రమే, దానినుండి వచ్చే పరిశుధతను పొందనారంభిస్తాము మొదలెడతాము. క్రమమంగా మనం సాయుజ్యతను (identicality) పొందనారంభిస్తాము. ఒక్కమాటలో చెప్పాలంటే, మనం మనిషికి

అతీతుడైన ఆ నిజమైన మనిషితో సంబంధాన్ని ఏర్పరచుకున్నప్పుడే ప్రతీది సాధ్యమై సిద్ధిస్తుంది.

## **ABHYASI సాధకుడు**

ఒక విషయం ప్రత్యేకంగ ప్రముఖమైనట్టిది. అదేమిటంటే అభ్యాసి గమ్యాన్ని పొందడానికి సదా నిర్విరామతతో కూడిన ఆతురతను కలిగి ఉండి తీరాలి. విజయానికి యిదే కీలకము. ఇది అసలు మూలాన్నే తాకుతుంది.

గురువుకు పూర్తిగా విధేయంగా ఉండటం లో ఆభ్యాసి పాత్ర ఉంది. అంటే, ఆయన తన కిచ్చిన ఆదేశాలను పాటించమని, గురువుపై విశ్వాసం, లేదా కనీసం నమ్మకం కలిగి ఉండాలని, తనమీద తనకు నమ్మకం ఉండాలని నా ఉద్దేశ్యం.

ఒక అభ్యాసి, తన కోరికను తీవ్రతరం చేస్తూ, అదే సమయంలో ఒక పాఠశాల పిల్లవాడిలా తన గురువుకు లోబడి ఉండాలి, మరియు అది కూడా అతని విధిలో ఒక ముఖ్యమైన భాగం. గురువు తన కొరకు ఏమీ పొందడు, అయితే దీని ద్వారా లాభపడ్డవ్యక్తి తన సామర్థ్యాన్ని పెంపొందించుకుంటాడు.

సహజమార్గ్ ఆధ్వర్యంలో, గురువు తన అంతర్గత శక్తుల యొక్క అనువర్తనం ద్వారా, **ఆభ్యసిలో** ఉన్న నిద్రిత శక్తులను వేగవంతం చేసి, ప్రాణహూతి ప్రక్రియ ద్వారా ఆభ్యసి హృదయంలోకి దైవశక్తుల ప్రవాహాన్ని ప్రసారం చేస్తాడు. ఫలితంగా, ఆభ్యసి ఆధ్యాత్మికంగా ముందుకు సాగడం ప్రారంభిస్తుంది, మరింత ఎక్కువ ఆనందాలను అనుభూతినీ చెందును. ఆ అనుభూతినీ అందుకోవడానికి సిద్ధపడాలి. లేదా మరో విధంగా చెప్పాలంటే, తనను తాను సమర్థుడనై, అర్హత గలవాడుగా తయారు చేసుకోవాలి. ఈ విధంగా గతంలో నిరంతర శ్రమ, శ్రమ కాలం అవసరమైన వన్నీ ఇప్పుడు తక్కువ శ్రమతో చాలా సులభంగా సాధించవచ్చు. కానీ అదంతా ఆచరణాత్మకం. ఏ విధంగానూ మాటల్లో చెప్పలేం. ఆచరణాత్మక అనుభవం మాత్రమే దాని యొక్క యోగ్యతలను బహిర్గతం చేయగలదు.

ఆభ్యసిలు చేసే ఏకైక పని ఏమిటంటే, గురువు యొక్క శక్తితో అనుసంధానం కావడం, వారి మనస్సు మరియు ఇంద్రియాలు అన్నీ కూడా పూర్తిగా క్రమశిక్షణతో క్రమబద్ధంగా ఉంటాయి. ఆ సందర్భంలో గురువు శక్తి తన మనస్సులోని ధోరణులను కూడా క్రమబద్ధం చేస్తూ, ఆభ్యసి హృదయంలోకి ప్రవహించడం ప్రారంభిస్తుంది.

మన సంస్థలో ఆభ్యసి (ఆధ్యాత్మిక వృద్ధి) అనే పనిని గురువు ద్వారా (పరమాత్మ ద్వారా) ఆధ్యాత్మిక శక్తిగా స్వీకరించాడు. ఇప్పుడు అది ఆభ్యసియను పై ఆధారపడి ఉంటుంది. భక్తి, శరణాగతి ఎంత ఎక్కువగా ఉంటే అంత ఎక్కువగా అతనిలోకి ప్రవహించే శక్తి ఉంటుంది.

## ABSOLUTE అంతిమ స్థితి

మనము చివరకు చేరవలసినట్టి అంతిమ స్థితిని గురించి నేనిక్కడ కొన్ని మాటలను చెప్పవలసి ఉంది. అభావ స్థితి యొక్క చివరి పరిమితిని చేరిన పిమ్మట, ఇంకా ముందుకు అనగా అనంతము యొక్క అంతిమ అవధి లేక పరబ్రహ్మము అనబడే దాని వరకు పోవలసి ఉంది. అక్కడ శరీరంలోని ప్రతి అణువు శక్తిగ పరిణామం చెయతుంది. అప్పుడేమి జరుగుతుంది? అతడు ప్రకృతి యొక్క పనిముట్టుగా అవుతాడు. ప్రతి వస్తువును తన శక్తి, అధీనములందు కలిగి వుంటాడు, కాని అతడికే తెలియకుండ వుంటాడు. కొన్ని అసాధారణ సందర్భాలలో తప్ప అతడికి తన స్వీయ స్థితిని గురించిన ఎరుక ఉండకపోవచ్చు. అయినప్పటికి దైవ కార్యము ఎడల అతడుసదా సంపూర్ణ ఎరుకను కలిగియుండి అప్రమత్తుడై ఉంటాడు. విశ్వకార్యక్రమం యావత్తు అతడి యిచ్చకు లోబడి ఉంటుంది. మార్పును తీసికొని వచ్చు ఉద్దేశముతో ప్రపంచమున అవతరించిన ప్రస్తుత యుగపురుషుని వలె అతడు ప్రకృతి శక్తులను అన్నిటిని తన అధీనమున ఉంచుకుంటాడు.

మనలో చాలా మంది తమ స్వతంత్రన్ని, తమ కర్తవ్యమని భావిస్తారు. కానీ మనం విధి గురించి మాట్లాడేటప్పుడు ఒక విధమైన పరిమితిలో మనం ఒక హద్దును కలిగి ఉంటాం. ఆ పరిమితి ఏమిటి? అది సంకుచిత మైన ఆలోచనా, అజ్ఞానం **మాత్రమే.** మన

ప్రస్తుత స్థాయికి సంబంధించి, మనం దూరంగా ఉండలేని, దాని నుంచి విశాల భావాలు వరకు వెళ్లడమే. అది నిజ స్థితి యొక్క అసలు స్థితి అని అర్థం. కానీ అది ప్రధానంగా మనం ఉపయోగించే పద్ధతులపై ఆధారపడి ఉంటుంది. మన పరిమితులు, బంధనాలు జోడించే మార్గాలపై మనం ఆధారపడి పడినట్లయితే, మనం ఖచ్చితంగా సత్యం యొక్క స్థితికి దూరంగా ఉంటాం- నిరపేక్ష. కొందరు వ్యక్తుల ప్రవర్తనకు తగిన విధంగా కొన్ని పద్ధతులు ఉండవచ్చు, కానీ ప్రాథమికంగా తప్పు కావచ్చు లేదా ఇతర విధాలుగా అసమర్థంగా ఉండవచ్చు, మరియు ఒక పిల్లవాడితో ఆడుకోవడానికి ఒక ఆటబొమ్మగా పనిచేయవచ్చు, కేవలం తాత్కాలికంగా అతనికి ఒక తాత్కాలిక మైన ఉల్లాసాన్ని అందించవచ్చు, అయితే ఇది మరింత ఎక్కువ ఆనందాలను పొందడానికి ప్రలోభానికి దారితీస్తుంది. బహుశా ఆ మంత్రమే అతన్ని సంతోషమార్గంలోకి మరింత ప్రేరేపించవచ్చు. కాని, దాని ఆకర్షణతో అతడు ఉన్నంత కాలం అతని ప్రగతి స్తంభించిపోతుంది. దానిని బావి లోని ఒక కప్పతో పోల్చవచ్చు, అది తన సంకుచిత (స్థితిని) భావాలతో మొత్తం విశ్వాన్ని భావిస్తుంది. కాని మన ప్రస్తుత స్థాయి మనలో ఒక ఉన్నతమైన ఆనందానుభూతిని ప్రేరేపించినప్పుడు, మనం అపరిమితమైన స్థితిలో కి వెళ్ళాలనే భావనను మేల్కొల్పవచ్చు.

## ABSORBENCY కలిసిపోవడం, లయం

తన గురువును భక్తి పూర్వకంగ ప్రేమించేవాడు తనకు చెందిన ప్రతి దానిని ఆయన ఆధీనానికి అంకితం చేస్తాడు. తన గురువులో సంపూర్ణలయాన్ని పొంది లోపల, బయట అంతటా ఎల్లప్పుడు ఆ గురువునే చూస్తాడు. అదే విధంగా ఒకటే అయినటువంటి ఆ 'సత్' లో లయాన్ని పొందినవాడే ఎల్లెడల ఆ దైవమే ప్రత్యక్షమయినట్లు చూస్తాడు. ఎందువలనంటే అతడి ఆలోచనా ప్రవాహం ప్రతీది అసలు దివ్యధారతో కలిసిపోవడం వలన, సతత్వం ప్రతీదానినుండి వెలువడుతున్నట్లు

అనుభూతి చెందుతాడు. సత్త్వంలో లయం పొందడం అంటే తన స్వవిషయం దేన్నిగురించి ఎరుకలేకుండ ఉండడం. తన శరీరం, మనస్సు, ఆత్మ, తనలో ఉన్న మరి దేన్ని గురించి అతడికి ఎరుక ఉండరాదు. నిజానికి అదే అసలైన ద్రైవిక స్థితి. ఏమైనప్పటికి పరిమితులు కొంతవరకు ఉండవచ్చు. అది సహజమే. ఎందువలనంటే వస్తువులు చెక్కుచెదరకుండా ఉంచే సంకల్ప క్రియ చే ఏర్పడిన గ్రంథి పని చేస్తూనే ఉంది. అది తీసివేయబడినట్లయితే ప్రపంచం తన ఉనికినే పోగొట్టుకుంటుంది. నీ శరీరం ఉండగానే అటువంటి అస్తిత్వస్థితిని పొందినట్లయితే జీవితంలో అదేస్థితిని నువ్వు అనుభవించడం జరుగుతుంది. ఈ రోజున కూడ ఉన్నతస్థాయికి చెందిన యోగి ఆ అంతిమ స్థితికి వచ్చినట్లయితే అతడు దానిని దర్శించడం సాధ్యమవుతుంది. ఏమైనప్పటికి హృదయ చక్షువుతో చూడని విషయాలను గురించి మాట్లాడడం మిక్కిలి అనుచితం.

నన్ను వ్యక్తిగతంగా చూసే అవకాశం మీకు దొరకనంత కాలం నేను మీతో ఇప్పటికే ఉన్నాను అని భావించండి. మీలో శోషించుకోడాన్ని పెంపొందించడానికి ఇది మీకు సహాయపడుతుంది.

## ABSORBENCY IN BRAHMAN బ్రహ్మములోని శోష్యము

స్వేచ్ఛ అనే ఆలోచన ఇంకా నిలిచి ఉంటే, లేదా ఏ విధంగానైనా అతను ఆ భావనకలిగి ఉంటే, అతను సంకెళ్ళనుండి విముక్తి పొందలేడు. స్వేచ్ఛ అనే చైతన్యం కూడా పోయినప్పుడు, ఆ అద్భుత స్థితి తాను పొందుతాడు. అసలు వాస్తవం అనే ఆలోచన కూడా లేదు. అనంతంతో తాను ముందుకు సాగటం లేదని ఆయన అభిప్రాయపడ్డాడు. పరిస్థితి పూర్తిగా కరిగిపోయిందని లేదా అనంతం మనలోకి పూర్తిగా కుమ్మరించబడిందని వర్ణించవచ్చు. అన్నీ కరిగిపోయినప్పుడు, ఎక్కడా కనబడదు. బ్రహ్మములోని శోష్యము ప్రారంభమౌతుంది. కాని మానవునికి అంతిమ దశను సాధించటానికి ఇంకా ముందుకు సాగతాం.

## ABSORPTION లీనమవడము

అందువలన ఏకాగ్రత అనే పదంలో ఉన్న అంతరార్థాన్ని గురించి పట్టించుకోకుండ, ఆది మూలంనుండి తనకు వస్తున్న ఆ దివ్యజ్యోతిలో తాను లీనమవడమే సాధకుడికి గల ఒకే ఒక సరైన సందర్భంలో ఏకాగ్రత అన్న ప్రశ్న ఎంత మాత్రం ఉత్పన్నం కాదు. అతడు ఎల్లప్పుడు ఏకాగ్రతగ కాని మరొకటిగా కాని వివరించుటకు సాధ్యం కాని దానితో ఉంటాడు. ఏకాగ్రత దానిలో యిమిడివున్న అంతరార్థాలన్నింటితో పాటు బంధమును ఏర్పరుస్తుంది. అది ఎటువంటి ఉపయోగము లేనిది కావడం వలన నేను "నైకాగ్రత" (non-concentration) అని పిలిచేదాని శక్తి మాత్రమే సాధకుడికి జ్ఞానం యొక్క మహోన్నత మండలాలకు ప్రవేశాన్ని కలుగజేస్తుంది. ఆ

మార్గంలో ముందుకు పోతుండగా దివ్యతేజస్సుతో తనను తాను ప్రకాశింపచేసికొనేటట్లు అతడు మూలశక్తిని గ్రహించుకుంటూనే ఉంటాడు. “నైకాగ్రత” అనే పదం దేనిని సూచిస్తుంది? స్పష్టంగా అది ఉప్పొంగుతున్న ఆలోచనల ప్రవాహానికి సంబంధించినటువంటి ఒక స్థితిని సూచిస్తుంది. కాని దానికి రెండు అంశాలున్నాయి; ఒకటి ఆలోచనాప్రవాహము మన ఎరుకకు తెలియకుండ ఉన్నప్పుడు; రెండవది మనం ఎరుకను కలిగివుండి దాని ప్రభావాన్ని మనస్సుపై తెచ్చుకున్నప్పుడు. ఇది అనగా రెండవది నిస్సందేహంగ ఒకానొక చిత్తచాంచల్యస్థితికి సమానమవుతుంది. అది ముఖ్యంగ మనం ఏదో దుఃఖము, వ్యాకులమును గురించి చింతనపడుతున్నప్పుడు సంభవిస్తుంది. మొదటి అంశం విషయంలో ఆలోచనాప్రవాహం ఎడతెగక సాగుతున్నప్పటికి దానివలన కలిగే ఆటంక ప్రభావం మనస్సుపై పడదు. సామాన్యంగ యీ మానసికస్థితి కలత పెట్టేదిగ ఉండడం అరుదుగా జరుగుతుంది. ఈ రెండంశాలను దృష్టిలోకి తీసికొన్నప్పుడు రెండవది ఏకాగ్రతగ తెలియబడే స్థితికి పూర్తిగా సరిపోలి ఉంటుందని నేను చెప్పగలను. కాని వాటి మధ్యగల వ్యత్యాసం ఒక్కటి మాత్రమే. అది ఇక్కడ దైవ చింతనకు బదులుగ అతడి చిత్త చాంచల్యము, వ్యాకులమే అతడి ఏకాగ్రతకు లక్ష్యము అవుతుంది. అందువలన దానిని అసమగ్ర ఏకాగ్రతగా తీసికొనవచ్చు. దాన్ని మనకు తెలియకుండానే ప్రయత్న బలంతో నిలుపుకుంటాం. ఈ రెండు సందర్భాలలోను (అనగా తెలిసి చేసే ప్రయత్నం చేతను, తెలియకుండ చేసే ప్రయత్నం చేతను) ఫలితం ఒక్కటే. అది బరువు తనం, జడత్వం, అలసత్వం. ఏకాగ్రత అనే పదంలోనే కృత్రిమ భావం యిమిడి ఉంది. ఆ కారణంగా ప్రయత్నం చేయడం తప్పనిసరి. ఆలోచనా ప్రవాహం దానంతటదే నిరాఘాటంగా జరుగుతున్నప్పుడు, అది మనం సామాన్యంగా అర్థం చేసుకునే ఏకాగ్రత స్థితికి చాల దగ్గరగ పోలి ఉంటుంది. అందువలన దానికి సరైన పదము “నిమగ్నత”. అది సహజపద్ధతి. సరైన విధానంలో చేసే ధ్యాన ఫలితంగా అది తనంతట తానే వస్తుంది. నిమగ్నత అనే భావంలో తీసికొన్న ఏకాగ్రతే (ఆలోచనా ప్రవాహంతో కూడి, మనస్సుపై ఎటువంటి ప్రభావం కలిగించని నైకాగ్రత నిజమైన స్థితి. అది విభిన్న రీతులలో, విభిన్న స్థాయిలలో ఉండవచ్చు. ఒకటి నిమ్నస్థాయి ఏకాగ్రత, ఇంకొకటి ఉన్నత స్థాయి ఏకాగ్రత, మరొకటి అత్యున్నత స్థాయి ఏకాగ్రత కావచ్చు. ఇప్పుడు వీటిలోని సామాన్యాంశము "ఏకాగ్రతను బయటకు తీసినట్లయితే మిగిలేవి నిమ్నము, ఉన్నతము, అత్యున్నతము మాత్రమే. ఆ విధంగా పరతత్వము వైపుకు మన ప్రయాణాన్ని సాగించవలసి ఉంది. దానికి భిన్నంగ మన ఆలోచన ఏకాగ్రత భావంలోనే చిక్కుకొని ఉన్నట్లయితే, మనం ఉన్నతంగ వెళ్ళేటట్లు ప్రోత్సాహం కలిగించడానికి మన అంతరిక శక్తి పూర్తిగా పని చేయదు.

అందువలన ఎటువంటి నిర్బంధమైన పట్టుదల ప్రయత్నం లేకుండ సంకల్ప రూపంలో (సూక్ష్మ భావం) ఆ ఆలోచనను చేపట్టడమే సరైన మార్గం. ఎటువంటి కృత్రిమత్వమును, నిర్బంధమును విధించక సరళము, సహజము అయిన పద్ధతిలో దానితో ముందుకు పోవాలి. సహజమార్గంలో అనుసరించే విధానం అటువంటిదే. వాస్తవానికి అది చిట్టచివరనున్న ఆ స్థితినే గురువర్యులు ప్రాణాహుతిద్వారా మొదటినుండే ప్రవేశ పెడుతుంది. ప్రారంభంలో అది అభ్యాసికి అప్పుడప్పుడు మాత్రమే గోచరిస్తుంది. అయినప్పటికీ నిరంతర సాధన తరువాత ఆ స్థితే అతడిని పూర్తిగా ఆవరిస్తుంది. అందువల్లనే, ధ్యాన సమయంలో తరచు ఆలోచనా పరంపర కనపడినప్పటికీ, సహజమార్గ సాధన చేసే వ్యక్తి ఒక విచిత్రమైన ఏకాగ్రతా స్థితిని అనుభవం చెందుతాడు. దానినే “నిమగ్నత” అని వివరిస్తే మరింత బాగుంటుంది

## ABUDIYAT అణచివేయబడిన

మనిషి తన స్థాయికి దూరంగా ఉండకూడదు. మరియు ఈ స్థాయిని ABUDIYAT (Subdued) అబుదియత్ (అణచివేయబడిన) అని పిలుస్తారు. కర్త (ప్రభువు) యొక్క ఇది విషయానికి అవసరమైన వస్తువు. నేను తరచుగా రాసినట్టు, అహంతో ఉన్న భారం చాలా తేలికఅవుతుంది. దీని తరువాత ప్రయోజనం నెరవేరుతుంది.

## ACTIVITY చైతన్యం

ప్రారంభమైన చైతన్యం, చివరకు చేతనకు ఆధారభూతమైన అచేతన భావన బయటపడే వరకూ కొనసాగినది. ఇదే అన్ని భావములకు మూలమైనది. ఈ స్థితిలోనే మహోన్నతమైన దానిని వెదకి చూడవలెననే ఆకాంక్షలు ప్రారంభమై మతములకు ప్రాతిపదిక అయినది. మనలో అప్పటికే ఉద్భవించియున్న చేతన, తన మౌలిక అచేతన స్థితిని (Non-existent state) మనకు గుర్తుచేసింది. దానిని (చేతనను) గురించి ఆలోచించినపుడు తత్పూర్వపు అచేతన స్థితి ఎఱుకకు వచ్చింది. ఈ విధముగా చైతన్యం అచేతనను గుర్తుచేయగా, అచేతన చేతన అంతరార్థమును విశదం చేసింది. ఈ రెండు పరస్పర వ్యతిరేకములు ఈ విధముగా మనకు తెలియ వచ్చినవి. చేతన ప్రారంభస్థితి ఇంచుమించు చైతన్య రహిత స్థితిని పొంది ఉంటుంది.

## ACTUAL PATH సరైన మార్గము

నా సహచరులలో కొందరిని శారీరకంగా చూడాలని నేను ఎంతో ఆతృత చెందుతాను. వారి హృదయంలో నాపై గల అనురాగ భావతీవ్రతే దానికి కారణం. ఈ భావం వారిలో తగ్గినప్పుడు నాలో కూడ స్వల్పంగా తగ్గుతుంది. మన ఆలోచన ప్రతిధ్వనించే మూలమును (Base) తాకి చుట్టూ ఉన్న నీటిలో తరంగాలను సృష్టించగల మార్గం యిది మాత్రమే. నేను మీ అందరిని గురించిన తలంపులో మునిగి ఉండడానికి యిష్టపడతాను. ఒక విధంగా అది నేను వివిధత్వము వైపుకు మళ్లినట్లుగా అర్థం చేసికొనవచ్చు. సాధారణంగా మనం మొదట వివిధత్వము నుండి ఏకత్వానికి పోతాము. కాని అంతములో మార్గము మారి మనం మరల వివిధత్వము వైపుకు పయనించ నారంభిస్తాము. మనం ఎక్కడనుండి బయలుదేరామో తుదకు అక్కడకే చేరాల్సి ఉందని దానర్థం. పరతత్వము వైపుకు మన ప్రయాణంలో, ఆరాధన విషయంలో కాని మరే విషయంలో కాని, మనం అదే మార్గాన్ని అనుసరించడం అవసరం. వాస్తవానికి అదే అసలైన ఆధ్యాత్మిక మార్గం. కాని దైవ కృపచే ఎవరైన యింకా అతీతంగా వెళ్లినప్పుడు, అతడు ఏకత్వము, వివిధత్వము అనే యీ రెండు స్థితులతోను సంబంధం కల అత్యున్నత శ్రేణికి చెందిన వాడైతేనే కాని, మూలము యొక్క ఎరుకను (consciousness of the Base) కూడ నిలుపుకొనడం కష్టమవుతుంది.

## ADAPT స్వీకరించడం

ఈ మార్గంలో బాహ్య పరిస్థితులను మార్చడం అనే ప్రశ్నే పొసగదు. దైవ సంకల్పానికి విధేయతను అలవరచుకోవడానికి అభ్యాసి పరిస్థితులకు అనుగుణంగ సర్దుకుపోవడం మేలు. దైవ సంకల్పం ప్రబలమైనట్టిది. పరిస్థితులు దాని ఫలితాలు, వాటిని దైవానుగ్రహఫలితంగా వచ్చిన కానుకలుగా స్వీకరించడం మనం నేర్చుకోవాలి. సహజంగ సామాన్య మానవుడికిది అంత సులభమైన పని కాదు. అందుచేతనే ప్రకృతి సిద్ధమైన పరిమితులు అతనికి మితిమీరిన దుఃఖాన్ని కలిగించేవిగ కనబడుతాయి. కాని తన ఆధీనంలో లేని ఈ పరిస్థితుల గురించి వ్యాకులం చెందడానికి బదులు తన స్థూలస్థితిని సరిదిద్దుకోడానికి శక్తిని వినియోగించడం యింకా మేలు.

## ADDRESS చిరునామా

నా అసలు చిరునామా ఎలా తెలుసుకోవాలో మీరు నన్ను అడుగుతారు. లేఖన భాషలో నేను ఇలా అనవచ్చు: "నిన్ను నీవు

సాక్షాత్కరిచేసుకున్నప్పుడు నా చిరునామా మీకు తెలుస్తుంది." కానీ నేను దానికి సమాధానం ఇవ్వడానికి ఇష్టపడతాను, "నువ్వు మాత్రమే అయినప్పుడు" అని జవాబిస్తాను. అంటే, మీరు నన్ను స్వయంచాలకంగా మీలో చూడటం ప్రారంభించాలి, ఉద్దేశ్యపూర్వకంగా కాదు; లేదా అదే పరిస్థితి మీలో ఏర్పడినప్పుడు, అప్పుడు మాత్రమే మీరు నా నిజమైన చిరునామాను తెలుసుకోగలుగుతారు. ఇవన్నీ ధ్యాన సాధనద్వారా నే వస్తాయి. ప్రియమైన సోదరా, పరిపూర్ణత కొరకు ప్రయత్నించడానికి ఫీల్డ్ లోనికి ప్రవేశించండి. నాకు ఆఫ్ టేక్. ఇది ఏ మాత్రం కష్టం కాదు. తనను తాను నిర్ద్వందుడిగా చేసుకున్న వ్యక్తి కే తనలో తాను వదులుకోవడం మాత్రమే. అప్పుడు అంతా దానంతట అదే వస్తుంది.

**<u>ADMIRE ఆరాధించు</u>**:

ఈ విశ్వము ఏ తీరున ఉద్భవించియుండును యోచించుటకంటెను ఆ సృష్టికర్తను శ్లాఘించవలెనని నేను సలహా ఇచ్చెదను. నిజస్వరూపం వాస్తవ స్థితిలో ఉన్నట్లు తెలుసుకున్నప్పుడు మాత్రమే ఈ అద్భుతం సృష్టి ఎలా ఏర్పడిందో మీకు తెలియజేస్తుంది.

**<u>ADI-GURU: (LALAJI)</u>**

మహాత్ములు యాదృచ్ఛికంగా జన్మించరు. ప్రపంచం వారికోసం ఆతురతతో ఎదురు చూస్తున్నప్పుడు వారు అవతరిస్తారు. ప్రకృతి ధర్మం అటువంటిది. ఆధ్యాత్మికతకు పుట్టినిల్లయిన భారతదేశం పురాతనమైన తన యోగవిధానాన్ని పూర్తిగా మరచిపోయి, అంధకారంలో కొట్టుమిట్టాడుతూ ఉంది. సూక్ష్మమైన ఆధ్యాత్మికత స్థానాన్ని స్థూలమైన భౌతికత్వం ఆక్రమించింది. అజ్ఞానమనే నీలిమేఘాలు అన్ని దిశలా అలుముకుంటున్నాయి. ప్రాణాహుతి యోగప్రక్రియ హిందువులకు పూర్తిగా పరాయిది అయిపోయింది. ఆధ్యాత్మికత నిలద్రొక్కుకోలేక నిస్సహాయంగా ఊగిసలాడుతున్న ఈ దశలో, పరిస్థితులను చక్కదిద్దడానికీ మానవజాతిని ఉద్ధరించడానికీ ఒక మహానుభావుడు అవతరించవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

1873వ సంవత్సరం, ఫిబ్రవరి 2వ తేదీ, వసంతపంచమి పర్వదినాన, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఫరూకాబాద్ జిల్లా ఫతేఘడ్ గ్రామంలో ప్రకృతి శక్తి సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ రూపంలో ఈ భూమిపై అవతరించింది. సంవత్సరంలో అత్యంత ఆహ్లాదకరమైన వసంత ఋతువుతో ఆ శుభదినం ఎంతో మనోహరంగా సమన్వయం చెంది, ప్రతి

ఒక్కరి హృదయంలోనూ వసంత శోభను చిలకరించింది. వీరి రాక తోడ్కొని వచ్చిన ఆ ఆనందవేళ ఆధ్యాత్మిక జాగృతిలో ఒక క్రొత్త శకాన్ని పరిచయం చేసింది. అది మానవజాతి మనుగడకు సంబంధించిన సమస్యకు ఆచరణాత్మక పరిష్కారాన్ని వాగ్దానం చేస్తున్నది. ఆధ్యాత్మిక రంగంలో వారు తీసుకువచ్చిన మహా పునరుద్ధరణను తలచుకుంటే చాలు, భక్తి పారవశ్యంతో పరవశించిపోతాం. మహా మహా ఋషులను సహితం కలవరపెడుతున్న మనుగడకు చెందిన సమస్యకు సులభమైన పరిష్కారాన్ని వారు తెలియజేశారు.

ఈ దివ్యపురుషుడు ఒక గౌరవనీయమైన 'కాయస్థ' కుటుంబంలో జన్మించారు. వారి బాల్యంపై వారి మాతృమూర్తి ప్రభావం ఎక్కువగా ఉండేది. మహోన్నత మనసు కలిగి, నిరాడంబరంగా ఉండే ఆ మాతృదేవత ఎక్కువ సమయం దైవారాధనలూ, పూజాపునస్కారాలతోనే గడిపేవారు. తల్లిగారి ప్రభావంవల్ల వారికి బాల్య దశలోనే దైవప్రేరణ కలిగింది. ఒకరోజు ఒక సంఘటన జరిగింది. వారు తమ తోటి పిల్లలతో ఆడుకుంటున్న సమయంలో, తాము జన్మించింది ఇలా ఆడుకోవడానికి కాదనే భావనను ఏదో దివ్యశక్తి వారిలో మేల్కొలిపింది. దానితో వారేమిటో తెలుసుకొని, వారు చేపట్టవలసిన బృహత్కార్యానికి తమను తాము సన్నద్ధం చేసుకోవాల్సి వచ్చింది. వారి ఆత్మ జాగృతమయింది. వారు చిత్తశుద్ధితో అందుకు నిమగ్నులయ్యారు. కేవలం ఏడు మాసాల్లోనే వారు పరిపూర్ణత్వాన్ని పొందారు. నిజంగా వీరిని ఒక అపూర్వ ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అప్పటినుండి వారు తమ జీవితాన్ని పూర్తిగా ఆధ్యాత్మికతకే అంకితం చేశారు. వారే మన సంస్థ ఆది గురువర్యులు.

మితస్వభావమూ, సహనమూ, భక్తిభావమూ మూర్తీభవించిన వ్యక్తి వారు. ప్రాణాహుతి ద్వారా యోగశిక్షణనిచ్చే ఒక నూతన శకం వారితోనే ప్రారంభమయింది. ఈ శిక్షణలో వారు సమర్థగురువులు. గృహస్థ ఆశ్రమంలోనే ఉంటూ, సంసార జీవితాన్ని కొనసాగిస్తున్న మానవుడిని ఒక జన్మలోనే పరిపూర్ణుడిని కావించే పద్ధతిని వారు తెలియజేశారు. గృహస్థ జీవితంలోని కష్టాలూ, కడగండ్లే వ్యక్తి ఆధ్యాత్మికోన్నతికి అవసరమయ్యే తపస్సూ, త్యాగములు అని వారు చెబుతూ ఉండేవారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఆధ్యాత్మిక శిక్షణాపద్ధతిని వారెంతగానో సరళం చేశారు. దివ్యజ్యోతి స్వరూపుడైన మన ఆది గురువర్యులు గొప్ప సామర్థ్యంతో, ఆధ్యాత్మిక హుందాతనంతో తమ జీవితంలోని ప్రతిక్షణాన్నీ మానవాళి అభ్యున్నతి కోసం వినియోగించారు. వాస్తవానికి ప్రకృతి ప్రసాదించిన అసాధారణ వ్యక్తి వారు. ఆధ్యాత్మిక రంగంలో వారు చేసిన కృషి సాధారణ ఊహకు అందనిది. వారు ఈ రంగంలో చేసిన విశిష్ట

పరిశోధనల కారణంగా అత్యున్నత ఆధ్యాత్మిక స్థితిని మానవుడు అతి తక్కువకాలంలో చేరుకోగలగడం సుసాధ్యమూ, ఆచరణ సాధ్యమూ అయింది. మెరుగు పరచబడిన రాజయోగ పద్ధతిని వారు పరిచయం చేశారు. అది ఆ తర్వాత 'సహజమార్గం' గా పేరొందింది. దాదాపు 36 సంవత్సరాలు మానవాళికి సేవ చేసిన ఆ ఆధ్యాత్మిక మేధాసంపన్నుడు తమ 58వ ఏట, అంటే 1931వ సంవత్సరం ఆగష్టు 14వ తేదీన తమ భౌతికరూపాన్ని విడిచి వెళ్ళిపోయారు. వారి జీవితకాలంలో వారు చేసిన కృషి ఊహకందనిది. వారి గొప్పతనాన్ని రాబోయే తరాలవారు తెలుసుకుంటారు.

## ADITYAVARNAM TAMASAH PARASTAT “ఆదిత్య వర్ణం” పరతత్వ స్థితి

"ఆదిత్య వర్ణం తమసః పరస్తాత్” భగవద్గీత యొక్క అర్థాన్ని నాకున్న కొద్దిపాటి శక్తిని అనుసరించి వివరిస్తాను. అధ్యాయంలో ఎనిమిదవ తొమ్మిదవ శ్లోకంలో సమస్త ఉపాసనల లక్ష్యమైన ఆ అనంతత్వం యొక్క తేజో స్వరూపాన్ని శ్రీకృష్ణపరమాత్మ వర్ణించారు. ఇదే సమస్తం ప్రారంభమైన ప్రదేశము. ఆదిత్య వర్ణంలో "ఆది" అనే మాట దీనిని సూచిస్తోంది. కాని దానికి ఆవల యింకా సున్నితమైన సత్ తత్వము యొక్క ప్రదేశం ఉంది. దీనినే శ్రీకృష్ణ పరమాత్మ అదే అధ్యాయంలోని ఇరవై, ఇరవై ఒకటి శ్లోకాలలో వర్ణించారు. ఇది సమస్త ప్రారంభానికి అతీతమైన ప్రదేశం. మనం సామాన్యంగ అర్థం చేసుకునే భావంలో అక్కడ ఉపాసన అక్కడ ఉపాసన కూడ అంతమవుతుంది. ఆస్థితిని సహజ పద్ధతిలో యింకా రుచిచూడని వారికి ఉపాసనాంతాన్ని గురించి చెప్పడం ప్రమాదకరం కావున వారికి “ఆదిత్య వర్ణం” ను పరతత్వ స్థితి యని వివరించడం శ్రేయస్కరం.

## ADOPT ఆచరించడం

చిన్న చిన్న అల్పకారణాలకే నీకు తరచు కోపం వస్తోందని అన్నావు. ఈ చెడు లక్షణాన్ని ఎంతగానో విమర్శిస్తూ వ్రాసిన విషయాన్ని నీవు గ్రంథాలలో చదివే ఉంటావు. అయినప్పటికి దీనిని జయించలేక పోతున్నావు. అప్పుడు నీ విద్యవలన నీకు ఒరిగిందేమిటి? స్వామిరామకృష్ణ పరమహంసను గురించి ఒక సంఘటనను చెబుతారు. ఆయన బాలుడుగా ఉన్నప్పుడు చిన్న పిల్లల పాఠశాలలో చదువుతూ ఉండేవారు. ఒక రోజున ఆయనకు ఒకపాఠం యిచ్చి చదువుకు రమ్మని చెప్పారు. ఆ పాఠం "ఎల్లప్పుడు సత్యమునే పలుకుము” అని. దాన్ని అభ్యసించడానికి ఆయన ప్రయత్నాన్ని కొనసాగించారు. ఆ పాఠాన్ని అభ్యసించడం అయిందా అని

ఉపాధ్యాయుడు ఎప్పుడడిగినా ఆయన "యింకాలేదు" అని మాత్రమే సమాధానంయిచ్చేవారు. కొంతకాలం గడిచిన తరువాత తాను ఈ పాఠాన్ని బాగా అభ్యసించానని ఉపాధ్యాయుడికి చెప్పారు. అంత చిన్న వాక్యాన్ని నేర్చుకోవడానికి అంత కాలాన్ని ఎందుకు తీసుకున్నావని ఆశ్చర్యంతో ఉపాధ్యాయుడు అడిగారు. అందుకు ఆయన అప్పటివరకు తన దైనందిన నిత్యకృత్యంలో దానిని ఆచరించడం అభ్యసించలేక పోయానని వినమ్రంగా సమాధానం యిచ్చారు.

**ADVAITA అద్వైత**

అద్వైత సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నవ్యక్తి ఆదిలోనే భిన్నత్వంలో ఏకత్వాన్ని చూస్తాడు. ఆ స్థితిలోకి వచ్చినప్పుడే ప్రశ్న దానంతట అదే కరిగిపోతుంది.

**ADVANCE ముందుకు**

నా కంటే నా సత్సంగులు మరింత ముందుకు సాగాలన్నది నా ప్రగాఢ వాంఛ. కాని ఇదంతా వారి ప్రేమ, శ్రమ, దేవుని కృప మీద ఆధారపడి ఉంటుంది. ప్రేమ, శ్రమ ఉన్నప్పుడు అనుసంధానం ఏర్పడి మన మొర తప్పక గురుదేవులకు చేరును.

**ADVICE సలహా**

అన్వేషకులకు సలహాపూర్వకముగా ఒక విషయాన్ని చెప్పదలచినాను. మనస్సుతోనే మనస్సును అర్థం చేసుకోవచ్చు. అట్లే దైవత్వముతోనే దైవత్వము అర్థమౌతుంది. మరొకవిధంగా చెప్పాలంటే దివ్యత్వము కొరకు మనము దైవికమైన శక్తిని వినియోగించాలి. సూర్యుడు ఎల్లప్పుడు వెలుగుతూనే వుంటాడు. అయితే, ఆయన కాంతిని పూర్తిగా పొందడానికి నీవు, అవరించియున్న మేఘాలను తొలగించుకోవలసి వుంది. దీనికై, అసలు ఉనికి యొక్క అంతరాశాన్ని స్పృశింపగల విధానము అత్యవసరము.

**AFFLICTIONS** క్లేశములు

క్లేశములు ఆనందానికి వ్యతిరేకమైనవని సామాన్యంగా భావిస్తారు. వాస్తవానికి అవే సత్చైతన్యాన్ని (Consciousness of the Real) మన హృదయంలో పునరుజ్జీవింప చేసే ఏకైక వస్తువుగా రూపొంది, శాంతి ప్రగతి పథంలో మనం పయనించడానికి సహాయపడుతాయి.

వేరొకచోట ఆయన {లాలాజీ మహరాజ్} తన సహచరుల్లో ఒకరికి యీ విధంగా వ్రాసారు.

"క్లేశములు, దుఃఖముల విషయానికి వస్తే అవి నాకు కూడ వున్నాయి. వేరొకరికైతే అవి భయంకరంగా వుండేవేమొ. అనేక మారులు భోజనానికి ఏమి లేకుండ వుండేది. నాకున్న అనేక మంది బిడ్డల్ని, నాపై ఆధారపడిన చాలామందిని, నేను పోషించాల్సి వచ్చేది. ఇంతేకాక, కొన్ని సమయాలలో నేను యితరులకు కూడ సహాయం చేయవలసి వచ్చేది. దీన్ని తప్పించుకోడానికి నాకు సాధ్యమయ్యేది కాదు. బాధ్యత అంతా నాపై మాత్రమే వుండేది. దాన్నంతటిని నేనే నిర్వహించాల్సి వచ్చేది. కుటుంబం మొత్తం కప్పుకోడానికి ఒకే ఒక రజాయి వుండేది. అది కూడ బాగా చినిగిన దూదితో వుండేది. కాని నేను మాత్రం దాన్ని దురదృష్టం యొక్క ప్రదర్శనగానే తీసుకున్నాను. కాలంతోపాటు అది కూడ గతించింది. నా అస్తిత్వమంతటా ప్రధానంగా వున్న సతతత్వంతో పోల్చినప్పుడు ఇదంతా ఏమాత్రం ముఖ్యం కాదని నాకనిపించింది. అందువలన అదే జన్మరాహిత్యానికి అసలైన మార్గమని భావించి నేను వాటిని సదా చిరునవ్వుతో స్వీకరించాను."

అనేక మందికి నా ఆధ్యాత్మిక సేవ అవసరం లేనట్లు తెలుసుకున్నాను. అందువలన ఎటువంటి సేవకైన, అది ఆధ్యాత్మికం కాని, శారీరకం గాని, నన్ను అర్పించుకోడానికి నా మట్టుకు నేను సదా సిద్ధంగానే ఉన్నాను. అప్పుడు వారు సుఖ సౌఖ్యాలను పొందడానికి నానుండి కనీసం శారీరకమైన సేవనైనా పొందనీయండి. ఆ కారణంగ నేను కొంత అసౌకర్యానికి గురయినప్పటికి నేను లెక్క చేయను. ఎందుకంటే, నాకు యిప్పటికే శారీరక బాధలు అనేకం ఉన్నాయి. అందువలన వాటికి కొంచెం చేర్చడం వలన పెద్ద యిబ్బందేమీ లేదు. శారీరక బాధలన్నింటిలోను కూడ నేనొక వింత రకమైన ఆనందాన్ని, సంతోషాన్ని అనుభవిస్తాను. మహా చక్రవర్తులు కూడ దాన్ని పొందలేరు.

## AHAM BRAHMASMI అహంబ్రహ్మాస్మి: (నేనే బ్రహ్మము)

(నేనే బ్రహ్మము): బహుశా ఈ కాలంలో జ్ఞాని అనబడేవానికి ఉండవలసిన సర్వసమ్మతమైన లక్షణం ఇదే. తాను సాధించానని నటించి, ఇతరులపై రుద్దడానికి జ్ఞాని అని పిలువబడేవాడు ఇటువంటి వాక్యాలను యాంత్రికంగా వల్లిస్తూ వుంటాడు. ఊరకే వాక్యాలను వల్లించినంత మాత్రమున వాస్తవమునకు ఎవరూ జ్ఞాని కారు, అంతరంగంలో ఆ స్థితికి

చేరినపుడు, మరింత ఖచ్చితంగా లయమైనపుడు మాత్రమే జ్ఞాని అనిపించుకుంటాడు. చెప్పాలంటే 'జ్ఞాని' అనే పదము అభ్యాసికి లభించిన స్థాయిననుసరించి అతనికి ఆ పరతత్వముతో గల విడదీయరాని అనుబంధపు భావనా చైతన్యంకల అంతరంగిక స్థితికి వర్తిస్తుంది. (ఈ పుస్తకములో చెప్పబడిన విషయమును అనుసరించి,) అంతిమ గమ్యమునకు మనము చేయు ప్రయాణంలో మనలో ఏర్పడు ఒకానొక ఆధ్యాత్మిక స్థితి ఇది. ప్రతి గ్రంథివద్ద దీనికి సంబంధించిన చైతన్యపుస్థితి కొద్దిగానో, గొప్పగానో ఏదో ఒక విధంగా అనుభవమునకు వస్తుంది. ఉన్నతోన్నత స్థితులకు వెళ్ళేకొలది ఇది మరింత సున్నితంగా సూక్ష్మతరంగా మారుతుంది. దీనిలో సాధారణంగా మూడు దశలున్నాయి. అతి నిమ్నదశలో ఇది సోహం అనే (ఆత్మ, బ్రహ్మల) విడదీయరాని స్థితి, భావనారూపంలో వుంటుంది. తరువాతి దశలో "సర్వఖల్విదంబ్రహ్మ" అనే విధముగా మారుతుంది. అంటే, ఇందులో బ్రహ్మైక్యత అను విడదీయరాని స్థితి ధ్వనిస్తుంది. చివరి దశలో ఇది, "అంతయూ ఆ బ్రహ్మము నుండే" అనే భావనగా మారుతుంది. పూర్వపు దృక్పథాలన్నీ తొలగిపోయి వుంటాయి.

మొదటిది వ్యక్తిగత అస్తిత్వానికి (individuality) సంబంధించినది కాగా, మూడవది సర్వాంతర్యామిత్వానికి (universality) సంబంధించినది. రెండవది మధ్యంతర దశ మాత్రమే. చివరకు అది సర్వాంతర్యామిత్వానికి దారితీస్తుంది. జగతిలో ప్రసిద్ధులైన మహాత్ములలో అనేకులు మొదటి దశకు దాటి పైకి వెళ్ళలేకుండిరి. అయినప్పటికి భారతదేశ ఋషులలో అధిక సంఖ్యాకులు ఆ దశను దాటి సుదూరంగా వెళ్ళారు. ఈ స్థితులన్నీ ప్రతిబిందువు వద్ద ఉన్నాయి. అవి సూక్ష్మత్వ పరిమాణంలో మాత్రమే విభిన్నంగా ఉంటాయి. ప్రతి అభ్యాసికీ ఈ స్థితులన్నీ అతడి ప్రగతి మార్గంలో అనుభవానికి వస్తాయి. కాని అవి అతడి ఎరుకకు రాక పోవచ్చు.

పెక్కుమంది మతగురువులు అభ్యాసియందు కొన్ని ఆధ్యాత్మిక స్థితులను నెలకొల్పుటకు అసహజపద్ధతులను అవలంబించుచున్నారు. కాని, యిది చాల లోపభూయిష్టమగు మార్గము. ఉదాహరణకు జ్ఞాన సాధనార్థము, అభ్యాసిలో 'అహం బ్రహ్మాస్మి' అనెడి స్థితిని సృష్టించుటకు, దానిని సదా తలంచుచు, ఆ పదములనే ప్రతిక్షణమును వల్లించుచు బాహ్యముగా ధ్యానించుమని అతనికి ఉపదేశింతురు. ఇది యాంత్రికమైన పద్ధతి. అందుచే అంతర స్థూలత్వమునకు దారితీయును. నిజమైన "అహం బ్రహ్మాస్మి" యనెడి స్థితి ఎన్నడును యిట్టి అస్వాభావిక మార్గమున కలుగదు. అవే పదములను మరిమరి వల్లించుటవలన అతని నాలుక వాటికి అలవాటుపడిపోవును. ప్రతిక్షణము వాని నోటినుండి ఆ పదములే దొరలుచుండును. అందువలన అతడు వాస్తవముగా జ్ఞానిని

అయ్యానను కొనుట అసంగతము. వందసారామాటలు వల్లించవచ్చును. తన భావనాబలముతో ప్రతిక్షణమూ, ప్రతి వస్తువూ బ్రహ్మమే అని బలవంతముగా ఊహించుకొనవచ్చును. కాని, ఆ స్థితినుండి మొదట ఉన్నంతదూరముననే ఎల్లకాలము వుందురు. ఈ సాధన అభ్యాసి చుట్టును కృత్రిమ వాతావరణమును సృష్టించును. అది, అతడెల్లప్పుడును బాహ్యముగా దానినే ఊహించుకొనునట్లు చేయును. అతడు ఆ మాటలు వల్లించు అలవాటు మానినతోడనే ఆ స్థితి మాయమైపోవును. ఇట్లు నెలకొల్పబడుననుకొనెడి అహం బ్రహ్మాస్మి స్థితి నిజముగా యదార్థము కాదనియు, అది కేవలము అబద్ధమును, ఊహాజనితమును ననుట ఇందుమూలముననే తేట తెల్లము. ఇదికాక అహం బ్రహ్మాస్మి స్థితి సాధారణముగా చాల ఉన్నతస్థితియని భావింపబడుచున్నది. కాని నిజమునకది సరికాదు. ఈ దశయందు మానవుడు కొంతవరకు మాయాబంధములనుండి విడివడినప్పటికి వాస్తవముగా దాని అంతిమ పరిమితులకు అతీతుడు కాడు. ఈ దశయందింకను తన ఉనికి ఎరుకలో యుండును. ఇది అతిసూక్ష్మ రూపమునన్నున్న ఫాల్యమేకాని యితరము గాదు. అదియే అన్నింటికంటెను గొప్పదైన జ్ఞానమనియు, దానికావల పొందవలసినది ఏమియు లేదనియు, వేదికలనుండి బోధనలు చేయువారు పూర్తిగా పొరపడినవారు. అది మన గమ్యస్థానము కాదు. మనము కేవలం తదుపరి దశయందు కాలిడుటకు దానినధిగమింతుము. అదియే సత్యమని గాని, అంతిమ గమ్యమని గాని భావించి, దానికే అంటిపెట్టుకొని ఎవరుందురో వారు తీవ్రప్రమాదమునకు లోనైన వారు. తుదకు మనము అహంభావముతో సహా అంతయు నశించిన స్థితికి చేరవలెను. చిట్టచివరకు మనము పొందవలసిన సంపూర్ణ లయావస్థ ఎట్టిదనగా అచట 'నేను' లేక 'అహం' అను ఆక్రందన సైతము శ్రుతి తప్పినట్లుండును. అహంబ్రహ్మాస్మి స్థితి, మనము సరియైన మార్గదర్శకత్వమున పురోగమించుచుండగా మనలోని చైతన్యము వలన తానుగా వుత్పన్నమగుచున్నది. మనలో అది స్పందనముల రేకెత్తించును. అటుపై మనస్సు ఆ స్పందనములను ప్రతిఫలింప జేయును. ఈ మనఃస్థితి ఆధ్యాత్మిక ప్రగతిలో ప్రతి దశయందును

"నేనే బ్రహ్మ", "అంతయును బ్రహ్మయే", "అంతయు బ్రహ్మనుండియే" అనెడి త్రివిధ రూపముల సాక్షాత్కరించును. త్రివిధాత్మకమగు ఈ స్థితియంతయు నిజమునకు బహురూపముల కానవచ్చెడి భిన్నత్వములో ఏకత్వనిరూపణమే. అది పిండదేశమున అపరిష్కృత రూపమున పొడచూపును. బ్రహ్మాండ మండలమున అది సూక్ష్మతరమగును. పరబ్రహ్మాండమండలమున అది అత్యంత సూక్ష్మ

రూపమునకు మారును. ఈ స్థితులన్నియు పదునారు వృత్తములందలి తొలివృత్తములోనే సమాప్తమగుచున్నవి.

**AILMENTS** రుగ్మతలు

నిజానికి శారీరక రుగ్మత ఆధ్యాత్మిక వ్యాధులను నివారించడానికి ఉద్దేశించబడింది. ఎందువలనంటే దానివలన కొన్ని సంస్కారాలు దగ్ధంకాబడి, సహన శక్తి కూడ పెంపొందుతుంది. సరైన విధానంలో సాధన చేసేవాడు వ్యాధి ఫలితంగ తన ఆధ్యాత్మిక స్థితి బాగా మెరుగైనట్లు గమనిస్తాడు. ఇంతేకాక, వ్యాధి సమయంలో నిరంతర దైవచింతన అతనికి ఆనందకరమైన కాలక్షేపంగ కూడ ఉంటుంది. మానవునకు దేహం, ఆత్మ రెండూ కూడ ఉన్నాయి. అతడి ఉనికికి రెండూ ముఖ్యాంశాలే. ఆత్మకు ఆధారం దేహం. అది లేకుండ ఆత్మ ప్రకటితమవ్వడం సాధ్యం కాదు. ఆ రెండింటికి వాటి ప్రాముఖ్యత వాటికి ఉంది. ఆ రెండింటి ప్రాముఖ్యతను ఉచితరీతిని గుర్తించడానికి మానవుడు కర్తవ్యబద్ధుడై ఉన్నాడు. దేహానికి తగిన పోషణ ఉండడం అవసరం. మూలమును గుర్తించడం ఆత్మకు అవసరం. సహజంగ వ్యాధి సమయంలో దేహాన్ని గురించి తీసుకోవలసిన జాగ్రత్త అంతా తీసుకోవాలి. కాని అదే సమయంలో రెండవ విషయాన్ని కూడ అలక్ష్యం చేయరాదు.

**AJAPA'అజప'**

సరియైన శిక్షణావిధానమున ప్రారంభదశ యందే అభ్యాసి మనోవైఖరి దైవోన్ముఖమగును. ఇందుకొరకు పండితులయిన మత గురువులు మత గ్రంథములనుండి గ్రహించిన శారీరక మానసిక బాహ్యాచరణములను విధించుచున్నారు. వాటిని పాటించుట ప్రజలకెంతయో దుష్కరమగు కార్యము. అందుచే వారు ప్రగతి లేకుండ ప్రారంభదశయందే చిక్కుకొని యుందురు. శాశ్వతముగాను, లోతుగాను పాతుకొనిపోవు భక్తి కల్గించుటకై అభ్యాసి మనోవైఖరిని దైవోన్ముఖమొనర్చు పనిని సమర్థవంతుడగు గురువు తన ఆత్మశక్తిని ఉపయోగించి, స్వయంకృషి తోడనే సాధించవలెను. మన మనస్సు భగవంతునివైపు మొగ్గగానే మనము సహజముగా మన కార్యాచరణము లన్నింటిలో పరమశక్తితో సాంగత్యమును అనుభూతి చెందుట ప్రారంభింతుము. మన మనస్సునందు ఇట్టిస్థితి శాశ్వతముగా నెలకొన్నప్పుడు మనము చేయు ప్రతిపనియు భక్తిలో భాగమనియో, దైవారాధనమనియో అనిపించును. ఆ విధముగా మనము నిరంతరమును దైవచింతన గలవారమగుదుము. అభ్యాసి హృదయాంతర్గత స్పందనలను అనుభూతి చెంద నారంభించును. ఇది 'శబ్దము' లేక 'అజప' మనెడి ఆధ్యాత్మికస్థితికి ఆరంభము. మనము సరియైన గురుసహాయమును పొంది,

సక్రమ మార్గమున పయనించినచో ఈ స్థితి తనంతతానుగానే ఉత్పన్నమగును. బహుకాలముగా బాహ్యజపము చేయుచుండువారు కొందరు నిదురలోగూడ సాధారణముగా జపము చేయుచుందురు. దీనినే అజపము లేక శబ్దమని అపార్ధము చేసికొందురు. నిజమునకది సరికాదు. నిరంతరాభ్యాసము వలన వారి నాలుకయు, హృదయమును దానికి అలవాటుపడిపోయి, ఆ చర్య వారునిద్రించునపుడు, స్మృతి పెట్ట తప్పినప్పుడుకూడ సాగిపోవును. కానివారు ఆ అభ్యాసము కొంత కాలము విరమించినచో అది నిలచిపోవును ఇది అభ్యాసబలమేగాని ప్రత్యక్ష అజపానుభవము కాదు. పెక్కేండ్ల కఠిన పరిశ్రమానంతరము పొందదగు ఉన్నతాధ్యాత్మిక సాధనగా భావించు అజపస్థితి ప్రాణాహుతి విధానమునందు సక్రమశిక్షణ ద్వారా కేవలము కొన్ని వారములలో లేదా కొన్ని దినములలోనే గడింపవీలగు స్థితియే.

## **AJNA-CHAKRA ఆజ్ఞా చక్రము**

మనం పైనుండి పొందే శక్తిని ఆజ్ఞా చక్రం పంచిపెడుతుంది. ఆజ్ఞా చక్రంపై ధ్యానం చేసే వారికి స్థిరమైన స్థితి కాక చంచల స్థితి అనుభవానికి వస్తుంది. నాకు అటువంటి ధ్యానంలో అనుభవం లేనప్పటికి అది నిజమని నేను భావిస్తాను. 'సహస్రారం' పై ధ్యానం ఆజ్ఞా చక్రంపై చేసే ధ్యానం కన్న ఉత్తమం.

నేను ఆజ్ఞా చక్రాన్ని ధ్యానానికి కేంద్ర బిందువుగా తీసుకోను. ఎందుకంటే పిండ ప్రదేశానికి శక్తి అందులోకి వస్తుంది, మరియు ఆ శక్తిని అది తన క్రింది ప్రదేశానికి పంచుతుంది. ఈ బిందువుపై ధ్యానం చేస్తే మెరుపుల వంటిది మెరుపుల వంటిది ఏదో ధ్యానాన్ని ఆటంక పరుస్తున్నట్లు అనుభవానికి వస్తుంది. కెంపు వర్ణం కల చుక్కలు రావడం ఎంతో పరిశుద్ధం కావించబడిన స్థితికి అసలైన సూచకము. నేనిది చెబితే అది నన్ను నేనే పొగుడుకుంటున్నట్లవుతుంది. కాని నిజాన్ని చెప్పితీరాలి. బుద్ధ భగవానుని ఉద్దేశం ఈ విషయమేనా లేక మరేదైనా అనేది నాకు తెలియదు. టిబెట్ ని బౌద్దులు "ఓం మణిపద్మేహం" అనే మంత్రాన్ని పఠిస్తారు. బుద్ధుడు చేసిన అద్భుత మహత్యం ఒకటి ఉంది. ఆయన కమల పుష్పదళాలతో అలంకరించబడిన ఒక స్థలంలో కూర్చుని ఉండగా, బుద్దులు ఒకరి తర్వాత మరొకరు ఆకాశంలో ఎగురుతున్నట్లు కనబడింది. బుద్ధుని పవిత్రత యీవిధంగ చూపబడిందని నా అభిప్రాయం

మనం చివరి బిందువు అయినట్టి ఐదవ బిందువును చేరునప్పటికి, “ఆజ్ఞా చక్రము” వైపుకు మన మార్గం సూటి అవుతుంది. ఈ బిందువు దగ్గర

స్థితి విచిత్రంగ ఉంటుంది. ఈ బిందువునుండి మనం ఉపయోగించే శక్తి క్రింది భాగానికి మళ్లించబడుతుంది. ఈ బిందువు వద్దకు పయనించేటప్పుడు అనుభవానికి వచ్చే ప్రధాన స్థితి ఏమిటన నీడవంటి ఏదో ఒక భావం. మనం చివరకు ప్రకాశానికి అతీతంగా పోవలసి ఉన్నదనడానికి ఇది ఒక సూచన మాత్రమే. దాని అసలు ప్రకృతి ప్రకాశమునకు గాని, చీకటికి గాని సంబంధించినది కాదు; అది ఉషఃకాల వర్ణమునకు చెందినది.

## AJNANATA అజ్ఞానం

అంతిమ స్థితి లేదా పరిపూర్ణమైనది. అజ్ఞానం అనేది మార్పులేని స్థితి. అవును మరియు కాదు మధ్య ఉండేది.

## AKSI (AKSHI) AND KASBI ప్రతిబింబించినది మరియు సిద్ధించుకున్నది

ఒకానొక బిందువు లేక మండలంలో అభ్యాసి సాధించిన స్థితి గురుకృపచే ఉన్నత మండలాలలో కూడ ఒక్కొక్కప్పుడు ప్రతిబింబిస్తుంది. దాని ఫలితంగా అవి కొంతవరకు జాగృతమవుతాయి. అట్టి సందర్భములలో మన అవగాహనకు అభ్యాసి ఆ స్థితి వరకు ప్రవేశాన్ని పొందినాడని అనుకోవచ్చు. ఆ విధంగ మన ప్రవేశం రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి (నా గురువర్యులు ప్రయోగించిన ఉర్దూ పదాలలో) “అక్సి” అనగా “ప్రతిబింబించినది” కాగా రెండవది “కస్బి” అనగా “సిద్ధించుకున్నది”.

## ALERTNESS అప్రమత్తత

సిద్ధాంతపరంగా భక్తుడు లేదా అభ్యసి, ఒక సైనికుడు పరేడ్ సమయంలో చేసిన విధంగానే గురువు ముందు హాజరు కావాలి. 'అటెన్షన్' అనే పిలుపులో అతడు అదే నిలకడైన భంగిమను కొనసాగించాలి, ఆఫీసర్ వైపు దృష్టి సారిస్తారు. ఇది అప్రమత్తత, ఆరోగ్యకరమైన స్థితి మరియు శరీరం యొక్క తాజాదనాన్ని సూచిస్తుంది. గురువు ముందు ఆభ్యాసనికి కూర్చున్నప్పుడు కూడా అదే సూత్రం ఆభ్యాసి విషయంలో మంచి గా ఉంటుంది.

## ALMIGHTYసర్వశక్తిమంతుడు(భగవంతుడు)

భగవంతుడు సర్వశక్తిమంతుడని సామాన్యముగా వర్ణింపబడినాడు. ఆయనను సర్వశక్తిమంతుడని ఎందువల్ల పిలుతుమనగా, మనలోగల శక్తి ఆ మహాశక్తిలో నొకభాగమని మనము తలంతుము. మనలో కన్పించుశక్తి, ఆ మహాశక్తి పనిచేయుటవల్ల నేర్పడినదియే! విద్యుత్తు ‘డైనమో’

ఉదాహరణమును పరిశీలించిన యీ విషయము బాగుగానర్ధమగును. ఇది ఒక ప్రత్యేకపద్ధతిలో సూదంటు రాళ్లమర్చబడిన ఒక యంత్రము. ఇప్పుడీ 'డైనమో'లో స్వశక్తి ఎంతమాత్రము లేదు. కాని అది తిరిగినప్పుడు, ఒక విధమగు విద్యుత్ రంగము సృష్టింపబడును. ఆ రంగమునుండి శక్తి వేగముగ ఉద్భవించును. ఆ రంగమున అక్కడక్కడ బంధింపబడిన చివరి భాగములు (Terminals) ఆ శక్తిని గ్రహించును. ఆ చివరి భాగములకు, 'డైనమో' సూదంటు రాళ్ళకు నెట్టి సంబంధ స్పర్శలు లేకున్నను, వానినుండి విద్యుత్తు ప్రవహింప నారంభించును. అట్లే కేంద్రము దగ్గర ప్రాంతములోగల అదృశ్య చలనములు ఒక విధమగు శక్తిరంగమును సృష్టించును. దానిని నీవు కేంద్రప్రాంతమని పిలువవచ్చును. కాని అదిమాత్రము నిశ్శబ్ద నిశ్చలముగానుండును.

కేంద్రప్రాంతమునుండి సరియైన వాహకముల ద్వారా వివిధ ప్రకృతిశక్తుల ఆకారములలో మాత్రమే అది బహిర్గతమగును.

## AMUSEMENTS వినోదాలు

ఒకవిధంగా మనం ప్రవేశించిన స్థితి ఫలితాలను అనుభవిస్తూ, యిప్పటికి యింకా ఒక వినోదస్థితిలోనే ఉన్నాము. ఇది ఒక బిడ్డ తన కొత్త బొమ్మలతో వినోదిస్తున్నట్లు ఉంటుంది. నీ హృదయనేత్రంతో దీనిని చూస్తే ఇందులోని యదార్థాన్ని తేలికగా గ్రహించవచ్చు. దీన్ని నేను "వినోదం" అంటాను. దానికి కారణం అభ్యాసి దాని నుండి కొంచెం సేపైనా దూరమైతే దుఃఖం చెందుతాడు. మనలో అనేక మంది ఆరాధనా పరంగా చేసే దాని వెనుక ఒక భావం ఉంది. దాని ఫలితంగా అది ఒక విధమైన వినోదమే తప్ప వేరు కాదు. వినోద కారకాలు వివిధ రకాలైనవి ఉన్నాయి. శిశువుకు బొమ్మలు, పండితునకు గ్రంథ పఠనం, ఆరాధకునికి సాధనాభ్యాసాలు, భక్తునికి భావోద్రేక పూరిత ప్రేమ, ఆత్మప్రాప్తిపొందినవానికి శాశ్వత సత్యప్రాప్తి, లయావస్థ; పరిపూర్ణత్వం పొందినవానికి అతడి అజ్ఞాన స్థితి. కాని యింతవరకు యివన్నీ వినోదం కొరకు ఉద్దేశించిన వినోదాలు మాత్రమే. నిజమైన సత్తత్వం మనం యీ దశలన్నింటిని దాటినప్పుడు యింకా ముందు ఉంటుంది. ప్రజలు యీ వినోదాలనే సత్ తత్వమని భావించి వాటిలోనే చిక్కుపడి ఉండి తమ అన్వేషణను అంతటితోనే అంతమొందించుకోవడం శోచనీయకరమైన విషయం.

పసుపు కొమ్ము లభించిన వాడు తానొక వ్యాపారినని భావించాడట.

## ANAHAT / ANAHAD'అనాహత

ఈ విధముగా కలిగిన స్పందనములు హృదయమునందు కొంతకాలము నెలకొని, క్రమక్రమముగా వృద్ధిచెంది యితర చక్రములను ఆక్రమించి చివరకు శరీరమున అణువణువునకు వ్యాపించును. అప్పుడిది 'అనాహత మనబడును.

## ANNIHILATION: విధ్వంసం:

ప్రతి వ్యక్తి ప్రార్థన ఎట్లుండవలెననగా ప్రార్థనచేయు సమయమున సామాన్యముగ మనసే స్థితియందుండునో ఆ స్థితికి తాను రావలెను. నిజమగు సేవకుడు వినమ్రభావముతో తానొక అల్ప భిక్షుకునివలె ప్రభువు నొద్దకేగుచున్నానను భావమును హృదయమున కలిగియుండవలెను. అపుడే ఆ ప్రభువు ఇచ్ఛకు లోబడి ఆయనకడ తానేది యైనను నివేదించుకొనవలెను. ఆయన యిచ్ఛకు అధీనము గావలెను. ఆయనకు సర్వము సమర్పించుకొనిన తరువాత తన నిజ రూపము నాతడు ధరించవలెను. అన్ని వైపులనుండి సంకోచించుకొని అన్ని ప్రాపంచిక విషయములపై మోహమును విడచి తన మనస్సును ఆయనవైపు సంపూర్ణముగ మరల్చవలెను. జ్ఞాపకము తెచ్చికొను ప్రతి విషయమును పరతత్వము యొక్క జ్ఞాపకముతో మిళితముగావలెను. ఈ స్మరణ ప్రతియణువునందును స్పందింపవలెను. దీనినే ఆత్మ నిరసన మనవచ్చును. ఇట్టి స్థితి మానవుడు తనలో అలవరచుకొనినచో అతడు నఖశిఖపర్యంతము ప్రార్థనారూపమేయని అర్థము చేసికొనవలెనని నా యభిప్రాయము. అట్టి వాని ప్రతి ఊహయు భగవంతునికి యిష్టమగునూహయే. దైవేచ్ఛకు వ్యతిరిక్తమగు దానిని అతడెప్పుడును భావింపడు. అతని మనస్సు ప్రభువు నిచ్ఛకనుగుణమగు దానినేకోరును.

## ANALYTICAL CAPACITY విశ్లేషించడం

ఒక చెట్టు ఆకులను లెక్కిస్తూపోతే మీరు అంతవరకు లెక్కించిన ఆకుల సంఖ్యను త్వరలో మరచిపోవడానికి అవకాశం ఉంది. ఆ చెట్టు ఫలాన్ని రుచి చూడడానికి మీకు ఆ పద్ధతి ఎన్నడు వీలుపడనీయదు. నీవు ఆకును విశ్లేషించదలిస్తే, దాని ఫలాన్ని విశ్లేషించడం మరింత ఉత్తమం. దానినేవిధంగా విశ్లేషిస్తావు? ఆధునిక పద్ధతులలో అయితే దానిని ప్రయోగశాలలో పరీక్షించడం కాని పురాతన పద్ధతులలో అయితే దానిని తిని, జీర్ణించుకొని ఆ ఫలితాన్ని అనుభవించడం. అందువలన నీవు అగస్త్యమునివలె మహా సముద్రాన్ని త్రాగగల శక్తిని చిన్న నదులనుండి నీరు త్రాగుతూ పెంపొందించుకోవాలి. కూర్చుంటే మహా సముద్రాన్ని

అంతటిని ఒక్క గుటకలో త్రాగుటకుగాని, కనీసం దాని తీరాన్ని చేరడానికిగాని కావలసిన కాలం, వయస్సు సమకూడడం ఎన్నటికి సాధ్యం కాదు. అందుచే ప్రతి ఒక్కరికి నేనిచ్చే సలహా "నిన్ను అలక్ష్యంచేసే దానిని కాక, నిన్ను అన్వేషించే సతత్వాన్ని అన్వేషించు".

## ANANDAM ఆనందం

సత్ తత్వాన్ని ప్రయాణ మార్గంలో దాటవలసిన ఒక ప్రదేశంగా తీసుకొనవచ్చు. ఆవల తీరాన్ని చేరిన తరువాత మనం యింకా ముందు ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఎంతవరకు? ఎవ్వరూ దానిని ఖచ్చితంగా నిర్ణయించలేదు. 'తీరం' అనే పదం ఒక మహా విశాలమైన భావాన్ని స్ఫురింప జేస్తుంది. దానికి తీరం అనేది ఒక విభజన రేఖ మాత్రమే. ఈ ప్రదేశం ఎంత దూరం విస్తరించి వుందో ఊహకు అందని విషయం.

మనం మహా సముద్రం సముద్రం గుండా పయనిస్తున్నాం. నావ ఉన్నంతవరకు మన ప్రయాణం ఉదయపు చల్లని మంద మారుతాన్ని, నీటి ఆహ్లాద ప్రభావాన్ని ఆస్వాదిస్తూ ఎంతో ఉల్లాసంగా కొనసాగింది. ఇది ప్రతి ఒక్కరిని అట్టి వినోద యాత్రను కాంక్షించే విధంగా అది ఒక విధమైన సంతృప్తిని ఉద్వేగంతో కూడిన ఆకర్షిస్తుంది.

ఇంతవరకు ఉల్లాసాన్ని, మనశ్శాంతికి సమానమైన దానిని దేనినో యిచ్చింది. అదే ఆనందంగా తెలియబడింది. మనం యిప్పుడు ఎడారివలెవున్న తీరంలో దిగినాము. అక్కడ ఆహ్లాద పూరితమైన నీరు లేదు. భావోద్రేకాన్ని రేకెత్తించే చల్లని పిల్లవాయువు, చిన్న చిన్న అలలు లేవు. అందం లేదు. ఆకర్షణ లేదు. అక్కడ సర్వం శూన్యమైన నిర్జన ఎడారి ప్రదేశం మాత్రమే ఉంది. అది కూడ ఆనందానికి ఒక మూల స్థానమే. కాని ఆ ఆనందం వేరొక విధంగా వుంటుంది. ఇంతకుముందు ఉన్న ఆనందానికి దీనికి తేడా తెలియ చెప్పడానికి దీనిని నేను "పరిపూర్ణ ఆనందం' అంటాను. అది శాశ్వతమైనది, స్థిరమైనది, నిజమైనది, సమత్వాన్ని కలిగినట్టిది.

అనంతమైన ఈ విశాల మైదానంలో ముందుకు పోతూ ఉంటే కాలక్రమంలో మనం మనిషి మూలస్థానాన్ని చేరుకుంటాము. దానిని చేరడం అవతారములకు కూడా దుస్సాధ్యం. ఆనందపు నిజస్థితి ఇది మాటలకు అతీతం కావున అప్పుడు వెలుగులోకి వస్తుంది. దానిని కేవలం సాధన ఏవిధంగాను వివరించడానికి వీలుకాదు. పూర్వకంగా సిద్ధింపజేసికొని, అనుభూతి చెందాలి. చేరిన వ్యక్తి తన విలయమును అనుభవిస్తాడు. కాని

అది ప్రకృతి రహస్యం కనుక, ప్రకృతితో ఉన్న వ్యక్తి మాత్రమే వెల్లడి చేయడమైనది.

**ANGER కోపం**

కోపాన్ని పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదు, ఎందుకంటే అది భగవంతుడిచ్చినది. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

అపజయాలు, వైఫల్యాలు దురదృష్టకరమైన ప్రభావాన్ని కలిగించి, మనస్సును పాడుచేస్తాయి. మన మొండివైఖరే కోపానికి అసలు కారణం. దుష్ప్రభావ ఫలితంగా అలవడిన మూర్ఖస్వభావము మన వివేచనా శక్తిని కప్పివేస్తుంది. ఆవిధంగా అతడు యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి, తన అభిప్రాయాలనే దృఢంగా నమ్మి యితరుల అభిప్రాయాలకు తావీయడు. నిస్సందేహంగా ఇది ఆధ్యాత్మిక మార్గంలో ఒక తీవ్ర అవరోధం.

ఒకరు తన లేఖలో తనలో కోపం వ్యక్తం చేశాడు. దానికి సమాధానం ఏమిటంటే, దాని నుంచి విముక్తి కోసం భగవంతుణ్ణి ప్రార్థించాలి, అవి కన్నీటి నివారితంగా రావాలి.

**ANUBHAVA SHAKTI అనుభవరహితము**

వివిధ మతావలంబకులలో చావుపుట్టుకల గూర్చి ఉద్దేశ భేదములుండ వచ్చును. కాని, అనుభవరహితమగు శాస్త్రజ్ఞానము ఈ ప్రశ్నను పరిష్కరించలేదనుట తథ్యము. కార్యమునకు ఆత్మ విద్యారంగమున ప్రత్యాక్షానుభవము అవసరము. సూక్ష్మాతిసూక్ష్మ రూపమగు అనుభవశక్తిని సాధించిన వెంటనే ఈ ప్రశ్న అంతరించును.

**ANUKOOLASYA SANKALPAఆత్మవిశ్వాసం**

ప్రతి వ్యక్తి కూడా తన దృష్టిని విశ్వాసంతోను, ఆత్మవిశ్వాసంతో, ఆత్మసాక్షాత్కారానికి ఉపయోగపడే మార్గాలను అవలంబించడం చాలా అవసరం.

**ANXIETIES ఆందోళనలు**

ఆందోళనలు ఉపరితలంపైనే ఉంటాయి. వాటి గురించి ఆలోచించినప్పుడు వాటిలోశక్తి ఉన్నందున తీవ్రమవుతాయి.

అలాంటిదేమైన కగిలితే సహజమైన శక్తితో ఆ ఆలోచనను మనసులోంచి తీసేయండి.

## ASAN / ASANAఆసనము

ఆసనమును గురించి ఇపుడు వివరింతును. యోగశాస్త్రమందు యోగ సాధనకు తొలిమెట్టుగా మహాత్ములచే ఆసనమునకు ప్రాముఖ్యతయొసగబడినది. ఐనను దిని మూలరహస్యమింతవరకును బహిర్గతము చేయబడలేదు. ప్రతివిషయమును నిర్ణీతమగు సమయమునందే వెలుగులోనికి వచ్చును. సృష్టికి పూర్వము సర్వమును అచేతన స్థితిలో నుండి దాని మూలమునందు విలీనమై, వ్యక్తిత్వమును గోల్పోయి, అవి మూలముతో నైక్యమై యున్నను వాని భావముద్రలు మాత్రము అట్లే నిలచియుండెను.

సంకోచం ప్రారంభమైనప్పుడు ప్రళయ స్థితి వస్తుంది. అట్లే మనుజుని యందును వ్యక్తిగతమగు సంకోచత, వ్యక్తి ప్రళయమునకు దారి తీయును. అపుడతడు తన ఘాల్యస్థితినుండి నిజస్థితికి పురోగమించు చున్నాడని అర్థము. సంకోచత, వ్యాకోచతకు ఎల్లప్పుడును క్రిందినుండి వ్యతిరేకమగుట చే క్రమముగ ఊర్ధ్వమునకుబోవు స్వభావముగలది. అందుచే ఊర్ధ్వగమనమునకు మనుజుడు అధోముఖమునుండి పైకి సంకోచించుకొనవలెను. మన కాళ్ళను వానికి సంబంధించిన ఇతర అవయవములను ఒక నిశ్చల స్థితిలో నుంచుట దాని రూపమే. అది ఏవిధమున చేసినను ఆ రూపము చివరకొక ఆసనమగును. అది మన అనంతత్వమునకు మార్గమును సుఖకరము చేయుటచే ఆసనము మిగుల ముఖ్యమైనది. శ్రమ లేకుండునట్లు దైవచింతన చేయుట కెట్టి స్థితి సుఖముగనుండునో అట్టి ఆసనమే ఎల్లప్పుడును అనుసరించవలెను. ఈ విధముగ మనుష్యుడు మహాశక్తితో సంబంధము గలవాడగుచున్నాడు. కావున సత్త్వముతో సంబంధముగల స్థితి ఆధ్యాత్మిక సాధన యొక్క తొలిదశలో సాధనకు మిగుల సహాయపడును. పురాతన కాలము నుండియు ఋజుస్థితి (నిట్టనిలువుగా కూర్చుండుట) లో నుండిన సాధకునిపై భగవంతుని దివ్యశక్తి సూటిగా ప్రసరించుననియు, సంధ్యోపాసన చేయుటకు ఋజుస్థితిలో కూర్చుండుటయే అత్యంత ఉపయోగకరమనియు, సుఖకరమనియు భావింపబడినది. సాధకుడు వంకరగగాని, ఏటవాలుగగాని, అస్థిరముగగాని కూర్చొనినచో దైవీశక్తి ప్రవాహమునకు అవరోధముకల్గి కలత నొందును. అందుచే నతడు ఆ శక్తి ప్రభావముయొక్క సంపూర్ణసత్ఫలితమును పొందజాలడు. ఇట్టి ఆధ్యాత్మిక సత్ఫలితమును పొందుటకు సాధకుడు సరియైన పద్ధతిలో కూర్చుండవలెను.

అభ్యాసానికి సాధారణంగా సహజమైన సులభమైన భంగిమలో కూర్చోవాలని నేను సలహా ఇస్తున్నాను. అంతేకాకుండా, బిగుతుగా నిటారుగా ఉండే భంగిమను ఊహించుకునే వారు కూడా, ఆనందకరమైన శోషణ స్థితిని ఏర్పాటు చేయడంతో, స్వయంచాలకంగా, కొంచెం ముందుకు పడిపోతున్న భంగిమకు దారి తీస్తోంది. స్పృహ యొక్క ఉన్నత స్థితికి ఆరోహణ. నిజానికి తులనాత్మకంగా తక్కువ ప్రాముఖ్యత కలిగిన ఒక అంశంపై వివాదం అసంబద్ధంగా కనిపిస్తోంది.

## **ASHRAM ఆశ్రమము**

ఆశ్రమాన్ని కలిగి వుండాలన్న ఆలోచన ప్రాచీనకాలం నాటిది. నాగరికత అభివృద్ధి చెందుటవలన ఆశ్రమము కొరకు ఆధునిక భవనము నిర్మించాలనే ఆలోచన కూడా అభివృద్ధి చెందింది. ఆశ్రమ భవనం ఉండటం యొక్క ఉద్దేశ్యం, ఆధ్యాత్మిక సేవను అత్యుత్తమంగా చేయడం. నిజమైన ఆరాధన, ధ్యానం చేసే ఆశ్రమాలు, గురువు యొక్క ఆధ్యాత్మిక శక్తితో నిండి ఉంటాయని, ఇది మనిషి పరివర్తనదిశగా దోహదపడుతుందన్న విషయం అందరికి తెలిసినదే.

ఇక దేవాలయ నిర్మాణానికి అవసరమైన వస్తు సముదాయాన్ని సమకూర్చవలసిన బాధ్యత మీపై యున్నది. ఈ వస్తుసముదాయంలో కొన్ని సత్యాలు సూత్రాలకు సంబంధించిన సిద్ధాంతపరమైన జ్ఞానము మాత్రమేగాక వ్యక్తిగత ప్రత్యక్షానుభవాలు ప్రధానంగా చోటుచేసుకుంటాయి. బలవంతంగా ఒప్పించబడిన సమ్మతి గణనీయం కాదు. ఒక విషయపు (సాధనావిధానపు) మంచి చెడుగులు ప్రత్యక్ష అనుభవము ద్వారా మాత్రమే సరిగా నిర్ణయించవలెను. కాబట్టి జీవిత సమస్య పరిష్కారానికి అనుభవైక పద్ధతే సరియైనది.

దేవుడు చాలా సరళమైనవాడు, సరళమైన పద్ధతులద్వారా దీనిని సాధించవచ్చు. సహజమార్గ్ అంటే ఇదే. ఈ సరళమైన సత్యాన్ని ప్రజలు గ్రహించి, తమ దైనందిన జీవితంలో అన్వయించుకుంటే ఆశ్రమ ప్రయోజనం నెరవేరుతుంది.

## **ASPIRATION ఆకాంక్ష**

దృఢ విశ్వాసముతో (శ్రద్ధతో) మీరు నిజంగా సతత్వప్రాప్తికై ఆకాంక్షి స్తే, మీరు చేయవలసిన పని అంతా నిర్మల హృదయంతో ఆ అనంతత్వముతో సన్నిహిత సంబంధ మేర్పరచుకొని దానివైపు మీ దృష్టిని మరలించుట

మాత్రమే. అప్పుడా దివ్య ప్రకంపన మీలోని నరనరాల గుండా ప్రవహించి నిజమైన భక్తిప్రేమలు మీ హృదయాలలో రగుల్కొల్పుతుంది.

నీవు సూక్ష్మంగా అయినప్పుడే అస్తిత్వం యొక్క సూక్ష్మస్థితిని అనుభవంలో గ్రహించగలవు. కాని దానిని మాటలతో చెప్పనలవి కాదు. ఆధ్యాత్మికత అనే నదీజలాన్ని అంతటినీ ఔపోసన పట్టవలెను అనే వాంఛ వ్యక్తికి ఉండవలెను. అప్పుడు అంతరంలోనూ, బయటగల వాస్తవశక్తి ఉదయించు సమయము ఆసన్నమవుతుంది. మనము వాంఛించిన దానిని అనుభూతి చెందుతాము. అట్టడుగున ఉన్న బీజము దగ్ధమయినప్పుడు అవగాహన కలుగుతుంది.

**ASSERT(ED) నిశ్చయంగా**

సమస్త మానవ కళ్యాణానికై ఉద్దేశించిన నా గురువర్యుల సందేశాన్ని మీకు అందించడం నాకెంతో ఆనందంగా ఉంది. ఆయన పవిత్ర శుభనామం సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ (యు.పి. లోని ఫతేగడ్ కు చెందిన వారు) ఆయన మన సంస్థకు ఆది గురువు. ఆయన తన జీవితాన్నంతటిని మానవాళి ఆధ్యాత్మిక సేవకై అంకితం చేసారు. ముక్తిని సాధించడం కష్టసాధ్యమని అందులో ఒక జీవిత కాలం లోనే అది మరీ అసాధ్యమని సామాన్య జనబాహుళ్యం నమ్ముతారు.

అది తప్పు అభిప్రాయం. మన యీ జీవితమే మనల్ని ముక్తి స్థాయికి తీసికొని పోగల ఆఖరి జీవితం కావచ్చు. సాధకునకు నిజమైన శ్రద్ధ వుండి, సరైన గురువు కలిగివున్న భాగ్యం లభించినప్పుడు వాస్తవానికి యీ జీవితంలోనే, అంతేకాదు, అందులో ఒక భాగంలో కూడ, ముక్తిని పొందడం తప్పక సాధ్యం కాగలదని మా సమర్థ గురువర్యులు నిర్భయంగా నొక్కి చెప్పారు. దీనిని ఆయన అనేక సందర్భాలలో నిదర్శనాత్మకంగా చేసి చూపెట్టారు. ప్రత్యక్షానుభవం మాత్రమే దీనిని ఋజువు పరచగలదు..

**ATMAN ఆత్మ**

ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి చాలా అవసరమైన నిష్కమ కర్మ స్థితి, అర్జునుడికి ప్రసారం చేయబడిన వాస్తవ స్థితి ఇదే, దాని ప్రభావంతో అర్జునుడు ఒక్కసారిగా ఉన్నత చైతన్య స్థాయికి ఎదిగాడు. గీతలో వర్ణించబడిన ఆత్మ స్థితి ఇదే విషయాన్ని మరింత స్పష్టం చేస్తుంది. ఒక వ్యక్తి ఆచరణాత్మకంగా ఆ స్థితిని పొందినప్పుడు, అతను అంతటా అదే

అనుభూతి చెందడం ప్రారంభిస్తాడు. అది నిజానికి సాక్షాత్కారము యొక్క వాస్తవ స్థితి..

## ATTACHMENTఅనుబంధం

వ్యక్తిగత అనుబంధానికి ఏకైక లక్ష్యం పరమాత్మ లక్ష్యం, అంటే సాక్షాత్కారం, అంతటా స్థిరంగా ఉంచవలసిన లక్ష్యం. మరియు ఇది ఏదైనా మరియు ప్రతి అసంబద్ధమైన మళ్లింపుకు వ్యతిరేకంగా అత్యంత విశ్వసనీయమైన హామీని కలిగి ఉంటుంది.

ఇందులో మనం చేసే పని; మనల్ని మనం మరింతగా పరతత్వంతో అనుసంధించుకుంటాము. దాని ఫలితంగా వైరాగ్యం మనలో దానికదే ఉపలక్ష్యంగా ఏర్పడుతుంది. ఆ విధంగా మనము ఈ సహజమార్గంలో, మన కృషితో పనిలేకుండా వైరాగ్య స్థితిలోనికి ప్రవేశిస్తాము.

మార్గానికి, గమ్యానికి ఎటువంటి తేడా కనబడడం లేదనే నీ అభిప్రాయం గాఢానురాగానికి ఒక సూచన. అభ్యాసి తనలో నిజంగ భక్తి కలిగినవాడై వుండి అనంతములో శాశ్వతముగ స్థిరపడి తన మూలము యొక్క స్మరణను తన హృదయంలో సజీవంగా ఉంచేమార్గదర్శిని ఏదో అదృష్టవశాన్న పొందగలిగినట్లయితే, అతడు తప్పకుండ పరిపూర్ణత్వాన్ని పొందడం నిశ్చయం.

## ATTRACT ఆకర్షణ:

ఇక్కడ ప్రధాన విషయం ఏమిటంటే, భగవంతుడు ఎవరిని ఆకర్షించాడో అతను మాత్రమే విజయం సాధిస్తాడు. మీరు మీ హృదయంలో దైవిక కాంతి ఉందని భావించి ధ్యానం ప్రారంభించినప్పుడు, 'లోపల ఉన్న దైవిక కాంతి మిమ్మల్ని ఆకర్షిస్తోందని ఆలోచించండి.

గురువుని గురువుగా గుర్తించడంలో మానవ పరిపూర్ణత ఉంది మరియు అతని సేవకు పూర్తిగా అంకితమై అతని బానిసగా తనను తాను గ్రహించడం. అలా చేయడం ద్వారా ఒక వ్యక్తి తనలో నిరాకరణ స్థితిని సృష్టించుకుంటాడు, అది అతని ప్రత్యక్ష దృష్టిని ఆకర్షిస్తుంది మరియు అతనితో సంబంధాన్ని ఏర్పరుస్తుంది. ఇప్పుడు గురువు యొక్క గొప్పతనం అతని హృదయంలో నిమగ్నమై మరియు అతను అతని ప్రత్యక్ష దృష్టిలో ఉండేలా లింక్‌ను చెక్కుచెదరకుండా ఉంచుతూ, అదే విధంగా తన విధులను నిర్వర్తించడం ఒకరిపై విధిగా మారింది.

## **ATTRACTION ఆకర్షణ**

నీ ప్రేమ అంత ఎక్కువగా ఆ సమస్యను నాకు వదలి వేయి. తీవ్రమయినప్పుడు, సహజంగానే నేను నీవైపు ఆకర్షితుడను అవుతాను. ఏదో ఒక కష్టమైన పనిని యిమ్మని అడుగుతున్నావు. దానిలో ఏ కష్టం లేకపోవడమే సమస్య. నిన్ను పరిపూర్ణత్వానికి సహజరీతిలో తీసికొనిపోవాలని నా కోరిక.

## **AVADHUTA అవధూత:**

పారవశ్యత (Ecstatic): ఒక విచిత్రమైన ఉన్మాదమునకు గురియైన వానిని ఈ పదము సూచిస్తుంది. ఈ స్థితిలోని వ్యక్తి సంభాషణ అసందర్భముగాను, అతని చర్యలు అర్థరహితంగాను, విచిత్రంగాను ఉంటాయి. అతడు తన యిష్టమువచ్చిన రీతిన ప్రవర్తిస్తాడు. ఏదోఒక ప్రత్యేక విషయముపై మాత్రమే కేంద్రీకృతమై యుండు అతని భావనలు అతనికే దిగ్భ్రమను కలిగిస్తాయి అనేది స్పష్టము. ఒక గ్రంథిలో నున్న ఒక ప్రత్యేకస్థితిని అధిగమిస్తున్న సందర్భములో అభ్యాసికి ఒక్కొక్కప్పుడు ఇట్టి స్థితి సంభవింపవచ్చును. తాంత్రికులు లేదా యోగ సాధనాపరులలో చాలా మందికి ఈ స్థితి సంభవిస్తూ వుంటుంది. ఏదో ఒక కేంద్రము (Point)లోని అత్యంత ఆకర్షణీయ స్థితికి అభ్యాసి లొంగిపోయినపుడు ఆధ్యాత్మిక సాధనాపరులలో కూడా ఇది ఒక్కొక్కసారి సంభవిస్తూవుంటుంది. కానీ గురువు ఆ స్థితిని సరిగా అర్థము  కానీ గురువు ఆ స్థితిని సరిగా అర్థము చేసుకోలేకపోయినపుడు, లేదా తన శక్తి స్థోమతలతో దానిని చేయలేనపుడు మాత్రమే ఇది సంభవిస్తుంది. ఇందులో పడిన అభ్యాసీ ఈ స్థితిని దాటుటకు యిష్టపడక, అక్కడి ఆకర్షణలకు దాసుడైన అతడు అందులోనే స్థిరముగా ఉండిపోతాడు. ఫలితముగా అతని ప్రగతి శాశ్వతముగా నిలిచిపోతుంది. ఈ స్థితులన్నింటిని జాగ్రత్తగా గమనించి అభ్యాసి వాటిలోనికి జారిపోకుండా కాపాడుట సమర్థుడైన గురువు యొక్క ప్రథమ కర్తవ్యం. మన సాధనా పద్ధతిలో ఈ అపాయ స్థితికి అవకాశమే లేదు. అభ్యాసి ఎఱుక లేకుండా గురుదేవులు తమ అసాధారణ శక్తిని వినియోగించి అభ్యాసి అటువంటి కేంద్రములనుండి తప్పుకొని ప్రక్కనుండి ముందుకు పోవునట్లు చేస్తారు.

## AVATARA / AVATARS అవతారములు

అవతార సిద్ధాంతంలో నాకు నమ్మకం వుంది. వారిలో శ్రీరామచంద్ర ప్రభువు ఒకరు. తన పరిపాలనా కాలంలో ఆయన అపారసహాయకారిగా వున్నారు. కానీ శ్రీ కృష్ణ భగవానుని ఆగమనంతో శ్రీ రామచంద్రుని పరిపాలన అంతరించింది. ఇప్పుడున్నది శ్రీ కృష్ణభగవానుని పరిపాలన. ప్రపంచంలోకి తరువాతి అవతారము వచ్చేవరకు యిది కొనసాగుతుంది. ఇది ప్రకృతిలో గోచరమయ్యేవిషయం. మీ అవగాహనకై నేను దీనిని వెలుగులోకి తెచ్చాను.

మనం కేంద్ర బిందువుకు పైకి ఉన్నతంగా వెడుతున్న కొద్దీ శక్తి మరింత తక్కువ అవుతుంది. మనం 'సత్'కు మరింత సన్నిహితంగా వున్నామని యిది సూచిస్తుంది. ఈ అల్ప శక్తి మానవుడి వంతుకు రాగా, కేంద్ర బిందువు వద్ద ఉన్న బలవత్తర శక్తి అవతారముల వంతుకు వచ్చింది. కేంద్ర బిందువు వద్దనున్న స్థితిలో అవతారములు పూర్తిగా నింపబడి వుంటారు. శ్రీ కృష్ణ పరమాత్మ అవతార రూపంలో కేంద్రబిందువుయొక్క మండలంనుండి అవతరించగా, శ్రీ రామచంద్ర ప్రభువు ఆవలివైపునుండి అవతరించారు. ఈ కారణంగానే ఆయనలో మానవ సారూప్యత ఎక్కువగా వుంది. మానవుని గమనం ఎటువంటి ఆదర్శ జీవితాన్ని కలిగివుండడానికి ప్రయత్నించాలో ఆయన మనకు చూపారు..

అవతారలకు గుర్తింపు లేదని కొందరి అభిప్రాయం. వారికి గుర్తింపు లేకపోతే, వారికి కేటాయించిన పనిని పూర్తి చేయడానికి వారు కృషి చేసి ఉండలేరు కనుక నేను వారితో ఏకీభవించను. వారి పని కోసం వారు ఒక భౌతిక శరీరం అవసరం, అది అభివృద్ధి అని అంగీకరిస్తుంది, కాబట్టి వారికి 'గుర్తింపు' అనేది కూడా అవసరం.

ఇతర జీవాలన్నింటివలెనే, మానవుడు కూడ సృష్టిలో ఒక భాగంగా మూలశక్తి ప్రభావానికి లోనై వున్నాడు. అవతారములు కూడ అంతే. సామాన్య మానవుడికి, అవతారమునకు తేడా ఏమిటంటే మానవుడు అనేకమైన కోశములచే ఆవరింపబడి వుండగా, అవతారము చాలా వాటిని లేకుండా వుంటాడు. దివ్యత్వము వారి గ్రహణ శక్తిలో వుంటుంది, మానవునికి అది లేకుండా వుంటుంది. ఆ విధంగా మానవునికి, అవతారములకు మూలము ఒక్కటే అయినప్పటికీ అవతారము దివ్యత్వముతో ఎక్కువ సన్నిహిత సంబంధాన్ని కలిగివుంటాడు. అవతారమునకు కావలసినదంతా శాశ్వత భాండారమునుండే వస్తుంది. తన కార్యనిర్వహణలో నడిపించడానికి ఆయనకు దివ్యాదేశాలు వస్తాయి. అవే దివ్యప్రేరణలు గాను, దేవవాణిగాను సామాన్యంగా తెలియబడుతాయి. మానవునకు కూడ

దివ్యాదేశాలను పొందడం సాధ్యమే. కానీ అతడు అటువంటి ఉన్నత స్థితిని పొందినప్పుడు మాత్రమే అది జరుగుతుంది.

అవతారములు చేతనను కలిగి ఉంటాయి. కావున మనస్సు ఉండడం వారికి కూడ అవసరం అయ్యింది. కానీ వారి మనస్సు ఎక్కువ నిర్మలత్వాన్ని, ఎక్కువ సమత్వాన్ని కలిగివుంటుంది. వారి పనులు కచ్చితంగా దైవేచ్ఛకు అనుగుణంగా వుంటాయి. అవతారములు మనస్సును కలిగి వుండరని భావించడం తప్పు. అవతారములు ఒక నిర్దిష్టమైన ఉద్దేశంతో అవతరిస్తారు. తమకు అప్పగించబడిన పనిని నెరవేర్చడానికి అవసరమైన శక్తి అంతా వారికి అనుగ్రహించబడుతుంది. వేరు మాటలలో చెప్పాలంటే అదే వారిని ఈ ప్రపంచంలోకి తీసుకొని వచ్చిన సంస్కారంగా పనిచేస్తుంది. వారి పని పూర్తి అయిన తరువాత ఆ శక్తి ఉపసంహరించబడుతుంది. అవతారములు భోగానికి సంబంధించిన సిద్ధాంతాన్ని గురించి నీవు అడిగిన ప్రశ్నకు సమాధానంగా యిది సరిపోతుంది.

ప్రస్తుతం పనిచేయుచున్న వర్తమాన యుగపురుషుని గురించి నేను పరిశీలించినంత వరకు ఆయన కేంద్ర బిందువునకు అతీతమైన మండలంనుండి అవతరించారని నేను చెప్పగలను. అందువలన ఆయన అత్యున్నత శక్తులు కలిగియున్నారు. మన బాహ్య దృష్టికి అవి తక్కువగా కనపడవచ్చు. భూమిపై యింతవరకు వచ్చిన ఏ అవతారానికి కూడ మూలమువద్దన ఉన్న శక్తి అనుగ్రహించబడలేదు. దైవానుగ్రహంవలన ప్రకృతిని పరిశీలించి నేను తెలుసుకొన్న దాని ఆధారంగా నేను దీనిని వెల్లడిస్తున్నాను. ఆ విషయాలను నిజంగా తెలిసినవాడు ఆ దైవమే.

## AWAKENING మేల్కొలుపు

సత్ తత్వమును సాధించుటకై దృఢసంకల్పము కల్గియుండిన మనము ఆత్మజ్ఞాన విషయమున అంతరంగికముగా జాగృతమై ఉన్నామని అర్థము.

## AWAAZ DIL అవాజ్ దిల్: హృదయ స్వరం

నాలోపలకు ప్రవేశించే ఆలోచనల సమూహానికి ఆహ్వానించని అతిధుల స్థితి ఇవ్వబడినదని, వాటిలో చాలావాటికి మొలకలు వేయడం లేదని, అవి జ్ఞప్తిలో ఉంచబడడం లేదనే విషయం నాకు ఊరట కలిగిస్తూంది. ఏ ప్రోద్బలము లేకుండగనే, పురుగులవలె హృదయం చుట్టూ

చేరే బాధలు (కష్టాలు), ఒక్కొక్కసారి తన మణిని తన మణిని తొలగించినపుడు పాము పొందే అనుభవం వంటిదానిని నాకు ఇస్తున్నాయి. ఆ విధ ముగా నేను ఊహించినవాటిలో ఒకానొకటి (నా ఊహ సరియైన దని కాని, కాదని కాని చెప్పలేను). ఈ స్థితి 'ఆవాజ్ దిల్' వంటి దని (హృదయము పలికే ధ్వని) లేదా నా లక్ష్యాన్ని గుర్తుచేస్తూ మ్రోగింపబడిన నగారా వంటిదనేది నా భావన. శాశ్వతమైన విడుదలకు లేదా నాశనములేని జీవితానికి మార్గము ఈ ముళ్ళు, కలుపు మొక్కల ద్వారానే వున్నది. కారణం ఇవి వుంటేనే అమి తముగా బాధలు పెరుగుతాయి.

## <u>BACKBONE: వెన్నెముక</u>

గత రాత్రి గురుదేవులు నాకు ప్రాణాహుతి ఇచ్చునప్పుడు ఏదో ప్రతిధ్వని లాంటిదానిని, ఫలితంగా వెన్నెముక ఏదో ప్రాకుతున్న అనుభవాన్ని మధ్యనుండి పైకి పొందినాను. సహజమార్గ సాధన పథంలో మనం వివిధ దశలకు చెందిన అనుభవాలు పొందుతాము. వెన్నెముకలోని కేంద్రాలు కూడ మన ప్రగతికి మనకు శక్తినిస్తాయి.

## <u>BALANCE సమతారాహిత్యత</u>

" విధి వైపరీత్యము" అనే పదాలను ఎప్పుడు ఉపయోగిస్తామో, దానితోనే సమతారాహిత్యత మనకు జ్ఞప్తికి వస్తుంది. సమతూకపు స్థితి యున్నంత కాలం మనకు రూపమంటూ ఏది ఉండేది కాదు. మనమిప్పుడు' చేయవలసిన పనియేమిటంటే కేవలము అంతరంగాలను విప్పి, మనము పోగొట్టుకున్న సమతూకపు స్థితిని పునరుద్ధరించు కొనడం మాత్రమే.

కొద్దిపాటి తేడాతో శీతోష్ణములు చాలావరకు ఒకేలాంటివి. దాని క్రింది భాగము వేడి కలిగియుంటుంది. భారములేని బరువు దానిమీద యున్నది. రెంటినీ సహజముగా చేయగలిగితే అదే నిజమైనసత్త్వప్రాప్తి. కాబట్టి బరువు మాత్రముతీస్తే ఆ సాంద్రత కనిపించదు. గాలి ఐహికమైనవాటిని తాకినపుడు దాని సాంద్రత పెరుగుతుంది. ఆ తాకటం లేనప్పుడు అన్నిటిమీద సమానత కలుగుతుంది. ప్రకృతి రెండుచేతులను ఒకేసారికాక, ఒక చేతినే తెరుస్తుంది. ఒక చోట చల్లదనం ఉన్నప్పుడు దాని చెంతనే వేడిమికూడ వుంటుంది. వీటన్నిటిని తనకు తగినట్లుగా మలచుకొనడానికి మనిషి జ్ఞానమే దీనికి ఉపయోగపడుతుంది. ఈ జీవనకాల చక్రంలో మనం ఒక భాగం. ఇంకో విధంగా చెప్పాలంటే, మనమంతా ప్రకృతిలో ఒక భాగం. ప్రకృతిలో యిమడడానికి ప్రయత్నించాలి తప్ప దాన్ని అణగతొక్కటానికి కాదు. అన్నీ, ప్రకృతికి సహకరించేలాగ మార్చుకోగలిగితే, సమానత్వం,

సమతుల్యం పెంపొందుతుంది. అదే మనం కోరుకొనేదికూడా. ఈ సమతుల్యం సాధనవల్ల అభివృద్ధి చెందుతుంది.

పరిపూర్ణ సమతుల్యస్థితిని సాధించటం సాధ్యం కాదు, ఎందుకంటే పరిపూర్ణ సమతుల్యత మరణాన్ని తెస్తుంది. కానీ ఒక వ్యక్తి దాదాపు సమతుల్యత లో ఉన్న చోట చేరవచ్చు.

## BALANCED STATE సామరస్యస్థితి

మన మనస్సు సామరస్యస్థితికి వస్తే, దాని ప్రభావం ఉండదు, లోపల ఎలాంటి అలజడి ఉండదు. అన్ని పరిస్థితులలోనూ శాంతి, ప్రశాంతత లుంటాయి. ఉద్రేకాలు, ఉద్రేకాలు, కోరికలు వారి తీవ్రతను కోల్పోతాయి. దుఃఖం, ఆనందం, దుఃఖం మన దృష్టినుంచి_మాయమవుతాయి.

## BARKING మొరగడం

దివ్యకృప ఎడల మన మెన్నడు ఆశాభంగం చెందరాదు. దైవమే సర్వోత్కృష్ట ప్రభువు, ప్రతి విషయంలో ఆయన సంకల్పం నెరవేరవలసిందే. మన సర్వాన్ని పోగొట్టుకొన్నవారుగా వుండి మన మార్గంలో సంభవించే ఆటంకాలను, అలజడులను లెక్కచేయక భక్తి, ఆరాధనలతో సదా నిమగ్నమై వుండాలి. అంతః కలతలవలన పూజను సక్రమంగా కొనసాగించలేక పోతున్నామనే భావంతో మనం ఎన్నడూ నిరుత్సాహపడ కూడదు. వాటిని "కుక్కల మొరుగు" అని అంటాను. కుక్కల్ని బాగా కొట్టినప్పటికీ అవి మొరగడం మానవు. కుక్కలు మొరుగుతూనే ఉంటాయి, కాని ఏనుగు వాటిని లక్ష్యం చేయక ముందుకు నడుస్తూనే ఉంటుంది. సాధ్యమైతే మీ పూజకు అంతరాయం కలగకుండా ఉండటానికి, ఆ కుక్కలు మొరగకుండా ఉండేటట్లు శిక్షణ యివ్వడం యింకా మంచిది. కాని దానికి వాటి దురలవాట్లను సరిదిద్దుటకు సరైన విధానాలను అనుసరించాలి. వాటి మొరుగును ఆపుటకు బలప్రయోగం చేస్తే అవి ప్రచండంగాను, హానికరంగాను ఎదురు తిరిగే ప్రమాదం ఉంది. అందుచే వాటి మొరుగు మనకు ఆటంకం కాదని చూపుట మంచిది. ఆ స్థితికి వచ్చినప్పుడు వాటి మొరుగు తుదకు సద్దుమణుగుతుంది. ఇంతేకాక, మనం ముందరే జాగ్రత్త వహించి ఉంటే అవి మొరగనే మొరగవు. క్లుప్తంగా చెప్పాలంటే మనం, అవి తమంతటతాముగా క్రమ శిక్షణలోను అదుపులోను ఉండే విధంగా శిక్షణను యివ్వాలి. అందుకు ఒకటే మార్గం ఉంది. మన మనస్సు యొక్క అంతర స్థితి ప్రభావం వాటిపై కూడ పడే స్థాయికి మనం ఎదగాలి. అంటే మృగాలు కూడా ప్రభావితం అయ్యేటంత

స్థాయి వరకు ఆధ్యాత్మిక ఔన్నత్యం ఉండాలి. ధ్యానాభ్యాసం వలన చివరకు నెరవేరే అసలు ప్రయోజనం యిదే.

అవాంఛనీయ భావములను దూరముగా వుంచుటకు జరుగు మనోగతమగు పోరాటము తరచుగా అపజయము పొందును. ఏలయన, అది బలీయమగు ప్రతిచర్యకలిగించును. దానిని అధిగమించుట సాధారణ సామర్థ్యముగల మానవునకు అసాధ్యము. పైగా అది కొన్ని సమయములందు తీవ్రవికల్పమునందుగాని, మానసిక ఉన్మాదస్థితి యందుగాని తగు ఓజశ్శక్తిని అంతమగును. బ్రహ్మచర్యము ద్వారా సంపాదించియున్న వారికి ఈ ఆలోచనా ప్రవాహమును విజయవంతముగా నెదుర్కొనుటయు, దాని ప్రతిచర్యను ప్రతిఘటించుటయు వీలుకావచ్చును. కానీ, సామాన్యునకదియసాధ్యము. ఆలోచనలను దూరము చేయవలెనని యాతన పడుకంటే మనము వాటిని లెక్కచేయకున్న పక్షమున త్వరలోనే అవి తమ పటుత్వమును కోల్పోయి మనలను బాధించుట మానివేయును. అప్పుడవి సరకు చేయక సాగిపోవుచున్న వొంటెల బారును చూచి మొరిగెడు కుక్కలతీరున నుండును.

**<u>BASEమూలము</u>**

ఈ ఘన భౌతిక రూపమగు విశ్వము వెనుక మరొక సూక్ష్మతరమగు విశ్వమున్నది. బాహ్యజగత్తునకది హేతువు లేక కేంద్రము. మరల ఆ సూక్ష్మతర వృత్తమునకు కేంద్రముండవలెను. అది యింకను సూక్ష్మతరమైన వృత్త రూపమున నుండును. ఇట్లే అనంతముగా, దీనినే యింకొక తీరున చూచినచో, భావనాతీతమైన సూక్ష్మ బిందువు కేంద్రముకాగా దాని నొకటి వెనుక నొకటిగా అసంఖ్యాకములగు వృత్తములు చుట్టియుండి, అందులో ప్రతి దాని తర్వాతి ప్రతి వృత్తమును బాహ్యవృత్తమునకు కేంద్రముగా నొప్పారుచు ఈ విధముగా మనము ఘనరూపమగు ప్రస్తుత స్థితికి వచ్చునంతవరకున్నవి. మనమిప్పుడు చేయవలసినదేమనగా అడుగులు వెనుకకు వైచి ప్రస్తుత స్థూలరూపమగు స్థితినుండి మునుపటి సూక్ష్మ, సూక్ష్మతర రూపములు పొందుచు మానవ సాధ్యమగు సుదూరమైన అంతిమ మనము ఈ స్థితియందు స్థితివరకు పయనించవలెను. స్థాల్యవృత్తమునందే పరిభ్రమించుచున్నాము. ఈ సూక్ష్మవృత్తముల నొకటి వెనుక దాటుచు, నొకటిగా కేంద్రమునకు పోవుట లేక మూలకారణమునకు చొచ్చుకొనుచు పోవుట మనకు తరుణోపాయము. ఇదియే ఆధ్యాత్మిక శాస్త్రములోని సారాంశము. అతి సూక్ష్మరూపము మొదలు అతి స్థూలరూపమువరకు గల యీ సమస్త విశ్వమునకు మూలకారణము మిక్కిలి అంతర్గతమయిన ఆధారము యీ కేంద్రము లేక పూజ్యము. మనము దానిని దైవమని, బ్రహ్మమని అనవచ్చును.

## BASER PRACTICES బేసర్ పద్ధతులు

ఒక్క విషయము మాత్రము గుర్తుంచుకొనవలయును. మనస్సును ఏవిధముగను శ్రమ పెట్టరాదు. దానికెట్టి భారమును కలుగరాదు. ఎందువల్లననగా ఈ స్థితి (వేధించు భావములు రాకుండ, మనస్సును నిశ్చలస్థితికి తెచ్చుట) (వశీకరణము) "మెస్మరిజమ్, హిప్నాటిజమ్" వంటి క్షుద్ర శాస్త్రములలో ప్రవీణులైన వారిచేగూడ తీసికొని రాబడవచ్చును. కానీ రెంటికి భేదమేమన్న రెండవదానిలో భారము, అలసట, మందకొడితనము, మానసికముగా, శారీరకముగ కలుగును. మొదటిదానిలో తేలికదనము, ప్రశాంతత అంతటా వ్యాపించి మనకానందము కలుగును. దానిని మొదటలోనే మీరు గ్రహింపలేక పోవుట సంభవించిన అట్టి మనుష్యునితో తరచూ కలసియున్నచో ఈ సందర్భములో కావలసిన సూచనలు మీకు తప్పక రాగలవు.

ఈ విధానానికి పోలిక ఇంద్రజాల, వశీకరణ విద్యలలో అపరిష్కృతంగా కనపడుతుంది. వాటి ఫలితాలు ప్రాణాహుతి ఫలితాలకు విరుద్ధమైనట్టివి. ఈ క్షుద్రకళలలో వశీకరణ కర్త భౌతిక శక్తి ఆధారంతో తన సంకల్ప శక్తిని ఉపయోగిస్తాడు. వశీకరణానికి గురైన వ్యక్తి సంకల్పం బలహీనమై వశీకరణ పారవశ్యమైకం నుండి మేల్కొనిన తరువాత మందకొడిగాను, హృదయం బరువెక్కునట్లుగాను ఉండుట గమనించును. వశీకరణ కర్త శక్తి మీదను, వశీకరణకు గురైన వ్యక్తి యొక్క లోబడే తత్వం మీదను ఆధారపడి ఏదైన ఒకానొక వ్యాధి నయం కావచ్చు. ఒకానొక మానసిక ప్రవృత్తి కొంతవరకు అణచిపెట్టబడి ఉండవచ్చు. కాని ఆ ప్రభావం ఎంతో కాలం నిలవదు. భౌతిక వస్తువులను కాని, మానసిక రూపాలను కాని, ఏకాగ్రత కోసం లక్ష్యాలుగా ఉపయోగించి చేసే కొన్ని తీవ్ర మానసిక, ఈ సాధనలు శారీరక సాధనలచే వశీకరణ శక్తి పెంపొందుతుంది. తరచు మానసిక వైకల్యానికి, ఉన్మాదమునకు దారి తీస్తాయి. ఒక్కొక్కప్పుడు వాటిఫలితంగా శారీరక వైకల్యాలు కూడ సంభవిస్తాయి. ఈ విధమైన సాధన చాలాకాలం తరువాతనే విజయవంతమవుతుంది. దాని ఫలితంగా మహా అయితే కొంత భౌతిక శక్తిని సంపాదింప వీలవుతుంది. అది కూడ పరిమితమైనదై ఆ శక్తి ఉన్నంత వరకు కొన్ని రకములైన కోరికలు నెరవేరుటకు మాత్రమే ఉపయోగపడుతుంది

**BASIC FACT ప్రాథమిక వాస్తవం**

పరమాత్మ సులభుడు. ఆయనను సులభ పద్ధతుల ద్వారానే ఆయనను సాధింపవచ్చుననే మౌలిక భావన, దురదృష్టవశాత్తు, మానవులదృష్టినుండి తొలగి పోయింది.

**BECOMING మార్పుచెందుట**

సహజ మార్గ విధానములో, పనిచేయుట ప్రశిక్షకుల వంతు, మార్పుచెందుట అభ్యాసీ వంతు.

ఒక మతం ప్రకారం మనం "ఏడమ్ (Adam)" యొక్క సంతతి వారము. భగవంతుడు నిషేధించిన ఫలాన్ని తినడం వలన అతడు యీ భూమిపైకి తోసివేయబడ్డాడు. సహజంగా, యిదే కాని సోదరా! యీ సంఘటన మనందరిలోను జరిగి ఉండాలి. జరిగిన తరువాత కోట్లాది సంవత్సరాలు గడిచాయి. దాని ప్రభావం నీ రక్తంలో ఇప్పుడు ఏవిధంగా ఉండగలదు? రక్తంలో కలిసిపోవడం వలన ఆ ప్రభావం పోయింది. కాని ఏడమ్ భార్య 'ఈవ్' (Eve)'మనల్ని వెంటాడడం మానలేదు. తరతరాలనుండి ఆమె ప్రత్యక్షమవుతూనే ఉంది. ఈ "'ఈవ్'" స్వస్థలం నుండి స్వర్గానికి మనల్ని తీసికొని వచ్చింది. ఆమె తన పాదాలతో తన్నడం వలన మనం యీ భూమిపై పడటం కూడ జరిగింది. సోదరా, ఎంత దిగజారినాము! మనం యిప్పుడు యీ 'హవ్వ' వెంబడి పరుగెత్తడం మానేసినట్లయితే మరొకసారి మనం పోగొట్టుకున్న స్వర్గాన్ని తిరిగి పొందుతాం. నీవే "ఏడమ్" అనే భావాన్ని మరచిపో. అప్పుడు చూడు. నీవెక్కడినుండి వచ్చావో ఆ అసలు మూలమును చేరుతావు. మన హిందూ పురాణాలలో మనువు, శత రూపల కథకు, ఏడమ్, 'ఈవ్'ల కథకు సారూప్యత కనబడుతుంది. నీవే 'ఏడమ్' అనే భావాన్ని మరచిపో. 'ఈవ్' నుండి నిన్ను విముక్తుడ్ని కావించడం నాబాధ్యత. 'ఏడమ్' అనే భావాన్ని వదలించు కోడానికి నీవు రూపంపై ధ్యానం చేస్తున్నావు.

గాలిబ్ యీ విధంగా వ్రాసాడు. "అక్కడ ఏదీ లేనప్పుడు, దైవం ఉన్నాడు. నేనిది కాకుండ వుండినట్లైతే, దైవమే అయ్యుండే వాడిని. ఈ పరిణామం నన్ను పతనం చేసింది. నేనే లేకుండినట్లయితే ఏమి జరిగి ఉండేదో?

## **BED-TIME PRAYER నిద్రించటకు ముందుప్రార్థన**

సాధన ద్వారా మరొక విషయం ఏమిటంటే, ప్రతిరోజూ ఈ క్రింది సంక్షిప్త ప్రార్థనను నిద్రించటకు ముందు, అత్యంత సుప్తమానసిక స్థితిలో, దైవాన్ని ప్రేమతో పొంగిపొర్లుతున్న హృదయంతో ప్రార్థించడం.

ఓ, నాథా ! నీవే మానవజీవితమునకు లక్ష్యము.
మా కోరికలు మా ఉన్నతికి ప్రతిబంధకములై యున్నవి.
నీవే మా ఏకైక స్వామివి - మరియు ఇష్టదైవమవు
నీ సహాయము లేనిదే నిన్ను పొందుట అసంభవము.

పైన చెప్పిన దానిని ఒకటి రెండు సార్లు మీ మనస్సులో నే పునరావృతం చేసి, కొన్ని నిమిషాలపాటు ధ్యానం చేయండి. పరమగురువు ఎదుట ఒక భాధితుడైన హృదయంతో తన బాధలను, కరుణను కన్నీటి కళ్ళతో వేడుకుంటూ, తన బాధలను, కన్నీళ్లతో, కరుణతో, ఆ విధంగా ప్రార్థించాలి. అప్పుడు మాత్రమే అతడు ఆధ్యాత్మికతకు అర్హుడు కాగలడు.

నిద్రవేళలో దీన్ని చేయడం మంచిదని కూడా పరిగణించబడుతుంది, ఎందుకంటే ఒకరు అన్ని నిశ్చితార్థాల నుండి విముక్తి పొందారు మరియు ఒకరి దృష్టిలో ఒకే ఒక్క అంశం విశ్రాంతి మరియు విశ్రాంతి, మరో మాటలో చెప్పాలంటే, ఒక వ్యక్తి తనను తాను తులనాత్మకంగా స్వేచ్ఛగా కనుగొంటాడు. ఈ స్వేచ్ఛను ప్రకృతి సంతృప్తి స్థితిగా కూడా అర్థం చేసుకోవచ్చు. ఈ విధంగా మనం ప్రకృతిలోని కనీసం ఒక అంశానికి అనుగుణంగా ఉన్నాము. నిద్రవేళలో ప్రార్థన మరింత ప్రభావవంతంగా ఉండటానికి ఇది కారణం, మరియు తదనుగుణంగా చేసే చర్యలు అన్నీ చక్కగా సర్దుబాటు చేయబడతాయి. కాబట్టి మనం ఆ సమయం నుండి గొప్ప ప్రయోజనాన్ని పొందాలి మరియు ఆ పని చేయడానికి తగిన సమయం తీసుకోవాలి.

## **BEEJ-DAGDH బీజదగ్ధ" (పునర్జన్మలేనిస్థితి)**

మరణించిన వాడు సామాన్యంగ మళ్లీ జన్మను ఎత్తవలసిందే ననడం నిజం. కాని ఉన్నత ప్రగతిని సాధించిన మహాత్ములు, ప్రవక్తల యొక్క ఆత్మల విషయంలో ఇది నిజం కాదు. ఎందువలనంటే, పైకి శారీరకంగా మరణించినట్లు కనబడుతున్నది, నిజానికి మరణమే కాదు. అది వారి ఉనికి స్థూలస్థాయినుండి సూక్ష్మస్థాయికి మారడం మాత్రమే. అందువలన వారు

స్థూల భౌతిక రూపానికి తిరిగి రావడమన్న ప్రశ్నే లేదు. వారు ఆత్మ అభావమును ఫలింప చేసుకొని అప్పుడే మరణావస్థను (అంటే ఒక ప్రత్యేక విధమైన భౌతిక రూపం యొక్క అంతము అనే సామాన్య భావంలో) అనుభవించారు. వేరు మాటల్లో అది మనిషి లోతుగా మునిగి ఉన్న భౌతికత్వము యొక్క ఫలితమునుండి విముక్తిని పొందడం అని అర్థం. ఫలితంగా వారు తమ భౌతికదేహం చెక్కు చెదరకుండ ఉండగానే, తాము మరణించి ఎక్కడికో వెళ్లిపోయామనే అనుభవాన్ని పొందనారంభిస్తారు. ఇది ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక స్థితి. తగినంత ప్రగతిని సాధించిన తరువాతనే దీనిని పొందవచ్చు. ఇదే "బీజదగ్ధ" స్థితిగ తెలియబడుతోంది. యదార్థానికి వారు మరణించరు. ఫలితంగ వారి విషయంలో పునర్జన్మ అన్న ప్రశ్న ఉత్పన్నం కాదు.

## BEGGAR ఫకీరు బిచ్చగాడు

భౌతిక సంపదల విషయంలో ఒక మహాత్మునికి, బిచ్చగానికి బాహ్యంగా ఎటువంటి తేడా లేదు. అప్పుడు ఆ మహాత్మునికి ఉన్న సంపద ఏమిటి? వాస్తవానికి అతడొక బిక్షకుడు. కాని అతడు ఆ పరమ దివ్య ప్రభువు ముంగిట మాత్రమే బిచ్చమెత్తుకుంటాడు. చేతిలో భిక్షాటన పాత్రను ఉంచుకొని అతడు ఆ ప్రభువు ముంగిట నిలుస్తాడు. కాని తాను దేనికొరకు అర్థిస్తున్నాడో దాని ఎరుక అతడికి ఉండదు. అతడట్టి బిచ్చగాడు. అతడి మానసిక స్థితిని గూర్చి యోచిద్దాం. ఆ ప్రభువు ఔదార్యవితరణల నర్థించే ఉద్దేశంతో అతడాయన దరి చేరాడు. కాని అతడక్కడ ఒక మరచిన స్థితిలో లయమై వున్నాడు. తన పాత్రనునింపుకోవడానికి ఆయనవద్దకు వచ్చాను అనే విషయంకూడ గుర్తులేదు. భిక్షాటన పాత్రను ముందుకు చాస్తాడు, కాని భిక్షనడుగడు. ఎంతగా అంటే తానెవరి ముందు నిలబడి ఉన్నాడో ఆ ఎరుక కూడా లేదు. ఆ ప్రదేశ వైభవాన్ని ప్రకాశవంతం చేయడానికి చివరకు కాంతి కణంకూడా అక్కడ ఉండదు. అట్టి ప్రదేశంలో పూర్తిగా మరచిన స్థితిలో అతడు పిచ్చిగా చొరబడ్డాడు. భిక్షాటన పాత్రను పట్టి ఉన్న చేతులను మాత్రమే ఎత్తి ఉంచాడు. అతడంత లయస్థితిలో ఉన్నాడు. ఆటువంటి బిచ్చగాడు ఆ మహా ప్రభువు యొక్క ఔదార్యవితరణలచే సంపన్నుడు కాగలడని మీరు భావిస్తారా? అటువంటి మహా ప్రభువు నిజమైన అట్టి బిచ్చగానినుండి దేనినైనా దాచి వుంచగలడా? నిశ్చయంగా కాదు. పరిస్థితి ఏమౌతుంది? ప్రభువు అతనికి ఏది యిచ్చినప్పటికి తను పొందే దాని ఎరుక కూడా వానికి వుండదు. ఇప్పుడు మారిన తన పరిస్థితి కూడా తెలిసికొనడు.
భిక్షకుడు, ప్రభువు యిద్దరు కూడా అక్కడ ఉన్నారు. వారి మధ్య ఉన్న తేడా ఒక్కటి మాత్రమే. అదే భిక్షకుని చేతిలోని పాత్ర. చివరి వరకు అతడీ స్థితిని నిలుపుకుంటాడు. ప్రభువునుండి అతనికి చేరని వస్తువేది ఉండదు.

అప్పుడా భిక్షకుని స్థితి ఏమౌతుంది. అతడు శాశ్వతంగా సంతుష్టి పొందిన స్థితిలో నివసిస్తాడు. మహా చక్రవర్తుల సిరిసంపదలు కూడా దానికి సమానం కావు. ప్రభువు తనకున్నదంతా అనుగ్రహించాడు, భిక్షకుడు దానిని పొందాడు. మహా చక్రవర్తులు, ఉన్నతశ్రేణి మహాత్ములు దానిముందు మోకరిల్లవలసిందే. సాధకుడు అటువంటి భిక్షకుడుగా అవ్వాలి. అతడికి దానితో పోలిస్తే ప్రతీది వ్యర్థంగా కనబడుతుంది.

సోదరా, గడిచిన కాలము ఎన్నటికి తిరిగి రాదని గుర్తుంచుకో! అందువలన యీ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోడానికి ప్రయత్నించు. గురువుకు తనకు తాను సంపూర్ణంగ అర్పించుకున్నవాడు మాత్రమే యీ సాధనలో విజయుడు కాగలడు. సంపూర్ణంగా అర్పించుకోవడమంటే తను భిక్షకుడి వలె అవ్వాలి. వేరు మాటలలో చెప్పాలంటే అతడు దివ్యద్వారం వద్ద బిచ్చగానిగా కావలసి ఉంటుంది.

వాస్తవానికి మనమందరం గురువర్యుల వాకిలి వద్ద చేత భిక్షాటనపాత్రను కలిగి ఉన్న భిక్షకుల వంటి వారము. గురువర్యులు దానిని సత్వరమే నింపుతారు. కాని ఆ పాత్ర యిదివరకే ఆధ్యాత్మికతచేకాకుండ యితర విషయాలచే నింపబడి ఉంటే ఆయననుండి దేనినీ పొందడమనే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎందువలనంటే దానిలోకి పోసినది ఏదైనా సరే వెంటనే బయటకు పొరలిపోతుంది. అందువలన గురువర్యుల కృపచే నింపబడడానికి వీలుగా యివన్నీలేకుండ మనల్ని ఖాళీగా ఉంచుకోవడమే మన కర్తవ్యం.

## <u>**BELONGINGS వస్తువులు**</u>

మనవి అనునవి మన సంస్కారముల యొక్కయు, తత్ఫలితమగు పలు పొరలయొక్కయు సమూహము. ఇట్లు మనచే ప్రోవుచేయబడి ఆత్మ నావరించుకొన్న పొరలు క్రియాచింతనల ఫలితములు. మనకు నిశితమైన మనో బుద్ధికుశలతలున్నవి. మన శారీరక చలనములను బుద్ధి నిర్ణయించును. మనము వస్తువులను చూచి, విని, తాకి అవగాహన చేసికోగలము. వాటిని ప్రేమింతుము, నిరసింతుము, క్రమముగా వాంఛలు ప్రవేశించి మన కర్మల ప్రేరేపించును. ఈ వలయములు గుణితములగుచు పోవును. వాంఛాపరితృప్తికై మనము శ్రమింతుము. పరితృప్తమైన వాంఛ మరొక దానికి తావొసగును. క్షణకాలమైనా వాటినుండి మనము విడుదల పొందలేము. వాటిని పొందవలెనను దృష్టితోడనే మనము పెక్కు వస్తువులను చూతుము. ఈ కోర్కెలు మానసిక శారీర కర్మలతీర్చిదిద్ది సంస్కార నిర్మాణమునకు దారి తీయుచున్నవి. అట్లు ఆత్మను పలు

పొరలావరించుచున్నవి. అనుక్షణము క్రొత్త కోరికలును, వాటిని తీర్చు మన యత్నములును ఎడతెగని బంధములు కల్గించును. భోగ ప్రక్రియ ద్వారా అవి నిర్మూలమగు వరకు కారణ శరీరముపై వాటి గురుతులుండును.

మనం సృష్టి సమయంలో మనకు ఉన్న అదే స్వచ్ఛమైన రూపాన్ని పొందే చివరి బిందువు వరకు కొనసాగుతాము. అందుకోసం మనం సంస్కారాలు, మాయ మరియు అహంకారాల యొక్క అన్ని వస్తువులను తప్పనిసరిగా త్యజించాలి మరియు అడుగడుగునా తేలికగా మరియు తేలికగా పెరగాలి.

## BHAKTI భక్తి

శ్రీకృష్ణుడు మొదట రాజయోగంలో భక్తిని ప్రవేశపెట్టాడు. ఎందుకంటే, జీవితం అనిశ్చితంగా ఉన్నప్పుడు సమయం ఆసన్నమైనదని ఆయనకు తెలుసు.

లక్ష్యం సాధించడానికి భక్తి సాధనమే తప్ప లక్ష్యం కాదు. నేను పైన పేర్కొన్న వాస్తవం ఏమిటంటే, వారు ప్రాథమిక పరిస్థితి యొక్క మనోహరమైన ప్రభావంతో ప్రభావితులయి, ఏ సమయంలోనైనా దాని నుండి దూరంగా ఉండాలని కోరుకోరు. వారు తీసుకున్న సంకుచిత దృక్కోణం, విశాల దృష్టి, అంతకు మించిన వాటి పట్ల వారి దృక్కోణం వారి దృష్టినుంచి దూరంగా ఉంటుంది. పై అభిప్రాయానికి మద్దతుగా ముందుకు వచ్చిన మరో లోపపు వాదన ఏమిటంటే, ఏ ప్రత్యేక వస్తువుతో నైనా ఆచరించే భక్తి నిష్కామ ( వాంఛలేనిది) కాదు.

నిజమైన భక్తికి యింద్రియాలకు సంబంధించిన ఎటువంటి భౌతికవాంఛ ఉండదు. అది నిజమైన ఆకాంక్షతో ప్రేరేపించబడుతుంది. అది ఎటువంటి ఆకాంక్ష అంటే, అది తీరినప్పుడు దాని స్థానంలో మరొక దానిని పుట్టనీయక, సమస్త ఆకాంక్షలను అంతమొందిస్తుంది. యదార్థానికి అది మన యాత్రకు అంతిమ గమ్యమైన మూలము యొక్క స్మృతి. సహజంగానే మూలము యొక్క స్మృతి దైవస్మరణను మన హృదయంలో సజీవంగాఉంచుతుంది. అదేవిధంగా దైవస్మరణ కూడ మన హృదయంలో మూలము యొక్క స్మృతిని సజీవంగా ఉంచుతుంది. నిజానికి అది అంతము లేని అంతము. దాని కొరకు పడే తపన భౌతికత్వ పరిధికి అతీతంగా ఉంటుంది. అది ఇంద్రియ పరిధికి కూడ అతీతంగా ఉంటుందని వేరే చెప్పనవసరం లేదు. సామాన్యంగా దీనినే శాశ్వత సత్వ ప్రాప్తి అని, ఐక్యమని, గమ్యమని, అంతమని అర్థం చేసికొంటారు.

## **Bhakti - Anti-spiritual భక్తి – ఆధ్యాత్మిక వ్యతిరేకము**,

భక్తిని గురించి చెప్పాలంటే, నా అంతర పరిశీలన వెళ్లగలిగినంతవరకు, జనులు సామాన్యంగా దేన్ని భక్తి అని భావిస్తారో అది వాస్తవానికి పొగడ్త మాత్రమేనని నేను నిర్భయంగా చెప్పగలను. నిజమైన భక్తి పొగడ్త కంటే ఎంతో భిన్నమైంది. అది దైవంతో వుండే సరళమైన, శక్తివంతమైన తిరుగులేనట్టి అనుబంధం. ప్రేమ బాధలుగ తెలియబడే వాటిని కూడ అనుభవించే వారు కొందరున్నారు. నా అభిప్రాయంలో అవి వ్రణం యొక్క పోటువంటి బాధలని వివరించడం మరింత సమంజసంగా వుంటుంది. అయితే అవి సాధారణమైన పొగడ్త స్థాయి కంటే కొంచెం ఉన్నతమైనవి కావచ్చు. దానిలో దైవ స్మరణలేదు. కావున నేను దాన్ని వ్రణ బాధ అని అంటాను. అంటే మన భక్తి లేక దైవంతో మనకు గల అనురాగ బంధం ఉండవలసినట్లు లేదని దాని అర్థం. అది ఆశించిన స్థాయి కంటే తక్కువగా వుంటుంది. అటువంటి బాధకు గల ఏకైక చికిత్స విషపదార్థాన్ని తొలగించగల శస్త్ర చికిత్స మాత్రమే. దాన్ని ఉపేక్షిస్తే కాలక్రమంలో అది చికిత్సకు సాధ్యపడని దీర్ఘ కాలపు వ్రణంగా ఎదగవచ్చు. దుష్టసాంగత్యము, పరిసరాల ప్రభావంచే మన శరీరంలో పేరుకుపోయిన దైవవ్యతిరేకము, ఆధ్యాత్మిక విరుద్ధము అయిన పదార్థమే ఈ విష పదార్థం. పూజ లేక ధ్యానానికి మనం అనుసరించే పద్ధతులు మన హృదయాలలో నిజమైన ప్రేమను ప్రదర్శించేవిగా వుండాలనే నిర్ణయానికి అది మనల్ని తీసుకు వస్తుంది.

## **Bhakti - Degradation దిగజారిన, భక్తి**

కాని దురదృష్టవశాత్తు అంతిమ సిద్ధి యొక్క ప్రేమ అదే కాదు, పరిపూర్ణత్వపు ప్రమాణం కూడ ఎంతో దిగజారి, భక్తి చాల చవకబారు విషయంగా పరిణమించింది. అవి వాటి నిజమైన విలువను పూర్తిగ పోగొట్టుకొన్నాయి. కళ్లను వింతగ కదిలించడం కూడ భక్తిగా పరిగణింపబడుతోంది. దాని ప్రభావం వలన కలిగే అనుభవం ఒక ఉన్నత సిద్ధిగా భావింపబడుతోంది. ఈనాడు ఒకడు గురువుగా అగుటకు యిది చాలని నేనర్థం చేసుకున్నాను. కాల పరిస్థితులు మరింత హీనమై, మనల్ని ఆ విధంగా మరింత హీనం కావించాయి. క్షీణ దశ ప్రారంభమై ప్రజల మనస్సులను సరైన మార్గం నుండి పెడత్రోవ పట్టిస్తోంది. వారు దానివలన సంపూర్ణంగ కళంకితులై నప్పుడు, అధఃపతన భావం వారి మనస్సులను పీడించడం మొద లెట్టింది. కాని వారు వున్నటువంటి అధఃపతన స్థితిలో వారు తప్పును ఒప్పుగ స్వీకరించి, అదే జీవిత సమస్యలకు సరైన

పరిష్కారమని తలచి దానితోనే ముందుకు వెళ్ళారు. వారు దాన్నే బోధించారు

**Bhakti - devotion భక్తిశ్రద్ధలు**

నిరంతర స్మరణ అనేది, వాస్తవానికి ధ్యాన సాధనలో జరిగే సహజసిద్ధమైన పరిణామం. అభ్యాసి తన ధ్యాన వస్తువు పట్ల లేదా నిరంతర స్మరణ పట్ల భక్తిశ్రద్ధలు కలిగినవాడైనప్పుడు, ఇది అత్యంత ప్రభావాన్ని సంతరించుకుంటుంది. నిస్సారమైన సాధనగా అది ఇక ఏమాత్రం ఉండక, సర్వస్వాన్నీ విలీనం చేసుకొనే మధురమైన కార్యకలాపమౌతుంది.

కేవలం భక్తి, ప్రేమల అగ్ని మాత్రమే వ్యర్థమైన చెత్తా చెదారాన్ని భస్మం చేసి, ఆ మట్టిలో నుండి మాణిక్యాన్ని సిద్ధింపజేసుకుంటుంది. ఆ ప్రేమాగ్నిలో మూడు దశలు ఉంటాయి. మొదటిది చల్లార్చబడిన నిప్పు, దట్టమైన పొగను ఇస్తుంది. రెండవదానిలో అప్పుడప్పుడు వచ్చే నిప్పురవ్వలు ఉంటాయి. ఆఖరిది, ప్రకాశవంతంగా మండే జ్వాలను ఇస్తుంది, ప్రతిదానినీ క్షణకాలంలోనే మసిచేసే సమర్థత గలది. మొదటిరెండు స్థితులు అనేవి గాలిలోని మండించే పదార్థాలను అవి తాకినపుడు సంభవిస్తాయి. మండడాన్ని నిరోధించే స్థూలత్వం అంతర్గత వేడిమి ప్రభావంచేత తొలగించబడినపుడు, అంతిమకార్యం పూర్తి బలంతో మొదలవుతుంది. కాని అప్పుడు విద్యుదాగ్ని కూడా ఉంటుంది. అది మొదటి రెండు దశలలోనూ కాకుండా ఆఖరి దశలో మాత్రమే కనిపిస్తుంది. దానిలో పొగగానీ, ఆవిరిగానీ ఉండవు. అటువంటి ప్రేమాగ్నిని నీలో ప్రజ్వలింపచేసుకోగలిగితే, నీ పురోగతి ఆఘమేఘాలమీద ముందుకు సాగిపోతుంది. భక్తి, ప్రేమ ఈ రెండూ ఎంతో సులభమని అనిపించినా, వాటిని వెంటనే సాధించడం ఎంతో కష్టం. అసలైన భక్తిలో అభిమానపు ఛాయ అనేది ఉండక, జ్ఞానోదయంతో చెట్టాపట్టాలు వేసుకొని సాగిపోతుంది. ఆరంభ దశలలో భక్తునికి తన ఆరాధ్య వస్తువు పట్ల తనకున్న భావన యొక్క స్పృహ ఉంటుంది; కాని ఉన్నత దశలలో, ప్రేమలో ఉండే ఉద్వేగ ఆవేశాలు ఏ మేరకు మసకబారిపోతాయంటే, అంతిమదశలో దాని గురించిన స్పృహను దాదాపు పూర్తిగా కోల్పోతాడు. పరమోత్కృష్ట స్థాయిలోని భక్తిని పూర్తి ఆత్మ సమర్పణగా చెప్పుకోవచ్చు. ఈ స్థాయిలో ఆ మహాప్రభువు కృపాకటాక్షం చేత ఆత్మసమర్పణను గురించిన స్పృహ పూర్తిగా తీసివేయబడుతుంది.

భక్తి, శరణాగతి, ఇత్యాదులను సహజమైన రీతిలో సాధన చేయాలంటే సమస్యే. అందుకు ఒక మార్గముంది. తమ స్వజాతికే చెందిన మరో వ్యక్తినే

అత్యంత అమితంగా ప్రేమించగలరని చెబుతారు. కనుక, గురువును ఆ పరబ్రహ్మం యొక్క మానవరూపంగా తీసుకోవడమైంది.

**Bhakti - flattery భక్తి - ముఖస్తుతి**

ప్రజలలో అత్యధికులు భక్తిగీతాల్ని పాడుతూ, "జయ, జయ' చిత్ర పటాలను, విగ్రహమూర్తులను ఆచార ప్రకారం ఆరాధించడం వారికి అలవాటు. వారికి కథలు వాటి వివరణలు భక్తి సాధనాలు; పవిత్ర గ్రంథపారాయణ ఆరాధన; చర్చలు, ఉపన్యాసాలే జ్ఞానసిద్ధి, ఎవరి దగ్గరకైనా బోధకులు, ప్రచారకులు కూడ తక్కువ లేదు. వెళ్లండి, అతడు మీకు ఏదో ఒకటి అనుసరించమని చెబుతాడు. వారు చేసే ఆర్భాటాలకు సమస్త ఆకాశం ఆ గొడవతో ప్రతిధ్వనిస్తుంది. అప్పటికి కూడ అది వారి హృదయాలలో ప్రతిబింబించకపోవడమే అన్నిటికన్న విచిత్రం. ఇంత గొడవ, ఆర్భాటం చేసినప్పటికీ, వారు ఎప్పుడూ ఎక్కడ ఉన్నారో యిప్పుడు కూడ అక్కడే ఉంటారు. పొందవలసిన దానిని పొందడం లేదు, పోగొట్టుకోవలసిన దానిని పోగొట్టుకోనూ లేదు. వారి భక్తి ఆరాధనను ప్రదర్శించడానికి వారు విలపించారు, జపించారు, స్తుతించారు, దుఃఖించారు కాని అదంతా నిష్ప్రయోజనం. అయినప్పటికీ వారు తాము భక్తులమని భావిస్తారు, మహాత్ములుగా కీర్తింపబడుతారు. యిదంతా నటనకు ప్రతిఫలంగా లభించింది. వారు వారి భక్తులలో గురుస్థానాన్ని పొందుతారు. వారి పొగడ్త వారికి తెచ్చిపెట్టినది యింత మాత్రమే. సామాన్య ప్రజలు సాధారణంగ అనుసరించే ఆరాధనా పద్ధతులలోఅనేకమైనవి ఒక విధంగా కాకున్న మరోవిధంగానైనా పొగడ్తరూపాలేనని అనడం అసమంజసం కాదు. వాటియందు అనురాగము కాని, ప్రేమ కాని, శరణాగతి కాని బొత్తిగా ఉండవు. స్పష్టంగా వారు చేసేదంతా తమనుతాము తృప్తిపరచుకోడానికే గాని వారు ఆరాధించే దేవుళ్ళను తృప్తి పరచుటకు కాదు. దీనికి యింద్రియాలతో సన్నిహిత సంబంధం ఉండుటవలన ఇదొక హీనమైన కోరిక. వేరు మాటలలో చెప్పాలంటే, వారెల్లకాలం యింద్రియాలలోనే చిక్కుపడి ఉంటారు. అది ఒక అర్థరహితమైన భావంగా కనబడుతుంది. ఈ కారణంగానే, వారు ఎంతో కష్టపడి నటించినప్పటికి, వారు ఆ అపార దైవకృపను శాశ్వతంగా పోగొట్టుకున్నవారుగా మిగిలిపోతారు. దీన్నంతటిని మీకు వివరించడంలో నాకు గల ఒకే ఒక ఉద్దేశం, అటువంటి బాహ్యపరమైన ముఖస్తుతి ప్రదర్శనలు హృదయంలో అంతఃచైతన్యాన్ని మేల్కొలపడానికి ఇదంతా ఎంతమాత్రం పనికిరావని మీమనస్సులో దృఢమైన అభిప్రాయాన్ని కలిగించడానికే. యింద్రియాలకు సంబంధించిన ప్రాపంచిక వాంఛల కొరకే. నిజానికి వీటికి అంతే లేదు. దీనికి కారణం ఒక విషయ వాంఛ తీరిన వెంటనే దాని స్థానంలో మరొకటి పైకి లేస్తుంది.

అందువలన యీ సాధనలు వాంఛలు, కోరికల వలనుండి మనకు విముక్తిని కలిగించే మార్గాన్ని చూపవు. దాని ఫలితంగా వాటివలన ఎటువంటి ప్రత్యక్ష ప్రయోజనం లేదు.

నిజమైన భక్తికి యింద్రియాలకు సంబంధించిన ఎటువంటి భౌతిక వాంఛ ఉండదు. అది నిజమైన ఆకాంక్షతో ప్రేరేపించబడుతుంది. అది ఎటువంటి ఆకాంక్ష అంటే, అది తీరినప్పుడు దాని స్థానంలోమరొక దానిని పుట్టనీయక, సమస్త ఆకాంక్షలను అంతమొందిస్తుంది. యదార్థానికి అది మన యాత్రకు అంతిమ గమ్యమైన మూలము యొక్క స్మృతి. సహజంగానే మూలము యొక్క స్మృతి  దైవస్మరణను మన హృదయంలో సజీవంగా ఉంచుతుంది. అదేవిధంగా దైవస్మరణ కూడ మన హృదయంలో మూలము యొక్క స్మృతిని సజీవంగా ఉంచుతుంది. నిజానికి అది అంతము లేని అంతము. దాని కొరకు పడే తపన భౌతికత్వ పరిధికి అతీతంగా ఉంటుంది. అది ఇంద్రియ పరిధికి కూడ అతీతంగా ఉంటుందని వేరే చెప్పనవసరం లేదు. సామాన్యంగా దీనినే శాశ్వత సత్య ప్రాప్తి అని, ఐక్యమని, గమ్యమని, అంతమని అర్థంచేసికొంటారు. దానిపైగల అనురాగాన్ని వేరే విధంగా "సతతస్మరణము" అని వివరించవచ్చు. నిజానికి భక్తి అంటే అదే. కానట్లయితే అది కేవలం అపహాస్యమే అవుతుంది. అందువలన దానిని పొగడ్త అని మాత్రమే అనగలం. పొగడ్త చేసేవాడికి, చేయించుకున్నవాడికి యిద్దరికీ కూడ హానికరం. ఒక చక్రవర్తి తన చుట్టూ స్తోత్ర పాఠకులను కలిగివుంటే అతడు ఆ కారణంగా ప్రమాదంలో చిక్కుకోడం తథ్యం. అందుచేత అతడు యీ చెడును అరికట్టడానికి కఠిన చర్యలను తీసికోవాలి. ఆ ప్రయోజనం నెరవేరడానికి ప్రకృతి కూడ ఒక కార్యక్రమాన్ని బహుశః అనుసరించే ఉంటుంది. ఏమైనప్పటికీ ఫలితము దానంతటదే కాలక్రమంలో వెలుగులోకి వస్తుంది.

## Bhakti - purposeless భక్తి-లక్ష్యంలేని

కొందరు నేను ప్రార్థన లో భక్తి ని పెంపొందించుకొనటం వల్ల, ఈ లోకంలోకి మళ్ళీ మళ్ళీ రావాలని కోరుకుంటున్నాను. వారి భక్తి భావాన్ని నేను అభినందిస్తున్నాను. కాని తరువాత భాగం (అనగా మళ్లీ మళ్లీ జన్మలెత్తడం) నాకే మాత్రం అర్థం కావడం లేదు. దానికి ఎటువంటి అర్థంకాని, ఉద్దేశంకాని, లక్ష్యంకాని లేనట్లు కనపడుతోంది.

## BHANDAR"భాండార

"భాండారము" అనే పదంలోనే విస్తారతా భావం యిమిడి ఉంది.

కేంద్రము, అదృశ్య చలనాలతో కూడిన దైవ మండలం అంతటా అది ఆవరించి ఉంది. దానిని గురించి సరిగ్గా తెలుసుకోడం చాలా కష్టం. ఈ చివరినుండి ఆ చివరివరకు విశ్వమంతటా ఉన్న వివిధ ఆవరణలు, వలయాలు అన్నీ ప్రతి సూక్ష్మాతి సూక్ష్మ అణువులో ఉన్నాయి. ఆవిధంగా ప్రతి అణువు పూర్ణ వస్తువు యొక్క గుణాలనే కలిగి ఉంది. అందువలన ప్రధాన భాండారం ఏవిధమైన ప్రేరణను యిస్తుందో అదే ప్రేరణను ప్రతి అణువు యీయగలదు.  వాస్తవ విషయానికి, నాలో నాది అనేది ఏదీ లేనే లేదు. నాలోకూడబెట్టి ఉన్నదంతా మీ అందరి కోసమే. నా జీవితకాలంలోనే దానిని ఎవరికో అప్పగించి ఆ బరువునుండి విముక్తి పొంది, నాలో ఏదీ మిగలకుండ, వెళ్లిపోవాలని నాకోరిక. ఇప్పుడు గురువర్యులు నాకప్పగించిన బాధ్యతగా నేను కలిగి ఉన్నదానిని ఆధ్యాత్మికత అనిగాని,  సత్ తత్వము అనిగాని, చివరకు ఆనందమని గాని అనలేము.

## <u>BHANDARAS ఉత్సవము</u>

మహోన్నతులైన మన గురువర్యులు సమర్థగురు మహాత్మ శ్రీ రామచంద్రజీ మహారాజ్, ఫతేఘ(ఉ.ప్ర) వారి శతాబ్ది ఉత్సవ శుభ సందర్భంగా మనమంతా ఇక్కడ సమావేశమైనాము. మనమీ సందర్భాన్ని మన గురువర్యులలోనికి మాత్రమే ప్రవేశించేందుకు వినియోగించుకోవాలి. ఇది మన ఆధ్యాత్మిక ఉన్నతికి అవసరమైన ఆహారంగా, బలవర్ధక ఔషధంగా పనిచేస్తుంది. మనం ఏపదార్థాన్ని చూచినా అందులోనుండి స్మరణభావన స్రవిస్తున్న అనుభూతిని చెందే విధంగా స్మరణము ఉండాలి. మానవులకు ఉండవలసిన నిజమైన స్మరణమంటే ఇదే. అది మన మంచికి మనమాడే క్రీడ.

నా డెబ్బై ఐదవ జన్మ దినోత్సవవేడుకతో మీరు చూపిస్తున్న ఉత్సాహాన్ని నేను అభినందిస్తున్నాను. నా దృష్టిపథంలో ఈ అంశాన్నుంచుకొని నన్ను నేను గమనిస్తే ఇటువంటి ఉత్సవానికి నేను తగినవాణేనా అనే ప్రశ్న ఉదయిస్తుంది. నా అంతరంగంలోని భావాలకు అనుగుణంగా పనిచేస్తున్న అభ్యాసుల శక్తే దీనికి కారణమని సమాధానం వస్తుంది. అందువల్ల దీనికి సంబంధించిన కీర్తి ప్రతిష్ఠలన్నీ మీవే. నేను నా గురువర్యుల చేతిలోని ఒక ఆటవస్తువును మాత్రమే

## <u>BHAVASభావం</u>

దైవ ప్రేమను పెంపొందిచుకోడానికి అనేక మార్గాలున్నాయి. అందుకు పితృభావం, మాతృభావం, మిత్రభావం, గురుభావం వంటి అనేక భావాలను అనుసరించాలి. కాని నా అభిప్రాయంలో దైవాన్ని ప్రేయసిగ

భావించడం మరింత శ్రేష్ఠము, అనుకూలము అయిన పద్ధతి. మనలను ప్రేమికునిగాను, దైవాన్ని ప్రేయసిగాను భావించి, అదే భావంతో పురోగమించినట్లయితే, మార్గం మరింత సులభం అవుతుంది. దీనివలన కలిగే ఫలితం ఏమిటంటే కొంతకాలానికి దైవమే ప్రేమికుడుగాను మనము ప్రేయసిగాను అవుతాం.

నిజానికి ఇదే ధ్యానంలో నాలుగవ దశ. కాని యీ దశలో మనం గమ్యాన్ని సాధించామనుకుంటే, అది పెద్ద పొరపాటవుతుంది. ముందర యింకా ఎంతో వుంది. కాని అదిమాటలకు అతీతం కావున, ప్రత్యక్షానుభవానికి మాత్రమే సంబంధించిన విషయం. మరింత ఆధ్యాత్మిక ప్రగతి కోసం అత్యంత ఉపయోగకరమైన విషయాలను నొక్కిచెప్పడానికే నేనిదంతా చెప్పాను

## BHOGA / BHOG భోగము

పురాకృతము యొక్క ఫలితములను అనుభవించుటయే కాక, మనము ప్రధానముగా చేరియున్న కేంద్రమునకు సంబంధించిన చిక్కులను విడదీయు మార్గమును అనుసరించుటే. భోగార్ధ మీకేంద్రముల వద్ద మనము ఆగవలసిన కాలము కడు దీర్ఘము అగుటచే, పెక్కు సందర్భములలో కేవలము స్వయంకృషిచేత దీనిని అధిగమించుట అసాధ్యము. కొన్ని ప్రాథమికదశలలో ఇది వీలుకావచ్చును. అటుపై ఇది బహుదుష్కరమై పోవును. పూర్వము మహనీయులు కేవలము స్వయంకృషిచే ప్రయత్నించి జీవితాంతము తొలిదశయందో మలిదశయందో చిక్కువడియుండి, ఎన్నటికిని దానిని అధిగమించలేక పోయిరి. వాస్తవమేమనగా కొంత ఉన్నతమగు దశలయందు జారుడు స్థితి అనదగుస్థితిని ఎదుర్కొనవలసి యుండును. అచ్చట కొన్నివేళల కొద్దిగా పైకి పోగలిగినప్పటికిని మాటిమాటికి ఇట్లే వెంటనే మరల క్రిందికి జారిపోదుము. తత్ఫలితముగా అధిరోహణము అతి ప్రయాసాయుక్తము, దుష్కరము అగును.ఈ పరిస్థితులలో సమర్ధుడగు గురుని బలమగు త్రోపు మాత్రమే సంభవించును. సుడిగుండమునుండి మనలను వెలికితీయగలదు. గురువు శక్తి సామర్ధ్యములందు కొరవడియుండ కున్నచో తాను తన బలముతో శిష్యుని బంధమునుండి పైకి త్రోసి, అతనిని పై దశ యందుంచగలడు.

బిందువులకు మధ్యన ఉన్న స్థలములు అసంఖ్యాకములుగ ఉన్నాయి. మన యాత్రా మార్గంలో వాటి అన్నిటి గుండా వెళ్లవలసి వస్తుంది. ప్రతిభావంతుడైన సమర్ధ గురువు సహాయంతో, యీ భోగ క్రమము

చాలవరకు తగ్గుతుంది. ఈ స్థానాలలో అభ్యాసి ఉండవలసిన సమయం బాగా తగ్గింపబడి, దానివలన ఎక్కువ కాలము, శ్రమ వృథాకాదు. కాని గురుసహాయం ఉన్నప్పుడు "భోగము" ఎందువలన నిర్వీర్యము అవుతుందనేది కొంతవరకు విచిత్రంగాను, అసహజంగాను కనబడుతుంది. వాస్తవం ఏమిటంటే అభ్యాసి ఉంటున్న స్థానం యొక్క స్థితి అతడి చుట్టూ ఒక వల వలె ఏర్పడి అతడిని అందులో పూర్తిగా చిక్కుకొని ఉండేటట్టు చేస్తుంది. అతడు యింకా వున్నతంగా దానిని విచ్ఛిన్నం చేస్తేనే కానీ, కేవలం స్వప్రయత్నంతో వెళ్లడమనే ప్రశ్నే వుండదు. ఒక్కొక్కప్పుడు, కొంచెం ముందుకు వెళ్లవచ్చు. కానీ తిరిగి క్రిందికి జారిపోవడం జరుగుతుంది. అనేక మంది ఋషులు యీ మధ్య స్థలాలను మొదట వున్న ఏవో కొన్నింటిని తప్ప, వాటిని యింతవరకు దాటలేకపోయినారని ప్రత్యక్ష పరిశీలన నిరూపిస్తోంది. తప్పించుకునే మార్గాన్ని కనుగొనలేక, వారు ఏదో ఒకదానిలో నిరవధికంగ తిరుగుతూ ఉన్నారు. బహుశః వారి గురువుకు ఆ మహోన్నత శక్తిని ప్రయోగించి మార్గాన్ని సుగమం చేయడానికి సరైన సామర్థ్యము, ప్రతిభ లేకుండడమే దానికి స్పష్టమైన కారణం. తమ స్వశక్తి మీద మాత్రమే ఆధారపడే వారు మొట్టమొదటి దశలోనో, రెండవ దశలోనో ఆగిపోతారు. గురు సహాయం ఉన్నప్పుడు "భోగము" యొక్క అవసరం ఎందుకు ఉత్పన్నం కాదో అర్థం చేసికోవడం ఏమంత కష్టం నిజానికి "భోగము" అంటే పూర్వ కర్మల ప్రారబ్ధాన్ని అనుభవించడమే కాదు; తాను చిక్కుకొని ఉన్న వల యొక్క ప్రభావాన్ని విచ్ఛిన్నం చేయడం కూడ. అది ఛేదించబడినప్పుడు మాత్రమే అభ్యాసి తరువాతి బిందువు వరకు వెళ్లగలడు. అది కూడ గురు సహాయంతో మాత్రమే సాధ్యమవుతుంది.

## **<u>BHUMA</u>** **<u>భూమ</u>**

తనని తాను కోల్పోయినప్పుడు వ్యక్తి జీవిత లక్ష్యమైన, వాస్తవముగా పొందదగిన శాశ్వత అస్తిత్వములోనికి ప్రవేశించును. ఆవ్యక్తిత్వమునకు పరాకాష్టయైన అంతిమ స్థితి- జీవరహితస్థితిగా పిలవబడుచున్నది.

బ్రహ్మగతి లేక మనమొక మార్పులేని స్థితిని అనుభవిస్తాము. దివ్యస్థితి అనగా అది. దానిని పూర్తి చేయడం అంటే మనము ప్రకాశము అనబడే దాని ఏడు వృత్తాలను దాటినామని అర్థం. తరువాత బ్రహ్మమునందు సంపూర్ణముగ లయమై సాధకుడు "భూమ" పరతత్వము లేక పరిపూర్ణస్థితిలో నున్న దైవముతో సన్నిహిత సంబంధాన్ని పొందుతాడు. అప్పుడు తానేమి అన్నది తాను ఎక్కడ ఉన్నాడనేది అతడు అర్థం చేసికోడానికి అతీతము.

## **BIPOLAR-BEING ద్విధృవప్రాణి**

మానవుడు ద్విధృవప్రాణి (Bipolar Being). దాని ఒకకొన (మూలము) ఆధారానికి దగ్గరగా ఉంటుంది. మరొక కొన ప్రపంచం వైపు ఉంటుంది. ఏదో విధంగా వ్యక్తమౌతుంది. సృష్టికి కారణమైన ప్రకృతి శక్తుల చలనానికి కారణభూతమైన “క్షోభ" యొక్క ప్రతిబింబమే మానవ మనస్సు.

## **BIRTH RIGHT జన్మ హక్కు.**

నా అభిప్రాయం ప్రకారము ప్రాచ్య పాశ్చాత్యుల నాగరికత యందలి భేదము స్వల్పము. మనము అంతర్దృష్టి నలవరచుకొనుటకు సాధనముగా పరమశ్రేష్ఠమగు చైతన్యమును మాత్రమే వినియోగించు చుండగా పాశ్చాత్యులు అట్టి ప్రయోజనమును సాధించుటకు తమ భౌతిక శక్తులను మాత్రమే ప్రయోగించి అట్టి దృష్టిని అలవరచు కొందురు. ఆధ్యాత్మికత కేవలము భారతీయుల సొంత ఆస్తి కాదు. కాని అది అందరియొక్క జన్మ హక్కు.

## **BLESSINGS దీవెనలు**

ముక్తిని పొందిన ఆత్మలు తరచుగ ఏ అభ్యాసిలోఅయితే వారికి కొంత కాంతి కనబడుతుందో అతడిని ఆశీర్వదించాలని ఉత్సాహపడుతారు. గురువుపై ప్రేమతో అభ్యాసి గాఢమైన పారవశ్యమైకంలో ఉన్నప్పుడు అది ముఖ్యంగా జరుగుతుంది. శ్రీలాలాజీ వారి రూపదర్శనం నిజమైనదే. ఆ తరువాత ఆ రూపం నా రూపంగ మారడం వారికి, నాకు మధ్య ఆయన ఎటువంటి తేడాను వదలలేదని సూచిస్తుంది. అనేకమంది అభ్యాసీలలో అప్పుడప్పుడు అటువంటి అనుభవాలు కలుగుతూ వుంటాయి.

## **BLIND FAITH అంధ విశ్వాసం**

అంధ విశ్వాసం వలన ప్రయోజనాలు నష్టాలు రెండూ వున్నాయి. మనం ఎంచుకున్న గురువు (Guide, మార్గదర్శి) నిజంగా అత్యంత మహాసమర్థుడై యుండి, అత్యున్నతస్థాయిని పొందిన వాడైతే దీని విలువ అపారంగా వుంటుంది. కాని దురదృష్టవశాన్న కావలసిన ప్రమాణస్థాయి లేకుండా, తన పాండిత్య ప్రకర్షచే గాని, మహిమా ప్రదర్శనచే కాని మిమ్ములను ఆకట్టుకున్న వ్యక్తితో సంబంధాన్ని పెట్టుకుంటే, అతనిపై వున్న మీ అంధ విశ్వాసం మిమ్ములను పెడత్రోవ పట్టించి, ఆత్మ వంచనలకు దారి తీస్తుంది. ఆ సందర్భంలో అతడిని గ్రుడ్డిగా అనుసరించ

పూనుకున్నారు కనుక, అతడి లోపాలు కూడ మీదృష్టికి కనపడవు. దాని ఫలితంగా మీరు లక్ష్యాన్ని పొందజాలరు. అందుచే ఎవరిపైన అయినా విశ్వాసం వుంచే ముందు ప్రతి ఒక్కరు రెండు మూడు సార్లు ఆలోచించడం అవసరం.

## BLISS ఆనందం

మరణానంతరం నిత్యానందాన్ని సాధించడమే జీవిత లక్ష్యం అనే అంశాన్ని దాదాపు అందరూ అంగీకరిస్తారు. ఇందుకోసం వారు సద్గుణం, త్యాగం, భక్తి వంటి జీవితం కావాలని పట్టుబడతారు, ఇది వారికి స్వర్గం లేదా మోక్షం లేదా శాంతి యొక్క శాశ్వత ఆనందాన్ని అందిస్తుంది. కానీ సమస్య అంతానికి కాదు. ఇది చాలా వరకు కొనసాగుతుంది.

సాధారణంగా అభ్యాసీలు ఆనందస్థితిని గురించి పవిత్ర మత గ్రంథాలలో చదివి దాన్ని మాత్రమే పరిగణనలోకి తీసికొని అదెంతో గొప్పదనే భావంతో చూడ్డం ప్రారంభిస్తారు. నిస్సందేహంగా అదెంతో ఆహ్లాదకరమైనది; కాని అది ఏవిధంగాను మన గమ్యం కాదు. అందరు అభ్యాసీలు "ఆనందం" నుండి, “ఆనందరహితం” నుండి కూడ విముక్తులు కావాలని నేను కోరుకుంటాను. అందుకోసమే ప్రార్ధన. నా ప్రాణాహుతి ప్రభావాన్ని శ్రద్ధగా పరిశీలిస్తే, ఆనందపు ఆకర్షణ ప్రభావం అది ఎంత స్వల్పంగా ఉన్నప్పటికి అతడు దాన్ని గమనించడం జరుగుతుంది. దానికి కారణం అభ్యాసీలకు యిష్టం ఉన్నా, లేకపోయినా సరే ఈశ్వర ప్రాప్తి యదార్థసారాన్ని వారిలో ప్రవేశ పెట్టాలని నాకోరిక. అభ్యాసికి విసుగు కలుగకుండా ఉండటానికి నేను అప్పుడప్పుడు తేలికైన ఆనందాన్ని స్వల్ప మోతాదులో యిస్తూంటాను. ఈ సందర్భంగా నేనొక సంఘటన గురించి చెబుతాను. ఒకసారి నా గురువర్యులను నాకప్పుడు ఉన్న ఆధ్యాత్మిక స్థితిని గురించి అడగడం జరిగింది. “ఎంతో గొప్పగా చెప్పుకునే ఆనంద స్థితి యిదేనా? ఇందు కోసమేనా ఎంతో కాలంగా నాయందు ప్రేమతో మీరు అంతగా శ్రమించారు?” అని అడిగాను. “ఇప్పుడు నువ్వున్న యీ స్థితి, రుచి హీనంగ ఉండవచ్చు; దాన్ని నీ నుండి వెనక్కు ఉపసంహరించుకుంటే ఏం జరుగుతుంది?” అని ఆయన చిరునవ్వుతో అడిగారు. ఆ స్థితిని తీసివేయడం కన్న మరణాన్నే యిష్టపడతానని నేను వెంటనే చెప్పాను. ఈ ప్రస్తుత స్థితిని పొందక ముందు నాకిష్టం వచ్చినప్పుడు నేను ఆనంద స్థితికి తిరిగి వస్తుండే వాడిని. కాని యిప్పుడు నేనున్న యీరుచిహీనమైన “ఆనందరహిత” స్థితి నుండి దిగి ఒక్క క్షణం కూడ “ఆనంద స్థితికి” రావడానికి యిష్టపడను.

ధార్మిక సాహిత్యంలో తలలు పండిన వారు లేదా ఇప్పటికే "ఆనంద రహిత" స్థిలో ఉన్నవారు మాత్రమే నా వివరణను ఆమోదిస్తారు. కాని దీన్ని విశ్లేషించకోరే వ్యక్తి ఇది ఒక మోహోన్నత మానసిక స్థితి అనే నిర్ణయానికి వస్తాడు. అదెప్పుడూ తన గమనం సునిశితమైన మార్గంలో ఉండాలని కోరుతుంది. ఆత్మకు యిష్ట అయిష్టాల ప్రశ్నే ఉండదు. అది యథాతథంగానే ఉంటుంది. అత్యున్నత ప్రగతి స్థితిలో వ్యక్తిగత మనస్సు మహోన్నతమైన కార్యానికి ఒక సాధనంగ అవుతుంది.

నిజమైన పరమానందంలో ఆనందం లేదు. ఆనందానుభూతి ఉన్నంత కాలం అందులో మాయ ఇమిడి ఉంటుంది.

**<u>BLUNDERS తప్పు</u>**

ఒక నిర్దిష్ట మైన రూపానికి లేదా ఆచరణకు మనం కట్టుబడి ఉంటే, దాని నిజమైన ప్రాముఖ్యత మరియు అంతిమ విధానం గురించి స్పష్టమైన అవగాహన లేకుండా, బహుశా మనం అతి పెద్ద తప్పుకు పాల్పడతాం.

ఒక మనిషి ఏ రూపంలో తనను ఆరాధిస్తాడో అదే రూపంలో ఆయన ఆయన్ని పొందారని గీత చెబుతోంది. కానీ సాధారణ సమస్య ఏమిటంటే, ప్రజలు (వాస్తవ) నిజరూపంలోనూ ఆయన్ని ఆరాధించరు, బదులుగా వారు కేవలం రూపాన్ని మాత్రమే ఆరాధిస్తారు, తద్వారా మూలంలో ఉన్న వాస్తవం పూర్తిగా అదృశ్యమవుతుంది. ఇది నిజంగా గొప్ప తప్పు.

నేను దీర్ఘకాలం జీవించాలనే మార్గంలో నా సోదరులకు సహాయం చేయాలా వద్దా అని నేను చెప్పలేను, కానీ ఇది చాలా ఖచ్చితంగా ఉంది, ఎవరైనా తన అంతిమ ప్రయోజనం కోసం ఏమీ చేయకుండా తన సమయాన్ని వృధా చేసుకుంటే అది గొప్ప తప్పు అవుతుంది.

**<u>BODIES శరీరములు</u>**

మానవ నిర్మాణము కూడ విశ్వనిర్మాణమును పోలియున్నది. ఏ విధముగా ఈ ఘనరూపమగు బాహ్య విశ్వము వెనుక అసంఖ్యాకములగు సూక్ష్మాతి సూక్ష్మ రూపములగు విశ్వములున్నవో అట్లే మానవుని యీ స్థూల భౌతిక రూపము వెనుక అసంఖ్యాకములగు సూక్ష్మాతి సూక్ష్మములగు రూపములు కలవు. అన్నింటికంటెను వెలుపలనున్న రూపము ఈ స్థూల శరీరము, దాని వెనుక సూక్ష్మశరీరమును, కారణశరీరమును ఉన్నవి. ఈ మూడు బాహ్య రూపములకు తోడు లెక్కలేనన్ని ఇతర రూపములు కలవు.

అవియెంత సూక్ష్మ రూపములైనవనగా వాటిని విజ్ఞులు శరీరములు అని అనకుండా ఆత్మను చుట్టియున్న సన్నని పొరలు అందురు. లెక్కకు మిక్కుటముగా వున్న వీటి కొక్కొక్క దానికి పేరు పెట్టుట నిజముగా బహుదుర్ఘటము, అతి సూక్ష్మమైనదానినుండి అతి స్థూలమైనదాని వరకుగల లెక్కలేనన్ని యీ రూపములలో మానవుడు విశ్వమునకు లేదా అన్నింటికన్నను బయటనున్న పరిధినుండి అన్నింటికన్న మధ్యస్థమగు కేంద్రము లేక పూజ్యమువరకుగల సంపూర్ణవృత్తముతో పోల్చబడిన సమస్త భగవత్సృష్టికి ఒక యధార్థమైన ప్రతిరూపముగా ఈ భౌతిక ప్రపంచమున వెలుగొందుచున్నాడు. మానవుని ఉనికికి చెందిన కేంద్రము లేక పూజ్యమును భగవత్సృష్టికి చెందిన కేంద్రము, పూజ్యమును యథార్థముగా నొకటే. భగవత్ప్రాప్తి అనగా ఆత్మప్రాప్తియే. సమస్త విశ్వమును ఒకేబిందువు, పూజ్యమునుండి పరిణామ క్రమమున ఏర్పడినది. అట్లే మానవుని ఉనికికూడ అదే బిందువునుండి వృద్ధి చెందినది.

## <u>BODY</u> <u>శరీరము</u>

ఎక్కువమంది ప్రజలు తమ శరీరమును తప్ప మరియేమియు తెలిసికొనరు. వారి ఆలోచనలన్నియు దానిపైనే కేంద్రీకరించి యుండును. శరీరమొక్కటి మాత్రమే కాపాడుకొనదగినదిగా వారు భావింతురు. వారికదే సమస్తము. వారి శరీరము నశించుట వారికిష్టముండదు. రోగగ్రస్థము కాగానే వైద్యుల చుట్టూ మూగుదురు. శరీరరక్షణమే వారి సర్వస్వముగా భావించెదరు. వారిలో ఊగులాడుచున్న ఈ భావములనుండి వారు స్వతంత్రము కాగోరరు. యజమానియైన శరీరమునకే వారు సేవ చేయుచున్నట్లుందురు. వారి దృష్టిలో ఆత్మకు విలువలేదు. వారికది అప్రధానమైన విషయము. పైగా వారికి తీరిక సమయముండదు. వారి శరీరము చుట్టూ ఎన్ని వృత్తముల నేర్పరచుకొనిరో! అసలు శరీరమే స్థూలమైనది. దానిపై పదే పదే సుత్తిదెబ్బలు కొట్టి దానినింకనూ ఘనీభవింపజేసిరి. వారి భావములిప్పుడెక్కడ వుండును? శరీరము పైనా? లేక లోపలనా? ఒకానొక విషయమును నొక్కి చెప్పునప్పుడు యిదివరలో దానిని గురించి ఏర్పరచుకొన్న భావములకు అనుగుణముగా అభిప్రాయములు దుముకుచూ జ్ఞప్తికి వచ్చును. అది శరీరము గురించి కృషి చేయు భావము. అంటే యిప్పుడు శరీరమునకై కృషి చేయుచున్నావు. అట్టి శరీరముతో బంధము కలిగి దానినింకనూ స్థూలతరము చేయుదువు. సహజముగా స్థూలశరీరము నుంచి (తాకి) వచ్చిన భావములునూ స్థూలములే అగును. ఏదోవిధమగు శరీరసంబంధ భావములుండుటచే అంతర్గతముగా కొంత స్థౌల్యము కలదు. పరస్పర స్థౌల్యసంబంధము కలిగి

అవి శరీరములోనే ఏకీభవించినవి. ఇప్పుడు నీవు లోపల అక్షము కలిగి, ధృవములు గల ఒక ఘనగోళమువలె నిర్వచింపబడదగి యుందువు

## BONDAGE అనుసంధానం

మార్పులేని స్థితి ఎప్పుడూ ఉంటుంది; కానీ మనం మార్చదగిన వాటితో అనుసంధానించబడి ఉన్నాము మరియు మనం దానిపై ఆసక్తి చూపుతాము లేదా తిరస్కరించాము; మరియు ఈ రెండూ బంధానికి (వలయము) లింకులు. మనం జీవితాన్ని గడపాలంటే వీటన్నింటికంటే పైకి ఎదగాలి. మన పద్ధతిని మనం ఆసక్తితో ఆచరిస్తే ఈ ఫలితాలు వస్తాయి.

## BONES AND ASHES ఎముకలు మరియు బూడిద:

ప్రపంచమంతటను విపరీతముగా రక్తపాతము జరుగవచ్చును. బహుకారణముల మూలమున ప్రాణనష్టమెంత అధికముగా జరుగనున్నదనగా ప్రపంచ జనసంఖ్య చాల వరకు తగ్గిపోవును. ఎముకలు, బూడిదలపై ప్రపంచ పునర్నిర్మాణము జరుగును. భారతదేశమున ఆధ్యాత్మికతపై ఆధారపడిన ఒక నూతన నాగరికత పుట్టును. కొంతకాలమునకు అది ప్రపంచ నాగరికతగా పరిణమించును. ఆధ్యాత్మికతను ఆధారము చేసికొనక ఏ దేశముగాని, ఏ జాతిగాని జీవింపజాలదు. ప్రతి జాతియు తన అస్థిత్వమునకై ఎప్పుడైనను అదే మార్గమవలంబించి తీరవలెను

## BOOKS గ్రంథాములు

ఆధ్యాత్మిక విషయములపై ధారాళముగ ఉపన్యసించుటకు, వాగ్వివాదములందు గెలుపొందుటకు వలయు విషయ పరిజ్ఞానము సముపార్జించుటకు (పుస్తకములు) అవి సాయపడవచ్చునేమో కాని వాటి ద్వారా ప్రత్యక్ష ఆధ్యాత్మికానుభవము అసాధ్యము. పుస్తకములద్వారా గడించిన జ్ఞానముపై ఆధారపడిచేయు యోగ సాధనలు చెడుత్రోవను పట్టించునవే కాక మన ఆధ్యాత్మిక పురోగతికి ప్రమాదకరములు కూడా. సమర్థుడగు మార్గదర్శకుని సహాయమే మనలను గమ్యమునకు చేర్చగలదు. ఒకసారి అధ్యాత్మికతపై పదునెనిమిది గ్రంథములు రచించినట్టి మౌలానా రూమి అను ప్రఖ్యాత పర్షియను కవి ఒక మహనీయుని వద్దకు ఆధ్యాత్మిక శిక్షణ కోరి వెళ్లెనట. ఆ మహనీయుడు అతనికి తననుండి అనుభవజ్ఞానసాధన కావలసియున్నచో అతని గ్రంథముల నన్నింటిని నదిలో పారవైచిరావలెనని ఆదేశించెను. అది అతని జీవితమంతయూ పడిన పరిశ్రమకు తిలోదకములిచ్చుట యగుటచే దానికి అతడు

ఇష్టపడలేదు. అతడు ఆ కోరికతో మహాత్ముని అనేక పర్యాయములు ఆశ్రయించెను గాని అదే సమాధానము పొందెను. గత్యంతరములేక చివరకు అతడు మహాత్ముని ఆదేశమునకు తన రచనలనన్నింటిని తలవంచి, నీటిపాలు కావించి, ఆతని శిష్యుడయ్యెను. ప్రత్యక్ష జ్ఞానానుభూతిని సాధనానంతరముననే పొందనగును. అందుకు విషయ పరిజ్ఞానము, పాండిత్య ప్రకర్షయు నిరర్థకములు.

గ్రంథాలనుండి పొందే మార్గదర్శకత్వం ఏమంత లాభదాయకం కాదు. అది తరచు తప్పుదారి పట్టించి, అప్పుడప్పుడు ప్రమాదకరంగ కూడ పరిణమిస్తుంది. గ్రంథాలలో నిర్దేశించిన పద్ధతులు బాహ్య విషయాలను మాత్రమే స్పృశిస్తూ తరచు తికమక పెడతాయి. మందుల పేర్లను వాటి గుణగణాలను గ్రంథాలలో చదివినంత మాత్రాన ఒక వ్యక్తి ఎన్నటికి సరైన వైద్యుడు కాలేడు. అదే విధంగా ఒక వ్యక్తి దైవం, ఆత్మ మొదలైన వాటి గురించి, మార్గమున గల వివిధ ఆధ్యాత్మిక స్థితులను గురించి బాహ్య భౌతిక పరిజ్ఞానాన్ని సంపాదించినంత మాత్రమున లక్ష్యాన్ని పొందినానని ఎన్నటికీ చెప్పుకోలేడు. మామిడిపండు రుచిని పూర్తిగా గ్రహించడం కేవలం పుస్తకాలలో దానిని గురించిన వర్ణనను చదివినంత మాత్రాన సాధ్యం కాదు. వంటకం యొక్క రుచికి నిదర్శనం దానిని తినడంలోనే ఉంది అనే సామెత అందరికీ తెలిసినదే.

నేను గ్రంథాలను వేటినీ చదవలేదని బాహాటంగా ఒప్పుకుంటాను. అవి ప్రయోజనకరమైనవని నేనెన్నడూ భావించలేదు. నా లక్ష్యం సత్ తత్వమే, అదొక్కటే పొందదగినదని నేను భావించాను. గ్రంథపఠనాన్ని పండితులకే వదిలేసాను. శంకరాచార్యుల వారు గాని, రామానుజాచార్యుల వారు గాని, ఇతరులు గాని వారి స్వీయానుభవం గురించి ఏమి చెప్పినప్పటికి, నేను చెప్పేదీ వ్రాసేదీ అంతా శాశ్వత సత్యప్రాప్తి మార్గంలో నా స్వానుభవాన్ని ఆధారంగా చేసికొని మాత్రమే. నేనిప్పుడు కూడ తప్పక అప్పుడప్పుడు చదువుతుంటాను. కాని అది కాలక్షేపం కొరకు మాత్రమే.
అభిప్రాయాలను సులభంగా వ్యక్తం చేయుటకు, వాటిని సాధ్యమైనంత ఎక్కువగా జ్ఞాపకముంచుకొనుటకు ప్రయత్నిస్తాను. శంకరాచార్యుల వారి వివేక చూడామణిలో నేను చదివిన అటువంటి విషయం ఒకటి నాకు జ్ఞాపకముంది.

“శాశ్వత సత్యప్రాప్తికి గ్రంథములు మనకు సహాయపడవు; మరియు శాశ్వత సత్యప్రాప్తిని పొందినప్పుడు గ్రంథములు నిరుపయోగములు అవుతాయి.” అంది

చదవడం, రాయడం వల్ల ప్రయోజనం లేదు. విశ్వాసం, భక్తి, ఆత్మవిశ్వాసం ఉన్న (ప్రయోజనం) అభివృద్ధి పొందుతాడు

"రాజయోగము" వంటి సాధికారికమైన గ్రంథాలను మనము చదువము. ఇది మన దయనీయస్థితి. తప్పుడు పద్ధతులను అనుసరించడం ద్వారా పేరుకుపోయిన ఇతరములన్నీ తొలగిపోయినప్పుడే రాజయోగము ప్రవేశిస్తుంది.

నిజానికి జ్ఞానము అంటే ఏమిటి? మరియూ దానిని సాధించే మార్గములోని వివిధ స్థాయిలలో అది ఏ యే స్థితులలో వుంటుంది? అనే విషయమును ప్రజలకు తెలియజెప్పాలనే ఉద్దేశ్యముతో మాత్రమే {Towards Infinity} ఈ పుస్తకమును వ్రాయడమైనది. మన ప్రాచీన గ్రంథములలో ఈ జ్ఞానమును గురించి చాలా చెప్పబడి వుందనే విషయము నిజమే కాని, దురదృష్టవశాత్తు తరువాతి కాలపు (బూటకపు) వ్యాఖ్యాతలు తాము తప్పుగా అర్థంచేసుకొనుట వలన, దీని అసలు భావము పూర్తిగా మృగ్యమై పోవు విధముగా తప్పుడు వ్యాఖ్యలు చేసినారు.

నేను ఈ పుస్తకము వ్రాయుటలోని ఉద్దేశ్యము ఎవరినీ ఆక్షేపించుట కాదు. ప్రకృతి ఆదేశం మేరకు మొత్తం ప్రపంచమును పూర్తిగా పరివర్తనము చెందించే కార్యక్రమంలో పరతత్వమునందు స్థిరముగా నిలబడగల అర్హత సంపాదించుటకు, యీ 'జ్ఞానుల'మని భ్రమపడే వారు అహంకార, ఆడంబరములు తొలగించుకొనుటకు ఉపయోగపడుతుందనే ఆకాంక్షతో మాత్రమే వ్రాయబడినది. కాలం తప్పకుండా పరిస్థితులను సంస్కరిస్తుంది. కాని ఈ కార్యక్రమములో మనతోబాటు వీరు కూడా భాగం పంచుకొని సహకరిస్తే మరింత బాగుంటుంది.

## **BOUNDబంధం**

ఆధ్యాత్మిక శిక్షణను యిస్తామని చెప్పుకునే ఒక సంస్థ మన దేశంలో ఈ ప్రాంతాన ఉంది. దానిని అనుసరించే సభ్యులు హెచ్చు సంఖ్యలో ఉన్నారు. దానిలో చేరిన వారు దానిని విడిచి బయటకు వెళ్ళరు. నాకు వ్యక్తిగతంగా తెలిసిన వారిలో కొందరు దానిపై ఎంతో విరక్తి, అసహ్యము చెందినప్పటికి కూడ, విడిచి వెళ్ళలేదు. వారు ఆకర్షణలు చూపి, ఆశలు కలిగించడమే కాక, భయపెట్టి బెదిరించడం వలన కూడ అభ్యాసీలను గట్టిగా కట్టిపడవేసే ఆధ్యాత్మిక వ్యతిరేక విధానాలను అవలంబించారని నేనే తెలుసుకున్నాను. వారి అంతరస్థితిని పరిశీలించినప్పుడు వారిలో ఒక్కరు కూడ ఆధ్యాత్మికంగా సాధించింది ఏదీ లేకపోవడమేకాక, ఏదో భౌతికశక్తిచే బంధింపబడినట్లు తెలుసుకున్నాను.

**BOUNDEN DUTY విధి.**

మన జీవిత లక్ష్యాన్ని సాకారం చేసుకోవడం అనేది మన విధి. కాబట్టి, శాంతి, ఇతర విషయాలకు సంబంధించిన విషయాలను ద్వితీయాశ్వాసంగా పరిగణించాలి.

**BOW AND ARROWవిల్లు-బాణం**

నేను నిన్ను ఆధ్యాత్మిక జీవితంలోకి తీసుకురావలసి ఉందనడం సరైనది కాదు. ఎందువలనంటే తీసుకురావడమనే ప్రశ్నే లేదు. మనం సత్తత్వములో స్థిరపడడం మాత్రమే చేయవలసి ఉంది. ఇప్పటికే నీ సంకల్పం నీకు అభ్యాసంలో సహాయపడుతున్నందుకు భగవంతునికి ధన్యవాదములు తెలుపుకోవాలి. నిన్ను ఆధ్యాత్మిక పథంలో నిలిపి ఉంచడానికి కావలసిన సామాగ్రిని నీవు యిప్పుడు నిశ్చయంగ సేకరించి ఉన్నావు. వేరు మాటలలో నీవు లక్ష్యాన్ని నీ దృష్టిలోకి తీసుకున్నావని చెప్పవచ్చు. ఇప్పుడు లక్ష్యన్ని గురి చూసి బాణాన్ని వేయడం మాత్రమే చేయాలి. సంకల్పం బాణంగాను, హృదయం విల్లుగాను అవుతుంది. కాని అదే సమయంలో అందుకు శక్తిని ప్రయోగించడం అవసరమవుతుంది. నీవు యిప్పుడు గమ్యాన్ని, మార్గదర్శిని కూడ తెలుసుకున్నావు.

**BRAHMAGATI బ్రహ్మగతి**

మానసిక వృత్తులు ప్రకారం శూన్యము కావింపబడినప్పుడు లేక అభావములైనప్పుడు లేక వేరు మాటలలో ఒక అతీత స్థితిని పొందినప్పుడు, అప్పుడది బ్రహ్మగతి యొక్క నిమ్నరకమైన స్థితి అవుతుంది. దీనిని పొందినప్పుడు తెర ఛేదించబడి మనం దానికి అతీతమైన తరువాతి అంతర్ వలయాన్ని ప్రవేశిస్తాము. అప్పుడు మన దృష్టి ఈ విధంగా అంతర్గతంగా మళ్ళీ పురోగమిస్తాము.

**BRAHMANబ్రహ్మము**

జీవముకు చలనం ఉండడం వలన అది సృష్టికర్త అయిన బ్రహ్మమును గుర్తెరిగి ఉంటుంది. ఆ విధంగ "జీవము" అనే మాటలో చలన శక్తి భావము, సంకల్ప శక్తి భావము కూడ ఉన్నాయి. జీవములో ఆ రెండూ సమానాంతరంగ ఉంటాయి. ఆ విధంగ "బ్రహ్మము", "జీవము"ల రెండింటి చర్య యించుమించు సమానం. బ్రహ్మము ఈ విశ్వమంతటా వ్యాపించి

ఉండగా, జీవము తన స్వీయ సంకుచిత పరిధి పరిమితమై ఉంటుంది. ఇదే యీ రెండింటికి గల భేదము.

**BRAVESTధైర్యముగా**

ప్రతిఒక్కడు ఎక్కువగా తన వ్యక్తిగత అవసరాలు, కోరికలకు సంబంధించిన సమస్యలనే ఎదుర్కొనవలసి వస్తోంది. అవే అతనికి దుఃఖాలను, కష్టాలను సృష్టిస్తున్నాయి. మనిషి వాటిలో చిక్కుకొని బయట పడే దారి తెలియకున్నాడు. కాని అన్ని సందర్భాల్లోను, పరిస్థితుల్లోను సంతోషంగా వుండేవాడే అందరికన్న ధైర్యవంతుడు.

**BREATH శ్వాస**

ధ్యానం చేసేటప్పుడు నీకు నీవే శ్వాసను ఆపివేయనవసరం లేదు. అదంతట అదే ఆగిపోతే మంచిదే. ఆధ్యాత్మిక యాత్రలో చాల ఉన్నత స్థితులలో విహరించేటప్పుడు గంటలతరబడి కూడ శ్వాస ఉండకపోవడం తరచు సంభవిస్తుంది. భావరాహిత్యం ఏర్పడినప్పుడు శ్వాస తగ్గుతుంది.

**BRETHREN సోదర భావంతో**

సంస్థలోని సభ్యులను నేను సామాన్యంగా సోదరులని సంబోధిస్తాను. కాని అది సరైనది కాదని నేననుకుంటాను. దానికి బదులుగా నేను వారికి "నా హృదయము" లేక "నా ఆత్మ" అనే మాటను ఉపయోగించి ఉండవలసింది. కాని ఆ పదాలను వాడడానికి నేను తగినంత శ్రద్ధను ఎందుకు చూపడం లేదో నాకు అసలు అర్థం కావడం లేదు. ఆ విధంగ జరగడానికి కారణం వారు నన్ను ఆ మేరకు ప్రేమించడం లేదని నేనంటే అది పొరబాటే అవుతుంది. ఎందుకంటే వారు నన్ను గాఢంగా ప్రేమించడం స్పష్టంగా చూస్తున్నాను. మరి అప్పుడు లోపం ఏమిటై ఉంటుంది? నా హృదయాన్ని తాకేటట్లు వారి పిలుపులు నన్ను చేరడం లేదని భావిస్తాను. ఇప్పుడు నీకు నీవే దీనిపై ఆలోచించి, స్వయంగ నిర్ణయం తీసుకోవాలి.

**BROODING గాఢంగా ఆలోచన**

దాహం వేసినప్పుడు నీటిని త్రాగితేనే అది తీరుతుంది. దాని కారణం గురించి గాఢంగా ఆలోచిస్తూ వుంటే దాహం తీరదు.

నిరంతరం మన క్లేశాలను గురించి ఆలోచిస్తే మన దుఃఖాలు మరింత ఎక్కువ అవుతాయి. వాటితో మన సంబంధం పెరిగి, మరల వాటి చిక్కుల్లో గాఢంగా తగులుకొని వుంటాము. మన భావి ప్రగతికి ఇది అవరోధం అవుతుంది. విజయావకాశం తగ్గిపోతుంది. పెడదారి పట్టిన గురువులు దీనికొక ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచిస్తారు. అది సంసారం, స్నేహితులు, సంఘంనుండి తెగతెంపులు చేసుకొని ప్రాపంచిక బాధ్యతలను వదిలేయడం. నిజానికి అప్పుడు కూడ వారికుండే ప్రత్యేకమైన బాధలు, బంధములు వారికి వుంటాయి. అందువలన సమస్యకు అది పరిష్కారం కాదు. అంతేగాక అది ఆధ్యాత్మిక జీవితానికి అత్యంత విషప్రాయాలైన దురహంకారం, గర్వం, ద్వేషాల రూపంలో వుండే మహా తీవ్రమైన దోషాలను పెంచుతుంది.

భవిష్యత్తుని నిర్మించడానికి మాత్రమే ప్రయత్నించాలి తప్ప గతం గురించి ఆలోచించడానికి మన సమయాన్ని వృథా చేయకూడదు. మనం ముందుకు పరిగెత్తినప్పుడు, మనం వెనకవైపు చూడం.

## BUDHA బుద్ధుడు

"ఆధ్యాత్మికతలో దశలను సాధించడానికి రెండు పద్ధతులు ఉన్నాయి. మొదటిది ఆ లక్ష్యం లేదా గమ్యంలో తనను తాను విలీనం చేసుకోవడం; మరియు రెండవది దానిని పూర్తి శక్తితో తనలో విలీనం చేసుకోవడం"

గురువుకు ఈ శరణాగతి అనేది చాలా ప్రత్యేకమైన అభ్యాసం. ఈ ధ్యానంతో జీవితము ప్రేరేపించబడగలదు. కష్టములు సులభతరము కాగలవు.

ఆధ్యాత్మికత స్వచ్ఛమైనది మరియు సరళమైనది. ఇక్కడ అన్ని ఇంద్రియాలు పూర్తిగా నిశ్శబ్దంగా కనిపిస్తాయి.

## BUFFERS / BUFFER STATES మధ్యనున్న ప్రదేశాలు

మహోన్నత ప్రతిభాశాలియైన గురువు తప్పనిసరిగ అవసరమనడానికి మరొక కారణం కూడ ఉంది. మన ఆధ్యాత్మిక పయనంలో మనం ఒక బిందువునుండి మరొక బిందువుకు వాటి మధ్యనగల స్థలాన్ని దాటుకుంటూ పురోగమిస్తూ ఉంటాము. తరువాతి బిందువుకు చేరుకోవాలంటే యీ మధ్యస్థలాన్ని దాటవలసి వస్తుంది. కాని వాటిని దాటునప్పుడు వాటి భోగాన్ని పూర్తిగా అనుభవించడానికి ఆ స్థలం అంతటా సమగ్ర యాత్ర చేయడం అవసరం. అది లేకుండ, అంతకన్న పైకి వెళ్లడం

ఏ విధంగాను సాధ్యం కాదు. కేవలం స్వప్రయత్నంతోనే దీనిని సాధించపూనుకునే వ్యక్తి దాని చిక్కులలో ఇరుక్కొని చిక్కులలో ఇరుక్కొని నిరవధికంగ అందులోనే ఉండిపోతాడు. అతడు వాటినుండి బయట పడే ఆశే వుండదు. ఆ విధంగా జరగని వారు కొందరుండవచ్చు. కాని వారు చాల అరుదు. అది కూడ అసామాన్య ప్రతిభ కలిగి వుండి, ఆ దైవశక్తి అనుగ్రహాన్ని పొందినప్పుడు మాత్రమే సాధ్యము. ఆ దివ్య మూలంతో అవిచ్చన్నమైనటువంటి సంబంధాన్ని స్థిరపరచుకొన్న వ్యక్తియొక్క శక్తి మాత్రమే నిశ్చయంగ మనల్ని ఆ చిక్కులన్నింటి గుండా సురక్షితంగ తీసికొనిపోగలదు. అందుకోసం ఆయనను ఆశ్రయించడం అవసరం కాదా? నిశ్చయంగ అవసరం. ఆయనను నీ ప్రభువని సేవకుడని అన్నానీవాయనను ఏ భావంలో తీసికొన్నప్పటికీ ఆయన నీకు శిక్షకుడు, మార్గదర్శి, సామాన్యార్థంలో గురువు.

ప్రియ సోదరా, నా అభ్యాస కాలంలో నేనెంతో తాపపు మంటలతో బాధ పడ్డాను. దాని ఫలితంగా నా హృదయం అంతా కాలిన గాయాలే ఉన్నాయి. కాని అవి పూలతోటలుగాను, అగ్ని పుష్పాలు గాను అయినాయి. నేను శాంతిని విక్రయించి ఆధ్యాత్మిక రంగంలోకి వచ్చాను. అంటే దాన్ని పొందడానికి శాంతిని త్యాగం చేసాను. సాధకుడు ముందుకు పురోగమించడానికి 'బారక్' లలో (మధ్యనున్నప్రదేశాలు) కొంతకాలం ఆగవలసి ఉంటుంది. అటువంటి బార్జక్ లు ఎన్ని ఉన్నాయో ఆ దైవానికే తెలియాలి. బార్జక్ ల స్థితులను గురించి నేనొక ఉత్తరం వ్రాసాను. దాన్ని నువ్వు శ్రద్ధగా పరిశీలించు. అందులోని విషయాల గురించి నాకంతగా గుర్తులేదు. ప్రియ సోదరా ఒకానొక వ్యక్తినుండి నిజమైన ఆధ్యాత్మిక లాభాన్ని పొందగలమనే నిజం అనుభవానికి వచ్చినప్పుడు తనకు తానుగా ఆ వ్యక్తి ఆధీనానికి ఒప్పగించు కోవాలి. ఇక్కడ మనం కేవలం ఒక జీవితంలోనే ముక్తిని పొందాలి కావున సంస్కారాలు అన్నింటిని, అందులో కొన్నింటిని భోగాన్ని అనుభవించడం ద్వారాను, మిగిలిన వాటిని దగ్ధం చేయడం ద్వారాను వదిలించుకోవాలి. సంస్కార భోగ పరంపర ఒకటి ఒకనిపై వచ్చిపడింది. నేను దాన్ని గమనించాను. కాని దానికి యిదే కాక ఇతర కారణాలు కూడా వున్నాయి. అతడు కూడ ఆ అనుభూతిని పొందగలడనే ఉద్దేశంతో నేను వాటిని గురించి అడగతలచాను. అతడిని సంతృప్తి పరచుటకు గురువర్యులను ప్రార్థించడం ద్వారా నేను వాటిని తొందరగా క్షాళన చేయవలసి వచ్చింది. లేనట్లయితే అతడి ప్రయోజనం కోసమే అతడిని అక్కడే ఉంచదలచాను. ఏమైనప్పటికి అటువంటిది మున్ముందు జరుగకుండనట్లు దయచేసి ప్రార్థించు.

## BURNINGజ్వాల

దీపం పురుగు మండే జ్వాలలో ఆత్మాహుతి చేసుకుంటుంది. కాని ఆరిన జ్వాలలో ఆత్మాహుతి చేసుకొనడం అరుదు, దాదాపు అసాధ్యం కూడ. ఈ విషయం కొందరికి వర్తించక పోవచ్చు. కాని అట్టి వారు నిజానికి చాలా అరుదు. కావున దానికి ఒకే ఒక పరిష్కారం ఆరిన జ్వాలలో ఆత్మాహుతిని సాధ్యం, ఆచరణీయం అయిన విషయంగా చేసుకోవడం, లేదా ఎంత మాత్రం ఆహుతి అనే ప్రశ్న తలెత్తని మహోన్నత స్థితిని పొందడం. కాని యిది దైవ కృపపైన, స్వీయ సాహస ప్రయత్నాలపైన ఆధారపడి ఉంటుంది.

## BURNING FLAME మండే జ్యోతి

నా సమర్థ గురువర్యుల లాలాజీ ఆశీస్సు అనే దేదీప్యమానంగా వెలుగొందే జ్యోతిగా ఉన్న నేను కేవలము భారతదేశానికే కాక సర్వప్రపంచానికి చెందినవాడను. పరతత్వము యెడల గల ప్రేమలో దాగియున్న రమణీయతను మీరందరూ చవి చూడవలెనని నా అభిలాష. ప్రజలు ఎచ్చట చూచిననూ మంచి వాతావరణము, మంచి పరిస్థితుల కొరకు అన్వేషిస్తారు.భారతీయులమయిన మనము అదే విధమయిన వాతావరణాన్ని రూపొందించుకొనగోరతాము. దాని ప్రసారము వలన ఇతరులు లాభము పొందుగాక అని ఆశిస్తాము.

## B-1 PURIFICATION

ఉన్నత గతులు పొందుటకు బి-1 స్థానము పరిశుభ్రపరుచుకొను బాధ్యత అభ్యాసికి వదలబడినది

## CALAMITIES విపత్తులు

ఈ విధంగా మనం పుట్టినప్పటినుండి విశ్వాంతరాళాన్ని పాడు చేస్తూనే ఉన్నాము. ఆ కారణంగానే మనం ఒక క్షణమైనా ఆలోచనలేకుండ ఎన్నడూ ఉండలేము. కాని విశ్వాంతరాళాన్ని దాటి పోగలవారు నిస్సందేహంగా దాదాపు ఆలోచనలేని స్థితికి వస్తారు. మానవుడు తను సామాన్యంగా చేసే పని, అదెటువంటిదైనప్పటికి, తన హృదయంపై ఎటువంటి భారం, ప్రభావం లేకుండా కర్తవ్య భావంతో చేసుకుంటూ పోతే, అతడు తనను కాని విశ్వాంతరాళాన్ని కాని పాడు చేయడు. అందువల్లనే శ్రీకృష్ణపరమాత్మ నిజమైన కర్తవ్య భావాన్ని గుర్తించాల్సిన అవసరం గురించి

ఎంతగానో చెప్పడం జరిగింది. ఆ విధంగా మనం సదా విశ్వాన్ని కలుషితం చేస్తూ వుండగా, సర్వోత్కృష్టశక్తి అయిన మన ప్రకృతి ఈ కాలుష్య విషయాలను తీసివేయడంలో సదా నిమగ్నమై ఉంది. ఒక్కొక్కప్పుడు అది అధికంగా పేరుకుంటుంది. అప్పుడు ఒక యుగపురుషుడు ఆ కార్యాన్ని నిర్వహించడానికి అవతరిస్తాడు. మానవాళికి బాధలు, కష్టాలు కలిగించే భోగ వాతావరణం ఎల్లెడల ఏర్పడుతుంది. యుద్ధాలు, రుగ్మతలు విధి వైపరీత్యాల రూపంలో ప్రత్యేక పద్ధతులు కూడా ప్రయోగించబడుతాయి. అట్టి రకపు మహత్తరశక్తి ఈ కార్యనిర్వహణకై యిప్పటికే ఉపక్రమించి ఉంది. అది శ్రీకృష్ణపరమాత్మ దేనికై అవతరించాడో ఆ పనిని పోలి వుంది.

## CAUSE AND EFFECT కారణం మరియు ప్రభావం

ఒక సాధారణ నియమం ప్రకారం, శరీరం లేదా మనస్సు యొక్క ప్రతి చర్య ఏదైనా మంచి లేదా చెడు ప్రభావాన్ని కలిగి ఉండాలి. అంటే పంచేంద్రియాలపై ఖచ్చితంగా కొంత ప్రభావం ఉంటుంది. ఇప్పుడు మానసిక ఆనందం ఎంత తేలికగా ఉంటుందో, దాని ప్రభావం అంత తక్కువగా ఉంటుంది మరియు తత్ఫలితంగా బంధం తక్కువగా ఉంటుంది.


## CAUTION / PRECAUTION జాగ్రత్త / ముందు జాగ్రత్త

నేనిక్కడ ఉదహరిస్తాను. పూర్వం ఒక మహాత్ముడు తన శిష్యులలో ఒకరి భక్తి పూర్వక సేవలకు గాఢంగా సంతృప్తి చెంది తన సంపూర్ణకృపను అంతటిని ఒక్క మారుగ అనుగ్రహించి, అతడిని పూర్తిగా తనవలె మార్చివేసాడు. దాని ఫలితంగా ప్రాణాహుతి పూర్తయ్యే సరికి ఆ వ్యక్తి అంతిమ శ్వాసను వదలనారంభించాడు. గురువర్యులు కృపవలన నాకు యిప్పుడట్టి శక్తి ఉందనుకోండి. అభ్యాసి ప్రాణరక్షణకు కావల్సిన ముందు జాగ్రత్తలన్నీ తీసికొని నేను దానిని ప్రయోగించవచ్చు. అప్పుడది నిస్సందేహంగా ఒక్క క్షణమాత్రపు విషయం. కాని దానివలన అతడికి కలుగు ప్రయోజనం ఏమిటి? అప్పటివరకు అతడు నిమ్నస్థాయి స్థితులకే అలవాటుపడి వుండుటవలన అతడిలో ప్రవేశపెట్టబడిన స్థితిని అతడు గుర్తించలేడు. తత్ఫలితంగా అతడేమాత్రం దాన్ని లెక్కలోకి తీసుకోలేకపోవచ్చు. సాధారణంగా, సామాన్య మానవునకు శాంతిని పొందుటే అత్యున్నత సాధనా లక్ష్యం. ఫలితంగా దానిని సంపూర్ణంగా ప్రత్యక్షంకావించుకోడానికి అతడికి చాలా కాలం పడుతుంది. అంత దీర్ఘకాలం నిరీక్షించడానికి సహనంలేక తాను మోసగింపబడినానని భావించి మధ్యలోనే తెగతెంపులు చేసుకోవడం కూడ సంభవమే. అయినప్పటికి క్షణ

మాత్రంలోనే ఆ స్థితిని పూర్తి ఉచ్ఛస్థాయిలో తీసికొని వచ్చినట్లయితే అప్పుడు అతడి నరాలు తెగిపోయే ప్రమాదంవుంది. వేరు మాటల్లో చెప్పాలంటే ఇది మనిషిని స్వర్గానికి పంపడం కోసం బుద్ధి పూర్వకంగా చేసిన హత్యకు సమానమవుతుంది. దానికి వేరొక మార్గం కూడ వుంది. అది ఒక్క క్షణంలోనే మనస్సును సుశిక్షితమైన స్థితికి తేవడం. ఎంతో ఉన్నత ప్రగతి సాధించిన అభ్యాసులలో ఒకరిపై నేనొకమారు అవసరమైన అన్నిజాగ్రత్తలతో అత్యంత సున్నితమైన స్పర్శతో ఒక్క క్షణకాలం మాత్రమే దీనిని ప్రయోగించాను. దీని ప్రభావం సరిగ్గా నేనాశించినట్లు వాస్తవంగా నేను కోరిన మేరకు సంభవించింది. కాని నెలన్నరకు పైగా అతడి హృదయం ప్రభావంవలన భరింపలేని భారంతో ఉండిపోయింది. దాని ఫలితంగా అతడి హృదయం కృంగిపోవునేమో నన్న భయంతో ఆ కాలమంతా నేనతడిని అతి జాగ్రత్తతో కనిపెట్టాల్సి వచ్చింది. అతడి తీవ్రమైన భక్తికి చలించినవాడినై అదే సమయంలో అతడిని ప్రతి విపత్తు, ప్రమాదాలనుండి కాపాడుకుంటూ నేనిది చేసాను. అతడొక్కడిపై మాత్రమే నేను అట్టి ప్రయోగాన్ని ప్రయత్నించడం సాధ్యమైంది. ఏమైనప్పటికి ఇతరులెవ్వరు వారి విషయంలో నేనావిధంగా చేయడానికి తగినంత ప్రేరణను నాలో ఇంతవరకు కలిగించలేక పోయారని చెప్పడానికి విచారిస్తున్నాను

సృష్టి ఆవిర్భవానికి దిగివచ్చిన శక్తి ప్రవాహం పరిపూర్ణస్థితిలో వుంది. మన వ్యక్తిగత మనస్సు దాని అట్టడుగు కొన. ఇప్పుడు మనం ఈ రెండు కొనలకు మధ్య సమానత్వాన్ని సాధించగలిగితే మనం చేరేస్థితికి ఆవల ఆ పరబ్రహ్మం తప్ప వేరొకటి లేదు. నేనొకసారి పరిశోధన నిమిత్తం మిక్కిలి ఉన్నత స్థితిని పొందిన సహాధ్యాయిపై ఎంతో మెళకువతో సుమారు ఒక్క అర్ధనిముషం మాత్రమే దీనిని ప్రయోగించ ప్రయత్నించాను. అదికూడా అతని నిమ్నమనస్సు ప్రవృత్తులు ఆదిమూలం (Original source) వైపునకు ప్రేరేపింపబడునంతవరకు మాత్రమే. తత్ఫలితంగా దాని ప్రభావం అతడి హృదయంపై ఎంతో భారాన్ని కలిగించింది. దానినెంతో కష్టం మీద సుమారు ఒకనెలా పదిహేను రోజులలో క్రమపరచగలిగాను.

## <u>CENTRAL REGION మధ్య ప్రాంతం</u>



నా గురుదేవులుచేసిన అద్భుతమైన పరిశోధన, శూన్యత్వం యొక్క అత్యున్నత స్థితిలో తాకిడి మిక్కిలి స్వల్పంగ అనుభవానికి వస్తుంది. ప్రతి దశలో ముందుకు పయనించడానికి ఎల్లవేళలా అవకాశం కనబడుతుంది. ప్రతీది సవ్యంగా ఉండి, దివ్యశక్తితో పూర్తిగా నింపబడినప్పుడు, కేంద్ర మండలంలో ఈదడం ప్రారంభమవుతుంది. కాని అది కాంతి వలయాలను దాటిన తర్వాతనే. ఈదడం ప్రారంభించుటకు మహోన్నత శక్తి సహాయం అవసరమవుతుంది.

మరల మన విషయములోనికి వద్దాము. ఇప్పుడిచ్చట మన కర్తవ్యములన్నియు నంతమొందును. పవిత్ర రూపములో మనమిప్పుడు దైవస్థానములో ప్రవేశించితిమి. మన గమ్యస్థానము చేరుకొంటిమి. దానిలోనికి మనకు ప్రవేశము లభ్యమైనది. ఆత్మ సాక్షాత్కారమైనది. మనోప్రాంతములో నిబిడీకృతమైన జ్ఞానశక్తిని (Actual Consciousness), హృదయప్రాంతములో వ్యాపించిన చేతనత్వమును అధిగమించితిమి. అంతులేని పునర్జన్మ చక్రమునుండి ఇపుడు బయటపడితిమి.

వృత్తాకారములో నంతమగుచున్నఈ కేంద్ర ప్రాంతమునకంతకును కేంద్రమునుండియే ప్రకాశము వచ్చుచున్నదని చెప్పిన ప్రజలాశ్చర్యపడవచ్చును. దానిని ప్రకాశమని చెప్పుటయు సరికాదు. ప్రకాశమన్నది దానికంటె మిక్కిలి బరువైనదై, వెనుక దూరముగా వదలివేయబడిన విషయము. కాని అర్థమగుటకు (వేరుమార్గము లేదు గాన) మాత్రమే అది ప్రకాశమని చెప్పబడినది. కేంద్రప్రాంతములో నున్నదంతయు సహజమై,పవిత్రమైనదైయున్నది. దానిలో నేమియును అన్యపదార్థము కలియలేదు. ఇప్పుడు దీనిలో ప్రవేశించుటకు, పైన వృత్తాకారముగా చెప్పబడిన దానిని దాట వలయును. దానిలో ప్రవేశించు మార్గము సుగమము కావలయునన్న అది గురుశక్తి మూలముననే జరుగును. అక్కడ (అనగా కేంద్రప్రాంతము) అర్థమగుటకు మాత్రమే ప్రకాశమని పిలువబడిన శక్తివంతమైనది అంతమగును. అక్కడ చేరుటకు చివర బలవన్నిరోధక మొకటి గలదు. దానిని దాటింపగల సమర్థుడైన గురువుచేత మనోప్రాంతమునుండి, ప్రేరేపింపబడిన శక్తి బలమువలన మాత్రమే అది దాటుట సాధ్యమగును.

ఇంతకు పూర్వం సశరీరులైన ఆత్మలకు దీనిలోకి ప్రవేశం దుస్సాధ్యంగ వుండేది. కాని నా గురువర్యుల అద్భుత పరిశోధనా ఫలితంగా ఆస్థితిని యిప్పుడు భౌతిక శరీరంతోనే పొందడం సాధ్యమవుతుంది. ప్రజలు దీనిని నమ్మకపోవచ్చు. కాని ఒక వ్యక్తి దాని కోసం ప్రరిశ్రమించి నప్పుడుగాని, లేక అతనికి, తన ప్రాణశక్తి ప్రసారంచే, ఆ స్థితి సందర్శనాన్ని కనీసం ఒక్క

క్షణమైన కలిగించగల సమర్ధ గురువు లభించినప్పుడు గాని, ఈ స్థితిని ప్రత్యక్షంగా అనుభూతి చెందవచ్చునినేను చెబుతాను.

శిక్షణ పూర్తి కాక ముందే కూడ దైవం తనపై కొంత బాధ్యతను స్వీకరించునని నా అనుభవానికి వచ్చిన విషయం. కాని ఆయన అభ్యాసి యొక్క సంపూర్ణ బాధ్యతను స్వీకరించినపుడు గురువు నిర్వహించవలసిన కార్యము దాదాపు పూర్తి అయినట్లే అయినప్పటికీ అవసరమైతే ప్రకృతి కార్యం సుగమం కావడానికి ఆయన నిర్మలీకరణ కార్యక్రమాన్ని యింకా కొనసాగించాల్సి వస్తుంది. నా అధిచేతన స్థితిలో నాకు తెలిసిన విషయం ఏమిటంటే అభ్యాసి కేంద్రమండలాన్ని ప్రవేశించినప్పుడు దైవమే అతడి బాధ్యతను స్వీకరించును. ఇది అందరి విషయంలోను వర్తిస్తుంది. మానవత్వం దివ్యత్వంతో నింపబడినప్పటికి పూర్తిగా నశింపక, ఇంకా ఉంటుంది. అది కేవలం సామాన్య స్థాయిలోనే ఉంటుంది. అందువలన, దైవంతో అత్యంత సామీప్యతను పొందినప్పటికి కూడ, మానవ సహజమైన ప్రవృత్తి యింకా మిగిలి ఉంటుంది.

## <u>CENTRE కేంద్రము</u>

ఏదోవిధముగా పెద్ద వృత్తము దాటితిమేని యిక మనకు మిగిలినది ఈ సృష్టికి కారణమైన ఆదిమనస్సే. వాని వెనుక జీవిత గమ్యస్థానమగు కేంద్రము కలదు. ఆ కేంద్రస్థానము ఒక పెద్ద కోడిగ్రుడ్డు ఆకారమును గలిగియుండును. ఎందువల్లననగా సకల చలనములు ఆవిధముగానే కదలును. దానిక్రింద నేదో యున్నదని మనమేల అనుకొందుము? భగవచ్ఛక్తి ప్రవాహము ఈ ప్రాంతమున నిండుగా ప్రవహించును. దానిక్రింద నొక గొప్ప పరమ రహస్యమిమిడి యున్నది. నీవొక చీకటి ప్రాంతములోని కెళ్ళినప్పుడు కనిపించు కణములవంటివి ఈ చైతన్యపు కదలికల కారణముగా అచ్చట వున్నవి. ఇది నీ జీవితములో నిత్యమునూ జరుగుచునే యుండును. నీవొక చీకటి గదిలోనికేగినపుడు గుండ్రని కాంతి పుంజములను చూడగలవు. ఇవి యన్నియూ పవిత్ర భగవత్ప్రాంతములోనూ గలవు. ఈ వృత్తములో గల కాంతిపుంజములు వివిధ శక్తులు గలవై యున్నవి. అవి నీవు రాజయోగముద్వారా పురోగమించినపుడు పూర్తిగా అంతమగువరకూ కరిగిపోవును. ఈ వృత్తము పై భాగమును చేరగనే అభ్యాసికి, రకరకముల శక్తులు కలుగనారంభించును.

ఈ ప్రాంతములో శూన్యత్వమని చెప్పబడిన స్థితి ఒకానొక విధముగా శక్తి రహితమను భావము కలుగజేయును. దగ్గరలో అదృశ్యచలనములున్నప్పటికీ, కేంద్రములో మాత్రము నెట్టి చైతన్యము

నుండదు. నిశ్చలతను, మూకీభావమును అది స్ఫురింపజేయును. దానినింకను వివరించిన ప్రజలు కంగారుపడెదరు. దానిలో అది అనంతమే. ఎవరేని ఏమాత్రము ముందుకు పోయినను విస్మయాశ్చర్య సాగరములో మునిగిపోవుదురు.

అత్యుత్తమానుభవమునకు మాత్రమే అది సంబంధించినది. ఇచ్చటి స్థితి ఊహలకు, వర్ణనలకు అతీతము. ఎవరేని ఉన్నతస్థానములు అలంకరించి యిట్టి సేవ చేయుటకు అవకాశమిచ్చిన, నేను చాల సంతోషింతును.

దానిని భగవంతుడనియో! మరేమనియో నీయభీష్టము ప్రకారము పిలువుము. అది ముఖ్యమైన స్థానము. ఈ స్థానము పూర్తిగా నిశ్చలమైనది. అచ్చట శక్తియు నుండదు. మరి యట్టిదేదియు నుండదు. దాని సమీపముగ అంతర్గతమైయున్న చలనమువలన శక్తి ఉద్భవించి ముందునకు సాగును. కేంద్రములో అదృశ్యచలనము మాత్రమే ఉండును. ఈ స్థలవర్ణము, నిర్వర్ణముయొక్క అసమ ప్రతిబింబ (Faint reflection of colourlessness) మని చెప్పవచ్చును. అది కేంద్రప్రాంతమున కంతటికిని, ప్రకాశమని పైన చెప్పబడిన నీడవంటి యాకారమును ప్రసరింపజేయుచున్నది. ప్రాంతమందలి నీడవంటి యాకారము దీనివల్ల కల్గుచున్నది. ముక్తజీవులు ఈదులాడు ప్రాంతమిది. అక్కడకు మన జీవిత కాలములోనే, సశరీరముగనే చేరి, ముక్తజీవులవలె నీదులాడవచ్చును. ఇది నా గురువుగారైన, ఉత్తరప్రదేశ్లోని ఫతేఘడ్కు చెందిన సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ గారు కనిపెట్టిన అత్యద్భుత విషయము. దీనిని అభ్యాసము చేయుటకు, దానిలో ప్రవేశించుటకు వారు వీలుకల్పించిరి. ఆధ్యాత్మిక చరిత్రలో నింతవరకూ అంతర్దృష్టి మేరలో నిట్టి విషయము ఎప్పుడును కని పెట్టబడలేదు. ఈ స్థితిని మనమభివృద్ధి పరచగల్గినచో, ఈ శరీరము విడిచి పెట్టక పూర్వమే, అచ్చట ప్రవేశింతుము. శరీరము విడిచిన యనంతరమును, అచ్చట నీదుట కొనసాగుచునే ఉండును. ఆ సమయములో పూర్తి శూన్యత్వములో (Utter Nothingnes) ప్రసరించినంత ఈదులాడుచుందుము. అదృశ్యచలనము శక్తినుత్పాదనము చేయగా అది బహిర్గతమై ఒక పదార్థమును సృష్టించును. అది యర్థమగుటకై చేప గుడ్లవలె నుండు నని చెప్పవచ్చును. అదృశ్యచలనములు ఉత్పత్తిచేసిన సమీకృతశక్తి సంపత్తి ఆ గ్రుడ్లవంటి వానిలో నుండును. ఇప్పుడు ఈ మూడును- (కేంద్రము, అంతర్గత చైతన్యము గ్రుడ్లవంటివి) ఒకదానికొకటి విడిగా గుర్తింపలేనంత సన్నిహిత సంబంధము కల్గియున్నవి. ఈ మూడును పైకొకటిగనే కన్పించును. ఈ స్థలవర్ణము సంధ్యాసమయమందలి బూడిద వర్ణము కల్గియుండును. సరిగా చెప్పవలెనన్న ఆ రంగుయొక్క అసమగ్ర ప్రతిబింబమని చెప్పవచ్చును. అంతకంటే దృశ్యమానమైన

సంధ్యాసమయమందలి బూడిదవర్ణ మేర్పడుటలోగల సారమేదికలదో దాని వర్ణమని చెప్పిన మిక్కిలి తగియుండును

ప్రస్తుత విషయమునకు వత్తును. ఒక్కొక్క కణము (చిన్న గ్రుడ్డువంటిదని చెప్పబడిన) ఒక్కొక్క ప్రపంచమునకు యజమాని, దాని ఉనికికి కారణమై దానిని కారణమై దానిని వశమందుంచుకొనును. కేంద్రముచుట్టు ఎన్ని కణములు (Cells) (గ్రుడ్లువంటివి) కలవో అన్నిప్రపంచములు గలవు.

ఇప్పుడు ప్రజలు కేంద్రము వద్దయున్న కణములలో కన్పించశక్తి కేంద్రములో భాగమేయనియు నందుచే కేంద్రము ఒక గూడువంటిదనియు అభ్యంతరము తెల్పి వాదింపవచ్చును. కాని వారొక విషయము గుర్తుంచుకొనవలయును. అర్థమగుటకు మాత్రమే అట్లు స్థూలరూపమున వర్ణించి చెప్పబడినది. అచ్చట నిజముగా గ్రుడ్లవంటివి కేంద్రముచుట్టు కలవనుటలో సందేహము లేదు. పూర్తిగా నొక నిర్దిష్టాజ్ఞ ననుసరించి పనిచేయు నొకానొక శక్తియని పిలువచ్చును. అది పై విధముగ మాత్రమే వివరింపబడవచ్చును. సూదంటుతాళ్ళ ధృవ తరంగములను (Field of a magnetic pole) ఉదాహరణముగా తీసికొనిన మీకిది బాగుగా అర్థముకావచ్చును. మాగ్నటిక్ (సూదంటు) రంగముగాని, దాని శక్తినిగాని, సూచనలుగాని, పనిచేయు బిందువులు గాని గుర్తింపవలెనన్న ఒక కాగితముగాని, ఒక గాజుపలకగాని ఉంచి దానిపై ఇనుపరజను ఉంచుము. ఆ పలక క్రింద సూదంటురాయి నుంచుము. ఆ పలకను వేలుతో తట్టిన యినుపరజను ఒక ప్రత్యేక పద్ధతిలో కుదురుకొనును, వాటిని కదిపిననూ మరల అదేవిధముగ కుదురుకొనును. దానినిబట్టి సూదంటురాయి ధృవముల శక్తి ఎచ్చట పనిచేయుచున్నది మనము గ్రహింపగలము. కాని ఆ యినుపరజను కుదురుకొనిన ప్రదేశము అసలుశక్తిగల రంగముకాదు. ఆ శక్తి రంగమును గ్రహించుటకై మాత్రమే అవి ఉపయోగపడును. ఆ విధముగ, అట్లే కేంద్రాధికారములో కేంద్రము చుట్టూగల శక్తి పనిచేయుచుండుటను తెలియజేయుటకై చేపగ్రుడ్లు ఉదాహరణ మాత్రముగా తెలియజేయబడినవి. తత్ఫలితముగ సూర్యగోళ పద్ధతియును, ప్రపంచములోని సమస్తమును పూర్తియైనది. కాని దాని యంతటికది ఒక ప్రత్యేక విషయము. ఆ విషయము నిచ్చట నేను చర్చింపబోవుట లేదు.

మధ్యమధ్యలో ఉన్న స్థానం మనిషి యొక్క అత్యున్నత మైన వైఖరి. ఒక వ్యక్తి శరీరం కలిగి ఉన్నప్పుడు మధ్య ప్రాంతానికి చేరుకోవచ్చు. అతడు అక్కడికి చేరుకున్నప్పుడు, దిగువ ప్రాంతాలతో కూడా సంబంధాలు కలిగి ఉండేవిధంగా ఒక బంధనం ఉంచబడుతుంది. ఈ బంధనంలో లేకపోతే ఆత్మ 'శాశ్వత శాంతి'లోకి దూకేస్తుంది, జీవితం అంతరించిపోతుంది.

సృష్టికి అసలు కారణం మనం కేంద్రం అని పిలుస్తాము అనడంలో సందేహం లేదు. తత్వవేత్తలు హేతువు మరియు వాదన ద్వారా దానిని వివరించడానికి ముందుకు రానివ్వండి, కానీ అది ఎప్పటికీ సరైన ఆధారం కాదు. దాని గురించిన సరైన అవగాహన అనంతమైన 'నిరుత్సాహమైన వ్యర్థాలలో' ఈదుతున్న వ్యక్తికి ఆచరణాత్మక అనుభవం మరియు ప్రత్యక్ష అవగాహన ద్వారా మాత్రమే లభిస్తుంది మరియు ఇది నా మాస్టర్ వంటి అరుదైన వ్యక్తులకు మాత్రమే ప్రత్యేక హక్కు. భగవంతుని ఉనికి యొక్క మూలాన్ని కనుగొనడానికి ఇంకా ఎవరూ ప్రయత్నించలేదు.

దైవమే కేంద్రం; గురుకణము (Master Cell), మరియు ఇతర కణాలు అన్ని ఆయన సృష్టించినవే, ఎవరైనా కేంద్రంపై ధ్యానం చేయడానికి ప్రయత్నిస్తే అతడి శ్రమ విజయవంతం కాదు. అయినప్పటికి అతడు ధ్యానానికి కేంద్రాన్ని ఊహించుకొని దృష్టిలో పెట్టుకోవచ్చు. దానికి గల ఒకే ఒక పద్ధతి "అనంతము వైపునకు" అనే పుస్తకంలో సూచించినదే. కాని ప్రతి వ్యక్తి ఆపద్ధతిని అనుసరించి ప్రయత్నం చేయడాన్ని నేను నిషేధిస్తాను. నేనా విధంగా రెండు మారులు నా గురువర్యులను ప్రార్థించి ప్రయత్నం చేసాను. అది కూడ పట్టుకు రెండు మూడు సెకనులు మాత్రమే. దాని అంచున ఉన్న వలయం వద్ద అపార శక్తి ఉన్న కారణంగ నా హృదయాన్ని దృఢంగా అదుపులో పెట్టుకున్నాను, అదే సమయంలో గురువర్యుల శక్తివంతమైన అండ కూడా నాకుంది. అప్పటికి కూడ నేను దానిలోకి తొంగిచూడడం మాత్రమే చేయగలిగాను, కాని దానిపై ఏ మాత్రం ధ్యానం చేయలేక పోయినాను. దానికి కారణం నా హృదయంమీద ఒత్తిడి భరించలేనంత ఉధృతంగా వచ్చింది. పైగా ఆ వలయాన్ని సమీపించడం కూడ చాల కష్టమైన పని. ఎందుచేతనంటే అది మనల్ని బలంగా వెనక్కు నెట్టివేస్తుంది. నేనావిధంగా చేసినందుకు గురువర్యులు నన్ను మందలించి, మళ్లీ ఆవిధంగా చేయవద్దని హెచ్చరించారు.. (SS-395)


నిద్రాణమై ఉన్న కేంద్రం కూడ వలయంలా ఉండే ఏదో ఒక దానిచే అద్భుతమై ఉన్నట్లు కనిపిస్తుంది. బహుశః ఈ వలయమే చిట్టచివరిది. అనుభవానికి, పరిశోధించడానికి నేను ఒకసారి దానిలోకి ప్రవేశించడానికి ప్రయత్నం చేసాను. కాని హఠాత్తుగ దాని నుండి ఒక మహా బలమైన శక్తి నన్ను వెనక్కు తోసివేసింది. అయినప్పటికి అందులోకి నేను క్షణం సేపు తొంగి చూడగలిగాను. బహుశః యిదే మానవుడు చేరుకోడానికి సాధ్యమయ్యే అంతిమ అవధి అనే నిర్ణయానికి యిది నన్ను తీసుకువచ్చింది. ప్రతి ఒక్కరు దీని వరకు యింకా మానవ మాత్రుడికి సాధ్యమైతే దానికి అతీతంగా కూడ, ప్రవేశాన్ని పొందాలని నా కోరిక.

## CHAITANYATA చైతన్యత

సత్యసాక్షాత్కారం అంటే ఏకత్వం, శూన్యత అని చెప్పడం ఎంత మాత్రం వాస్తవం నుంచి మళ్లించేదే కేంద్రస్థానము కనిపెట్టబడక పూర్వము దాదాపు ప్రతివ్యక్తిలోను 'సత్యము' ప్రాముఖ్యము వహించియున్నది. సత్యానికి ఒక స్వంత నిర్వచనం ఉంది. మానవాభివృద్ధి సోపానములలోను, సర్వేసర్వత్ర సత్యమున్నది. ఆధ్యాత్మిక శాస్త్రములో సామాన్యముగా, వస్తుతత్వ నిజస్వరూపము తెల్పుటకు ఈ పదము ఉపయోగించెదరు. పదార్థమునుండి వేరైన ప్రతిదియు సత్యమనియే పిలువబడును. అనగా పదార్థము అంతమొందగా నేది మిగులునో అది సత్యమని పిలువబడును. కానీ యీ రెండును అంతమైన స్థితి ఏమని పిలుతువు? దానిని సత్యమని పిలువగలవా? లేదు. ఎందువల్లననగా ఎక్కడ పదార్థముగాని స్థూలత్వముగాని అంతమగునో అక్కడ చైతన్యము వచ్చును. ఇంక ముందుకు సాగి, ఆ రెంటిని దాటిన ఇవి ఏ స్థానమునుండి వచ్చినవో ఆ స్థానమును చేరుదువు. వానిని దాటనంతవరకు సత్యముయొక్క పరిధిలోనే ఉంటివన్నమాట, దానిని దాటగానే అదియు పోయి, నిశ్చైతన్యత్వమో, లేక శూన్యత్వమో మిగిలియుండును.

## CHAKRAS / BRACKETS చక్రాలు / బ్రాకెట్లు

LOCATION OF CHAKRAS




సర్వ వస్తువులు (జీవులు) ప్రస్తుతస్థితిని పొందుటకు ముందు, వృత్తాకారపు కదలికలు కొన్ని స్థలములందెక్కువగను, కొన్ని స్థలములందు తక్కువగను కలుగును. విద్యుచ్ఛక్తిని పంపుచేయు బ్రాకెట్లవలె పై

స్థానములు నిరోధక శక్తిని పెంపొందింపజేయుటకు తోడ్పడును. అట్టి ప్రతి బ్రాకెట్ అది చేయుపనిని బట్టి ప్రత్యేక నామముగల పద్మము (చక్రము) గుర్తింపబడినది. అందుచే నవి యన్నియూ హృదయ ప్రాంతమని పిలువబడు వృత్తములో నిండియున్నవి. ఇందు ప్రతి చక్రమునూ చేయుపనులు ప్రత్యేకముగా నుండును. మానవుల ఆధ్యాత్మికాభివృద్ధి కొంతవరకూ ఉపవృత్తములపై నాధారపడి యున్నది.

ఒక్కొక్క గ్రంధి విడివడుట యనగా ఒక్కొక్క శక్తి వచ్చుటయన్న మాట. సమర్థుడైన రాజయోగ గురువు పై భాగము మృదువుగా నుండుటకు వానినణచి వేయును. ఆ విధముగా నణచుటవలన కలిగినశక్తి అభ్యాసికి దానియంతటదే వచ్చును. పైనుండి వచ్చునట్టి చలన ఫలితమే అట్టి ప్రతి కాంతి కణము. వీనినన్నింటినీ లేకుండ చేసుకొన్నప్పుడు నీవు దాని అత్యున్నత స్థితికి చేరగలవు. వీటినన్నింటినీ పూర్తిగా నశింప చేసుకొన్నచో మొట్టమొదటగా నీవీ ప్రపంచములోనికి వచ్చుటకు ముందున్న ప్రశాంతతను అనుభవించగలవు.

మన ఆధ్యాత్మిక యాత్రలో (March to Freedom) వివిధాకృతులు, వర్ణములుగల వివిధ చక్రములు దాటవలయును. అవన్నియూ హృదయప్రాంతములో గలవు. దాని పైస్థితి యింతకు పూర్వపు అనుభవముకంటే భిన్నముగానుండును. “చక్రములు” గడచినవి. పురోగమించిన వెంటనే “ఆవరణలు” నశించును. కానీ సమర్థుడైన గురుసహాయమున తరువాతి మార్గము సుగమమగును. దృఢనిశ్చయము, గమ్యస్థానము చేర నిరంతర నిర్విరామత విజయమును సాధించును.

ఆధ్యాత్మిక యాత్ర యందు 'చక్రము' (అలంకారికముగా పద్మము) లనబడు పెక్కు స్థానములను దాటవలసి యుండును. అవియే వాస్తవిక శక్తికి, లేక మానవుని పూర్వార్జిత దివ్యశక్తికి కేంద్రములు. అవి మానవశరీరమున పెక్కుచోట్ల నున్నవి. ఆ కేంద్రముల మధ్యస్థమగు స్థలము అసంఖ్యాకములును, సంకీర్ణములునైన తంతువులచే కూర్చిన అల్లిక తీరున నుండును. పురోగమించినకొలది మనమీ మధ్యస్థమగు పొరలనెడి చిక్కులను దాటవలెను. సంస్కారములు భోగ సమాప్తికై అచట మనము చాల కాలమాగవలసి యుండును.

సహజ మార్గంలో ఒకదాని తర్వాత ఒకటిగా చక్రాలను తీసుకుంటూ ఈ విధంగా కొనసాగుతుంది. ఈ ప్రక్రియ మరింత వేగంతో ముందుకు సాగడానికి మనకు సహాయపడుతుంది.

**CHANCE: అవకాశం:**

ప్రజలు నాకు సేవ చేసే అవకాశం ఇవ్వలేదు. వారు ఆధ్యాత్మిక మార్గంలో వస్తున్నందుకు వారికి తెలియకుండానే నేను ఎల్లప్పుడూ కొంత వరకు వారికి సేవ చేస్తూనే ఉన్నా.

**CHANCHALATA చంచలత**

ప్రారంభంలో జీవితావసరాలు పరిమితంగా ఉండేవి. కాలం గడిచిన కొద్దీ పరిసరాలు ప్రజల జీవితాన్ని ప్రభావింపజేసాయి. దాని ఫలితంగ అవసరాలు పెరుగనారంభించినాయి. భౌతిక దృక్పథం నుండి చూస్తే ప్రపంచం దినదినాభివృద్ధి చెందుతోంది. ఆ కారణంగా భోగ విలాసాలు క్రమంగ అవసరాల స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. ఒక విధంగా జీవితం పూర్తిగ భోగ లాలసత్వంగ తయారయింది. ఆకర్షణలు, వ్యామోహాలకై మన కాంక్ష మరింత అధికంగాను, మరింత దట్టంగాను పెరుగుతూనే ఉంది. మన ఆలోచనాశక్తిచే అది నిరంతరం మరింత బలపడుతోంది. ఆవిధంగా వ్యక్తిగత మనస్సు పూర్తిగా చెడిపోయింది. ఆ కారణంగానే అత్యధికంగ చంచలమయ్యింది. వ్యక్తిగత మనస్సు యొక్క అతి చంచలత్వము మన ఆలోచనలు, చేతల ప్రభావంచే వృద్ధి అయి తీవ్రమవుతోంది. ఇది ఆ తరువాత మన విధిని రూపొందిస్తుంది. ఆవిధంగా మన విధి యీ మనోచంచలత్వముచే నడిపించబడుతోంది. వ్యక్తిగత మనస్సు యిప్పుడు అటువంటి స్వభావమునకు అలవాటుపడి మనం దాని ఆదేశాలనే అనుసరించేటట్లు చేస్తోంది. మనం ఆ విధంగా పూర్తిగా పాడయినాము. అందువలన మనం యిప్పుడు వ్యక్తిగత మనస్సును సరిదిద్దవలసి ఉంది. దానికి పద్ధతి, మనస్సు అనవసరంగ పాకులాడే విషయాలకు ఎటువంటి సంబంధంలేని సరళ జీవిత విధానాన్ని అనుసరించడమే. దాని అర్థం జీవన ప్రమాణాన్ని తగ్గించుకోవాలని కాదు; కాని దానిని క్షాళన చేసి దానినుండి అతిగ ఉండేటటువంటి వాటిని, అనవసరమైన వాటిని తీసివేయడమేనని దాని అర్థం.

నీవు నన్ను చూసిన సమయం ఆనందకరమైనది; నేను నిన్ను చూసే అవకాశం వచ్చినప్పుడు అది యింకా ఆనందకరం అవుతుంది. ఈ వాక్యానికి లోతైన అర్థము ఉంది; అర్థంలో దానిని తీసికొనవచ్చు. నేను నిన్ను మొదట చూసినప్పుడు, నీలో అనేక విషయాలు మిశ్రములై ఉండి ఏకత్వంలో బహుత్వము ఉన్నట్లు కనబడింది. పదార్థం ఆత్మతో కలియడం వలన ఏర్పడిన ఫలితమే యీ అస్తిత్వం అనడంలో సందేహం లేదు. కాని అక్కడ యింకా మరొక విషయం కూడ ఉంది. ఒక యింటిలో వస్తువులన్ని

తలక్రిందులుగాను, అంతటా చిందరవందరగాను ఉన్నాయనుకో, మరొక యింటిలో సకల వస్తువులు సక్రమ రీతిలో బాగా అమర్చబడి ఉన్నాయనుకో. సహజంగ మొదటిది అస్తవ్యస్త స్థితిలో (disturbed state) ఉందని, రెండవది క్రమభంగం లేకుండ అమర్చిన స్థితిలో ఉందని చెబుతారు. మనము నివసించు యీ గృహము అనగా మన యీ శరీర నిర్మాణ విషయంలో కూడ అంతే. అందులో అనేక వస్తువులు ఉన్నాయి. వివిధ అవయవ భాగాల చర్యల ఫలితముల రూపమున అవి యీ శరీర నిర్మాణంలో ఉన్నాయి. వాటిని వాటి స్వీయ ప్రవృత్తి, అభిరుచులకు అనుగుణంగ స్వతంత్రంగ పనిచేయునట్లు విచ్చలవిడిగా వదలినట్లయితే, వాటి చర్యలు క్రమరహితములై, అస్తవ్యస్తముగా ఉంటాయి. అందువలన వాటిని అదుపులో ఉంచుటకు శక్తివంతుడు, సమర్థవంతుడు అయిన వ్యక్తి కావలసి ఉంది. సామాన్యంగ యిది అనేక సందర్భాలలో లోపించి ఉంటోంది. ఈ విషయంలోనే మనం అపక్రమ స్థితిలో ఉన్న గృహము వంటి స్వరూపాన్ని కనబరుస్తు న్నాము. నావద్దకు నీవు మొదట వచ్చినప్పుడు నీ విషయం కూడ అంతే. అనేకమంది విషయంలో యిది సామాన్యంగ జరుగుతుంది.

## CHANGE మార్పు

మార్పు రెండు విధములుగా తీసుకొని రావచ్చును. మొదటిది దానిని కోరుకొనినపుడు, రెండవది బలవంతముగా. కాని రెండవదానిలో స్థిరత్వముండదు. అందువలన ప్రతిసాధకుడు తన మార్పు తీవ్రతపనతో కోరుకొనవలెను.

మార్పు ఉండాలనేది సార్వత్రిక ప్రకృతి ధర్మం. ఈ రోజు మనం చూసేది రేపు ఇంకేదైనా ఉంటుంది, వ్యత్యాసం కనిష్టంగా ఉండవచ్చు. రాత్రి తర్వాత రోజు వస్తుంది, మరియు ప్రతి మార్పు కొంత ఫలితాన్ని ఇస్తుంది. మార్పు లేకపోతే, ప్రాథమిక సూత్రం లేదు, సంపూర్ణం లేదు.మార్పు ప్రక్రియ ద్వారానే ప్రపంచంలోని ప్రతి వస్తువు ఫలవంతమవుతుంది. "ఆకాశం మరియు భూమి ఉంటే, ఆ కణం మెరుపుగా పెరుగుతుంది" అని ఒక కవి చెప్పాడు.

సూర్యుని వేడిలో ప్రస్తుతం తగ్గుదల అనేది ప్రకృతి యొక్క మార్పు ప్రక్రియను వేగవంతం చేయడానికి మాత్రమే ఉద్దేశించబడింది మరియు ఆ పని కోసం నియమించబడిన వ్యక్తి దానిని ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్నారు. ఇది ప్రపంచం యొక్క మొత్తం నిర్మాణంలో

ఆసన్నమైన తిరుగుబాటు యొక్క విఫలమైన సంకేతం మరియు దాని తర్వాత సూర్యుడు మళ్లీ తన పూర్తి ప్రకాశాన్ని పునఃప్రారంభిస్తాడు.
ప్రస్తుత తిరుగుబాటు యొక్క పర్యవసానంగా, తీవ్రమైన మార్పులు అమలులోకి వస్తాయి మరియు ప్రపంచంలోని కొత్త నిర్మాణం ఈ రోజు మనం చూస్తున్న దానికి భిన్నంగా ఉంటుంది.

**<u>CHARACTERనడవడిక</u>**

ఆధ్యాత్మిక రంగంలో, నడవడికను (స్వభావం, గుణం) అభివృద్ధికి ప్రత్యేక స్థానం ఉంది, దాని ప్రాముఖ్యత ఆధ్యాత్మిక సంక్షేమం కంటే ఏ విధంగానూ తక్కువ కాదు. మన గౌరవనీయులైన లాలాజీ మహారాజ్ ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక అభివృద్ధిలో నడవడికను యొక్క ప్రత్యేక ప్రాముఖ్యతపై దృష్టి పెట్టారు. ఒక చోట అతను ఇలా వ్రాశాడు 'నేను ప్రతి మనిషికి చెప్తున్నాను, ప్రతి అన్వేషకుడు మొదటి నుండి తన వ్యక్తిగత నడవడికను యొక్క స్థితిని నిర్వహించడానికి మరియు మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తాడు. ఎవరికైనా అభ్యంతరం కలిగించే మాటను నోటి నుండి వదలకూడదు. అలాగే ఇతరులకు అసహ్యకరమైనదిగా ఉండేలా అలాంటి చర్య ఏదీ చేయకూడదు. నేను ఆధ్యాత్మికత కంటే స్వభావం పట్ల ఇష్టపడేవాడిని . ఒక అన్వేషకుడు ధ్రువ్ పధ్ను సాధించినప్పటికీ, అతనిలో నడవడిక బలహీనత ఉంటే, అతను నిజమైన తత్వాన్ని అర్థం చేసుకోలేదని నా అవగాహన.

యోగ మార్గమునకు మంచి నడత, యుక్తమైన స్వభావములే పునాదులు వంటివి. అందుకే మా గురువర్యులు మహాత్మ శ్రీరామచంద్రజీ మహారాజ్ గారు ఈ విషయాన్ని గట్టిగా నమ్మి, నియమ నిష్ఠలతో గూడిన స్వభావమును అలవరచుకొనమని దృఢంగా చెప్పారు. జీవన యాత్రను సద్గుణములతో సాగించాలని ఉద్బోధించారు. అవిలేని వ్యక్తి, అన్నింటికంటే ఆవలనున్న, అతి విలువైన, పొందదగిన ఆధ్యాత్మికతను పొందుటకు అనర్హుడవుతాడు. విమోచనము, మనకు అత్యంత ప్రియమైనది. కాని దాని నిర్వచనముకూడ మనకు తెలియదు. ఓర్పు వ్రేళ్ళయితే, పుష్పాలు మన ఫల ప్రయోనాలు. ఇవి ప్రతి అభ్యాసీ కష్టించి సాధించాలి.

ఇక రెండవ అవసరము, మంచి నడవడిక. ఒకరు మనవైపు వేలెత్తి చూపనటువంటి సత్ ప్రవర్తన. మన దైనందిక జీవన విధానము అందరి పట్ల సత్ భావముతో నిష్కపటమై ఉండాలి. అలా చేయటం వల్ల, ఆనందాన్ని, సంతోషాన్ని పొందుతాం. వీటి ద్వారా మనలోపల శాంతి,

ఆత్మానందస్థితి వెల్లివిరుస్తుంది. దైవ చింతనవల్ల భక్తి ప్రేమ పెంపొందుతాయి

## **CHARMS ఆకర్షణ**

సాధారణంగ జనులు ఏదో ఒక వ్యాపకంలో నిమగ్నులై ఉంటారు. అది పండితులకు పుస్తక పఠనం వలన వచ్చే మానసికాహ్లాదం; ఆరాధకుడికి ఆరాధనలోని ఆనందం; భక్తుడికి భక్తిలోని ఆకర్షణలు; సిద్ధుడికి సిద్ధుల వలన వచ్చే సంతోషం; సన్యాసికి ఏకాంత జీవనము; ఉన్నత స్థితిని పొందిన వానికి పరిపూర్ణుడుగ ఉండడంలో తృప్తి. ఆవిధంగా ప్రతి ఒక్కనికి ఏదో ఒక ప్రత్యేక రకమైన ఆనందాన్ని కలిగిఉండడంలో ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది, దానిలోనే మునిగి ఉంటాడు. అదే అతడికి ముఖ్యాన్వేషణ అవుతుంది. దైవ మార్గాన్ని నిజంగా అన్వేషించే వానికి యివేమీ ఎటువంటి ఆకర్షణను కలిగి ఉండవు. అనంతుడైన ఆ దైవంతో ఐక్యాన్ని పొందడానికి ఆ పరమ గురువు ఎదుట తన పరిపూర్ణస్థితిలో కనబడడమే అతడి ఏకైక లక్ష్యం అవుతుంది. తనని కప్పి వుంచిన ఆ ఆవరణలను అన్నింటిని విసర్జించిన తరువాత మాత్రమే యిది సాధ్యం అవుతుంది.

ప్రజలు వారికి ఒకానొక విషయంపై గల ఆకర్షణా వ్యామోహంచే ఆ పనిని చేయడానికి పూనుకుంటారు. అటువంటిదే ఏదో అకర్షణ వారిని దివ్యత్వం వైపుకు లాగుతుంది. ఆ విధంగా ఆరాధనలోను, భక్తిలోను, సన్యసించడంలోను, ప్రశాంతత, ఆనందాలలో కూడ ఆకర్షణ ఉంది. వారు ఆ సత్యవిషయం కోసం కాక ఆకర్షణానుభూతి కోసమే శ్రమిస్తారు. కాని అకర్షణానుభూతి కోసమే శ్రమిస్తున్నంత కాలం అది ఒక వినోద కాలక్షేపమే అవుతుంది. నిజమైన లక్ష్యానికి చాల దూరమై ఉంటుంది.

## **CHASTE LIFE నిర్మలమైన జీవితము**


నిర్మలమైన జీవితమునకు ప్రాధాన్యమీయవలెను. అన్ని వ్యవహారములలో సమత్వమును కలిగియుండవలెను. నిర్మలత మరియు సమత్వము వ్యక్తి యొక్క నడవడికను తెలుపును

## **CHIT- LAKE మానస సరోవరము**

మానవ నిర్మాణానికై క్రిందికి ప్రవహించిన ఆ శక్తి ప్రవాహం దాని స్వభావ లక్షణంచేత ఆకాశం (Space) గుండా పయనించి, అనేక చర్యలను ప్రభావితం చేస్తూ మార్పు చెందుతూ వచ్చింది. సామాన్యంగా ప్రతి ఒక్క

చర్యవలెనే అదికూడ ఒక కేంద్రాన్ని ఏర్పరచుకుంది. ఈ కేంద్రమే "మానస సరోవరము" గా తెలియబడుతోంది. అది తనకు అవసరమైన ప్రతి వస్తువును ఏర్పరచుకుంటూ క్రిందికి దిగి వచ్చింది. ఆ విధంగా సృష్టిక్రియకు సహకరించిన కారణాలన్నీ సమీకృతమయ్యాయి. ఈ విషయంలో అతడి స్వశక్తిగాని, గురుశక్తిగాని తోడ్పడక పోతే దానికి ఊర్ధ్వంగా పైకి వెళ్ళే స్వభావమే వుండదు. ఆ పరిస్థితిని అధిగమించినప్పుడు అది ఊర్ధ్వగమన స్వభావాన్ని తిరిగి పొందుతుంది.

## CIRCLES వృత్తాలు



"సత్యోదయము" లో వృత్తాకార చిత్రంలో చూపిన విధంగా మాయా పరిధికి సంబంధించిన మొదటి అయిదు వృత్తాలు అవ్యక్తగత స్థితి వరకు వ్యాపించి ఉన్నాయి. తరువాతి పదకొండు వృత్తాలు అహంకారపు చివరి అవధి వరకు గల వివిధ స్థితులను ఆవరించి ఉంటాయి. అహంకార మండలం తరువాత వచ్చు కేంద్ర మండలం కూడ ఏడు వలయాలను కలిగి ఉంది. అర్ధం కావడానికి వాటిని తేజోవలయాలని అనవచ్చు. ఏడువృత్తాల గుండా పయనించిన వాడు అంతిమ స్థితి అయినటువంటి పూర్తి విముక్తిని పొందుతాడు

హృదయమండలం, కేంద్ర మండలం మధ్యన ఉన్న పదకొండు వృత్తాలు అహంకారపు దశలను అన్నింటిని ఆవరించి ఉంటాయి. వాటి ద్వారా పురోగమించిన కొద్దీ స్థితి మరి మరి సూక్ష్మం అవుతుందిఈ వృత్తాలలో ప్రతి దానియందు అసంఖ్యాకములైన బిందువులు, గ్రంథులు ఉన్నాయి. అద్భుతమైన యీ ప్రాణాహుతి పద్ధతే కనుక లేనట్లయితే సామాన్య పద్ధతిలో ఒక బిందువు నుండి మరొక బిందువుకు ప్రయాణం చేయాలంటే ఒక పూర్తి జీవితకాలం పట్టివుండేది. పరతత్వపు దిశలో మానవుడు చేరుకోగల అంతిమ పరిమితిని గురించి స్థూలంగ అంచనా వేయడానికి యిది తోడ్పడుతుంది కూడ. ఆపైన తేజో వలయాలు ఏడింటిని (Seven rings of light) దాటిన తరువాత అపారమైన, అవధులు లేని అనంతము యొక్క విశాల విస్తరణయందు ప్రవేశించి అందులో యీదులాడడం ప్రారంభిస్తాము.

ఒక మహాత్ముడు ఎంతటి ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికి, మానవత్వం యింకా మిగిలి ఉంటుంది. మానవత్వం అనేదే ఒక పరిమితి.

"ప్రజలు మృత్యువు అంటే భయపడతారు, కాని సంపూర్ణ బ్రహ్మానందాన్ని పొందడానికి మరణించాలని నేను ఎంతో కోరుకుంటాను," అని కబీరు ఒకసారి అన్నారు. ఒక్కొక్కప్పుడు నేను స్వర్గ సింహాసనాన్ని అధిష్టిస్తాను, ఒక్కొక్కప్పుడు నా పాదం కంటె కూడ తక్కువ స్థాయిలో వుంటాను," అని ఒక పర్షియన్ కవి అంటాడు. ఈ పరిమితిని లేక బంధాన్ని తెంపేస్తే, అశాశ్వతమైన యీ మానవ శరీరాన్ని విడిచి ఆత్మ ఎగిరిపోతుంది. అందుచేతనే గురువులు దాన్ని ముట్టుకోరు. మన లాలాజీ కనిపెట్టిన అనేకమైన వాటిలో పదహారు వృత్తాలు ఒకటి. అది "సత్యోదయం"లో పటంలో చూపబడింది. నా గురు మహారాజ్ మరియు ఆయన చే అనుగ్రహించబడిన వారు తప్ప మరెవ్వరు వాటిని దాటి యింతవరకు వెళ్లలేక పోయారు. తను 17 వ వృత్తంలోకి ప్రవేశించాలనే సంతోషకరమైన వార్తను ఎవరైనా తీసుకుని వస్తే ఆత్మ మూలంలోకి ఎగిరిపోకుండ ఉండేట్లు అక్కడ ఒక బంధాన్ని సృష్టించడం గురువు కర్తవ్యం. నా జీవిత కాలంలోనే ప్రజలు తాము దీని వరకు ప్రవేశాన్ని పొందామన్న సంతోషకరమైన వార్తను తేవాలని నా కోరిక. కాని యిదంతా దైవం చేతిలోనే ఉంది. దీని కతీతంగా వెళ్లడానికి ఎటువంటి ఆరాధన, సాధన కూడ ఎన్నటికి సహాయపడ జాలదు. దీని వరకు ప్రవేశాన్ని పొందిన గురువు సంకల్పశక్తి మాత్రమే ప్రయాణంలో ముందుకు పోవడానికి తోడ్పడుతుంది.

## <u>**CLEANING నిర్మలీకరణ**</u>

మానవ మనస్సు ప్రధమ క్షోభ్ వలన ఏర్పడిన 'శక్తి లోని ఒక అంశ. ఆ ప్రాధమిక శక్తి వలననె ఈ సృష్టి అంతా ఏర్పడినది. *" ఆ ప్రాధమిక క్షోభ్ యొక్క మూలం వద్ద గల పరతత్వపు స్థితి, మానవ మనస్సు యొక్క ఆధారము వద్ద కూడ ఉంది. కాని మనస్సు యొక్క అధిక చంచలత వలన ఆ పరతత్వపు స్థితి యొక్క ఎజుక కోల్పోవడం జరిగింది. ఆ పరతత్వపు స్థితి పూర్తిగా నిర్వీర్యం అయినట్లు అనిపిస్తుంది. అందువలన సహజ మార్గములో ప్రధానంగా ప్రధమంగా మనస్సు పూర్తిగా నిర్మలీకరణ కానించడం మరియు అది తన స్థూల తరమైన ఆసహజమైన అస్వభావికమైన ప్రవృత్తులను విడనాడుతుంది.

సహజ్ మార్గ్ కేంద్రాలను శుభ్రపరిచే పద్ధతిని సిఫారసు చేస్తుంది మరియు మాస్టర్ స్వయంగా దానిని ప్రసార ప్రక్రియ ద్వారా చేస్తారు. స్థూలత్వం, విక్షేపం చంచలత్వం మరియు కవరింగ్‌లు తొలగించి సిస్టమ్‌ను శుభ్రపరిచేందుకు మాస్టర్ హాజరవుతారు. నా తీరిక వేళల్లో నా శిక్షణలో ఉన్న అభ్యాసాలను శుభ్రం చేయడంలో నేను ఎక్కువగా బిజీగా

ఉంటాను, వారిలో భగవంతుని స్మరణను పెంపొందించుకోవడం కోసం, ఈ సేవ నాకు భగవంతుని ఆరాధనకు ప్రత్యామ్నాయం, అందుకే నా ముందున్న కర్తవ్యం. కానీ ఇది చాలా దుర్భరమైన పని మరియు చాలా కాలం అవసరం, ఇది బహుశా అభ్యాసకుని సహనాన్ని పోగొట్టవచ్చు.

ఒక సాధారణ నియమం ప్రకారం, శుభ్రపరిచే ప్రక్రియ అమలులో ఉన్నప్పుడు, లేదా ముద్రలు మరియు బంధాలు వదులుతున్నప్పుడు ధ్యానం పట్ల పెద్దగా ఆసక్తి కనబరచదు, వాస్తవానికి ఇది ఏకైక ప్రభావవంతమైన పద్ధతి మరియు అతని పవిత్ర కారణానికి గొప్పగా ఉపయోగపడుతుంది. కానీ నేను ఈ విధంగా ముందుకు సాగుతున్నప్పుడు, శాంతి మరియు సంతృప్తి కోసం అతని తృష్ణకు కూడా నేను భత్యం ఇవ్వాలి, అతను కోరుకునే మరియు విలువైనది. ఈ కారణంగా అతను నా నుండి ఈ రకమైన ప్రసారాన్ని పొందుతున్నప్పుడు మధ్యవర్తిత్వం పట్ల ఆసక్తి చూపనప్పుడు, అతను దాని వల్ల ప్రయోజనం లేదని భావించి, తత్ఫలితంగా సత్సంగాన్ని విడిచిపెట్టాడు. అతను తన ఆధ్యాత్మిక శిక్షణ కోసం మార్గాలు మరియు పంక్తుల కోసం నిబంధనలను నిర్దేశించకూడదు, ఎందుకంటే అభ్యాసకుడికి ఏది ఉత్తమమో ఉపాధ్యాయుడు మాత్రమే అర్థం చేసుకోగలడు.

సాయంకాలం సుఖాసనమున అర్ధగంట కూర్చొని క్లిష్టతలు, జటిలమైన నీ పూర్వాలోచనలు నీ శరీరంలోని స్థూల్యత, ఘనత్వములన్నీ నీ వెనుకభాగంనుండి కరిగిపోతున్నట్లు లేదా పొగరూపంలో ఆవిరైపోతున్నాయని భావించుము. అది నీ మనస్సును క్షాళన కావించడానికి తోడ్పడి, మన సమర్థ గురువర్యుల ఫలప్రదమైన ప్రభావాన్ని గ్రహించేటట్లు చేస్తుంది. నీవు యీ అవాంఛనీయ పదార్థమునుండి విముక్తుడవు అయినట్లు గుర్తించిన వెంటనే నేను తగిన చర్య తీసికుంటాను.

సాయంకాలం చేసే క్షాళన పద్ధతి వలన ప్రజలు ప్రయోజనం వారు దాన్ని చేసే విధానం పొందడం లేదని తెలుస్తోంది. లోపభూయిష్టంగ వుండడమే దానికి కారణం. మీ కేంద్రంలో సత్సంగాన్ని నిర్వహించే వారందరికి చెప్పి, నీవు కలిసే వారందరికి మాట పూర్వకంగ వివరించాలి. నిజానికి వారు మొదట స్థూలత్వం పై ధ్యానం చేయడం ప్రారంభించి, అప్పుడు అది వెనుక వైపునుండి పొగ రూపంలో వెళ్ళిపోతున్నట్లు భావిస్తారు. నిజం చెప్పాలంటే వారు అది పొగ రూపంలో వెళ్ళి పోతోందని భావిస్తూ దాన్ని సంకల్ప శక్తితో బయటకు నెట్టి వేయాలి.

ఈ పద్ధతులను అభ్యసిస్తున్నప్పుడు ఒకరు తన మనస్సును ఎక్కువగా బలవంతం చేయకూడదని గుర్తుంచుకోవాలి, కానీ సాధారణ మార్గంలో మాత్రమే కూర్చోవాలి. ఈ శుభ్రపరిచే ప్రక్రియను ఉదయం కూడా ధ్యాన సాధనకు ముందు ఐదు నిమిషాల పాటు పునరావృతం చేయాలి. వ్యక్తిగత అభ్యాసం యొక్క అవసరాలకు అనుగుణంగా ఇతర శుభ్రపరిచే మార్గాలు కూడా సూచించబడవచ్చు మరియు ఇక్కడ వివరంగా పేర్కొనవలసిన అవసరం లేదు. వ్యక్తిగత ఆత్మ యొక్క శుద్ధీకరణ కోసం శుభ్రపరిచే ప్రక్రియ మానవ సంకల్ప రూపంలోని ఆలోచన యొక్క అసలు శక్తిని ఉపయోగిస్తుందని చెప్పడం సరిపోతుంది, ఇది గుర్తింపు యొక్క సూక్ష్మమైన సారాంశం యొక్క సాక్షాత్కారం యొక్క నిటారుగా మరియు జారే మార్గంలో అధిరోహించడానికి వీలు కల్పిస్తుంది.

ప్రశిక్షకులు అభ్యాసులలోని స్థౌల్యతలను తొలగించి శుద్ధిచేస్తూవుంటే, వారు మరల వాటిని తమచుట్టూ చుట్టుకుంటున్నారు. మీ కాళ్ళమీదనే మీరు నిలబడవలసి ఉన్నట్లుగా, ఈ సమస్యకు పరిష్కారం కూడ మీరే అన్వేషించవలసి ఉంది. దీనికి తగిన శక్తి అవసరమనుటలో సందేహంలేదు. దీనికై మా సహాయము తప్పని సరి.అది ఎల్లప్పుడూ మీ అందుబాటులోనే ఉంటుంది.

నిర్మలీకరణ చర్య జరుగుతున్నప్పుడు గాని, ముద్రలు, బంధములు సడలించబడుతున్నప్పుడు గాని సర్వ సాధారణంగా సాధకుడు ధ్యానంలో అంత ఎక్కువ ఆసక్తిని అనుభవించడు. వాస్తవానికి అదొక్కటే ప్రయోజనకర మార్గం; అతడి పవిత్రాశయానికి అది అత్యంత సహాయకారి. కాని నేనావిధంగా చేస్తూ పోతున్నప్పుడు, అతడు ఎంతో విలువిచ్చి కాంక్షించే శాంతి, సంతృప్తులకు అతడు పడే తపనకు కూడ నేను అవకాశమీయవలసి వస్తుంది. నానుండి ఈ విధమైన ప్రాణాహుతిని పొందేటప్పుడు ధ్యానంలో అతడికి ఆసక్తి వుండదు. దాని ఫలితంగా అది నిరుపయోగమని భావించి అతడు సత్సంగంనుండి వైదొలగుతాడు.

**<u>CLEANING METHODS FOR ABHYASIS</u>**

1.నీలోని అనవసరమైనవి అన్నీ నీ శరీరపు వెనుక భాగం నుండి బయటకు పోవుచున్నట్లు గా భావించి వాటి స్థానములో పవిత్రమైన దివ్య కృప మాష్టరు గారి హృదయం నుండి నీ హృదయం లోనికి ప్రవహిస్తున్నట్లుగా భావించాలి.

2. నీతల యొక్క ఉపరితల భాగంలో దివ్య జ్యోతి ఉందని భావించు. అది శాశ్వత దివ్య భాండాగారం తో సంబంధాన్ని కలిగి యున్నదని భావించవలెను. ఆ శాశ్వత దివ్య భాండగారంలోనుండి కొద్ది పాటి దివ్య కృప నీ శిఖరమునుండి కిందకు ప్రవహిస్తూ నీ కుడి మరియు ఎడమ వైపు వైళ్ళ ద్వారా బయటకు పోవుచున్నట్లుగా భావించాలి. ఇదె ప్రక్రియ నీ శరీరములోని కుడి పార్వ్వము మరియు ఎడమ పార్వ్వముల గుండా బయటకు పోవుచున్నటుగా దృఢ సంకల్పముతో భావించాలి.

3. నీవు దివ్య కృవానంద సాగరములో మునిగి యున్నట్లుగా భావించాలి. ఆ కృవా తరంగములు పారదర్శకముగా గల నీ శరీరపు ముందు భాగము నుండి వెనుకకు పోవుచున్నట్లుగా భావించి, ఆ తరంగాలు తమతో పాటు నీలోని మాలిన్యములను, స్థూల్యమును వెనుక భాగమునుండి బయటకు తీసి వేయుచున్నట్లుగా భావించవలెను.

ఈ పద్ధతి ప్రగాఢమైన నిర్మలీకరణ అవసరమైన వారి కొరకు నిర్ధశించడమైనది. అలాగే ఈ ప్రక్రియను రోజూ సాయం కాలము చేయవలెను.

గమనిక: పైన విశదీకరించిన పద్ధతిలన్నింటిలోను అవరసమైన వాటిని వ్యవస్థనుండి బయటకు వార దొలుటకు వ్యక్తి గత సంకల్ప బలమును ఉపయోగించవలెను. అలాగే ఈ ప్రక్రియ పూర్తిగా నిశ్చితంగా జరిగి తీరిందనే దృఢ విశ్వాసముతో పూర్తిగావించవలెను. (వ్యవస్థలోని మాలిన్యములు, స్థూలములన్నింటిన బయటకు పారద్రోలిందనీ దృఢంగా భావించవలెను)

**<u>CLEANING METHODS FOR PRECEPTORS(Preceptor Guide lines)</u>**

శిక్షకుడు అభ్యాసి మనస్సు పరతత్వపు స్థితిని పోలి ఉందని భావించి దాసిని పరతత్వం వైపుగా మళ్ళించి తనకు తానుగా అది పరతత్వం పై ధ్యానం చేస్తున్నట్లుగాను, తద్వారా అది తన విశ్చంఖలమైన ప్రవృత్తులను విడనాడుతున్నట్లుగాను సంకల్పము ఇవ్వాలి. ఈ మొత్తం ప్రక్రియను ఒక భావనగా తీసుకొని ప్రాణాహుతి ప్రసారం జరుగుతున్నంత సేపు అదే భావన తో ఉండా లి.

1. అభ్యాస హృదయం నుండి అవాంఛనీయమైన అంశాలన్నింటినీ తొలగించి, అతనిలో నిద్రాణమై ఉన్న సంపూర్ణ స్థితిని అతనిలో మేల్కొల్పడానికి శిక్షకు తన సంకల్పాన్ని ఉపయోగించాలి. ఈ ప్రక్రియ

ద్వారా అభ్యసి తన ఆధ్యాత్మిక ఉద్ధరణకు అవసరమైన శక్తిని నిరంతరం పొందుతాడు మరియు అతని పురోగతి పరిపూర్ణంగా మరియు శాశ్వతంగా ఉంటుంది. ప్రతి పాయింట్ లేదా చక్రంలో అదే ప్రక్రియ పునరావృతం చేయాలి. ఈ కనెక్షన్‌లోని చిన్న వివరాలు అనుభవం ద్వారా స్పష్టంగా కనిపిస్తాయి.

నిర్దిష్ట రకమైన పనికి సంబంధించిన సబ్ పాయింట్ల యొక్క ఖచ్చితత్వం లేదా ప్రయోజనం కోసం వర్తించే శక్తి యొక్క ఖచ్చితమైన అవగాహన లేని శిక్షకులు, వారు హృదయాన్ని శుభ్రపరిచే సాధారణ ప్రక్రియకు కట్టుబడి ఉంటే సరిపోతుంది.

2. శిక్షకుడు అభ్యాసి మనస్సును సంపూర్ణమైనదానితో సమానంగా ఉండాలని భావించాలి మరియు దాని యొక్క అన్ని వికృత ధోరణులను విడిచిపెట్టిన తర్వాత అది స్వయంగా సంపూర్ణంగా ధ్యానిస్తున్నట్లు సంపూర్ణ ఆలోచన వైపు మళ్లించాలి. ప్రసారం కొనసాగుతున్నంత కాలం ఆలోచనను కొనసాగించాలి

3. పూర్వం శిక్షకుడు సాధారణంగా గుండె వద్ద ప్రసార కోర్సు ద్వారా వెళ్ళిన తర్వాత మాత్రమే ఉన్నత ప్రాంతాలను చేపట్టారు. కానీ సమయం యొక్క ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని, హృదయాన్ని శుభ్రపరచడంతో పాటు దిగువ చక్రాలను కూడా తీసుకొని శుభ్రం చేయాలని ఆదేశించడం సరైనదని నేను భావిస్తున్నాను. కానీ వాటిని శుభ్రపరచకుండా జాగ్రత్తలు తీసుకోవాలి లేదా వాటి శుభ్రపరచడంపై ప్రభావం చూపేటటువంటి అతి సాధారణ శక్తులు లేదా సిద్ధిలను పునరుజ్జీవింపజేయడానికి దారితీయవచ్చు.

## <u>COLOURFULNESS రంగులమయం</u>

కాల గమనంతో పాటు మనస్సు యొక్క సహజ నిరాడంబర లక్షణం కూడ మార్పును పొంది, ఒక వర్ణమయతా స్వభావాన్ని సంతరించుకుంది. అది మన బాహ్యంతరాలలో ప్రతి దానిపై ప్రభావాన్ని ప్రసరించింది. అందువలన మన ఆలోచనలోను క్రియలోను దేన్నైనా చేపట్టిన అది వర్ణమయతను అన్ని దశలలోను ప్రదర్శిస్తుంది.

## COLOURLESSNESS వర్ణరహితం

మన సంస్థ యొక్క విశిష్టత ఏమంటే అది బాగా విరగ బూచియున్నప్పుడు అంతా పాడుచే కప్పబడి (Covered over with desolateness) అరణ్యకముగా మారుతుంది. ఈ కారణంగానే అందులో ఎటువంటి అందం, ఆకర్షణ లేవు. అది కొంత ఆహ్లాదమైనదని నేను చెప్పినట్లయితే, అప్పుడది రుచిలేనిదైఉంటుంది. ప్రతి దశలో రమ్యమైన వర్ణమయతకు అలవాటుపడి శాశ్వతానందాన్ని (పరమానందాన్ని అన్వేషిస్తున్నానని చెప్పుకునే వ్యక్తి దానివైపుకు ఏ విధంగ ఆకర్షితుడవుతాడు? ఏది ఏమైన, ప్రేమతో పిచ్చివాడై తనకు తెలియని దానికోసం, విలపించి, శోకించే వాడు మాత్రమే యీ స్థితిని అర్థం చేసికోగలుగుతాడు. అటువంటి స్థితిలో ఉన్నవాడు వేడుకలు, వినోదాల మధ్య ఉన్నప్పటికి అదే స్థితిని అనుభూతి చెందుతాడు. నాకు సంబంధించినంతవరకు, నేను ఎక్కడ ఉండడం తటస్థించినప్పటికి అక్కడ పరిసరాలన్నీ నా ఉనికి కారణంగ ఒక విధమైన నిర్జన వాతావరణంచే ఆవరించబడి ఉంటాయి. చమత్కారి అయినటువంటివాడు దానిని నవ్వు కలిగించే విధాలుగ వివరించవచ్చు. కాని బహుశః అది మాత్రమే నా స్థితిని గురించిన సరైన వర్ణన. నిజానికి మనస్సు యొక్క వర్ణమయ స్వభావం సంపూర్ణంగ మారినప్పుడే మూలమున ఉన్న విషయం బయటపడుతుంది. భౌతిక ప్రపంచం దృష్టిలో లేనప్పుడే, భావన సహజంగ మరో దానిపై నిలబడుతుంది. నాతో నిరంతర సాంగత్యం వలన దానికి అలవాటుపడిన వారికి తప్ప, అనేక మందికి నా యీ వర్ణరాహిత్యం అంత ఎక్కువగ నచ్చదు.

మనం తెచ్చి పెట్టుకున్న వర్ణమయతను విసర్జిస్తూ పూర్తిగ వర్ణరహితం అయ్యే వరకు విభిన్న స్థితుల గుండా పురోగమిస్తాం. మనం నిత్యం కల్పించుకుంటున్న సుఖదుఃఖాల

సంస్కారాలు మన ఆలోచనల యొక్క వివిధ వర్ణచాయలు మాత్రమే.

## COMMANDMENTS ఆదేశములు

1."వేకువజామున నిదురలెమ్ము. నీ పూజ, ప్రార్థన ఒకే ఆసనమున కూర్చొని పూర్తి చేయుము. నిర్ణీత సమయమున సూర్యోదయమునకు ముందయినచో మంచిది - పూజ కొరకు ప్రత్యేక స్థలము మరియు ఆసనమును ఏర్పరచుకొనుము. మానసిక మరియు శారీరక పారిశుద్ధ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ వహింపుము."

2."భక్తి మరియు ప్రేమతో నిండిన హృదయముతో ఆధ్యాత్మికోన్నతిని ప్రసాదింపుమనే ప్రార్థనతో నీ పూజను ప్రారంభింపుము".
3."భగవంతునితో సంపూర్ణమగు ఏకత్వమును (లయావస్థను) నీ గమ్యముగా నిర్ణయించుకొనుము. లక్ష్యమును సాధించువరకు విశ్రమింపకుము.
4"ప్రకృతితో తాదాత్మ్యమును చెంది దానితో మిళితమగునట్లు నిష్కపటముగను మరియు నిరాడంబరముగను జీవింపుము."
5 "ఎల్లప్పుడు సత్యసంధతను కలిగియుండుము. దుఃఖములు నీ శ్రేయస్సుకొరకు భగవంతుని వరములుగా భావించి ఆయనకు కృతజ్ఞుడవై యుండుము.
6 "అందరినీ సహోదరులవలె భావించి వారియెడ ఆ విధముగనే వర్తింపుము."
7 "ఇతరులవలన జరిగిన తప్పులకు ద్వేషము వహింపకుము. వాటిని దైవ వరములుగా కృతజ్ఞతతో స్వీకరింపుము."
8"నీతి మరియు పవిత్రతతో కూడిన సంపాదనతో సంతోషముగా భగవద్భావనతో నీకు లభించినది భుజింపుము.
9"ఇతరులలో ప్రేమ మరియు భక్తి పూరితమైన భావనలను మేల్కొలుపునట్లు నీ జీవితమును ఉత్తమముగా మలచుకొనుము.
10 "రాత్రి పరుండబోవుటకు ముందు భగవంతుని సన్ని ధానమును భావించుచూ, తెలియక చేసిన తప్పులకు దీనతతో పశ్చాత్తాపమును తెల్పుకొనుము. అట్టి తప్పులను మరల చేయనని కృతనిశ్చయముతో వినమ్రభావనతో క్షమాభిక్షను అర్థించి ప్రార్థింపుము."

## COMPELLED బలవంతం చేయబడింది

ఆఖరి ఉత్తరం చాల కఠినంగా వ్రాసాననే భావం నాకు మళ్ళీమళ్ళీ వస్తోంది. కాని నేను ఆ విధంగా వ్రాయవలసి వచ్చింది. నాలుకలో కఠినత్వం లేకపోతేనేమి కలంలో ఉన్నది కదా అనుకున్నాను. ఎందువలనంటే దానిలో ఉక్కు, కొయ్య కూడా ఉన్నాయి. ఈ కఠినత్వం కారణంగా సాధ్యమైతే నీపైననే నీవు కాఠిన్యం వహించి దివ్యప్రేమ ధారను ప్రదర్శించవచ్చు.
దైవసంకల్పం లేనిదే ఆయన దాసుని కూడ తనవైపుకు ఆకర్షించడు. ఆయన దర్శనం కూడ అసాధ్యం. ఇది నిజం. అయినప్పటికి యీ కాఠిన్యత కొంత మంచి ఫలితాన్నే తీసికొని రావచ్చును.

## COMPLAINT ఫిర్యాదు

పూజకు లేక ధ్యానానికి సమయం దొరకడం లేదని ప్రజలు చెప్పడం నాకు తెలుసు. కాని వారి రోగాలకు, కష్టాలకు, శారీరక అవసరాలకు

కావలసినంత సమయం వారికెప్పుడూ దొరుకుతుందని నా భావం. ఇది అందరికి కూడ బాగా తెలుసు. దీనికి కారణం ఈ విషయాలన్నీ వారికి దైవ కార్యాలకన్న ఎంతో ముఖ్యం. నిజానికి తన ప్రాపంచిక కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం లేకుండ మనిషి ప్రతిక్షణం దైవచింతనలోనే నిమగ్నుడై వుండగలడు.

## COMPLETE IGNORANCE పూర్తి అజ్ఞానం

అజ్ఞానపు తెర తొలగిపోగానే లభించుదానిని జ్ఞానమని ఎప్పటికైనా అనవచ్చునా? నిశ్చయముగా అనరాదు. రెండు విరుద్ధములను దృష్టిలో పెట్టుకుని, ఎవరైనా బాహ్యార్థంలో దీనిని జ్ఞానమని అనవచ్చు, కాని అది సరికాదు. ఈ పదం జ్ఞానార్థాన్ని తనలో ప్రతిబింబిస్తూ వుందా? లేదు. ఆత్మను, అధిగమించినపుడు కలిగే ఎఱుకయే జ్ఞానము. సత్త్వప్రాప్తి అంటే పరతత్వంలో ఏకంకావడమే. అటువంటప్పుడు జ్ఞానమునకు సంబంధించిన ప్రశ్న ఎన్నటికీ ఉదయించదు. అయితే ఆ స్థితి ఏమై వుంటుంది? జ్ఞానహీనతా - ఏమీ తెలియని స్థితా - అజ్ఞానమా - మరేమి? అదేదో అటువంటిదే అయివుంటుంది. దాన్ని మాటలలో వర్ణించుట సాధ్యంకాదని చెప్పవచ్చును. ఈ స్థితిని తెల్పుటకు చాలావరకు యోగ్యమైన పదం, నేను ఇంతకు ముందు చెప్పినట్లు "పరిపూర్ణ అజ్ఞానము". ఆధ్యాత్మిక మార్గములో చరించే వ్యక్తి చీకటి నుండి వెలుగులోనికి పయనిస్తాడని అనుకొంటూ వుంటాము. అంధకారం అవిద్య అయితే (సామాన్యముగా అందరూ భావించే అర్థంలో) విద్య వెలుగు. సత్యపథము వెలుగును ధ్యేయంగా తీసుకోదు. వెలుగు కాని చీకటి గాని కాక, రెండింటికి అతీతమయిన అనంతమునకు మనం చేసే యాత్రలో, దారి మధ్యలో మనము పొందు ఒక స్థితిమాత్రమే ఇది. అదేవిధముగా అవిద్య (అజ్ఞానము) నుండి మనము ప్రారంభించి, విద్య (జ్ఞానము) గుండా పయనించి, అవిద్య విద్య కాని, రెండింటికి అతీతమయిన, ఆ స్థితికి చేరుకుంటాము. వెలుగు చీకటిలలో ఏదీకాని, అవిద్య విద్యలలో రెండూకానట్టి, ఆ స్థితిని, సరిగా తెలియజెప్పగల పదమేదైనా వుందా? ప్రపంచ సారస్వతంలో దీనికి ఖచ్చితంగా సరిపోయే శబ్దమేదైనా లభిస్తుందా? ముమ్మాటికీ లేదు. కాబట్టి నేను దానిని "పరిపూర్ణ అజ్ఞానము" అని అంటాను. ఇది ప్రాథమికమైన, స్థూలరూపంలోని, అజ్ఞానం కంటే భిన్నమైనది.

## COMPLEXITIES సృష్టించుకొనియున్న చిక్కులు

నేను నిన్ను నిజంగా ప్రేమించక పోయినట్లయితే నాకు దివ్యప్రేమ లేదనే నిందను ఆరోపించడం సబబే అవుతుంది. మహాత్ముల కృపలో నీకు నమ్మకం ఉందని తెలుసుకోవడం నాకు సంతోషం కలిగించింది. దానికి సమానమైనది ఏదో నీ హృదయాంతరాళంలో ఉన్నప్పుడే ఆ నమ్మకం కలుగుతుంది. మనిషి తన లోపాలను గుర్తించడం ప్రారంభించినప్పుడు యీ భావం తీవ్రమవుతుంది. అప్పుడు హృదయానికి తాను సృష్టించుకున్న చిక్కులను సహించడం కష్టమవుతుంది. దైవం తన యందున్న దాన్ని మాత్రమే మనకు యివ్వడం జరుగుతుంది. మనం మాత్రం మన ప్రయత్నాలతో సృష్టించుకున్న దానిని మాత్రమే మనలో పోగుచేసుకున్నాం. మనం భౌతిక ప్రపంచానికి సన్నిహితంగ అంటి పెట్టుకుని ఉండడం వలన మన ప్రయత్నాలన్నీ మనకు తెలియకుండానే ఆలోచనలో చిక్కుల్ని సృష్టించడంవైపుకే మళ్ళాయి. ఇదే బంధముల రూపాన్ని పొందుతుంది. వాటి ప్రభావం మూలంగ ఆధారపడమని ఆదిలో మనకు ప్రసాదించబడిన దాన్ని సంపూర్ణంగ నిర్లక్ష్యం చేసి ఆబంధములన్నీ దైవంనుండే వచ్చినాయని మొరపెట్టుకుంటాము. మతాలన్నీ భగవంతుని కృపాకటాక్షాలపై ప్రోత్సహిస్తాయి. కాని మనలో చిక్కుల్ని సృష్టించిన వాడు భగవంతుడే అయితే ఆయన కృపాకటాక్షాలపై ఎదురు చూడాలనే ఆలోచన ఎవరికి వచ్చి ఉండేది కాదు.

## CONCENTRATION ఏకాగ్రత

ఏకాగ్రత అనేది ఎరుకతో కూడిన మానసిక కార్యకలాపం ఆగిపోయినటువంటి స్థితిని సూచిస్తుందని సామాన్యంగా అర్థం చేసుకుంటారు. కాని దానిలో యిమిడివున్న భావాన్ని యిది సరిగ వెల్లడించదు. ఈవిధమైన ఏకాగ్రత శారీరక ప్రయత్నాన్ని సూచిస్తుంది. సాధకుడు దానిని తనకు తెలిసి చేయవచ్చు లేదా తెలియకుండానైనా చేయవచ్చు. సాధారణంగ ఏదో ఒక నిర్దిష్టమైన స్థితిని గురించి తనకు తెలుసునన్న భావంతో సాధకుడు దానిని అభ్యాసం చేస్తుంటాడు. దానినే అతడు ఏకాగ్రతగా చెప్పుకుంటాడు. సాధారణంగా ప్రజలు దీనిని యింద్రియ కార్యకలాపాలను తాత్కాలికంగ ఆపివేయడం వలన కలిగిన అసహజమైన గాఢ నిద్ర అనే భావంలో తీసుకుంటారు. ఆ విధంగా అది ఏదో మత్తుమందు యొక్క మైక ప్రభావం వలన కలిగిన స్పృహలేని స్థితిని పోలి ఉంటుంది. బహుశః ఆ కారణంగానే మహాత్ములనబడే కొందరు భంగు, ఛరస్, గంజాయి వంటి వాటికి అలవాటుపడినట్లు కనబడుతారు. సాధారణంగా గురువులు ప్రాథమిక దశగా అభ్యాసిని ఏకాగ్రతను సాధన

చేయమని చెబుతారు. అభ్యాసి కూడ దానిని సాధింప ప్రయత్నించడానికి పూనుకుంటాడు. కాని సంవత్సరాల తరబడి దానిని సాధించగలగడం అరుదుగా శ్రమించినప్పటికి అతడు జరుగుతుంది. అది ఎందువలన? ఏవిధంగాను కూడ యీ అపజయాన్ని అభ్యాసియొక్క ఏ లోపానికి ఆపాదించరాదు; ఆవిధంగ కాక ఆ అపజయాన్ని అనుభవ సిద్ధమైన శాశ్వత సత్యప్రాప్తి మార్గంలో అభ్యాసిని నడిపించడానికి తన పుస్తక పరిజ్ఞానాన్ని ఉపయోగించే గురువుకే ఆపాదించాలి. నిజం ఏమిటంటే ఆ గ్రంథంలో నిర్దేశించబడిన యీ పద్ధతి అంతా అసహజము; కృత్రిమం. అందుకు అవలంబించిన విధానాలు అన్నీ కూడా శారీరకమైనవి మరియు స్థూలమైనవి. దాని ఫలితంగ సూక్ష్మత్వం వైపుకు పురోగమించడానికి బదులు వారు మరింత ఘనత్వాన్ని, స్థౌల్యతను సంతరించుకుంటూ చివరకు అభేద్యమైన ఒక శిలగా మారిపోతారు.

మానసిక కార్యకలాపాలను ఆపివేయడాన్నే ఏకాగ్రతగా తీసికొంటే, తనలో ఒక జడత్వ స్థితిని సృష్టించుకోడానికి ప్రయత్నించడం అభ్యాసికి అవసరం అవుతుంది. నిస్సందేహంగ దీనికి అవసరమైన శక్తి భౌతిక పదార్థంతో కూడి పనిచేసే శారీరక శక్తే. ఆవిధంగా దీని కోసం చేపట్టిన పద్ధతి అంతా యదార్థానికి భౌతిక సాధనే అవుతుంది. ఆ భావంలో ఏకాగ్రత అనేది చేతనస్థాయిలో ఉన్న మనోస్థితికి సంబంధించినటువంటిది. దీని కార్యకలాపం భౌతికశక్తిని ప్రయోగించడంవలన తాత్కాలికంగ అణచిపెట్టబడి ఉంటుంది. విధంగా ఏర్పడిన స్థితితో పురోగమించిన వారు ఆంతరంగికంగా ఎంతో స్థూలము, కఠినము అయి సున్నిత సూక్ష్మ ప్రభావములకు పూర్తిగా మొద్దుబారిపోతారు. దీనికి తగిన ప్రత్యక్ష ఉదాహరణలు ఉన్నాయి. ఆలోచనల్ని బలవంతంగ అణచడంవలన కలిగి ఏకాగ్రత మనస్సుపై దాని భారాన్ని కలిగిస్తుంది. అందుకు ప్రయోగించే శక్తి కూడ స్థూలమైనదే అగుటవలన దాని భారం కూడ ఉంటుంది. ఈ విధంగా ఒక్కమాటలో చెప్పాలంటే స్పృహలేని స్థితిగ చెప్పబడే ఏకాగ్రత మౌలికంగా తప్పు. దానికి కారణం అది భౌతిక పదార్థంతో కలిసి ఉండడం. ఆ భావంలో ఏకాగ్రతను బురద స్థితితో పోల్చడం యుక్తంగా ఉంటుంది. దాన్నుండి అభ్యాసి తనను తాను వదలించుకొని బయట పడడం చాల కష్టం. తన ప్రయత్నాలన్నీ విరమించుకొని సాగిలపడినప్పుడే, దానిలో లోతుగ కూరుకుపోవడం నుండి తనను తాను రక్షించుకోవడం అతడికి సాధ్యం అవుతుంది. ఆ స్థితితో ఆ విధంగానే అభ్యాసం చేసేవారు మొదటినుండి చివరివరకు భౌతిక పదార్థంతోనే కొనసాగుతారు. అయితే అది వారి భౌతిక ప్రయోజనాలకు కొంతవరకు సహాయపడుతూ, వారియందు సమ్మోహన శక్తులను పెంపొందిస్తుంది. కాని స్వచ్ఛమైన ఆధ్యాత్మిక సాధనలో అదెంత మాత్రం సహాయకారి కాదు.

ప్రజలు ఏకాగ్రతలోకి వెళ్లడానికి యిష్టపడతారు. ఎందుకనగా, అది వారి యింద్రియాలకు ఆకర్షణీయంగ ఉంటుంది. అందువలన అది ఆధ్యాత్మిక సాధనలో సహాయకారి కాదనడం స్పష్టం. ఏకాగ్రతకు ఆలోచనలను అణచిపెట్టడంతో నేరుగా సంబంధం ఉంది. మన దృష్టికి సమ్మోహన విద్య వచ్చిన తరువాత మాత్రమే, యీ భావం మన మనస్సులో ప్రవేశించింది. ఎందువలనంటే, అక్కడ ఆలోచన యొక్క భౌతిక శక్తి అంతటా ఉపయోగపడింది. దానివలన ఎటువంటి ఆధ్యాత్మిక ప్రయోజనం నెరవేరదు. అయితే అది ఒక వస్తువు యొక్క స్వభావాన్ని, గుణగణాలను తెలియజేయగలదు. కాని దానిని సిద్ధించుకోవడంలో అది ఏవిధంగానూ సహాయపడదు. అందువలన దైవాన్ని పొందడానికి అది మాత్రం సాధనం కాజాలదు. అంతేగాక అది సాధకుడిని సతత్వానికి దూరంగా ఉంచడానికి మొగ్గు చూపుతుంది. స్వచ్ఛమైన ఆధ్యాత్మికమే ధ్యానానికి ఆధారం కాగా అహంకారమే ఏకాగ్రతకు ఆధారం. నీవు మనస్సును కేంద్రీకరించి ఏకాగ్రతను సాధించినట్లయితే “నీవు” అక్కడ నిస్సందేహంగా ఉంటావు. కాని ధ్యానం చేసేటప్పుడు మాత్రం ఏదో ఉన్నతమైన దానికోసం నిరీక్షిస్తావు. కావున అహంభావానికి దూరంగా ఉంటావు

ఒక ఉదాహరణ ఏమిటంటే, ఏకాగ్ర చిత్తం కోసం పట్టుబట్టడం. రాజయోగ సాధకులలో చాలా మంది ధ్యానసాధన చేసే ప్రతీసారీ దీనికోసం ఆదుర్దాగా ఎదురుచూస్తారు. యోగ సాధన చరిత్రలో ఇది భారతదేశంలోనూ, ఇతర చోట్ల కూడా ఎన్నో అనర్థాలకు దారితీసింది.

## <u>CONDITION పరిస్థితి</u>

మొదటిగా నీవు చేస్తున్నదే సతత స్మరణ. రెండవది, మెదడు అలసిపోయినప్పుడు “దాని” స్మరణ అదే ప్రభావాన్ని కలిగిస్తుంది. విముక్తి పొందడమే మన లక్ష్యం. అంతరంగిక స్థితి ఒకే విధంగా ఉండటం లేదని, ఒక్కొక్కప్పుడు ఎంతో సూక్ష్మంగాను, తేలికగాను, ఒక్కొక్కప్పుడు దానికి భిన్నంగాను ఉంటోందని వ్రాసావు. ఇది ఆవిధంగా జరుగుతూనే ఉంటుంది. తేలిక తనం, బరువు పరస్పర వ్యతిరేకాలైన యీ స్థితులు దృష్టికి రానట్లయితే, అత్యంత సూక్ష్మస్థితి అయిన ఆ శాశ్వత స్థితిని (Changeless State) గుర్తించడం వీలుకాదు. ఇదేకాక, మనమున్న ప్రస్తుత సూక్ష్మ స్థితి నుండి ఆతరువాత స్థితికి పురుగమించునప్పుడు బరువుతనాన్ని అనుభవించడం జరుగుతుంది. దాని ప్రభావం తొలగిపోయి అటు పిమ్మట సూక్ష్మ స్థితి ప్రవేశించే సమయం వరకు ఆ బరువుతనం అట్లాగే ఉంటుంది. ఆపైన మరే స్థితులు లేని స్థితికి మనం వచ్చేవరకు యీ పరంపర

కొనసాగుతునే ఉంటుంది. అందుచేతనే ఆ విషయాలన్ని నీవు సాధించిన ప్రగతి స్థితిని తెలుపుతున్నాయని నీవు యీ పాటికే అర్థం చేసికొని ఉంటావు.

ఆ ధ్యానంలో ఏ స్థితి వచ్చినప్పటికి, అది అభ్యాసీకి ప్రియమైనను, అప్రియమైనను సర్వవిధాల ప్రయోజనకరమే అవుతుంది

## CONFIDENCE IN MASTER (మాస్టర్) శిక్షకుడిపై విశ్వాసాన్ని

విశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి అని మీరు అడిగారు. శిక్షకుడిపై కొంత నమ్మకం ఉంచి, అతని వల్ల కొంత ప్రయోజనం పొందినట్లయితే, ఇది నిజమైన అన్వేషకుడి హృదయంలో విశ్వాసాన్ని పెంపొందించడం ప్రారంభమవుతుంది.

## CONFIDENTIAL రహస్యమైన గోప్యమైన

కొన్ని సంస్థలలో సాధనకు అనుసరించే విధానాన్ని తరచు గుప్తంగా ఉంచుతారు. తమ సంస్థలలో నియమప్రకారం చేరడానికి ఒప్పుకున్నవారికి మాత్రమే వాటిని వెల్లడించడం జరుగుతుంది. వారి మూలోద్దేశం ఏమిటో బొత్తిగా అర్థం చేసుకోడానికి వీలుకాదు. ప్రకృతికి రహస్యాలు లేవు. నా ఉద్దేశంలో దైవమార్గాన్ని అనుసరిస్తున్నామని ప్రకటించుకునే వారికి కూడ అటువంటిది ఏదీ ఉండరాదు.

## CONFUSION అస్థిత్వం

పరిశుద్ధత అస్థిత్వం నుండే మొదలవుతుంది. అంతర్గత వాతావరణాన్ని సరిగా వినియోగిం పకపోవడం ఫలితంగా అన్నిరకాల అపరిశుద్ధతలు, తప్పుడు సూచనలు కలిగినవి. ఇవన్నీ ఏకమైనప్పుడు సంకుచిత దృష్టి ఏర్పడుతుంది. ఇది కొన్నిమార్లు దానికదే ఏర్పడుతుంది. మరి కొన్నిమార్లు పరిస్థితుల ప్రాబల్యంవల్ల ఏర్పడుతుంది. ఒక విధమైన అయోమయ స్థితి ఏర్పడడానికి ఇది ఒకానొక కారణము. ఇవన్నీ పేరుకుపోయినప్పుడు వేర్వేరు రంగులను సంతరించుకుంటాయి. ఇవన్నీ, ఊర్ధ్వభాగంలోని మనస్సుకు సూచన ఇచ్చే అధోమనస్సును కలుషితము చేస్తాయి. మార్గదర్శకత్వం సరిగా లేకపోతే నీ మనస్సే కంటకమయమౌతుంది. అప్పుడు మనం, పరతత్వానికి వ్యతిరేకదిశలో చరిస్తుంటాము. కాబట్టి అనుకూల స్పందనములను కలిగేట్లు చేయము.

## CONSCIENCE మనస్సాక్షి

పరమాత్మలో లేనిది, తనలో మాత్రమే ఉన్న దానితో వాదనకుదిగే వారిని ఎందరినో నేను కలవడం తటస్థించింది. కొందరు తాము తమ అంతరాత్మనే గురువుగా చేసుకున్నామని అంటారు. అయితే వారు తమ అంతరాత్మను గాక, కచ్చితంగా తమ అహంకారాన్నే గురువుగా చేసుకున్నారని నా నమ్మకము. శాస్త్రరీత్యా అంతరాత్మ అనబడేది మనస్సు, చిత్తము, బుద్ధి, అహంకారాలనే నాల్గింటి సమ్మేళనము. ఈ నాలుగు పరిపూర్ణంగా శుద్ధమైనప్పుడే అంతరాత్మ సరియైన సూచనలనిస్తుంది. ఇవి పరిశుద్ధమైనపుడే ఉన్నత శక్తులు లభిస్తాయి. అదే సమయంలో పరిశుద్ధత అంతటా వ్యాపించడం మొదలవుతుంది. సరియైన మార్గాన్ని అనుసరించకపోతే, సరియైన ఫలితాలనివ్వదని ఇక్కడ స్పష్టం చేస్తున్నాను. మనమందరము సాక్షాత్కారాన్ని కోరుతాము కాని మనలో కావలసిన తపనలేదు. మనమందరము మన మొదటి స్థాయికి చేరాలనీ, ఈ భూలోకపు, ఆ దివ్యలోకపు జీవితాల అంతరాన్ని పరిశీలించగలగాలని ప్రార్థిస్తున్నాను.

## CONSCIOUSNESS చైతన్యము

"అన్న" అను పదాన్ని "అన్" (అన్నూ) శ్వాసించుట అనే మూలంనుండి సంగ్రహించడానికి ప్రయత్నించడంలో నీవొక అతి సున్నిత విషయాన్ని నిరూపించావు. ప్రకృతి దృక్పథాన్నుండి సతతత్వ పరిణామాన్నుండి పదముల ప్రాముఖ్యతను గ్రహించడంలో వ్యాకరణ కర్తలు ఒక్కొక్కప్పుడు విఫలులయ్యారు. వారు గుర్తులకే అమిత ప్రాధాన్యతను యివ్వడం, భాష పైనే తదేక ధ్యాసను కలిగి ఉండడం దీనికి కారణం. మార్చి 30వ తేది రాత్రి నాకొక విచిత్రమైన స్వప్నం వచ్చింది. నాకు జ్ఞాపకం ఉన్నది నీముందుంచుతున్నాను. "అన్న" అనే మాట యొక్క అర్థాన్ని యిది విశదీకరించవచ్చు. బాకుతో నామెడలో గాయం ఏదో విధంగా అయి నేను మరణించాను. నన్ను నదిలోకి విసిరేసారు. శ్వాసలేదు. గుండె కొట్టుకోవడం లేదు. కాని జరిగిన దానిని గురించి నాకు ఎరుక ఉంది. నన్నెవరో చంపేసారని తెలిసి ఒక వ్యక్తి పోలీసులకు తెలుపుదామనుకున్నాడు. అందుచేత, అతడు నన్ను క్షుణ్ణంగా పరిశీలించాడు. నా నాడిని పరీక్షించాడు. అది ఆగిపోయింది. గుండె కొట్టుకోవడం కూడ ఆగిపోయిందని తెలుసుకున్నాడు. శ్వాస లేనప్పటికి దీనిని అంతటిని కూడా నేనెరుగుదును. అప్పుడు మరల ప్రాణం మెల్లగా రావడం మొదలు అయింది. నాడి కొట్టుకోవడం ప్రారంభమైంది. గుండె తన పనిని తిరిగి ఆరంభించింది. ఆ తరువాత నిద్రనుండి మేల్కొని దీనిని

గురించి ఆలోచించడం మొదలెట్టాను. అక్కడ శ్వాస మొదలైన యితర విషయాలు లేనప్పటికి శరీరం నిర్జీవంగా పడి ఉన్నప్పటికి చైతన్యము ఉందనే నిర్ణయానికి వచ్చాను. జీవితానికి మూల కారణం చైతన్యమేనని యిది చూపుతుంది. శ్వాసను గురించిన రహస్యాన్ని పరిష్కరించడానికి నాకు ఈ దృశ్యం కనబడింది.

**<u>States of Consciousness సంపూర్ణ విశ్వాసము(స్పృహ స్థితి)</u>**

అభ్యాసి తానుగా అత్యావశక్యంగా చేయవలసింది కొంత ఉంది. మొదటిది: అతనికి గురుదేవులపై సంపూర్ణ విశ్వాసముండి ఆయనతో అన్ని విధాల సహకరించాలి. ఆ విధంగా ఉంటే అతడు దిన దినాభివృద్ధి చెందుతూ తనలో కలిగే మార్పులను, పరివర్తనను అనుభూతి చెందుతాడు. అతనిలో అధోస్థాయి ఎరుకగల చైతన్యస్థితి పరివర్తన చెంది, ఉన్నతతర విధాల చైతన్యపు స్థితిలోనికి అతని యాత్ర మొదలవుతుంది. సాధారణంగా చైతన్యము మూడు స్థాయిలో ఉంటుందంటారు. అవి: బాహ్య చైతన్యము, అంతర్ చైతన్యము, అధిమానస చైతన్యము. ఏమైనా ఇవి విశాలతర విభాగాలు మాత్రమే. ఇందులోనిప్రతి విభాగములోను అసంఖ్యాకములుగా స్థాయిలున్నాయి. నిమ్న చేతన చర్యల ప్రభావము అంతర్ చైతన్యముపై స్థిరపడి విధిని ఏర్పరుస్తుంది. అందువల్ల ప్రప్రథమంగా మనము చేయవలసిన పని సరియైన భావన, సాధనలతో దానికదే శక్తిగా మారి అంతర్ చేతనను కాంతివంతము చేయగలిగేట్లుగా అధోచేతనను సరిదిద్దాలి. ఇది మనలను అధిమానస చైతన్యస్థితికి తీసుకువస్తుంది. అధిమానస చైతన్యమనే దానిని అధి - అంతర్ - చైతన్యంగా మార్పుచేస్తే, అప్పుడు దాని తరువాతి ప్రభావాలు మనకు అర్థముకావడం సులభమౌతుందని నేను అనుకొంటాను. ఏది ఏమైనా, గురుదేవుల కృపవల్ల మనమాస్థితికి చేరితే, మరొక అంశము మనకై ఆవిష్కరింపబడుతుంది. దీనికంటే ఉన్నతతర దశలు మనకు గోచరం కావడానికి మనమొక విధంగా దీనిలో లయమౌతాము. “ఉన్నతతర” అనే పదం దీని అతి అరుదైన స్థితిని మాత్రమే సూచిస్తుంది. ఇదే అర్థంలోనే, ఈ సందర్భంలో ఉపయోగింపబడిన ఆధ్యాత్మిక రంగాలకు, స్థాయిలకు వర్తిస్తుంది. క్లుప్తంగా చెప్పాలంటే, చైతన్యంలోని వివిధ దశలు మనలను ఒకటి తర్వాత ఒకటిగా ముందుకు తీసుకుపోతూ త్రిమూర్తిత్వ స్థితికి, ఆ తరువాత అనంతత్వస్థితికి, దానికి అతీతంగా కూడా చేరుస్తుంది.

## CONSTANT REMEMBRANCE నిరంతర స్మరణ

తరచు భగవంతుని స్మరించుట చాల సహాయకారి అయినప్పటికిని శాశ్వతసత్త్వప్రాప్తి విషయమున అంతిమ విజయమునకు, మనకు కావలసినదంతియే కాదు. సాధారణముగా మనము యేముఖ్య కార్యమైనప్పటికిని దేవుని పేరున మొదలిడుదుము. అట్లు చేయుట అన్ని మతముల వారికిని ఆచారమే కాని దానిలో ఏ అంతరార్థము లేదు. మనము నిజముగా భగవంతునికి అంకితము చేయుట లేదు. హృదయాంతరములో వాస్తవమునకు భగవంతుడనెడి భావమునకే కడుదూరమందున్నాము. విధంగా దేవుని స్మరించుటయన్నది నిరర్థకము.

ఈ ఆచారములోని అంతరార్థమేమనగా మనదైహిక, మానసిక కార్యకలాపము లన్నింటిలోను భగవద్భావముతో సాన్నిహిత్యము కలిగియుండుట. ప్రతిక్షణమును ఆ పరమశక్తితో సంబంధము కలిగియున్నట్లు అనుభూతి చెందుచు అట్టి నిరంతర ఆలోచనాస్రవంతిని అన్ని పనులందును కలిగియుండవలెను. మనచేతలు కార్యములు దైవ కైంకర్యమున భాగమే యనియు, ఆ మహాప్రభుని మనకు వీలైనంత చక్కగా సేవించుటకై ఇది మనకివ్వబడిన సాధనములు అని భావించినచో దానిని తేలికగా సాధించవీలగును. ఆధ్యాత్మిక దేవాలయ నిర్మాణ కార్యమున సేవ, త్యాగములను రెండును అతిముఖ్య సాధనోపకరణములు. ప్రేమ దానికి ప్రాథమికాధార పీఠము. నిస్వార్థ బుద్ధితో చేసిన ఏ సేవయైనను మంచిదే. సేవతో భక్తిభావము ముడిపడి యున్నది.

స్వార్థచింతతో చేయకున్నచో మానవసేవ నిజముగా దైవసేవయే. మనము దైనందిన కార్యక్రమములో ఏది చేసినప్పటికిని అది మనపని సహచరులకు- వారు మన పిల్లలు గాని, స్నేహితులు గాని, బంధువులు గాని- సంబంధించినదే. మనము ఏ పనిచేయుచున్నను దైవసృష్టియగు ఒక ప్రాణికి సేవ చేయుచున్నాము గాని మన స్వార్థమునకు కాదని తలచినచో పైకి మనము ఎప్పటివలెనే మన చేయుచున్నను సేవాపథమునందే నడచుచున్నవారమగుదుము. దాదాపు మన పనులన్నియు మన పిల్లలకు, ప్రియమైన వారికి జీవనోపాధికి తగు సాధనములు కల్పించుటతోనే సంబంధము కల్గియుందుము. మనము వారిని దేవుని పిల్లలుగా పరిగణించి, వారు పోషణకై మనకొసగబడినారనియు వారికి మనము అన్నియు సమకూర్చవలసి యున్నదనియు, కర్తవ్యబద్ధులమైనట్లు వారిని చూచుకోవలెనని భావించినచో మనము దేవుని పిల్లలను సేవించినట్లు, తద్వారా దేవునినే సేవించినట్లునగును. దీనివలన మనము అనవసరపు వ్యామోహమునుండి ముక్తులగుదుము. ఈ విధముగా మన మార్గమునుండి

చాల గొప్ప ప్రతిబంధకమును తొలగించుకొందుము. ఈ పద్ధతి చాల తేలికయు, సూక్ష్మమును అయినప్పటికిని అన్ని పనులలోను సర్వోత్తముని భావన గూర్చి నిరంతర ధ్యానము అలవడునట్లు చేయును. ఈ భావము హృదయమున లోతుగా పాతుకొనిపోయినచో ప్రతి యొకచర్యయు కర్తవ్యపరముగానే తోచును. అది దైవ శాసనానుసారమై, అందులో స్వార్థచింతన, వ్యామోహములకు తావుండదు. అప్పుడు విశ్వప్రేమ ప్రధానమై వ్యామోహ భావము లేకుండ భగవత్సృష్టిలోని ప్రతిప్రాణిని ప్రేమించి ప్రారంభింతుము. అది భక్తి త్యాగములకు దారితీయును. భక్తి మన మార్గమును సుగమమొనర్చి, దైవకృపధారకలతలను, మన హృదయములోనికి ప్రవహించుటకు మార్గమేర్పరచును. అది మన మార్గమునుండి మాలిన్యములను తొలగించి, మన గమనమును సులభము చేయును. మాలిన్యము నిజముగా మన మానసములలో విచారములను ఉద్భవింపజేయు పరస్పర విరుద్ధభావముల ప్రభావము. ధ్యానము ద్వారా మనస్సులలో తాత్కాలిక స్తబ్ధత నెలకొనును. మనము దైవిక శక్తితో స్పర్శను కలిగియుండునంత కాలము ప్రశాంతతత వెల్లివిరియును. అయితే, ధ్యానము ఒక నిర్ణీత సమయములోనే చేసిన చాలదు. దానివలన కొంతసేపు మాత్రమే ఆ పవిత్రభావముతో స్పర్శను కలిగియుందుము. అటుతరువాత భగవంతుని ధ్యాసేవుండదు. దినములో చాలాభాగము భక్తి, సేవలనెడి మార్గమునుండి కడుదూరమందు వుందుము. సంవత్సరముల తరబడి సాధన యొనర్చియు మనము ఆధ్యాత్మికానుభవమునందు అథమస్థితి యందే యుండుటకు కారణమిదియే. సమర్థుడగు గురువుచే సరియైన మార్గమున కొనిపోబడినచో వాస్తవమున ధ్యానము చేయునపుడు మనమనుభూతి చెందునది కేవలము సరళతయు, ప్రశాంతతయును. కాని అభ్యాసి సాధారణముగా దీనిని అర్థము చేసుకొనలేడు, ఎందుకనగా తొలిదశలలో అది అతని ఊహకందని విషయము. ఈ రీతిగా అనుభూతి గుర్తింపరానిదగుటచే అతడు తరచు ధ్యాన కాలమున ఏమియూ అనుభూతి చెందుటలేదని వాపోవును. దీనికి ముఖ్యకారణమేమనగా అతడు అభ్యాస సమయమున కొన్ని క్షణములు మాత్రమే దైవస్పర్శ కలిగియుండును. ఇట్లు ధ్యానము ద్వారా సంపాదించిన అనుభవము కొలది సేపు మాత్రమే అతనియందు వుండును. అట్లుగాక ధ్యానముద్వారా పొందిన ఆ అనుభవమును దినములో చాల భాగమువరకు నిలువరింపజేసికొనుటకు ప్రయత్నించి, తనవలన సాధ్యమైనంతవరకు అదే స్థితియందుండు వ్యక్తియూ ఉన్నాడు.

ఒకవిధముగ అతడు భగవంతుని నిరంతరము స్మరించు చున్నాడు. అతని పురోభివృద్ధి సులభము, త్వరితము అగును. ప్రాపంచిక బంధనములు, బాధ్యతల కారణమున అసంఖ్యాకములగు కలతలు,

కలవరములచేత చుట్టుముట్టబడిన మానవుడు భగవంతుని సర్వదా లేదా తరచుగా స్మరించుటకూడ సాధ్యపడదని కొందరు భావింతురు. కాని, యదార్థముగా దృష్టిని దేవునిపై నెలకొల్పినట్లయిన అది కడు తేలికైన విషయమనియు, ప్రతియొక్కరును అనుసరింప వీలగుననియు సాధన, స్వానుభవములు వారికి నిరూపించి చూపును.

అర్పణచేయవలెను. నీ దగ్గర స్మృతి (స్మరణము) తప్ప మరి ఇక ఎమియు మిగిలి యుండరాదు.

ఆ స్థితికి చేరుట ఎట్లు? అనే ప్రశ్న ఉదయిస్తుంది. అ ఒక్క "స్మృతి యె తనతోపాటు అన్నిటిని గొనివస్తుంది. స్మృతి ఉన్నట్లయితే స్మరింపబడేది నికు సన్నిహితంగా ఉంటుంది. క్రమంగా పెరిగే స్మృతి యొక్క తీవ్రతాపం ద్వారా ఆ సన్నిహితత్వాన్ని పెరగనిమ్ము తరువాత ఎంత ఆనందము, పరవశము కలుగుతాయో గమనింపుము. దాని (సన్నిహితత్వము, సహాయంతో నివు అక్కడకు ఎంత త్వరగా చెరుకోగలవో గుర్తించుము. ఆరంభము అనదగిన హద్దును అది (సన్నిహితత్వము) చెరిన యెడల, అంటె ఒకవేళ ఆ ఆవరణ, మండలము, లేక వృత్తము స్పృశించింది అంటె ప్రియురాలి ద్వారం వద్ద గల గంట మోగించినట్లె. ఎవరో ఒక వ్యక్తి, ఒక వాస్తవ అన్వేషకుడు, ప్రియుడు ఆయన వద్దకు వచ్చినట్లు గ్రహించగానే, ఆయన నీకు అతి సన్నిహితంగా రావడానికి కచ్చితమైన స్థితి ఎర్పడుతుంది. నీవు ఆ గృహంలోనికి ప్రవేశించకుండా ఉంటె ఆటంకం తొలగించబడుతుంది. ఒక క్షణము ప్రయత్నింపుము, అప్పుడు అది ఎమిటో నీకు తెలుస్తుంది. ఒకమారు దీనిని సాధించగలిగినపుడు నీవు దివ్యలక్షనాలు పొందినవాడవుతావు. ఈ లక్షణాలను పొందిన తదుపరి నివు సూర్యకాంతిలోనికి వచ్చినట్లు చెప్పుకోవచ్చు. ఈ కాంతి సూర్యుని నుండే వస్తుందనడం స్పష్టము. అంతకు పూర్వము మనం మన లక్షణాలను మాత్రమె ఎరుగుదుము. ఇప్పుడు దైవానికి ఆవల అనగా దాని వెనుకనె ని ఈత ఆరంభము అయినది.

ఇక్కడ వరకూ వచ్చిన పిదప ఇంకనూ ముందుకు వెళ్ళే సూచనలు గోచరిస్తాయి. స్మృతి అభివృద్ధి చెందుతూ, స్మృతి యొక్క ఎరుకకూడా లేకుండా పోయినప్పుడు స్మృతి యొక్క స్వరూపము మారిపోతుంది. మనము ముందుకు వెళ్ళిన కొలదీ ఇది తెలుస్తుంది. "తనకు ఎరుక ఎంతవరకూ ఉన్నదో దానిని గూర్చిన ఎరుకయే ఉండదు . దానిని బహిర్గతం చేయడానికి ఇంకనూ తగిన సమయము రాలెదు. ఒకడు ఆ స్థితిని తనంత తానే చేరడానికి ప్రయత్నించి చేరుకున్నప్పుడు దానిని

గూర్చిన సూచనలు కలుగుతాయి. సూక్ష్మంగా విషయం ఏమంటే మన సర్వస్వమూ ఆయనకు అర్పించాలి. “నీ శిరస్సును సమర్పించి దైవాన్ని పొందవచ్చునంటె అదీ మంచి చౌకబేరమే అని నీవు తెలుసుకోవాలి .

శాశ్వత సత్యప్రాప్తి వైపుకు దృష్టి మళ్ళిస్తే అది చాలా సులభసాధ్యం అని నేను వేరొకచోట చెప్పి ఉన్నాను. అనగా దాని ప్రభావం హృదయంపై గాఢ ముద్రవేయాలని. ఆ భావముద్ర ఎంతో గాఢమైతే విజయం కూడా అంత శీఘ్రం, సులభం అవుతుంది. అంతచేసిన తరువాత యింక చేయవలసినది ఎక్కువగా ఏమీ ఉండదు. దీని ప్రభావాన్ని లోనికి తీసికోవడం అంటే సాధకుడు కాంక్షించే ఆ అసలు విషయమును ఆస్వాదించడమే అవుతుంది. ఆ సందర్భంలో దివ్యాలోచన అతడి హృదయంలో సదా సజీవంగా యుండి అతని దృష్టి ఎల్లప్పుడు దానివైపే ఆకర్షింపబడుతుంది. సతత స్మరణ అర్థం సరిగ్గా యిదే. ఇప్పుడు ఈ ఆలోచన ఆ పరబ్రహ్మంలో లయమైనట్టి సహజీవి తలంపుతో కలిస్తే అది పరోక్షంగా ఆ పరబ్రహ్మంకు సంబంధిస్తుందో లేదో మీరే నిర్ణయించాలి. వాస్తవానికి అటువంటి సందర్భాలలో ఆ మనిషిని గురించిన భావం నామ మాత్రమే. ఈ ఆలోచనలో మీరెంత లోతుగా వెళ్ళితే అంత ఎక్కువగా సూక్ష్మ ఆవరణలు ఒక్కొక్కటిగా ఛేదింపబడతాయి. చివరకు అసలు మూలమైన ఆ ఒక్క ఆవరణ మాత్రమే అతడికి కనబడుతుంది. ఇప్పుడు ఆదిమూలం అతడి దృష్టిలో ఉంది కావున అతడికి నేరుగా దివ్యకృప ప్రాప్తిస్తుంది. ఇప్పుడు ఆ అంతిమ స్థితి దృష్టిలో ఉన్నప్పుడు, దానినే తదేకంగా చూచుటవలన దానినుండి ప్రసరించే అయస్కాంత శక్తి ప్రభావంచే చివరకు అతడి దర్శన శక్తి పూర్తిగా మూసుకుపోయి సత్ యొక్క మౌలిక లక్షణం అయిన స్థితిరహిత స్థితి స్థిరపడడం మొదలౌతుంది. ఈ కారణంగా తరతమ భావం వదలి, దాని స్థానంలో సమతా భావం ఏర్పడినప్పుడు మాత్రమే పరస్పర అనురాగం ఉంటుంది. కాని మీరింకా ముందుకు పోతున్న కొలది, సమతా భావం వృద్ధి అవుతూనే ఉంటుంది. ఆ ప్రభావంతో మీరు పూరింపబడుతారు. ఆ భగవంతుని మహోన్నత భావం నేపథ్యంలో యుండి, ఇప్పుడు స్మరణ తప్ప మరేది యుండదు. స్మరణ ఫలితంగా సమతా భావం ఏర్పడి ఆ భగవంతుడే మన స్మరణలో లీనమై ఉన్నట్లుకనబడుతుంది. ఈ భావం శాశ్వతమై కబీరుదాసు "మేరా రామ్ ముఝు భజే తబ్ పాయున్ బిస్రామ్" గా వర్ణించినట్టి స్థితిని ప్రవేశపెడుతుంది.

“నా ప్రభువు నా స్మరణలో నిమగ్నుడై వున్నప్పుడు మాత్రమే నా మనస్సుకు విశ్రాంతి లభిస్తుంది".

ఇది పరభక్తిస్థితి. ఈ దశలో ప్రేమికుడే ప్రేయసిగా అవుతాడు. యదార్థమైన గురు శిష్యుల పరస్పర సంబంధ విషయంలో యిది అవస్యం నిజమౌతుంది. నిజానికి, స్మరణ, ఆదికాలంలో సృష్టి నిర్మాణ క్రమానికి ఏర్పడిన ప్రకంపనకు దాదాపు సరిపోలుతుంది. స్మరణ (ప్రకంపన) యొక్క ఆదిస్థితిలో లయం కావడం ప్రతివారికి సాధ్యమయ్యే పనికాదు. అరుదైన వ్యక్తి మాత్రమే దీనికి సమర్థుడు. కాని దానర్థం యితరులందుకు ప్రయత్నం చేయకూడదని కాదు. నేను ఆది ప్రకంపనలను స్మరణగా వివరించడం మీకు ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు. అది మొదట మనస్సులోకి వచ్చిన అతి సూక్ష్మభావం ఆ తరువాత యోచనగా మారుతుంది, కావున ఆవిధంగా సృష్టి నిర్మాణానికి అంతర్గర్భితంగాయున్న ఆ దివ్య సంకల్పం దానంతటదే ప్రకంపనలుగా ఏర్పడి ఆలోచనా రూపం దాలుస్తుంది. ఆలోచన, స్మరణ ఈ రెండింటి స్వభావాలు చాలా సన్నిహితంగా సరిపోలి ఉంటాయి. స్మరణలో ఒక విధమైన స్వల్ప ప్రేరేపణ ఇమిడి వుంది. అది ఆలోచనలో అంతర్గర్భిత స్థితిలో మాత్రమే వుంటుంది. ప్రేరేపణ శక్తి అధికమై దేహమంతటా ప్రకంపనల్ని కదిలింపచేస్తుంది. ఈ ప్రేరేపణా కోశాన్ని దాటితే స్మరణయొక్క మూల స్థానాన్ని చేరుతారు. దానినే మూలంగా భావించవచ్చు. ఆ స్థాయికి ఆవల ఉన్న దానిని వివరించడం సాధ్యం కాదు. బహుశః అది కొంతవరకు అత్యధిక సూక్ష్మస్థితి రూపంలో అనుభవంలోకి వస్తుంది. సహాధ్యాయులకు అట్టి అట్టి సూక్ష్మత్వస్థితిని పొందు సామర్థ్యం అనుగ్రహింపబడాలని కోరుతున్నాను. అదే స్మరణస్థితి ప్రకంపనలు వరుసగా ప్రతి దశలోనూ వస్తాయి. కాని సాంద్రత పరిమాణంలో తేడా ఉంటుంది. దీనిని వివరించడం మహా కష్టం

"ఇది దైవ ఆజ్ఞ అందువల్ల ఇది నిర్వర్తించుకుంటూ నాలోని" అనే భావనతో చేస్తే భగవత్ స్మృతి నీకు నిరాటంకముగా కొనసాగుతుంది. దీనివల్ల కలిగే ముఖ్య ప్రయోజనము సంస్కారములు ఏర్పడవు. ఎల్లవేళల భగవత్ స్మృతిని నిలుపుకొనుట, దైవమువైపు అనురాగమును కలుగజేసి, ఆయన మీద ప్రేమ పెంపొంది, ఉప్పొంగిపోవు దిశవైపు జేర్చును. తద్వారా భక్తి పరిపూర్ణతను పొందును. అందువల్ల ఈ విధానం అవలంబించుట అత్యవసరము.

నిరంతర దైవస్మరణ అనేది అధ్యాత్మికతలో ఒక ప్రత్యేక లక్షణం. మామూలు అభ్యాసంతో పాటు దీనిని చేయడానికి ప్రయత్నించవలసిందిగా నేను నీకు చెబుతాను. సతతస్మరణను అలవరచుకునే పద్ధతి ఏమిటనగా నీ కార్యాలయంలోను, గృహంలోను, దారిలోను, అంగడిలోను, విరామసమయములోను భగవంతుడు సర్వాంతర్యామి అని, ఆయన గురించి నీవు తలుస్తున్నావని దృఢవిశ్వాసముతో భావించాలి. ఆ

తలంపులోనే నీవు ఉండగలిగినంత సమయం ఉండడానికి ప్రయత్నించాలి.

జీవిత లక్ష్యము అతి సులభముగా సాధింపబడగలదు. కావలసినదల్లా లక్ష్యము పట్ల అంకిత భావము వహించుట మరియు మొదటి నుండీ చివరివరకు గురువర్యుల ఎడల భక్తి భావన నిలుపవుకొనుట. ఆయనను నిరంతరము స్మరించటానికి విభిన్న పద్ధతులున్నాయి. అత్యున్నతమైన దాని పట్ల భక్తి ఎర్పడిన వెంటనే, మనము ఆయనకు మనకు మధ్యన ఒక మార్గాన్ని ఎర్పరుస్తామన్నమాట. అది ఆయన దగ్గరికి ఒక బాట అవుతుంది. మార్గము పొడవునావున్నటువంటి మురికి, చెత్తా చెదారములను తొలగించగానే అది శుభ్రమైపోతుంది, మరి దానిగుండా నడవటానికి ఎటువంటి ఇబ్బంది వుండదు. మన భక్తికి తగినట్లు ఆ బాట పరిశుభ్రమవుతుంది. ఆయనపై ధ్యానించెటప్పుడు, హృదయమునుండి నికొక తోపుడు కలుగుతుంది, అది దారిలో ముందుకు నెట్టుతుంది. ఘర్షణతో కూడిన భావాలే ఆ చెత్తాచెదారములు. ధ్యానకాలమందు, నివు ఒక తాత్కాలిక ప్రశాంతతను పొందిన ఎడల, మార్గములో నివొక అడుగు ముందుకు పోయినట్లె లెక్క. నీవు ఆ మార్గములో ప్రవెశించగానె ఘర్షణపడే భావాలన్నీ మాయమగునట్లు గ్రహించగలవు. ని ధ్యానములో నివు ఒక శాశ్వత స్తితని పొందగానె, అదియు ఆ ఆంతరిక స్థాయిని తాకగానే ఆ పరతత్వము లేదా భగవంతుని భావన నికు అతి చేరువ అవుతుంది.

సాధకుడి దృష్టిలో గురువు రూపం ప్రధానంగ ఉండడంతో పాటు, దాని వెనుక ఆయన స్మరణ ఉంటుంది. భావ చాపల్యాన్ని అధిగమించడంలో గురుస్మరణ ఒక ముఖ్యమైన అంశం. సులభ విజయానికి అది తప్పనిసరిగా ఉండాలి. స్మరణ ఉన్నప్పుడు, స్మరించబడేవారు కూడ సమీపంగానే ఉండి తీరాలి. ఇది అభ్యాసిని తన ప్రియురాలి వాకిలి తలుపులను తట్టుతున్నానన్న భావాన్ని పొందే స్థాయికి తీసుకొని పోతుంది. తన తలుపులను తట్టేది భక్తితత్పరుడైన అన్వేషకుడేనని నమ్మకం కలిగినప్పుడు దైవం తనకు తానే అతడిని లోపలకు తీసికొని పోవుటకు ద్వారము వద్దకు రావడం జరుగుతుంది. ఆ విధంగా మన మార్గాన ఉన్న అవరోధాలు విచ్ఛిన్నమై మనం ఆయన వద్దకు ప్రవేశాన్ని పొందుతాము. కాని దానిని ప్రత్యక్షంగా అనుభవించినప్పుడు మాత్రమే మనం దాన్ని సంపూర్ణంగా అర్థం చేసికోవడం సాధ్యమవుతుంది. సాధకుడు దైవ లక్షణాలను తనలో ఈ దశలో మిళితం చేసికొనడం ప్రారంభిస్తాడు. అనగా ప్రధాన మూలమునుండి వచ్చే కాంతిలోకి మనం యిపుడు వచ్చినామని దాని అర్థం. ఆ విధంగా మనం మూలము వద్దకు వచ్చినాము. మనం

యిప్పుడు అనంతం యొక్క సాగరంలో ఉన్నాం. మనం అందులో యీదడం ప్రారంభమయింది. ఇప్పుడు, అంతా పోయింది; స్మరణ, శరణాగతి యొక్క అత్యంత సూక్ష్మ స్థితిగ పరిణామం చెంది దానికి మౌన ఆకాంక్ష, గుప్త నిర్విరామత అనుబంధమై, అదొక్కటే మనకు ఇప్పుడు ఏకైక సాధనగ మిగిలి వుంటుంది. ఆ స్థితి ఎటువంటి ఆకర్షణ గాని, రుచి గాని లేనిది. కాని దానిలో ఒక వింత ఆకర్షణ ఉంది; ఒక్క క్షణం కూడ దాన్నుండి విడిపోవడానికి యిష్టపడరు. నామట్టుకు నేను దానికి బదులుగ నా జీవితాన్ని కూడ త్యాగం చేయడానికి సిద్ధపడుతాను కాని దాన్ని ఎన్నటికి వదలుకోలేను. ఏమైనప్పటికి అది సతతత్వము యొక్క ప్రారంభమే. అక్కడ పరిశుద్ధత, ప్రశాంతత, ఆనందములు కూడ లేవు

మనం గుణం నుండి దాన్ని కలిగి ఉన్న వస్తువుకు, అక్కడ నుండి దాని మూలముకు వెడుతాము. అందువలన స్మరణను అభ్యాసం చేయడానికి మనం గుణాన్ని తీసుకొని దానిపై మన భావనను ఉంచుతాం. అనగా మనం ఆ గుణాన్ని కలిగి ఉన్న వ్యక్తిని చేరి, అప్పుడు యింకా అతీతంగా దాని మూలమైన పరతత్వం వరకు వెడుతామని దానర్థం. ఇది సహజమైన విధానం; ఎంతో ఫలప్రదమైనది కూడ.

అరగంట సేపు పూజచేయడం మంచిదే; కాని ఒక గంట సేపు చేసినట్లయితే యింకా బాగుంటుంది. అన్ని దశలను దాటడంలో సతతస్మరణ నీకు సహాయపడుతుంది. దానివలన అన్ని విభిన్న దశలు, అధిచేతన (Super consciousness) యొక్క వివిధ స్థితులు వికసిస్తాయి

సతతస్మరణకు నీవు అనుసరిస్తున్న పద్ధతి సరైనదే. అందుకు నాకు నేనుగ ఉపయోగించిన పద్ధతి కొంచెం అనాసక్తికరంగ ఉంటుందని అనుకోవచ్చు. కాని నాకు అదే అత్యధిక ఆనందకరమైనది. దానినుండి అత్యధిక ప్రయోజనాన్ని పొందాను. నా మనోదృష్టిలో నా గురువర్యుల సంపూర్ణ భౌతిక రూపాన్నే ఎల్లప్పుడు చూడ్డానికి ప్రయత్నించేవాడిని. ధ్యానంలో ఆయన రూపాన్నే నా హృదయంలో ఉంచుకొని దానిపైనే ఎల్లప్పుడు ధ్యానం చేసేవాడిని. ఈ అభ్యాసం పరిపక్వమయినప్పుడు ఆ తరువాత దశ దానంతట అదే వస్తుంది. ఒక లయస్థితి దాటబడిందని దాని అర్థం. నిన్ను మర్యాదతో బంధించివేసానని ఆరోపించావు. అది నీ స్వీయ ప్రతిభేనని అనుకుంటాను. దాని ప్రభావంగానే నువ్వు ఆరాటపడడం మానివేసి ప్రేమబంధములోకి వచ్చావు. కాని యీ బంధంకూడ దాని పరిపూర్ణస్థితిని పొంది, ప్రేమ కూడ పోయినట్లనిపించినప్పుడు, ధ్యేయము తప్పక సిద్ధిస్తుంది.

దైవం అనుగ్రహిస్తే నీ సంశయాలు తప్పకుండ మాయమవుతాయి. కాని "ఎందుకు" అనే ప్రతిప్రశ్నకు సమాధానం యివ్వడం యింతవరకు ఎవ్వరికీ సాధ్యం కాలేదనడం నిశ్చయం. భవిష్యత్తులో కూడ సాధ్యమవుతుందనే ఆశ ఎటువంటిది లేదు. నీ అనుభవానికి వస్తున్న ఆ కాంతి నీ సద్భావనలు, నీ గాఢ ప్రేమ భావముల ప్రతిబింబమే. ఇంతవరకు ధ్యానంలో పురోగమించలేదనే భావాన్ని వదలుకోవాలి. సాధ్యమైనంతవరకు సతతస్మరణను చేస్తూ ధ్యానాన్ని కొనసాగించు. నీవు భక్తి కలవాడవు కావున యిది నీకు కష్టం కాదు. మనస్సు, పదార్థం, ఆత్మల సహజ స్థితిని గురించి చెప్పమని నీవు అడిగావు. నా గురించిన ఎరుక కూడ నాకు లేనప్పుడు నేనేమి చెప్పగలను? పోనీ, నాకున్న విజ్ఞానాన్ని ఆధారం చేసికొని ఊహించి చెబుదామంటే నేను శాస్త్రవేత్తను కాదు. ఇక్కడ భక్తుడు, ప్రవక్త,ప్రభువు గుర్తింపులోకి రారు; వీరు ముగ్గురు పూర్తిగ అదృశ్యమవుతారు. నేనప్పుడేమి వ్రాయగలను? త్వరలోనే నేను నిన్ను తప్పక స్వయంగా చూస్తాను. కాని నేనక్కడ లేనంతవరకు, నీ హృదయంలో నన్ను నీ అతిథిగా వుంచుకోవాలి.

నిజానికి తన ప్రాపంచిక కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం లేకుండ మనిషి ప్రతిక్షణం దైవచింతనలోనే నిమగ్నుడై వుండగలడు. అతడు దీన్ని తనకు అలవాటగునట్లు సాధన చేస్తే, అది అతడికి ఎంతో సులభం సహజం అవుతుంది. దాని ఫలితంగా ఒక్క క్షణం కూడ దాన్ని విడిచి వుండడానికి అతడు యిష్టపడడు. నేను మీ అందరికి మిక్కిలి సహాయకరంగా వుండే సూచన యిస్తాను. ఏదైన ఒక పని చేపట్టేముందు దైవమే దాన్ని చేస్తున్నాడనే భావంతో ఒక్క క్షణం ఆయన్ని తలచుకోవాలి. ఇది అత్యంత సులభమైన పద్ధతి. మీరందరు దీన్ని హృదయ పూర్వకంగ అనుసరిస్తారని నా అభిలాష

## **CONTAGIOUS అంటురోగము**

అంటురోగ వ్యాప్తివలె ఒక విధంగ మీ నుండి ఆధ్యాత్మికత వ్యాపించేటట్లు మీలో ప్రతి ఒక్కరు తయారు కావాలని నా కోరిక. అప్పుడు మీరు ఎక్కడికి వెళ్లినప్పటికి గాఢ ముద్రను వేయగలుగుతారు. మీనుండి ఆ ప్రభావం దానంతట అదే ఒక అంటురోగం వలె బయటకు ప్రవహిస్తుంది. “నేనెవరిని చూసానో వారు మంత్రముగ్ధులైనారు; నేనెవరినిగురించి తలచానో వారు ఆకర్షితులయ్యారు; నన్నెవరు చూసారో వారు మార్పును పొందారు,” అని నీవు వ్రాసావు. మన మిషన్లో అటువంటి ఉన్నతాత్ములు నాకున్నప్పుడు మిషన్ తప్పక తేజోవంతంగ ప్రకాశిస్తుంది

**CONTROLఅదుపు**

అభ్యాసీ తన కార్యస్వాతంత్ర్యతను (freedom of action) అదుపులో నుంచుకొనవలెను. దశాదేశములు దీనికొరకే వుద్దేశింపబడినవి.

దినచర్యకు సంబంధించిన చిన్నవిషయములు, అలవాట్లు మొదలైనవి అభ్యాసీ అదుపులో నుండవలెను. లేకపోయినచో, పెద్ద విషములపై అదుపును వారు యేవిధముగా ఆశించగలరు.

ఈ భౌతికత మీద కానీ, ఆధ్యాత్మికతమీద కానీ సంపూర్ణ ఆధిపత్యాన్ని పొందడానికి ఏదోఒక పద్ధతి వుండాలని వ్రాసావు. ఒక కర్మాగారం పనిచేస్తున్నప్పుడు యంత్రంనుండి శక్తి వచ్చి ప్రతి భాగాన్ని త్రిప్పుతుంది. దాన్ని అదుపులో పెట్టుకోవాలని నీవు దాని చక్రాన్ని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే దానిఫలితంగా నీచేయి నలిగి దానికి ముక్కలైపోతుంది. యంత్రాన్ని ఆపాలనుకున్నప్పుడు ఎక్కడనుండి శక్తి వస్తున్నదో ఆ మూలస్థానంపై ఆధీనం సంపాదించాలి. అప్పుడు యంత్రం ఆగిపోతుంది. భౌతికత్వంపై ఆధీనతను సంపాదించడానికి, ఆధ్యాత్మికతపై (చైతన్యం పై) ఆధిపత్యాన్ని పొందాలి.

మనమందరం అదే చేస్తున్నాము.ఆధ్యాత్మికతపై ఆధిపత్యం సంపాదించడానికి కావలసిన పద్ధతులు నీకిప్పటికే తెలుసు. దానికి సాధన, సత్సంగము తప్పనిసరిగా అవసరమవుతాయి. అయినప్పటికీ నీకొక విషయం చెబుతాను. ఆధ్యాత్మికతపై ఆధిపత్యం కావాలంటే ఆధ్యాత్మికత (చైతన్యము)కు కారణమేదైతే వుందో దాన్ని ప్రవేశించాలి. దాన్ని ఏవిధంగా పొందగలం? దానివైపుకు తిరిగినంతనే దాని పవిత్రత, స్వచ్ఛతలతో మనం నిండిపోవాలి. అప్పుడు మన పరిసరాలు మారి సహజత్వం సృష్టింపబడుతుంది. నీవు దేనిని కోరినా అది జరిగితీరుతుంది. ప్రియసోదరా! నీవు తేలుతూ ముందుకు వెళ్ళాలి. తప్పకుండా మూలాన్ని చేరుకుంటావు. ఒకవేళ దాన్ని చేరాలనే కోరిక మరింత ఉద్ధృతమై ఆ దివ్యకృప నదీప్రవాహంలా తనంతతానుగా నీలో ప్రవహించినట్లయితే, ఎటువంటి అభ్యాసం చేయాల్సిన అవసరం ఏమాత్రం వుండదు.

**CONTROVERSYవివాదాలు**

పరమ సత్ తత్త్వము అయినట్టి ఆ భగవంతుడి అస్తిత్వాన్ని గురించిన ప్రశ్నపై అనేక వివాదాలున్నాయి. నా మనసులోని అసలైన

సమస్య అనంత పరతత్వం యొక్క అస్తిత్వాన్ని ఋజువు చేయడమో, నిరాకరించడమో కాదు. సముచితమూ, సంతృప్తికరమూ అయిన రీతిలో దానిని నిర్వచించడమెలాగ అన్నదే సమస్య. విభిన్న సంస్కృతుల నేపథ్యంలోని వ్యక్తిగత బాధలూ, తపనల చేత సృష్టించబడి, బలోపేతం కాబడిన అత్యుత్సాహపు గుడ్డి నమ్మకం మరిన్ని గందరగోళాలను జత చేసింది. దాని ఫలితంగా ఆలోచించే మనిషికీ, హేతువాదికీ 'భగవంతుడి' పేరెత్తితేనే విరక్తి కలుగుతోంది.

భగవంతుని గురించిన వివాదం కేవలం ఒక బూటకం మాత్రమేనని నా విశ్వాసం. మానవజాతిలోని వివిధ సంస్కృతీవర్గాల వారి చరిత్ర గమనంలో భగవంతుడిని గురించి ఏర్పడిన అపోహల వల్లనే నిజానికి ఈ వివాదం తలెత్తుతుంది. అందువల్ల ఈ సమస్యపట్ల ఆవేశపూరిత విధానాన్ని వదిలివేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అది మన దృష్టిని మసకపరిచి, ఆ విధంగా లక్ష్యం వైపుగా మన ప్రగతిని అడ్డగిస్తుంది.

**CO-OPERATIONవిశ్వాసము**

అభ్యాసి తానుగా అత్యావశక్యంగా చేయవలసింది కొంత ఉంది. మొదటిది: అతనికి గురుదేవులపై సంపూర్ణ విశ్వాసముండి ఆయనతో అన్ని విధాల సహకరించాలి. ఆ విధంగా ఉంటే అతడు దిన దినాభివృద్ధి చెందుతూ తనలో కలిగే మార్పులను, పరివర్తనను అనుభూతి చెందుతాడు. అతనిలో అధోస్థాయి ఎరుకగల చైతన్యస్థితి పరివర్తన చెంది, ఉన్నతతర విధాల చైతన్యపు స్థితిలోనికి అతని యాత్ర మొదలవుతుంది.

**COTTAGEకుటీరం**

నా కుటీరానికి మీరు ఎల్లప్పుడూ వినయపూర్వకమైన స్వాగతం పలుకుతాను— ఇది చాలా శిథిలావస్థకు చేరుకుంది, ఆ కుటీరంలో ఎవరూ విశ్రాంతి తీసుకోవడానికి ఇష్టపడరు, స్థావరం నుండి వచ్చే తేలికపాటి జల్లుల వల్ల మొత్తం తడిసిపోతుందనే భయంతో.

**COURAGE విశ్వాసము**

ఆత్మ విశ్వాసము ఉన్నప్పుడు ధైర్యం కలుగుతుంది. ధ్యేయాన్ని చేరాలి అనే దృఢసంకల్పము ఉన్నప్పుడు

నేటి పిలుపు ఏమిటి? కేంద్రం నుండి వచ్చే శక్తి తప్ప మరేమీ లేదు. అది మనల్ని కాల్చివేయాలి లేదా మనల్ని ఆలింగనం చేసుకోవాలి. మన పరివర్తన నిజంగా కావాలంటే అది మన ఆలోచనగా ఉండాలి, దాని కోసం మన స్వంత ధైర్యాన్ని పరీక్షించడానికి రంగంలో ఒక యోధునిలా ముందుకు రావాలి.

జీవితంలోని అసలైన అమృతాన్ని రుచి చూడాలంటే, అదృష్టపు ఒడిదుడుకులను పట్టించుకోకుండా, అఖండ ధైర్యంతో రంగంలోకి దిగండి. అది మన జీవితానికి కావలసినది, దానము కాదు.

దృఢ సంకల్పం మరియు నిస్సంకోచమైన ధైర్యం మనిషి పాత్ర యొక్క ముఖ్యమైన లక్షణాలు. అంతిమ విజయానికి కావాల్సింది అదే. కానీ ఈ విషయంలో నా సలహా సాధారణంగా వినబడదు. ప్రజలు నిష్ణాతులై. సాధారణంగా ఎక్కువగా విలువైన సాహిత్య జ్ఞానానికి, నా అసమర్థత దీనికి కారణం కావచ్చు.

## **COVERINGS పొరలు**

మన సిద్ధాంతం ప్రకారం మనిషి మొదట జన్మించినప్పుడు, అతడు పరిపూర్ణుడు. అందువలన కేవలం మానవులే యీ ముడుల్ని తయారుచేసుకున్నారన్నది సుస్పష్ట విషయం. ఇవే మన దృష్టిని మూలం వైపుకు మరల్చడానికి అవరోధాలు. మనిషి కార్యకలాపాలే అతనిలో ఒక ప్రపంచాన్ని సృష్టించాయి. సృష్టికర్త మనల్ని పరిశుద్ధంగాను, స్ఫటికం వలె నిర్మలంగాను తయారు చేయడమే దీనికి కారణం. సృష్టికర్తయొక్క గొప్పతనానికి నిదర్శనం అదే. మనపై చేరిన యీ మాలిన్యం, చెత్తాచెదారాలకు బాధ్యత కేవలం మనపైనే వుంది. మనమే సంస్కారాలను తయారు చేసుకున్నాము. అవి పొరలు పొరలుగా తయారై పట్టుకాయలోని పట్టుపురుగువలె మనల్ని కప్పివేయడంలో విజయాన్ని సాధించాయి. సత్త్వమనే మహా సముద్రంనుండి మనం ఉద్భవించాము. అందువలనే మనం ఆపాదమస్తకం సత్ తత్వంగానే వున్నాం. మన ప్రథమ స్థితి ఆవిధంగా వుండడం వలన, మన దృష్టి ఆ సత్ తత్వాన్ని నిరాటంకంగా చూడగలిగింది. దానికి "సత్ తత్వాన్ని" గురించిన జ్ఞానం వుంది. ఆజ్ఞాన స్వరూపమే వేదాలు.

## **CRAVING తృష్ణ (ఆకాంక్ష)**

సాక్షాత్కారానికి తృష్ణను పెంపొందించుకోవాలి.

నిజమైన ఆకాంక్ష గలవానికి పరతత్వప్రాప్తి కష్టమేమి కాదనే విషయాన్ని చివరగా మరొకసారి మీకు నొక్కి చెప్పదలచుకున్నాను. గాఢ ఆకాంక్ష ఉంటే అతి తక్కువ కాలంలో పరతత్వప్రాప్తికి దారితీసే మార్గంలోనికి వ్యక్తి వచ్చిచేరుతాడు. వ్యక్తిలోని తీవ్ర ఆకాంక్ష అతనిలో నిరంతర నిర్విరామతను కలిగించి అతడు తన ధ్యేయాన్ని పొందడానికే కృషి చేసేట్లు చేస్తుంది. మనలో చాలమంది నిత్య ప్రార్థన పూజలు మన యింద్రియాలను సంతృప్తిపరచడానికే చేస్తాము. ఇందులో మానసి కానందము ఇంద్రియానందము ఉన్నాయి. ఇట్టి వారు ఇటువంటి ఎన్నో ఆనందాలలో చిక్కుకొని ఉన్నారు. అది వారిని శాశ్వత సత్యప్రాప్తికి దారి తీసే జీవితములోకి తొంగిచూసే అవకాశము లేకుండ వారిస్తున్నది.

అన్ని పరిస్థితుల్లోను తీవ్ర తపన ముఖ్యావసరం. దానికి తప్పక వుండవలసిన అంశం ధ్యానం. దానిలో గాఢంగా స్థిరపడిన వ్యక్తికి అతడి సమస్య తుదకు పరిష్కారం అవుతుంది. తపన తీవ్రతను పెంచుకోడానికి అత్యంత సులభ మార్గం ఏమిటన నిజంగా అది మనస్సులో లేకపోయినప్పటికి దాన్ని కృత్రిమంగానైన అవలంబించడం. కాలక్రమంలో, నిరంతర సాధన వలన ఆ కృత్రిమ భావం నిజమైనది గాను, అసలైనది గాను అవుతుంది.

## CRAWL తీవ్రమైన నిర్విరామత

ప్రియురాలు ప్రేమికుడిని తన యిష్టం వచ్చినట్లుగ కదిలేటట్లు చేయగలదు. కదలడం కూడ ప్రియురాలే ప్రేమికుడికి నేర్పుతుంది. కదలికకు ప్రేరణను కూడ ప్రేమికుడు ప్రియురాలినుండే గ్రహిస్తాడు. అందుచే, నేను దేనిలో బయలుదేరానో ఆ ఉద్యమం కనుక సరైనదే అయితే నీయొక్క ప్రశంసను అందుకుంటుంది. అదే కనుక సరైనది కాకపోతే నీకు నీవే ద్రోహం చేసుకున్నట్లు అవుతుంది. ఇప్పుడు దీనిని నీవు విశాల దృష్టితో ఆలోచిస్తే, ఆయననుండే యీ కదలికను మనం స్వీకరించినామని నీకు అర్థం అవుతుంది. ఆయన స్మరణ భక్తుడిలో తీవ్రమైన నిర్విరామతను రేపుతుంది

## CREATIONసృష్టి

సృష్టిని గురించిన నిజస్థితినిగూడ నేను తెలియజేయవచ్చును. సృష్టి రూపుదాల్చక పూర్వము కేంద్రము చుట్టును అంతర్గత చైతన్యము కలదు. దానిలోను మరియు దాని పరిసరములోనూ ఆది సంకల్పము (క్షోభ) కల్గినది.

దీనిని నీకర్థమైనట్లు చైతన్యమనియో, కంపనమనియో, శక్తియనియో మరేమనియో పిలువుము. అది సృష్టికి, దానికవసరమైన ప్రతిదానికి ప్రధాన కారణము. సృష్టి సమయము రాగానే అంతర్గత చైతన్యమందు అణగియున్న లేక నిద్రించుచున్న భావము పరిపక్వమై, సర్వచైతన్యము మధింపబడి ఒకానొక శక్తి ఉద్భవించి ముందుకు దూసికొనివచ్చెను. ఆ కుదుపులు నేను పైన చెప్పిన కణములుగా (గ్రుడ్లవంటివిగా) రూపొంది శక్తిని సమీకరించుకొన్నవి

సృష్టికాలమునకు పూర్వము కేవలము మూలకారణమే యుండినది. సకల వస్తువులను తమ వ్యక్తిగత అస్థిత్వమును కోల్పోయి మనకు నేడు కానవచ్చు సృష్టి సర్వము ఆ మూల కారణములో నే లీనమై బహు సూక్ష్మరూపమున ఉండెడిది. మహావృక్షపు చిన్న బీజమునందు వలె అత్యంత సూక్ష్మ రూపమున కేంద్రము సర్వసృష్టిని అంతర్లీనము కావించుకొని యుండెను. ఇట్లు, అత్యంత సూక్ష్మరూపమున యుండిన మూలకారణమే మనమీనాడు చూస్తున్న సృష్టి. కేంద్రము అచలస్థితిలో నున్న చలనములు, అతి సూక్ష్మరూపముననుండు సర్వసృష్టి ఇవి యన్నియునొకటిగా సమీకృతమై సమయమాసన్న మైనంతట యన్నియునొకటిగా సృష్టికి కారణభూతములైనవి సృష్టి కాలమున ప్రతి యొక్కటియును రూపము ఏర్పరచుకొనుచున్నది

కచ్చితంగా చెప్పాలంటే సృష్టికి ఆధారమైన పదార్థాన్ని స్థిరపరచి సృష్టిని స్థాపించింది మనమే. క్షోభను కదిలించిన సంకల్పం యొక్క ప్రథమ తాకిడి తప్ప యిందులో భగవంతుని ప్రమేయం కేవలం నామమాత్రమే. భూమి అడుగున వున్న ముడి ఇనుము యంత్ర పరికరాలన్నింటికి ఏవిధంగా మూలం అయిందో అదేవిధంగా సృష్టిలోవున్న అన్ని వస్తువులకు అసలు మూలం సాగర రూపంలో వున్న పదార్థం. సంకల్పం యొక్క తాకిడి, తీవ్రమైన చలనవేగంతో నిండి ఉంది. అది అక్కడ యింకా వుంది; సృష్టి అంతమువరకు కొనసాగుతుంది కూడ. ఈ విషయంలో సృష్టి యొక్క ఆది, అంతం కూడ ఒకే చలన వేగానికి వున్న రెండు కొనలవంటివి. అసలు శక్తి మధ్య భాగంలో వుంది. అదే విశ్వ నిర్మాణాన్ని అంతటిని ఉనికిలోకి తీసుకురావడానికి ముఖ్య పరికరం అయింది. దానికి అపారమైన శక్తి వుంది. అది విద్యుద్ఘాతాల వంటి వాటిని యిస్తుంది. ఈ మధ్య భాగం కేంద్రంగా పనిచేస్తుంది. కొంచెం క్రిందుగా ప్రధాన క్రియాశీలక శక్తి వుంది. అదే సృష్టికి కారణంగా పనిచేస్తుంది. అక్కడ యింకొక బిందువుకూడ వుంది. అక్కడ చైతన్యదాయక శక్తివంటిది ఏదో వుంది. అది సరియైన సమత్వస్థితిలో వుంది. పరిశీలించడం వలన అది కొన్ని మిల్లీమీటర్ల దూరం మాత్రమేనని అంటున్నాను. కానీ శరీర పరిమితుల్ని అధిగమించిన తరువాత దానిని

సమీపంనుండి చూసినట్లయితే, అప్పుడు ఆ దూరం అనంతంగా కనబడుతుంది.

"సృష్టి సమయానికి ముందే అణువులు ఉన్నాయి" ... ఇక్కడ "అణువు" అనే పదం సామాన్యంగా వాడుకలో ఉన్న భౌతిక పదార్థపు అణువులనే భావంలో ప్రయోగించలేదు. ఎందుకంటే పదార్థం దాని సహజరూపంలో తరువాత సృష్టించబడింది. ఆ సృష్టి సమయంలో అది లేదు. అప్పుడు అక్కడ ఉన్నదానిని శక్తి అని అనడం మరింత సముచితం. ఇక్కడ ప్రయోగించిన పదం ఆ శక్తి అణువులకు సంబంధించినట్టిది. అది ఆ తరువాత ప్రథమ క్షోభయొక్క చర్య ఫలితంగా పదార్థంగా పరిణమించింది.

సృష్టి కార్యానికి ముందు పరిపూర్ణ ప్రశాంతత వ్యాపించి ఉంది. శక్తి కూడ దాని మూలంలో ఘనీభవించి ఉంది. కాని మార్పుకు సమయం వచ్చింది. చలనం జాగృతమైన వస్తువులను క్రియాత్మకం కావించింది. దాని ఫలితంగా ప్రకృతి యిచ్ఛానుసారంగ రూపాలు, ఆకృతులు ఏర్పడ్డాయి. దీనంతటికి మూలంలో ఏదో ఉంది, దానిని మనం క్రియాత్మక శక్తి అని అనవచ్చు. కాని దానికి కూడ ఒక ఆధారం ఉండి తీరాలి. అదేలేక పోతే అది పని చేయలేదు. అదే పరతత్వము. ఆ విధంగ సృష్టి చలన ఫలితమని, చలనము మూలము యొక్క ఫలితమని మనం నిర్ణయానికి వస్తాము.

సృష్టి నిర్మాణ సమయము వచ్చినపుడు దానికి అవసరమైన ఏర్పాట్లు (కార్యములు) మొదలైనవి, ప్రవాహములు వెలుపలికి పారలి సూక్ష్మ కంపనము అధికమై గ్రంథుల రూపము సంతరించుకొనుట మొదలైనది. మథనము మొదలై క్రియ ప్రతిక్రియలు ప్రారంభమై వస్తువులు తమతమ ప్రత్యేక వ్యక్తిగత రూపములు దాల్చునంత వరకు కొనసాగినవి. ఈ విధముగా సృష్టికార్యము పూర్తి స్థాయికి చేరినది. అజడ జడ పదార్థములు ఉత్పన్నమైనవి. కాలక్రమేణా అన్ని వస్తువులు (పదార్థములు)
వెలుగునకు వచ్చినవి. విశ్వము ఏర్పడినది.

ఉష్ణము ఏర్పడి, దాని ద్వారా సృష్టికార్య నిర్వహణకు ధనశక్తి ఋణశక్తి పక్కనే తిరుగుతోంది. సృష్టి క్రమంకు దాదాపు నూటయిరవైవేల సంవత్సరాలు పట్టిందని నాకు అధిచేతనాస్థితి (Super Consciousness) లో వెల్లడైంది. ఆవిధంగా సృష్టి ఆవిర్భవించి, చలన ఫలితంగా కలిగిన ఉష్ణము, ఆకార స్వరూపాలు ఏర్పడడానికి ఆధారమైంది. ఇది మనలో కూడా వుంది. మన నిర్మాణానికంతకు ఆధారంగా వుంది. ఈ ఉష్ణాన్ని ఏదో విధంగా మితత్వ (Moderation) స్థితికి కొనివస్తే అది దాదాపు మూల ప్రవాహానికి సారూప్యం అవుతుంది

నేను ఈ రహస్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో వివరిస్తాను. శక్తి మొదలయ్యే కేంద్రం భగవంతుడు. దాని ప్రయోజనం లేకుంటే శక్తి స్తంభింపజేస్తుంది. కాబట్టి తన ఉనికిని కాపాడుకోవడానికి, అతను శక్తిని పంపాడు, అది సృష్టికి దారితీసింది.

**CULTURE సంస్కృతి**

విద్య మెదడు యొక్క విస్తరణకు మాత్రమే కారణమవుతుంది, అయితే మనస్సు యొక్క విస్తరణకు అత్యంత ముఖ్యమైన అంశం సంస్కృతి, ఇది మన ఆలోచన మరియు చర్యల మార్గాలను క్రమంలో ఉంచుతుంది. హృదయన్ని (హృదయ మనే పుస్తకాన్ని) నిశితంగా అధ్యయనం చేయకుండా కేవలం పుస్తకాలను చదవడం వల్ల ప్రయోజనం ఉండదు

**CURVATUREవక్రత**

ఒక అభ్యాసి తన స్వంత ప్రయత్నాలతో ముందుకు సాగితే, లేదా అతను ఒక నిర్దిష్ట స్థాయిలో మాస్టర్‌ను నిర్లక్ష్యం చేసినట్లయితే, అతను ఒక వక్రతను ఏర్పరుచుకుంటడు అది అతని తదుపరి విధానాన్ని మినహాయించి ఒక ఆటంకం అవుతుంది. ఇది ప్రసార (transmission)పద్ధతి ద్వారా మాత్రమే సరిదిద్దబడుతుంది.

**DARSHANA సాక్షాత్కారము**

ఇప్పుడు మిగిలి ఉన్న సమస్య సాక్షాత్కార స్థితి మాత్రమే. సాధారణంగా ప్రజలు దాన్ని శంఖ, చక్ర, గద, పద్మములను నాలుగు చేతుల్లోనూ ధరించిన విష్ణుమూర్తి భౌతిక రూపాన్ని మానసికంగా దర్శించడమేనని భావిస్తారు. కాని నా అభిప్రాయంలో అటువంటి దర్శనం ఆరాధకుడి స్థూలతర మానసిక స్థితి ఫలితమే. అందుకు కారణం అదే రూపాన్ని తీసుకొని ధ్యానించడం వలన అతడికి సూక్ష్మమైన ఆత్మే ఆ రూపంలో అతడికి కనపడుతుంది. రాజయోగంలో సాధనా ఫలితంగా వృద్ధి చెందే మానసిక స్థితి చాలా భిన్నమైనట్టిది. ఆ స్థితిలో అతడు సర్వత్రా సర్వ విషయాలలోను దివ్య శక్తి ఉనికిని అనుభూతి చెందుతాడు. నిజమైన దర్శన స్థితి (లేక దివ్యదృష్టి) అంటే వాస్తవానికి అదే. ప్రజలు దీనిని విలోకించి, తమకు తామే దాని అనుభూతిని పొందాలి.

ఈ దర్శన స్థితిని పొందడం అంటే పరిపూర్ణత్వము కాదు. అది దైవం వైపుకు వేసిన మొదటి అడుగు మాత్రమే. మనం యింకా ఎంత దూరం వెళ్లవలసి ఉన్నదీ, యింకా ఎన్ని స్థితులను దాటవలసి వున్నది ఖచ్చితంగా నిర్ణయించలేము. మన అంతిమ లక్ష్యం "భూమ" లేక పరతత్వములో లయం కావడం అయినప్పుడు దర్శన స్థితిని ఏవిధంగాను పరమావధిగా తీసికోలేము.

## DEBT ఋణము

నిజం చెప్పాలంటే ప్రతి ఒక్కడు మూడు విధాలైన రుణాలను తీర్చవలసి ఉంటుంది. నీవు కూడా యీ రుణాలను తీరుస్తున్నావు. సోదరా, "ఋషి ఋణము" కు బదులు "గురువర్యుల ఋణము' అనే మాటలను ఉపయోగించడానికి యిష్టపడతాను. నేను ఈ ఋణాన్ని తీర్చాలని అభిలషిస్తున్నాను. నాగురువర్యులు నన్ను తయారు చేసిన విధంగ నేను కూడ ఒక వ్యక్తిని ఆ విధంగా తయారు చేయగలిగినప్పుడు మాత్రమే యిది సాధ్యమవుతుంది. ఋణాన్ని తీర్చడం కూడ నిజానికి నా గురువర్యుల చేతుల్లోనే ఉంది

## DEDICATE అంకితం

ఆధ్యాత్మికాన్వేషణమున గురువును సర్వోత్కృష్ట దైవశక్తిగా భావించుట కడు సహాయకారి. అతనినొక మానవాతీత వ్యక్తిగా భావించి, అతని సహాయమునకై వేచియుండవలెను. సర్వమునూ గురువునకంకితమొనర్చి, ఎడతెరపిలేని నీ జీవన వ్యవహారక్రమముతోసాగిపోవుచున్నచో తుదకు నీకది ఎట్టిమేలు చేకూర్చిపెట్టునో చేయునపుడు ఊహించుము నీవు ఒకపని నీకొరకాపని చేయుచున్నట్లనుకొనకుము. నీ గురువునకై చేయుచున్నట్లు భావించుము; లేక నీ గురువే తనకొరకు చేయుచున్నాడనితలంపుము. నీ భోజన సమయమున నీ గురువు భోజనము చేయుచున్నాడని అనుకొన వలెను. నీవు కార్యాలయమునకు పోతివేని నీ గురువే యిదియంతము చేయుచున్నాడని భావింపుము. నీవు కార్యాలయమునుండి తిరిగి వచ్చునపుడు దారిలో ఆకర్షణీయమైన నాట్యప్రదర్శన చూచితివను కొనుము. నీ కనులా నర్తకి ముగ్ధమోహన రూపముచే ఆకర్షితములగును. నీ ఆలోచనలు కొంతసేపు తప్పుదారి పట్టినట్లు ఉండును. అప్పుడు కూడ నీ గురువేగాని, నీవు నాట్య ప్రదర్శన చూచుటలేదని తలంపుము. తక్షణమే నీకు దానిపైగల ఆసక్తి తొలగిపోవును. ఏలయన, నీ గురువు శక్తి ప్రవహించమొదలిడి, నిన్ను ఆ ఆకర్షణనుండి తొలగించును. నీవు కార్యాలయమునుండి తిరిగి వచ్చినపుడు చాల గంటల

తరువాత నీ పిల్లలు నిన్ను చూచి ఆనందముతో త్రుళ్లింతలాడుదురు. నీవు కూడ వారి వినోదములకు సంతోషింతువు. అది సహజమే. తృటికాలము నీ ధ్యాస వారివైపు మొగ్గుటతో నీవు పవిత్రచింతకు కాస్తంత దూరమైనట్లు అనుభూతి చెందుదువు. నీవప్పుడు చేయవలసినదేమనగా నీలోని నీ గురు వారితో ఆనందించుచున్నాడని భావించుట. అట్లయిన, నీవు మరల అదే పవిత్ర చింతతో స్పర్శ కలిగియుందువు. నీవు నీ మిత్రునితో మాట్లాడుచుండినచో నీ గురువేగాని, నీవు మాట్లాడుచున్నదని తలపోయుము. నడచునపుడు నీ గురువే నడచుచున్నాడని భావించుము, ధ్యానకాలమున, నీవు కాదు, నీ గురువే తన రూపముపై ధ్యానించుచున్నాడని భావించినట్లయిన దానివలన అద్భుత ఫలితములుండును. ఇదేవిధముగా అన్ని పనులందును నిన్నునీవు సరిచేసుకొనవచ్చును. భావమును పెంపొందించుకొని, నీ స్థానములో నీ గురువే సమస్తము చేయుచున్నాడను దృష్టి నెలకొల్పుకొన్నచో నీవు సదా ఎడతెగని భగవత్స్మరణ కలిగి యుండుటేగాక నీ కర్మలవలన ఎట్టి సంస్కారముల పుట్టవు. ఇక సంస్కారములును పెంపొందించుకొనుట అన్నది త్వరలో నశించును.

## DEFICIENCY లోపం

తరచు ప్రజలు అత్యున్నత ప్రమాణము దాకా దైవశక్తిని అంతటిని ఒకే మారు తమలోకి ప్రవేశ పెట్టమని నన్ను కోరుతారు. దాపరికం లేకుండా చెప్పాలంటే, నేను కూడ ఆ విధంగా చేయడానికి ఎల్లప్పుడు ఆతృతతో ఉంటాను. కాని అందుకు చాలినంత సమర్థత అభ్యాసిలో అరుదుగా కనబడడం నాకు విచారాన్ని కలిగిస్తోంది. ఆలస్యం లోపం వలనే జరుగుతోంది. అందుకు నేను లోభినని నిందించడం ఏవిధంగాను తగదు.

## DEGENERATION క్షీణత

మనము మొదట జన్మించినపుడు సంపూర్ణులమనియు, సర్వశక్తివంతునితో మనమందరము సన్నిహిత సంబంధము కల్గియున్నామనియు, హిందువుల విశ్వాసమే కాక నిజముకూడనై యున్నది. మనము కాలము గడచినకొలది క్షీణించి, తత్ఫలితముగ నేడు మానవత్వము యొక్క అధమస్థితిలో నున్నాము. మనలోని యీ మార్పునకు కారణమెవరు? మనమే గాని మరెవ్వరును గారు. మనలను అంతర్గతముగ చెడగొట్టుకొన్నదియు మనమే! భగవత్ సామ్రాజ్యమునకు దూరముగ అంధకార కూపములో పడద్రోసికొన్నదియు మనమే! మనలోని

ఈ నాశము కల్గించుకొని మన చెడ్డ నడతలు, చెడ్డ ఊహలతో వలనల్లుకొని అందులో చిక్కించుకొన్నదియు మనమే!

## DEJECTION నిరుత్సాహము

దైవంపై నమ్మకము జనులు అత్యధిక ప్రశాంతతను, సౌకర్యాలను కోరుతారు. వారి కోరికలను " దైవమే దైవమే తీర్చాలని అనుకుంటారు. ఆయన తీర్చనట్లయితే, తమను అన్యాయంగ అలక్ష్యం చేస్తున్నాడని ఆయనను నిందించి, పూర్తిగా నిర్లక్ష్యం చేస్తారు. దాని ఫలితంగా వారు ఎల్లప్పుడు అసంతృప్తికి, నిరుత్సాహానికి గురి అవుతారు. వారికి మానసిక ప్రశాంతత అన్న ప్రశ్నే లేదు. కాని కొన్ని సమయాలలో, అదీ కొందరి విషయంలోనే, ఇదే స్థితి వారి అలోచనలు దైవం వైపుకు మళ్లడానికి వీలుగ ఆధారాన్ని కల్పించింది.

## DELIVER పంపిణీ

మన సంకల్పం విపరీతంగ బలహీనమై పోయింది. దాన్నిమళ్లీ శక్తివంతం చేయడానికి, ఏది దాన్ని సంపూర్ణ శక్తివంతంగ కలిగి ఉందో దానితో మన సంకల్పాన్ని కలపడం మాత్రమే మనం చేయవలసి ఉంది. బలహీనమైపోయిన నిమ్న కేంద్రాలను శక్తివంతములైన ఉన్నత కేంద్రాలతో కలపాలని దానర్థం. ఫలితంగ, మన నిమ్న కేంద్రాలు కూడ బలపడి శక్తివంతం అవుతాయి. వేరు మాటలలో చెప్పాలంటే నిమ్న కేంద్రాలను ఉన్నత కేంద్రాల అధీనానికి అప్పగించడమే మనం చేయాలి. కాని అది కూడ ఉన్నత కేంద్రాలను సంపూర్ణ చైతన్య స్థితికి తీసుకువచ్చిన తర్వాతనే.

మొదటిగా నీవు చేస్తున్నదే సతత స్మరణ. రెండవది, మెదడు అలసిపోయినప్పుడు “దాని” స్మరణ అదే ప్రభావాన్ని కలిగిస్తుంది. విముక్తి పొందడమే మన లక్ష్యం.

## DELUSION భ్రాంతి

బాహ్యమైన శక్తి జ్ఞాన వక్తృత్వ ప్రదర్శనలవలన ఆకర్షణ గ్రుడ్డినమ్మకమును పెంపొందించును. అది పెక్కు సందర్భములలో దారుణ ఫలితములకు దారితీయును. వాటికి ఆధ్యాత్మిక రంగమున గణింపేలేదు.

**DEMANDS** అభ్యాసీల అభ్యర్ధనలు

ప్రజలు తరచు తమ శారీరక రుగ్మతలను నేనే గమనించి వాటి నివారణకై నా సంకల్ప శక్తిని ప్రయోగించాలని ఆశిస్తారు. ఇంతే కాదు, వారి స్నేహితులు, బంధువుల విషయాలను కూడ చేపట్టమని వారు నన్ను ప్రోత్సహిస్తారు. నేను స్వాభావికంగ అతి మర్యాద కలవాడను, ఉపకారం చేసే గుణం కలవాడను కాబట్టి నా కష్టాలను, శ్రమను లెక్క చేయక వానికి పూనుకుంటాను. నా సహచరులలో ఎవరి శారీరక బాధను గురించి అయినా వినడం జరిగినప్పుడు, సహజంగ నేను కనీసం కొంచెము సేపు వారి ఉపశమనానికి దృష్టి పెడతాను. కాని ఎవరైన తన రోగ నివారణకై నన్ను సూటిగా అర్ధించవచ్చినప్పుడు అధికశ్రమ, ప్రయాసలను లెక్కచేయక నా శక్తికొలది అతనికి సహాయం చేయడానికి బద్ధుడనైనట్లు భావిస్తాను. వారికి నాపై అధిక ప్రేమ, భక్తి ఉన్నవని అనుకోవడం చేత వారు నానుండి ఇటువంటి సేవను కోరడానికి బహుశః ప్రేరేపించబడుతారు! ప్రాపంచిక లాభాన్ని కోరుతూ అభ్యర్ధించడానికి వారికి ధైర్యాన్నిచ్చేది యిదే. బహుశః కారణంగానే సామాన్యంగా గురువులు తమ శిష్యులతో మితభాషులుగా ఉండాలని చెబుతారు. వాస్తవానికి ప్రపంచంలో ప్రతి ఒక్కరు కష్టాలను అనుభవించి తీరవలసిందే అవి నాకు కూడ ఉండేవి; ఇప్పుడు కూడ చాలా వున్నాయి. నా సమర్ధ గురువర్యుల జీవితకాలంలో నా కష్టాలను వారికి చెప్పుకుని ఉన్నప్పటికి వాటిని కొంచెమైన నివారించమని నేనెన్నడు కోరలేదు.

ఇది నాలో భక్తి లోపించడంవలన అయ్యుండవచ్చు. నా సహచరులకు గల భక్తితో పోలిస్తే నా భక్తి తక్కువదై ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికి అది యీ నాటికీ కొనసాగుతోంది. ఒకవైపునుండి కాకపోతే మరోవైపు నుండి యీ రకమైన అభ్యర్ధనలు నాకు విడువకుండ వస్తూనే ఉన్నాయి.

**DEPENDENCY** ఆధారపడి వుండడము

నాకు సంబంధించినంతవరకు నేను ఎల్లప్పుడు గురువర్యులపైనే ఆధారపడి ఉన్నాను. నా గురువర్యులు ఎవరైన ఒక వ్యక్తి అధీనంలో వుండమని నన్ను ఆదేశిస్తే నేను అతడి అధీనంలో వుండడానికి సమ్మతిస్తాను. ఈవిధంగా ఆధారపడి వుండడం వలన మాత్రమే నేను అటువంటి సంకల్పశక్తిని పెంపొందించుకున్నాను. ఫలితంగా ఒక సెకనులోనే వేలాది మందిని ఆధ్యాత్మిక శిక్షణ యిచ్చుటకు తయారు చేయగలను. ఇది కేవలం నా గురువర్యులు అనుగ్రహించిన కానుక.

**DEPRIVED పోగొట్టుకున్నా**

ప్రాపంచిక జీవితాన్ని కొనసాగించడానికి అవసరమైన సకల వస్తువులు మనకు లేకుండా పోయినప్పటికి వాటి స్థానే యోగ్యమైనట్టి ఆంతరంగిక జీవితాన్ని మనకు యిచ్చినట్లయితే మనం ఏవిధంగాను నష్టపోమని నా వ్యక్తిగత అభిప్రాయం.

**DESERVING యోగ్యమైనది**

అభావస్థితిని సిద్ధించుకోడానికి అవసరమయ్యే ముఖ్య విషయాలలో ఒకటి హృదయ పూర్వక భక్తి ప్రేమలతో కూడిన తీవ్ర ఆకాంక్ష. అది వేదనా పూరితమైన నిర్విరామమునకు సమానం కావాలి. ప్రేమ భావం హృదయంలో వున్నప్పుడు, నిర్విరామత తనకు తానుగా కలిగి తీరుతుంది. కాలక్రమేణ అది మరి మరి వృద్ధి చెందుతుంది. అందువలన యీ విషయంలో ప్రమాణ వ్యత్యాసాన్ని అంతగా లెక్క చేయనవసరం లేదు. అయినప్పటికి పరుషమైన మందలింపు పదాన్ని ఉపయోగించినప్పుడు కోపగించి ఆగ్రహించే వారిని గురించి ఏమి అనగలం? తమ అహంకార భావాలనుండి విముక్తులు కావడం వారికి యిష్టం వుండదనే వాస్తవాన్ని యిది స్పష్టంగా సూచిస్తుంది. వారిని సరైనమార్గంలో వుంచి, వారికి ఉన్నత స్థితులను ప్రసాదించడం వారి ఎడల నాకు గల బాధ్యతని వారనుకోవడం కూడ సాధ్యమే. అది కొంతవరకు నిజమే కావచ్చు. కాని వారు దానికి అర్హులుగా తయారు కావాలనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. మీ ప్రతిఒక్కరి విషయంలో నేను శ్రద్ధ వహిస్తున్నాను. కాని అది నా ముఖ్య విధుల పరిధిలో వున్నంత వరకే. ప్రతి ఒక్కరు ఆత్మ అభావము కోసం ప్రయత్నించాలని నేను నచ్చ చెబుతాను. కాని వారు దానికి కావలసిన ప్రాథమిక చర్యలను కూడ తమ దృష్టిలోకి తీసికోవడానికి శ్రద్ధ వహించరు. నేనే దీనిని సహించాలి. ఎవరైనా కోపం తెచ్చుకోవచ్చునని భయంతో నేనతి జాగ్రత్తగా మాట్లాడుతున్నాను.

**DESIRELESSNESS** నిష్కామ స్థితి

"విజ్ఞానమే సౌశీల్యం" అని సోక్రటీసు చెప్పడం జరిగింది. సౌశీల్యం నిష్కామ స్థితికి చెందుతుందని ఆయన భావం. ఆయన ఉద్దేశంలో అది విద్యయొక్క సారాంశం. విద్యను సంపాదించడం వలన మనిషి ఆ నిష్కామ స్థితికి వస్తే విద్య యొక్క ప్రయోజనం నెరవేరిందని నా అభిప్రాయం. అది ఒక ఆధ్యాత్మిక స్థితి. దానిని ఏవిధంగా పొందగలం? సతత స్మరణే దానికి

సులభమైన పద్ధతి. "ఎడతెగని ఆలోచనా పరంపరతో" అనే పదాలను సతత స్మరణకు చేరిస్తే అప్పుడా పద్ధతి సంపూర్ణం అవుతుంది.

**DESIRES కోరికలు**

కోరిక నెరవేరడం హృదయానికి ఆనందాన్ని కలిగిస్తుంది, అయితే అది నెరవేరకపోవడం దుఃఖాన్ని, మరియు బాధను తెస్తుంది; మరియు చేసేది మీరే. దానిని ఆస్వాదించే వారు మీరు మాత్రమే.

కోర్కెలే దుఃఖమునకు మూల కారణము. కావున, కోరికల తెగనాడుటే దుఃఖ పరిష్కారమార్గము. కోరికలెంత తగ్గిన దుఃఖములంత తగ్గును. కానీ కోరికలు లేకుండుట మరొక సమస్య. కోరికలు ఒక వలగా అల్లుకొనును. దానిలో మనము చిక్కుబడియుందుము. అందుండి బయటపడుటకు మనమెంత తీవ్రముగా ప్రయత్నింతుమో అంత బిగువుగా వల త్రాళ్ళు మనలను పెనవైచుకొనిపోవును. ఈ చిక్కులనుండి మన దృష్టి మరల్చి నిజమైన వాస్తవతత్వముపై దృష్టి నిలుపుట ఒక్కటే మనము వాటినుండి విడుదల పొందుటకు మార్గము. వాటియెడల నిర్లక్ష్యభావమును అలవరచుకొన్నచో అవి మన దృష్టినుండి త్వరలో మాయమగుట ప్రారంభించును. తత్ఫలితముగా మన దుఃఖములు తగ్గిపోవును. సత్యము మాత్రమే స్థిరముగా మన దృష్టియందు నిలిచియుండును. మిగిలినవన్నియు వాటి ఆకర్షణలను, ప్రాధాన్యమును కోల్పోవును.

సంకల్పము, కోరిక కోరికలు మంచివి సంకల్పం, కోరిక యీ రెండింటిని వివరించడానికి నేను కొన్ని విభజనలు చేయాల్సి వస్తుంది: 1) జంతుస్థాయి 2) మానసిక స్థాయి 3) ఆధ్యాత్మిక స్థాయి ఇవి కోరికల్లో రకాలు వుంటాయి, చెడ్డవి కూడ వుంటాయి. చెడ్డకోరికలు కామం మొదలుగాగల భావోద్రేకాలతో సంబంధం కలిగి వుంటాయి. అతి వ్యామోహం మొదలైనవి కూడ యీ తరగతిలోకే చేరుతాయి. మానసిక స్థాయిలో వున్న కోరికల్లో స్వార్థపరత్వం, స్వీయపురోగతి, స్వశక్తి మొదలైన వాటి రహస్యం దాగి వుంటుంది. ఈ విషయాలను ఆధ్యాత్మిక స్థాయికి కొనిపోయినప్పుడు తన కర్తవ్యం గుర్తుకు వచ్చి, యీ ఉచ్చులోంచి బయట పడడానికి కలత చెందుతాడు. అతడి దృక్పథం ఈశ్వర ప్రాప్తి వైపుకు మళ్ళుతుంది. అదే దృక్పథం వొకప్పుడు జంతుస్థాయిలో సంబంధం కలిగివుంది. కాని దానిలో కర్తవ్యభావం యిమిడి వుంది కావున దాన్ని కోరిక అనడం పొరపాటు.

పరితృప్తమైన వాంఛ మరొక దానికి తావొసగును. క్షణకాలమైనా వాటినుండి మనము విడుదల పొందలేము. వాటిని పొందవలెనను

దృష్టితోడనే మనము పెక్కు వస్తువులను చూతుము. ఈ కోర్కెలు మానసిక శారీర కర్మల తీర్చిదిద్ది సంస్కార నిర్మాణమునకు దారి తీయుచున్నవి. అట్లు ఆత్మను పలు పొరలావరించుచున్నవి. అనుక్షణము క్రొత్త కోరికలును, వాటిని తీర్చు మన యత్నములును ఎడతెగని బంధములు కల్గించును. భోగ ప్రక్రియ ద్వారా అవి నిర్మూలమగు వరకు కారణ శరీరముపై వాటి గురుతులుండును. అనుక్షణము ఏర్పడునట్టి సంస్కారములన్నింటిని భోగముద్వారా సమాప్తము చేయుట ఒకే జీవితకాలమున సాధారణముగా సాధ్యము కాదు.

కోరికలను ఏవిధంగా అధిగమించగలమని నీవు నన్నడిగావు. అందుకు నాకు ఉన్న ఒకే ఒక సమాధానం యిది. "అలంకరించు వాని చేతిలో ఉన్న శవమువలె దైవానికి నిన్ను నీవు అర్పించుకోడానికి ప్రయత్నించు". కాని అందుకు నన్నొక పద్ధతిని సూచించమంటే నీకు ఒక సులభోపాయాన్ని చెబుతాను. అది నీ కోరికలు నీవిగా కాక నావిగా తలుచుకోవాలి. నీకిష్టమైన ప్రశ్నను దేనినైన నన్నడగవచ్చు. నీ హృదయంలో వెలుగు మాత్రమే ఉండడాన్ని చూసి నేను ఆనందించాను. భక్తి సాధ్యమైనంత ఎక్కువగా ఉండడం అవసరం. సతతస్మరణ దాన్ని హృదయంలో సృష్టిస్తుంది.

## DESPERATE RESOLVE తీవ్ర సంకల్పము

హృదయం నిర్ణయాత్మకమైనందువలన, వ్యాకుల మనస్తత్వం వలన, మనస్సు అనేక సందర్భాలలో కల్లోల స్థితికి గురవుతుంది. ఒకసారి ఏర్పడిన అలవాటు సంకల్ప శక్తి వలన బలీయం అవుతే సాధారణంగా దాన్ని అధిగమించడం అత్యంత కష్టమవుతుంది. కొన్ని సమయాల్లో అది మనిషిని క్రమంగ అధఃపతనం యొక్క అత్యంత నిమ్నస్థాయికి దిగజారుస్తుంది. తన చెంతకు చేర్చుకొని తనలో ఇముడ్చుకొనగల ఒక మహాత్ముని శరణాగతి పొందుట ద్వారా దాన్నుండి నువ్వు బయట పడాలని నేను నిన్ను మళ్ళీ అర్థిస్తున్నాను. కొన్ని సందర్భాలలో నిస్సంశయంగ నీవు లోలోపల సుముఖతను చూపుతున్నావు. అయినప్పటికి కావలసింది ఒకటి వుంది. అది దృఢమైన తీవ్ర సంకల్పం. అదేమంత కష్టం కాదు. సరైన పద్ధతిలో చేయడానికి పూనుకుంటే అది బహుశ అత్యంత సులభం. ఇంచుమించు ప్రతి ఒక్కరు అందుకు ఏదోవిధంగ ఆసక్తి చూపుతున్నారు. నా గురించి చెప్పవలసి వస్తే దాన్ని గురించి నేనెన్నడు చింతపడలేదు. బాహ్య దృష్టికి అది నాతప్పే కావచ్చు, కాని అందుకు నావింత స్వభావమే కారణం. నా గురువర్యులే సర్వస్వమని భావించి ఎల్లప్పుడు ఆయన్నే గ్రుడ్డి భక్తితో ఆరాధిస్తూ వుండిపోయాను. నేనెన్నడు తప్పొప్పులను గురించి

యాతనపడలేదు. సమస్తము కేవలం ఆయనను గురించిన ఆలోచనలోనే లీనమై వుండేది. దేవుళ్లు, దేవతల ఆరాధనకు సంబంధించినంత వరకు నాకెప్పుడు వారి అవసరం కలగలేదు. ఇప్పుడూ లేదు. నేను కోరింది ఆయన స్థితినే. నా అంతిమ గమ్యం ఆయన గమ్యము వంటిదే. నేను మరి దేనిని కాంక్షించలేదు. నన్ను ఉనికిలోకి తీసుకొని వచ్చింది దైవమేనని అనడంలో సందేహం లేదు. ప్రతి వ్యక్తి వలెనే, నాకు అన్నింటిని సక్రమంగ నిర్వహించుటకు శక్తి యుక్తుల్ని ప్రసాదించింది ఆయనే. కాని మనం తప్పుగ ఉపయోగించడం వలన అవే మనకు అవరోధాలై ప్రభువుకు సేవకునికి మధ్య తెరగా నిలిచాయి. గమ్యాన్ని చేరడానికి మనం చేసే అత్యుత్తమ ప్రయత్నాలన్నీ ఆ తెర ఉపరిభాగంపై కేవలం ఒక సన్నని చినుగును చేయడంతోనే ఆగిపోతాయి. అంతకన్న పైకి పోవడం అనేది శాశ్వతంగ అసాధ్యమైన విషయం. ఇప్పుడు యీ సన్నని చినుగును దాటి పైకి తీసుకొని వెళ్ళేవారు ఎవరుంటారు? కనీసం నామట్టుకు నాగురువర్యులు తప్ప మరెవ్వరు లేరు. నేనెవరికి ఋణపడి వుండాలి. దైవానికా లేక నా గురువర్యులకా? నాకు మాత్రం సమాధానం సుస్పష్టమే. అంతటికీ నా గురువర్యులకే ఋణపడి వున్నాను. ఈ ఋణాన్ని తీర్చడం ఎట్లు? నాకున్న ఒకే ఒక మార్గం మీ అందరికి నా శాయశక్తుల సేవ చేయడమే. మీ అందరు సంపూర్ణ విముక్తులు కావాలని నేను మనఃపూర్వకంగా కోరుతున్నాను. కాని గులాబి పుష్పం ఎక్కడైతే వుంటుందో అక్కడే ముల్లు కూడ వుంటుంది. గులాబి పూవులను కోరేవాడు ముళ్లకు ఎన్నడు భయపడడు. కారాగారం ద్వారానే మోక్షానికి మార్గం వుందని గాంధీ మహాత్ముడు ఒకమారు అన్నట్లు చెబుతారు. అందువలన ఆధ్యాత్మిక మార్గం రాళ్లతో నిండివున్న నేలమీదుగాను, ముళ్లపొదల గుండాను వుందని నేను కూడ ఒకసారి నాగురువర్యులకు వ్రాసిన ఉత్తరంలో నా అభిప్రాయాన్ని వ్యక్తం చేసాను. నేనొకమారు ఎంతో తీవ్రమైన బాధ, అశాంతి స్థితిలో వుండడం జరిగింది. ప్రాపంచిక విషయాలలో ఆసక్తి వున్న ఏ వ్యక్తి అయినా సరే నా పరిస్థితుల్లో ఆత్మహత్యే మేలని భావించేవాడని నేనప్పుడు నా గురువర్యులకు వ్రాసాను. కాని నా గురువర్యుల అమిత శక్తి ప్రభావంవలన అదంతా నాకు ఆనందంగానే కనపడింది. నేను పేదరిక జీవితాన్నే ఎంచుకున్నాను. ఉప్పు, రొట్టె తప్ప వేరొకటి ఏదీ లేకుండ వుండడమే నాకు ఎంతో ఆనందంగా వుండేది. ఇంతవరకు ఎవ్వరు కూడ తనలో అటువంటి స్థితిని కలుగజేసే అవకాశాన్ని నాకు యివ్వకపోవడం శోచనీయకరమైన విషయం. ఒకరి విషయంలో మాత్రమే నేను ఒకమారు ఆ స్థితిని బలవంతంగా కలిగించడానికి ప్రయత్నించాను. కాని నేను ఆ ప్రయత్నంలో ఎక్కువ దూరం వెళ్ళకుండానే ఆపివేయమని నాకు పైనుండి ఆదేశం వచ్చింది. నా సహచరులకు ఆ విధమైన శిక్షణను యిచ్చినట్లయితే, వారిలో సాధు స్వభావులు నానుండి మెల్లగ తప్పుకుంటారు, దుడుకు స్వభావం

కలవారు బహిరంగ శతృత్వానికి పాల్పడతారని అనుకుంటాను. నా విషయంలో మాత్రం నేను ఆ సమయంలో నా ఆలోచనల్లోనే ఎంత లీనమై వుండేవాడినంటే, అప్పుడు కుక్కతిన్న భోజనంలో ఎంగిలి మెతుకులను తినడం కూడ నాకు ఆనందంగా వుండేది. ఒక మానవ జాతికి చెందిన తక్కువ కులస్తుడి గురించి కాని, అంటరాని వానిని గురించి కాని వేరే చెప్పనవసరం లేదు. అందుకు నా కెప్పుడూ సావకాశం కలుగకపోవడం అనేది వేరు విషయం. నాకూ, శునకానికీ మధ్య భేదము వుందని నా హృదయానికి ఎప్పుడూ అనిపించలేదు. నేను అంతర్గతంగ బాధలతో నిండివున్నప్పుడు నాకు వున్న స్థితి యిది. ఆ విధంగా యిరవై ఒక్క సంవత్సరాలు నిర్విరామంగా నాకు శిక్షణ యిచ్చినందుకు, నేను నా గురువర్యులకు రుణపడి వున్నాను. ఆ దశ అయిన తర్వాత మాత్రమే నేను ప్రశాంతతను పొందనారంభించాను. ఇప్పుడు నేను అనుభవిస్తున్న శాంతి ఆ కాలంలో నాకున్న బాధ మొత్తం కన్న ఎంతో ఎక్కువ. పైగా ఆ సమయంలో నన్ను నా తండ్రి జాగ్రత్తగా గమనిస్తూ తన సంరక్షణలో వుంచారు. దైవం ఎడల నాకున్న ఆసక్తిని పసికట్టి, ఏదో రోజున నేను గృహాన్ని, ప్రపంచాన్ని పరిత్యజించి అరణ్యవాసం చేస్తానేమోనని ఆయన భయపడేవారు. ఆ కారణంగా, నాపై గట్టి నిఘా విధించారు. నా గురువర్యుల వద్దకు వెళ్లడానికి కూడ నన్ను అనుమతించే వారు కాదు. నా జీవితమంతటిలో కేవలం సుమారు పదిమారులో ఏమో నేను శారీరకంగ ఆయన వద్దకు వెళ్లగలిగాను. అయినప్పటికి నేను దానికి ఎక్కువగా బాధపడలేదు. దానికి కారణం యిటువంటి అనవసర విషయాలపై ఎక్కువగా ఆలోచించి బాధపడడానికి నాకు తీరిక సమయం లేదు. నా గురువర్యుల కృపానుగ్రహంచే నాలో పెంపొందిన భావరాహిత్య స్థితి కారణంగానే యిదంతా జరిగింది. నిజానికి ఇది “మానవ ఆరాధన” (Man - worship) యొక్క అద్భుత పరిణామం.

## <u>DESPONDENCY నిరుత్సాహభావము</u>

నిరుత్సాహభావమునకు త్రోవదీయు ఆలోచన ఈ మార్గమునకు పెద్ద ఆటంకము. ఆధ్యాత్మిక రంగములో నిరుత్సాహమునకు కారణము, సామాన్యముగా విజయము సాధించుట చాలకష్టము, క్లిష్టమునని ప్రజలు తలంచుటయే యనిపించుచున్నది. మనము పొందవలసిన విషయము చాలసులభమై మన అందుబాటులో నున్నది. ఆ సులభవిషమును పొందుటకు మనము ఉపయోగించెడు కఠిన పద్ధతులే దానిని నిజముగా కష్టము, క్లిష్టము చేసినది. ఈ క్రింది ఉదాహరణము ఈ సమస్యను స్పష్టపరచును. ఒక సూది నేలమీదపడి యున్నదనుకొనుడు. దానిని పైకెత్తవలెనను కొనుడు. మీ వ్రేళ్ళ సహాయమున దానిని తీయుట చాల

సులభము. అయినప్పటికినీ ఒక క్రేన్ (బరువు వస్తువులను ఎత్తు యంత్రముకు ఉపయోగించు మహాయంత్రము) గాని అంతకంటే పెద్ద యంత్రమును గాని ఆ సూదిని తీయుటకు ఉపయోగించినచో అది చాల కష్టమై మీ ప్రయత్నములో మీరు విఫలులగుటయు సంభవించును. సరిగానట్లే చాల సులభమైన భగవంతుని పొందుటలో మీరు క్లిష్టాతి క్లిష్టములైన పద్ధతుల ననుసరింపదలచినచో, విఫలులగుట సంభవించును. ఆధ్యాత్మిక రంగములో ప్రజలు సూదిని మహా యంత్రముతో నెత్తుటకు ప్రయత్నించుచున్నారు. అది కేవలము అపోహ. తుడిచివేసుకొన్నచో నిరుత్సాహము పూర్తిగా తొలగిపోవును.

మనము ధైర్య హృదయంతో ఎదురుదాడిని ఎదుర్కోవాలి మరియు ఆధ్యాత్మిక జీవితానికి అత్యంత ఘోరమైన లోపమైన మరియు ప్రాణాంతకమైన విషం అయిన నిరుత్సాహానికి ఎప్పుడూ దారి తీయకూడదు.

## DESTINATION గమ్యస్థానము

ఎంతకాలము మనము పరిమితులకు కట్టుబడి ఉందుమో అంతవరకు మత సంబంధమగు దేవుడే మన దృష్టి యందుండును. అంతవరకు మనము సాకార నిరాకార భావములలోని ఒక దానిలో చిక్కువడి యుందుము. రెండింటికిని అతీతమయినప్పుడే ఉన్నత ఆధ్యాత్మిక స్థితులను పొందుట సాధ్యమగును. వాస్తవముగా మతము ఎక్కడ అంతమగునో అక్కడే ఆధ్యాత్మికత మొదలగును. ముక్తి మార్గమునందు మతము ప్రారంభదశ మాత్రమే. ఆ మార్గముయందు అడుగు పెట్టిన వాడు మతపరిమితులకు అతీతుడైనట్లే. మతము యొక్క అంతిమమే ఆధ్యాత్మికత; ఆధ్యాత్మికత యొక్క అంతిమమే సత్ తత్వము; సత్ తత్వము యొక్క అంతిమమే వాస్తవ అనంతానందము. అదియును గతించిన మీదటనే గమ్యస్థానము చేరుదుము. మాటలకలవికాని మహోన్నత స్థితి అదియే

ఎక్కడ గాలి కాని, వెలుతురు కాని ప్రవేశింప వీలులేదో అక్కడే మన అంతిమ గమ్యము ఉంది. అది ఎటువంటి చలనము, క్రియలేని సంపూర్ణ కాంతి రహిత స్థానము. ప్రజలు కాంతిని గురించి ఎక్కువగా చెబుతారు. నేను చెప్పినట్లు అది పరతత్వము వైపు మన ప్రయాణమార్గంలో వచ్చే ఒక తాత్కాలిక స్థితి మాత్రమే. మనం గమ్యాన్ని చేరినప్పుడు పూర్తిగ అంతమవుతుంది. కాంతి కోసమై ఆక్రోశించడం అనేది వెర్రిభ్రమకు ఏమీ తక్కువ కాదు. అది తన వర్ణమయతనే ప్రదర్శిస్తుంది. దీనికి తోడు

సాధకుడు ఆ భావాన్ని కలిగి ఉన్నప్పుడు తరచుగ ఒకవిధమైన ఆనందాన్ని అనుభూతి అతీతమైనది, బహుశః మానవుడు చేరుకోగలిగిన అంతిమ అవధి చెందుతాడు. కాని ఆనందానుభూతి ఉన్నంతవరకు, అది లక్ష్యం కంటే తక్కువే. అప్పుడది అతి సున్నితమైన స్థితిలో ఉన్నప్పటికి, అదొక మాయా ప్రతిబింబం మాత్రమే. ఏది ఏమైనప్పటికి మిమ్మల్ని అందరినీ ఊహకు అతీతమైనది, బహుశః మానవుడు చేరుకోగలిగిన అంతిమ అవధి అయినటువంటి నిర్జన శూన్య ప్రదేశానికి తీసికొనిపోవడానికి ప్రయత్నిస్తున్నాను.

## <u>DESTRUCTION వినాశము</u>

ఈరోజుల్లో పంటలు బాగా పండడం లేదని ప్రజలు అంటూంటారు. అంటే భగవంతుడు యిప్పుడు ముసలివాడయినాడని అందువలన ఆయనకు కొన్ని విషయాలు గుర్తుండవని దాని అర్థం. కాని ఆయన యిచ్చిన శక్తితోనే తాము ఆయన పనిలో ఎంత గందర గోళాన్ని సృష్టించారో వారర్థం చేసికోరు. పనులు కూడ అందుకు తగినట్లే జరుగుతున్నాయి. మనం చేసే పనులు ప్రకృతికి విరుద్ధంగా వుండి, వాతావరణాన్ని అస్తవ్యస్తం చేసాయి. దానివలన మన కుత్తుకలు తెగిపోతున్నాయి. ఇప్పుడు వీటిని క్షాళనం చేయాల్సివుంది. అది కొంతవరకు జరుగుతోంది. ఇకముందు కూడకొనసాగుతుంది. అదంతా మీ అందరివలన మాత్రమే జరగాలి. ప్రతి మహాత్ముడు తనకు తెలియకుండానే ఎంతోకొంత చేస్తాడు. నాకు ధైర్యం వుంది; గురువర్యుల అనుగ్రహంవలన నాకు దీనికిక కొరత లేదు. ఆవిధంగా చేయడానికి నాకొక్క క్షణం కూడ ఎక్కువ అవసరం లేదు. మీరందరు కూడ మీలో ధైర్యాన్ని పెంపొందించుకోవాలనే యీ విషయాలన్నిటిని వ్రాసాను. కాని నేను ఇది చేయను. ఎందువలనంటే తమ శక్తి యుక్తులను దుర్వినియోగపరచి యీ అస్తవ్యస్త పరిస్థితి అంతటిని సృష్టించిన వారు తమ అకృత్యాల' ఫలితాన్ని అనుభవించాలి. ప్రకృతి కూడ దాన్నే కోరుతోంది. వినాశం రావడం తప్పదు. అది ప్రారంభమయ్యింది కూడ. దానికి కారణాలు యివే.

ప్రపంచమున గల అవాంఛ నీయాంశముల వినాశమును సూచించు గురుతులప్పుడే మొదలయినట్లు కానవచ్చుచున్నవి. ఇట్టి దృష్టాంతములు ప్రపంచ చరిత్రలో నింతకు మునుపెన్నియో మార్లు కానవచ్చియున్నవి. రాముడు రావణునితో చేసిన యుద్ధము, నోహ్ వరదలు (Noah's flood), మహాభారత యుద్ధము ఇవి, పెక్కు నిదర్శనములలో కొన్ని. ఇట్టి వినాశము జరుగుటకు మార్గములు బహుళములు. అది యుద్ధము ద్వారా జరుగవచ్చును లేదా అంతః కలహముల ద్వారా కావచ్చును. అగ్ని పర్వత

స్ఫోటనము మొదలగు దైవిక విపత్తుల వలన కావచ్చును. లేదా యిట్టిదే యింకేదైన జరుగవచ్చును. అంతిమ దశకు కాలము పక్వము చెందియున్నది. ప్రపంచము అంతిమ దశను చేరుటకు వేగాతి వేగముగా పయనించుచున్నది. ఈ శతాబ్దాంతము లోననే ఈ కార్యము పరిపూర్ణ స్థాయికి రావచ్చును. కాని క్రింద పేర్కొనిన కొన్ని సంఘటనలు సంభవించుటకు చాల కాలము పట్టవచ్చును

**<u>DESTRUCTIVE EYE విధ్వంసకాక్షి</u>**

ఇప్పుడు మనము ముఖ్యవిషయమును గురించి చెప్పుట పూర్తి చేసితిమి గాన మానవ శరీరములో కేంద్రమునకు అధోభాగమునగల మరియొక స్థానమును తీసికొందము. అది కేంద్రము యొక్క అపక్వరూపము. అది ప్రతిక్రియా స్వభావము కలది. దానిని నేను విధ్వంసకాక్షి (Destructive Eye) అని పిలుతును. దానిని తెరచినచో సర్వ ప్రపంచము క్షీణించుటయో, సర్వనాశనము అగుటయో తటస్థించును. మన ముఖ్య విషయమునకు అది సంబంధించి యుండకపోవుటచే దానినిచ్చట చెప్పుటలేదు. దానిని చెప్పుటకు నాకు అనుజ్ఞయు లేదు. ఈ సందర్భములో సంక్షిప్తముగానైనా, సర్వమునూ వివరించితిని. విషయ పరిపూర్ణతకు యీ విషయమును కూడ కొంత వివరించెదను.

ఈ విధ్వంసకాక్షి శ్రీకృష్ణ భగవానునిచే మహాభారత యుద్ధ సమయములో నాశనము కావలసినంతమేరకు 18 దినములు తెరచియుంచబడెను. అది మరియొక తడవ తెరువబడును. శ్రీకృష్ణభగవానుడు మార్పు చేయుటకు వచ్చెను. ప్రపంచ పరిస్థితులవలన వాతావరణము విషపూరిత మగుట చూచినాడు. తుదకు మహాభారత పద్ధతిని యోచించినాడు. ఆఖరి సన్నివేశము వచ్చుటకు ముందు 24 సంవత్సరములనుండి ఆ విషపూరిత వాతావరణమును తన చిచ్ఛక్తిచే భంజించుచూ వచ్చినారు. మహాభారత యుద్ధసమయము రాగానే యుద్ధవీరులు రణరంగమున నిలబడగానే ఆ ప్రదేశమున విధ్వంసకాక్షిని తెరచియుంచినాడు. ఆనాడున్నంత విపరీతముగా లేకపోయినను ప్రపంచములో అట్టి చిహ్నములు మరల కన్పించుచున్నవి.అంధకారము వ్యాపించుచున్నది. వాతావరణములో విషపూరిత పరిస్థితులు ఏర్పడుచున్నవి. ప్రపంచము మార్పు గోరుచున్నది. ప్రకృతిమాతచే నట్టిపని ఒకానొక వ్యక్తికీయబడినది.

దానిని (మూడవ నేత్రం) తెరచినంతనే ఒక్క క్షణంలో ప్రపంచమంతటిని భస్మం చేయగలదని అంటారు. దానికి పైన చెప్పిన

గ్రంథులతో ఎటువంటి సంబంధము లేదు. ఈ విధ్వంసక శక్తి గల నేత్రం శివునికి చెందినదని సామాన్య అభిప్రాయం. వాస్తవానికి అది తల వెనుక వున్న ఉబ్బెత్తు భాగంలో (Occipital Prominence) ఉంటుంది.

## DETERMINATE ABSOLUTE అపర బ్రహ్మం అని

సగుణ బ్రాహ్మ (నిర్ధారిత సంపూర్ణమైనది) అపర బ్రహ్మం అని కూడా అంటారు.

## DETERMINATION నిర్ణయం

అనంత సాగరమునందు మనము ఈదులాడుట ఇప్పుడు ప్రారంభమగును. మనము ఈదులాడుచున్న సాగరమునందలి అలల ప్రభావము మనకు సత్య జీవనమును ప్రసాదించును. మన వజ్ర సంకల్పమే మన గమ్యమును చేరుటకు సహాయపడెనని ఇపుడు నిశ్చయమగును. చరమ స్థితిలో మనము దృఢముగా నిలచియుండుటయే దీని ఫలితము. సరియగు గమ్య నిర్ణయం, దృఢసంకల్పము వలన ఈ క్లిష్టసమస్య ఎంత సులభముగ పరిష్కరింపబడెనో గ్రహించుట మనకు కష్టముగాదు. గమ్యమును చేరవలెననెడి మన సత్సంకల్పశక్తియే మన ప్రయత్నములను ఉత్సాహపూరితములుగా జేసెను. మన ఆదర్శము గంభీరమును, ఉదాత్తమును అగుటచే దానియందభిరుచి అభివృద్ధియై చివరికది ఆకాంక్షగా పరిణమించెను. అపుడు మనము దానిని చేరుటకొరకు ఆతురత పడుచుంటిమి. ఇట్టిస్థితి అలవడినచో మానసిక ప్రవృత్తులు శక్తివంతములై దైవీమార్గము వైపునకే మొగ్గును. సృష్టి సమయమున నిద్రాణమైయున్న శక్తి అదృశ్య చలన (క్షోభ) రూపమున ఎట్లు బలవంతముగ మార్గము నేర్పరచుకొనెనో అట్లే మన గమ్యమును చేరుటకు మనలో రేకెత్తిన ప్రగాఢ వాంఛ తీవ్రమగు అశాంతి, తీవ్రమైన ఆకాంక్షగా పరిణమించి మనలో నెలకొన్నచో అదియే మ వైపునకు మన మార్గమును బలవంతముగ తెరచునని నిశ్చయింపవచ్చును.

## DEVOTEE భక్తుడు

వాస్తవ ప్రేమ, భక్తి భావములకు అత్యంత దూరము.

ఏ మేలు కోరియో, ప్రాపంచిక లాభము కోరియో కాక కేవలము ప్రేమ కొరకే ఆతనిని ప్రేమించువాడే నిజమైన భక్తుడు.అతడు ఎల్లప్పుడు భగవంతుని యిచ్ఛకు సంపూర్ణ విధేయుడై యుండును. మంచిగాని,

చెడుగాని, సంతోషకరము గాని, అసౌఖ్యము గాని తనకేది వచ్చిన దానితో సంపూర్ణముగా సంతృప్తుడై యుండును. సంతోషముగాని, విచారముగాని అతనికి అర్థరహితమే.ప్రతి ఒకటియు అతనికి తన ప్రేమమూర్తి యొక్క వరము. అట్టి సంపూర్ణసమర్పణ, నిస్సందేహ వైఖరియే మహోన్నత భక్తి స్వరూపము

టెలిగ్రఫీ యందలి సూత్రము అందరకునూ తెలియును. ఒక చివర విద్యుచ్ఛక్తితో సంబంధముగల్గియున్నచో అచటి వార్త వెంటనే రెండవ చివరకు చేరును. తన స్వశక్తియను విద్యుత్ప్రవాహముతో స్వవిషయమును ప్రభువునకు నివేదించుకొను భక్తుని స్థితియు నిట్టిదే. భక్తి ఫలితముగా వారిరువురి మధ్య ఏర్పడిన సంబంధము ద్వారా ప్రభువునందున్నది సేవకునిలోనికి ప్రవహించనారంభించును. క్రమక్రమముగా ప్రభువు యొక్క సర్వస్వమును సేవకునిలో ప్రవహించును. మొదట భక్తుడు (సేవకుడు) ప్రభువుతో తన ఉనికిని తెలియజేసుకొనును. కాని క్రమేపీ భక్తియొక్క ప్రభావముచే ప్రభువే చేరువకానారంభించును. అలా కొనసాగి వృద్ధి అవుతూ సందేశములు పంపవలెనను ఆలోచన కూడా ఆయనలో మెదలనారంభించును. ఎప్పుడైతే సందేశములు మొదలగునో సాన్నిహిత్యానికి దారితీయును. దివ్య సందేశములు మరియు ప్రకృతి ఆదేశములు అతనికి అందడం ప్రారంభించును. దీక్షయొక్క ప్రాథమిక దశ ఆరంభమగును. ఇక ముందు.... అంతా అద్భుతమే! అవాక్కయిపోతాము. భక్తి మనలను బంధించినదని ప్రజలందురు. కాని ఇచట వివర్త సిద్ధాంతము మరల వచ్చును. ఎవరైనను ఈ తత్వమును గ్రహించిన వారు పూర్ణత్వమును పొందినవారగుదురు. మానవుని ఊహాశక్తి యింతవరకూ పోలేదు. అందుచే ఇప్పటికిని ఈ రహస్యము దుర్భేద్యమైనది.

## **<u>DIGEST</u> <u>జీర్ణించు</u>**

ప్రగతి పథంలో అభ్యాసిని పైకి తోయడంలో తగని తొందర కూడదు. ఈ విషయంలో నా గురువర్యులు కూడ ముందు జాగ్రత్తను తీసుకొనే వారు. బహుశః నా విషయంలో ఆయన ఎన్నడు ఆ విధంగా చేసి ఉండరు. అయినప్పటికి ఆయన యీ భౌతిక ప్రపంచం నుండి వెళ్లిపోయిన ప్రత్యేక సందర్భంలో తన శిష్యులకు ఎంతో ధారపోసారు. ఇంత సుదీర్ఘకాలం వరకు కూడ వారు దానిని జీర్ణించుకోలేక పోయారు. ఆయన కృపానుగ్రహం వలన నా అంతర దృష్టి తెరువబడినప్పుడు నేను దీనిని కనుగొన్నాను. ఫలితంగ యితరులెవ్వరికి కూడ దానిని జీర్ణించుకునే సామర్థ్యము లేకపోవడం వలన అదంతా కూడా నాలోనే మిళితం అయింది.

## DIPLOMACY దౌత్యం

ఆధ్యాత్మికతను ఆధారంగా లేకుండా భూమిపైన ఏ దేశము మనజాలదని త్వరలోనే ప్రపంచం గ్రహిస్తుంది. రాజకీయ చతురత, కపటోపాయాల యుగం యిప్పుడు అతి వేగంగా గడిచి పోతోంది. ఈ శతాబ్దాంతంలోగా గుర్తింపదగిన మార్పులు తప్పక రానున్నాయి. ఏది జరుగవలసిందని విధి నిర్ణయించిందో దానిని ఆనందంగా ఆహ్వానించుటకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలి. అందరు ఆధ్యాత్మిక మార్గానికి రావలసివుంది. దానివలన మాత్రమే వారికి శ్రేయస్సు నిశ్చయంగా కలుగుతుంది. నాకీ విషయంలో సేవ చేయడానికి ప్రజలు అవకాశం కలిగించడంలేదు. అయినప్పటికి వారికి కూడా తెలియకుండానే నేను వారికి ఎల్లప్పుడూ కొంతవరకు సేవ చేస్తూనే ఉన్నాను.

## DISCIPLES శిష్యులు

మహర్షులు శిష్యులను 'మన్మతులు', 'గురుమతులు' అని రెండు ముఖ్యవర్గములుగా విభజించిరి. తొలివర్గమునకు చెందినవారు ప్రాపంచిక దుఃఖములనుండి విడుదల, సంపదలవంటి ఏదో ఒక ప్రాపంచిక లాభము దృష్టిలో ఉంచుకొని గురువు వద్దకు వచ్చువారు. వారికోరికలు నెరవేరు ఆశ ఉన్నంతవరకే వారానికి విధేయులై యుందురు. ఈ విషయమున నిరాశ చెందినచో వారిక ఉండరు. అట్టి శిష్యుల విషయమున నమ్రతావిధేయతలన్న ప్రశ్నయే ఉదయించదు. శరణాగతి మాట చెప్పనేల? గురుమతులనబడు శిష్యులు గురువు యొక్క ఆజ్ఞలను అన్ని విషయములందును తలదాల్చి, అన్ని విధముల అతని యిచ్ఛకు విధేయత నమ్రతతో మొదలగును

ఇప్పుడు వివిధ తరగతులకు చెందిన శిష్యులను గురించి చెబుతాను:

1. స్వార్థపరుడు
2. "ఫజ్లి"
3. అప్లి
4. భక్తుడు
5. మురాద్తమ

స్వీయ ప్రయోజనాలను పొందగోరువారు స్వార్థపరులైన శిష్యులు. శ్రీ X అనే వ్యక్తి మహాత్ముడు, దైవభక్తుడని తెలిస్తే వెంటనే మహాత్మునితో సంబంధమేర్పచుకుని, ప్రాపంచిక లాభాన్ని పొందాలనే భావంతో అతడి

వద్దకు పరుగెడతాడు. ప్రాపంచిక విషయాలతోనే సంబంధం గల అటువంటి వ్యక్తులు ఏపని చేయరు. వారు తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేరుటకు సత్సంగంలో పాల్గొంటారు. పొగడ్తలతో కావలసిన విషయాలను నెరవేర్చుకుంటారు. ఆ పని అయిపోయిన తరువాత మెల్లగా జారుకుంటారు. వారి పని నెరవేరక పోయినప్పటికి కూడ, వెనుతిరుగుతారు. ప్రేమానుబంధాలతో వారికి ఏమాత్రం పని లేదు.

"ఫజ్లి" తరగతికి చెందినవారు అప్పుడప్పుడు ధ్యానానికి కూర్చుంటారు. అది కూడ ఆనందపూరిత వాతావరణంలో ఉత్సాహమనస్కులై ఉన్నప్పుడు మాత్రమే. వారికి ఎటువంటి హృదయానుబంధం లేదు. అఫ్లి తరగతికిచెందిన వారిలో ఉన్నతమైన ఆరాధనకు సంబంధించిన సంస్కారాలు ఉంటాయి. వారు ఆరాధనను చేయాలని, దానిని కొనసాగించాలని కోరుకుంటారు. వారిలో కొందరు పురోగమించి, భక్తుని స్థాయికి చేరుకోవచ్చు. కాని కొందరు ప్రపథమం నుండి భక్తుడి స్థితిలోనే ప్రారంభిస్తారు. గురువును ఎంతో గాఢంగా ప్రేమించువాడే భక్తుడు. అతడు సదా తన గురువుతో ఆంతరంగిక సంబంధాన్ని కలిగి ఉంటాడు. ఇటువంటి మనుష్యులు శిష్యుడికి ఉండవలసిన లక్షణాలన్నిటిని కలిగి ఉంటారు. భక్తులలో ఒకరో, యిద్దరో, అరుదుగా "మురాద్" స్థితిని పొందుతారు. గురువు యొక్క ప్రేమకు లక్ష్యవస్తువు అయిన వాడే మురాద్. వేరుమాటలలో చెప్పాలంటే, గురువు దృష్టి సదా అతడిపైనే కేంద్రీకృతమై ఉంటుంది. అతడిని ప్రేమించబడిన వ్యక్తిగా పేర్కొనవచ్చు కూడు. అటువంటి వ్యక్తులు అరుదుగా కనబడుతారు. ఈరోజుల్లో "మురాద్ కనబడడం మిక్కిలి అపురూపం. అదేవిధంగా గురువులు కూడ అరుదు. ఈ రోజుల్లో దేహానికి ఎన్ని రంధ్రాలున్నాయో అంత మంది "మురీద్" లను చూపగలం కాని "మురాద్" లు మాత్రం చాల అరుదు అని పూజ్య లాలాజీగారు ఒక ఉత్తరంలో నాకు వ్రాసారు.

## DISCIPLINE క్రమశిక్షణ

శరణాగతికి క్రమశిక్షణ తొలిమెట్టు. మొదట మానసిక క్రమశిక్షణను అవలంబించడం సాధ్యం కానట్లయితే కనీసం శారీరక క్రమశిక్షణనైనా ప్రారంభంలో పాటించాలి. తరువాత గురువు సామర్థ్యం మనస్సుపై బాగా స్థిరపడి, శిష్యుడు కూడా నిజమైన సత్ తత్వాన్ని అన్వేషించేవాడైనట్లయితే మానసిక విధేయత దానంతట అదే వృద్ధి చెందడం ప్రారంభిస్తుంది. అతడు నిచ్చెన మొదటి మెట్టుపై కాలు పెట్టినప్పుడు, ఆ తరువాతి మెట్టు దానంతటదే అతడి దృష్టిలోకి వస్తుంది. ఆ విధంగా సాధనను చేపట్టినప్పుడు భక్తి ప్రేమలు అవంతటవే వృద్ధి చెందనారంభిస్తాయి. అది

కూడ ముఖ్యంగా గురువు యొక్క యోగ్యతపై సాధకుడికి విశ్వాసం ఏర్పడినప్పుడే.

మనస్సులో ఉంచుకోవలసిన తరువాతి ముఖ్య విషయము నైతిక క్రమశిక్షణ, దీనిని గురించి ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించవలసి ఉంది. తనకు గాని, తన సంస్థకు గాని చెడ్డపేరు తెచ్చే పనిని ఎన్నడు చేయరాదు. అతడి జీవన విధానము, ఇతరులతో వ్యవహరించే తీరు ప్రేమ, కరుణ భావములతో ఉత్తేజితమై నిరాడంబరంగాను, నిగర్వంగాను, మర్యాద పూర్వకంగాను ఉండాలి. ఇది అతడికి గూడ శాంతి, సంతృప్తులకు కారకమవుతుంది. సమస్త ప్రాపంచిక బాధ్యతలను, కర్తవ్యాలను సక్రమంగా నిర్వహిస్తూనే నిరంతర దైవిక చింతనలో లీనమై పవిత్రము, నిరాడంబరము అయిన జీవితాన్ని సాగించాలి.

ఈమధ్య నాకు వచ్చిన అనారోగ్య సందర్భంగా సంభవించిన ఒక సంఘటన మీకు తెలియజేస్తాను. నేను చిత్తభ్రమ స్థితిలో (Delirium) ఉన్నప్పుడు ఒక అభ్యాసికి అమోఘమైన శక్తితో ప్రాణాహుతి ప్రసారం కచ్చితంగా అతని అంతరంగ స్థితిని గమనిస్తూ చేసి, కొన్ని నిముషాల వ్యవధిలోనే అతడు యాభైయెనిమిది బిందువులు అధిగమించేటట్లు చేసినాను. సంస్థలోని ఇతర సోదరీ సోదరులకు కూడ నేను ప్రాణాహుతి ప్రసారము చేస్తూనే ఉండినాను. కొందరు అభ్యాసీలడిగిన ప్రశ్నలకు కూడ సమాధానమిచ్చినాను.

నాకు స్వస్థత చేకూరిన తర్వాత అవి వారికి చాల సంతృప్తికరంగా ఉండినవని వారు నాతో అన్నారు. ఇది పెద్ద కష్టమైన విషయమేమీ కాదు. నీ అంతరంగ చేతనను అది క్రమశిక్షణకు లోబడేటట్లుగా శుద్ధిపరచు, నీకు కావలసింది అక్కడే లభిస్తుంది. అదే విధంగా నిరాటంకంగా సాగిపోతున్న మన సంస్థ కార్యకలాపాలను గమనిస్తే మన విధానముయొక్క విశిష్టత ఎంత సార్ధకమైనదో, అమోఘమైనదో తెలుసుకొనవచ్చును.

## <u>DISCRETION</u> <u>వివేచనాధికారము</u>

వివేచనాధికారము మనకుండుటవలన మంచిగాని, చెడుగాని మన చేతలకు మనమే బాధ్యులము. ఉన్నతదశకు చెందిన శరణాగతియందు అట్టి వివేచనాశక్తి దాదాపు నశించి, అభ్యాసి ప్రతిపనియు గురువు యొక్క యిచ్ఛగా తలచి చేయును. ఇది సరి అవునా? కాదా ? అను ప్రశ్న అతని మనస్సున ఉదయించదు. ఎందుకనగా తన గురువు యిచ్ఛానుసారము,

తాను సరియైనదే చేయుచున్నాడని, సరియైనది తప్ప చేయడని యనుట సంపూర్ణముగా సత్యము.

## <u>DISCRIMINATIVE INTELLIGENCE</u> <u>విచక్షణాత్మక మేధస్సు</u>

కొందరు భయాన్ని, కొందరు ప్రేమను వ్యక్తపరుస్తున్నారు. ప్రేమ, భయాలు రెండూ ఒకే కేంద్రమునుండి వచ్చినవి. మన లౌకికమైన విషయాలలో పడితే అవి భయాన్ని కలుగజేస్తాయి. కానీ దివ్యత్వమువైపు మన దృష్టి మరలినప్పుడు దైవత్వమే గోచరిస్తుంది. ఈ రెండూ అత్యంత అతిశయమైనవి ఎందుకంటే యివి ఒకే కేంద్రానికి చెందినవి. కాని మనం తెలివిగా మంచి దానిని తీసుకొని చెడును వదలివేయాలి. ఇది అంతా మన మంచి కొరకే.

దివ్యత్వమును గురించి యింతవరకు మనము కనీసము ఆలోచించనైనా లేదు. ఎందువలననగా దానికి తగిన వాతావరణము మనము సృష్టించుకొనలేదు. ఇది విచారించదగిన విషయము. మనము చీకటినుండి వెలుగులోనికి పోవుటకు బదులుగా అంధకారములోనికే పోవుచున్నము. పైగా పనిచేసినందున గర్వపడతాము. ఫలితంగా సత్ తత్వము నుండి దూరమవుతాము. దైవత్వంతో సంబంధంలేని వ్యక్తులు సృష్టించిన ప్రస్తుత వాతావరణానికి లోనైన మనం విచక్షణాశక్తిని కోల్పోయినాము. కాబట్టి, ఎవరైనా పై విషయాలు మన దృష్టికి తెచ్చినా మనము వాటిని పట్టించుకోము. మానవాళి ఉన్నత స్థితికి చేరాలనుకుంటే - మానవాళి తప్పక ఉన్నత స్థితికి చేరుతుంది కాల వైపరీత్యాలవల్లగాని లేదా అనుభవం వల్లగాని పరిస్థితులు మార్పు చెందవలసి వుంది, కొంత కాలం పట్టినా అది జరిగి తీరుతుంది

అభ్యాసి స్థూలత్వమును తననుండి తొలగించడానికి బదులు, దానిని మరింత వృద్ధి చేసే పద్ధతుల, సాధనల నుండి దూరంగా ఉండడం ముఖ్యావసరం. సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న తప్పుడు విధానాలకు మనము ఎన్నడు కట్టుబడి ఉండిపోరాదు. అవి ఆశించే ఫలితాలను యిస్తున్నట్లు కనబడదు. వాటికి బదులు సూక్ష్మత్వము వైపు మన పురోగమనానికి దోహదం చేసే వాటిని మాత్రమే మనం అవలంబించాలి.

మంచి చెడుల మధ్య వివక్ష చూపగలగాలి. వివక్ష చూపకపోవడం తక్కువ స్థాయి మనిషి లక్షణం.

అందుకు ఈ విషయంలో సహాయపడే అంశాలను వాటితో పాటు ఆధ్యాత్మిక పథంలో మన పురోభివృద్ధిని అడ్డగించే యితర విషయాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి.

**DISEASE వ్యాధి**

సృష్టి ఏర్పడింది. చైతన్యం ప్రవేశించిన వెంటనే మన పరిస్థితి బలహీనుడైన రోగి కోలుకోవడానికి బలవర్ధక ఔషధాన్ని సేవిస్తే ఏ విధంగా ఉంటుందో ఆ విధంగా ఉంది. దాని ఫలితంగా అతడు మరింత విషయలోలుడైనాడు. ఆ విషయలోలత్వ కారణంగా అతడు మరల బాధ ననుభవిస్తూ మరణ శయ్యపై ఉన్నాడు. అతడికిచ్చిన బలవర్ధక ఔషధంలో తప్పేమిలేదు. కాని లోపమంతా దానిని అనుచితంగా దుర్వినియోగం చేయడంలోనే ఉంది. బాధ ఏ రూపాన్ని దాల్చిందంటే ఔషధం యొక్క అవసరం తీవ్రమైనదిగా గుర్తించడం ప్రారంభించినాడు. రోగమే కనుక లేనట్లయితే మొదట్లో ఉన్న ఆరోగ్యస్థితిని ఎవ్వరు గుర్తించుకోరని నేను మళ్ళీ చెప్పవలసి వస్తుంది. రోగి మాత్రమే ఆరోగ్యపు విలువను గుర్తిస్తాడు. దీని నుండి ముక్తిని పొందినప్పుడు మాత్రమే ఆరోగ్య లక్షణాలు ఏర్పడుతాయి.

నొప్పులు మరియు బాధలు వ్యాధి యొక్క లక్షణాలు మాత్రమే కానీ వ్యాధి మరెక్కడా ఉంటుంది.

**DISINTERESTEDNESS నిరాసక్తత**

సాధనలో అనాసక్తి కలగడం ప్రేమ, భక్తి లేకపోవడం వలనే నన్న నీ అభిప్రాయం సరైనది. కాని వారికి ప్రపంచంలో ప్రేమించడానికి అనేకమైనవి ఉండగా దైవాన్ని ప్రేమించేటట్లు వారిని ఏ విధంగ ప్రోత్సహించగలం అనేదే సమస్య. బహుశః ఏదో ఆకర్షణ ద్వారా వారు రావచ్చు, కాని కొంతకాలం తరువాత మరల దానిని వదిలేస్తారు. వారి హృదయాలను వశపరుచుకొని, యీ మార్గానికే వారు కటుబడి ఉండేటట్లు చేయడానికి యిక్కడ ఎటువంటి ఆకర్షణ, వినోదము, ఆనందము లేదు. ఏమైనప్పటికీ వారి బాధ్యతనంతా నాపైనే వేసుకొని సమస్త బంధములనుండి బంధములనుండి వారికి విముక్తి కలిగించడమే నాకున్న మార్గాంతరం! కాని అది కూడ నాకు మించిన పని అవుతుంది. ఉన్నతంగా పురోగమించిన నా సహాధ్యాయులను కొందరిని నాకు సహాయం చేయమన్నట్లయితే, వారు కూడ నావలెనే మితిమీరిన భారాన్ని

మోయవలసి వస్తుంది. అందువలన ప్రతి ఒక్కరు తనవంతు కర్తవ్యాన్ని గుర్తించి, దానికే చిత్తశుద్ధితో అంటిపెట్టుకొని ఉండడం అవసరం.

**DISORDER రుగ్మత**

పుట్టిన ప్రతి వ్యక్తి క్షోభకు, అలజడికి లోనైవున్నాడు. అతడు పుట్టిన మరుక్షణంనుండే పరస్పర వైరుధ్యాలు ఎదురవ్వడమే దానికి కారణం. అనుచితంగా వాటికే అంటి పెట్టుకున్న వ్యక్తి వాటి బంధాలలో గట్టిగా చిక్కుకుని వుండడం కనపడుతుంది. దాన్నుండి బయటకు రావలసిందని అడుగుతే వృక్షాన్ని పట్టుకొని వృక్షమే తనను వదులుట లేదని మొరపెట్టుకునే వ్యక్తి వలె విలపిస్తాడు. జనులు యితరులు మరణించడం చూస్తున్నప్పటికీ, తాము కూడ త్వరలోనే మరణాన్ని రుచి చూడవలసి వస్తుందని ఎన్నడు తలవనైనా తలవరు. ప్రపంచంలోని వింతల్లో కెల్ల వింతైన విషయమని యుధిష్ఠురుడు యక్షుడు వేసిన ప్రశ్నకు చాల యుక్తంగా సమాధానం యిస్తాడు. జనులు తమ సంక్షోభ స్థితిని చూస్తూ కూడ, యింకా నిలకడ లేని యీ దిండునే ఆధారం చేసికొని పడుకోవడమే వింతని నేనా ప్రశ్నకు సమాధానం యిచ్చి వుండేవాడిని. అదే నాకు అన్నింటికన్న వింతైన విషయం.

**DIVERSION OF THOUGHT ఆలోచన మళ్లింపు**

మనస్సును వెనుకకు మరల్చుట సామాన్య మానవుని శక్తికి మించిన పని. అందుచేనతడు అత్యున్నతమగు ఆధ్యాత్మిక స్థితిలోనుండి పతనభయము లేని మహాపురుషునియండ జేరవలెను. అట్లు చేరి భక్తిశ్రద్ధలతో ఆయనను సేవించి ఆయన సాన్నిధ్య ప్రభావముచే అధోముఖగాములగు తన మనఃప్రవృత్తులను ఊర్ధ్వ ముఖముగా మరల్చుకొనవచ్చును. దైవానుగ్రహముచే గలుగు ఇట్టి మహాపురుష సాన్నిధ్యము అతని చిత్త వైకల్యమును మాన్పగలదు. ఇది అతనికి అన్ని అపసవ్య ఆలోచనల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

నీ వ్యక్తిగత మనస్సును ఊర్ధ్వంగా అంటే దైవం వైపుకు మళ్లించానని నేను నీకు వెల్లడిస్తున్నాను. ఇదే యీ విధానంలో సామాన్యంగ అనుసరించే పద్ధతి. బహుశః హఠాత్తుగ దాని ప్రతిబింబం కొంచెం నీకు అనుభవానికి రావచ్చు. లేదా నీవు ధ్యాన సమయంలో కాని, ఇతర సమయాలలో కాని దాని కోసం చూసినప్పుడు అది అనుభవానికి రావచ్చు. నేను నీకోసం ఏమి ఏర్పాటు చేస్తున్నానో ఆ దైవానికి మాత్రమే తెలుసు. మరొకసారి నీవు నావద్దకు వచ్చినప్పుడు నాతో నీకు గల సంబంధం మరింత గాఢంగాను,

బలీయంగాను చేయడానికి వీలుగా నీలో తగినంత ప్రగతిని చూసేటట్లు దైవం అనుగ్రహించుగాక! దివ్యకృప మూల భాండారంతో నీకు మరింత సన్నిహిత సంబంధాన్ని చేకూర్చడానికి కూడ నిన్ను సిద్ధం చేస్తున్నాను.

**DIVERSITY వైవిధ్యం**

సృష్టి జరగాలని దివ్య సంకల్పం తనంతట అదే బహిర్గతం కావడం ఆరంభమయ్యింది. ఏకత్వానికి వ్యతిరేకమైన భిన్నత్వం యొక్క సంకల్పం చైతన్యవంతమై ప్రాముఖ్యాన్ని పొందడం ప్రారంభించింది. క్రియాశీలత ఉద్భవించింది. రెండూ కలిసి శక్తిని అధికం చేసాయి. అప్పుడు చర్య మొదలయింది.

వైవిధ్యమే జీవితం. వైవిధ్యమే లేకుంటే జీవితానికి అర్థం ఏమిటి? అది ఏవిధంగా సంభవించింది? మూలమున ఉన్న అసలు వస్తువును మరుగున పడవేసేటంత మేరకు మనం మన ఆలోచనలని ఘనీభవింపజేసాము అన్నదే దానికి సమాధానం అవుతుంది. మిరుమిట్లు గొలిపే సౌందర్యాకర్షణ మాత్రమే దృష్టిలో ఉంది. దానితో పరవశం చెందేటంతగా మనం దాని మోహంలో పడ్డాము. మత్తెక్కిన కైపులో నీవు బొంగరం వలె తిరుగుతూ, ఆనందాతిశయంతో గంతులు వేసావు. నీ స్వీయ నిర్మాణంలో ఎటువంటి పాత్రను వహించాలో దయయుంచి యిప్పుడు నిర్ణయించు. దానికి నీవు మాత్రమే ప్రత్యేకంగ బాధ్యుడవు.

**DIVINE COMMAND దైవిక ఆదేశం**

ఆధ్యాత్మికత అనేది మూల నిక్షిప్తస్థానం నుండి ప్రవహించే శక్తికి సంబంధించిన శాస్త్రం. ఇది సృష్టించగల శక్తినీ, వినాశనం చేయగల శక్తిని గ్రంథుల రూపంలో కలిగి ఉంది. భారతదేశంలోని ఋషులు మానవజాతిని సంస్కరించడానికి సృజనాత్మక శక్తిని ఉపయోగించారు. వినాశనం చేయగల శక్తి కూడా ఎంత విస్తారంగా ఉంటుందంటే, అణుబాంబు శక్తి సహితం దీనిముందు దిగదుడుపే. భగవంతుని ఆదేశాల ప్రకారం యోగి తన సంకల్పశక్తికి అనుగుణంగా వీటిని ఉపయోగిస్తాడు. ప్రస్తుతం కూడా ఈ శక్తిని వినియోగించుకుని కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు.

**DIVINE CURRENTS దైవ ప్రవాహాలు**

ఈ మొట్టమొదటి నియమము సంధ్యోపాసనలను సక్రమముగ నభ్యసించు విధానమునకు సంబంధించినది. నియమమును

అనుసరించుటచే కాలక్రమమున మనము చివరకు పొందవలసిన శక్తిని పొందుట ప్రారంభిస్తాము. ఈ సందర్భమున మరియొక ముఖ్య విషయము చెప్పవలెను. దివ్యశక్తి ధార ప్రవహింప మొదలిడినపుడు దాని మధనము వలన నుద్భవించిన క్రియ ప్రతిక్రియలు (Action and counter action) ఒక విధముగు స్థాల్యస్థితిని సృష్టించెను. దానినుండి ప్రత్యేకరూపము స్థితిగల అణువులు, పరమాణువులు ఏర్పడెను. ఆ నిరంతర ప్రవాహము ఉష్ణమును సృష్టించెను. ఇదియే జీవమునకు మూలమై ఉనికికి (Existence) ప్రేరేపించును. ఆ ఉష్ణము అచటనే యున్నను దాని శక్తి అధోగామియయ్యేను. ఊర్ధ్వముఖము అధోముఖము అను పదముల సార్ధక్యమును గ్రహించుట కొంత కష్టమగునేమో! మనము అత్యున్నత స్థితిని గూర్చి ఊహించినచో మన వ్యతిరేకమైన అతి తక్కువ స్థితిని సైతము పరిగణించి యుండును. అత్యుత్తమమును, అత్యున్నతమును అగు స్థితిలోనున్న సత్త్వమునందు మనముద్భవించి యుండుట చే ఆ స్థితితో పోల్చినచో అది దానికి తరువాత స్థితి, సాధారణముగ దానికంటెను తక్కువస్థితి యనవచ్చును. ఈ భావనయే మన మనస్సునకు హెచ్చు, తక్కువ అను అభిప్రాయములను కలిగించును.

సూక్ష్మాణువుల అధోముఖ గమన స్వభావము తగ్గిపోగా వానిలోనికి నిరంతరమూ ఉష్ణమును ప్రవహింపజేసిన ఆ దివ్యశక్తియే వానిని తమ జన్మస్థానమును చేరుటకై వానిని ఊర్ధ్వగాములుగా చేయును. ఆ చలనముచే జనించిన ఉష్ణము వానిని మరింత తేలికగా చేయును. తేలికగానున్న వస్తువెపుడును ఊర్ధ్వముగ లేచు స్వభావము కలిగి వుండును. వేరొక మాటలలో చెప్పాలంటే అది మూలమువైపు పయనించును. ఇట్లు దివ్యశక్తి ప్రవాహ ప్రభావముచే స్పందించెడి ప్రతి వస్తువును దాని మూలస్థానమునకు ఎగురుట నారంభించును. అందుచే మానవునకును ఇదియే ఉన్ముఖత సంక్రమించినది. అందుచే వాని అధోముఖ గమనము నిరోధింపబడినచో వాని హృదయమున మూలమును చేరవలెననెడి ఆకాంక్ష సహజముగనే పునఃప్రవృత్తమగును. మనుజుడు సంధ్య, ఉపాసన పట్ల ఆసక్తుడగుటకిదియే కారణము.

మూలమునుండి క్రిందకు దిగిన ప్రవాహములు దట్టముగను, స్థూలముగను అగును. ఎందువలన? దీనిని వివరించుట మిగుల కష్టమగు విషయము. అత్యున్నతస్థానమునుండి క్రిందికి దూకిన వ్యక్తి మార్గమధ్యముననే ఇంచుమించు సగము మరణించినట్లగును. దీనికి భూమ్యాకర్షణ శక్తి కారణమందురు. కాని, తాను క్రిందపడుచున్నానను (భావము) ఎఱుకచే జనించిన ఉష్ణశక్తి ప్రాణశక్తిని అధోముఖముగా మరలించును. అందుచే ఆ శక్తి ఆ త్రోపుడువలన వెలుపలికి వచ్చును.

అధోముఖ ప్రవాహములకు ఇదియే స్థితి. ఘనత్వము స్థౌల్యమును సూచించును. మరియు దానిలో జీవములేదు. దివ్య శక్తి ప్రవాహములు సజీవములుకావు అనుమాట మనకు సామాన్యముగా నచ్చదు. కాని దైవమునుండి ఉద్భవించినను ఖనిజములు, వృక్షములు, జంతువులు మొదలగునవన్నియు జీవముగలవియే యని చెప్పనలవిగాదు. వాని యన్నింటియందును జీవమున్నను అది అతి నిద్రాణస్థితిలో నుండి యుండవచ్చును. దివ్యశక్తి ప్రవాహములు గూడ ఈ రీతిగనే యుండును. కాని మనుష్యుడు గూడ స్వకర్మఫలితమున వానితో సంబంధమేర్పరచుకొని వానిచే బద్ధుడగుచున్నాడు.

**DIVINE DICTATE దైవ నిర్దేశం**

నా యభిప్రాయము ప్రకారము ప్రాచ్య పాశ్చాత్త్యుల నాగరికత యందలి భేదము స్వల్పము. మనము అంతర్దృష్టి నలవరచు కొనుటకు సాధనముగా అత్యున్నతమైన చైతన్యమును మాత్రమే వినియోగించుచుండగా పాశ్చాత్త్యులు అట్టి ప్రయోజనమును సాధించుటకు తమ భౌతిక శక్తులను మాత్రమే ప్రయోగించి అట్టి దృష్టిని అలవరచుకొందురు. ఆధ్యాత్మికత కేవలము భారతీయుల సొంత ఆస్తి కాదు. కాని అది అందరియొక్క జన్మహక్కు. ప్రపంచమందలి అన్ని ప్రాంతముల మన సోదరీసోదరులందరును, ఆధ్యాత్మిక ప్రయోజనము కొరకు మనవైపు మాత్రమే ఆశగొని యుండరాదని నా అభిప్రాయము.

అ కారణము చేతనే నేను శిష్యులనుగాక గురువులనే తయారు చేయుదును. ఈ ప్రపంచమందలి ప్రతిదేశమును, ఆధ్యాత్మికతయందు తన భాగమును తాను తప్పక పొందితీరవలెననియే నా యభిప్రాయము. ఇప్పుడు ప్రపంచమందంతటను ప్రజానీకము ఆధ్యాత్మికముగ జాగరూకమైయున్నది. సామ్యవాదులు (కమ్యూనిష్టులు) సైతము సమయము వచ్చినప్పుడు విధానమును స్వీకరింతురు. ఆధ్యాత్మికతకు ఆధారభూతమైన దివ్యశాంతికి సన్నిహితముగ దాదాపు మనమెల్లరమును చేరుకొనియున్నాము. ఈ స్థితి యింకను విశ్వవ్యాప్తమైనపుడు అది వారిని, శాంతికి పిమ్మటయేమి కలదో అంత వరకును కొనిపోగలదు. ఇప్పటికి మనకు శాంతికి పూర్వమేమి కలదో అది మాత్రమే తెలియును. అయితే శాంతికి పిమ్మట యేమి కలదో ఆ సంగతి కొలది మందికి మాత్రమే తెలియును. కార్యము నానాటికి సులభమగుచున్నదని, నా అనుభవము దెలుపుచున్నది. ఏలయన యిది యిపుడు దివ్యాజ్ఞ.

## DIVINE DUTY ధర్మ కర్తృత్వము

మన జీవితములో అన్నిటిని మన విధిగా భావించి ఆచరించినచో, అది ఆ మహాప్రభువు నుండి లభించిన పవిత్రమైన ధర్మమగును. మన పనులన్నియు గురుదేవులచే మనకు అప్పగించబడిన దైవవిధిలోని భాగముగా భావించి మనము గురుదేవులకు ఉత్తమంగా చేయగలిగినంత చేయు సేవాభావంతో ఆచరించవలెను. దీనిలో యిమిడియున్న సిద్ధాంతము స్థూలత్వమునుండి మొదలై మనందరము చేరవలసిన అంతిమ స్థితిలో ముగియును.

## DIVINE EYE దివ్యదృష్టి

మనిషికి రెండు కళ్ళు ఉన్నాయని ప్రతి వ్యక్తికి తెలుసు. కాని శాస్త్రజ్ఞులు మనిషి పాల భాగంలో ఒక గ్రంథి నేత్ర రూపంలో వుందంటారు. దానికి దివ్యదృష్టితో సంబంధం ఉంది. అది మనిషి యొక్క మూడవ నేత్రంగా తెలియబడుతోంది. మానవ దేహాన్ని కోసి పరిశీలించడం ద్వారా సమీకరించిన సమాచారం దానిని గురించి మనకు ఒక సమగ్రమైన అభిప్రాయాన్ని యీయదు. యోగం ద్వారానే దానిని గురించి సరిగా తెలిసికొనగలం.

యోగం ద్వారా యీ దివ్య నేత్రాన్ని గురించిన నా స్వీయ పరిశోధనను, అనుభవాన్ని చదువరుల ముందు పెడుతున్నాను. పీనియల్ నేత్రం (Pineal eye) గా తెలియబడే యీ గ్రంథిలో మూడు రంగులు కనబడుతాయి. ముందు భాగం కాంతివంతంగా ఉండి దాని నిర్మాణం యిసుక రేణువుల వలె ఉంటుంది. ఈ బాహ్య ఉపరితల భాగమే మేధస్సు యొక్క స్థానం. దాని వెనుకన వున్న భాగం అనగా మధ్య భాగం ముదురు ఊదారంగులో ఉంటుంది. అన్నిటి కంటె వెనకాల భాగం ఎరుపు వర్ణంలో ఉంటుంది. ఇదే దివ్య జ్ఞానం యొక్క స్థానం. యోగాభ్యాసంలో కాంతివంతమైన యీబాహ్య ఉపరితల భాగం మొదట తెరచుకుంటుంది. దానిలోకి పూర్తి ప్రవేశాన్ని పొందిన తరువాత మధ్య భాగం తెరచుకోవడం ప్రారంభించి కాంతివంత మౌతుంది. కాని ఆ కాంతిలో ఊదారంగు ఛాయ తప్పని సరిగా ఉంటుంది. చివరిగ ఆఖరి భాగం తెరవబడే సమయం వచ్చినప్పుడు, అది కూడ కాంతివంతమౌతుంది. ఈ స్థితులను అన్నిటిని పొందిన యోగి గొప్ప సమర్థుడైన యోగిగా భావించబడతాడు. ఇంకా ముందుకు పోతే, యీ రెండు వర్ణాలు కూడ పోయి, కేవలం ఒక్క స్థితి మాత్రమే ఉంటుంది. అదే కాంతివంతమైన తేజస్సు. ఈ ప్రదేశము శుక్రగ్రహంతో సంబంధం కలిగివుంటుంది. దానిమీద ఆధీనం పొందిన వాడు శుక్రగ్రహం మీద పూర్తి

ఆధిపత్యాన్ని సంపాదిస్తాడు. ఈ గ్రంథికి వెన్నుపాము (సుషుమ్నానాడి)తో ఎటువంటి సంబంధం లేదు. కాని అది హృదయం యొక్క కుడి భాగంతో సంబంధం కలిగి వుంది. ఈ ప్రదేశం పూర్తిగా తెరవబడినప్పుడు, దాని క్రింది చక్రాలన్నీ పరిశుద్ధం కావింపబడినప్పుడు దివ్యజ్ఞానం ఉదయించడం ప్రారంభిస్తుంది. అందువల్లనే యోగంలో యీ ప్రదేశాన్ని జ్ఞాన స్థానమని (Place of Wisdom) అందురు. ఈ ప్రదేశానికి కొంచెము పైగా మరియొక బిందువు వుంది. అది చైతన్యవంతం అయినప్పుడు, అంతర విషయాల అనుభూతి మిక్కిలి ప్రభావితమవుతుంది. వాతావరణంలో తేలియాడే మంచి ఆలోచనలు, చెడు ఆలోచనలు కూడ అనుభూతిచెందడం కాని, తెలిసికొనడం గాని జరుగుతుందని దీని అర్థం.

ఇతరుల ఆంతరంగిక ఆధ్యాత్మికస్థితిని తెలుసుకొనడంలో ప్రదేశం ఉపయోగపడుతుంది. దీనిరంగు గోధుమ (Brown) వర్ణంలో ఉంటుంది. ఈ ప్రదేశాన్ని చేరిన తరువాత, మన బుద్ధియొక్క కార్యకలాపాలు ఆగిపోయి, ఆధ్యాత్మిక రంగం మొదలవుతుంది. దీనిలో పూర్తి లయం అయినప్పుడు దాని గోధుమవర్ణం కనబడకుండ పోయి ఆ ప్రదేశంకూడ కొంచెము తేజోవంతమౌతుంది. దీని తరువాత గ్రంథికి ఎటువంటి వర్ణం లేదు. కొంచెం బూడిద వర్ణంతో కలిసిన మరింత తెలుపు వర్ణమని లేక వేరు మాటలలో వెలుగు కాదు, చీకటి కాదు అని మనం చెప్పవచ్చు. దీని సహాయంతో భౌతిక ప్రపంచంలో జరిగేముందు బ్రహ్మాండ మండలంలో సూక్ష్మరూపంలో సంభవించే సంఘటనలను గురించి తెలుసుకోవచ్చును. కాని యీస్థితిపై సంపూర్ణ ఆధిపత్యం పొందినప్పుడు మాత్రమే యిది సాధ్యం కాగలదు.

## <u>DIVINE FLOWదివ్యధారన</u>

మనకు యీనాడు ప్రాప్తించిన యీ సదవకాశాన్ని సద్వినియోగపరచు కోవడంలో మనందరం చేతులు కలపాలి. శ్రమ ఎన్నటికి వృధా పోదు. దివ్యధారను ప్రవహింపచేయడంలో దాని ఫలితం దానికి ఉంటుంది. కాని చాలమందికి వీడని శ్రమ అనేది కష్టంగా వుంటుంది. దీనికి కారణం కేవలం ఆసక్తి లేకపోవుటే. వారిలో కొందరు తమను తామే ఒక విధమైన ప్రదర్శన మందిరంగా తయారు చేసుకుంటారు. ఇతరులు తమ హృదయాలను దారినపోయే వారినందరిని చేర్చుకునే ఒక సత్రంగా మార్చుకుంటారు.

## <u>DIVINE FORCE దివ్యశక్తి</u>

క్లుప్తంగా చెప్పాలంటే, అన్ని స్థితులను అవగాహన చేసికొని, తనలో దివ్యశక్తులను పెంపొందించుకున్న గురుదేవుల సహాయము సాధకునికి

ఎంతో అవసరము. అప్పుడు మాత్రమే దివ్యశక్తి ఆ దైవిక కేంద్రాలనుండి అభ్యాసిలోనికి ప్రవహింప మొదలు పెడుతుంది.

## DIVINE GIFT దివ్య బహుమతి

"అత్యున్నత చైతన్యము కాని, కేంద్రమే తనంతట తానుకాని కేంద్రము ఈ దేహ నిర్మాణ క్రమాన్ని పరిశుద్ధం చేసినప్పుడు మాత్రమే, మానవ మాత్రుడిగానే ఉంటూ కూడ కేంద్రంతో నేరుగ సంబంధాన్ని కలిగి వుండవచ్చు." నేను వేరేచోట వ్యక్తంచేసిన కొన్ని అభిప్రాయాల సందర్భంగా ఈ విషయం తలెత్తుతుంది. అందులో అత్యున్నత స్థితిని పొందే పద్ధతి కూడ ఈయబడింది. నా గురువర్యులు బోధించిన విషయాలలో యిది నిస్సందేహంగ ఒక అత్యంత విచిత్రకరమైన అంశం. ఈ మహోన్నత స్థితిని పొందడానికి పరిపూర్ణ పవిత్రత తప్పక అవసరం. అయినను దానిని పొందగల సామర్థ్యం మాత్రం ఒక దివ్య బహుమతి (దివ్యకానుక).

ఆ గ్రంథంలో చర్చించిన తాత్విక సిద్ధాంతాన్ని గురించి నేను ఒకటి చెప్పవలసి ఉంది. అది ఈ విషయాన్ని చర్చించాలనే నిర్దిష్టమైన ఉద్దేశమేదీ నాకు లేదు. కావున ఆ గ్రంథంలో దాన్ని ఒక క్రమ పద్ధతిలో వివరించడం జరుగలేదు. అక్కడ ఉన్నది ఏదైనప్పటికి యిప్పుడు చర్చించబడుతున్న విషయాలకు సూటిగ సంబంధించిన చెదురు మదురు సూచనల రూపంలో మాత్రమే ఉంది

ప్రకృతిపై ఆధిపత్యాన్ని పొంది దానితో పనిచేయడానికి సహాయపడే బిందువును వికసింపజేసి, ప్రతి ఒక్కరిని కేంద్రానికి అత్యంత సమీపంగా లాగి, ఆమండలంలో వారు యీదడం ప్రారంభించేట్లు చేయాలనే తీవ్ర వాంఛ నాకు వుంది. కాని అది కేవలం ఒక దివ్య ప్రసాదం. అది దైవం ఎవరికి సంకల్పించునో వానికిప్రాప్తిస్తుంది.

## DIVINE GRACE దైవకృప

అభ్యసికి ప్రత్యక్షంగా అనుగ్రహం లభించనంత కాలం, గురువు తనపైకి నేరుగా వచ్చే అనుగ్రహాన్ని అభ్యసికి మళ్లిస్తాడు.

భగవంతుని అనుగ్రహం యొక్క ప్రవాహం గురువు యొక్క మాధ్యమం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఈ విధంగా ఒక అభ్యాసికి గురువు ద్వారా అతనికి దైవానుగ్రహం వస్తుంది. స్వయం కృషి (అభ్యాస్) అనేది ఒకరి స్వయాన కృపకు అర్హుడుగా మార్చుకునే సాధనం.

వాస్తవానికి మనం అంతిమ ధ్యేయాన్ని పొందడానికి అవసరం దైవకృప మాత్రమే. కాని ఆంతరికమైన చిక్కులవలన దాన్ని తనకు తానుగ పొందడం సాధకుడి సామర్థ్యానికి అతీతమైనట్టిది. ఆ కారణంగా గురువు సహాయం తప్పనిసరిగ అవసరం. ప్రారంభ దశలలో గురువు ద్వారానే దైవకృప అభ్యాసిలోకి ప్రవహిస్తుంది. అందువలననే దానిని తరచు గురుకృపగా వివరించడం జరుగుతుంది. అది గురువు ద్వారా వచ్చినా లేక సూటిగా వచ్చినా, రెండు సందర్భాలలోను వచ్చేది ఒకే దైవకృప. దానిని నేరుగా పొందే సామర్థ్యం అభ్యాసికి లేనంతవరకు అతడికి దానిని అనుగ్రహించే భారం గురువుపై ఉంటుంది. దానిని నేరుగా గ్రహించే సామర్థ్యాన్ని అతడు పెంపొందించుకున్నప్పుడు, గురువు బాధ్యత దాదాపు పూర్తి అయినట్లే. అయినప్పటికి కూడ జాగ్రత్త కోసం ఆయన అతడిని గమనిస్తూ ఉండాలి. వాస్తవానికి నిజమైన గురువు నిర్వహించవలసిన అసలు ధర్మం యిదే.

కొన్ని సందర్భాలలో అభ్యాసి కృపను నేరుగ గ్రహించడం జరుగుతుంది. కాని అది ఎక్కువగా గురువు ద్వారానే జరుగుతుంది. అభ్యాసి తన హృదయ మార్గాలను అన్నింటిని గురువుతో కలుపుకొని, తన సంకల్ప ప్రభావంతో ఆయనను కుదిపివేసి ఆవిధంగా చేసేటట్లు ప్రోత్సాహం కలిగించాలి. గురువుపై గల భక్తి ప్రేమల ఫలితంగ ఆ కుదుపు దానంతట అదే వస్తుంది. అభ్యాసి గురువులో పూర్తిగా లీనమై ఉన్నట్లయితే, గురువుకు వచ్చేదంతా అభ్యాసికి దానంతట అదే బదిలీ అవుతుంది. అందువలనే, లయంగురువులో అవ్వడానికి అత్యున్నతమైన విలువ ఉంది. దానిని పొందడానికే అత్యంత ఫలప్రదమైన పద్ధతి అభావస్థితి.

దివ్య కృప అంటే విశ్వాన్ని ఉనికిలోకి తీసుకొని వచ్చిన శక్తేనా లేక అంతకన్న తక్కువ స్థాయికి చెందిన శక్తి లేక అది “ఈథర్” (ether) వంటిదా లేక అటువంటిది ఏదైనా వేరొకటి ఉందా అని నీవడిగిన ప్రశ్నకు సమాధానంగ నేను యీ విధంగా చెప్పవచ్చు. అది కేవలం సృజనాత్మక శక్తే అయినట్లయితే ప్రళయానికి కారణం ఏదని చెప్పగలము? దానికి వేరే ఏదైనా శక్తి ఉందా? ఈ విధంగా రెండు శక్తులు కాని పని చేస్తున్నాయా? నేనా విధంగ అనుకోను. నీవన్నట్లు దానిని సృజనాత్మక శక్తి అనే భావించినట్లయితే, అప్పుడు మనం ప్రతి క్షణం పెరుగుతూనే ఉండాలి. అప్పుడు ఫలితం ఏమవుతుంది? మనం వివిధత్వంలోనే ఎల్లప్పుడు ఉంటాము. ఏకత్వ భావమే మన దృష్టియందు ఏమాత్రం ఉండదు. దానిని అత్యున్నత విలువైనది గాను, పరతత్వసాధనకు ఎంతో ప్రయోజకరమైనదిగాను నీవు తీసుకున్నట్లయితే నీకు వచ్చే యిబ్బందేమిటో నాకు అర్థం కావడం లేదు.
ప్రతి ఒక్కరు తన సామార్థ్యానికి, అర్హతకు అనుగుణంగా దాని లోపాలు పంచుకోవడం నిశ్చయంగ జరుగుతుంది.

నిన్ను నా వానిగ చేసుకొని ప్రత్యేకంగ నావానిగ మాత్రమే స్వీకరించమని నన్ను అర్థిస్తున్నావు. ఇప్పటికే నేను వాడిని అయ్యాను. అయినప్పటికి నీవు నిజంగా నావాడివి అయ్యేటట్లు చేయడానికే నేను ప్రయత్నిస్తున్నాను. ప్రతి పనికి ఏది అంతమో దాన్ని అనుభవించాలని నీవు కోరుతున్నావని చెప్పవచ్చు. "మొదట మిల్టన్, షేక్స్పియర్ల భావాలను అర్థంచేసుకోనివ్వండి; ఆతరువాత అక్షరాలను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను", అని ఒక పిల్లవాడు చెప్పినట్లు ఉంటుంది; లేక "మొదట నాకు దైవం ప్రాప్తించాలి ఆ తరువాత ఆయనను పూజించడం మొదలెడ్తాను" అని ఒక అభ్యాసి చెప్పినట్లు ఉంటుంది. నీవు అన్వేషించే వస్తువు నీ వద్దకే వస్తున్నప్పుడు నీవు అప్పుడు అసలు ఎందుకు ఆరాధించాలి? తన నిమ్నత్వమును గుర్తించినవాడుమాత్రమే ఎత్తును అధిరోహించగలడు.

“నాకు నిజమైన అనుభవం కలుగక పోతే, నాకు పూర్తిగా నమ్మకం కలిగినట్లు చెప్పలేను,” అని నీవు నీ ఆలోచనా సరళికి అనుగుణంగా చెప్పడం సబ్యమే కావచ్చు. అందుకు నీవు అన్వేషిస్తున్న దాని నిజమైన అనుభూతి కోసం అవసరమయ్యే విషయాలను నీలో సృష్టించుకోవాలి. నీకు దైవకృపలో నమ్మకం ఉందనడం సందేహంలేదు. కాని అటువంటి పైపై నమ్మకం వలన ప్రయోజనం లేదు. దానిని ఏవిధంగాను కృప అని కూడ అనలేము. పరిపూర్ణుడైన గురువు ఆధీనంలోకి రావడమే దైవకృప అని నేను భావిస్తాను. ఏమైనప్పటికి నీకోసం ఆయన పనికి ఉపక్రమించేటట్లు చేయడం నీ అనుగ్రహంపై ఆధారపడి ఉంది.

ఇప్పటికే ఆయన కృప కార్యరూపాన్ని దాల్చిందో లేదోనని గమనించి చూడమని నేను నిన్ను అర్థిస్తాను. తగినంత అభ్యాసం లేకుండ నీవు ఆయన సంకల్ప శక్తిని నీవైపుకు లాగడానికి ప్రయత్నిస్తే అప్పుడు నీలో పని చేసేది నీ స్వీయ సంకల్పమే అవుతుంది. దానివలన నీ ఊహలు గెంతులు వేయడాన్ని, ఆలోచనలు కుప్పలు తెప్పలుగ వచ్చి పడడాన్ని తప్ప మరి దేనినీ నీలో పెంపొందించుకోలేవు. ఈ స్థితి నీ ఆధ్యాత్మికత యొక్క కృత్రిమ రూపాన్ని మాత్రమే నీ దృష్టికి తీసికొని వస్తుంది. నీలో ప్రశాంతత వృద్ధి అవుతున్న స్థితి అనుభవానికి వచ్చినప్పుడు అది నాకృషి ఫలితమని నీవు భావిస్తున్నావని అంటున్నావు. దానికి నేనేం చెప్పగలను? ఒక్కసారి గమనించి, నీ మనస్సును ఆ ఆలోచనతో జోడించి దానిపై బాగా యోచించు. అప్పుడు మాత్రమే దాన్ని అర్థం చేసుకోవడానికి సాధ్యమవుతుంది.

## **DIVINE HELP ఆధ్యాత్మిక సహాయము**

ఇది నిరాశ చెందు విషయము కాదు. ఏవిధముగా నైనా ఆధ్యాత్మిక సహాయము నిజమైన ధైర్యముగల మానవులకు మాత్రమే లభించును. అందువలన జీవిత లక్ష్యమును మరియు దానిని సాధించుటకు మార్గమును ఎంచుకొని యత్నము ఫలించువరకు విశ్రమించక, ఎవరైతే లక్ష్యమువైపు ఒక అడుగు వేసెదరో అది వారివైపు పది అడుగులు ముందుకు వేయునను వాగ్దానమును దృష్టిలోనుంచుకొని, ముమ్ముందుకు సాగవలెను. దైవ శక్తిపై ప్రగాఢమైన నమ్మకము కలిగి దానికి నిశ్చయముగా అంటిపెట్టుకొని ముందుకు సాగుతున్నవానికి ఈ అనుభవము నిజమైన విషయము. తధాస్తు!

## **DIVINE INTOXICATION (దివ్య మత్తు), దివ్యోన్మత్తు**

కొందరు తమ మనస్సును కొంతసేపు ప్రశాంత స్థితిలో ఉంచుకోడానికి మాత్రమే నావద్ధ కూర్చుంటారు. ఇది కూడ కొంతవరకు చేయదగ్గ పనే అవుతుంది. ఎందువలనంటే దాని వలన నేను వారికి కనీసం కొంచెం సేపైన కొంత సౌఖ్యాన్ని కలిగించవచ్చు. కాని అది మాత్రమే సరిపోదు. ఆధ్యాత్మికత విషయాన్ని గురించి పట్టించుకోకుండ, స్నేహభావంతోను సహచర్య భావంతోను నాతో కలిసి ఉండడానికి యిష్టపడే వారు కొందరు. ఇది కూడ నాకేమంత అల్ప విషయం కాదు. దానికి కారణం ఎవరైనా తన హృదయంలో నాయందు ప్రేమను కలిగి ఉండడాన్ని చూసినప్పుడు నేనెంతో ఆనందించి, ఉల్లాసాన్ని పొందుతాను. అయినప్పటికి ప్రపంచంలో ప్రేమించడానికి, యిష్టపడడానికి అనేకమైనవి ఉండగా నా కొరకు నన్ను ఎవరైనా ఎందుకు పట్టించుకోవాలి? తన్ను తాను కోల్పోయిన వాడు లేదా కనీసం విలయం చేసికోడానికి యిష్టపడేవాడు లేదా సర్వాన్నైనా వదులుకోడానికి సిధ్ధపడే వాడు మాత్రమే నావైపు బహుశః మొగ్గుచూపుతాడు. నా మనః ప్రవృత్తి కొంచెము విచిత్రంగా ఉంటుంది. నన్ను నేను పూర్తిగా కోల్పోయి, ఇప్పుడు యితరులు నన్ను కనుగొనవలసిందని కోరుతాను. వివేకవంతుడు ఎన్నటికి దానికి పూనుకోడని నా నమ్మకం. ఆ కారణంగానే యితరుల హృదయాలలో నేను ఎటువంటి భావోద్రేకాన్ని రేకెత్తించలేకపోయాను. ఎందుకంటే నా స్వీయ అస్తిత్వం వలె, అది కూడ నాలో లేకుండ పోయింది. నా స్థితి అటువంటిది అయినప్పుడు వారు నన్ను కనుగొనడానికి సహాయపడే సూచన నాలో ఏముంటుంది? అటువంటి దివ్యోన్మత్తను పెంచుకున్నప్పుడే, యీ భావం మరింత స్పష్టమవుతుంది.

నీ ప్రేమ నన్నెంతో మంత్రముగ్ధుని చేసింది. అందువలన నీవు వ్రాసిన ప్రతి ఉత్తరం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తుంది. నా ఉత్తరాన్ని అందుకున్నప్పుడు నీవు కూడ అటువంటి స్థితినే పొందుతున్నావని నా విశ్వాసం. ఈ భావంలో మనమిద్దరం ఒకరినొకరు ఎక్కువగా పోలి ఉన్నాము. అందువలన నేను ప్రేమమైకాన్ని అనుభవిస్తున్నప్పుడు నీవు కూడ ఆ మైక ప్రభావాలను అనుభూతి చెందుతూ ఉండాలి. నీకేమీ అనిపించడం లేదని అంటున్నావు. నీ ఎరుకలోకి నేను కూడ వస్తున్నానో లేదో యిప్పుడు చెప్పాలి. అదే కనుక జరిగితే, నేను దాన్ని చాలా చిన్న విషయంగ పరిగణించను. ఈ ఊబినుండి నిన్ను రక్షించమని నన్ను వేడుకుంటున్నావు.

## DIVINE JUSTICE దైవ న్యాయము

ఇప్పుడు జీవితపు సాలెగూడులో క్రొత్త అధ్యాయము ప్రారంభమౌతుంది. మనలోని గాఢభక్తి ప్రభావము ఫలితంగా ఒకవిధమైన ప్రతిధ్వని మొదలై పరతత్వమే మనలను కలుగుతుంది. అది దైవిక స్మరిస్తున్నదన్న భావన మనకు న్యాయము. నీ కర్తవ్యమును నీవు పూర్తిగా పాటించినప్పుడు, పరమాత్మ తన కర్తవ్య నిర్వహణలో వెనుకాడడు. అది ఉన్నత ఆధ్యాత్మికతకు ప్రారంభం మాత్రమే. తత్ఫలితంగా మన ఇంద్రియాలన్నీ పరతత్వంలో తమ భాగాన్ని పొందడానికి తగిన సంగ్రహరూపం పొందుతాయి. ఇది నా స్వానుభవము.

## DIVINE LAMP దివ్యజ్యోతి

ప్రజలను ఉద్ధరించడానికి ఎంతో కొంత చేసిన మహాత్ములు, ఋషులు, గురువులు ప్రపంచంలో అనేకులు వుంటూ వచ్చారు. ప్రజా బాహుళ్యానికి వారు వెలుగును ప్రసరించి వ్యాపింపచేసారు. కాని వారు అప్పుడప్పుడు ఆయా ప్రదేశాలలో తమకు దగ్గరలో వున్న జనులకు వెలుగు నిచ్చుటకు దీపాలవలె వున్నారు. వారు మేలు చేయడం వలన జనులు ఆధ్యాత్మికంగా వృద్ధి చెందారు. కాని దైవం ఆదేశించినప్పుడు అరుదైన సందర్భాలలో మాత్రమే ఏక కాలమున సర్వ ప్రపంచాన్ని ప్రకాశింప చేయడానికి దివ్యజ్యోతి వెలిగింపబడుతుంది.

అది ఇప్పటికే దిగివచ్చి వుంది. అన్ని వైపులకు తన వెలుగును ప్రసరింపచేస్తోంది. కాని దానికొరకు కొద్దిమందే నిజమైన ఉత్సాహాన్ని కలిగివున్నట్లు కనపడుతున్నారు. కమ్ముకొని వస్తున్న చీకటి, ప్రపంచాన్ని అంతటిని ఎంతో దట్టంగా ముంచివేసింది. అందువలన యీ దివ్యజ్యోతి

యొక్క మిణుగురు కాంతి ఇప్పటికి కూడ వారి దృష్టికి అతీతంగా వుంది. ఇది సహజంగానే సంభవించే విషయం. ప్రపంచపు ఉనికి కాలంలో యిది అనేక మార్లు కార్యరూపంలోకి వచ్చింది. అధర్మం పరాకాష్ఠకు చేరుకొన్నప్పుడు, అట్టి దివ్యాత్మ ఎవరో ఒకర ప్రపంచమున అవతరించి అంధకారమేఘాలను పారద్రోలి వెలుగును అంతటా వ్యాపింపజేస్తారు. జ్యోతి యిప్పటికే వెలిగివుంది. భక్తితో నిండిన హృదయాలు మాత్రమే దాన్ని గ్రహించి లాభాన్ని పొందడం జరుగుతుంది. సమీప భవిష్యత్తులో మళ్లీ అటువంటి అవకాశం లభిస్తుందని మీరు అనుకుంటారా? అటువంటి మహాపురుషుడు మళ్లీ మళ్లీ అవతరించగలడా? ఇటువంటి కార్యం కొరకే ఇంతకు పూర్వం అవతరించిన మహాపురుషులెవ్వరితోనైనా యిప్పటి వానిని సరిపోల్చగలరా? అటువంటి వ్యక్తి అవతార రూపంలో యిదివరకు ఎప్పుడైన వచ్చి వుండడం జరిగిందా? నిశ్చయంగా లేదు. అటువంటి ప్రతి మహాపురుషుని శక్తి సామర్థ్యాలు అప్పటి కాల పరిస్థితులను అనుసరించి భిన్నంగా వుండేవి. ఇదొక అత్యంత అసాధారణ పరిస్థితి. దైవేచ్ఛ అటువంటిది. ప్రకృతి కార్యానికి యిప్పుడు అవతరించిన యుగపురుషుడు సామర్థ్య విషయంలోను, తనకప్పగించబడిన ప్రకృతి కార్యరంగం విషయంలోను యిదివరకటి వారిని అందరిని అధిగమించి వున్నాడు. నేటి ప్రపంచానికి అటువంటి పురుషుని అవసరం వుంది. ఇది ప్రకృతి యొక్క అవసరం. అందువలన యిది ఉనికిలోకి వచ్చింది. ఆ పురుషుడు మీ అందరికి ఆ మహోన్నత జీవితాన్ని యివ్వడానికి తన మేరకు తాను సదా సంసిద్ధుడై వున్నప్పటికి, దాన్ని పూర్తిగా వినియోగించుకోడానికి ఎవ్వరు ముందుకు వస్తున్నట్లు కనబడ్డం లేదు. దైవేచ్ఛ జరుగు గాక! నేను వెల్లడిస్తున్న ఈ విషయం మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు. పూర్వం వున్న ప్రసిద్ధ మహాత్ములు, మహర్షులు అందరిలోను అట్టి సామర్థ్యం కల ఒకరు నాకు గురువుగా లభించడం నా భాగ్య విశేషం. ఇందుకు ఘనత నాకు కూడ కొంత చెందుతుంది.

దైవము ఆవిధముగా నిర్ణయించినపుడు, చాలా అరుదైన సమయములలో, ప్రపంచమంతటిని ఒక్కసారి ప్రకాశవంతము చేయుటకు దివ్యజ్యోతి వెలిగించబడును. అది అప్పుడే వచ్చి అంతట దివ్యకాంతులీయుచున్నది. దాని వలన లబ్ధి పొందుటకు భక్తిపరమైన హృదయములు మాత్రమే కావలెను. ప్రకృతి తన చేతులను చాచి నిన్ను తనలోనికి తీసుకొనుటకు ప్రస్తుతము ఆతురతతోనున్నది. దైవకృప పూర్తి శక్తితో ప్రవహించుచున్నది. ఇటువంటి సమయము వేయి సంవత్సరములైనను మరల తిరిగి రాకపోవచ్చును. సమయములో కొద్దిపాటి పరిత్యాగమైనను అమోఘమైన ఫలితములను యిచ్చును. అందరూ మేలుకొని కనీసము వారు చేయగలిగినంత పరిత్యాగము చేసిన,

వారు అనంతసాగర తీరములకు చేరి పరిశుద్ధమైన దివ్యత్వపు చల్లగాలులను ఆస్వాదించెదరు గాక.

ప్రస్తుతము తన ముఖ్యమైన కార్యముతో పాటుగా అసంతృప్తిలో నున్న ఈ ప్రపంచములో మార్పు కలుగజేయుటకు; మీ ఆధ్యాత్మిక శిక్షణకై తమ సమయమును వెచ్చించుటకు దివ్యమూర్తిత్వము 1944వ సంవత్సరాంతము నుండి ఉనికిలో నుండుట మీ అదృష్టము. ఇటువంటి అనుకూలమైన పరిస్థితులను పరిగణించనివారు దివ్యమూర్తిత్వము భౌతిక ప్రపంచమును వీడిన పిమ్మట, వారికి కలుగు నష్టమునకు చింతించవలసియుండును.

## <u>DIVINE PERSONALITY</u> <u>దివ్యపురుషుడు</u>

ఇదంతా నేటి యీ దుఃఖ ప్రపంచంలో వున్న ఆ దివ్యపురుషుని యొక్క అనంతకృపవలనే జరుగుతోంది. సమీప భవిష్యత్తులో యిటువంటి తరుణం మరల వస్తుందని మీరు ఊహించగలరా? నేటివలె కేవలం చూపుమాత్రంలో చిట్టచివరి స్థితివరకు తీసికొనిపోగల అట్టి విధానాలు ఎప్పటికైనా సాధ్యం కాగలవా? ప్రకృతి కార్యనిర్వహణకు సంబంధించిన తన ప్రాథమిక కర్తవ్యంతో పాటు ఆయన మీ ఆధ్యాత్మిక శిక్షణకు కూడ తనను తాను నియోగించుకోడం మీ అదృష్టం కాబోలు. ఆశాజనకమైన యీ అంశాలను పరిగణించని వారు తరువాత ఆయన ఈ భౌతిక లోకాన్ని విడిచి వెళ్ళినప్పుడు నష్టపోయినామని విచారించాల్సి వస్తుంది.

దీనిని ఇప్పుడు పోగొట్టుకున్న వారు యుగాల పర్యంతం ప్రపంచంలో మరొక దివ్యపురుషుడు అవతరించేవరకు తిరిగి పొందలేకపోవచ్చు. బహుశ అది ముక్తి గాని, శాశ్వత సత్యప్రాప్తి గాని మళ్లీ సులభ సాధ్యం కాగల సమయం. కాని అది కూడ అప్పుడు ఈనాడున్నంత మేరకు వుండకపోవచ్చు. దానికి కారణం అప్పుడు నిర్మాణాత్మక కార్యక్రమమే కానీ విధ్వంశక కార్యక్రమం అమలులో వుండకపోవచ్చు.

## <u>DIVINE POWERSదివ్యశక్తి</u>

నా గురువుగారి మహత్తర బోధనల ప్రకారం దేహంలోని ప్రతి రంధ్రానికి తనదైన శక్తి కేంద్రం ఒకటి ఉంది. దానికదే ఒక మహా ఖండము. విశ్వంలో గ్రహకూటమితో సహా అంతా అందులో కనబడుతుంది. అవన్ని వారి సంపూర్ణ ఎరుక స్థితికి రావలసిందే. నా సహచరులెల్లరు ఆ స్థితికి రావాలని, అటువంటి సేవను అందించే అవకాశాన్ని నాకు దైవం

యివ్వాలని నేను ప్రార్ధిస్తున్నాను. గురువర్యులకు అది ఒక క్షణకాలపు పని. వారికి మాత్రమే అది సాధ్యం. కాని ఒక్క చూపు మాత్రాన్నే అట్టి శక్తిని గ్రహించడానికి సంసిద్ధంగ ఎవరున్నారు? నా సహచరులు ఈ దివ్యశక్తిని తట్టుకునే సామర్థ్యాన్ని కలిగివుండాలని నేను ప్రయత్నంమీద ప్రయత్నం చేస్తున్నాను. అందుచేతనే మనం క్రమంగ ముందుకు పురోగమించే పద్ధతికే కట్టుబడి ఉంటాము.

## DIVINE WILL దైవ సంకల్పం

ప్రజలకు ఆధ్యాత్మికత యొక్క విలువ తెలియదు. ఏలన అటువంటి వాటిని సమాజంగాని, తల్లి దండ్రులుగాని, వారికి బోధించుట లేదు. అయిననూ నేటి పరిస్థితులు వారిని ఆధ్యాత్మిక మార్గం లోనికి వచ్చేటట్లు మలచగలవు. వారికి మనము నిజమైన శాంతిని చేకూర్చుటకు ప్రయత్నించవలెను. అది మన కర్తవ్యము. ప్రకృతి యొక్క ఒత్తిడి వలననే వారు సరియైన మార్గం లోనికి వచ్చే సమయము ఆసన్నమవుతుంది. అది వారి మేలు కొరకే. ప్రతి పుష్పము తగిన ప్రమాణంలో పెరిగేటట్లుగా దైవము ప్రపంచాన్ని సృష్టించినాడు. కాని కాలవైపరీత్యాలు దైవ ప్రయోజనాన్ని మరచిపోయేటట్లు చేసినవి.

మానవాళి ఉన్నత స్థితికి చేరాలంటే - మానవాళి తప్పక ఉన్నత స్థితికి స్థితికి చేరుతుంది కాల వైపరీత్యాలవల్లగాని లేదా అనుభవం వల్లగాని పరిస్థితులు మార్పు చెందవలసి వుంది, కొంత కాలం పట్టినా పరిస్థితులు మారతాయని నేను నమ్ముతున్నాను

## DIVINE WISDOM దివ్య జ్ఞానము

ప్రియసోదరా! భౌతిక పదార్థము యొక్క నిజతత్వాన్ని అర్థం చేసుకోలేకపోయానని సరిగ్గా వ్రాసావు. పంచదార బొమ్మకు ప్రాణంపోస్తే అదికూడా తనను గురించిన యదార్థాన్ని తెలుసుకోలేదు. నిరంతర భౌతిక పదార్థంలో జీవితాన్ని గడపడంవలన మన స్వీయ పదార్థాన్ని అంటే సతత్వాన్ని పోగొట్టుకున్నాము. ఇదొక్కటే ఆటంకం. ప్రకృతి ఏవిషయాన్ని భక్తుడినుండి రహశ్యంగా వుంచదు. ఎందుకంటే నిగూఢమైన రహశ్యం జటిలంగా వుంటుందని చెప్పవచ్చు. ఎక్కడైతే జటిలత్వం వుందో అది 'మాయ' తప్ప వేరు కాదు. ప్రకృతి తెరచిన గ్రంథం లాంటిది. కానీ దానివైపుకు ఎన్నడూ చూడం. మన దృష్టిని అంతా తలక్రిందులుగా చేసుకున్నాం.

ప్రియసోదరా! మొరటుగా చెప్పాలంటే మన నైపుణ్యమంతా తలక్రిందులైనదని చెప్పవచ్చు. మనం సతత్వానికి ఎదురుగా నిలచినప్పుడే అది సాక్షాత్కారమవుతుంది. అనగా మనం పదార్థాన్ని గురించి ఆలోచిస్తున్నప్పుడు ఆత్మ వైపుకు కూడా మెల్లిగా చేరుకుంటాము. అప్పుడు రెండింటిని పర్యాలోచిస్తే సతత్వాన్ని గురించి మనకు కొంత అవగాహన వస్తుంది. శాస్త్రజ్ఞుల గుట్టునుబట్టబయలు చేయాల్సి వస్తుంది. నిన్ను మాత్రం ఆ వర్గంలో చేర్చను. శాస్త్రజ్ఞులు తమ కృషిని అంతనూ ధారపోసి చివరకు మనిషిని పదార్ధ శక్తికి బానిస అయ్యేటట్లు చేశారని ప్రజలు నాతో చెప్పడమో లేకపోతే ఈ భావం నాకు రావడమో జరిగింది. యోగ లక్ష్యమే కనుక ప్రకృతిపై ఆధిపత్యాన్ని పొందడమైతే, దీనికన్నా యోగ లక్ష్యానికి దూరమైన విషయం వేరే ఏదైనా వుంటుందా? కానీ ప్రియసోదరా! సామాన్యమైన సర్కసు వాళ్ళు సైతం పెద్దపులి లాంటి క్రూరమృగాన్ని అదుపులో వుంచి ఆశ్చర్యం కొలిపే అద్భుత కార్యాలను ప్రదర్శించారు. శాస్త్ర సంబంధమైనవాటిని యితర వస్తువులనుపయోగించి విరుగుడు చేసి అధిగమించవచ్చునేమో గానీ, ఈ భయంకర లక్షణాన్ని జయించడం ఏ ఆమ్లానికి సాధ్యం కాదు. అందుచేతనే, సర్కస్ కళాకారుడు శాస్త్రజ్ఞుడికంటే ఎంతో మిన్న. ప్రియ సోదరా! మానవ మేధస్సు అభివృద్ధి చెందడం వలనే పదార్ధ శక్తిపై ఆధిపత్యం పొందడం సాధ్యం అవుతుంది. కానీ ఆధ్యాత్మిక మేధస్సు చేసే పని దాని పరిణామం వేరే విషయం. అక్కడ పదార్ధ శక్తి పనిచేయదు. దివ్యసంబంధమైన జ్ఞానం దీనికి వుండగా, దానికి అనగా మానవమేధస్సుకు మానవమాత్రుడికి వుండే మేధాశక్తి వుంది. సులభముగా శరణాగతి స్థితికి చేరలేనపుడు, యిది సరియైన పద్ధతి. ఇపుడు యితర విషయములు ఒక వ్యక్తి తన మనస్సులో కోపము యొక్క వచ్చును. ప్రభావమునకు తరచుగా కాని లేదా అలవాటుగా కాని లోబడవచ్చును. అతను గురువు వద్దకు పోయినపుడు వారు దీనిని తొలగించుకొనుటకు కొన్ని పద్ధతులను సూచించవచ్చును. కొన్ని మానసిక రుగ్మతలకు స్పష్టముగా పద్ధతులను సూచించుట మంచిది కాదని నా గురుదేవులు వారి పుస్తకములో వ్రాసియున్నారు. ఒక గొప్ప యోగి అటువంటి పరిస్థితులలో మంచి ఫలితములతో కూడిన ఏ పద్ధతిని సూచించునో, అటువంటి పద్ధతిని సూచించవలెను. అదియే సరియైన పద్ధతి. ఎందువలననగా దానికి తగిన రుజువు కలదు. దైవ జ్ఞానము పొందిన గురువు ఏ పద్ధతి చెప్పిననూ అది సరియైనదే యగును.

విశుద్ధి చక్ర పరిధి దాటిన తరువాత మన మార్గం సూటి అవుతుంది. మనం శక్తితో దైవత్వం సిద్ధించడం ఆరంభమౌతుంది. దైవత్వసిద్ధి అంటే సకల యింద్రియ శక్తులు సమరసం కావింపబడి వాటి మూలము యొక్క స్థితిని (ఆది స్థితిని) పొంది 'సత్'లో లయమౌతాయి. దేహంలో ప్రతి అణువు

ఆ సతిస్థితి – పరతత్వంతో ఏకత్వాన్ని పొందినప్పుడే దైవత్వ సిద్ధి (Divinisation) అంతిమ దశ లభిస్తుంది.

ఇపుడు, దీనిని యేవిధముగా చేయవలెను? ఎదిగిన వ్యక్తి తనకు తాను యేమి చేసుకొనవలెను? భగవత్పరమైన సహజ స్థితిని తెచ్చుకొనుటకు యేవిధముగా ఆతనికి సహాయము చేయవలెను? అతను తనలో అనేక మార్గములు యేర్పడకుండా తనను తాను మార్చుకొనవలెను. దీనిపై సరియగు అవగాహన కలుగుటకు సాధారణముగా కొన్ని పద్ధతులను లోకులు సూచించెదరు. వాటిని పరిగణలోనికి తీసుకొనవచ్చును. కాని, వారే అట్టి సమస్యతో బాధపడుచున్నపుడు, ఆతనిని స్వస్థత పరచలేరు. అతనికి యిచ్చిన అవగాహన పరిశుద్ధమైన ఆలోచనాశక్తితోను మరియు అతనికిచ్చు సూచనలు తాను యేమి చేయ సంకల్పించెనో దాని శక్తితోను కూడినదైనచో, అవి పనిచేయును. అనగా మొదట శిక్షకుడు, తన పాత నిర్మాణమును తొలగించి, క్రొత్త దానిని నిర్మించుకొనవలెను. ఇదే సహాయము యెదిగిన వ్యక్తికి కూడ అటువంటి పరిస్థితులలో చేయవలెను. ఇప్పుడు సహజమార్గ పద్ధతిలో ప్రశిక్షకుడు చేయు పని వచ్చును. మనలోని వివిధమైన ఆలోచనలకు మెదడులోని కణములు కారణము. వాటి బీజము కేంద్రములో నుండును. ప్రశిక్షకులు కేంద్రములో ఏర్పడిన ముద్రలను తొలగించుటవలన, వివిధమైన దారులలో పనిచేయుటకు తగిన శక్తి లభ్యము కాదు. ఇది కేంద్రమును స్పర్శించుట వలన కలుగు సహజమైన ఫలితము. దీని తరువాత మనము యేమి చేయవలెను? ఇపుడు దారులు లేవు కాని కొంతకాలము ఆలోచనా ప్రవాహము వాటిలో ప్రవహించి వుండుటవలన, దానిలో కొంత సారము ఉండును. దానికి కూడా పద్ధతి ఒక్కటే. అవి మరల వృద్ధి చెందకుండా వాటిని ఛేదించి, ఈ ప్రాంతమును సరిచేయవలెను.

దీని తరువాత, మరియొకటి జరుగును. ఈ ముద్రలు కేంద్రములో ప్రవేశించిన పిదప, వాటి మనుగడకై ఒక విధమైన విద్యుత్తు తయారు చేసుకొనును. అచట ఆలోచన మరియు దానిని ఆహ్వానించు గుణము కూడ వున్నది. దీనికి ఆ శిశువు లేదా వ్యక్తియే కారకుడు. ఇపుడు కేంద్రము ఆలోచనలను తనవైపు ఆకర్షించు వైఖరిని కూడ నిర్మూలించవలెను. ఇది జరిగినపుడు, భవనము యొక్క అన్ని గోడలు కూలిపోవును. ఇపుడు దైవము యొక్క వంతు వచ్చును. ఏలనగా అది పనిచేయుటకు తగిన స్థితి ఏర్పడినది. అంతయు ధ్వంసమైన తరువాత యేమి వచ్చునని అనుకొనవచ్చును. శుద్ధతతప్ప వేరేమియు లేదు. దీనినే సత్ తత్వమని చెప్పినారు. ఇప్పుడు సహజమార్గములో ఒక క్రొత్త అధ్యాయము తెరవబడినది. అది మానవుని దైవీకరణము గావించి అతనిలోని

అసురత్వమును తొలగించును. మనము ఈ పనిని సాధకునిలోని అన్ని కేంద్రములలోను చేయవలెను. ఆ పని శరీరములోని ప్రతి అణువులోను జరుగుచుండునని నేను చెప్పినచో, నన్ను చూచి నవ్వెదరు. క్లుప్తముగా మేము ఆచరించు పద్ధతిని చెప్పినాను. అటువంటి వ్యక్తిత్వమును తీసుకొని వచ్చుటకు సహజమార్గము మాత్రమే యోగ్యమైనది.

ధ్యానం యొక్క సాధారణ అభ్యాసం నిజంగా సమతుల్యతను కొనసాగించడానికి మన సంకల్పం యొక్క చర్య ద్వారా అక్కడ అస్థిరతను తొలగించడం లక్ష్యం. అలా మనలోని మానవత్వం దైవత్వంగా రూపాంతరం చెందడం ప్రారంభమవుతుంది. అది నిజానికి మనిషి యొక్క దైవీకరణ అనే పదం ద్వారా తెలియజేయబడిన ఖచ్చితమైన అర్థం. ఇలా చేయడం వలన, సమాంతరత అదృశ్యమవుతుంది మరియు దైవత్వం మానవత్వం రెండూ దాదాపుగా ఒకటిగా మారతాయి. అయితే, ఒక వ్యక్తి తన శరీరాన్ని కలిగి ఉన్నంత వరకు మానవత్వం ఎప్పటికీ పూర్తిగా అంతరించిపోదు. ఈ విధంగా సహజ మార్గ వ్యవస్థలో ధ్యానం యొక్క ప్రభావంతో, మానవత్వం యొక్క రేఖ వెంట పనిచేసే శక్తి యొక్క తీవ్రతను తగ్గించడం కొనసాగిస్తాము. సమాంతరత క్షీణించడం ప్రారంభమవుతుంది.మరియు దైవత్వం ఆ విధంగా పొందడం ప్రారంభమవుతుంది,

## DOERSHIP కర్తవ్యం

కార్యరూపాన్ని దాల్చేది ప్రతిదీ ఎల్లప్పుడు దైవసంకల్పాను సారంగ జరుగుతుంది. ఆ దైవమే అసలు కర్త. మనం దానిని మన కృషి ఫలితమని భావించి, మన స్వీయ సంకల్పంతోను, ప్రయత్నంతోను ముడిపెట్టినప్పుడే సమస్య ఉత్పన్నమవుతుంది.

విజయం సిద్ధించినప్పుడు ఆనందించి, అపజయం కలిగినప్పుడు కృంగిపోవడం కేవలం యీ కారణంగానే. ఇది మాత్రమే మనల్ని బంధంలో ఉండేటట్లు చేస్తుంది. ఈ అహంకార భావం లేకుండ వుండడమే నిజమైన మహత్తర శక్తి ఆవిర్భవించిందని అర్థం. దీనిని ఏ విధంగా సాధించగలం? భగవంతుని యొక్క మహాశక్తితో తనను కలుపుకోవడం వలన మాత్రమే. ఆ విధంగా చేయడం వలన, మనం ఒక్కొక్క దశను దాటుకుంటూ, ఆ భగవంతునికి మరింత సన్నిహితంగ చేరుకుంటాము. పూర్ణ అభావాన్ని పొందడం మాట అటుంచి, ఆ పరతత్వంతో తమను తాము కలుపుకోడానికి ప్రయత్నించే వారు కొద్దిమంది మాత్రమే కనబడడం విచారకరం. దానికి

శరణాగతే ఏకైక మార్గం. అది ముఖ్యంగ తమ స్థూలత్వంతో అతిగా బరువెక్కి ఉన్న వారికి మాత్రం చాలా కష్టమైనపని.

## DOGMAS సిద్ధాంతాలు

సిద్ధాంతాలు నీకు ఏమేలు చేయవు. అవి మిమ్ములను తమ సంకుచిత పరిధికి పరిమితం చేస్తాయి. కాబట్టి వాటివైపు నీ దృష్టి మరలింప పనిలేదు. నీవు పరతత్వాన్ని ఆలింగనం చేసుకొనుట మొదలు పెడితే అది నీవైపు అనుకూలంగా స్పందిస్తుంది. నీవు సరియైన మార్గంలో ఉన్నావని తెలుసు కునేందుకు అది ఒక గుర్తు. అది అనుభవములోని వచ్చు విధంగా నీవు దానిని పెంపొందించుకో. సాధారణంగా మన అలవాటు ఏమిటంటే, మనం మౌలిక పదార్థాన్ని గురించి మాట్లాడుతాము కాని, దానిని గ్రహించే ప్రయత్నము చేయము. నీవు పూర్తిగా ఆయన వాడవైనప్పుడు మాత్రమే దానిని గ్రహించడం జరుగుతుంది. పవిత్ర గ్రంథాలు నీకు పరతత్వపు జాడను సూచిస్తాయి. కాని దానిని సాధించడానికి ముందుకు పోవలసింది నీవే. సృష్టిని గురించి మాట్లాడడము సులభం, కాని దానిలో మనపాత్ర ఏమిటని ప్రశ్నిస్తే దానికి ఎప్పుడూ బదులుండదు. ఇతరులను చూసి వారు వారి కర్తవ్యాలను, విధులను సరిగా చేయడం లేదని ఆరోపించడమే గాని, వ్యక్తులు ఆత్మపరిశీలన చేసుకొని తాము ఇతరులకు చేయవలసిన దేమిటో అర్థము చేసుకోరు. ప్రపంచంలో యిన్ని దుఃఖాలు బాధలు ఎందుకున్నవని దైవత్వాన్ని తప్పు పట్టడానికి వారు సర్వసిద్ధంగా వుంటారు. ప్రపంచపు బాగుకై తాము నిర్వహింపవలసిన పాత్రను గురించి ఆలోచించరు. ప్రపంచాన్ని తామే నాశనం చేస్తున్నామని, నిజంగా ప్రకృతి ప్రవాహమార్గంలో తామే చిక్కుముడులను సృష్టిస్తున్నామని అనుకోరు. ప్రకృతితో తమవైన అపరిశుద్ధ భావనలను నిరంతరం కలిపే విధంగా వారి ఆలోచనా సరళి కరువుగా తయారైంది. ఫలితంగా అక్కడ అనేక చిక్కులు ఏర్పడినవి. ఇవన్నీ మానవ మనోనిర్మితాలే. వీటికంతా బాధ్యులు వారే. ఎందుకంటే, ప్రపంచ నిర్మాణానికై కేంద్రమునుండి శక్తి అవతరించిన వెంటనే ఏర్పడినది మనస్సే. మనస్సుతో బాటు తప్పుడు ఆలోచనా సరళి కూడా పెంపొందింది. అయితే ప్రపంచంలోని దురవస్థలు, బాధలు, దుఃఖాలకు వీరు పరమాత్మనే బాధ్యుడుగా భావిస్తారు. ఈ లోకం మరల ఉజ్వలంగా ప్రకాశించాలంటే వారు వారిదైన సృష్టిని నాశనము చేయవలెను. దీనికై అనుసరించ వలసిన విధానము - అత్యంత సూక్ష్మమైన దాని సాధనకై సూక్ష్మ విధానమే అవసరము అది 'యోగ' మాత్రమే. 'సహజమార్గము' అని పిలువబడే మన పద్ధతి దీనికొరకే వెలిసింది.

## DOMESTIC PROBLEM సమస్య (పూర్వ కర్మలు)

పూర్వ కర్మలను గురించి ఆలోచిస్తూ మనల్ని మనం బలహీనపరచుకోరాదు. మన భవిష్యత్తును ఉజ్వలంగా చేసికోడానికి ఎల్లప్పుడు అత్యున్నతమైన దానినే సాధించడానికి ప్రయత్నించాలి. ఈ ప్రాపంచిక జీవితంలో అన్నీ అనుకూల పరిస్థితులే లభించడం కష్టం. మనం చేయవలసిందల్లా పరిస్థితులకు అనుగుణంగా వీలైనంత వరకు సర్దుకుపోతూ, వాటిని మనకు అత్యంత లాభదాయకంగా పనికి వచ్చేటట్లు చేసికోవడం. అటువంటి సందర్భాలలో కూడా సతతస్మరణ చాలాబాగా ఉపయోగపడుతుంది అన్ని చోట్లా కుటుంబ సమస్య తీవ్రంగానే ఉంది ఏదోవిధంగా దానిని భరించవలసి వస్తుంది

## DOUBT అనుమానం

ఇక్కడకు వచ్చే ప్రతీ వ్యక్తి అనుమానంతోనే కొనసాగుతున్నాడు. తన సామర్థ్యాన్ని శీతోష్ణాలను శోధించే పరికరంగ తయారు చేసుకొని పరీక్షిస్తూనే వుంటాడు. ఇక్కడ ఉష్ణము వుండదు. శీతలం వుండదు. అందుచే వారప్పుడు తమ కల్పనాశక్తిని వినియోగించి ఏదో ఒక నిర్ణయానికి వస్తారు. అనుమానంతో వస్తారు కావున అది వారిని నిరాధారమైన నిర్ణయాలకు తీసుకు వెడుతుంది. నిజాన్ని చెప్పగల వారెవ్వరు కనపడరు. అనేకమంది అసత్యాన్నే వాస్తవత్వంగా చిత్రీకరించారు.

## DUTY కర్తవ్యం

మనము వున్న పరిస్థితులలో దైవిక చింతనతో, యించుమించు ఒకేవిధముగా నుండు దివ్యాదేశములకు కట్టుబడి యుండవలెను. అవి వ్యక్తి యొక్క సాధారణమైన విధులలో ముఖ్యమైన వాటితో కూడి యుండును.

తాము ఆలోచనలు, ఉద్రేకాల రొంపిలో నుండి బయటపడడానికి అతి కష్టముతో ప్రయత్నిస్తున్నామని అనేకమంది సహచరులు నాకు వ్రాస్తూ వుంటారు. అది అభ్యాసి విధి అనడంలో సందేహం లేదు. ఆ ఆ స్థితికి అతడు యెదిగినప్పుడు, దానికి తగిన విధంగా పని మొదలవుతుంది.

మనము మన దృష్టిని భగవంతునివైపు మరల్చి, శాశ్వత సత్ తత్వ ప్రాప్తినే ప్రాథమిక జీవనలక్ష్యముగా భావింతుమేని దానినే ప్రపంచములో తక్కిన అన్నిటికంటె సర్వోత్కృష్టము గాను, సర్వప్రథమము చూడనారంభింతుము. అట్లని మనము మన ప్రాపంచిక బాధ్యతల మరచి,

మనపై ఆధారపడిన వారికి దుఃఖమును, దురవస్థను గాను కల్గించునట్లుగా మన కర్తవ్యమును నిర్లక్ష్యము చేయుమని కాదు. దైవమునెడల యెట్లో వారిపట్ల కూడా, తగని బంధనముల నేర్పరచుకొనకుండా తగిన రీతిలో మన కర్తవ్యమును ఎప్పుడునూ ఏమరకుండా నిర్వర్తించవలెను. ఇందుకు మన విరామ కాలములో (పడుకొనబోవుటకు ముందైనచో మరింత మంచిది) కొన్ని నిమిషములు వినియోగించి, ధర్మపథమున దైవ సహాయ సహకారముల పేక్షించి, శ్రద్ధతోగూడిన హృదయముతో దేవుని ప్రార్థించవలెను. ఇట్లు మనము సక్రమముగా భక్తి ప్రేమలు నిండిహృదయముతో చేసిన ప్రార్థన ఎన్నడును వమ్మకాదు.

అట్లు కర్తవ్య పరాయణత మనలో మేల్కొలపబడి, మన హృదయములందు భగవద్భావము ప్రధానరూపము దాల్చి, మనము శాశ్వత సత్ తత్వప్రాప్తిని జీవిత ప్రాథమిక లక్ష్యముగా తీసికొన నారంభింతుము. సహజముగా దానిగురించిన తపన మనలో దృఢతరమగుచుపోవును. అట్లు మనము ఎన్ని వ్యాపకములు, వ్యసనములున్నప్పటికిని, దైనందిన కార్యక్రమములలో కూడ భగవంతుని పలుమారు స్మరించుట జరుగును. కర్తవ్య పథమునుండి వైదొలగుట నిజమునకు కేవలము క్రమశిక్షణలేని అశిక్షిత మానసిక కార్యకలాపములవలననే కాని పరిస్థితులవలనను, బాహ్యవ్యాపకముల వలననూ కాదు. కేవలము దైవపరమైన జ్ఞానమే పెక్కు మానసిక దుర్గుణములను మాన్పి, మనదారియందలి కష్టములను తొలగించును. మనమావిధముగా మన ప్రాపంచిక కార్యకలాపములందు దినములో చాలభాగము వరకు భగవత్పరమైన జ్ఞాపకమును కలిగియుండవలెను.

శిష్యుని ఉన్నత పురోగతులు గురువు హృదయమున నిస్సందేహముగా ప్రధానస్థానమును ఆక్రమించియుండును. వాటికొరకు గురువు కూడ తన శక్తిమేరకు శ్రమించును. అంతమాత్రమున మనము మనవంతు పనికూడ అతనికే వదలిపెట్టి వూరకుండుట సరికాదు. ఎంతమేరకు మనకు మనమే నిర్వర్తించగలమో అంతమేరకు మన నిమిత్తము అతడనవసరపు శ్రమకు లోనుగాకుండ యత్నించుట మన ధర్మము. మన కర్తవ్యమును ఎట్టి సందర్భమునను నిర్లక్ష్యము చేయరాదు
ఘజనీ మహమ్మద్కు ఆయాజ్ అనే బానిస ఒకడుండేవాడు. అతడిని ఘజనీ మహమ్మద్ ఎక్కువగా ప్రేమించే వాడు. చక్రవర్తి యొక్క ఈ ప్రవర్తన ఆయన ఆస్థానంలో యితరులకు నచ్చలేదు. "ఆయాజ్ను అంతగా ఎందుకు ప్రేమిస్తారు?" అని ఎవరో చక్రవర్తిని అడిగారు. కొంత సమయం దాటిన తరువాత చక్రవర్తి తన ఆస్థానంలో ఉన్న ప్రతి ఒక్కరిని భారతదేశం నుండి తను తీసుకువచ్చి దర్బారు భవనంలో పైనుండి వ్రేలాడగట్టిన ఎంతో

ఖరీదైన వజ్రాలవృక్షాన్ని తునాతునకలు చేయమని ఆజ్ఞాపించాడు. కాని అతడి ఆస్థానంలో ఎవ్వరు కూడ దానిని ముట్టుకోలేదు. అప్పుడు చక్రవర్తి ఆయాజ్ను పిలిచి ఆ వజ్రాల వృక్షాన్ని ముక్కలు ముక్కలుగా చేయమని ఆజ్ఞాపించాడు. వెనువెంటనే ఆయాజ్ తన ప్రభువాజ్ఞను శిరసావహించి దానిని తునాతునకలు చేసాడు. "నేను ఆయాజ్ను ఇందుకు మాత్రమే ప్రేమిస్తాను. అతడు నా ఆజ్ఞను శిరసావహించడం తన కర్తవ్యంగా భావించి లాభ నష్టాలను గురించి ఎన్నడు విచారించలేదు" అని చక్రవర్తి తన ఆస్థానంలోని వారికి చెప్పాడు. అందుచేతనే కర్తవ్యాన్ని కోరిక అని అనడానికి వీలులేదు

ఎవ్వరినీ సోదరుడు, పుత్రుడు, పుత్రిక అనుభావంతో తీసికొనకుండ, ప్రతి ఒక్కరి స్థానము, వ్యక్తిత్వముల ఎడల తగు గౌరవంతో నీ కర్తవ్యాన్ని నిర్వహించమని సలహాయిస్తే దానిలో తప్పేముంది? దాహం వేసిన వ్యక్తి నీటిని అది నీరని తెలియకుండా తీసుకున్నంత మాత్రాన అది అతడి దాహాన్ని తీర్చదా? ఒక వ్యక్తి తను ఆలోచించే దానిని, చెప్పే దానిని నిజంగా ఆచరించి తీరాలి.

## <u>DYNAMOS విద్యుత్ సృష్టికి సంబంధించిన యంత్రము (డైనమో)</u>

మనిషి ఏదో విధంగ తనలోని పశుత్వాన్ని వదిలి నిజమైన మానవుడగుటకు ఒక పద్ధతి కనుక తెలిస్తే ఎంతో బాగుంటుందని నా తీరిక వేళల్లో అనుకుంటుండేవాడిని. సృష్టిలోను, నాలోను అంతటా పరిశీలించినప్పుడు, నేను రెండు విద్యుత్ యంత్రాలను (డైనమో)లను చూసాను. మొదటిది వ్యక్తిగత సృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రం, రెండవది విశ్వసృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రం. ప్రస్తుతానికి నేను రెండవ యంత్రం జోలికి పోవడం లేదు. ఎందువలనంటే దానిని ఉపయోగించే శక్తి ఆ విశిష్ఠ యుగపురుషుడికి మాత్రమే వుందని నాకు తెలుసు కావున. సామాన్య మహాత్ములెవ్వరు దీన్ని గురించి కనీసం ఆలోచించలేదు. ప్రస్తుతం మన సంస్థలో దాన్ని ఉపయోగించగలవారు ఇద్దరు, ముగ్గురు ఉన్నారు. కాని యీ విషయంలో నేను వారికెటువంటి సూచనను యివ్వదలుచుకోలేదు. దానికి కారణం నేను వారు అక్కడ ఉండడానికి ప్రత్యేకమైన శక్తిని యివ్వాలి. లేనట్లయితే వారి యీ జీవితం దానిలో లయం అవుతుంది.

నేనిప్పుడు వ్యక్తిగత సృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రాన్నిగురించి చెప్తాను. నాగురువర్యుల అనుగ్రహం వలన దీన్ని పరిష్కరించగలిగాను. ఆయనిచ్చిన పరిష్కారం చాల మంచిది. నేను దాన్ని

గురించి భావించినదంతా కూడ సరైనదేనని నాగురువర్యులు కూడ ఆమోదించారు. ఈ పరిష్కారంలో ప్రమాదం ఏమీలేదు. అది చాల ప్రయోజనకరమైన సాధనం. దాన్ని ప్రయోగించే వ్యక్తి ఎంతో మెళకువగా ఉండాలి. పరిశీలన నిమిత్తం ఇద్దరిని తీసికొన్నాను. కాని జీవిత కాలమంతటికి కేవలం ఒక్క ప్రయోగమే సరిపోతుందా లేక కొంత విరామం తరువాత అనేకమార్లు ఆ ప్రయోగాలను తిరిగి చేయాలా అన్నది చూడాల్సివుంది. నేను ప్రాణాహుతి ప్రసారం చేసిన వారిలో మార్పుల సూచనలు కనపడుతున్నాయి; అది ఏరకం మార్పు అనేది, ఆవిషయం దృష్టిలో వున్నప్పుడు మాత్రమే. తెలిసికోడానికి వీలవుతుంది. ఈ విధానాన్ని "అణుపద్ధతి" అని అనవచ్చు.

**EAGERNESS** <u>ఆసక్తి, ఉత్సాహములు</u>

తమ స్వప్రయత్నం చేతనే ఉన్నతంగ పైకి వెడుతున్నారనే సంతోషకరమైన వార్తను ఎవ్వరూ తెస్తున్నట్లు కనబడడం లేదు. ఎక్కువ భాగం వారి కొరకు నేనే ప్రతీది చేయవలసి ఉంది. వారిని మార్గంలో ఉంచడం; దైవకృపతో వారిని ఉత్తేజితం చేయడం; వారిని శుద్ధం కావించడం; పైకి తీసికొని పోతూ అత్యున్నత స్థాయిలందు ఉంచడం. ఇదంతా ఎందువలన జరుగుతోంది; వారందరినీ అతి స్వల్ప కాలంలో అత్యున్నత స్థానమున చూడాలని ఇది నాకు ఉన్న అపరిమితమైన ఆతృతవలననే అయి ఉండవచ్చు. ఈ భావం యొక్క ప్రభావంగ నేను ఎల్లప్పుడు వారికి గల సామర్థ్యానికి మించి, ఆఖరుకు ఆకలి లేనట్లు చేసేవరకు కూడ, ఆధ్యాత్మికంగ ఆహారాన్ని యిచ్చి పోషిస్తున్నాను. దాని ఫలితంగ యింకా కావాలనే ఆకాంక్ష కొంతకాలము వరకు తగ్గి ఉంటుంది. కాని దానంతటితో కూడ, అభ్యాసికి ఉండవలసినట్టి ఆసక్తి, ఉత్సాహాలు లోపించి ఉన్నాయనడాన్ని కాదన లేము.

**EARNESTNESS** **<u>గంభీరత</u>**

పెడదారి పట్టిన మీ స్వీయ చర్యల కారణంగానే మార్గాన ఉన్న అవరోధాలు కొన్ని ప్రత్యేకంగ సృష్టించబడినాయి. కాని మీకు మనః పూర్వకంగ మీ ధ్యేయంపైనే శ్రద్ధ ఉండిన, యీ విషయాలు వాటంతట అవే కరిగిపోతాయి. మీరు హృదయ పూర్వకమైన ఉత్సాహబలంతో అందుకై నన్ను ప్రేరేపించినట్లయితే నేను కూడ మీకు యీ విషయంలో సహాయకారిగా ఉండగలను.

## EDUCATIONచదువు

నేను బాగా చదువుకున్న వాడిని కాదు కావున బహుశః "విద్య" అనే మాటకు గల నిజార్థాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నానేమో. నేను అవిద్య స్థితిలోనే జన్మించాను. ఇప్పుడు మరింత అవిద్య స్థితిలో ఉన్నాను.ఎందుచేతనంటే నా హృదయ గ్రంథాన్ని తెరిచినప్పుడు, దానిలో నాకు కనబడిన ఒకే ఒక పదం "అవిద్య".

## EGO అహంకారం

హృదయ మండలానికి అవతల చేరి ఉన్నటువంటి మనోమండలం అహంకార మండలం. దానిని దాటిన వాడు అహంకారం అత్యంత సూక్ష్మ దశను పొందిన స్థితికి చేరుకుంటాడు. ఇంకా ముందరకు వెళ్లి కేంద్ర మండలంలో ప్రవేశించినప్పుడు అహంకారం విశిష్టత్వముగా మార్పు చెందుతుంది. మొదటి దశలలో యీ వ్యక్తిగత అస్తిత్వము స్థూలమైనటువంటిదిగా ఉంటుంది. కాని ఆ మండలంలో వరుసగా వచ్చే వలయాల గుండా ముందుకు పోతున్నప్పుడు అస్తిత్వము దాని పరిపూర్ణ స్థితిని పొందేవరకు మరింత సూక్ష్మం చెందుతూ ఉంటుంది. అప్పుడు అహంకారం దాదాపు సంపూర్ణంగ నిర్మూలన అయినట్లు భావించవచ్చు.

మాయావలయాన్ని దాటినటువంటి మహాత్ములు ఉండవచ్చు. కాని వారిలో పదకొండు ఆవరణలను అన్నింటిని ఛేదించగలిగిన వారు ఒక్కరు ఉండడం కూడ అరుదు. వారిలో అనేకమంది స్థూలమైన వాటినైనా వదిలించుకోలేకపోయి ఉంటారు. ఇంక సూక్ష్మము, అత్యంత సూక్ష్మము అయినటువంటి వానిని గురించి వేరే చెప్పనవసరం లేదు. ఏది ఏమైనప్పటికి అహంకారం నుండి పూర్తిగా విముక్తులు కావడం అసాధ్యమే. ఎందువలనంటే, దైవానికి, మానవునకు మధ్య నామ మాత్రమైన భేదము ఉండవలసిన అవసరం ఉంది. వాస్తవానికి మానవుణ్ణి దైవం నుండి వేరుగ ఉంచే తెర అది మాత్రమే. ఈ తెర నిమ్నస్థాయిలలో అపరిష్కృతముగాను, స్థూలంగాను ఉన్నప్పటికి సాధకుడు మండలముగుండా పురోగమిస్తున్నప్పుడు అది మరింత సూక్ష్మము, సున్నితము అయి చివరకు దాదాపు నామమాత్రంగా ఉంటుంది. ఈ చివరి దశను నిజానికి యాత్ర పూర్తయిందనడానికి చిహ్నంగ తీసికోవచ్చు. అక్కడసాధకుడు అనంతములో లయమును పొందినట్లుగాని, పరబ్రహ్మముతో ఏకత్వమును సాధించినట్లుగాని భావించవచ్చు. కాని అటువంటి వాడు, నిజానికి అరుదే అయినప్పటికి, బహుశః అనేక యుగములలో ఒక్కసారే ఉనికిలోకి వస్తాడు;

అది కూడ ప్రకృతి తన కార్య నిర్వాహణకై భూమిపై ఆయన ఉనికిని కోరినప్పుడు మాత్రమే ఆయన వస్తారు. అహంకార, ప్రజ్ఞ యొక్క చివరి దశను పొందడానికి మీరు ప్రయత్నం చేయాలని ప్రోత్సహించడానికి మాత్రమే నీకు దీనిని వ్రాయడంలో గల నా ఏకైక ఉద్దేశం. అక్కడ దాదాపు అవ్యక్తిత్వము(non-entity) వరకు తగ్గుతుంది.

## **EGOISM అహంభావం**

ప్రజలు అహంకారము వెంటబడుచున్నారు. వారు దానికి బలియగుదురు. అది స్థూలశరీరాకారముగా గాని లేక దానికంటే అంత్యస్వరూపములో గాని ప్రత్యక్షమగుచున్నది. భగవంతుని తెలిసికొనుటలో నిదియొక ఆటంకము. అది హృదయ ప్రాంతములో ప్రారంభమగును. ఈ ప్రాంతము దాటగానే దాని స్థూల్యబలము తగ్గును. మరొక విధముగా చెప్పవలెనన్న, హృదయప్రాంతము దాటిన వారికి కర్తృత్వభావముమీది మమకారము తగ్గిపోవును. అప్పుడు మనోప్రాంతములో వారు ప్రవేశింతురు. ఈ ప్రాంతములోని అహంకారము చాల సున్నితమైనది. పరిశుభ్రము చేయబడిన అహంకార స్వరూపమే కాని దోష మెప్పటికిని దోషమే. దాని నివాసమైన మనోప్రాంతములోనికి వచ్చినప్పుడు దాని శక్తి పెరుగును. ఎందువల్లననగా దానితో వెళ్ళి, కంపనముల రూపములోనున్న చైతన్యమునుండి, శక్తిని బొందుదువు. ఇప్పుడు నీ గమ్యస్థానము ఉండవలసిన రీతిగా నున్నచో, దానిని పొందగల దీక్ష దృఢమై స్వచ్ఛముగా నున్నచో, కేంద్ర ప్రాంతమునుండి శక్తిని పొందుట ప్రారంభింతువు. ఆ ప్రాంతము ముందుకు పోదగిన మార్పుచేయును. కేంద్ర ప్రాంతములోనికి చొచ్చుకొని పోయినచో నది ఐక్యమైనట్లు తోచును. ఆ స్థానములో నీ శరీరమును విడుచువరకు నది ప్రాబల్యము వహించియుండును. అక్కడ భావము యుండదు. ఒక విధముగా నీవు నగ్నముగా నుందువు. అందుచే అహంకారము కూడ నగ్నముగనే కనప్పట్టును. అది తుదకు ముక్తజీవుల అస్తిత్వమగును. అప్పుడది దాదాపు నశించినదనియే చెప్పవచ్చును. వివిధ రంగములలోని అహంకార స్థితులు నిర్ణయించుట ప్రజలకు తెలియజేయుటకై యీ విషయమింకను కొంత చెప్పుట అప్రస్తుతము కాదని తలంతును. అహంకారమను భావము శరీరమునుండి పుట్టును. దీని ప్రభావముతో నీవేపని చేసినను స్థూలస్వభావము కలిగి, నీవే (శరీరమే) చేయుచుంటివని తలంతువు. ఇది అహంకారము యొక్క అధమ లేక అనాగరిక దశ. ఈ దశలో మనుష్యుని దృష్టి శరీరముపై నుండును. చూచునది, చేయునది శరీరముగనే భావించి దానిని అధిగమించి దూరము పోలేడు. భౌతిక శరీరము తప్ప యితర అభిప్రాయము అతనికుండదు. ఇది

ప్రపంచములోని సామాన్య మానవుల స్థితి. ముందుకు పోయినకొలది, లోక వ్యవహారముల నడపునది నీ శరీరముకంటె నన్యవస్తువేదియో నీలో కలదని తెలిసికొనగలవు. ఇది అహంకారము యొక్క రెండవస్థితి. ఇక్కడ వ్యక్తి దృష్టి భౌతిక శరీరమునుండి అంతర్గతముగా మరలును. వివిధ మనుష్యులు వారివారి ఆలోచనలు విశ్వాసములను బట్టి వివిధములుగ భావింతురు. కొంతమంది ఆత్మయే అన్ని పనులు చేయుచున్నట్లును, శరీరము కార్మికుని చేతులలో పనిముట్టువలె మాత్రమే ఉన్నట్లు భావించెదరు. కార్మికుడే నిజముగా పనిచేయువాడు. పనిముట్లు అతని సహాయము కొరకు మాత్రమే! అట్లే ఆత్మయే నిజముగా పనిచేయుచున్నది. శరీరము కాదు. కొంతమంది వారి దర్శమైన మనస్సో, దైవమో, గురువో నిజముగా పనిచేయించువారని తలంతురు. ఇక్కడ భౌతిక శరీరము పనిచేయుచున్నదన్న అభిప్రాయమే మరువబడును. ఇంకనూ ముందునకు పొమ్ము! యే పని చేసినను శరీరముచేత గాని, లేక పైన సంగ్రహింపబడినట్లు శరీరమందలి మరియే యితరముచేత గాని చేయబడనట్లుగా తెలిసికొందువు. ఇప్పుడు సరియైన మార్గమునకు వచ్చి పనిచేయు కర్తను గురించి ఆలోచింపక పని తనంతటనదే జరుగుచున్నట్లు తెలిసికొందువు. కర్త శరీరము కాదు. మనస్సునూ గాదు లేక మరియే యితరమునూ గాదు. ఏదో మార్గమున పని దానంతటదే జరుగుచున్నది. ఈ స్థితిలో నెట్లు జరుగుచున్నది? ఎవరివలన? దేనిగుండా? అను ప్రశ్నలు మనస్సులో మెదలవు. ఇంకను ముందుకు పోయిన పనిచేయబడుచున్నదన్న భావము వుండదు. ఒక పనిచేయుటకు ముందుగాని, తరువాత గాని, ఏమి జరుగుచున్నది తెలియక, ప్రకృతి అవసరముననుసరించి ఏది ఎప్పుడెట్లు జరుగవలెనో అప్పుడు అది జరుగుచుండునని మాత్రమే తెలిసికొందువు. ఈ విషయము ఈ క్రింది ఉదాహరణమువలన చక్కగా నర్థమగును. ఒక మనుష్యుడు నిద్రించుచున్నాడు. నిద్రలో అతనిని దోమలు, చీమలు కుట్టును. లేక శరీరముపై కండూతి కలుగును. వెంటనే అతని హస్తమచటికి పోయి అవసరానుగుణముగా పని నెరవేర్చును. అతడు మాత్రము నిద్రావస్థలోనే యుండును.

ఇప్పుడతనికి ముందుగాని, అప్పుడు గాని, తరువాత గాని జరిగిన విషయము గుర్తుండదు. మేల్కొనిన తరువాత దాని గురించి ఏమియు జ్ఞాపకముకూడ నుండదు. ఈ మేల్కొనియూ నిద్రించువాని స్థితిని పొందునపుడు దానిని కొనసాగించి, అవసరానుగుణముగా పనిచేయుము. పనిని గురించి గాని, దాని కర్తను గురించి గాని ఆలోచింపకుము. అప్పుడు ఆ పనుల యొక్క ముద్రలు నీపై యుండవు. మరి కొలది దూరములో అదియొక గుర్తుగా మారును. ఈ అహంకారము యొక్క వివిధావస్థలు కేంద్ర

ప్రాంతములో ప్రవేశించునపుడు దాదాపు నశించును. నేను చెప్పిన అస్తిత్వము, ముక్త జీవుల అస్తిత్వము యింకను కూడ మిగిలియే యుండును. సర్వమూ నశించి మహాప్రళయమున మాత్రమే అది అదృశ్యమగును. అప్పటికినీ శూన్యమని పిలువబడునట్టిది మిగులును. ముక్తజీవుల గుర్తులు గాని, మిగిలిన చరాచర ప్రపంచపు గుర్తుగాని లేక సమస్తమూ ఏకీభవించి వ్యక్తిత్వ అస్తిత్వములు బాయును. ఇది ఒక అస్తిత్వముగా నిలబడి సమయమురాగానే మరల క్రొత్తగా సృష్టి కార్యక్రమము సాగించును.

మనలను మనము గొప్పవారము అనుకుంటే మనం చేరవలసిన గమ్యానికి అడ్డుగోడ నిర్మించుకుంటాము. మనము బంధాన్ని సృష్టించుకున్నామన్న మాట. అది మన మార్గంలో ప్రతి బంధకంగా నిలుస్తుంది. మనలను మనం అధికులం అనుకున్నప్పుడు కలిగే హాని యేమిటి? ఇతరులను తక్కువగా చూడడం ప్రారంభిస్తాము. మనము కష్టపడి పయనించవలసిన మార్గం కూడా మూసుకుపోతుంది. నిజానికి మనం ధ్యేయాన్ని కోల్పోయి దారి తప్పినవారమవుతాము. ఒక వ్యక్తి ఒక ప్రత్యేక విషయంలో వేరొకనికంటే గొప్పవానిగా భావించినచో అది అనేక రూపులు దాల్చి అహంభావాన్ని పెంచుతుంది. దానివల్ల మనకు లభించేది యేమీలేదు. మనమనస్సులో ఆత్మస్తుతి జరుపుకుంటాము. ఇలా వుండి మనం యెంతో పోగొట్టుకుంటాము.

## <u>ELAN VITAL సృజనాత్మకత</u>

నీవు యిప్పుడు గమ్యాన్నిమార్గదర్శిని కూడ తెలుసుకున్నావు. నీ సంకల్పాన్ని దృఢంగ 'దానితో" (That) అనుసంధించడం తప్ప యిప్పుడు చేయవలసింది ఏదీ లేదు. ఈ అనుబంధం బలంగా వృద్ధి పొందినప్పుడు, ఎవరికి యీ అనుబంధం ఉంది, దేనితో ఉంది అనేది తెలుసుకోవడం కష్టమవుతుంది. శారీరక ప్రజ్ఞ (Consciousness of body) వీడిపోయి అసలు వస్తువే మిగులుతుంది. మనం దాన్ని జీవశక్తి అని అనవచ్చు. దీనికి పద్ధతి పైన చెప్పిందే అవుతుంది. లక్ష్యాన్ని నిశ్చయంగా ఛేదించడానికి గురువు సహాయం తప్పనిసరి. ఇందుకు శరీర ప్రభావము యొక్క భావ ముద్రలు పడకుండ తప్పించుకోవడం కూడ అవసరం. ఇది జరిగిన తరువాత కొత్త సంస్కారాలు ఏర్పడడం నిలిచిపోయి, అవి వృద్ధిచెందడం అంతమవుతుంది. దీనికి గల ఒకే ఒక పద్ధతి నీకు యిదివరకే నిర్దేశించినట్టి ధ్యానం.

## **ELEMENTS** (ఘనపదార్థం) పంచభూతములు

పైనుండి క్రిందికి దిగి వచ్చినదంతా వ్యాకోచం చెందింది. దేనిని చూసినప్పటికి, ఏది అనుభవానికి వచ్చినప్పటికి పరిస్థితి నిండుకుండలోని నీరు ఒలికినప్పుడు అది ఏవిధంగా విస్తీర్ణంలో పెరుగుతూ పోయిందో ఆవిధంగా అయింది. పొంగి పొరలే యీ ప్రవాహాన్ని పట్టి గ్రహించుకొనడానికి మన ఋషులుండిరి. అది కాల ప్రారంభం కావున వారి దృష్టి కూడ అటువైపే ఉంది. అప్పటివరకు వారిలో ఎటువంటి సంస్కారాలు లేవు. ఆ వస్తువు ఏవిధంగా ప్రకాశించి మెరిసిందో సరిగ్గా అదేవిధంగా వారి గుర్తింపులోకి వచ్చింది. ఒకరి దృష్టి ఎక్కువ పరిమాణాన్ని దాల్చిన ఆ ఘనపదార్థం వైపుకు మరలింది. ఇంకొకరి దృష్టి తక్కువగా ఉప్పొంగి పొరలే ధారవలె ఉన్నదాని పైపడింది. ఆ ఘనపదార్థం ఏమై ఉంటుంది? ప్రతివ్యక్తి అవసరాలకు అతిముఖ్యమైన విషయాలే అవి. అందుచే, వారు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, సూక్ష్మ విషయాలను మరింత సూక్ష్మస్థితిలో ఉన్న ఋషులకు వదిలారు. నిజానికి అగ్ని, నీరు, వాయువుల అవసరాలు ఉన్నాయి. వాటి వేగానికి అనుగుణంగా వారు అప్పుడప్పుడు పని చేయవలసి ఉంది. ఋషులు వీటిని మాత్రమే స్వీకరించారు. తమ ఆంతరంగిక స్థితిలో ఒకానొక మలుపును సృష్టించి దాని ఫలితంగా ఏ ప్రదేశంలో దట్టమైన ధారాప్రభావం ఉందో అక్కడనుండే వారు వాటిని కదలికను యిచ్చారు. అందువల్లనే అగ్ని, వాయువు మొదలైనవి ఏ ప్రదేశంతో అనుసంధింపబడి ఉన్నాయో, ఎక్కడ దట్టమైన ధారా ప్రభావం తగినంతగా ఉందో అక్కడనుండి మాత్రమే వాటికి ప్రేరణ యీయబడింది. ప్రథమంగా ఆ దృష్టి ఆత్మశక్తితో నిండి ఉన్న పంచభూతాలను చేరిందని నా వినమ్ర పూర్వక అభిప్రాయం. అందుచేతనే ప్రారంభంలో జీవితాన్ని నిలిపి కొనసాగించడానికి అవసరమయ్యే ఫలితాలను యిచ్చే మంత్రాలు మాత్రమే రచింపబడినాయి. అది కూడ ముఖ్యమైన విషయమే.

అగ్ని, గాలి మరియు ఇతర మూలకాలు ఎలా ఆవిర్భవించాయి అనే అంశాన్ని గ్రంధాలలో తగినంతగా వివరించినందున నేను దానిని తీసుకోను.

## EMBLEM చిహ్నము




ఉత్తరప్రదేశ్లోని ఫతేగడ్ నగరమునకు చెందిన సమర్ధగురు మహాత్మ రామచంద్రజీయను దివ్యాత్మపేర వారి పూజ్యస్మృతి చిహ్నముగా 'శ్రీ రామచంద్ర మిషన్' అను ఆధ్యాత్మిక సంస్థ స్థాపింపబడినది. ఈ సంస్థ అనుసరించు విధానమునమునకు సంబంధించిన సమగ్ర రేఖా చిత్రమే ఈ చిహ్నము. ఈ సంస్థ అనుసరించు విధానము సహజ మార్గ మనబడుచున్నది.

అడుగున నున్న స్వస్తిక చిహ్నము మనము ఆధ్యాత్మిక యానము మొదలు పెట్టు స్థానము. కష్టములు అడ్డంకులనెడి పర్వతములను ఛేదించి, ప్రకృతి స్వయముగా వైచిన బాటయే సహజ మార్గము. ఈ మార్గము ననుసరించి పురోగమించుట యందు మన మాచరించు పలురకములైన విధులు, విధానములు, సాధనల యొక్క స్థానమీచిహ్నము. మానవసాధ్యమగు మహోన్నత స్థానమును పొందువరకు అడుగడుగున సూక్ష్మ తరమగుచు సూర్యచంద్ర మండలములకు కడుంగడు ఉన్నతమైన మనము భిన్న రూపములు ధరించిన స్థూలత్వమునకు సంబంధించిన వివిధములైన ఛాయా కాంతి గోళముల ద్వారా పయనింతుము. ఉదయించుచున్న సూర్యుని వలన జనించిన కాంతిగోళము పవిత్రమూర్తియగు సమర్ధగురు రామచంద్రజీచే ప్రారంభించబడిన నూతనాధ్యాత్మిక శకమును సూచించును. సహజ మార్గమును చేపట్టి పయనించునపుడు మొదటి నుండి గల మండలములన్నిటిని నాక్రమించుచు, ఇది విశ్వమంతయు వ్యాప్తమైయున్నది.

సృష్టికి పూర్వమంతటను వ్యాపించియున్నది అంధకారమని చెప్పవచ్చును. అంధకారమనగా కాంతిలేమి - కాంతిలేమి యనగా అంధకారము. కాంతిలేని చోట ఏముండును ? దానిని అంధకా మనవచ్చును. సమస్తము సమాప్తయిన చోట నేమి కానవచ్చును ? శూన్యమను టొక్కటే దానిని తెలుపుటకగల మాటయనవచ్చును. కాని

అంధకారము, శూన్యమను మాటలయందు, ఏదో యింకను అచ్చునున్నదను భావముండుటచే యదార్థ విషయమునకు కడు దూరమే. పైన చెప్పిన పరివర్తన రహితశాశ్వత విషయమును సూచించుటకు 'కాంతి లేమియు', 'అంధకార రాహిత్యమును' అనుట బహుశ సరిపోవచ్చును; అట్టి స్వచ్ఛ పరిపూర్ణస్థితి నుండి ప్రస్తుత స్థితికి మనము పరిణామము చెందితివి చిహ్నము యొక్క పైభాగమున కనబరచిన ఆ స్వచ్ఛ పరిపూర్ణ స్థితిని శాశ్వత ప్రశాంత గోళమని పిలువచ్చును. అచ్చట కాంతి గాని, అంధకారము గాని లేదు. దాని క్రిందుగా 'సత్యపధము' కలదు. అచ్చసత్యమే ప్రధానముగా నుండును. అందువలన అది కాంతివంతమైన ప్రదేశము అయినను ఆ కాం అతి సూక్ష్మము.

## **ENDEAVOUR ప్రయత్నం**

మనం బహిర్ముఖులుగా ఉన్నంత కాలం మన కన్ను లోపలికి మళ్లవు.
శాంతి, ఆత్మానందస్థితి వెల్లివిరుస్తుంది. దైవ చింతనవల్ల భక్తి, ప్రేమ ఈ అభివృద్ధి పట్ల అనురాగాన్ని పెంపొందించు కోవటమే మీ పని మరియు మీ కర్తవ్యము అని నేను ఖచ్చితముగా చెబుతాను. ఇది చేయలేక పోతే, సేవాధర్మంతో మెలిగే అభ్యాసి నెరవేర్చవలసిన వాటిని పొందలేరు, వాటిని నిర్వర్తించనూ లేరు. దీని ద్వారానే మీ కర్తవ్య విమోచనము పూర్తగును. మన దృష్టిని మనం అంతర్ముఖంగా త్రిప్పుకొంటూ ఉంటామన్నది మహత్తర సత్యం. దీనిని ఇలా నిర్వర్తించడం వల్ల మనం అదేస్థానంలో, అంటే ఏ చోటినుంచయితే మనకు సారము వచ్చిందో ఆ చోట స్థిరంగా ఉంటాము. అంటే నిజమైన 'భాండాగారము' మీద మన ముద్ర వేస్తాము. ఇప్పుడు ఈ విస్తరణ విధానాన్ని పెంపొందించుకొనటం మన చేతుల్లో ఉన్నది. మనం దేవుని ధ్యానించటం సాధన చేస్తున్నప్పుడే ఈ విస్తరణ విధానం జనిస్తుంది. ఈ ప్రయత్నం మన దృష్టిని మరింత అంతర్ముఖం గావిస్తుంది. దైవాన్ని పొందుటకు నిజమైన తపన మీలో పెరిగితే విజయం సాధించటానికి అట్టే సమయం పట్టదు. మీరు పరమానందం కొరకు సాగుతుంటే, నేను, మీ తపన గురించీ, నిర్విరామత గురించి చెబుతున్నాను. కానీ, సోదరులారా! ఈ తపన, నిర్విరామతల్లో లభించే ఆనందం, శాంతిలో పొందలేము. ఈ నిర్విరామత పెరిగి ఓ స్థాయిని చేరుకొనేటప్పటికి, అది శక్తిస్థాయిని అధిగమిస్తుంది. అప్పుడే నిజమైన శాంతి ఆవిర్భవించటం మొదలవుతుంది.

## **ENERGY శక్తి**

మానవుడు సహజసిద్ధంగా తాత్వికుడనే నీ అభిప్రాయం సరియైనది. దానికి నిదర్శనాలున్నాయి. శిశువు జన్మించిన తరువాత కొంచెం చూడడం

ప్రారంభించగానే ఒకవిధమైన ఆశ్చర్యానుభూతి వస్తుంది. ఇదే సర్వ భౌతిక, ఆధ్యాత్మిక, ఆధ్యాత్మిక శాస్త్రాల సారాంశం. కొందరు వ్యక్తులు పళ్లను తింటూ వాటి రుచి భోగాన్ని అనుభవిస్తూ ఆనందిస్తారు, మరికొందరు చెట్లను లెక్క పెట్టడం ప్రారంభిస్తారు. కాని వీటన్నిటికి ఆధారం ఆశ్చర్యమే. శాస్త్రజ్ఞులు జటిలమైన భౌతిక పదార్థంలో మునిగి ఉంటారు. అన్వేషకుడు దీనిని సకల స్వరూపాలకు మూలమైన స్వరూపాన్ని చేరుకుంటాడు. పాషాణం (arsenic) లక్షణం మనకు తెలిసినప్పుడు, అది కలిసిన ప్రతి వస్తువు విషం అవుతుందనే నిర్ణయానికి వస్తాం. లేదా దానితో కలిసిన ప్రతివస్తువు విషపదార్థం అవుతుందని కూడ అనుకుంటాం. కేవలం యీ విషమే వస్తువులను విషంగా మారుస్తుంది. ఎందుచేతనంటే పాషాణం యొక్క యీ లక్షణం దానితో కలిసిన పదార్థపు ప్రతి అణువులోను నిండి ఉంటుంది. అదేవిధంగా భౌతిక పదార్థంలో శక్తి పని చేస్తోంది. ఆత్మ "సర్వముతానే" అనేటటువంటి స్థితిగాను, "తాను తప్ప సర్వం నాస్తి" అనేటటువంటి స్థితిగా కూడ ఎందుకు భావింపబడుతోంది అనే నీ సమస్యను యీ ఉదాహరణ పరిష్కరిస్తుంది. అభ్యాసి కూడ తన ఆధ్యాత్మిక ప్రగతిలో మహాప్రళయానంతరం, ఆఖరుకు పదార్థం కూడ ఏవిధంగా మిగిలి ఉండదో అటువంటి శూన్యస్థితిని పొందుతాడు. ఎందుకంటే, ఏదైనా మిగిలి ఉన్నట్లయితే, మహాప్రళయమన్న పేరే దానికి తగదు. పదార్థం శాశ్వతమని నేను భావించను. ఆత్మమాత్రమే శాశ్వతం. అదొక్కటే అన్నిటికి కారణమైనప్పుడు "అది తప్ప మరేదీ మిగిలి వుండని సమయం ఆసన్నమవుతుంది. విశ్వసృష్టి సమయంలో పదార్థం ఏర్పడిందని ఆవిధంగా నిరూపించబడింది. పూర్వం ఈ పదార్థం ఏమిటి? అది ఘనపదార్థం ఏర్పడేటట్లు చేసే మధన క్రియలు. ప్రతి విషయం గుండ్రంగా కనపడుతుందని చెప్పడంలో ఎంతో చక్కటి తత్వం దాగి వుంది. ఆ మహాశిల్పి శక్తిని వినియోగించి విశ్వాన్ని సృష్టించాలని సంకల్పించినప్పుడు చలనాలు వలయాకారంలో ప్రారంభమై ఒక వర్తులాన్ని స్థిరంగా ఏర్పరచాయి. అందువలనే శక్తి పనిచేయగలుగు తోంది. నీవు ప్రాణాహుతిని ప్రసారం చేసేటప్పుడు కూడా నీ శక్తి వలయాకారంలో పనిచేస్తుంది. దానివలన అభ్యాసి ప్రభావితుడవుతాడు. మనం ధ్యానం చేసేటప్పుడు సత్సంగీకులను వలయాకారంలో కూర్చొండబెడుతాము. ఎందుచేతనంటే యిది కూడ మనకు సహాయపడవచ్చు. కాబట్టి ఈ శక్తి కేంద్రీకరించబడినప్పుడు అది ఘనపదార్థమని తెలియబడింది. ఇది చలనశక్తి కారణంగానే జరిగింది. అభ్యాసి ఆపాదమస్తకం ఆత్మశక్తిగా తయారగుటకు ఈ ఘనత్వాన్ని అతడినుండి తొలగించాల్సి వుంది. మౌలానా రూమీ రాజు, యోగి కూడ. అతడు షమితాబ్రెజ్ యొక్క శిష్యుడు. అతడివిధంగా అన్నాడు "ఆయన తాను సర్వస్వతంత్రుడిగనే ఉన్నాడు మరియు ఆయన చేతనే బంధించబడ్డాడు కూడ". నిజానికి ఇది

అస్తిత్వముయొక్క ఏకత్వాన్ని వివరిస్తుంది. కానీ నాకు దీంట్లో నమ్మకం లేదు. విశ్వ ప్రకటన అంతా ఒకటేనని మాత్రం నమ్ముతాను. ఏమైనప్పటికీ శక్తి మరొకమలుపు తీసుకుందనే యదార్థాన్ని యిది తగినంత వెలుగులోకి తీసుకువస్తుంది.

## ENSHROUDED కప్పబడిన

ప్రాచీన కాలం నుండి భగవంతుని సాక్షాత్కారం మానవ ప్రయత్నం (పురుషార్థం) మరియు అస్తిత్వం, ప్రత్యేకించి భారతదేశంలోనే లక్ష్యంగా ప్రచారం చేయబడింది. కానీ భగవంతుని భావన వలె (అంటే, అంతిమ వాస్తవికత) భగవంతుని సాక్షాత్కారం యొక్క ఆలోచన కూడా అటువంటి రహస్యపు పొరలలో కప్పబడి ఉంది, హేతుబద్ధమైన మరియు విజ్ఞాన శాస్త్రం యొక్క నిజాయితీగల వ్యక్తి ఈ పదాన్ని ప్రస్తావించినప్పుడు అసహ్యంగా భావించడం ప్రారంభిస్తాడు.

వీధులలో తిరిగే సాధువులు, సన్యాసులు చూపే తప్పుడు ఆకర్షణలు మన గ్రహణ శక్తిని అత్యంత స్థూలమైనట్టి భౌతిక రూప సంబంధమైన అసత్య భావాలతో కప్పివేసి, ప్రజలను స్థూలమైన రూపాలకు, పద్ధతులకు దిగజార్చినాయి. ప్రజలు వాటిలోనే గట్టిగ నిమగ్నమై పోతారు. తమను తీర్చిదిద్దుకోవడం వారి శక్తి సామర్థ్యాలకు మించిన పని. ఈ విషయంలో వారు ఏమి చేయకుండావుండి వుంటే ఎంతో బాగుండేది. అందువలన అవకాశం వచ్చినపుడు వారు నిజమైన గురువుకు తమనుతాము అర్పించుకోగలిగి వుండెడి వారు. తయారైన అందంగా లేని కర్ర వస్తువులకంటె, తయారు కాని కర్ర ముక్క ఎంతో మేలు. దానికి కారణం తయారైన కర్ర వస్తువులను కోరుకున్న సరైన రూపంలోకి మార్చడం యించుమించుగా అసాధ్యం. ఈ కారణంగా అధఃపతనం దాదాపు పూర్తయి, దైవవిరుద్ధమైన విషయాలు, విధానాలు పవిత్రమైనవిగాను, దైవ సంబంధమైనవిగాను భావింప బడుతున్నాయి.

## ENTANGLEMENTS చిక్కులు

ఒక నాట్య ప్రదర్శనలోని కీలుబొమ్మల వలె మనం ఆడుతున్నాము. మనం మాత్రమే దాన్ని ఆనందిస్తున్నాము. మనం దాని అకర్షణలలో ఎంత లీనమై పోయామంటే దానిలో మనం గట్టిగా పాతుకొని ఉన్నాము. బయటపడాలనే భావం భావం ఎప్పటికైన కలిగినట్లయితే, మనం చిక్కుకొని ఉన్న ఆ పాశం మనకు బాగా బలమైన బంధం అవుతుంది. దాన్నుండి

బయట పడాలని మనం ఎక్కువగా కోరుకుంటున్న కొలది మనపై దాని పట్టు మరింతగా బిగుస్తుంది. మన ప్రయత్నాలన్నీ నిష్ఫలమవుతాయి. ఆకర్షణీయమైన యీ వినోదం మన దృష్టిని దాన్నుండి మరల్చనీయదు. దాన్నుండి బయటపడ్డానికి సాధ్యమయ్యే మార్గం ఒకే ఒకటుంది. అదేమిటంటే దాని మూల కారణాన్ని పరిగణించి దాన్నే పరతత్వంగ భావించాలి. మనం దాని మూలాన్ని మన ఆలోచనలోకి పదేపదే తీసుకుంటున్నప్పుడు, అదే భావం మన హృదయంలో స్థిరపడుతుంది. దీనినే స్మరణగ తీసుకోవచ్చు. కాని యిది మూలముతో కలుపబడింది. కావున మన ఆలోచన పరతత్వము వైపు వెడుతుంది. దీన్నే మనం ధ్యాన సాధనవలన వృద్ధి చేసుకుంటాము. మనం దాన్ని చేయడం ప్రారంభించినప్పుడు, ఆ మూలమునుండే సహాయం క్రిందికి ప్రవహిస్తుంది. నీవు దానితో సంబంధాన్ని ఏర్పరచుకున్నప్పుడు, బాహ్యాకర్షణలు వాటంతట అవే మాయమవుతాయి. నీవు అభ్యాసం చేయడానికి నిర్ణయించుకోవడం మంచిదే, కాని అది సఫలం కావడం కూడ నీపైనే ఆధారపడి ఉంది. సత్ తత్వం యొక్క భావము నీలో లోతైన ముద్రను వేసినట్లయితే, ధ్యానం దానంతట అదే మొదలై తీరుతుంది.

## <u>ENTERPRISE సాహసకృత్యము</u>

గురువర్యులు మీ ఆధ్యాత్మికోన్నతికి కావలసిన నిజమైన భావాలతో మిమ్మల్ని ఉత్తేజపరుస్తూ మీకు తెలియకుండానే మీకెంతో చేస్తారు. కాని అప్పుడు మీవైపునుండి కూడ నిజమైన ప్రతిస్పందన ఉండాలి. మిమ్మల్ని పైపైకి నెట్టాలనే భావం తీవ్రంగా ఆయనలో కలిగేటట్లు మీరు చేయాలి. ఈ ఉద్యమంలో నీపాత్ర వాస్తవానికి అదే. అందుకు మీరు తీవ్ర ప్రేమ భక్తులను పెంపొందించుకొనాలి.

## <u>ERUDITION పాండిత్యము</u>

శాస్త్ర గ్రంథాలనుండి సేకరించిన జ్ఞానం యదార్థానికి ఏవిధంగాను జ్ఞానం అనిపించుకోదు. అది యితరుల అనుభవంపై ఆధారపడిన పాండిత్యం, మేధాశక్తి ఘనత మాత్రమే, కాని ఆత్మానుభవంతోను, హృదయంతోను సిద్ధించుకున్న అనుభవాత్మక జ్ఞానం కాదు. అసలు జ్ఞానాన్ని నిజంగా అన్వేషించేవారికి ఇది మార్గాన్ని చూపే దీపం అవ్వాలి. నావిషయంలో ఆవిధంగానే జరిగింది. శాస్త్ర జ్ఞాన ప్రాప్తికి ప్రయత్నించడానికి మారుగా జ్ఞానానికి, పరిపూర్ణతకి నిలయం అయిన నాదివ్య గురువర్యులైన ఆయన అన్వేషణలోనే నేను ఎల్లప్పుడూ వున్నాను. ఈ కారణంగానే నేను నా ఆలోచనలు, పలుకులు అన్నింటిలోను సత్ తత్వంనుండి ఎన్నటికి

దూరం కాలేదు. నా గురుదేవులపై నాకున్న ప్రేమ యొక్క అంతాన్ని దర్శించాలనే దహించి వేస్తున్న ఆకాంక్షతో నేనీ రంగంలో ప్రవేశించాను. అది నాకు సంపూర్ణంగా నెరవేరింది.

## ETIQUETTE మర్యాద

"దుఃఖం గురించి ఫిర్యాదు చేయవద్దు, ఎందుకంటే అది మర్యాదలకు దూరంగా ఉంది. బాధలు లేకుండా ఆనందం పొందలేము"(కవి).

## EVOLUTION పరిణామం

ఈ సమస్యా పరిష్కారము అన్వేషించుటకై మన వ్యక్తిత్వమెక్కడ ప్రారంభమైనదో పరిశీలించ వలయును. స్థూలాతిస్థూల రూపముననున్న యిప్పటి మన వ్యక్తిత్వము ఆకస్మికముగాని, ప్రమాదవశాత్తు వలన కాని కాదు. అది యొక క్రమానుగత పరిణామ ఫలితము.

## EXCHANGE మార్పిడి

నేను నీనుండి ఎంతో పనిని తీసికోవాల్సివుంది. నీమీద కూడ నేనెంతో పని చేయాల్సి వుంది. ఆవిధంగ తీసికొనడం, యివ్వడం రెండు కూడ యిమిడి వున్నాయి. ఇచ్చిపుచ్చుకోవడం దొంగతనం కాదు" అనే సామెత ఆంగ్లంలో వుంది. నీ తీరిక సమయంలో నీవు దైవస్మరణ తప్పక చేయాలి. దాన్ని కొనసాగిస్తూ వుంటే నీవు కొన్ని మార్పులు జరుగుతున్నట్లు గమనించవచ్చు. ప్రస్తుతం నేను దీన్నిప్పుడే ప్రారంభించాను. భవిష్యత్తులో ఇది నీకు అవగతం కావచ్చని ఆశిస్తున్నాను. దీనికి నీవు "అంతరిక్షంలో పని చేయడానికి సిద్ధం కావాల్సి వుంది.

(నేను సర్వదా సంసిద్ధుడనై వున్నాను. కాని యింతవరకు ఎవ్వరు కూడ తన పాత్ర అంచువరకు పూర్తిగా నిండించుకొనే స్థాయికి రాలేదు.) నావద్దనున్న సర్వస్వాన్ని దోచుకొని, దానికి బదులుగా వారివద్దనున్న సర్వస్వాన్ని యిమ్మని అభ్యాసీలను తరచు అడుగుతాను. న్యాయంగా యిచ్చి పుచ్చుకోవడం దోపిడీ కాదు. వారికి చెందిందేదో యిప్పుడు చూద్దాం. జనక మహారాజు, అష్టావక్రుల కథ మనస్సులో వున్న వారు అది “మనస్సే” అయి ఉంటుందని వెంటనే ఊహిస్తారనేది స్పష్టమైన విషయం. కాని నా భావం అది కాదు. దానికి కారణం మనస్సును యిచ్చి వేయడానికి జనకమహారాజు అంతటి వానికి, దానిని స్వీకరించడానికి అష్టావక్రుడంతటి వారికి మాత్రమే సాధ్యపడుతుంది. అటువంటి సాహసం చేయడానికి నేను

అష్టావక్రుడను కాను. వాస్తవానికి వారికి చెందేది ఏమంటే సంస్కారాల రూపంలో తమ సముపార్జితాలుగా యింతవరకు చేర్చినదే. తరచుగా జనులు వారి సముపార్జితాలన్నింటితో గురువు యొక్క ఆవరణలో ప్రవేశించి, దాని మూలంగా చాలా ఆలస్యానికి కారకులవుతారని నేను "సత్యోదయము"లో చెప్పివున్నాను. సముపార్జితాలు అనేవి వారే స్వయంగా సృష్టించుకొని, వాటిలో గాఢంగా మునిగి వున్నారు. దైవం పూర్తిగా నిరామయుడు; సర్వరహితుడు. అందువలన తాను కూడ ఆ విధంగా అయినప్పుడు మాత్రమే ఆయనను చేరగలడు. ఈ విషయాన్ని యింతకు మించి పొడిగించదలుచుకోలేదు. మీరందరు వివేకము, పాండిత్యం కలవారు. మీరు మీ విద్యుక్త ధర్మాలను బాగా అర్థం చేసికోగలరు. దైవ శోభ అద్దం వలె నిర్మలంగా వున్న హృదయంలోనే ప్రతిబింబిస్తుంది. మీ జీవిత సమస్యను పరిష్కరించడానికి కావలసిన సామర్థ్యాన్ని భగవంతుడు మీ అందరికి అనుగ్రహించుగాక!

## <u>EXCUSES సాకులు</u>

తరచుగ ప్రజలు తమ ధ్యాన సాధనను సక్రమంగ చేయకపోవుటకు సాకులు చెబుతారు. తాము దుఃఖాలు, కష్టాలు, వ్యాపకాలతో సతమత మవుతున్నామని చెబుతారు. దీనిని బట్టి దృష్టిని పెడదారి పట్టించే వ్యాపకాలన్నిటినుండి విముక్తి పొందినప్పుడు మాత్రమే తమ ధ్యానాభ్యాసాన్ని కొనసాగించగలమని వారు భావిస్తారు. నిజానికి నేను నా శక్తిని, యిచ్చను ప్రయోగించి వారి దుఃఖాలు, కష్టాల బారినుండి విడిపించి మార్గంలో వారిని సుస్థిరంగా నిలపాలని వారాశిస్తారు. అప్పుడు మాత్రమే వారు అనుసరించడానికి, అభ్యాసం చేయడానికి సిద్ధపడతారు. నేను ఏవిధంగాను వారి వాదాన్ని కాదనలేను. కారణం నేను దీనికి ఆదర్శంగా వుండలేకపోయినాను. వాస్తవానికి నేను గట్టిగా చెప్పదలచినదంతా ప్రజలు కర్తవ్య భావంతో వారి వంతు కర్తవ్యాన్ని వారు జాగృతం కావాలని, చూచుకొన్నప్పుడు, నా వంతు కర్తవ్యభాగాన్ని నిర్వహించడానికి నేను పూనుకుంటాను. వారు తమ అభ్యాసానికి కట్టుపడి వుండి అప్పుడు దానివలన లాభముందో లేదో చూసుకోవాలి. అయినప్పటికి అభ్యాసము అనేది ప్రేమ, భక్తి భావాలతో అనుసంధింపబడాలి. నాకున్నదంతా నాగురువర్యుల అనుగ్రహం వలననే. అందుకు నేను వారికి కృతజ్ఞుడను. దానిని స్వీకరించడానికి తనను అర్పించు కొనుటకు తయారుగా వున్న వానికి ధారాళంగా అనుగ్రహించడానికి నేను సర్వదా సంసిద్ధుడనై వున్నాను

**EXISTENCE ఉనికి**

సృష్టి కాలమున ప్రతి యొక్కటియును రూపము ఏర్పరచుకొనుచున్నది. మానవుడుకూడ తనవ్యక్తి గత అస్థిత్వమును గైకొనినాడు. అట్టి వ్యక్తిత్వ ఎరుకయే నిర్మాణములో తొలిపొర. అటుపై ఒకటి తర్వాత ఒకటిగా పొరలు చేరుచుపోయినవి. అహంకారము అభివృద్ధి చెందసాగినది. చివరికది ఒక స్థూలరూపము ధరించినది. మనస్సు, ఇంద్రియములు, బుద్ధి శక్తులు పనిచేయుటతో మరికొంత స్థూలత్వము చేరినది. శారీరక మానసిక చేష్టలు సంస్కారము లేర్పడుటకు దారితీసినవి. చివరకిప్పుడు మానవుడు అత్యంత స్థూలరూపములోనున్నాడు. ఈ స్థూలరూపము బయట స్థూలశరీరమును లోపల సూక్ష్మశరీరము మరియు పొరలు కలిసి ఏర్పడి యున్నది. ఈ వెలుపలి ఘనస్థితినుండి మనము ఒకటి తర్వాత ఒకటిగా సూక్ష్మస్థితులు దాటుకొనుచు తిన్నగా కేంద్రము వైపు పోవుదుము. స్థూలశరీరమునుండి మనశ్శరీరమునకును, అటుపై కారణ శరీరమునకును పోవుదుము. అట్లే తక్కిన పొరలను దాటుచూ పోవుదుము.

**EXPANSION విస్తరణ**

ప్రతి మహాత్మునకు, యోగికి ఒక పరిమితివరకు, అది ఎక్కువైనా, తక్కువైనా సరే, తనదైన విస్తరణ ఒకటి ఉంటుంది. కాని అన్వేషకుడి సంకల్పం దైవత్వంపై దృఢంగా నిలిచినప్పుడు, ఆ విధంగా అతడిలో చైతన్యము పొందిన దివ్యశక్తి అత్యంత అధిక విస్తరణను కలుగచేస్తుంది. క్రింది స్థాయిలలో విస్తరణ తక్కువగా ఉంటుంది. మన సంస్థలో ప్రతి అభ్యాసి తన సామర్థ్యానికి అనుగుణంగ విస్తరణను ఒక పరిమితివరకు పొంది వున్నాడు. భగవంతునితో సూటిగా సంబంధాన్ని ఏర్పరచుకోడానికి అదే కాలంలో ఉన్న అటువంటి మహోన్నత పురుషునితో అభ్యాసి సంబంధాన్ని పెట్టుకోవడం అత్యంత ముఖ్యమైన అవసరం. వేరు మాటలలో చెప్పాలంటే పరిపూర్ణుడిని (Perfect Being) పొందడమే దైవాన్ని పొందడం. శాస్త్రాలు కూడా యీ అభిప్రాయాన్నే సమర్థిస్తున్నాయి. అటువంటి మహాపురుషుడు ఆ కాలంలో అందుబాటులో లేనట్లయితే, ఆ మహాపురుషునితో కలిగిన వ్యక్తితో సంబంధం యధోచితమైన సంబంధాన్ని పెట్టుకోవడమే సరైన మార్గము. అత్యంత శ్రేష్ఠమైనది అందుబాటులో లేనప్పుడు, ఆ తరువాతి శ్రేష్ఠమైన దానినే ఆశ్రయించాలి.
మనము ధ్యానములో నిమగ్నులమై యున్నచో కోరిన ఆంతరంగిక విషయముతో సంబంధము కల్గియుందుము. ఇందలి భక్తి మన శక్తిని పెంచి మార్గమును మృదువుపరచును. మన హృదయమును గురుశక్తికి లక్ష్యముగా నేర్పరచుకొన్నచో, అంతర్గతముగా వైశాల్యము హెచ్చి, కాలము

గడచినకొలది భగవత్ సామ్రాజ్యమందంతటా మనము వ్యాపించుచున్నట్లు తోచును. నేనీ విషయము కేంద్రప్రాంత మధ్యమందు తమ్ముతాము నిల్పుకొన్న వారిని గురించి చెప్పుచున్నాను. అట్టివాడు తన చిచ్ఛక్తితో చేయు పనిని మిగిలిన వారు బాహుబలముతోడ చేయలేరు. భౌతికదృష్టికది నచ్చకపోవచ్చు. ఎందువల్లననగా ప్రపంచము దానికై వాదించు వారి ముందు చిన్నదిగా నుండును. ప్రజలు దృష్టిని అభివృద్ధిపరచుకొనకుండుట చే దీనిని'కుక్క మొరుగు' వంటి విషయముగా భావింపవచ్చును.

## **EXPERIENCESఅనుభవములు**

ముల్లు గుచ్చుకొనినప్పుడు కలిగిన అనుభవముపై మనము ఇంకనూ దృష్టి పెట్టినచో, వాటిలో చాలా స్థితులు కలవు. ముల్లు గుచ్చుకొనుట వలన నొప్పి కలుగకపోవచ్చును లేదా దానిని గురించి చెప్పుటకు అవకాశము లేకపోవచ్చును. మనిషినేకాక అనేక యితర జంతువుల పాదములలో కూడ ముల్లు గుచ్చుకొనవచ్చును. కాని కొన్ని పరిస్థితులలో దానికి అనుభవమే లేకపోవచ్చును. కొన్నిటిలో అనుభవము యొక్క అనుభవము లేకపోవచ్చును. అప్పుడే జన్మించిన శిశువులలో యిదియే జరుగును. ఎదిగిన తరువాత కూడ ఈ శరీరమునకు సంబంధించిన భాగమునకు మత్తుమందు యిచ్చి పనిచేయకుండా చేయుటవలన, ఆ భాగమునకు కలుగు బాధ మనకు అనుభవములోనికి రాదు. శరీరములోని ఒక భాగమును తీసివేసినప్పుడు, లేక మస్తిష్కము పనిచేయనప్పుడు కూడా అనుభవము మరియు దాని వ్యక్తీకరణ వీలుపడదు. ఈ విధమైన మానవుని సాధారణ అనుభవ స్థితికి దిగువనువున్న ఉదాహరణలు అనేకము కలవు.

ఉన్నతశ్రేణికి చెందిన ఇతరమైన ఉదాహరణలు కూడ కలవు. హృదయమునకు సంబంధించిన ప్రేమ లేదా బంధము, అది లౌకికమైనను లేదా ఆధ్యాత్మికమైనను, దాని తీవ్రతను బట్టి అనుభవమును మరియు బాహ్య శరీరమునకు కలుగు బాధను వ్యక్తీకరించుటను తగ్గించును. ఇంకను కొంత హద్దు దాటిన తరువాత హృదయము మరియు మనస్సు వాటి యొక్క బంధము వలన స్వాభావికముగా కలుగవలసిన అనుభవములకు అడ్డుతగులును. ఒకశాస్త్రజ్ఞుని గూర్చిన సంఘటన మనకు బాగా తెలిసినదే. అతను తన పనిలో పూర్తిగా మునిగి యున్నప్పుడు అతని కుక్క మధ్యాహ్న భోజనమును తినివేయగా ఈతడు సాయంత్రము తన సేవకుని తన భోజనము గురించి విచారించగా, అతడు భోజనము చేసినట్లు, ఖాళీ కంచమును శుభ్రము చేయుటకు తానే తీసికొని పోయితిననియు సమాధానము చెప్పెను. ఆ శాస్త్రవేత్త భోజనము యొక్క

స్మరణయే లేక తాను భోజనము చేసినాననుకొని తృప్తి చెందెను. దీనిని ఉన్నత లేదా అథమ స్థితికి చెందినదని ఎవరు ఏవిధముగా భావించినను, ఇది మానవ స్థితిలోని అనుభవమునకు సంబంధించిన నిజమైన సంఘటన. అది అట్లా వుండగా, నీవు ఆ దివ్యమైన ఆధ్యాత్మిక స్థితిని అంచనా వేయవచ్చును. అచ్చట అనుభవము లేదా దాని గుర్తుకూడా మిగిలియుండలేదు. ఇటువంటి స్థితి కొన్ని సందర్భములలో మీకే అనుభవములోనికి వచ్చి యుండవచ్చును. ఇది ఒక ఉన్నతమైన స్థితికి సంబంధించిన అనుభవముగా గుర్తుచేసుకొనుటకు దీనిని వ్రాసి పెట్టుకొని వుండవచ్చును, లేదా ఈ మరుపు హృదయము మరియు మనస్సునకు సంబంధించిన భయంకరమైన వ్యాధిగా భావించి వ్యాకులత చెందియుండవచ్చును. వాస్తవములో మంచి, చెడు, తప్పు, ఒప్పులను వారి స్వంత లాభనష్టములపై ఆధారపడి నిర్ణయించుకొనెదరు. స్వలాభములు, ఇవి యని ఎట్లు చెప్పగలమని కలుగజేయునని చివరిగా మీరు అడగవచ్చును. ఆకలిగొన్న వ్యక్తిఆహారమును స్వలాభముగా పరిగణించును. కాని ఒక శాస్త్రవేత్త ఆతని పనియందు శ్రద్ధవలన తన ఆకలిని పూర్తిగా మరచిపోయెను. ఇక్కడ మనో సంబంధమైన లాభము, శారీరక సంబంధమైన లాభముపై ప్రాధాన్యత వహించెనని మనము కనుగొనవచ్చును. ఈ శాస్త్రవేత్తకు సంబంధించిన మరియొక వృత్తాంతము కలదు. అతని పెంపుడు కుక్క బల్లపైనున్న దీపమును పడదోసెను. దీనివలన అతను గత 20 సంవత్సరములనుండి కష్టపడినదంతయు క్షణములో బూడిద పాలైనది. అపుడు ఆ శాస్త్రవేత్త తన కుక్కను నెమ్మదిగా తట్టి, “నాకు ఎంత హానిచేశావో నీకు తెలియదు” అన్నాడని చెప్పబడినది. క్రీస్తు భగవానుడు తన బాధలో కూడ "తండ్రీ, వారు చేసిన ఘోరపాపము వారికి తెలియదు. వారిని క్షమించుము.” అని తనను శిలువ వేసిన వారిని గూర్చి ప్రార్థించెను. ఇచ్చట పారమార్థికమైన లాభము ముందు మనోసంబంధమైన, భావసంబంధమైన లాభములు వాటి విలువలను కోల్పోయినవి. ఈ విధముగా మనము ముందుముందుకు పోగలిగినచో, ఉన్నతమైన అనుభవములు కలుగునపుడు, క్రింది స్థాయిలోని అనుభవములు వాటి విలువను కోల్పోవును. మరియు ఉన్నతమైన, సరళమైన అనుభవముల అవగాహనలేని వ్యక్తి తనకు ఏవిధమైన అనుభవము కలుగలేదని మాత్రమే చెప్పును.

క్లుప్తముగా చెప్పవలెననినచో ప్రతి యోగ్యమైన, నిజమైన సాధకుడు తప్పక తనకు ఆధ్యాత్మిక పురోగతిలో కలుగు అనుభవములను అవగాహన చేసుకొనగలడు. మొదటిలో శారీరకము మరియు భౌతికమైన వాటికి విలువ యివ్వవచ్చును. అయిననూ హృదయము మరియు మనస్సునకు సంబంధించిన శాంతి మరియు ఆరోగ్యము గూర్చిన అవగాహన నెమ్మదిగా

వృద్ధిచెందవలెను. వింత, గారడీ, మాయ, తంత్రము, మోసము మొదలైన పద్ధతులవలన కలుగు ఫలితము ఆధ్యాత్మికతకు మరియు బ్రహ్మవిద్యకు పూర్తిగా విరుద్ధమైనది. ఈ పద్ధతుల వెంట పడువారు ఎప్పుడూ ఈ దివ్యమైన విద్యకు పాత్రులు కాలేరు. హృదయమునకు మరియు మనస్సునకు చాలా యున్నవి. కాని మన హృదయము మరియు మనస్సును ఆత్మ మరియు భగవంతునివైపు మరల్చినప్పుడే వాటి గూర్చిన సరియైన అవగాహన మరియు అనుభవము పొందుట సాధ్యమగును. అందువలననే దీని గురించి ఈ విద్యలో హృదయము మరియు మనసులను శుద్ధిచేసుకొనుటకు ప్రత్యేకమైన శిక్షణలు ఉన్నవి. మానవ సంతతియొక్క పిత్రార్జితమైన ఈ ఉత్తమమైన ఆధ్యాత్మిక బహుమానము అన్నివిధములా సంతులత స్థితిలో నుండు మానవులకు మాత్రమే ప్రత్యేకించబడినది. అయినప్పటికి దాని గురించి సరియైన దృష్టి మరియు ప్రయత్నము మన స్వంతము చేసుకొను అదృష్టము కష్టతరమైనది. "నిజమైన మానవునిగా వుండుట మానవాళికి లభించుట కడు దుర్లభము” అని సరిగా చెప్పబడినది.

ధ్యాన సమయమందు “అనంతం” వైపు మన ప్రయాణంలో, మనం వివిధ స్థితులగుండా పయనిస్తాము. అనుభవాలు కలుగుతాయి. ప్రారంభదశలో, బహుశ, కొన్ని అనుభవాలు ఊహాజనితాలు కావచ్చు. కాని తరువాతి దశలోనివి దివ్యమైనవి.

## <u>EXTRICATE</u> <u>వెలికి తీయు</u> <u>విడిపించే</u>

మన సాధనా శక్తిని (Resourcefulness) మన ప్రగతికై ప్రయోగించడమనే అంశములో నిలిపివేసినపుడే కష్టము కలుగు తుంది. అటువంటిది ఏర్పడినప్పుడు మన మనస్సులో స్వేచ్ఛ అనే భావమే అంకురించదు. స్థితి నిజానికి మన దుఃఖపూరిత స్థితిని తెలియజేస్తుంది. అటువంటి వ్యక్తులు తమ ఆలోచనలకు, సాధనలకు ఒకదాని వెనుక ఒకటిగా పొరలను జతచేసికొని శాశ్వతంగా దానిలో బంధీయై ఉంటారు. అంటే వారు తాము చిక్కుకొని ఉన్న వలనుండి తమను విడిపించే మార్గాలను ఎవరైనా సూచించినా వినలేనంతగా తమ మార్గాలకు గట్టిగా బంధింపబడి ఉన్నారు.
ఆ విధముగా మనకు తొలిగా మొదలు పెట్టిన సాధనమే మనకు ప్రతిబంధకమైనది.

## <u>FACTORS</u> <u>కారకాలు</u>

దృఢసంకల్పము, శ్రద్ధ, విశ్వాసము- యివి యోగమార్గమున సులభముగా విజయమును చేకూర్చు ప్రాథమికాంశములు. సత్

తత్త్వమును సాధించుటకై దృఢసంకల్పము కలిగియుండిన మనము ఆత్మజ్ఞాన విషయమున ఆంతరంగికముగా జాగృతమై యున్నామని అర్థము. ఆ ఉద్దేశ్యముతోనే మనము మార్గమును ఎంచు కొందుము. మనము తీవ్రముగా గమనించవలసిన తొలివిషయము మనమెంచుకొను మార్గము నేరుగా మనలను గమ్యస్థానమునకు చేర్చు నట్టి సరియైనమార్గమా అన్నది. అందుచేత, అంతిమ గమ్యమును గూర్చి మనమనస్సు స్పష్టమును, నిర్దిష్టమునగు భావము కలిగియుండుట అత్యావశ్యకము. వేరువేరు జనుల అంతిమ గమ్యము అనేకాంశములందు వేరువేరు కావచ్చును. తత్ఫలితముగా దానిని పొందు మార్గములు కూడ వేరువేరుగా వుండవచ్చును. కావున, మనము ఏగమ్యస్థానమును పొందకోరుదుమో సూటిగా మనలనచ్చటికి చేర్చు మార్గమునే మనము ఎన్నుకొనవలెను. ఈ విషయమున తొందరపడి నిర్ణయము తీసుకొన్నచో అది తరచు నిరాశను కలిగించు ఫలితములకు దారితీయును. ఏలయన, ప్రోద్బలముచే నీవు స్వీకరింపదలచిన మార్గము, నీవాశించిన గమ్యస్థానమునకు చేర్చునది కాకపోవచ్చును. తప్పుత్రోవ త్రొక్కుటచే తరచు వాస్తవతత్త్వము కనుమరుగై పోవును. అటుపై అసత్యభావమును, భ్రమలును కలుగును. ఆ దారిని విడువక పోయినచో సత్త్వముతోడి సాన్నిహిత్యము దుస్సాధ్యమగును. దురదృష్టవశమున చెడు మార్గదర్శకత్వమునకు, తప్పైన శిక్షణలో నైనచో యిది తటస్థించును. అందుచేత, ఆదిలోనే సత్త్వప్రాప్తికై చేపట్టిన మార్గము నిజముగా సరియైనదేయని తీర్మానించుటకు సాధ్యమైన ప్రతి సాధనోపకరణమును వినియోగించుకొనుట తప్పనిసరిగా ఆవశ్యకము. బహుపురాతనమైనది యని ఒక మార్గమును చేపట్టబోకుము. బహుపురాతనమైనది మారిపోయిన ప్రాపంచిక, సామాజిక పరిస్థితులకు బొత్తిగా సరికానిది కావచ్చును. బహుళ జనాదరణ పొందినదని యొకమార్గమును అనుసరింపవలదు. పెక్కుమంది ఎప్పుడునూ తప్పుచేయరనలేము. ఆ కొలదిమందికూడ చాలావరకు తప్పుదారి త్రొక్కించబడినవారు కావచ్చును. ఒక విషయము యొక్క యోగ్యతలను నిర్ణయ మొనర్చునపుడు మనము సంపూర్ణముగా మనకందుబాటులోనున్న సర్వసాధనోపకరణములను ఉపయోగించి, సహృదయత కలిగి యుండవలెను. మనము హేతువాద స్వానుభవములతోడ చక్కగా విచారించి పరీక్ష పెట్టి చూడక తొందరపడి తుది నిర్ణయమునకు రారాదు. ఆ విషయము గుణసహితమనెడి తృప్తి కలిగిన మీదట నమ్మకముతోడను, నిలకడతోడను దానినంటిపెట్టు కొనవచ్చును. ఈ రీతిగా ఏర్పడిన విశ్వాసము యదార్థమును, చిరస్థాయియునై యుండును. బాహ్యాకర్షక లక్షణములచేతను, మోహనకరములగు భౌతికసాఫల్య ప్రదర్శనముల చేతను ప్రోత్సాహితులై విశ్వాసమును పెంపొందించుకొన్నచో అది విశ్వాసము కానేకాదు. బలవంతముగా రుద్దబడిన విశ్వాసమగును. దానికి

చక్కగా నిలబడుటకు స్థిరమైనపునాది లేదు. అది సాధారణమైన ప్రతికూల పరిస్థితులలో మాయమై పోవును.

అనుభవ జీవితమే కలిగి ఉండడానికి అర్హమైనది. చదవడం వలన గాని వ్రాయడం వలన గాని ఏమాత్రం ప్రయోజనం లేదు. శ్రద్ధ, భక్తి విశ్వాసాలు మాత్రమే విజయాన్ని సాధిస్తాయి. నీవు నిజంగా దైవాన్నే కనుక అన్వేషిస్తున్నట్లయితే అప్పుడు నువ్వు బంధములనుండి విముక్తిని పొందడానికి ఒక సమర్థుడైన వానిని అన్వేషించు.

స్వామి వివేకానందుడు చెప్పిన యీ పలుకులు నాకు జ్ఞాపకానికి వస్తాయి. "మోక్షం కోసం, ఉన్నతాత్ముని తోటి సాంగత్యం కోసం తపించే మానవరూపాన్ని పొందడం కష్టమైన విషయం. ఇది నిస్సందేహంగా వాస్తవం. మోక్షాన్ని గాని ఇతర ఉన్నత లక్ష్యాన్ని గాని నిజంగా కాంక్షించే వారు చాల తక్కువ. కాని తీవ్రతపనకు సమానమైనట్టి ఆకాంక్షను కలిగి వుండడం యింకా కష్టం, అసాధారణం కూడ. కాని లక్ష్యాన్ని పొందాలనే తీవ్రతపన మాత్రమే అంత ప్రయోజనకారి కాకపోవచ్చు. దానికి మహోన్నతాత్ములలో ఒకరితో సన్నిహిత అనుబంధాన్ని కలిగి వుండాలి. అది కూడ వుందనుకోండి; అప్పటికి కూడ కావలసినది యింకొకటి మిగిలి వుంది. అది అభ్యాసం లేక సాధన. ఈ విధంగా అంశాలన్నీ ఒకటిగా సమీకృతమైనప్పుడు మాత్రమే అంతిమ లక్ష్యప్రాప్తికి తోడ్పడుతాయి. మహాజ్ఞానులందరు బాగా ఆలోచించి నిర్ణయించిన అభిప్రాయం యిదే.

అభ్యాసీలకు నేర్పిన సాధనా విధానములన్నియు వారిని పరిణామదశలో అంతిమ స్థాయికి చేర్చునన్న సాధారణ భావము కలిగి ఉందురు. వారి ఆలోచన ఇంతకంటే ముందుకు సాగదు. రాజయోగము మన పద్ధతికి పునాది అని సూచిస్తాము. అదే నిజముకూడ. వారి తలంపు నిగూఢముగా పోక సూత్రములు అనుసరించుటతో నిలిపివేయబడును. కాని సహజమార్గమునందు ప్రాణాహుతి యొక్క సువాసన అంతర్వాహినిగా ఉన్నదన్నది యథార్థము. అయినను ప్రేమ, భక్తి అన్నవి వెనుకకు వదిలివేయబడినవి. ధ్యాన ప్రక్రియతో బాటు ఇవికూడ యిక్కడ చోటు చేసుకోవాలన్నది అవశ్యము. అన్ని భాగములను కలబోయవలెనని వక్కాణించుట నాకు అత్యవసరము.

దీని వలన సాధకుడు లక్ష్యమును త్వరగా చేరగలడు. మీలో మీరు ఈ విషయాన్ని ప్రేరేపించుకోవలసిన బాధ్యత మీది. దీనికి సాధనమేమనగా భగవత్ స్మృతి ఎల్లప్పుడూ పోకుండా కాపాడుకొనుటయే. ఈ విధానమువలన మనసు పూర్తిగా అలసిపోతుందని, మహా అయితే ఒక అర్ధదినము మాత్రమే

దీనిని నిలుపగలదు అని కొందరందురు. నువ్వు ఏ పని చేసినా "ఇది దైవాజ్ఞ అందువల్ల ఇది నిర్వర్తించుట నా విధి"అనే భావనతో చేస్తే భగవత్ స్మృతి నీకు నిరాటంకముగా కొనసాగుతుంది. దీనివల్ల కలిగే ముఖ్య ప్రయోజనము సంస్కారములు ఏర్పడవు. ఎల్లవేళల భగవత్ స్మృతిని నిలుపుకొనుట, దైవమువైపు అనురాగమును కలుగజేసి, ఆయన మీద ప్రేమ పెంపొంది, ఉప్పొంగిపోవు దిశవైపు జేర్చును. తద్వారా భక్తి పరిపూర్ణతను పొందును. అందువల్ల ఈ విధానం అవలంబించుట అత్యవసరము.

## **FACULTIES అధ్యాపకులు**

పరతత్వము యందుగల సర్వ శక్తులను మనుజుని యందును గలవు. తొలిక్షోభ సమయమున వెలువడిన సూక్ష్మాణు సముదాయము అతని సంకల్పశక్తి యందును ఉండుటయే దీనికి కారణము. కాని వానిది వ్యతిరేక వైఖరియగుటచే వాని చర్యలును వ్యతిరేక మార్గమున పయనించి పరావృత్తిమార్గమున వినియోగింపబడ జొచ్చెను. ఇవన్నియు కలసి అధికమగుటకు చిక్కులు తోడ్పడెను. వానియందలి ప్రతి సూక్ష్మాణువును భగవంతుని సువ్యక్తస్పష్ట ప్రకాశమువలె మిగుల బలవంతమును, శక్తివంతమును అయ్యెను. ఈ విధముగ మనుజుడు స్వయముగా ఒక చిన్న సృష్టిని గావించెను. అతని శక్తులన్నియు ఈ విధముగా ఉజ్జీవనములగుటచే బలసంపన్నములై మొండిపట్టుదల గలవయ్యెను. అతని మనస్సు భావనలు వానితో సహకరింప మొదలిడెను

## **FAITH విశ్వాసము**

ఆధ్యాత్మిక ముఖ్యాంశము గురువునందు విశ్వాసము. ఏలయన నేను పైన చెప్పినట్లు ఉన్నతాధ్యాత్మిక స్థితులు సాధించుటకు సమర్థుడగు గురుసహాయము ఉపేక్షింపరానిది. అభ్యాసికి దైవ ప్రేరణ లభించుటకు అతడే మధ్యవర్తి. అందుచేత మనమెంచుకొనెడు మార్గదర్శి మహోన్నతసామర్థ్యము గలవాడును, ప్రత్యక్షానుభవము కలవాడునునై యుండుట ఆవశ్యకము. మార్గదర్శకుని సమర్థతను నిర్ణయించుటకు మనమతనితో తప్పని సరిగా కలసియుండి, అతనిని మన వశముననున్న సమస్తోపకరణముల చేతను పరీక్షింపవలెను. అట్లు మనము బుద్ధి ద్వారా మరియు అనుభవము ద్వారా అతని సామర్థ్యము గూర్చి సంతృప్తులమైనచో అతనిని మన గురువుగాస్వీకరించి, అతని నిర్దేశమునకు విధేయులము కావలయును. ఈ సూత్రమును నిరాదరించిన యెడల మనము నిర్ణయము తీసుకొనుటలో తప్పటడుగు వేయవచ్చు. మనమెవరినైనా గ్రుడ్డిగా నమ్మి, వారి బాహ్యస్వరూపజ్ఞాన ప్రదర్శనములచేత ఆకర్షితులమై

అనుసరింపరాదు. ఒక వ్యక్తియొక్క నిజమైన యోగ్యతను సరిగా నిర్ణయించుటకు ఆధ్యాత్మికరంగమున అతని ప్రత్యక్షానుభవములను లెక్కలోనికి తీసుకొనవలెను. మనము ఏ సత్ తత్వమును ఆకాంక్షింతుమో దానినే అతనియందు అన్వేషించవలెను. ఈ రీతిగా మనకు నమ్మకము కుదిరినచో మనము సహజముగా అతనిపట్ల. అంతర్గతమగు ఆకర్షణానుభూతి చెందనారంభింతుము. అతడే మన పాలిటి భాగ్యనిర్ణేతయని భావింతుము. అటుపై, ఈ భావము క్రమముగా విశ్వాసముగా పరిణతి చెంది, మనమాతనిని ప్రేమించనారంభింతుము. మనమాతని వ్యక్తిత్వమునకు తగు గౌరవమిచ్చి అతని భావములకు తలయొగ్గి, అతడు నిర్దేశించిన పథమున సాగిపోయెదము. శిక్షణక్రమములో గడించిన ఫలితముల అనుభవ జ్ఞానమే గురువుయొక్క అసాధారణ శక్తులను గూర్చి మనకు మరింత నమ్మిక యేర్పరచును. మరియు అతనినొక మానవాతీతునిగా చూడ మొదలిడుదుము. ఇప్పుడు మన విశ్వాసము మన ఆధ్యాత్మికాభివృద్ధికి చాలా సహాయకారి అగును. అది సందేహ మేఘముల పారద్రోలి, మనదోవలోని అడ్డంకులను, కష్టములను తొలగించివేయును. ఆధ్యాత్మిక స్వరూపమునకు శ్రద్ధ నిజమైన పునాది. నీవు నిక్కముగా విజయము కోరినచో సత్ తత్వమునందు శ్రద్ధ, సత్త్వప్రాప్తికై నీవు అనుసరించు మార్గమునందు శ్రద్ధ, విధేయతతో నీవు సేవించుచున్న యోగ్య గురువునందు శ్రద్ధ- ఇవియే నీ ఆధ్యాత్మిక మహాసౌధమునకు ఆధారశిల. ఈ శ్రద్ధ పాదుకొన్నచో నీలోనొక అంతశ్శక్తి నిన్ను అవరించిన దుష్ట శక్తులనన్నింటిని విదిలింపజాలినంత గట్టిది, ఉత్పన్నమగును. అది నీకవసరము కలిగినప్పుడెల్ల కొంక్రొత్త దైవప్రేరణ నాకర్షించుటకు సహాయపడును.

కొందరు శ్రద్ధను గూర్చి దురభిప్రాయము కలిగియుందురు. వారు ఏమార్గమునవలంబించినను, ఏ గురువును సేవించిన శ్రద్ధ యొక్కటే వారి జీవిత సమస్యను పరిష్కరింపగలదని వారి నమ్మిక. ఈ అర్థరహితమగు నమ్మికకంటే తప్పుదారి పట్టించునది మరియొకటి వుండబోదు. కలకత్తా పోవుటకు తిన్నగా వ్యతిరేకదిశలో వెళ్ళి ఎవడైనను కలకత్తా చేరగలడా? స్వార్థపరుడు, మోసగాడునునగు వానికధీనుడై ఎవడైనా తాను స్వార్థరహితుడగు మహాత్ముడు కాగలడా? తన గొప్పకోసము పాటుపడువాడును, భౌతికవస్తుకాగలడా? తన గొప్పకోసము పాటుపడువాడును, భౌతికవస్తు సంపాదన బుద్ధి కలవాడునునైన ఆత్మవంచకుని అనుసరించి అసూయాహంకార దూషిత వ్యామోహబంధములనుండి తన్నుతాను విడిపించుకోగలడా? మనము కేవలము పైపై మెరుగులు చూచి భ్రమసిపోరాదు. లోతుకువెళ్ళి, అట్టడుగునున్న సత్యమును వెలికితీయవలెను. బాహ్యమైన శక్తి జ్ఞాన

వక్తృత్వ ప్రదర్శనలవలన ఆకర్షణ గ్రుడ్డినమ్మకమును పెంపొందించును. అది పెక్కు సందర్భములలో దారుణ ఫలితములకు దారితీయును. వాటికి ఆధ్యాత్మిక రంగమున గణింపేలేదు. అట్టి తప్పుడు ప్రదర్శనల మాయలో సజ్జనుడెప్పుడును గ్రుడ్డిగా పడిపోడు. నీవు త్రొక్కిన దారి యాదృచ్ఛికముగా సరియైనదైనప్పుడును, నీవెంచుకొన్న గురువు మహోన్నత శక్తిమంతుడును, బంధనాహంకారభావ విదూరుడైన యోగ్య గురువైనప్పుడును మాత్రమే గ్రుడ్డి నమ్మకము నిస్సంశయముగా చాల వుపయోగకారి. నీవప్పుడు సతత్వముతోనే సంబంధము కలిగియుందువు. కాన అట్టి గురువుయందు నీ సడలని విశ్వాసము నిన్ను ఆధ్యాత్మికోన్నత స్థితికి కొనిపోవును. వాస్తవమునకు శ్రద్ధ మనిషిని దైవముతో ఉజ్జీవింప చేయు అనుసంధానము. నిస్సంశయముగానది అమరత్వముతో ఆ సంబంధ మేర్పరచుకొనియున్న గురువుద్వారాయే జరుగగలదు. ఏర్పరుపబడినచో ఆ సంబంధము ఏ పరిస్థితిలోను తెగిపోదు. అది అంతనూ చివరివరకు నిలిచియుండును. అది తృతీయయోగ సాధనమందలి షట్సంపత్తిలో ఒకటి. ఈ దశయందు శ్రద్ధ నిజమును, నిష్కల్మషమును.

అది ఎంత దృఢముగా పాతుకొనుననగా ఎవడునూ క్షణమైనను దానినుండి దూరముకాలేడు. ఇందుకు కారణములు అతని ఊహకందవు. ఈ దశకు పూర్వము విశ్వాసము నిజముగా కృత్రిమమైనది; వివిధ కారణముల మూలమున నది పలుమారులేర్పడుచు, సడలిపోవుచు మరల పొందబడుచుండును. యోగ్యుడైన గురువు దానిపై ఆధారపడడు. శిష్యుని భక్తి, ప్రేమ, భావోద్రేకముల సహించుచు, అతడు చతుర్విధ యోగసాధనలలో చెప్పినట్లు శ్రద్ధయొక్క చివరి దశకు వచ్చువరకు గురువు ఓరిమితో వేచియుండును. అపుడు శ్రద్ధ ఆత్మార్పణ రూపము దాల్చనారంభించును. నిజమైన శ్రద్ధ చెప్పనలవిగాని సద్గుణము. అది మతపరిధికి అతీతమైనది. సడలని ధైర్యమే మనకు జయము చేకూర్చును. ఆ సర్వవ్యాపక శక్తియే మన దారిని స్నిగ్ధమొనర్చును. వాస్తవమున అదొక్కటే మన జీవిత సమస్యను పరిష్కరించునది.

ఆధ్యాత్మిక సాధనలో గురువు యిచ్చేది ఏదైనప్పటికి అది సరైనదని, తనకు లాభదాయకమని భావించినప్పుడే గురువునందు విశ్వాసము ప్రారంభమవుతుంది. అది ఆ విధంగా జరిగేటప్పుడు అతడు దానిని విధేయతతో స్వీకరిస్తాడు. క్రమ క్రమంగా అనుభవం వలన, సాంగత్యం వలన అతడికి ఎక్కువ నమ్మకం, సంతృప్తి అనుభవానికి వచ్చి, గురువుపై ఆధారపడడం మరింత బలపడి, విధేయత వృద్ధి చెందుతుంది. ఈ ప్రకారం విశ్వాసం ఒక విధంగా పెంపొందనారంభిస్తుంది. అతడు

ఎటువంటి సంశయం లేని మనోభావాన్ని పొందనారంభిస్తాడు. ఈశ్వర ప్రాప్తిని కాంక్షిస్తూ, ఎక్కువ జాగ్రత్తతో మార్గమును అనుసరించే వారి విషయంలో యీ సాధారణ క్రమం అన్వయిస్తుంది.

సాధకుడు తన సంకల్పాన్ని గురువు యొక్క సాహసంతో దృఢంగా కలుపుకోవాలి. శ్రద్ధ అంటే అర్థం అదే. శ్రద్ధయే అస్తిత్వం లేక ఆధారం. శాశ్వత సత్యప్రాప్తి ప్రారంభమయ్యేది యీ శ్రద్ధ అనే ఆధారంపైనే. శ్రద్ధ అనేది ఒకసారి ఏర్పడిన తరువాత ఎవరిచేతనూ విచ్ఛిన్నం చేయబడ లేనటువంటి అఖండ అనుబంధం. శ్రద్ధ పెంపొందించుకోని అభ్యాసి ఎన్నటికి ప్రగతిని సాధించజాలడు.

## <u>FALLపతనం</u>

'ఈ పతనానికి కారణం ఏమిటి? ఈ ఆకర్షణ భ్రాంతి కంతకుకారణమైన వర్ణం ఏమిటి? మానవ మనస్సులలో ఉద్రేకాన్ని కలిగించేది ఏది? మన దృష్టి ఎల్లప్పుడు అటుయిటు తిరుగుతూ, పాయలను, పల్లాలను తయారు చేసుకోడానికి కారణం ఏమిటి? ఇదంతా ఏమిటి, దీనికి కారకులు ఎవ్వరు? అటువంటి పరిసర వాతావరణాలను ఎవరు సృష్టించారు దైవమా లేక కేవలం మనిషేనా? దానిపై పొరలను ఏర్పరచుకుంటూ వెళ్ళిన వారెవరు?" ఈ ప్రశ్నలనుగురించి నేను అప్పుడప్పుడు దీర్ఘంగా ఆలోచిస్తుంటాను. నాకు వచ్చిన సమాధానం యిది. మనం నిజమైన స్వేచ్ఛను పొందడానికి దైవం మనల్ని సృష్టించాడు. కాని కాలగతిలో సంభవించిన సంఘటనలు గమనాన్ని పూర్తిగా వేరు మార్గానికి మరలించాయి. మన మనస్సు యదార్థమైన స్వేచ్ఛాస్థితి నుండి మరలి ఇంద్రియముల వైపుకు పరుగెత్తింది. మనం కూడ ఎంతో ఆనందాన్ని పొందాము. అది యీ వైఖరిని ప్రోత్సహించింది. ఇంద్రియాల వైపు మొగ్గు చూపినవారు వాటిలోనే లీనమైనారు. వారు దానినుండి బయటపడినప్పటికి, ఇంద్రియ వాంఛలను రేకెత్తించి, సంతృప్తి పరచేటటువంటి విషయాలను మాత్రమే వారు సృష్టించుకున్నారు. వారు ఆ విషయాలకు అతీతంగా వెళ్ళలేక పోయారు. వారికి తటస్థపడిన వ్యక్తులు కూడ అటువంటి విషయాలను గురించి చెప్పిన వారే. తాము సృష్టించుకున్న కేంద్రాన్నే వారుసమర్థిస్తున్నారు గావున వారు చెప్పిన విషయాలు వీరికి ప్రీతికరం అయినాయి కూడ. ఇదెలా జరిగింది? ఇంద్రియ భోగలాలసులై వుండి, ఉన్నతంగా పైకి చూస్తున్నట్లు నటించేటటువంటి వ్యక్తులతో వారికి గల సంబంధమే దీనికి కారణం. వారే మనకు మహాత్ములు. తాము సృష్టించుకున్న ఆ కేంద్రాన్ని ప్రజలు వదులుకోవాలని నీవు నేను అభిలషిస్తున్నాము. తాము ఏర్పరచుకున్న ఆ కేంద్రాన్ని దివ్య కేంద్రంలో కనుగొన్నప్పుడు మాత్రమే వారావిధంగా

చేయడానికి సిద్ధపడుతారు. ఈ మాటలు చాల కఠినంగ కనపడవచ్చు, కాని నేనీ విధంగా వ్రాయవలసి వస్తోంది. "గొర్రెల కళ్లేలు తోడేలు చేతుల్లో ఉన్నాయి. మొత్తం గుంపు అంతా చెల్లాచెదరైంది."

## FAMILY LIFE కుటుంబ జీవితము

మనం ఎటువంటి వ్యామోహాన్ని, అనుబంధాన్ని ఏర్పరచుకోకుండా ప్రతిదానినీ విధినిర్వహణ కోసమే చేస్తూ, గృహస్థ జీవితాన్ని వైరాగ్యపద్ధతిలో గడపాలి. సరైన పద్ధతిలో తీర్చిదిద్దుకుంటే గృహస్థ జీవితాన్ని నిందించనవసరం లేదు. నీవు దేనినైనా బలవంతంగా చేయవలసి వచ్చినప్పుడు ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా దానిని, దానికోసమే చేస్తే, అది మీ మనస్సుపై ఎటువంటి సంస్కార ముద్రనూ కలిగించని, వైరాగ్యభావంతో చేసిన పని అని నేనంటాను. ప్రతి పనినీ దైవాజ్ఞానుసారంగా చేస్తున్నామని, మనం ఆఖరుకు భార్యాబిడ్డల విషయంలో కూడా ఇదేవిధంగా చేస్తున్నామని భావించాలి. ఈ విధంగా మన చర్యలన్నీ చివరకు పూజగా మారుతాయి. సర్వశక్తిమంతుడైన భగవంతునితో మీ ఆలోచనను అనుసంధానం చేయుటకు ఇది మిక్కిలి సులభమైన పద్ధతి.

కుటుంబ జీవితము అర్థమైన జీవితము. ఏలన అందులోనే మనము ఇతరులను ప్రేమించడం నేర్చుకుంటాము. అది వాస్తవ జీవితానికి శిక్షణారంగము. వేర్పాటు తత్వాన్ని తొలగించుకొనవలెను. ప్రేమ అందరికీ సమానంగా ప్రవహించడం గమనిస్తావు. అప్పుడది విశ్వప్రేమ అవుతుంది. కుటుంబజీవితము కలతలు, ఉద్రిక్తతలు మొదలైన వాటిని కలుగజేస్తుంది. కలత చెందడము అన్నది మానవులకు ఉంటుంది. కాని జంతువులకు కాదు. అది నిజానికి దైవము నుండి మానవులకు కలిగే ఒక గొప్ప అనుగ్రహము అవుతుంది. అది ఎందువలన? అది వ్యక్తిని ఉన్నతదశలకు తీసుకువెళ్ళే విజ్ఞానంలో ఒక భాగము. నేతపనివాడు తన వివేకంతో బట్టలు నేస్తాడు. అతడు తన చేతులతో కృషిచేస్తాడు. అతడు తన వివేకంతో చేతులు కదుపుతాడు. వివేకానికి తన కేంద్రము ఉన్నది. అది అవసరమైనప్పుడు శారీరక కృషికి కూడ సహాయకారిగా ఉంటుంది.

మనస్సును క్రమశిక్షణలో పెట్టుకొనడమువల్ల క్రమశిక్షణలో లేని మనస్సువల్ల కలిగే బాధలు, కష్టాలు తొలగిపోగలవు. సహజమార్గ సిద్ధాంతాలను పాటిస్తే అది సాధ్యము అవుతుంది. ఏదో ఒక విధంగా కుటుంబ సభ్యులను ఆధ్యాత్మికతవైపు మరల్చినచో గృహ వాతావరణము మార్పు చెందుతుంది. ప్రపంచ సంపదలకన్న అంతర్గత శాంతి చాలా ముఖ్యము. మనము అంతర్గతంగా వృద్ధిచెందినప్పుడు బాహ్య అంతరాలు

రెండునూ ఒకటిగా అవుతాయి. ఈ విధంగా స్వచ్ఛత సర్వత్రా వ్యాపిస్తుంది. ఆ విధంగా మనము ప్రకృతికి కూడా సహాయపడతాము.

**FAULT తప్పు**

నేను యిచ్చేది నిజమైన వజ్రం మాత్రమే. నగల వ్యాపారి మాత్రమే దానిని పరీక్ష చేయగలడు. అద్దాల వ్యాపారి వజ్రపు విలువను తెలుసుకోలేనట్లయితే ఆ తప్పు వజ్రానిది కాదు. "గబ్బిలం సూర్యుణ్ణి పగటి పూట చూడలేనట్లయితే, అది సూర్యుడి లోపం వలన కాదు, అని ఒక పర్షియను పద్యం చెబుతుంది. ఒక వస్తువు వలన యితరులు అనేకులు ప్రయోజనం పొంది ఉండగా, ఒక్క వ్యక్తి మాత్రం ఆ ప్రయోజనాన్ని పొందక పోయినట్లయితే అది అతడి పొరబాటు వలనే. నీ వద్దకు ఎవరైన శిష్యుడిగాను, అన్వేషకుడిగాను వచ్చినట్లయితే, అతడు ఎన్నటికి ప్రయోజనం పొందకుండా ఉండడు.

**FEELING అనుభవం**

"బుద్ధి, అనుభవం రెండూ ఎప్పుడు ఒకటి అవుతాయి?" అని చాలా చిక్కు ప్రశ్న వేసావు. "లైలా, మజ్ను యిద్దరు ఒకే చోట నివసిస్తున్నారు అనేదే సంక్షిప్తంగా దానికి సమాధానం.

వారికలయికను దేహాత్మల కలయికగాను మనస్సు, బుద్ధిల కలయికగాను భావించవచ్చు. రెండు యించుమించు తప్పనిసరిగా కలిసి ఉంటాయి. కొంచెం ముందుకు పోతే బుద్ధి వేరే రూపాన్ని దాలుస్తుంది. దానినే దివ్యజ్ఞానమని అంటారు. ఇది జరిగినప్పుడు అనుభవ స్వరూపం కూడ మార్పు చెందుతుంది. అనగా అనుభవం కూడ దానిని అనుసరించి ఉండడం ప్రారంభిస్తుంది. ఒకటి చూపేది రెండవది తెలిపేది. నేనింకొకటి కూడ చెబుతాను. అనుభవానికి ఆత్మతో అతి సన్నిహిత సంబంధం ఉంది. బుద్ధి అనుభవంతో సాన్నిహిత్యాన్ని కలిగి ఉంటుంది. వేరు మాటలలో చెప్పాలంటే అనుభవం ఆత్మకు సన్నిహితమైనట్టిది కాగా బుద్ధి అనుభవానికి సన్నిహితంగా ఉంటుంది. ఈ రెండింటిలో ఏదీ నిన్ను వదలి పోదు. కాని వాటిని సక్రమంగా వినియోగించుకోవడం ప్రారంభమౌతుంది. నీ సతతస్మరణ బుద్ధికి సంబంధించినది కాద హృదయానికి సంబంధించినది. దయచేసి బుద్ధి అనుభవాల గురించి పండితులనే అడిగి వారిని వేధించు. వారు మంచి సమాధానాన్ని యిస్తారు. నాది పామరుడు యిచ్చే సమాధానం. సతత స్మరణ అనుభవానికి వచ్చేది కాదు. అది మనం చేయవలసినట్టిది. దానికి పద్ధతి నీకీపాటికే తెలుసు.

## FIELD అధ్యయన రంగం

అభ్యాసి ఒక్కొక్కప్పుడు ధ్యానంలో నిమగ్నతను పొందడం జరుగుతుంది. ఒక్కొక్కప్పుడు అట్లు జరుగదు. దీనికి కారణం గాఢంగా నాటుకు పోయిన సంస్కారాలు బయటకు పోవడానికి హృదయం వైపుకు వస్తాయి. ధ్యానం హృదయంలో ఒక శూన్యాన్ని సృష్టించడం వలన ఇది జరుగుతుంది. సంస్కారాలన్నీ బయటకు పోనంతవరకు ముక్తి ఉండదు. వాస్తవానికి నిత్యం జరిగే పద్ధతిలో కూడ వాటిని నేను క్షాళనం చేస్తూనే వుంటాను

## FINAL STATE అంతిమ స్థితి

ప్రియసోదరులారా, ఇంతవరకు మనం చర్చించిన దానితో అంతా పరిసమాప్తం కాదు. మనమింకా ముందుకు పోవలసివుంది. కాని మనకిప్పుడు జ్ఞానము సహాయపడదు. నేను 'అజ్ఞానము అని పేర్కొనిన జ్ఞానరహితస్థితి ఇప్పుడు మనదైనది. ఈ స్థితి శుద్ధమయినపుడు మనలను అది అంతిమ గమ్యమును చేరుస్తుంది. ఈ యాత్రలో మరేదీ సహాయపడ సమర్ధవంతం కాదు. సారూప్య, సాయుజ్య, లయలతోకూడిన దశలన్నియు ఇప్పుడు సమసి పోయినవి. ఇప్పుడు మనలో జ్ఞానరహిత స్థితి నెలకొనివున్నది. జ్ఞానియైన వ్యక్తికి, తానీ సాగరంలో మునకవేయగనే తన జీవితము వుండదనే విషయము తెలుసు కాబట్టి, అతడు ఇందులో మునక వేయకపోవడం స్వాభావికమే (ఆశ్చర్యకర విషయం కాదు). అంటే అతనికి అంత ఎఱుక వున్నదన్నమాట! మన ఈ జ్ఞానహీనత, లేక జ్ఞానరహిత స్థితియే మనలను ఈ అగాధ అనంత సాగరములోనికి చేర్చింది. మనం ఇందులో మునక వేయగనే అంతిమ స్థితిని చేరాలనే ఆకాంక్ష ఎక్కువైనది. మనమిప్పుడు అదే భావనతో ముందుకు పోతాము. మనకిక్కడ ఏ నావ లభించదు. ఎందుకంటే అది యింతకు మునుపే మునిగిపోయింది కనుక. ఇక ఇప్పుడు ముందుకు కొనసాగడం తప్ప మరేమీ లేదు. మన యాత్రా మార్గములో మనకు లెక్కలేనన్ని చిన్న అలలు, మడతలు మిట్టపల్లాలు ఎదురౌతాయనుట వాస్తవం. కానీ ఇవన్నీ మౌనంగా, చైతన్యరహితంగా ఉంటాయి. వాటి ఉనికికి సంబంధించిన ఒక నామమాత్రపు ముద్ర (Impression) లీలగా మాత్రమే వుంటుంది. దీనిలో మనమింకా ముందుకు పోతాము. చివరకు ఆ ముద్ర కూడా అదృశ్యమవుతుంది. అది ఆవిధముగా అదృశ్యమైతీరవలసిందే.

ఇప్పుడు ఉపరితలం గరుకులు, మిట్టపల్లాలు లేకుండా సాఫీగా అవుతుంది. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అనే గ్రంథములో నేను పేర్కొనిన కేంద్రప్రాంతములోని ఏడు వృత్తాలు ఈపై చెప్పినస్థితినే సూచిస్తాయి. సుదీర్ఘంగా ప్రయాణం చేస్తున్న బాటసారికి, తన అలసటను కూడ మరచిపోయే స్థితి వంటిది సంభవిస్తుంది. ఇది అనుభవైకవేద్యం. ఎవరైనా అనుభవించి పరిశీలించవచ్చును. ఇదే విధముగా మనలను సాగరపు తీరమునకు చేర్చిన జ్ఞానహీనత కూడ మన భావననుండి తొలగి, చివరకు పూర్తిగా అదృశ్యమవుతుంది. అయినా మనమింకనూ ముందుకు పోవలసివున్నది. మన జ్ఞానహీనత కూడా ఇప్పుడు అంతమయినది. ముందు ముందు కలిగే స్థితిని - అది ఇంకా ఏర్పడలేదనే చెప్పవలసి వుంది 'తమ్' అవస్థ అనుట సబబుగా వుంటుంది. ఇందులో వెలుగులేదు. చీకటిలేదు. (ప్రకాశము లేదు, అంధకారము లేదు. ఇప్పుడు ఇదే మనలను ముందుకు నడిపిస్తుంది. దీనికి అంతము లేదు. మనము ఎంత ముందుకుపోయినా, ఇది మనలను అంటిపెట్టుకునే వుంటుంది. ఇంకా ముందు ఏమున్నదో చూడగల సమర్థుడైన మహాత్ముడున్నచో అతడక్కడ ఒక బిందువును, లేక ఒక వృత్తమును (వృత్తమనుట సరియైనది) కనుగొనగలడు. కేంద్ర బిందువు చుట్టూ వృత్తం వుందనే కేంద్ర బిందువు యొక్క భావన తప్పనిసరిగా కలుగుతుంది. అనుభవము పొందగలిగిన మహాత్ముడు చాలా అరుదుగా జన్మిస్తాడు. అయినప్పటికీ, దానిని గురించి నేను కొంత చెప్పదలచినాను. అందులో ఏమున్నదో కనుగొనగలిగే, ప్రకృతి శక్తుల పుట్టుకకు మూలమైన ఆ వృత్తంలోనికి తొంగి చూడగలిగే మహాత్ముడున్నాడనే అనుకుందాము. అస్థితిలో ఆయన వెనుకకు త్రోసివేయబడతాడు. అయినా పట్టుదలతో అధిగమించి, చివరకతడు దానిని గూర్చిన కొంత విషయమును గ్రహించగలిగితే ఇక దానిని గురించి చెప్పడానికి మాటలు చాలవు. ఇదే మానవుడు సాధించగల అత్యున్నత స్థితి. దీనిని దాటిపోగలిగినవారు ఇంతవరకు ఎవరూ లేరు. భవిష్యత్తులో దీనిని ఎవరైనా సంభవింపచేయగలరేమో చూద్దాము.

అసలీ బిందువువరకు ప్రగతి సాధించుటయే ఇంచుమించు అసంభవం. ఈ ఏడు వృత్తాలు ఏమిటి? కేంద్రం నుంచి వుద్భవించే సమస్త శక్తుల గాఢమైన సారమే ఈ వృత్తాలు. ఈ కేంద్రీయ వృత్తమును చేరే అవకాశము ఇంచుమించు అసాధ్యం. అయినా దీనికీ మార్గమును తెలియజేస్తున్నాను. ఈ ఉపాయం చాలా సులభం, తేలిక. మన హృదయంలో ఎప్పుడు పైకి ఎగరాలనే ఆలోచన ఏర్పడుతుందో అప్పుడే అది ఆ కేంద్ర వృత్తంతో సంబంధము ఏర్పరచుకుంటుంది. ఈ వృత్తములో తన భావనను లయం చేయుటకు సాహసించినచో ఆ కేంద్రపు తాత్కాలిక దర్శనము అతనికి లభిస్తుంది. తన హృదయమును జాగ్రత్తగా నిశితముగా

పరిశీలించుచూ ఈ పనిని చేయవలెను. లేకుంటే హృదయము బ్రద్ధలయ్యే ప్రమాదమున్నది. అది కూడా కొద్ది క్షణాలు మాత్రమే. తరువాత అతడు వెనుదిరగవలసి వుంటుంది. ఇప్పుడు నేనీ ఉపాయమును అందజేసినాను. ఇష్టమున్నవారు సాహసించవచ్చును. ఆధ్యాత్మికత యొక్క మరియొక ప్రత్యేక లక్షణము విశిష్ట సంకల్పము (special will). బహుశా ఏ కొద్దిమందికో దీని ప్రాధాన్యత తెలిసి వుండవచ్చును. అత్యున్నత ఆధ్యాత్మిక ప్రగతి స్థానమునుండి దీనిని ప్రయోగించిన దాని ప్రభావము తప్పక ఫలిస్తుందనుటలో సందేహము లేదు. అది ప్రభావము చూపగల బిందువు వరకు నిరాటంకముగా పనిచేస్తుందనే విషయం మరచి పోరాదు. ఏడు కేంద్రీయ మండల వృత్తములను దాటిన తరువాతి స్థితి నుండి దీనిని ప్రయోగిస్తే, ఫలవంతమై దాని ప్రభావము కాలక్రమేణా తప్పక బైటపడుతుంది. గ్రహాల, నక్షత్రాల గతులనే అది నిలిపివేస్తుంది. వాటి ప్రభావమును త్రిప్పికొడుతుంది. అప్రతిహతమైన ఈ విశిష్ట సంకల్పము ప్రభావమునే మన పురాణ గ్రంథములలో "బ్రహ్మ-గతి" యొక్క విశిష్ట లక్షణముగా అనేక విధముల వర్ణించుట జరిగింది. దీనిని గురించి సంపూర్ణముగా తెలుపుట అసాధ్యమైననూ, ఋషులని పేర్కొనబడిన వారు తమ స్థితిని గురించి సరైన అవగాహన కలిగి యుండుట కొరకై ఈ మాత్రమైనా తెలియజేసినాను. ఇట్టి విశిష్ట శక్తిగల వ్యక్తి మాటిమాటికి ఉదయించడనే విషయం, తన విశిష్ట సంకల్పమును ఆధ్యాత్మిక క్షేత్రంలో తప్ప, మరోవిధముగా ఉపయోగించడనే విషయం ముమ్మాటికి సత్యం ఈ విశిష్ట సంకల్పము ఏమిటి? అది అనుమానమునకు, అపార్థమునకు తావివ్వనిది. ఇందులో వ్యతిరేకత ఊహకు కూడా వుండదు. కాబట్టి ఏది మిగిలివుండాలో అదే వుంటుంది. ఆత్మవిశ్వాసం అధికమైనపుడు విరుద్ధ భావాలు దాని దారిలో నిలువలేవు. ఈ ఆత్మ విశ్వాసమును మొదటి నుండి కలిగి వుండే ధీరులు బహుశా కొందరు వుండవచ్చును. కాని వారిలో అది తన క్షేత్రమునకు (రంగమునకు) పరిమితమై పనిచేస్తుంది. అంతకంటే అధికతర క్షేత్రములలో అది పనిచేయదు. ప్రజలు దీనికై ప్రయత్నించేందుకు వీలుగా నేను ఈ రహస్యమును కొంత బయట పెడతాను. ప్రాపంచిక లేదా ఆధ్యాత్మిక విషయాలన్నింటిలోనూ వ్యక్తి ఈ శక్తిని వినియోగించుకొని, తనలో అపజయ భావన నిరాశానిస్పృహలను చేరకుండా చేసుకొనవలెను. ఇది ప్రధానముగా ఆధ్యాత్మిక రంగమునకే చెందినదయినా, ప్రాపంచిక విషయాలలో ఈ శాస్త్రజ్ఞానమును ఉపయోగింపరాదనే నిషేధమేమీ లేదు. ఆధ్యాత్మిక వ్యక్తికి ఇది తప్పనిసరి. అతడీ శక్తిని తన యిష్టము వచ్చినపుడు ఉపయోగించవచ్చును. జ్ఞానమునకు సంబంధించిన విషయాలు గురించి తెలుపుతూ, పదార్థ విజ్ఞానముపై కూడా కొంత వెలుగును నేను ప్రసరింప చేసినాను. కాని అది మాట వరుసకు చెప్పినదే. పరిశోధించిన మీదటనే దీనిని

అనుసరించవలసివుంది. ప్రకృతిలో నిర్మాణ, వినాశకర శక్తులు (సృష్టిలయములు) రెండూ యిమిడి వున్నవి. నిర్మాణ శక్తి ఎక్కడ వుందో వినాశశక్తి కూడా అక్కడే వుంటుంది. నేను మొదట పేర్కొన్నట్లుగా మొదటి గ్రంథి మధ్యలో ఒక బిందువు లేదా ఒక గింజవంటిది వున్నది. మన ఆధ్యాత్మిక సాధనలో దీనిని మనం గ్రహిస్తాము. ఈ బిందువు నుండి, పరమాణువులోని కేంద్రము వలె, సన్నని దారపు పోగులు వంటివి బయటకు వచ్చి సాలెగూడు వంటిది ఏర్పడుతుంది. దీనిలో సాయుజ్యత పొందుటకు కేంద్రములోనే మనము లయమవుతాము. 'భూమ' ఎక్కడవున్నా, ఏ స్థితిలోవున్నా దాని చుట్టూ ఒక వలయముంటుందని నేనింతకు ముందే తెలిపినాను. అర్థమయ్యేటట్లు చెప్పాలంటే దాని చుట్టు కాంతిగోళము లేదా శక్తి గోళముంటుంది.

తనలో ఎవరూ నిలచిపోవుటకు ఇది అనుమతించదు. ఈ కేంద్రకము (Nucleus) విషయము కూడా అంతే. దీని చుట్టు కూడా వలయముంటుంది. కాని ఇది ఇతరులు తనను పరిశీలించుటకు అనుమతింపనంతటి శక్తివంతము కాదు. ఈ వలయం అన్ని వినాశకర లక్షణాలు కలిగియుంటుంది. తన స్థాయిలో తాను వినాశనము సృష్టింపగలదు. కాబట్టి దీనిని ప్రాపంచిక భౌతిక పదార్థముల సృష్టిలయములకు సృష్టిలయములకు ఉపయోగింపవచ్చును. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అను గ్రంథములో నేను వివరించినట్లు, లంకను దహింప చేయుటకు హనుమంతుడు, హిందూ మహాసముద్రములోని ఇంధన వాయువును ఆకర్షించడంలో ఈ శక్తినే వినియోగించాడు. ఈ వినాశకర శక్తిని వినియోగించుటకు అనుసరించే సాధారణ పద్ధతి యిది:- ఇచ్ఛాశక్తితో ఈ శక్తిని గ్రహించి అనుకున్న ఒక ప్రత్యేక స్థలములో ప్రయోగిస్తే, అనుకున్న ఫలితాలు లభిస్తాయి. దూర ప్రాంతములోని ఒక భాగముపై దీనిని ప్రయోగించి దానిని బూడిదగా మార్చవచ్చును. కాని శక్తినే మంచిపనికుపయోగిస్తే, కొండపై మోసెస్ దర్శించిన దివ్యకాంతి స్థితి వంటి కాంతిని సృష్టించగలదు. ఈ విధముగా దీనినుండి మంచి చెడు- రెండు విధములైన ఫలితములను పొందవచ్చును. యోగి ఎప్పుడూ మంచినే ఆశిస్తాడు. కాబట్టి ప్రత్యేకమైన, తప్పనిసరియైన పరిస్థితులలో తప్ప, వినాశనానికి ఈ శక్తిని వినియోగింపడు. తరువాతి అన్ని గ్రంథుల విషయము కూడా ఇంతే. నేను మరియొక రహస్యమును కూడా బయట పెడుతున్నాను. దైవేచ్ఛ లేనిదే గడ్డిపోచకూడా కదలదని, పక్షికూడా ఎగరలేదని మనం భక్తి పూర్వకముగా అంటూవుంటాము. అది వాస్తవము. కాని భగవంతుడు కూడ భక్తుని అభీష్టములేనిదే కదల లేడని నేనంటే నన్నుగురించి కపట మహాత్ములు ఏమనుకుంటారో నాకు తెలియదు. అయినప్పటికిని నిజానికిది వాస్తవము. నిజతత్వమును ప్రత్యక్షీకరించుకొనుటకై వాస్తవమును బయట

పెట్టక తప్పదు. నా విషయమునకు వస్తే నేను ఉత్తరప్రదేశ్లోని ఫతేఘడ్కు చెందిన సమర్థగురు శ్రీ రామచంద్రజీ వారి పాదపద్మముల వద్ద నా సాధన ప్రారంభించిననాటినుండి వారినే నా సర్వస్వముగా భావించినాను. ఈ నా భావన అనంతముగా, అవిచ్ఛిన్నముగా కొనసాగుగాక! నాకు 'విముక్తి' ని ప్రసాదించిన వారు వారే! కాబట్టి నేను వేరెవ్వరితోనూ సంబంధము పెట్టుకోలేదు. ఇక ఇప్పుడు అసలు చర్చనీయాంశమునకు వస్తాను. దైవమును 'భూమి' గా లేక కేంద్రముగా అనుకుంటే ఆయనకు మనస్సు వుండదు. ఆయనకు మనస్సే కనుక వుంటే ఆయనకూడా కర్మ సిద్ధాంతమునకు లోబడి వుండేవాడు. మనవలెనే ప్రపంచములో జన్మించి యుండేవాడు. మనస్సనేది ఆయన మానవులకు ప్రసాదించిన సాధనం. అది మనకు అత్యంత అవసరము. దీనిలోని ఒక కొన మనలో వుంది. మరియొక కొన ఆయనవరకూ వ్యాపించివుంది. మన దృష్టి రెండింటి మీదనూ వుంది. మొదటి దానితో లౌకిక కార్యాలలో పాల్గొంటాము. రెండవదానితో ఆధ్యాత్మిక కార్యంలో నిమగ్నమవుతాము. ఈ రెండు కొనలను ఒకదానితో ఒకటి కలిపితే సర్వత్ర ఒకేవిధమయిన శక్తి ప్రవాహం కలుగుతుంది. దీనికై మనం సాధన చేసి, దైవపరమైన మనోభాగంలో ఏ కుదుపు (Throb) కలిగినా, అది మానవ మనోభాగములో ప్రతిధ్వనించునట్లు చేసుకొనవలెను. తన హృదయమును ఈ విధముగా మలుచుకొని కేంద్ర ప్రాంతములోనికి ప్రవేశించి, సప్తవృత్తములను అధిగమించి, అనంతసాగరములో ఈదే శక్తి పొందిన వ్యక్తి స్థితి ఎలా వుంటుందో ఊహించుము. అతడు తప్పక 'భూమ' స్థితికి అతిచేరువగ వుంటాడు. ఇంకా ముందుకు వెళితే, అంటే 'భూమ' స్థితిలో లయావస్థ చెందితే, అప్పుడు అంతా సిద్ధించినట్లే. ఆధ్యాత్మిక క్షేత్రములో అతని కార్యకలాపములన్నీ ముగిసినట్లే. మిగిలినది ఏమైనా వుంటే, అది ఊహకు అందునట్టిది కాదు. ఈ చివరి లయావస్థ చెందిన జీవితమే జీవితము; ఇది పూర్తిగా పూర్ణ ఆత్మ అభావము (Complete negation of self) తర్వాతనే సాధ్యము. దానిని కూడా మనం లయం చేస్తే అప్పుడు జీవనం ప్రక్షాళిత అస్థిత్వమవుతుంది. అది కూడా లయమవుతే ఇక మిగిలివున్నది సత్ (Real). ఈ చివరి స్థితి కూడా లయమవుతే, తరువాత దానిని గురించి చెప్పుటకు మాటలు చాలవు. ఈ స్థితిలో వ్యక్తికి, 'భూమ'కు పేరుకు మాత్రమే భేదముంటుంది. ఇంకా ముందుకు పోతే భూమస్థితి సంపూర్ణముగా అవగతమైన తరువాతనే, తరువాతి స్థితి. భావన ఇంకా ముందుకు పోగలిగినా, పై చెప్పిన స్థితి తరువాతి స్థితి చెప్పుట కష్టము. ఈ యాత్రకు అంతము లేదు.

మనము చిట్టచివరి స్థితికి చేరి దివ్యాదేశములు గ్రహించుట ప్రారంభించినపుడు, ఆ ఆదేశములు ఎక్కడనుండి వస్తున్నాయన్న ధ్యాసకూడ మనకుండదు. ఈ స్థితి మనలో ఏర్పడినపుడు "భక్తుడు

కదలిస్తేనే తప్ప భగవంతుడు కదలలేడు" అనే స్థితికి మనము చేరినామని అనుకోవచ్చును. మనమీ చివరిస్థితిని చేరుసరికి ఏకత్వ స్థితిలో వుంటాము. ఈ ఎరుక వుంటే నిజమైన ద్వంద్వ భావన ఇంకా వదలనప్పటికీ, ఇదే వాస్తవానికి అద్వైత క్షేత్రం. మరోవిధంగా చెప్పాలంటే మార్పులు లేని చివరిస్థితి ఇంకా మొదలు కాలేదనే అనవలసి వుంటుంది. నిజానికి ఈ క్షేత్రంలో ద్వైతాద్వైత భావనలు రెండూ తొలగిపోతాయి. ఒక కవిగారి మాటలలో ఈ స్థితిని ఈ విధముగా చెప్పవచ్చును. "నేను నీవు అయినాను, నేను శరీరం నీవు అందలి ప్రాణం. ఇక మీదట నీవు నేను వేరని ఎవరూ అనలేరు." ఈ స్థితిలోని చివరి హద్దువరకూ లయమై, అందులో మునిగిపోయినపుడు మనకేమి లభిస్తుంది? సూక్ష్మంగా చెప్పాలంటే, కేంద్రపు దిగువభాగమునుండి వచ్చే శక్తులన్నీ లభించి, అభ్యాసికి ప్రకృతి చేసే కార్యములన్నింటిని చేయగలస్థితి వస్తుంది అని నేనంటాను. ప్రకృతికి సంబంధించిన శక్తులన్నీ అతనికి వశమైవుంటాయి. ప్రకృతి కార్యము కుంటుపడకుండా కొనసాగుటకు అతడే వాటికి శక్తినిస్తాడు. కొన్ని సందర్భములలో కొందరు దేవతలు 'యజ్ఞాల' ద్వారా, కొన్ని కార్యముల సాధనకు ప్రత్యేక శక్తులను పొందినట్లు మన ప్రాచీన గ్రంథాలలో చెప్పబడివుంది. అయితే ఇంకా ద్వంద్వ క్షేత్రములో వున్నవారు మాత్రమే ఇటువంటి పనులు చేపడతారు. తనదైన అద్వైత స్థితిలో తానే మరచియున్న అభ్యాసిలో నున్నదే నిజమైన సత్యం. అస్థిత్వపు వ్యవధిని తగ్గించుటకు గాని, తనకు కావాలనుకున్న పరివర్తనమును సాధించుటకు కాని అతనికి శక్తి వుంటుంది. అతని ఇచ్చా శక్తి సర్వత్రా పనిచేస్తుంది. అయితే దీనికి కొంత కాలము పడుతుంది. ఎందుకంటే అసలీ విశ్వ నిర్మాణమునకే కాలం పట్టింది. పరిపూర్ణ ప్రజ్ఞతో (Highest Super consciousness) ధ్యాన పూర్వకముగా పరిశీలిస్తే పరిశీలిస్తే విశ్వ నిర్మాణమునకు 1,20,000 సంవత్సరములు పట్టిందని అర్థమౌతుంది. భూమకు దిగువన గల శక్తిక్షేత్రములో కేవలం ఒక ఆఘాతం (Shock) మాత్రమే సంభవించినా, దాని ప్రభావము మాత్రము ప్రకటితమౌతూ పోతూ విశ్వనిర్మాణమునకు వలసిన సామాగ్రిని సమకూర్చుకొనుటకు పైన చెప్పినంత కాలం పట్టినది. పాఠకుల మనస్సులలో ఈ విషయం మరింతగా హత్తుకొనుటకు, దీనిని ఈ విధంగా వివరిస్తాను. సృష్టికి సంబంధించిన సమస్త క్రియల గతి ప్రదక్షిణంగా సాగిపోయింది. ఇప్పుడీ గతిని వ్యతిరేక దిశలోనికి మారిస్తే, విశ్వమంతయూ లుప్తమైపోతుంది. సూర్యచంద్రుల కాంతి తరిగిపోతుంది. భూమి ఆయుస్సు (జీవితకాలం) తగ్గిపోతుంది. నేనింతకు మునుపు చెప్పినట్లు, కేంద్ర స్థానం చుట్టు వున్న వలయం (వృత్తం) తనను ఎవరినీ దాటనివ్వదు. అయిననూ కొన్ని క్షణాలైనా దానిలోనికి తొంగి చూడగల ఉన్నతోన్నతమైన ప్రత్యేక ప్రావీణ్యంగల వ్యక్తి వుంటే, ఆ మహాత్ముడు, ఆ వలయంచుట్టూ, ఈ

విశ్వమును అంతం చేయాలనే సజీవభావనను తన సంకల్పశక్తి ద్వారా ప్రసరింపచేసి, దాని ప్రవాహాన్ని కేంద్రప్రాంతమువైపు మళ్ళిస్తే, ఈ విశ్వమంతా నాశనము చేయగలడు. అప్పుడా శక్తి కేంద్రీయశక్తితో కలిసి స్పందనములను కలిగిస్తుంది. ఆ స్పందనములను వ్యాప్తి చేస్తే, అవి ఆ శక్తిని క్రిందకు తీసుకువస్తాయి. శక్తి ఉత్పత్తి ఎంత ఎక్కువౌతే, దాని చర్య అంత బలీయంగా వుంటుంది. క్రిందకు దిగుతున్న శక్తుల ప్రవాహమును ఇచ్ఛాశక్తితో కేంద్రము వైపు మళ్ళించుట మరియొక విధానము. ఆ విధముగా చేయుటవలన ఈ చలనగతి గడియారపు ముల్లుగతికి వ్యతిరేక దిశలో పనిచేస్తుంది. ఇచ్ఛాశక్తి ప్రభావము ఈ పనిని త్వరితం చేస్తుంది. ఆ విధంగా కాక, అతని ఇచ్ఛాశక్తి కేంద్రమునకు చుట్టూవుండే వృత్తమునకు మాత్రమే పరిమితమౌతే, దాని ప్రభావ ఫలితం చాలా నెమ్మది నెమ్మదిగా బయట పడుతుంది. ఇది ఇలా వుండగా మానవునిలో అంతర్గతంగా ఉండే దివ్యశక్తుల పూర్తి అవగాహన బహుశా ఎవరికీ సాధ్యంకాదు. అయినా, నేను ఈ విషయాలన్నీ సూచన ప్రాయంగా వ్యాఖ్యానించినాను. ఈ వ్యాఖ్యానం కూడా చాలా జాగరూకతతో చేయడం జరిగింది. ఈ స్థితివరకు ప్రగతి సాధించిన వ్యక్తి, ప్రకృతిలోవిశేషమైన మార్పును కలిగించాలని సంకల్పిస్తే, అతనికి ఏదీ అసంభవము కాదు. అతడు అనుసరించే పద్ధతి చాలా సూక్ష్మంగా వుంటుంది. ఫలితమును ఇవ్వకపోవడమంటూ జరుగదు. అతడు అనుసరించవలసిన విధానం యిది: తన భావనను మౌలిక స్థితితో అనుసంధించవలెను. ఈ అనుసంధానములో మాటల మధ్యవర్తిత్వమునకు అవకాశము లేదు. తను చేయవలసిన కార్యమునకు సంబంధించిన సూచన మాత్రం చాలు. అదే తన పని సాఫల్యమునకు పూనుకొంటుంది. అదే భగవదాదేశము కూడా అవుతుంది. కాని, ఇది ఎప్పుడు సంభవమౌతుంది? ఒక తీగెను ఒక కొనవద్ద స్పందింపజేస్తే, మరియొక కొనవద్ద ప్రతిస్పందిస్తుంది. అట్లే, మన హృదయంలోని స్పందనములు 'భూమ'లో ప్రతిస్పందించేంతగా భూమతో మన సంబంధం గాఢంగా ఏర్పడినప్పుడు. భక్తుడు ఈ స్థితిని అందుకున్నప్పుడు నిజానికి వినయ విధేయతలు కలిగియుండ పనిలేదు. కాని విధిగా అవి అతనిని అంటిపెట్టుకునే వుంటాయి.

నిజానికి అతని గుణ సౌమ్యతయే అతనిని ఈ స్థితికి చేర్చి, ఇందులో అంతటా స్థిరపరచింది. తదనుగుణంగానే, ప్రకృతికి అవసరమగు కార్యములు చేయుటకు అవసరమైన ఆజ్ఞలు అతనికి అందుతూనే వుంటాయి. ఈ విషయంలో అతనికి స్వంత వ్యక్తిత్వం అనేది ఏమీ వుండదు. ఒక విధంగా అతడు 'భూమ' లో ఒక అంశము మాత్రమే. ప్రకృతి ఈ విశ్వంలో పరివర్తనం తేవాలనుకున్నప్పుడు, అరుదైన పరిస్థితులలో మాత్రమే తప్ప ఈ స్థితి ఎవరికీ అబ్బదు. విశ్వంలో ఏకసమయంలో ఇట్టి

విశిష్ఠ వ్యక్తులు ఇరువురు ఉద్భవించుట అసంభవము. విశ్వమునకంతకూ ఒక సమయంలో ఒకే ఒక విశిష్ఠ వ్యక్తి మాత్రమే ఉద్భవిస్తాడు. అది కూడా ప్రకృతికి అట్టి వ్యక్తితో చాలా అవసరం ఏర్పడినప్పుడు మాత్రమే. ఇంతవరకూ నేను, అంతిమస్థితి వరకు జ్ఞానపు వివిధ దశలను వివరించినాను. మరింత తులనాత్మకముగా దీనిని వివరించ పూనుకొంటే, 'జ్ఞాన'మనే పదమే ఉచితము కాకుండా పోతుంది. ఈ అత్యున్నత స్థితిని సాధించుటకు అభ్యాసులు ప్రయత్నింతురు గాక! ఈ స్థితి తరువాత కూడా మరేదో స్థితి వుండి వుండవచ్చును. భవిష్యత్తులో రాబోయే వారికిది ఒక సూచన. వర్తమాన కాలం వారిలో కూడా కొందరు దీనిని గురించి పరిశీలించవచ్చును.

మనము చివరకు ఒకస్థితిని చేరుకొనవలెను. అచట దైవము భక్తుడు కదిలించువరకు కదలని స్థితిగా భావించవచ్చును. ఈ అంతిమస్థితికి మనము చేరినపుడు మనము ఏకత్వస్థితిలో నున్నాము. జ్ఞానశూన్యత, తన యొక్క నిర్మలమైన స్థితిలో మనలను అంతిమ స్థితికి దారి చూపును.

## **<u>FINITE పరిమిత</u>**

అసలు భావన పరిమితులనుండి అపరిమితికి ప్రగతి సాధించాలని ఉండాలి. అంతమును అనంతములో (పరిమితిని అపరిమితములో) లయము చేయాలని కూడ ఉండాలి. మరొక విధంగా చెప్పాలంటే, పరిమితత్వము మొదట్లో ఆకర్షణీయంగా ఉండాలి, అప్పుడు మనం దాని ఆధారంగా మూలాధారమువైపు ముందుకు పోగలము. సరే. పరిమితత్వమంటే ఏమిటి? మనలోని కేంద్రస్థానము అనంతాన్ని గ్రహించేశక్తిని కోల్పోయింది. మననుండి పరిమితత్వము ఏపని కోరుతుందో దానిని మనము నెరవేర్చగలిగే విధంగా మనలను తయారుచేసి, అనంతత్వం అపరిమితమైనవైపు ముందుకు సాగడానికి వీలు కల్పించే ఉద్దేశముతోనే సహజమార్గ విధానము ఏర్పడింది. మన ధర్మము మనకు ప్రధాన కర్తవ్యమనే విషయాన్ని ఈ పద్ధతి విశదపరుస్తుంది. కాబట్టి మనము రెండింటిని సరిదిద్దాలి, అంటే రెండు రెక్కలతో పైకి ఎగరాలి. మనము పరిమితత్వాన్ని అంటి పెట్టుకుంటే దుర్బలమైన ఆధారంతో ముందుకు పోతున్నామన్న మాట. మనము అపరిమితత్వం కోసము పరిమితత్వాన్ని చేపట్టాలి.

**FIREఅగ్ని**

మన ప్రస్తుత చేతిని స్థాయికి తీసికొనివచ్చిన ఆ అంతరాగ్నిని ఉద్దీపింప చేయాలని కొందరు మతాచార్యులు చెబుతారు. అది ఒక వక్ర భాష్యం మాత్రమే. వాస్తవానికి దాని సృజనాత్మక ప్రభావాలు తొలిగే విధంగా ఆ అగ్నిని లేక ఉష్ణాన్ని చల్లార్చాలి.

**FIRST MIND ప్రథమ మనస్సు**

సృష్ట్యారంభమున కేంద్రాధఃస్థానమందలి కదలిక విపరీతమై తరువాత ప్రపంచావిర్భావమునకు కారణమైనది. ఆ కదలికయే సర్వశక్తివంతుని ఆది మనస్సు (First or Super-mind of the Almighty) అని పిలువవచ్చును. మనకు పుట్టుక స్థానమదియే. దానిని ప్రథమ మనస్సని పిలువవచ్చును.

సృష్టి ఏర్పడకముందు సమస్థితి ఉండేది. ఈ సమస్థితి చెదిరిన ఫలితమే మన పుట్టుకకు కారణమైంది. ఈ అంశాన్ని వేదాంత పరంగా నేను విశదీకరించదలుచుకోలేదు. సృష్టి చేయవలెననే భావనవలనే కేంద్రపు దరిదాపుల్లో కదలిక యేర్పడింది. శక్తి బయటకు ప్రవహించడం మొదలయింది. ఆ శక్తి యేమిటి? అదే నిర్మలమైన, నిరాడంబరమైన ప్రథమ మనస్సు. అదే మన రూపాన్ని, ఆకారాన్నీయేర్పరచింది. దానితోబాటు వచ్చిన పరిశుద్ధత యింకనూ మనలో వున్నది. దానికి మనము తప్పుడు సలహాలనిచ్చినప్పుడు, పరిపూర్ణంగా నిర్మలంగా ఉన్న అ మనస్సు, తనలోని నిర్మలత్వాన్ని కాపాడుకునేందుకు వీటిని బయటకు త్రోసివేస్తుంది. అదే ఆలోచనలు ఏర్పడడానికి కారణం. వాస్తవానికి అది లోపల ఉండే వాటిని బయటకు త్రోసివేస్తుంది. అవి ఉపరితలాన్ని ఆవరించి ఉన్న పొగమంచువలె కనబడతాయి. వాటినే మనము ఆలోచనలు అంటాము. వాటిపట్ల మనము శ్రద్ధ చూపితే వాటి శక్తి పెరుగుతుంది. మీరెవరైనా దివ్యభావనలు పెంపొందించుకుంటే మీ మనస్సు, అది వాస్తవంగా ఆ అసలైన మూలమునుండి ఉద్భవించింది కాబట్టి, దాని నిజస్వభావము అదే కాబట్టి, ఈ దివ్యభావనలను గ్రహిస్తుందే కాని తిరస్కరించదు.

**FITTEST OFFERING సరైన సమర్పణ**

నా వ్యక్తిగత అనుభవాన్ని పురస్కరించుకొని, అందరూ అతి సులువుగా అనుసరించగల సరళమైన సాధనావిధానాన్ని మీకు సూచిస్తాను. ఎవరైనా తమ హృదయాన్ని అమ్మగలిగితే, అంటే దివ్యప్రభువుకు దానిని

కానుకగా సమర్పింపగలిగితే, మరింక చేయవలసిన పని ఏమీ లేదు. సహజంగానే ఇది అతనిని అనంత పరతత్వంలో లయమయ్యే స్థితికి తీసుకువస్తుంది. సూక్ష్మమైన సరళమైన ఈ పద్ధతిని అనుసరిస్తే, సాధనా ప్రారంభమే దాని చివరిస్థితిగా మారుతుంది. ఈ ప్రేరణ అతనిలోనికి దానికదే ప్రవహింప మొదలిడి వ్యక్తి మొత్తం ఉనికిని పరివర్తన చెందిస్తుంది. మన జీవితానికి అత్యంత ముఖ్యమైన దానిని పొందుటకు, కేవలం ఒక చిన్న హృదయాన్ని సమర్పించడంకంటే అత్యంత అర్హతగల కానుక మరింకేమి ఉంటుంది?

"నేను నీలో జీవించాలని నా కోరిక అని నీవు చేసిన వ్యాఖ్యానం నిజంగా బంగారంతో తూచదగినది. ప్రియసోదరా, వాస్తవానికి నేను జీవించి ఉండడం మీ అందరివలనే. ఎందుకంటే, నాపని చాలా క్రితమే పూర్తి అయింది. కావున నేనీపాటికి ఈ భౌతిక ప్రపంచాన్ని వదలి వెళ్లిపోయి ఉండేవాడిని. ఇప్పుడు మీరందరూ సంస్థను తేజోవంతంగా ప్రకాశించేటట్లు చేసేవరకు నేను వెళ్లిపోవడం గురించి తలవనైనా తలవను కూడ. లయావస్థ దాని పరిమితులను దాటిన తరువాత, సారూప్యతారూపాన్ని పొందినప్పుడు ఏ ఆలోచనలు వచ్చినప్పటికి అవి హృదయంనుండి మాత్రమే ఉత్పన్నమవుతాయి.

"బాబూజీకి ఏదైనా హృదయం అనేది ఉందా?" అని ఈశ్వర సహాయ్ నిన్ను ప్రశ్నించడానికి బహుశః కారణం అదే అయి ఉంటుంది. కాని ఆ ప్రశ్నకు సమాధానంగ "దయ ఉంచి నా హృదయాన్ని మీతోనే ఉంచుకొనండి" అని నీవు ఎంతో యుక్తంగా నివేదించావు. స్పష్టంగ చెప్పాలంటే, నీహృదయం యిప్పటికే నాతో ఉంది. ఆవిధంగ ఉండనట్లైతే, నేను నిన్ను ఎన్నటికి జ్ఞాపకం ఉంచుకొనేవాడిని కాను.

## FLARE రగిలించు

ఆత్మ దేహమనే వస్త్రాన్ని ధరించినప్పుడు మాత్రమే దాని వివర్త రూపము ఆవరణరూపంలో కనిపించింది. అనగా అదంతా స్వీయరూపంలో ఒక తాడుగా అయి అనేక ముడులను ఏర్పరుచుకుంది. ప్రియ సోదరా! ఆత్మతోపాటు మొదటనే మనము దాని వివర్త రూపాన్ని పునరుజ్జీవింప చేసాము. అగ్ని, నీరు కలిస్తే జ్వాల రెట్టింపు అవడం దానిలోకి వాయువు ప్రవేశించినప్పుడు అది మెరవడం, ఆ మెరుపుకూడ దానికి తగినట్లుగా ఉదృతం కావడం నీవు గమనించలేదా? ఈ జ్వాలేమిటి? ఇవి ఆత్మశక్తిపై ప్రకృతి సృష్టించిన విభిన్న చర్యలు. ఇప్పుడు వీటిలో అనగా మన దృష్టికి ప్రత్యక్షమైన పృధ్వీ, వాయువు, జలము, అగ్ని యొక్క క్రీడాకలాపంతో మన

దృష్టి సత్య వస్తువు అయిన “దాని” వైపుకు ఎన్నడు పోలేదు. కొంచెం ఊహించు. సక్రమంగా వినియోగించక పోవడం వలన వానియందు ఆ సత్యవస్తువు యొక్క చర్య తెరమరుగై దృష్టికి అగోచరం అయింది. ఆ పరిస్థితిని వాటిలో సృష్టించిందేది? వినాశనాన్ని కలిగించే అటువంటి చర్యను “అది” ఎందులకు చేయవలసి వచ్చిందో కూడ అర్థం కాదు. సత్యవస్తువు సృష్టి సంకల్పంతో పాటు ప్రపంచాన్ని సృష్టించాలనే ఆత్మసంకల్పంతో కలవడం ఆ చర్యకు కారణమైంది. సృష్టి నిర్మాణమనే అనేకత్వభావం ఏకత్వభావానికి విరుద్ధంగా వుంటుంది. ఒక విధంగా రెండూకూడ పరస్పర వ్యతిరేకాలు. వేరు మాటలలో చెప్పాలంటే, సంకల్ప ప్రభావంగా ఏర్పడిన యీ రెండవది, దాని మూలం కంటె స్థూలమైనదిగా వుంటుంది. కాని యీ రెండూ చాల సన్నిహితంగ కలిసిపోయి సృష్టి ఏర్పడాలనే సంకల్పాన్ని వేగ పరచాయి. అదే విధంగా వాటి చర్య కూడ అగ్ని, నీరుల సంయోగం వలన సంభవించే చర్యను పోలి వుంటుంది. మనం ప్రకృతి నుండి ఆత్మను తీసుకొని వచ్చాము. దాని యందు ఒక విధమైన చైతన్యము కూడ కలిసి ఉంది.

విభిన్నస్వరూపాలు ప్రత్యక్షం అగుటకు కారణమైన పరమాత్మ సంకల్పము యొక్క ప్రభావమే ఈ చైతన్యం. ఇప్పుడు మన సంకల్ప ఫలితంగా మనతో వున్న వస్తువులకు మన ఆలోచన వలన శక్తి యిచ్చి వాటిని కూడ చైతన్యం కావించాము. ఇంతకు పూర్వం అక్కడేముంది? ప్రశాంతత ఆత్మ లక్షణం, దేహం ఆత్మకు విరుద్ధమైనది కావున దాని లక్షణం ప్రశాంతతకు విరుద్ధంగా వుంటుంది. కాని మనం మాత్రమే దాని సృష్టికర్తలం. ఇది మన స్వయంకృతమే. పైన వివరించినట్లుగ మన కర్మఫలంగా ఏర్పడినట్టిదే. కేవలం అదే కష్టాలు బాధలతో కూడిన అశాంతి. దానికి శక్తిని యీయకుండ ఆపగలిగే సామర్థ్యం ఎప్పటికైనా మనకు కలిగితే, అప్పుడు దాని పరిస్థితి నీరు పోయని మొక్కల వలె వుంటుంది. అది ఏ విధంగా సాధ్యమవుతుంది? ఇప్పుడు మన ఆలోచన భౌతికతత్వం, శరీరం వైపు మొగ్గి ఉంది. దానిని ఆత్మవైపునకు మరల్చినప్పుడు మన చర్య ఫలితంగా కష్టాలరూపంలో ఏర్పడిన యీ విషయాలు క్రమంగా సమసి పోతాయి. దృష్టిని ఆత్మ వైపుకు మరల్చడం వలన ఏర్పడిన ప్రభావం దానిని కూడ ప్రభావితం చేస్తుంది. క్రమంగా శుద్ధీకరణం వలన దానిస్థితి ఆ జ్వాల అదృశ్యమయ్యేటట్టు చేస్తుంది. ఈ స్థితి సజీవ సంకల్పం నుండి పొందిన చైతన్యశక్తిని ప్రయత్న పూర్వకంగా ఆత్మవైపుకు మరల్చడం వలన ఏర్పడినట్టిది.

## FLEE పారిపోవలసి

తన ప్రాపంచిక బాధ్యతలను పూర్తిగా విస్మరించి గృహమునుండి పారిపోయి ఎటువంటి నిర్దిష్ట లక్ష్యము, ప్రయోజనము లేకుండ తిరుగాడుట ఎవరికీ ఎంత మాత్రం సమర్థనీయం కాదు. వాస్తవానికి వైరాగ్యమని పిలువబడే ఆ స్థితిలో కూడ సాధకుడు ప్రాపంచిక భావాలనుండి విముక్తుడవ్వడం అరుదుగ జరుగుతుంది. దైవాన్ని అలక్ష్యం చేసిన గృహస్థు దైవాన్ని మోసగించినట్లు భావిస్తే విరాగి యని పిలువబడే వ్యక్తి మరింత పాపి అవుతాడు. కబీరు మహనీయుడు చాల యుక్తంగ చెప్పాడు. "భగవంతుడు బ్రహ్మచారికి ఇరవై అడుగుల దూరంలోనూ, సన్యాసికి ముప్పై అడుగుల దూరంలోను ఉంటాడు. కాని తన హృదయంలో ఆయనను ఆరాధించే గృహస్థుడిలోనే ఆయన నివాసం ఏర్పరచుకొని ఉంటాడు."

## FLYING ఎగరడం

ఒక వ్యక్తి ఆధ్యాత్మిక జీవితంలో యిప్పుడే ప్రవేశించినాడను కొనుము. అతనిని 'A' అని అందాము. అతడు ఏ విధంగా ప్రవేశిస్తాడు. ఒకానొక మహాపురుషుని మహోన్నత్వాన్ని గురించి విని ప్రవేశిస్తాడు. 'B' ని తన విధి నిర్ణయకర్త అయిన ఒక మహోన్నత వ్యక్తిగా 'A' తెలుసుకుంటాడు. ఇప్పుడు అతడు 'B' ని ప్రేమించ నారంభిస్తాడు. కొంత కాలం తరువాత అతడి ప్రేమ మరింత వృద్ధి అవుతుంది. 'B' ని ఒక మానవాతీత అద్భుత వ్యక్తిగా భావిస్తాడు. అతడి ప్రేమ వృద్ధి అయినప్పుడు, ఆ వ్యక్తిని ఎంతో ఆరాధనా. భావంలో పెట్టుకోవాలనే తలంపు అతడికి కలుగుతుంది. ఇది నిజమైనప్పుడు, 'B' ని దైవంగా భావించి, ప్రగాఢ ప్రేమ కారణంగా అతడి రూపాన్ని తన హృదయంలో ఏర్పరచుకుంటాడు. అతడు ఒక్క క్షణం కూడ ఆ ఆలోచననుండి విడివడుటకు యిష్టపడడు. మహావ్యక్తిని తన హృదయంలో పదిలంగా ఉంచుకుంటాడు. కాని అతడికి ఎక్కువగా బాధను కలిగించే విషయం 'B' యొక్క వినోద క్రీడ. అది పసిబిడ్డ కొంత ఎదిగిన తరువాత తల్లి ధరించిన వస్త్రముల ముసుగులోనే దాగి ఉండి తనను వెదకికొనమని ఆమెను అడిగినట్లు ఉంటుంది. బిడ్డతల్లికి ఆచ్ఛాదన లేదనుకొనుము. అప్పుడు బిడ్డ ఎక్కడ దాగుతుంది? 'B' మీద 'A' ధ్యానం చేస్తున్నాడు. ముసుగు దానంతట అదే వచ్చి అతడి రూపం దాగినట్లు అనిపిస్తుంది. ఈ ముసుగు ఎక్కడ నుండి వచ్చింది? అది అతని స్వీయ ఆలోచనవలన ఏర్పడిన తెర. అదే అతనిని సర్వ శక్తివంతుడైన తన ప్రభువు నుండి దూరంగా ఉంచింది. ముసుగు మాటున తన గురువును అతడు దర్శించలేదనుకొనండి. అతడు విసుగు చెందరాదు. ఎందువలన? కారణం 'B' అని పిలువబడుచున్న అతడి గురువు యీ ముసుగులోనే

ఉన్నాడు. అతడు తన గురువును ఆయన రూపంలో దర్శించలేనట్లయితే ఏమాత్రం కలవరపడరాదు. విస్పష్టంగా చెప్పాలంటే ఆయన సర్వాంతర్యామిగ ఉన్నాడు. కాని ఆయన ఉనికిని అన్నిచోట్ల దర్శించడం అతడికి సాధ్యం కాని పని. అందువలన ఏకాగ్రత కోసమై ఆయన తనలోనే వున్నట్లు పరిమితం చేసాడు. తన గురువు తనలోనే వున్నట్లు భావిస్తే, అది అతడిలో ఆయన ఉనికి భావాన్ని పరిపూర్ణం కావిస్తుంది. అతడి హృదయంలో అతడి గురువర్యుల భావం లోతుగ నాటుకొని వుందని దానర్థం. అతడు గురువుని తను కల్పించిన స్థానంలోనే అన్వేషించుట చాలా అపహాస్యంగా ఉంటుంది. గురువుని తన హృదయ ఫలకం పై ఆసీనులు కమ్మని ప్రార్థించినాడనుకొనండి. అతడి మొరవిని అతడు అర్థించినట్లుగానే గురువు "నేను మార్పును పొందుదును కాని, అంతం కాలేను" అని మాటలలో ప్రత్యుత్తరం పలికితే, ఆ భావము సంపూర్ణంగా సరైనదేనని అనాలి. భావం ఉన్నదున్నట్లుగా ఉండాలి. రూపం మారవచ్చును.దానిని గురించి చింతపడనవసరం లేదు. ఇప్పుడు శిష్యుడు సంతృప్తి చెందుతాడు. తన గురువర్యుని ధ్యానిస్తాడు. అతడి హృదయంలో ఆయన సాన్నిధ్య భావం ఉంటుంది. ఇది సరిపోవునని అనుకుంటాను. దీని వెనుక ఒక తత్వము దాగి ఉంది. మొదటిసారిగా పక్షిని పంజరములో దానికి కారణం ఉంచినప్పుడు అది రెక్కలు కొట్టుకొంటుంది. పంజరానికి అది అలవాటు పడలేదు కావున. అనంతుడైన వానిని నీ హృదయ పంజరంలో ఉంచావు. నీవు అర్థం చేసికొనుటకు అనంతుడైన వానిని పక్షితో పోల్చినపుడు, అది నీతో ఎగరడం ప్రారంభిస్తుంది. అప్పుడు దాని రూపాన్ని అన్వేషించడం మొదలెడతావు. ఎగరడం ప్రారంభించనంతవరకే ఆ రూపం కనబడుతుంది. మీరు యిరువురు కూడ కలిసి ఎగురుటవలన నీవు ఆయనతో ఏకమౌతావు. ఇది జరిగినప్పుడు అనగా నీవు ఎగరడం మొదలెట్టినప్పుడు, నీ సర్వస్వంతో పాటు ఎగరాలి.

## FLYING WITH BOTH WINGS రెండు రెక్కలతోనూ పైకి ఎగరాలి

నీ ప్రాపంచిక బాధ్యతలు నీ మార్గానికి అవరోధాలని అనుకుంటున్నావు. కాని అది తీవ్రమైన పొరబాటు భావం. మనం యీ రెండు భాగాలను, అనగా ప్రాపంచికము, పారమార్థికము, ప్రక్క ప్రక్కనే జతగ తీసికొని ముందుకు సాగాలి. ఈ విషయంలో నా గురువర్యులు ఒక ఆదర్శమూర్తి. నేను కూడ వారి అడుగుజాడల్లో అనుసరిస్తున్నాను. వైరాగ్యమనగా కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చేయాలని అర్థం కాదు; అది ప్రాపంచిక విషయంలోనైనా సరే; లేక దైవ విషయంలోనైనా సరే.

మనం ఈ ప్రపంచాన్ని త్యజించి, తపస్సుకై అరణ్యాలకు వెళ్లిపోవలసిన అవసరంలేదు. భౌతిక ప్రపంచమూ, ఆధ్యాత్మిక ప్రపంచమూ రెండూ కూడా సరిసమానంగా వెలిగిపోతూ ఒకదాని సరసన ఇంకొకటి సాగిపోనీయండి. తన గృహస్థ ధర్మాలను నిర్వర్తిస్తూనే భగవత్సాక్షాత్కార స్థితికి తనను గొనిపోయినట్లైతే, ఏ విధంగానూ అతను నష్టపోయినట్లు కాదు. విజయం సాధించాలంటే మనం ఈ రెండు రెక్కలతోనూ పైకి ఎగరాలి. భగవంతుడిని అడవులలోనే అన్వేషించాలనడం సాధారణంగా జనుల్లో ఉన్న అస్పష్టమైన భావనే.

నా ఉద్దేశంలో భగవంతుడిని మన హృదయంలోనే శోధించాలి. గృహస్థ ధర్మాలను నిర్వర్తిస్తూ, అదే సమయంలో అంతే తీరికలేకుండా భగవద్భక్తిలో మునిగి ఉండవచ్చు. ఈ రెండు పనులూ ఒకదానితో ఒకటి పొసగవనీ, పరస్పరం వ్యతిరేకమనీ మీరనవచ్చు. కాని అది వాస్తవం కాదు. కాలక్రమేణా భగవత్ విజ్ఞత పనిచేయనారంభించి, మనసుకు అతీతమైన స్థాయి నుండి తన విద్యుక్త ధర్మాన్ని అతను నిర్వర్తిస్తాడు

తన గృహస్థ ధర్మాలు నెరవేరుస్తూనే శాశ్వత సత్యప్రాప్తి సిద్ధింప చేసికోడానికి శ్రమించే వ్యక్తి నష్టపోతాడని నేననుకోను. అదిగాక అతడు రెండు రెక్కలను బయటకు చాచి తన శాశ్వత జన్మస్థానము వైపుకు విహరిస్తూ వెడతాడు.

ఈ రెండింటిలో ఏ ఒక్కదాన్నైనా మనం అలక్ష్యం చేసినట్లయితే, మనలక్ష్యం నెరవేరదు మన అంతిమ విజయానికి జీవితంలోని రెండుభాగాలు ప్రాపంచికం, పారమార్థికం రెండూకూడ పక్కపక్కనే ఒకేవిధంగ దేదీప్యమానంగ సాగాలి. మనం రెండు రెక్కలను చాచి ఎగరవలసి ఉంది.

పరమాత్మ సూక్ష్మాతి సూక్ష్మము. ఆయన సాక్షాత్కారం పొందడానికి సూక్ష్మాతి సూక్ష్మ మార్గమొక్కటే శరణ్యము. పరమాత్మ ప్రాప్తి కొరకు సాధకుడు తన శారీరక అవసరాలను లేదా తన ప్రాపంచిక అవసరాలను అలక్ష్యము చేయమని దీని అర్థం కాదు.

ప్రాపంచిక జీవనానికి సంబంధించిన సామాన్య జీవిత కార్యకలాపాలను వదులుకోవలసిన అవసరం ఎవ్వరికీ లేదు. కాని దానితోపాటు చివరకు దేనిని పొందాలో “అది” (That) సిద్ధించుకోడానికి మాత్రం నిమగ్నులై వుండడం అవసరం.

## FOLLOW (అనుసరించడం) ఆచరించుట

ఇందుకు సంబంధించి అనేక కష్టములను నేను గమనించినాను. ప్రజలు తమ యిష్టాను సారము ప్రవర్తిస్తారు. అయితే ఫలితము మాత్రము నాకు, వారికి ఎంతో ఇష్టమైనది, నేను ఆశించినదై వుండాలని ఆశిస్తారు. ఫలితంగా ఒకవిధమైన ఆటంకము ఏర్పడుతుంది. దీనిని నేను చాలామంది హృదయాలలో గమనించినాను. ఇది అనంతత్వాన్ని మరుగుపరచి, అది అభ్యాసి దృష్టిలో పడకుండా చేస్తుంది. నన్ను అన్నింటికీ బాధ్యుని చేసేటట్లయితే, నేను చెప్పినట్లుగా తప్పక అనుసరించండని మిమ్ము కోరవలసి వుంటుంది.

## FOMENT చైతన్యవంతమైన

మనము చైతన్యవంతమైన పద్ధతులను అనుసరించాలి. ఆ పద్ధతులు ఏవి? ఏవి మనలో ప్రారంభంనుండే అనంతత్వ లక్షణాలను ప్రవేశ పెట్టగలిగేవో అవి. ఈ వాక్యములోని అర్థాన్ని మరింత బాగుగా అవగాహన చేసుకొంటే నేను పాఠకులకు చాలా కృతజ్ఞుడనై ఉంటాను. అసలైన మౌలిక గుణాలను తమ కేంద్రాలలోనికి గ్రహించినవారు, ఉన్నత కేంద్రాలనుండి దిగువ కేంద్రాలలోనికి భక్తి విశ్వాసాలను శక్తిని ప్రసరింపచేయునట్టి ప్రక్రియ తెలిసినవారు, అభ్యాసులు కూడ అవే గుణాలను తాము పొందగలిగేట్లు వారిలోనికి వీటిని ప్రవేశ పెట్టడానికి వీలవుతుంది. దీనికై ఒక చైతన్యవంతమైన వ్యక్తి ఆవశ్యకత ఎల్లప్పుడు కలదు. మన కేంద్రాలలో పేరుకుపోయిన ఘొల్యతను మనము తొలగించుకోనంతవరకు, దివ్యకృప లేదా ఉన్నత కేంద్రాల ప్రభావము మనకు చాలా దూరమౌతుంది.

ఒక వ్యక్తి తన శిష్యులను సర్వోన్నతమైన శక్తితో ప్రోత్సహించే సామర్థ్యాన్ని పెంపొందించుకోనంత వరకు ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వడానికి తగినవాడు కాదు.

## FOOD ఆహారము

భోజన సమయమున ఈ స్థితిని మనము భావించినచో దాని ఫలితము వడియగట్టబడి తత్ప్రభావము ఆహారము పైబడును. ఆహారమును భుజింపగనే దాని ఫలితము శరీరములో ప్రవేశించి రక్తనాళములందంతటను వ్యాపించును. మనము వెలుపలినుండి లోపలికి తీసికొనిన పదార్థము సద్వినియోగమైనదని దీని భావము. దీనిచే శరీరమందలి అణువులు, సూక్ష్మాణువులు పవిత్రములగుట

ప్రారంభమగును. అందుచే జనించు భావప్రేరణ ఆహారముతో గలిసి మన శారీరక, ఆధ్యాత్మిక ఆరోగ్యమునకు సహకారి యగును.

భగవంతుని స్మరిస్తూ భుజింపవలెను. ఇది మన కర్తవ్యముగ నిర్దేశింపబడినది. అందుచే మనము చేయు ప్రతికర్మయు మన ఆదర్శమగు ధ్యేయ ప్రాప్తికి సహాయపడునట్లుండవలెను. భోజన సమయమున మన ధ్యేయమగు పరతత్త్వముపై మన భావము నిల్చుటచే తత్ఫలితమును, దాని సహవాసమును మనము పొందుదుము. అందుచే మన పవిత్రత అభివృద్ధి చేసికొందుము.

ప్రాచ్యతత్త్వవేత్తలు ఆహారమును గురించి ప్రత్యేకశ్రద్ధ తీసుకొనిరి. ఆహారము పరిశుభ్రముగా తగినవిధములో వండబడవలయును. అది ఆరోగ్యమునకు సంబంధించిన విషయము. కాని అది సాత్వికాహారమై నిరంతర భగవధ్యానముతో వండబడిన యెడల దాని శక్తి ఆశ్చర్యకరమై, భగవధ్యానముతో తినినయెడల అన్ని రకముల ఆధ్యాత్మిక రోగములు నయమై, మన అభివృద్ధికి అభ్యంతరకరములైన విషయములు తొలగింపబడును. ఇదివరలోనే మన గ్రంధములందు దీనిని గురించి సమగ్రముగా వ్రాయబడియుండుటచే నేనిక్కడ చెప్పనవసరము లేదు.

నిజముగా ఆహారమునకు అత్యవసరమైన ఆరోగ్యాధ్యాత్మిక ఆధారములను పూర్తిగా అశ్రద్ధచేయుచు చపలచిత్తులై, ఒక ప్రత్యేక తరగతికి చెందని అన్యుడమాయకుడై, పవిత్రుడై, ఆధ్యాత్మికోన్నతి సాధించినవాడైనప్పటికి, ముట్టుకొన్నచో అహారము మలినమగునని తలంచకూడదు. హిందువులు సమగ్రముగా అనుభవించుటచే నీపాటికి, నేటి ఆహారపరిస్థితి, సాంఘికముగాగాని, ఆధ్యాత్మికముగాగాని లేదని గ్రహించి భావములను బలపరచుచూ ఆధ్యాత్మిక విషయములలో ప్రమాణికుడుగా గ్రహింపదగిన వివేకానందస్వామి చెప్పిన మాటలను ఈ క్రింద నుదహరించుచున్నాను. “అర్థరహితమై, అతిశయమైన పిచ్చి, మతమును పూర్తిగా వంట ఇళ్ళకు తరిమినట్లుగా మన కులాచారము లనేకములనుబట్టి తెలియవచ్చును. ఆధ్యాత్మికతా ప్రకాశమునకట్టి మతములో సత్యమెంతమాత్రమూ నుండదు. దానిని కల్తీలేని ఒక ప్రత్యేకమగు శుద్ధ భౌతికమని చెప్పవచ్చును. అది జ్ఞానముగాని, కర్మగాని, భక్తిగాని కాదు. అదియొక ప్రత్యేకమైన పిచ్చి. దానికి తమ ఆత్మలను తగిలించినవారు తప్పక పిచ్చాసుపత్రికి వెళ్ళవలసివచ్చునేమో గాని బ్రహ్మలోకమునకు మాత్రము కాదు.

## FORBEARANCE / TOLERANCE ఓరిమి / సహనం,

మనం ఓరిమి, సహనాలను అలవరచుకోవాలి. ఇతరులు మనపై మోపే నిందల్ని, విమర్శల్ని నిదానంగా భరిస్తూ మనమే ఎక్కడో తప్పుచేసి ఉంటామని భావించాలి. ఆ మహత్తర గమ్యాన్ని పొందడానికి యిదేమంత గొప్ప త్యాగం కాదు. నా అభిప్రాయాలు నీకు నచ్చినట్లనిపిస్తే దయ చేసి వాటిని అనుసరించడానికి ప్రయత్నించాలి. నీకు యిది మహాప్రశాంతతను చేకూరుస్తుంది. ఆవిధంగా చేయడానికి నీవు అసమర్థుడవని అనుకుంటే, అప్పుడు ప్రాధేయపూర్వక హృదయంతో ప్రార్థించడం తప్ప గత్యంతరం లేదు. ఈవిధంగా చేసి కోపాన్ని జయించగలిగావో లేదో చూడాలి.

## FORCE శక్తి

ప్రకృతిలో ప్రతీది గోళాకారంలో ఉండడం ఆశ్చర్యకరంగా ఉంటుంది. అందువలన శక్తి ప్రవహించడానికి ఒక వర్తులమార్గం (circuit) ఏర్పడుతుంది. దైవేచ్ఛకు అనుగుణంగా చలనము వలన ఉష్ణము ఏర్పడి, దాని ద్వారా సృష్టికార్య నిర్వహణకు ధనశక్తి ఋణశక్తి పక్కనే తిరుగుతోంది.

## FORESTS అడవులు

ప్రకృతి పరంగా ఉండే పరిసరాలు గల పర్వతాలకు వెళ్ళండని ప్రాచీన ఋషులు ప్రజలను ప్రోత్సహించేవారు. ఎంపిక చేయబడిన ప్రదేశము మానవ నివాసానికి చాల దూరంగా ఉండేది. పర్వత శిఖరంపై ఏ ఆలోచనను గాక, ఒక విధమైన ప్రతిధ్వని మాత్రమే వింటాడు.

మన ప్రాచీనులు, సాక్షాత్కార మార్గాలకై, క్రియాశీలక జీవనానికి దూరంగా, తమ సహచరులతోను ఇతరులతోను గల ప్రాపంచిక బంధాలన్నీ తెగదెంపులు చేసుకొని, అరణ్యాలలో అన్వేషించినారు. సహజమార్గ విధానంలో మనము మన ఇండ్లలో మన చుట్టూ ఆ వాతావరణాన్ని సృష్టించు కొంటాము.

## FORGET THYSELF నిన్ను నీవు మరచిపో

సందర్భాన్ని బట్టి అరబిందో, రమణ మహర్షుల ఆలోచనాభావాలను నీవు అధ్యయనం చేయవచ్చు. కాని నీవు దేనిని అన్వేషిస్తున్నావో దానిని కూడ కొనసాగించాలి. "మహాయోగము"ను నేను కూడా చదివాను. మహర్షి వారి అనుయాయులు యీ నాటికి కూడ మానవ శరీరంలో హృదయం

యొక్క స్థానము కచ్చితంగ ఎక్కడ ఉన్నది, అది కుడివైపునా లేక ఎడమవైపునా, అనే అభిప్రాయాన్ని గురించి వాదోపవాదాలు చేస్తూ దానిలోనే బాగా చిక్కుకొని ఉన్నట్లు కనబడుతోంది. ఏమైనప్పటికి దాన్ని గురించి ఎటువంటి రహస్యం లేదు. భౌతిక హృదయ నిర్మాణాన్ని అంతటిని మన దృష్టిలోకి తీసుకొంటే, అది పూర్తిగా స్పష్టమవుతుంది.

రమణ మహర్షి "నేను ఎవరిని?" అనే దానిని విచారించి తెలుసుకోమని మరీ మరీ చెబుతారు. దానికి బదులు "నేనెవరిని" అనే దానిని మరవడానికి ప్రయత్నించడం ఎంతో మంచిదని వినమ్రపూర్వకమైన ఉద్దేశం. దేహప్రజ్ఞ, ఆత్మ ప్రజ్ఞ యీ రెండూ కూడ పోవడం అవసరం. ఈ అభిప్రాయం నా స్వానుభవంపై ఆధారపడినటువంటిది.

## FORGETFULNESS మరపు

గమ్యాన్ని చేరడానికి దూరాన్ని అంతటిని ఒక్క అంగలో దాటాలన్న కోరిక ఉందని అంటున్నావు. అది ఎంతో ఆశాజనకమైన విషయం. కాని అందుకు అత్యున్నత పరిమితి వరకు నీకు సహాయకరంగ ఉండేటటువంటి సరైన పద్ధతులను అనుసరించవలసి ఉంటుంది. ఈ సందర్భంగా హనుమంతుని ఉదాహరణ నీ మనస్సుకు జ్ఞాపకం తెచ్చుకోవాలి. భారతదేశము, సింహళముల మధ్యన ఉన్న సాగరాన్ని ఆయన ఒక్క అంగలో లంఘించాడని చెబుతారు. ఏవిధంగా సాధ్యమయింది? వాస్తవం ఏమిటంటే, సాధారణంగ ఆయన ఎల్లప్పుడు ఒక మరచిన స్థితిలో ఉండేవాడు. దాని ఫలితంగ అవసర సమయంలో ఆయనకు జ్ఞాపకం చేసేవరకు, తన శక్తి సామర్థ్యాలను గురించిన ఎరుకే ఆయనకు ఉండేది కాదు. సీతామాతను గురించిన సమాచారం తేవడానికి ఆయనను సింహళం వెళ్లవలసిందిగా ఆదేశించారు. ఆయన ఆ భావనలోనే (అనగా తన ప్రభువాజ్ఞను పాటించాలనే ఆలోచనలోనే గాఢంగా లీనమై ఉండడం వలన గమ్యం తప్ప మరేదీ ఆయన దృష్టిలో లేదు. దూరం గురించి కాని, సముద్రం గురించి కాని, మరి ఏ యితర కష్టం గురించి కాని ఆయనకు ఎటువంటి అభిప్రాయం లేదు. తన శక్తి సామర్థ్యాలను గురించిన స్ఫురణ కొంచెం ఆయన మనస్సులో పునరుజ్జీవింపబడి నప్పుడు, సాహస కార్యానికి ఆయన ఉపక్రమించాడు. అప్పుడాయన మార్గానికి ఏదీ అడ్డుగా నిలవలేకపోయింది. ఒక్క అంగలోనే లంకను చేరుకున్నాడు. కావున నీలో అటువంటి మరచిన స్థితినే కల్పించుకొని, మధ్యన ఉన్న విషయాలపై కాక, గమ్యం పైనే నీ భావనను దృఢంగా స్థిరపరచినప్పుడు ఒక్క అంగలోనే దానివరకు చేరగలవు. హనుమంతుడి భావనా కేంద్రం సీతామాత. దివ్యపథమును అనుసరించే మీకు, తల్లివంటి గురువే మీ ఆలోచనా లక్ష్యం

కావాలి. ఆయనే మిమ్మల్ని దైవం వద్దకు తీసుకుని వెళ్లగలడు. కావున మీరు మీ గురువును చేరుకోగలిగినట్లయితే దైవాన్ని చేరుకునే మార్గాన్ని కూడ మీరు తెలుసుకోగలరు. మీ గురువు వద్దకు మిమ్మల్ని తీసుకుని వచ్చే విధానం కూడ అటువంటిదే, అనగా మీలో మరచిన స్థితిని పెంపొందించుకోవడం

## <u>FORGOTTEN మర్చిపోయారు</u>

మనము మొదటిసారి ఈ ప్రపంచములో పుట్టినపుడు, ఏ మూలాధారమునుండి మనము వచ్చినామో అది పరిశుద్ధమైనది కాబట్టి, మనము కూడ పరిశుద్ధులుగా ఉండినాము. కాలం గడిచే కొలది, అసంఖ్యాకములైన (లెక్కలేనన్ని) జన్మలపరంపరలో, మన చర్యల ఫలితంగా, మనచుట్టూ వివిధరకాల స్థూలత్వమును సేకరించుకున్నాము. ప్రస్తుత జన్మలో కూడ మనము కార్యకలాపాలను సాగిస్తూనే వున్నాము. ఈ చర్యలే నెమ్మదిగా మనమౌలిక పరిశుద్ధత చుట్టూ స్థూలత్వపు పొరలను ఒకదానిపై ఒకటిగా ఏర్పరచిన ఫలితముగా కాలక్రమేణా మనము, తనచుట్టూ పట్టు గూడును అల్లుకొని అందులోనే బంధింపబడిన పట్టుపురుగువలె తయారైనాము. మానవుడు ఈ స్థితికి చేరుకున్నప్పుడు అతని జీవితము (చేసేపనులు - వాటి ఫలితాలు) కృత్రిమత్వంతోను స్థాల్యతతోను నిండివుంటుంది. అతనిలోని మౌలిక పరిశుద్ధత అస్పష్టమై, తరుచు ఏమాత్రము దృష్టి గోచరము కాని కాంతి స్థితికి తగ్గింపబడును.

అతను తను మూలస్థానము యెరుక లేక అతని చేతలవలన స్థూలత్వము పెంపొంది, మూలమును క్రమేపి పూర్తిగా మరచిపోవును. ఇప్పుడు మనము మన ప్రస్తుత జన్మతో విసుగుచెందే స్థితికిచేరినాము. అయితే మన అసలు ఉనికి యొక్క పరిశుద్ధ ఆనంద స్థితి, స్మృతి మనకు లేదు. ఎందుకంటే ఈ అస్తిత్వానికి అలవాటుపడిపోయి ఆ మొదటి స్థితిని గూర్చిన స్మృతి అసలు లేకపోవడమే దీనికి కారణము. ప్రస్తుత స్థితినుండి బయటపడవలెననిన మనము మన మూలానికి తిరిగి చేరాలి. మనలను బంధించి వుంచిన పొరలను తొలగించుకుంటూ తిరిగివెళ్ళే మార్గం కనుగొనడం మనకు సంభవం కాకపోవచ్చు, కాని అ అనంతత్వ మూలంతో సంబంధమేర్పరచుకొని తనలోని అత్యున్నత చేతనను ప్రాణాహుతి ద్వారా మనలో ప్రవేశపెట్టి మనబంధానాల చిక్కుముడులను విడదీయశక్తిగల మార్గదర్శకుని సహాయముతో ఇది సాధ్యము.

**FRAGRANCE సువాసన**

మనం కొంచెం కిందికి దిగి కార్యోన్ముఖులమైనప్పుడు ప్రతి అణువులోను మనదైన (ఆ దివ్య) సౌరభాన్ని అనుభవిస్తాము. ఆస్థితిని క్షణమాత్రమైనా దర్శించాలి. లేనట్లయితే ఆ స్థితిని అర్థం చేసికోవడం కష్టమవుతుంది.

**FREEDOM స్వేచ్ఛ**

స్వేచ్ఛ స్థితి చాలా ప్రయాసతో కూడిన యాత్రాఫలితంగానే లభిస్తుంది. స్వేచ్ఛోదయం కాగానే యాత్రవల్ల కలిగిన శ్రమ తొలగిపోతుంది. దాని భారముతో మనము కృంగి పోయియున్నామనే భావనకూడా కలుగదు. మన ప్రయాణము ఇంతటితో ముగియదు. సత్ తత్వ ప్రాప్తి మౌలికరూపమైన ఆ మూలాధారము వైపు మన ప్రయాణము ఇంకా కొనసాగుతుంది. రంగురంగుల దృశ్యాలు అంతమై, అనంతత్వ దర్శనము తన అసలు స్థితిలో వెంటనే కనబడడం మొదలవుతుంది. అప్పటికీ యాత్ర పూర్తికాలేదు. ఇంకా కొంతయుంది. కాని అది వివరణకు అనిర్వచనీయమైనది. స్వేచ్ఛకు సంబంధించిన భావము ఎంతో కొంత అక్కడ ఉన్నది. అది అక్కడ ఉన్నంత సేపు, మన యాత్ర అంతానికి వచ్చియున్నా, అది ఇంకా మనకు బంధమే. ఆ స్థితిలో పరమాత్మ సహాయసహకారములు మాత్రమే మనలను ముందుకు తీసుకొని పోగలవు. అయితే మనము సంపూర్ణమైన మరపు స్థితిలో ఉన్నప్పుడే అది సంభవము. అందువల్లనే నేను ప్రజలు తమ్మంతాము తెలుసుకొనడం కంటే తమ్మంతాము మరచి పోవడం మంచిదని ప్రోత్సహిస్తాను.

ముక్తి అంటే అందరికి ఇష్టము. కాని "ముక్తి నుండి విముక్తులగుటకు" కొద్దిమంది మాత్రమే ప్రయత్నిస్తారు. సమర్థ గురువునకు సంపూర్ణ విధేయతవల్ల ఉన్నత స్థితి లభిస్తుంది. సత్
తత్వంతోనే పరిపూర్ణబంధము వ్యక్తిని అన్ని ఇతర బంధాల నుండి విముక్తుని చేస్తుంది.

స్వేచ్ఛ మనకు కావాలి కానీ దాని నిర్వచనం మనకు తెలియదు.

**FUNCTIONARIES కార్యకర్తలు ( విధులు)**

అధికారులు ఎవరై ఉండవచ్చు? వారు దేవుళ్ళు, దేవతలు అని అనుకోవచ్చు. కాని నిశ్చయంగా వారు కాదు. వాస్తవానికి యంత్రంలోని వివిధ

భాగాల వలే దేవుళ్ళు, దేవతలు ప్రకృతి యొక్క వివిధ శక్తులు. దేని ప్రసక్తి లేకుండ, వారు తమకు నియమించబడిన కార్యాన్ని యధా విధిగా నిర్వహిస్తూ ఉంటారు. వారికి దానిని మించి ఒక్క అంగుళం కూడ పోవుటకు సామర్థ్యం చాలదు. మూలంలో ఉన్న అసలు అధికారి "మనిషి". ప్రకృతి యంత్రాంగాన్ని సరిగ క్రమబద్ధం కావించి, దాని భాగాలు సక్రమంగా పనిచేయునట్లు చేసే బాధ్యత అతడిదే. ఇది కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు, కాని అది నిస్సందేహంగ యదార్థం.

ఈ స్థానముపై సర్వాధికారము సంపాదించిన పిదప మానవుడు సహజముగానే తనలో పదార్థ విజ్ఞానమునకు సంబంధించిన జ్ఞానమును ఆంతరంగికముగా పొందును. దీనిని అతడు తగు మాత్రపు సాధన, అనుభవములను పొందిన మీదట తన యిచ్ఛ వచ్చిన రీతిని ఉపయోగించుకొనవచ్చును. కాని, ఆధ్యాత్మికతకు చెందినంత వరకు ఈ సిద్ధులు అతనికి పనికిరావు. సమర్థవంతమైన శిక్షణా విధానమునందు అభ్యాసి బాహ్యమైన శక్తులగూర్చి ఎరుగనిస్థితిలో వుంచబడి, గురువునుండి ప్రసారితమైన శక్తి సహాయపడుచుండగా స్వచ్ఛమైన ఆధ్యాత్మికతత్వము తప్ప తదితరము అతనిని ఆకర్షించ కుండునట్లు చేయబడును. అప్పుడాతడు తనకప్పగించిన చిన్నచిన్న దైవకార్యము లొనరించుటకు తగియుండును. ఈ దశయందు ఆతని కార్యరంగము ఒక చిన్న ప్రదేశము. ఉదాహరణమునకు, ఒక పట్టణము గాని, ఒక జిల్లా గాని, అటుగాక కొంత పెద్ద విభాగముగాని కావచ్చును. అతని పని ఎట్టిదనిన అతని యాజమాన్యము క్రిందనున్న ప్రదేశమంతటనూ సంపూర్ణ ప్రకృతి ధర్మానుసారముగా ప్రతిదానిని చక్కదిద్దుటే. అతని పరిధిలో లోపములున్నచోట అతడు పూరించును. అవాంఛితములున్న వాటిని తొలగించును. అతడు ఋషియని పిలువబడును. అతని పదవి 'వసువు' అనబడును. ధ్రువుని స్థానము దీనికంటే ఉన్నతమైనది. అతడు బ్రహ్మాండ మండలముపై యాజమాన్యము వహించును. అతడు మునుల వర్గమునకు చెందును. అతని కార్యరంగము చాల విస్తృతమైనది.అతడు వసువులపైనెల్ల అధికారము వహించును. అతని కర్తవ్యమేమన అంతరంగముననున్న వాతావరణమును అవాంఛనీయ భావముల నుండియు, ఆలోచనల నుండియు పరిశుద్ధము కావించుట. దైనందిన కార్యక్రమమునకు అతడు తాత్కాలికముగా తనకప్పగింపబడిన పెక్కితర కార్యములు కూడ నిర్వహింపవలసియుండును. శరీర నిర్మాణమునగల హృదయనికట స్థానము (Hylem shadow) లోనున్న ప్రదేశమును సంపూర్ణముగా ప్రకాశింపజేసి ఈ స్థితిని పొందనగును.

దీనికి పైన ధ్రువాధిపతి స్థానము కలదు. అతడు ధ్రువుల కార్యకలాపములను పర్యవేక్షించును. ఈ స్థితి నాభిస్థానముపై యాజమాన్యము గడించిన మీదట సాధింపనగును. ఇతని కార్యరంగము ప్రపంచమునకంతకు వ్యాపించును. కాని పనిమాత్రము ధ్రువుని పనిని పోలినది. వాతావరణమును పరిశుద్ధపరచుటకు సంబంధించిన దైనందిన కార్యక్రమమునకు తోడు ఇతడును అప్పుడప్పుడు సంభవించెడి హఠాత్సంఘటనలను, సంభవములను గమనించవలెను. ఈ దైవీయ కార్యకర్తలు మహాశక్తి సంపన్నులై గొప్ప పరిణతి చెందిన ఆత్మలు, వారు తనను భావము అణుమాత్రమును లేకుండ ప్రకృతి యొక్క యిచ్ఛానుసారముగా పనిచేయుదురు. వారి పనులు యాంత్రికముగా జరిగిపోవును. ఏ విషయమునందును వారికి వ్యక్తిగత స్వేచ్ఛకాని, నిర్ణయాధికారము కాని లేదు. ప్రకృతికి అత్యంతావశ్యకమైనట్టి ప్రత్యేక పరిస్థితులందే ధ్రువాధిపతి కంటె ఉన్నతమైన పరిషద్ పదవి ఒసగబడును. ఇతడు పైన పేర్కొనిన వివిధ కార్యకర్తల కార్యకలాపములన్నియు క్రమబద్ధము చేయుచు, మార్గదర్శకత్వము నెరపి ముఖ్యమైన పనులను తాను నిర్వర్తించుచు, వివిధ కార్యములను వారికి నిర్దేశించుచుండును. గొప్ప సాహసకృత్యముతో కూడిన కార్యములు, యుద్ధముల వంటి అన్ని ముఖ్య విషయములందును విధివిధాయకసమ ఫలితముల సమకూర్చుటకై అతని యిచ్ఛా శక్తి పనిచేయును. నిర్మాణాత్మక, వినాశాత్మక ప్రకృతి ప్రణాళిక లన్నియు అతడే నిర్వహించును. అతని కార్యరంగ మీ ప్రపంచమునకు మాత్రమే పరిమితమైనది. మానవుడు సహస్ర దళ కమలము యొక్క కేంద్ర బిందువుపై యాజమాన్యము గడించిన మీదట ఈ స్థితి సంపాదించనగును.

మహాపరిషద్ పదవి పదవులలో కెల్ల ఉన్నతము. అది చిట్టచివరి దైవీయ పదవి. చాల అరుదుగా పొందదగినది. ప్రకృతి అత్యంతావశ్యకముగా పరిణామము చెందవలసి యున్నపుడుగాని, ప్రపంచమును పరిశుద్ధము కావింపవలసి వచ్చినపుడుగాని ఈ పదవి ఒసగబడును. ఈ పదవినందిన అతడు అత్యంతోన్నత శక్తి సంపన్నత అనుభవించును. ఇది తల వెనుక ప్రాంతమున కుడివైపు నుంచి నేను "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" లో తెలిపిన విధముగా ప్రారంభమగుచున్నది. రాజయోగమున పొందదగు అద్భుతమైన సిద్ధులు అట్టివి. శ్రద్ధగల ప్రతియొక్కడును సరియైన మార్గము ననుసరించి, సరియైన గురువు నాశ్రయించినచో వీటిని పొందనగును

## GATHERING సమావేశం

ఇప్పుడు మన సభ్యుల సమావేశం గురించి వినండి. ఒకానొక పెద్దమనిషి సభామర్యాద కోసం పూజచేస్తాడు. మరి యొకరు లాంచనం కోసం పూజకు కూర్చుంటాడు. కనీసం ఈ మాత్రమైనా ఉన్నందులకు భగవంతునికి ధన్యవాదాలు. ఒక పెద్దమనిషికి ఎప్పుడో ఒకమారు పూజకు కూర్చోవడం అలవాటు, నాకు నేనుగా అతనిలో ఈ అలవాటును కలుగజేయాలని కాంక్షిస్తాడు. తమ క్లిష్ట సమయాలలో భగవంతునికి మారుగ నన్ను స్మరిస్తూ, ఆ విధంగా దైవాపచార పరిధిలోకి ప్రవేశించిన వారు కూడ ఎవరో ఒకరు ఉంటారు.

ఎవ్వరికి నిజమైన శ్రద్ధ ఉన్నట్లు కనపడదు. అటువంటి వారున్నప్పటికీ, వారిని వేళ్లమీద లెక్క పెట్టవచ్చు. వారికి తపన గాని, ఆసక్తి గాని లేదు. ఒక మారు గురువర్యులు లాలాజీ ఒకరికి ఈ విధంగా వ్రాసారు. "నాకు కావలసినది సింహాలు కాని గొర్రెలు కాదు ఇంకొకరితో ఆయన "మర్యాద కోసం నా సత్సంగంలో కొన్ని గొర్రెలను కూడా చేర్చుకున్నాను" అని చెప్పారు. ఇది ఆయన అనుభవం. ఇది గుర్తుంచుకుంటే ఎవ్వరిని నిందించవలసిన పని లేదు. ఇది కేవలం నా లోపమేనని అనిపిస్తుంది. కాని ప్రతి యొక్కరి అవసరాలను తీర్చవలసినదే. అందుకు పద్ధతులను గురించి ఆలోచించాను. ఏమీ లేని దానికన్న అదైనా కనీసం మెరుగే.

## GIFT కానుక

ఈ ప్రాపంచిక జీవితంలో ప్రతి ఒక్కరు వైపల్యాన్ని పొందదడం సహజం. నీ జీవితంలో నీకిదే జరిగింది. నీవు దీనిని ప్రేమికుడైన దైవం నుండి వచ్చిన కానుకగ భావింపలేకపోతే పిశాచం వంటి క్షుద్ర శక్తి నుండి వచ్చిందనుకో. అప్పుడు నీకు కొంత ధైర్యం వస్తుంది. దైవానుగ్రహంచే ఆ భారం తొలగిపోతుంది. అది బహుశః యీ పాటికే తొలగిపోయి వుండాలి.

## GITAగీత

గీతలో వివరించిన సత్యాన్ని శ్రీకృష్ణపరమాత్మ కాలావసరానికి అనుగుణంగానే అర్జునుడికి వెల్లడించాడు. ఆయన వివరించినదంతా మన ప్రయోజనంకోసమే. దానికి ఆయనకు మనమెంతో రుణపడి ఉన్నాం. కాలక్రమంలో అది మనందరికీ మార్గాన్ని చూపే దీపం అయింది. అది కేవలం ఒక వృధా ప్రసంగం కాదు. నిజమైన దివ్యపథ అన్వేషణకు అవసరమైన యదార్ధ వస్తువు యొక్క ప్రత్యక్ష దర్శనం అభ్యాసి తన

పయనంలో అనుభూతి చెందే వివిధ స్థితులకు నేరుగా సంబంధించి ఉంటుంది. సరైన సాధన ద్వారా పొందే ఆస్థితుల యొక్క ప్రత్యక్ష ప్రాప్తికి ఇది సంబంధం కలిగి వుంది. దానిని మీరు క్షణకాలం దర్శించునట్లు చేసి, తమసీ్వయ అంతః శ్శక్తుల ప్రయోగంతో తక్షణమే అదేస్థితిని మీలో కలిగించగల మహాత్ములు యీనాటికీ ప్రపంచంలో వుండవచ్చు.

మనం ఈనాడు చూస్తున్న గీత పూర్తి పాఠాన్ని చెప్పుటకు శ్రీకృష్ణపరమాత్మకు బహుశః ఎంత సమయం కావలసివచ్చి వుండెడిదో యిక్కడ పరిశీలిద్దాం. సైన్యాలు రణరంగంలో ఎదురెదురుగా నిలుచుని ఉన్నాయి. యుద్ధసమయం సమీపిస్తోందని సూచిస్తూ రణ దుందుభులు మార్మోగుతున్నాయి. ధర్మబోధ చేసి, అర్జునుని సన్మార్గంలోకి గొనిరావడానికి శ్రీకృష్ణ భగవానునికి సమయం ఎంత ఉంది? దానిని పఠించడానికి కొన్నిగంటలైనా పట్టుతుంది. అట్టి విపత్కర సమయంలో అది ఏవిధంగా సాధ్యం కాగలదు? ఆయన దానికి కొన్ని నిమిషములకంటె ఎక్కువ తీసుకొని ఉండరనుట సుస్పష్టం. వాస్తవం ఏమిటంటే శ్రీకృష్ణభగవానుడు అర్జునుడికి కొన్ని నిమిషములలోనే ఆ సమయానికి కావలసిన మానసిక స్థితులన్నిటిని ప్రాణాహుతి ప్రసారంచే యదార్థంగా కలిగించారు. నిజానికి అభ్యాసి ప్రగతిమార్గంలో వచ్చే స్థితులే అవి. ఈ పద్ధతి అర్జునుడిని తక్షణం ఒక మహత్తర ఆధ్యాత్మిక చైతన్య స్థితికి తీసికొనివచ్చి ఆతడి హృదయంలోని అనుచిత భవబంధ వ్యామోహాన్ని కడిగివేసింది. అట్టి శక్తి సామర్థ్యం కల పురుషుడు ఉంటేఅది యీనాటికి గూడా సాధ్యమే. కాని ప్రజలు జీవిత పర్యంతం గీతా శ్రవణం, పారాయణం చేస్తూ వుండినప్పటికి దాని కనీస ఫలితాన్నికూడా పొందరు. దీనిని మనం సామాన్యంగా చూస్తూనే వుంటాం. సంవత్సరాల తరబడి గీతా శ్రవణం జరిగినప్పటికీ ఇంతవరకు ఎవ్వరూ కూడా అర్జునిడి వలె మార్పును పొందలేదు. కారణం ప్రాణాహుతిచే వారి హృదయాల్లోకి గీతాసత్యాన్ని ప్రసరింపజేయగల సమర్థత దానిని పఠించి చెప్పేవారికి లేదు. దాని ఫలితంగా శ్రోతలపై ఎటువంటి ప్రభావం ఏర్పడదు. అందుచే దానిని పఠించే వ్యక్తి అందులో వివరించిన స్థితులవరకు అనుభవపూర్వకంగా ప్రవేశం పొందినవాడై, ప్రాణాహుతి పద్ధతి ద్వారా శ్రోతల హృదయాల్లోకి సూటిగా ప్రభావాన్ని చొప్పించగల విధంగా తన స్వరాన్ని కంపింప జేయాలి. అందుకు కావలసిన దృఢ సంకల్పం, ఆధ్యాత్మిక శక్తి అతడు కలిగి వుండాలి. అప్పుడు మాత్రమే దాని పఠనం శ్రోతలకు ఉపయోగకరంగా ఉంటుంది.

గీతాబోధనల విషయానికి వద్దాం. ఉన్నత తరగతికి చెందిన ప్రసిద్ధబోధకులు, గురువులు కూడా మానవుడు సకల విషయాలకు తానే

కర్తనని భావించరాదని సదా చెబుతూనే వచ్చారు. కాని అదే సందర్భంగా కేవలం మననం, శ్రవణం మాత్రమే ఉపయోగకరం కాజాలవు. అనుభవ పూర్వకంగా పొందే సాధనా విధానాన్ని మనం చేపట్టాలి. కాని ఆ ప్రయోజన సిద్ధికై అవసరమయ్యే సాధనా విధానాలను గురించి ఎల్లప్పుడు మనం చీకట్లోనే కొట్టుమిట్టాడు తున్నాం. వారి ఉపన్యాసాలలో ఎక్కడా కూడా దాని ప్రస్తావన స్వల్ప సూచనగా నైనా కనబడదు. దాని ఫలితంగా "నేను కర్తను కాదు" అనితరచు వల్లె వేయడమే తాము చేయగలిగిందంతానని అదే తమకు చాలునని ఒక పొరబాటు అభిప్రాయానికి శ్రోతలు వస్తారు. వాస్తవానికి అది ఒక అంతర మానసికస్థితి. అప్పుడు అభ్యాసి యొక్క భౌతిక క్రియా కలాపాలేవి కూడ అతడి హృదయంపై ఎటువంటి ముద్రను వేయవు. తత్ఫలితంగా, తను కర్తని అనే భావం అతనిలో ఉత్పన్నమే కాదు. ముద్రలు ఏర్పడనప్పుడు సంస్కారాలు ఏర్పడవు. ఫలితంగా వాటి భోగాన్ని అనుభవించే అవకాశాలే ఉత్పన్నం కావు. ఆవిధంగా సంస్కారాలు ఏర్పడడం ఆగిపోతుంది. ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి యిది ప్రధానంగా అవసరం. వాస్తవానికి అర్జునుడిలో ప్రాణాహుతి ద్వారా ప్రసారం చేయబడిన అసలు స్థితి యిదే. దాని ప్రభావంగానే అతడు ఒక్కసారిగా ఆ మహోన్నత చైతన్య స్థాయికి ఎదిగాడు. ఆ సమయంలో ప్రాణాహుతి ద్వారా అర్జునుడు పొందిన స్థితిని వర్ణించడానికి క్లుప్తంగా సూచనలు యీయబడ్డాయి. అవిమాటల రూపేణ కేవలం ఏడు శ్లోకాలలో పొందుపరచబడ్డాయి. గీతలో వర్ణించిన ఆత్మస్థితి యిదే విషయాన్ని మరింతగా వివరిస్తుంది. ప్రత్యక్షంగా ఆస్థితిని పొందినవాడు ఎల్లెడలా ఏకత్వాన్నే అనుభూతి చెందుతాడు. వాస్తవానికి అదే యదార్థమైన శాశ్వత సత్యప్రాప్తిస్థితి. నిష్కామకర్మకు గీతలో ఎంతో ప్రాముఖ్యత యీయబడింది. దానిని గురించి అనంతంగా చెబుతూ పోవచ్చు. కాని దాని ప్రాప్తికై తగిన సాధనా పద్ధతులను అవలంబిస్తేనే కాని అది అతని తలపుకేరాదు. యదార్థానికి యిది ఒక లయావస్థ స్థితి. అది లేకపోతే అర్జునుడికి ప్రదర్శించిన విరాట్ దర్శనం సాధ్యం కాక పోయి ఉండెడిది. అయినప్పటికీ దానికై అభ్యాసికి కూడా సరైన శక్తిసామర్థ్యం, లోతైన అంతర్ దృష్టి అవసరమౌతాయి. విరాట్ స్వరూపదర్శనం చేసిన తరువాత అర్జునుడు కూడా ఆ భయానక దృశ్యంచూడ శక్యం కాదని మొరపెట్టుకున్నాడు. దానికి కారణం అతనిలోకి ప్రాణాహుతి ద్వారా ప్రసారం చేయబడిన లయావస్థ విరాట్ మండలానికి చెందిన స్థితులకు మాత్రమే సంబంధించి వుండగా, అతడు దర్శించిన దృశ్యం విరాట్ ప్రవేశానికి ఆవల సుదూరంగా ఉన్న బ్రహ్మాండ మండలం యొక్క యావత్ సంపూర్ణ శక్తిని ప్రదర్శించింది. వాస్తవానికి ప్రతీది యీమండలం నుండే భౌతిక స్థాయికి దిగి వస్తుంది.

మహా భారత యుద్ధ వ్యూహ రచన యావత్తు అక్కడ సూక్ష్మరూపంలో ఉంది. ఈ దృశ్యాన్నే శ్రీకృష్ణభగవానుడు అర్జునుడిని ఆస్థాయి వరకు పైకి లాగి అతడి దృష్టికి తీసికొని వచ్చాడు. ఏమైనప్పటికి కొందరు వ్యక్తులు ఉన్నదానిని ఉన్నట్లుగా నమ్ముటకు యిష్టపడరు. దానికి వారి కారణాలు వారికి ఉండవచ్చు. అది యీనాటికీ సుసాధ్యం, అనుభవ దర్శనీయం. అయినా దానికి ప్రత్యక్షనిదర్శనం లేదు. దానికి కావలసింది అట్టి సామర్థ్యంకల వ్యక్తి ఉండడం - సాధకుడు కూడ ఆ స్థాయికి పైకి తీసికొని రాబడగలవాడై యుండాలి. కర్తవ్య ప్రాముఖ్యతను గురించి కూడ గీత ప్రత్యేకంగా చెబుతుంది. ప్రపంచ సామాజిక వ్యవస్థకు అదే ఆధారంగా ఏర్పడుతుంది. ఇది రాజయోగ పరిధిలోకి వస్తుంది. సంస్కారాలు వదిలేటట్లు చేయడానికి యిది అపారంగా తోడ్పడుతుంది. సర్వ ఇంద్రియాలు సద్దుమణిగి నప్పుడు యీస్థితి ప్రారంభమౌతుంది. ఈ విషయంలో కేవలం మననం కాని, శ్రవణం కాని నిరుపయోగాలు. దీనిని కేవలం అభ్యసించాలి. దానికి విశాల హృదయం కావాలి. స్వల్పకాల పరిధిలో యిది అంత సులభసాధ్యంకాదు. దానికి నిరంతర శ్రమతో కూడిన సరైన సాధన అవసరం. నేనిక్కడ చెప్పేదానిని ప్రజలు నిర్లక్ష్యం చేయవచ్చును; కాని కాల ప్రభావంచే అనేక చిక్కులతో కప్పబడి ఉన్న సత్త్వం బహిర్గతమై ప్రజలు దాని యదార్ధ ప్రాముఖ్యాన్ని గుర్తిస్తారు. ఆ సమయం త్వరలో వచ్చుగాక! తథాస్తు.

**<u>Commentaries on the Gita</u> <u>గీత</u> -<u>వ్యాఖ్యానాలు.</u>**

మన పవిత్ర గ్రంథమైన గీత విషయంలో కూడా యిదే జరిగింది. దానిపై అనేక వ్యాఖ్యానాలున్నాయి. ఇంకా అనేకమైనవి చేర్చబడుతున్నాయి. దాదాపు ప్రతి ఒక్కరు తమ పండిత జ్ఞానం, వివేచనా శక్తుల స్థాయి నుండి దానిపై వ్యాఖ్యానించ ప్రయత్నించారు. ప్రజలు అదే ఆలోచనా స్థాయిలో దానిని గ్రహించాలని వారి ఉద్దేశం. ఈవిషయంలో వారి శారీరక పరిశ్రమ కొంతవరకు మెచ్చదగినదే, కాని అసలు ఉద్దేశం ఏమాత్రం నెరవేరదు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే యీ వ్యాఖ్యానాలు తప్పుడు అభిప్రాయాలతో అసలు నగ్న సత్యాన్ని కప్పి మరుగున పడవేసి మూలగ్రంథాన్ని మరింత జటిలం చేస్తాయి. వేరు మాటలలో చెప్పాలంటే మరిన్ని జటిల సమస్యలను కల్పించుకొని మన లోపాలను అధికంచేసుకుంటున్నాము. భగవంతుని ఆరాధన విషయంలో యిదే జరిగింది. మనిషి వలెనే ఆయన కూడా దేహాన్ని కలిగి యున్నాడని వర్ణిస్తారు. తన గొప్పతనానికి తగిన విధంగా ఆయన ఒక సువిశాల కార్య నిర్వహణాకారంగాన్ని కలిగి వున్న మహోత్కృష్టవ్యక్తి. అదే ఆయనకు, మనిషికి గల ఏకైక తేడా

**GLORY శోభ**

దైవ శోభ అద్దం వలె నిర్మలంగా వున్న హృదయంలోనే ప్రతిబింబిస్తుంది. మీ జీవిత సమస్యను పరిష్కరించడానికి కావలసిన సామర్థ్యాన్ని భగవంతుడు మీ అందరికి అనుగ్రహించుగాక!

**GOALగమ్యము**

మన ఆలోచన, మన సంకల్పము మన గమ్యమునకు మార్గమును సుకరము చేయునట్లు ప్రతి వ్యక్తియు తొలుదొల్తనే తన గమ్యమును నిర్ణయించుకొని దానిపై తన మనస్సును కేంద్రీకరించుట అత్యవసరము. ఆధ్యాత్మిక మార్గమున పయనించువాడు అంతిమస్థితిని గమ్యముగా నిర్ణయించు కొనని ఎడల గమ్యము కేవలనే నిలచి యుండును. ఏలయనగా గమ్యమును చేరుటకు ముందే మార్గమధ్యమున అనుభూతములగు స్థితులలో నేయొకటియో అంతిమస్థానమనియు లేక అదియే తన అంతిమ గమ్యమనియు యెంచి అతడచటనే నిలచిపోవును. లక్ష్య నిర్ణయము లేకపోవుటచే కలుగుబాధ ఇదియే. ప్రాపంచిక విషయములలో సైతము కార్యమును దృష్టియందుంచుకోకుండా చేయు ప్రయత్నములు విజయవంతములగుటకు కావలసినంత తీవ్రముగ నుండవు.

వెనుకటి అధ్యాయములో చర్చించినట్లుగా అది చైతన్య కేంద్రము లేక శూన్యమునకు మనము అత్యంత సన్నిహితముగానుండు అంతిమదశయే మన జీవితలక్ష్యము. అది సృష్టి సర్వస్వమునకు మూలకారణము. అందే మహాప్రళయా నంతరము సర్వమును లీనమగుచున్నది. ఈ స్థితి ప్రాప్తించుటకు మనముకూడ శూన్యులము కావలెను.

నేనిపుడు మన జీవితలక్ష్యమేదై యుండవలెనన్న అంశమునకు వత్తును. లక్ష్యము మహోన్నతమైనదై యుండవలెననుట సాధారణముగా అంగీకరించబడిన విషయము. లేకున్న అంతిమ స్థితి వరకు పురోగమించుట సందేహాస్పదము. అందువలన మానవ సాధ్యమగు మహోన్నతస్థితి ఏదో దానిని సుస్పష్ట భావన యుండుట అవసరము.

ఎచ్చట అన్నిరకాల శక్తులు బలము, చేతన మరియు ప్రేరణ కూడ పొడచూపని సంపూర్ణ శూన్యస్థితి యందు మనుష్యుడు ప్రవేశించునో అదియే పురోగతి చరమాంకము

మానవ సాధ్యమగు ఆధ్యాత్మికోన్నతియొక్క పరిమితి యిది. కనుక ఆత్మప్రాప్తి మార్గమున అత్యంతోన్నత ప్రగతి సాధించగోరినవాడు ప్రారంభమునుండియు ఈ గమ్యముపై దృష్టి నిల్పవలెను.

**GOAL CLARITY లక్ష్యం స్పష్టత**

మనకొక ధ్యేయము తప్పనిసరి. దానిని మనం అత్యంత స్వాభావికమైన పద్ధతిలో సాధించ ప్రయత్నించాలి. సాక్షాత్కార ప్రాప్తికి ఎన్నో పద్ధతులు వున్నాయి. కాని ఒక పద్ధతిని ఆచరించుటకు ముందు, ఏది అత్యుత్తమ విధానమని పరిశీలించడం మన ధర్మం. తన జీవిత మర్మాన్ని పరిస్కరించుకునేందుకు ఏ విధానము సరియైనదనే నిశ్చయము ఆయా వ్యక్తుల నిర్ణయం మీద, పరమాత్మ కృపమీద ఆధారపడి యుంటుంది.

**GOD దైవం**

దైవం ఒక్కడే; కేవలం ఒక్కడే; కావున కేవలం ఆ ఒక్కడినే సాక్షాత్కరింప జేసుకోడానికి మనం ఒక్కదానినే చేపట్టాలి. త్రిమూర్తిత్వ భావము నిన్ను అనేకత్వానికి తీసుకువెడుతుంది. దానివలన లక్ష్యము దృష్టినుండి పోతుంది. సరైన విధానాలు దొరకనంత వరకు దేవతారాధనకు అంటిపెట్టుకుని ఉండవచ్చు. కాని సరైన మార్గమును కనుగొన్నప్పుడు అంతకంటె శ్రేష్ఠమైనది, ఉన్నతమైనది అయినటువంటి దానికోసం వాటిని త్యజించి పరబ్రహ్మ ప్రాప్తికి సూటైన మార్గమును అనుసరించాలి.

దేవుడొక ప్రత్యేక మతమున గాని, తెగయందు గాని లేడు; కొన్ని పద్ధతులకు, క్రియలకు మాత్రము పరిమితుడైకూడ లేడు. కేవలము శాస్త్రములనుండియే అతనిని కనుగొనుటకును వీలుగాదు. అతనికై మనము హృదయాంతరాళమునందే అన్వేషించవలెను. దేవుని గురించిన భావములు అనేకములున్నవి. ప్రజలు వారివారి సామర్థ్యము ననుసరించియు, గ్రాహకశక్తి ననుసరించియు దైవస్వరూపమును నిర్ణయించుకొందురు. భగవంతుడు నిరంతర శక్తి స్వరూపుడనుటయే సర్వసాధారణముగా ఒప్పుకొనబడిన భావన. తాత్విక దృష్టి యింకను బహుళతా వైవిధ్యముల కతీతమై నిర్గుణ బ్రహ్మత్వము వరకును వ్యాపించుచున్నది. అదియే సర్వసృష్టికిని సర్వాధారము లేక పరమచైతన్య కేంద్రము. చేతనాతీతము, స్పృహాతీతము. అదియే పరతత్వమగుచున్నది. దైవమే సృష్టికి మూలసత్త యనునది మరొక ఉద్దేశ్యము. వైవిధ్యము తోడను, విభేదములతోడను కూడియున్నట్లుగా సృష్టిని మనము చూచుచున్నారము. దీనికంతకును నొక సృష్టికర్త,

పరిపాలకుడు వున్నాడన్ననమ్మిక కలుగుచున్నది. అతనిని ఈశ్వరుడు లేదా సగుణబ్రహ్మమని పిలుచుచున్నారము. అతడే సర్వశక్తిమంతుడును, సర్వాంతర్యామి యును, సూక్ష్మతత్వములు కలవాడునైన రూపరహిత శాశ్వతశక్తి రూపమని మనము భావింతుము. అతడే సృష్టి, స్థితి, లయకారకుడని యనుకొందుము. ఈ యథమ దృష్టితో చూచుటవలననే దేవుడు (మత సంబంధమైన దేవుడు) పూజావస్తువగు చున్నాడు; అన్ని మతములకు యిదే అంతిమ లక్ష్యమగుచున్నది. ఇంతవరకు భగవంతుడు నిరాకారుడనియు, అయితే కొన్ని గుణములు గల్గిన వాడుగా భావింపబడుచున్నాడు. సామాన్యుల కిదియే గ్రహింప వీలుకాని భావమగుటవలన వారు సులభ గ్రాహ్యమగు సాకారపద్ధతి ననుసరించి భగవంతునన్వేషింపజూతురు. అందుమూలముననే కొందరు భగవంతుడున్నత స్వర్గలోక స్థితుడై దయాన్యాయములతో అందరు పాలించువాడని అనుకొందురు. కొందరు సృష్టిని నిర్వహించు సర్వశక్తి మంతునిగా తలంతురు. ఇలా అంచెలంచెలుగా నిరాకార దృష్టి నుండి సాకారదృష్టికి మరలుతున్నాము. సాకార నిరాకార భావములనుగూర్చి మన మత గ్రంథములందు చాలా చెప్పబడినది. కాని సాధారణ పరిజ్ఞానమున నున్న యీ రెండు భావములు తప్పుదారి పట్టించునట్టివే. నిజమునకు దైవము సాకారము కాదు. నిరాకారము కాదు. అతడు రెండింటికిని అతీతుడు. అతనిని సాకారుడని భావించువారు అనంతుడైన వానిని పరిమితునిగా స్వరూపాకారాదులకు కట్టివైతురు. ఇట్లు సంకుచిత భావములను కల్పించుకొన్నవారు నిరంతరము బంధములకు లోనై యుందురు. భగవంతుడు నిరాకారుడను తలపే అతనిని సృష్టి, స్థితి, లయ కారకత్వములకు పరిమితుని చేయును. దేవుని శక్తిస్వరూపునిగా నెంచుటకూడ సంకుచిత భావమే. అవ్యక్తుడు లేదా శూన్యుడను ఉన్నత భావము కూడ ఒక విధముగా కొంచెము సత్యదూరమే. ఇకనెట్లు? ఇప్పుడు చెప్పనలవికాని స్థితి ఏర్పడుతున్నది. పైన చెప్పిన రెండు భావములకు దూరమైతిమేని మనము సరియగు దారికి వచ్చినట్లు భావింప వచ్చును. ఎంతకాలము మనము పరిమితులకు కట్టుబడి ఉందుమో అంతవరకు మత సంబంధమగు దేవుడే మన దృష్టి యందుండును. అంతవరకు మనము సాకార నిరాకార భావములలోని ఒక దానిలో చిక్కువడి యుందుము. రెండింటికిని అతీతమయినప్పుడే ఉన్నత ఆధ్యాత్మిక స్థితులను పొందుట సాధ్యమగును. వాస్తవముగా మతము ఎక్కడ అంతమగునో అక్కడే ఆధ్యాత్మికత మొదలగును.

ప్రతిచోట దీని దృష్టాంతాలు విస్తారంగా కొందరు ఇష్టదైవం ఉండాలనే భావాన్ని ప్రతిపాదిస్తారు. ఇతరులు రూపంలేని దైవన్ని, ఇంకా మరి కొందరు సుగుణ, నిర్గుణ దైవ భావాలను ప్రతిపాదిస్తారు. విరోధానికి

దారితీసే తీవ్ర వాదోపవాదాలు ప్రబలినాయి. అవి పరస్పర ద్వేష భావాలను కలిగించి వివాద కారణాలవుతున్నాయి. సగుణ నిర్గుణభావాలను సమర్థించేవారు, తామొకరితో నొకరు పోటీపడుతున్నప్పటికీ, నా అభిప్రాయంలో, సమానంగానే పొరపాటు చేస్తున్నారు. అందువలన వారిలో ఏ ఒక్కరూ లక్ష్యాన్ని పొందలేకున్నారు. వాస్తవానికి ఇవి రెండూ శాశ్వత సత్యప్రాప్తి అను ఒకే లక్ష్యానికి రెండు మార్గాలు. ఈ రెండింటికి మధ్యన ఉన్న తేడా ఏమిటన, సగుణ మార్గాన్ని అనుసరిస్తూ దానికే కట్టుబడి ఉండే వారికి అనంతం అనేది శాశ్వతంగా వారి దృష్టికి అందకుండ ఉండిపోతుంది. అనగా వారు గాలిలోని నీటి ఆవిరులను గట్టి మంచుగడ్డగా ఘనీభవింప చేసారని దానర్థం. ఈ మంచుగడ్డ సముద్రంలోనికి జారిపడినప్పుడు ఓడలు దాన్ని ఢీకొని మునిగిపోవచ్చు. నిర్గుణ తత్వాన్ని ప్రబోధించే వ్యక్తి అదే సర్వ సమగ్రమని భావించి దానికే శాశ్వతంగా అంటి పెట్టుకొని ఉంటే అతడి గతికూడ అంతే. బహుశా తేడా అంటూ ఉంటే అది అతడు ఢీకొనే మంచుగడ్డ మరి కొంత దూరంలో ఉండవచ్చు. నిజంగా చెప్పాలంటే దైవం గుణుడు కాదు, నిర్గుణుడు కాదు, రెండింటికీ అతీతుడు. ఆయన అయనగానే ఉంటాడు. ఈ రహస్య మర్మాన్ని పరిష్కరించడానికి ఏం చేయాలి? దానికి ఏకైక పరిష్కారం ఆ పరబ్రహ్మము పైనే, అది సుగుణం కాని, నిర్గుణం కాని, యీ రెండింటిలో ఏదీ కాకున్నా కాని, మన దృష్టిని స్థిరపరచి దానియందు ప్రేమను పెంపొందించుకోవడమే.

వాస్తవానికి భగవంతుడు చాలా సరళమైనవాడు, స్వచ్ఛమైనవాడు. ఆయన స్థూలరూపాలలో ఉండడు. ఆయనకు ఏ రకమైన స్థూలత్వమూ లేదు. భగవంతుడు సరళుడు, సూక్ష్మాతి సూక్ష్మమైన స్థితిని కలిగినవాడు. నిజానికి ఆ అనంతత్వం యొక్క సరళత, స్వచ్ఛతలే దానికి ముసుగులు అయ్యాయి. భగవంతుడు లేదా పరమ సతత్వాన్ని అర్థం చేసుకోవడానికి, భగవంతుడు లేడని వాదించే నాస్తికుడి వాదనతోనే ఆరంభిద్దాం. గణితంలో, ధన ఋణ విలువలు లేనిదానిని 'సున్న' అనిగానీ, 'పూర్ణము' అనిగానీ అంటారు. అంటే, గణితశాస్త్రంలో చెప్పినట్లుగా, దానికి ధనవిలువగానీ, ఋణవిలువగానీ ఇవ్వలేం. సరే, ఇప్పుడు నాస్తికుడికి ఒక ప్రశ్న వేద్దాం. మరి ఉన్నది ఏమిటి? సదా ఒకేవిధంగా ఉండే నాస్తికుడు, ప్రతీ దాని అస్తిత్వాన్ని శంకించి, 'ఇది లేదు' అని అనగలడు కానీ తన ఉనికిని మాత్రం నిరాకరించలేడు. మళ్ళీ గణితశాస్త్ర పరంగా చెప్పాలంటే, దానిని 'ఒకటి' అని చెప్పుకోవచ్చు. 'సున్నా' యొక్క ఇంద్రజాల మహిమను చూడండి. ఏదైతో ఉన్నదో, ఆ 'ఒకటి' అంకెకు కుడి ప్రక్కగా ఏమీలేదు అనే సున్నాలను ఒకదాని ప్రక్కన ఇంకొకటి చేర్చుకుంటూ వెడితే, ఈ సంఖ్యా విలువ అపరిమితంగా పెరుగుతూ వృద్ధి చెందుతూనే ఉంటుంది. ఈ విస్తరణకు హద్దు లేదు. ఈ విస్తరించిన అనంతాన్ని ఉపనిషత్తులు 'మహతో

మహీయాన్', అంటే అతి పెద్దదైన దానికంటే పెద్దది అని సరిగ్గానే వర్ణించాయి. ఇప్పుడు 'ఒకటి ' అంకెకు ఎడమవైపుగా లేదా ఋణాత్మకం వైపుగా సున్నాలను ఒకదాని ప్రక్కన ఇంకొకటి చేర్చుకుంటూపోతూ, ఋణాత్మక సంకల్పంగా పనిచేసే దశాంశ బిందువును ఉంచండి. మరిన్ని సున్నాలు చేర్చడం వలన ఆ ఒకటి యొక్క విలువను క్రమక్రమంగా 'సున్న'కు అతి చేరువగా తీసుకువస్తుంది. ఇలాగ స్వయంకృతాన్ని తగ్గించుకుంటూ పోవడంలోఒక హద్దు అంటూ లేదు. దీనిని ఉపనిషత్తులలో 'అణోరణీయాన్', అంటే అతి చిన్న దాని కంటే కూడా చిన్నదైనది అని సరిగ్గానే వర్ణించారు. భగవంతుని గురించిన వివాదం కేవలం ఒక బూటకం మాత్రమేనని నా విశ్వాసం. మానవజాతిలోని వివిధ సంస్కృతీవర్గాల వారి చరిత్ర గమనంలో భగవంతుడిని గురించి ఏర్పడిన అపోహల వల్లనే నిజానికి ఈ వివాదం తలెత్తుతుంది. అందువల్ల ఈ సమస్యపట్ల ఆవేశపూరిత విధానాన్ని వదిలివేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అది మన దృష్టిని మసకపరిచి, ఆ విధంగా లక్ష్యం వైపుగా మన ప్రగతిని అడ్డగిస్తుంది. అవగాహన కోసం దానిని 'శూన్యం' అనీ లేదా 'కేంద్రం' అనీ లేదా 'ఆధారం' అనీ పిలువవచ్చు. 'ఏ 'ప్రకృతి'గానీ, ఏ విశ్వంగానీ మూలాధారం లేనిదే ఉండలేదు. ఉనికికి ఒక ఆసరా అంటూ ఉండాలి. ఆ ఆసరాయే భగవంతుడు లేదా 'బ్రహ్మము', పరమ సతత్వము. అదే పదార్థ రహిత పదార్థమూ, శక్తి రహిత శక్తి అయినట్టి 'భూమ'.

దైవం అతి నిష్కపటి, నిరాడంబరుడు అయివున్న ఏమిలేని నిరామయుడు. ఆయనకు ఘనత్వం అసలే ఉండదు. అందుచే ఆయనను పొందడానికి స్థూలత్వ, ఘనత్వాలను వదిలించుకోవడం పూర్తిగా అవసరం. మన స్వతంత్ర ఆలోచనలు, కార్య కలాపాలు, పరిసరాలచే ఘనత్వం ఏర్పడుతుంది. అందుచే మన ఆలోచనలు క్రమబద్ధం కావాలి. వ్యక్తిగత మనస్సు తనపై ఏర్పడిన భారాన్ని తొలగించుటకు సంపూర్ణ క్రమశిక్షణను పొందాలి. మనం సాధ్యమైనంత వరకు తేలిక అవ్వాలి. అప్పుడు గురుదేవులు ఒకే ఒక శ్వాసవిడుపుతో మనల్ని సాధ్యమైనంత అత్యున్నత స్థితిలో విహరింప చేయగలరు.

కొందరు 'సగుణ బ్రహ్మము' అనే భావన కన్నా 'నిర్గుణ బ్రహ్మము' అనే భావనే ఉత్తమమైనదిగా భావిస్తారు. మరి కొందరు దీనికి సరిగ్గా వ్యతిరేక భావనను విశ్వసిస్తారు. నిజానికి ఈ రెండు అభిప్రాయాలూ తప్పే. వారు 'నిర్గుణ బ్రహ్మము'ను గానీ, 'సగుణ ఈశ్వరుడి'ని గానీ చేరుకోలేరు. నిస్సందేహంగా అవి రెండు మార్గాలు. కాని లక్ష్యం ఒక్కటే. అదే శాశ్వత సత్త్వప్రాప్తి లేదా పరతత్వప్రాప్తి. సాధారణంగా అర్థం చేసుకున్నట్లుగా, ఈ రెండు భావనలూ ఎంతో తప్పుదారి పట్టిస్తాయి. నిజానికి భగవంతుడు 'సగుణుడూ' కాదు, 'నిర్గుణుడూ' కాదు. ఈ రెండింటికీ అతీతుడు. 'ఆయన

ఆయనే'. మనమే ఆయన్ని నిర్గుణుడిగా భావిస్తాం. మనమే ఆయన్ని సగుణుడిని చేస్తాం. ఈ వాదోపవాదాలు తలెత్తకుండా ఉండేందుకు మనం చేయవలసింది - మన దృష్టిని ఆ 'ఆదితత్వం' పైన, అది సగుణమైనా కానివ్వండి, నిర్గుణమైనా కానివ్వండి, దానిమీదే కేంద్రీకరించి ఉంచాలి. అది ఏమైనప్పటికీ దానిని ప్రేమించాలి.

భగవంతుడిని వివరించడం చాలా కష్టం, ఎందుకంటే ఆయనతో పోల్చడానికి ఏమీ లేదు. అందువల్ల మనం వ్యత్యాసంతో వివరించే పద్ధతిని విధిలేక వివరించాల్సిన వస్తుంది

ఏది ఏమైనా మనం ప్రేమించాలి.

**GOD'S COMMAND దేవుని ఆజ్ఞ**

ప్రతి ఒక్కరు తన అంతాన్ని చేరడానికి సిద్ధంగా వుండాల్సిందే. అంటే అతడు తన అంతం ఆసన్నమైనప్పుడు విచారించకుండ వుండడానికి సాధ్యమైనంత త్వరలో అత్యున్నత ఆధ్యాత్మిక స్థాయిని పొందాలి. అందుకు భక్తి, నిరంతరస్మరణలు మాత్రమే నిశ్చయకరమైనమార్గాలు. దైవేచ్ఛకు తనని తాను పూర్తిగా అర్పించుకొని శ్రద్ధ విశ్వాసాలతో తన దృష్టిని నిజంగా మరల్చినపుడు, ఈశ్వరప్రాప్తి ఏమాత్రం కష్టమైన పని కాదు. ప్రతి దానిని దైవాజ్ఞగా భావించి తన ప్రాపంచిక బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలో శ్రద్ధ వహిస్తే దానిని చాల సులభంగ పొందడం సాధ్యం అవుతుంది.

**GODLY WORK దైవసంబంధమైన పని**

కార్యనిర్వహణకు కావలసిన ఏకైక సాధనమగు మనస్సు దేవునియందు లేదు. మానవుని యందు మనస్సు కలదు. దాని నాపనికి ఉపయోగించుకోవచ్చును. కాని, అతడు తన వ్యక్తిత్వభావమునకు అతీతుడైనపుడు మాత్రమే యిది వీలగును. పూర్ణ ఆత్మ అభావస్థితిని సాధించిన మీదట అతనిలో మిగిలి యుండునది మానవ మనస్సుగాదు; అది స్వచ్ఛ సంపూర్ణస్థితి యందున్న మహత్. ఈ మహత్ మానవాకృతిలో నిమిడియున్నట్లుగా పైకి కన్పించునప్పటికి ప్రకృతి దీనిద్వారా పనిచేయును.

## GRACE OF GOD దైవకృప

కొన్ని సమయాల్లో అదృష్టం కలసివచ్చి, కొందరికి అర్హత లేక పోయినప్పటికీ, అధ్యాత్మిక శిక్షణ ఇచ్చే గురువు లభించటం తటస్తిస్తుంది. అట్టి సందర్భాలలో అది కేవలం దైవకృప మాత్రమే.

## GRATITUDE కృతజ్ఞత

ప్రేయసి యొక్క కాఠిన్యత ప్రియునికి మనోరంజకముగా నుండును. కారణమేమనగా ఆ కాఠిన్యత యందు ప్రేమను ప్రతిబింబించు సౌకుమార్యము కనబడును. ఇది అత్యంత ఆకర్షణీయముగ నుండును. అట్లే ప్రేమించిన వ్యక్తి యొక్క పరుష వాక్యములు సైతము సంతోషమునే కల్గించును. ఈ పరుష వాక్యములను మొరటుదనముగ భావించినచో బాధాకరములగు అనుభవముల రూపముదాల్చికష్టములనబడును. ఇవి అత్యంత పరుషములైనను ప్రేమికుడు వీనిని సంతసముతో స్వీకరించి భరించును. ఈ స్థితి కలిగినపుడు ప్రేమ పరుష వాక్యములచే కలుగదగిన ఉద్రేకభావమును కృతజ్ఞతా భావముగ మార్చును. అట్లు భావించుట అవి తనను ప్రేమించిన వారికడనుండి వచ్చుటచే అతడు వానినెట్లు స్వాగతపూర్వకముగ స్వీకరించెనో అతడెంత సంతసించెనో తెలుపును.

"దైవీ మార్గమునగల్గు విపత్తులను గూర్చి క్షోభ ప్రకటింపకుము. అది మర్యాద లక్షణముగాదు. బాధననుభవింపకయే ఎవరును సౌఖ్యమును పొందజాలరు" (అని యొక కవి వాక్కు). దీని ఫలితము పరమానందమే. అతడు దానియందే నివసింప నారంభించును. తగినంత సాధనచే ఇది అతని స్వభావముగా (సహజము) మారును. తరువాత విషయము యొక్క ఎఱుకయే అంతరించును. మోహపూరితమగు భ్రమయు నశించును. ఈ స్థితి కలిగినపుడు సత్యవలయమున నోలలాడుటదప్ప మరేమియూ వుండదు. కొంతకాలమునకు ఈ భావనయు నశించును. ఇట్లు తితీక్షా ఫలితముగా కలిగెడి శక్తి సహాయముచే అతడు పైన చెప్పిన పరిధిలో ప్రవేశించును. సత్యపథసాధనా విధానములో ఇట్టిస్థితి అభ్యాసికి పలుమారు కలుగును. అది అతనికి సంతోషము కలిగించి, తత్ఫలితముగా అతడా పరిధిలో ప్రవేశించును. అచట చిత్త ప్రశాంతతను అనుభవ. పూర్వకముగ గ్రహించును. ఇపుడు పైనుండి వచ్చు ప్రతియొకటి బాహ్యమునకు బాధాకరముగను, కటువుగనునున్నను తన శ్రేయస్సుకొరకే వచ్చినవని భావించును. అవి మనకు బహుమాన రూపముగ వచ్చినవగుటచే అమూల్యములగును. దానిచే గలిగిన సంతోషాతిశయము చే వానికి సహజముగనే కృతజ్ఞతాభావము వెల్లడించు అభిలాష కల్గును. గతంలో

జరిగిన దుస్సంఘటనలు విద్యార్థిని సక్రమ మార్గానికి తీసుకొని రావడానికి ఉపాధ్యాయుని దండనగా భావించాలి. అందుకు మనం కృతజ్ఞులమై ఉండాలి.

## GREATNESS గొప్పతనం

ఇలా మనము ఒకే ఒక దానిని ధ్యానించి మన ఊహకందని ఏకైక వస్తువేది కలదో దానితో సంబంధమేర్పరచుకొనినాము. ఒక అత్యున్నత భావము మన హృదయములో నుండును. సహజముగా మనమట్టి దానిలో నొకభాగమనియో, లేక దానితో పోల్చదగిన ఏ కొద్దిపాటిదనియో అనుకొందుము. దీనినే నిధిధ్యాసనము చేయుదుము. శాశ్వత సత్యప్రాప్తికై తత్ స్థానముతో మన ఆలోచన ముడివైచి దాని సాధింప నొక మార్గమును కల్పించితిమి. దీని నభ్యసించుచుండగా, అంధకార మేఘములు విడివడి సంకల్ప శక్తి ప్రభావమున శూన్యమేర్పడును. ఆ శక్తి అతివేగముతో విజృంభించును. తత్ఫలితముగ వ్యక్తిగత అస్థిత్వము నశించి మనస్సు మాత్రమే నిలచును

## GREED దురాశ

దురాశ మనము సృష్టించుకొనినది. దానిని పూర్తిగా నిర్మూలించవలెను. ఆధ్యాత్మికతకు కూడా దురాశ వుండరాదు. కొంతమంది అభ్యాసులకు వ్యక్తిగత ప్రాణాహుతి ప్రసారములను (Individual Sittings) తీసుకొనుటలో దురాశకలిగి వుండుట కనబడుచున్నది.

## GRIHASTHASHRAM గృహస్థాశ్రమం

"సత్" ను పొందడానికి గృహస్థాశ్రమం ప్రతిబంధకం కాదు. మహోన్నత స్థితి సులభ సాధ్యం కావడానికి యిదే అత్యుత్తమ ఆశ్రమమని నేను భావిస్తాను. నేను గృహస్థుడను, నా గురువర్యులు కూడ గృహస్థులే. ఈ ఆశ్రమంలోనే పరిపూర్ణుడైన మహాత్ముని కనుగొనగలమని, నేను మీకు నమ్మకంగా చెప్పగలను. మనం మన బాధ్యతలను నిర్వహిస్తూ ఆ దైవాన్నే అనంతత్వముగ గుర్తుంచుకుంటాము. కర్తవ్య నిర్వహణే దైవాదేశమన్న భావం మనస్సులో ఉన్న ఎడల అదే దైవారాధన అవుతుంది.

**<u>GROSSNESS స్థూలత్వం</u>**

మూలమునుండి ప్రవహించిన ప్రవాహములు వివిధ మార్గములలో ప్రత్యక్షమై ఈ వస్తుజాలమంతయు దిగివచ్చినవి. అవి ఏకారణము లేకుండా క్రిందికి దిగిరాలేదు. నిర్ణీతమైన ఫలితములను కల్గించుటకై అవి క్రిందికి దిగివచ్చినవి. ఆ శక్తులు అనేకవిధములుగ మార్పుచెంది, నిర్దేశింపబడిన ఫలితములను కల్గించుటకై ఈ శక్తులన్నియు పలువిధములుగ ప్రవర్తింప మొదలిడినవి. ఈ శక్తులన్నియు మూలమునుండి వెలువడి తమ చర్యలను కొనసాగించినవి.

ఒక పసిబిడ్డ విషయమును చూతము. పుట్టినపుడు అతడు కదలలేకుండును. క్రమక్రమముగా అతడు కూర్చుండుట, నిలచుట, నడచుట, పరుగెత్తుట ప్రారంభించును. అనగా అతనిలో నిద్రాణస్థితియందున్న ఈ శక్తులే అతను యుక్త వయస్కుడైన తరువాత క్రమముగా ప్రకటితములై మానవుని సంపూర్ణ క్రియాశీలత చివరకు వచ్చినది. ఆ బిడ్డ జన్మ సమయమున అణచి పెట్టబడిన వస్తువు ఇపుడు పెరిగి పరిపక్వమై వేరొక రూపము దాల్చినది. ఆ పసివాని జన్మమునకు కారణమైన బిందువు సూక్ష్మముగా నున్ననూ, అతని సర్వతోముఖాభివృద్ధికి కావలసిన మూలపదార్థములన్నియు దానియందే ఇమిడియుండినవి. తల్లి అలవాట్లు, తండ్రి ఊహలు, విద్య, పరిసర ప్రభావములు తెరల రూపమున దానిని చుట్టియుండి స్థిరపడినవి. ఆ ప్రభావములు తమ పని చేయసాగినవి. ఆప్రభావములన్నియు స్వయముగా తమ తమ క్రియలనారంభించి పై పరిణామము నేర్పడెను. ఈ ప్రభావము లన్నియు భౌతిక స్పర్శ కలిగియున్నవి. అతడీ విధముగ ఘాల్యమును చెందులోపల జరిగిన పలువిధములగు మార్పుల సంఖ్య అధికమగుటచే తనలో సంభవించిన మార్పులను అతడేవిధముగా పొందినది అతనికి తెలియదు. ఇపుడాతని స్థౌల్యము, దానినుండి వెలువడుటకై అతడు చేసెడి ప్రయత్నములను సైతము ప్రతిఘటించునంత స్థిరపడినది. తరువాత అవి వేరొక మలుపు తిరిగినవి. అతడు తన చుట్టునుగల ప్రపంచముతో సంబంధము ఏర్పరచుకొనెను. ఇతరులతో సంబంధముచే ప్రభావితుడయ్యెను. పరిసరములుగూడ అతనిని ప్రభావితుని జేసెను. కోర్కెలాతని నాకర్షించినవి. ఇట్లతని ఉనికి సర్వమును మారి మారురూపము దాల్చెను. తదనుగుణముగ పదార్ధ సేకరణము నతడారంభించెను. వానికి మరియు మెఱుగు పెట్టబడినది. మొదట అతని స్థితి ఏమి? అతడెట్లు మారెను. అతని జన్మమునకు మూలమగు సూక్ష్మబిందువు తన స్వరూపము ఏమియు కనబడనంతగా అణచివేయబడెనా? ఇంతియేగాదు. అతని భావనాశక్తి ప్రభావముచే అతనిలో ప్రవేశించిన స్వభావములు

బలవత్తరములయ్యేను. వాని ప్రవృత్తి మిగుల బలవత్తరమై ప్రకృతి శక్తులనుండి అవి ఎక్కువ శక్తిని గ్రహింపసాగెను. కొన్ని నీటిబిందువులచే నేర్పడిన చిన్నకాలువ పర్వత శిఖరమునుండి క్రిందికి దొరలుచు చిన్నవాగుగా మారి, కరిగిన మంచు మరియు చిన్నచిన్న వాగులు కలియుటచే ఎట్లు మహానదిగా పరిణమించునో అట్లే పసిబిడ్డయు ప్రారంభదశలో తనలో నిగూఢముగనున్న శక్తులు అభివృద్ధియై పరిపక్వము నొందుటచే అదేవిధముగ పరిణామము చెందును. ఆ బిడ్డ తన సంపూర్ణ రూపమును పొందుటకు కారణ భూతములైన కర్మల ఫలితమే ఆ నీటిలో కనిపించు చిన్ని అలలకు మూలము. ఇవియే కడపటి సంతోషపు టూర్మ్మలనబడును. కాని వానినే ఆనందమని అపార్థము చేసికొందురు. ఇట్టి దశ మానవ జీవితములో అతడు సంపూర్ణముగ మాలిన్యములచే కప్పబడియు వికసించిన యౌవన దశలోకల్గును. తానొనర్చిన కర్మల ఫలితముగా మానవుడీ రూపముతో వచ్చినపుడు అతనిస్థితి మహాసముద్ర స్థితివలెనుండెను.

లక్ష్యముగూడ మహోన్నతమైనదికాదు. సందర్భములలో ఆరాధకులు భౌతికరూపములు దాల్చియున్న దేవుళ్ళను గూర్చిన భావముతోడనే సదా సన్నిహిత సంబంధము కలిగి యుందురు. ఆ దేవుళ్ళ స్థూల శరీరములు, కార్యకలాపముల మీదనే వారి దృష్టి. ఈ స్థూల దృష్టివలని ఫలితము సాధనలో వీరు సర్వదా గ్రహించుచుబోయెడి అంతరంగిక స్థూలత్వముయును, జడత్వమేగాని యితరముగాదు. స్థూలదృష్టి సాధకుని బంధన పరిమితులలోనుంచి గమ్యస్థానము చేరుటకాని, ముక్తిని పొందుటకాని వీలు పడనీయదు. ఏళ్ళ తరబడి సాధన చేసినప్పటికిని వారు అధమస్థితి యందుండుటకు ఇదియే కారణము. జీవనాధారమైన ప్రాణవాయువు సైతము లేని బురదగుంటలో వారు వెదుకుచున్నారనవలసి యున్నది. అట్టి దానినే వారు స్థిర నివాసముగా చేసికొని యున్నారు. ముత్యములు తయారు చేయుటకు తగినంత వెలుతురు కావలెను.

దివ్య స్థితియొక్క చైతన్యమే జీవితము. ఆ చైతన్యస్థితిలోని మన భాగమును తీసుకొని వచ్చినపుడు, భౌతిక జీవితము మొదలైనది. ఆదిలో యిది ఆ దైవత్వముతో చాలవరకు సంబంధము కలిగి యుండెను. జీవితములో యెరుగుతున్న కొలది, చర్యలు కొనసాగుతూ, వాటి స్వభావములను బట్టి మనపై వాటి ప్రభావమును చూపెను. ఇప్పుడు మనము సమత్వమును అసమత్వస్థితికి చేరినాము. చర్య జీవితముతో సంబంధము కలిగి యుండుటవలన అది చాలా శక్తివంతమైనది. అందువలన దాని దుర్వినియోగము తప్పుడు ఫలితములను కలుగజేసి,

ప్రతి కేంద్రము దాని సహజత్వమునుకోల్పోయి వివిధ గుణములను గ్రహించుట నారంభించి, దాని ఫలితముగా శరీరము మానవ కర్మాగారముగా మారిపోయి, మనమింతవరకు సేకరించుకొనినది బయటపడుట ప్రారంభించెను. ఈ పద్ధతి అనేక సంవత్సరములు కొనసాగెను. జీవిత కాలము అంతమైనప్పుడు మనము చేసుకున్న సంస్కారముల ఫలితము వలన యింకొక రూపమును పొందెదము. ఈ విధముగా చివరకు మనమే చర్యలుగా మారువరకు ప్రతి జన్మలోను వీటిని కూడబెట్టుకొనుచున్నాము. మన నాడులలోని ప్రతి కేంద్రము ఒక ధృవముగా మారి, వాతావరణములను, మార్పులను కలుగజేయుచున్నది. మన చేతలను బట్టి ధృవములు తయారగును. వివిధనీటిని తిరిగి చేయుటవలన కేంద్రము చాల దృఢమగును. దీని ఫలితముగా ఒక్కొక్క శక్తికి సంబంధించిన వివిధ కేంద్రముల నుండి వచ్చు ఆదేశములతో చుట్టుముట్టబడి మనము కలవరపడెదము. ఇప్పుడు మన జీవితము ఆధ్యాత్మికతనుండి స్థూలత్వమునకు మారినది. ఇది కొనసాగుతూ మనము అధమస్థితికి దిగజారితిమి. పరిస్థితుల ప్రభావమువలన గాని లేదా ధర్మ నిష్ఠాపరులైన వ్యక్తుల సాంగత్యమువలన గాని, యేదోవిధముగా మనకు ఆధ్యాత్మిక వింజారము వీచినపుడు, దానిని మన ప్రస్తుత స్థితితో పోల్చినచో మనకు ప్రస్తుతమున్న దానికన్న మిన్నయైన స్థితి కలదని తెలుసుకొనెదము.

పరిసరాలపై మనకుగల ఎడతెగని వ్యామోహం మనలో భారాన్ని స్థౌల్యమును కలిగిస్తుంది. సూక్ష్మత్వం పూర్తిగా పోతుంది. మనకు కనిపించిన ప్రతీది అదేవిధంగా గ్రహించబడుతుంది. ఇది మన గ్రహణ శక్తికి అడ్డు తెరగా ఉండడమే కాక, హృదయంపై, మెదడుపై కూడ దుష్ప్రభావాన్ని కలుగజేస్తుంది. ఇదే మానసిక వైఖరి మహా పండితులు, జ్ఞానుల రచనలన్నిటిలోను ప్రకటిత మయింది. విషయాలను క్షుణ్ణంగా అర్థం చేసికోవాలంటే, దానికి అవసరమైన మనఃస్థితిని అనుభవపూర్వకంగా సిద్ధించుకోవాలి. ఆతర్వాతనే బయటకు వచ్చి వాటిని యితరులకు వివరించడం సాధ్యమవుతుంది.

## <u>GUIDANCEమార్గదర్శకత్వం</u>

నీవు నిశ్చయంగ అటువంటి వ్యక్తి అయిన నా సమర్థ గురువర్యుల మార్గదర్శకత్వంలో ఉన్నావు. నిశితంగా పరిశీలించినట్లయితే, ఆయన తేజస్సు ప్రపంచమంతటా వ్యాపిస్తున్నట్లు కనుగొనవచ్చు. ఎవరైన దానిని గురించి లోతుగా ఆలోచించినట్లయితే, అది మూలమూలలా నిండి ఉన్నట్లు చూస్తాడు. అయినప్పటికి నేను నీకు ఆధ్యాత్మికత అనెడి మత్తు పానీయాన్ని

యిస్తూ అదే సమయంలో దానిని మరింత ఎక్కువగా గ్రహించడానికి నీ సామర్థ్యాన్ని పెంపొందిస్తాను. ఇంతకన్న నీకు నానుండి మరేమి కావాలి?

## <u>GURU</u> గురువు

నిర్ధారణ చేయబడిన లక్ష్యము, దానిని సాధించుటకు తగు మార్గము దృష్టియందుంచుకొన్న పిమ్మట మనము మార్గదర్శకుడుగా గైకొనదగు వానిని అన్వేషింపవలెను. అతడు మనలను యోగ మార్గమున జయప్రదముగా కొనిపోగలవాడు కావలెను. అన్ని విషయములందును (ప్రాపంచిక విషయములతో సహా) సమర్థుడగు మార్గదర్శకుని సహాయము ఆవశ్యకమగుచున్నది. ప్రాపంచిక విషయములందు కొంత జ్ఞానమును సంపాదించిన సంపాదించిన తర్వాత స్వప్రయత్నముతో ముందుకుపోవుట సాధ్యపడవచ్చును. కాని, అపుడు కూడ పూర్వకాల బోధకుల అనుభవసారమందించు వారి పుస్తకములు, రచనలపై మనము ఆధారపడవలసినదే.

అందుచేతనే ఆధ్యాత్మిక అన్వేషణమున నిమగ్నులయిన వారికి గురుని సహాయము అతి ముఖ్యము, తప్పనిసరికూడ. అయినను మహనీయులు కొందరు నేరుగా దేవుని శరణార్థులై స్వప్రయత్నముతో పరిపూర్ణత సాధించిన సందర్భములు కొన్ని ఉన్నవి. కాని అట్టి దృష్టాంతములు అరుదు. అది చాల కష్టమైన మార్గము. అసాధారణ మేధాసంపన్నులు మాత్రమే దానిని అనుసరింపగలరు. దేవునకు, మానవునకు అనుసంధాన కర్త గురువే. అతడొక్కడే మనలను భగవంతుని వద్దకు సులభముగా చేర్చగలడు. మన మార్గమున చిక్కులను తొలగించగల ఏకైక శక్తి అతడే.

ఆలోచించవలసిన తరువాత అంశం సరైన మార్గదర్శకుడిని లేక గురువును ఎన్నుకోవడం. ఆధ్యాత్మిక జీవితంలో గురువు పని అత్యంత ప్రముఖమైనది; అది వెలకట్టటానికి వీలులేని అంశం. కనుక మార్గదర్శకునిగ యోగ్యుడైన వ్యక్తిని ఎన్నుకోవడంలో తగిన జాగ్రత్త తీసుకోవడం నిశ్చయంగా అవసరం. ఈ విషయంలో అత్యంత చిన్న పొరపాటు కూడ ఎంతో విపత్కరం అవుతుంది. వాస్తవానికి దైవం మాత్రమే నిజమైన మార్గదర్శి, గురువు. మనందరం అయన నుండే వెలుగును పొందుతున్నాము. కాని తన హృదయాన్ని అంత మేరకు పరిశుద్ధం చేసికున్నవాడు మాత్రమే అక్కడనుండి అది వస్తున్నట్లు గ్రహించగలడు. ప్రాపంచిక చిక్కులలో గాఢంగ చిక్కుకొని ఉన్న సామాన్య మానవుడు దానిని గ్రహించలేడు. అందువలన ఆ విషయంలో తనకు సహాయం చేయడానికి

తన సహజీవులలో ఉన్నత ప్రతిభ గల వ్యక్తి అవసరం అతనికి ఉంటుంది. మనం అతనిని మార్గదర్శి, గురువు, ప్రభువు, లేక మన యిష్టం వచ్చిన ఏ పేరుతోనైనా పిలువవచ్చు. కాని అతడు సేవ, త్యాగ భావాలతో పనిచేస్తూ పోషించే సహాయకుడు మాత్రమే. ఆయన పాత్ర అత్యంత ప్రముఖమైనది. ఎందువలనంటే, నిజమైన అన్వేషకుణ్ణి పైకి తీసుకువచ్చి అతడిలో స్థూలత్వపు ఆవరణల అడుగున పడి ఉన్న ఆ వెలుగుతో అతడిని జీవించేటట్లు చేసేది ఆయనే. ఆ విధంగా మేల్కొలుపబడిన వెలుగు బాహ్య ఆవరణలపై తన ప్రతిబింబాన్ని ప్రసరింపజేసి వాటినుండి స్థౌల్యాన్ని, మాలిన్యాలను తొలగిస్తుంది. క్రమ క్రమంగ అది వృద్ధి చెంది లోతుగా ఉన్న ఆవరణలపై గూడ పనిచేస్తుంది. స్వప్రయత్నాల వలన కూడ వెలుగును మేల్కొలుపవచ్చు. కాని దానికి అనేక సంవత్సరాల పర్యంతం విడువని పరిశ్రమ కావలసి ఉంది. ఈ కారణంగా యోగ్యుడైన గురువుతో సాంగత్యం అభ్యాసికి అపారమైన విలువ గలిగినట్టిది. ఎందువలనంటే, గురువు కూడ కర్తవ్యబద్ధుడై మార్గమందలి అవరోధాలను, ఆటంకాలను తొలగించడం జరుగుతూనే ఉంటుంది.

శిష్యుడు గురువులో పూర్తిగా లయమైనప్పుడు గురువు అతడిని యింకా ముందుకు తీసికొని వెళ్ళడానికి ఆతృతతో వుంటాడు. అది కూడ ముఖ్యంగా శిష్యుడు తనంత తానుగా ముందుకు వెళ్ళలేకున్నప్పుడు. బహుశా ప్రతివారి హృదయంలో ఉత్పన్నమయ్యే ప్రశ్న ఒకటుంది. దానికి నేను సమాధానం యిస్తాను. 'అది గురువు 'బకా' (Baqua) ప్రదేశంలో పయనించే వాడైనప్పుడు, శిష్యుడు ఉన్నతమైన ప్రదేశాన్ని అవసరమైనప్పుడు చేరుకోవడం ఏ విధంగ సాధ్యమవుతుంది?" గురువు కనుక ముక్తిని పొందిన వాడే అయితే, శిష్యుడు తప్పక ఆతని సహాయాన్నిపొందుతాడు. అందుకు తన పిలుపు గురువుకు చేరునట్టి స్థితిని అతడు పెంచుకొని వుండాలి. గురువుచే దీక్షోపదేశాన్ని పొందినవారి పిలుపే ఆయనను త్వరగా చేరుతుంది. ఇదికాక శిష్యుడి అవసరాలను తీర్చే ప్రతినిధులు, శిక్షకులు కూడ వున్నారు.

## Guru - Adept గురువు - ప్రవీణుడు

రాజయోగ శాస్త్రములో నిపుణుని వెదకికొనుమని నా హృదయపూర్వకముగా పాఠకులకు సలహా యిచ్చుచున్నాను. అట్టి గురువును కనుగొనుట చాలా కష్టము. కానీ అట్టివారు ప్రపంచములో కలరని చెప్పుటలో సందేహము లేదు. వారిని కల్గొనుటకొక సులభ సులభ పద్ధతిని చెప్పుదును. సన్యాసిగాని, గృహస్తుకాని కానిండు, ఆయన ప్రక్కన కూర్చొన్నప్పుడు, ఆత్మ స్వభావమైన ప్రశాంతత ప్రాముఖ్యమును వహించి,

ఆ సమయములో నీవు నిశ్చింతగ నుందువు. అతనితో నున్నంతకాలము సత్తో సంబంధము కలిగియుందువు. ఫలితము దానియంతటన జరుగును. అనగా అతడు తనకై తానేమియూ కృషి చేయకపోయినను ఫలితము సంభవించును. కాబట్టి అట్టి వ్యక్తిని మీరు నిజముగా వెదకదలచుకొన్నట్లయిన, మీరు చేయవలసినదల్లా, మీ హృదయమువైపు చూసి మీ మనఃస్థితిని మీరు పరిశీలించుకొనుడు. మిగిలిన చోట్లకంటే మనస్సు ప్రశాంతతత వహించును. అంతవరకు మీ మనస్సును వేధించు పెక్కు భావములు అతనితోనున్నంత కాలము మిమ్ము విడిచిపెట్టును. కాని ఒక్క విషయము మాత్రము గుర్తుంచుకొనవలయును. మనస్సును ఏవిధముగను శ్రమపెట్టరాదు. దానికెట్టి భారమును కలుగరాదు

## <u>Con-scientious Guru చిత్తశుద్ధి గల గురువు</u>

తాను గురువునెంచుకొనుటలో పొరపడినానని గాని, గురువు యొక్క శక్తి సామర్థ్యములను సరిగా గమనించలేదని గాని కనుగొన్నచో అట్టి గురువునుండి ఎప్పుడైనను తెగదెంపులు చేసికొనుట ప్రతిమానవుని జన్మహక్కు అని నేను గట్టిగా నమ్మెదను. ఏ దశ యందైనను అతడు తానింతవరకు సాధించిన దానికంటె పై దశకు కొనిపోవు శక్తి తన గురువునకు లేదని కనుగొన్నచో స్వేచ్ఛగా మరియొక గురువును అన్వేషించుకొనవచ్చును. అట్టి పరిస్థితులలో అంతర్వివేకముగల గురువు తానే శిష్యుని పురోభివృద్ధి కుంటుపడకుండ తనకంటే ఉన్నతుడును, యోగ్యుడును అగు వేరొకరిని వెదకికొన నిర్దేశింపవలెను. ఇదియే నిజమైనట్టియు, స్వార్థరహితుడైనట్టియు గురువు యొక్క పవిత్ర ధర్మము. శిష్యుడు విడిపోవుటకు అనుమతి కోరి, గురువు స్వార్థబుద్ధితో తిరస్కరించిన పక్షమున శిష్యుడు అతనినుండి తక్షణమే తెగదెంపులు చేసికొని, స్వేచ్ఛగా మరియొకనిని చేరవచ్చును. ఏ నైతిక ధర్మము గాని, మత ధర్మముగాని అతనిని ఎన్నడునూ నిరోధించదు.

## <u>Guru - Fraud గురువు - మోసం</u>

ఏ పరిస్థితులలోగాని గురువుతోడి పవిత్ర బంధమును శిష్యుడు త్రెంచుకోరాదనుట ప్రజాబాహుళ్యము నమ్ముచున్న సూత్రము. ఇది కూడ ఈ మిథ్యా గురువులు తమ స్థానమును సురక్షితము కావించుకొనుటకు అనుసరించు కుయుక్తియే. ఇది పచ్చిమోసమే గాని వేరు గాదు.

## Guru - Free Thinker గురు - స్వేచ్ఛగా ఆలోచించేవాడు

నేను ఎల్లప్పుడు స్వేచ్ఛగా ఆలోచించేటటు వంటి వాడిని అందువలన నా భావాలను స్పష్టంగాను, స్వేచ్ఛను వ్యక్తపరచడంలో నాకెటువంటి యిబ్బంది ఉన్నట్లు అనిపించదు. అభ్యాసీలకు నేను ప్రవేశాన్ని యీయదలుచుకున్న అవధికి యింకా పైగా వారిని ఎవరైనా తీసుకొని వెళ్లగలిగినట్లైతే, అందుకు వారిని ఆహ్వానించడానికి నేను సదా సిద్ధంగా ఉన్నాను. దివ్యపథంలో ఒకరిని గురువుగా స్వీకరించిన తరువాత ఏ దశలోనైనా సరే అంతిమ లక్ష్యము వరకు నీకు సహాయం చేయడానికి ఆయన అసమర్థుడని తెలుసుకున్నట్లయితే నీ కాలాన్ని, శక్తిని వృధా చేయడానికి, శాశ్వతంగ నీకు ఆ అంతిమ స్థితి లేకుండ చేయడానికి తప్ప నీకు ఆయన ఏవిధంగ ప్రయోజనకారో నీకు నీవే నిర్ణయించుకోవాలి. నీ పిల్లవానికి ఒకానొక పాఠ్య విషయంలో శిక్షణను యివ్వడానికి ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తావు; కాని తరువాత ఆయన అనుకున్న ప్రయోజనాన్ని నెరవేర్చడానికి ఆ పాఠ్య విషయంలో అంత సమర్థుడు కాడని తెలుసుకుంటావు. అప్పుడు అతడి స్థానంలో పనికి మరింత యోగ్యుడిని నియమించడం తప్ప యింకేమి చేస్తావు? ఈ విషయంలో కూడ అదే విధానాన్ని అనుసరించాలి.

## Guru - Capable Guide గురువు - సమర్థుడైన మార్గదర్శి

యీ సందర్భంగ, తన స్వీయ ఆవరణలు ఛేదించుకొని దానితోపాటు ఆధ్యాత్మిక పథంలో యితరులకు సహాయము సహకారము యిచ్చుటకు ప్రాణాహుతి శక్తిని కలవాడు మాత్రమే సమర్థుడైన మార్గదర్శి కాగలడని నీవు గుర్తుంచుకోవలెను

## Guru - Guide గురువు - మార్గదర్శి

తన శక్తితో మనలను ఉన్నతంగా ఎదుగుదలను తెచ్చునటువంటి మార్గదర్శిని కనుగొనడం మనకు ఖచ్చితంగా అవసరం.

భారత దేశంలో ఇంచుమించు అన్ని కాలాల్లోను, అత్యున్నత స్థాయికి చెందిన మహర్షులుండి, వారి బోధన, ప్రచారాల ద్వారా ప్రజలు ఉన్న చేతనస్థాయిలను పొందుటకు తగిన మార్గదర్శకత్వ మిచ్చినారు. అయితే వీరందరిలోను, తనలోని అంతర్గత శక్తులతోనే మనలను ప్రేరేపింపచేయగల మహాత్ముడే మన ఆధ్యాత్మిక సాధనలో సరియైన మార్గదర్శి కాగలడు. మనలోని చిక్కులను గమనించి, మన నిజమైన

అవసరాలను అవగాహన చేసుకొని, ఈ మార్గములో మనలను నడిపించి, చివరకు అత్యున్నత స్థితికి చేర్చగల వారు మాత్రమే మన మార్గదర్శి. ప్రాణాహుతి లేక యోగ ప్రసార ప్రక్రియ మన మనస్సులోని అంతరంగ స్వభావాలను క్రమపరచి మనలో క్రమంగా పరివర్తన కలిగించడానికి, మనలో తక్షణ మార్పును తేగల ఒకేయొక ఫలవంతమైన ప్రక్రియ ఇదియే. మన మనస్సుకు శాశ్వతముగా అల్లకల్లోల, క్రమరాహిత్యస్థితిలో ఉంచేందుకు సమస్త విశ్వం విషపూరిత వాతావరణ ప్రభావంలో మునిగియున్న ప్రస్తుత పరిస్థితుల్లో, అన్ని ఇంద్రియాలు అదుపు తప్పి వ్యక్తిగత మనస్సు అనుక్షణం రెక్కలు కట్టుకొని ఎగిరే స్థితిలోనున్న ఈ తరుణంలో, తమ అత్యున్నత దివ్యశక్తులతో దివ్యశక్తులతో మనలను ఆదుకొని ముందుకు నడిపింపగల అట్టి మహనీయుని అవసరము మనకు ఎంతో ఉన్నది. పైన పేర్కొన్న పూజ్య గురుదేవుల రూపంలో మనకు వారి సహాయమే లభించింది.

నిజమైన గురువు ఎన్నడు కీర్తి ప్రతిష్ఠలను ఆశించడు. తమ అంతస్థుకు అప్రతిష్ఠను కలిగించే విషయాలను కొన్ని సందర్భాలలో బాహ్యంగా అనుసరించి తరచు అందరిలోను అగౌరవాన్ని కోరితెచ్చుకున్న ఋషుల దృష్టాంతాలు వున్నాయి. కబీరును గురించి అట్టి సంఘటన ఒకటి వుంది. అది తన కపట అనుచరుల సాంగత్యంనుండి బయటపడ్డానికి ఆయనకు ఉపయోగించింది.

## <u>Guru - Brahma గురువు - బ్రహ్మ</u>

గురువుయొక్క, దైవంయొక్క పరస్పర స్థానాల విషయంలో గురువుయొక్క సహాయము, మార్గదర్శకత్వముద్వారా ఈశ్వరప్రాప్తిని పొందదలచి నప్పుడు మాత్రమే యీ ప్రశ్న ఉద్భవిస్తుందని నేను చెబుతాను అటువంటప్పుడు వారిరువురు అనగా దైవము, గురువు కూడ అతడి దృష్టిలో ఉన్నారనడం స్పష్టమే. ఆ సందర్భంలో మూడవ వ్యక్తిని కూడ (అనగా భక్తుని యొక్క వ్యక్తిత్వం) ఏవిధంగాను నిర్లక్ష్యం చేయరాదు. ఈ ప్రకారం అది బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులవలె ఒక మూర్తిత్రయము అవుతుంది. అతడు విధంగా మూర్తిత్రయంలోనే స్థిరపడి ఉంటాడు. వేరేవిధంగా అది అనేకత్వంగ భావించబడుతుంది. కాని ఆధ్యాత్మికతకు సంబంధించినంతవరకు, మన అసలు ఉద్దేశం వివిధత్వమునుండి ఏకత్వానికి, ఆపైన దానికతీతంగ ఉన్న “అది” ఏమై ఉంటుందో దానివద్దకు పయనించడం. కాని ఆ విధంగా మనం అనుసరించే మార్గం మనం దేనిని అపేక్షిస్తున్నామో దాని వ్యతిరేకమైన దానికి తీసికొని పోతుంది. ఈ పరిస్థితులలో ఏమి చేయవలెనో ఎవరికి వారే నిర్ణయించుకోవాలి.

నామట్టుకు నేను నా పద్ధతిలోనే ఆ సమస్యను ఒక సహజీవిపై ప్రేమోన్మాదాన్ని అవలంబించడం ద్వారా పరిష్కరించాను. ఇంకొకరికి కూడ యిదే పరిష్కారం కావచ్చు. కాని అది నా గురువర్యుల వంటి అమోఘ, మానవాతీత, దివ్య గురువు నిజంగా లభించినప్పుడు మాత్రమే జరుగుతుంది. అభ్యాసి గురువును దైవాన్ని ప్రేమించేటంతగా ప్రేమించాలని అంటారు. నాదృష్టిలో దానిని ఆచరించడం అసాధ్యం. ఎందువలనంటే, ప్రేమకు సమానాంతర ప్రేమ వస్తువులు ఎన్నటికి ఉండవు. మానవ హృదయం ప్రతి ఒక్కరు వచ్చి ఉండే ధర్మశాల కాదు. అనేకత్వము మాట అటుంచి, ప్రేమ ఇద్దరిపై విధేయతను అనుమతించదు. ప్రియుడు, ప్రేయసి అనే ద్వంద్వానికి కూడ అక్కడ తావు లేదు

జబ మై థా తబ తూ నహీ అబ తూ హై నాహిం !!
ప్రేమ్ గాలీ అతి శంకరీ గామేం దో న శమాహిం !!
"నేనున్నప్పుడు నీవు లేవు; ఇప్పుడు నీవున్నావు, నేను లేను.
ప్రేమపథం మిక్కిలి యిరుకైనది అది యిద్దరిని
యిముడ్చుకోలేదు (నేను, నీవు).'

ప్రేమ పథం అటువంటిది. ఇది గురువు, దైవానికి గల పరస్పర స్థానాన్ని గురించిన ప్రశ్నకు సమాధానం కూడ. వీరిద్దరిలో ఏ ఒక్కరినైన విస్మరించాలని దానర్థం. ఇందుకు స్వామి వివేకానంద "నీ గురువే బ్రహ్మమని తెలుసుకో" అని చెప్పి మనకు జ్ఞాపకం చేస్తున్నారు. అదే ఏకైక పరిష్కారం. కాని సంపాదన కొరకై బోధనలు, ఉపదేశాలు చేస్తూ కీర్తి ప్రతిష్టలను, సంపదలను వెంటాడే వృత్తి గురువులకు యిది అన్వయించదు.

ఆధ్యాత్మిక జీవితంలో నా అనుభవం దాదాపు పరిపక్వమైనటువంటిది. దీనివలన ప్రపంచంలోని అనేక విషయాలను రుచి చూసి అనుభవించలేకపోతున్న కారణంగ మీదృష్టిలో నేను దురదృష్టవంతుడిని కావచ్చు. నా గురువర్యుల పాదాలపైపడి ఉండి నేను పూర్తిగా మూగవాడినయ్యాను. కాని అప్పటినుండే నా బాధలన్ని నిశ్చయంగ పోయాయి. నా ప్రాపంచిక జీవితం పూర్తిగా మారిపోయింది. నా చుట్టూ అంతటా ఆనంద మహాసాగరాన్ని చూడడం ప్రారంభించాను. అది గురువర్యుల కృపానుగ్రహం వలన ఆయనలో నాకున్న పరిపూర్ణ విశ్వాసం వలన జరిగింది. హృదయంనుండి నాలోకి ప్రవహిస్తున్న ఆ దివ్యధారా ప్రవాహము యొక్క ప్రభావం వలన నేను నాలోనే కోల్పోయినట్లు

అనిపించింది (I felt lost within myself). ఇదంతా నన్ను ఆయనకు మరింత దగ్గరగా తీసుకువచ్చింది. ఆయనే నా సర్వస్వం.

అసలు నా ఆలోచనలో భగవంతుడు ఏవిధంగానైనా ఉన్నాడా అని నువ్వు ప్రశ్నించవచ్చు. ఆయనకు నాకు మధ్యన ఉన్న సంబంధం అటువంటిదని మాత్రమేనని నేను దీనికి సమాధానం చెబుతాను. నిజమైన ప్రతి అభ్యాసికి ఆ విధంగ ఉండడం అవసరం. శాస్త్రాలు కూడ అటువంటి అభిప్రాయాన్నే, అంటే "నీ గురువునే బ్రహ్మముగా తెలుసుకోవాలి" అని చెబుతున్నాయి. వివేకానంద స్వామి కూడ యీ విధంగా అన్నారు. "దైవము ఆయన తన పరిపూర్ణత్వ స్థితిలో ఏవిధంగా ఉన్నారో ఆ విధంగ ఆయనను గురించి మాట్లాడునప్పుడు మనం ఘోరంగ విఫలమవుతాం. ఎందువలనంటే, మన ప్రస్తుత స్వభావ కారణంగా మనం పరిమితులమై, బంధములలో ఉంటూ దైవాన్ని మానవునిగా భావిస్తాము. "

మానవుణ్ణి* (*మానవుడు అనగా మానవ భౌతిక రూపంలో ఉన్న గురువు) దైవంగా భావించడమనేది అపచారమని అనడం కుర్రతనపు అభిప్రాయం. నిజానికి మనం ద్వైతంనుండి ప్రారంభించి అప్రయత్నంగానే అద్వైతాన్ని చేరుతాము. దానిలో మనం లయం పొందినప్పుడు, సత్త్వం ఉదయిస్తుంది. ఏమైనప్పటికి యిది నా అనుభవం.

## Gurudom గురుత్వం

దీనివలన ఏ విధంగాను నేను సాంప్రదాయ సిద్ధమైన గురుపరంపరా విధానాన్ని ప్రతిపాదించదలచలేదు. నా దృష్టికది మానసిక ద్యాస్యం తప్ప మరోటి లేదు
(నా దృష్టిలో గురుత్వం మానసిక బానిసత్వం తప్ప మరేమీ కాదనే నా భావన.)

ఆధ్యాత్మిక తృష్ణను తృప్తిపరచుకొనుటకు గురువొకరుండుట తప్పదని దైవభక్తిపరుడగు ప్రతి హిందువుడును నమ్మినప్పటికిని దురదృష్టవశమున నేడు సరియైన మార్గదర్శకుని ఎంచుకొనుటలో కడు అశ్రద్ధ కనబడుచున్నది. ఇందుకొరకు సామాన్యముగా అర్హత, సమర్థతలను లక్ష్యపెట్టక ప్రజలెవరినో ఒకరిని ఎంచుకొనుచున్నారు. అజ్ఞాన ప్రజానీకమును ఆకర్షించుటకై గురువులని చెల్లుబడియగుచున్న కొందరు ప్రదర్శించు అద్భుతశక్తి ప్రదర్శనలచేతనో, చమత్కార వాక్కుల చేతనో ప్రేరేపితులై వారిట్లొనర్చుచున్నారు. శిష్యులకై వేటాడువారికి వేటాడువారికి

కొరతలేదు. చెట్టుననున్న ఆకులవలె వారసంఖ్యాకులు. వారిలో పెక్కుమందికి గురుత్వమనునది కడు లాభదాయకమగు వృత్తి.

**Guru - Pashu గురుపశువు**

కేవలము భౌతికరూపమే గురువనెడు భావమును కలిగియుండు వారు మాత్రము అత్యంత స్థూలములైన బంధనము లందును, సంకటములందును తమ్ముతాము యిరికించుకొను చున్నారు. అట్టివారికి 'గురుపశువు' అని కబీరుదాసు చక్కని పేరిడిరి.

**Guru – Ingenuityగురువు-స్వార్థలాభాపేక్ష**

స్వార్థలాభాపేక్షతో దొంగ దీక్షలనొసగు వృత్తి గురువులకు మాత్రమిది నిరంతర ఆందోళనకారియే. అందువలన శిష్యుని శాశ్వతముగా తమ గుప్పిటిలో వుంచుకొనుటకై వారు అతడెపుడైనా తమనుండి విడిపోదలచినచో అతనికి నరకయాతనలు తథ్యమగుట దైవ శాసనముగా చాటెదరు. అజ్ఞాన ప్రజలు గురువునకు అప్రియమగు దానిని తలచుటకేని వెరచుచు, దానిని వేదవాక్కుగా గ్రహింతురు. వారు గురువుల దురాగతములన్నింటిని సదా నోరెత్తక, తలయొగ్గి భరించుచున్నారు. మన శాస్త్రములందీ విషయమై అణుమాత్రపు సూచన కూడలేదని నా నమ్మకము. ఇది మత బోధకుల తెలివితేటల ఫలమే.

**Guru - Initiation గురువు-దీక్ష**

శిష్యులకు దీక్ష నిచ్చు ఆచారమును (వాస్తమున కది చక్కని సూత్రముపై ఆధారపడి నప్పటికిని) దాని అంతరార్థము ఎరుగని నేటి వృత్తిగురువులలో అధికసంఖ్యాకులు తప్పుదారి పట్టించినారు. దీక్షాకాలమున కొన్ని రహస్య శబ్దములు (Mystical words) శిష్యుని చెవిలో ఊది, పూజల పేరిట కొన్ని మతాచారములను అనుసరించుమని చెప్పుటయే గురువులుగా వారి ఏకైక కృత్యము. శిష్యునిపట్ల వారి కర్తవ్యమింతటితో తీరిపోవును. ప్రతి సంవత్సరము శిష్యునకు దర్శనమిచ్చి, వానినుండి వారికి ముట్టవలసిన వార్షిక బహుమానములు అందుకొనుట తప్ప వాని అభివృద్ధికి చేయునదేమియును ఉండదు. యధార్థమునకు శిష్యునిలో నిజమైన విశ్వాసము నెలకొనియుండి, దైవప్రేమ అతని హృదయములో దృఢపడినపుడు మాత్రమే యధావిధిగా అతనికి దీక్షనీయవలెను. శిష్యునికి దీక్ష నొసంగుట సర్వశక్తిమంతుడగు భగవంతునితో అనుసంధానమేర్పడుటను సూచించును. అటువంటప్పుడు

తనయందు పెంపొందించుకొన్న గ్రాహకశక్తికి అనుగుణముగా ఆధ్యాత్మికశక్తి తనంతతానుగా శిష్యునివైపు ప్రవహింప నారంభించును. సుస్థిర సంబంధము కుదుర్చుట యన్నది గురుని శక్తి సామర్థ్యములపై నాధారపడియున్నది. దీనికి మహోన్నత శక్తి సంపన్నత కావలెను. ఒకమారు దృఢమైన సంబంధము కుదిర్చినచో అది శిష్యుడు ముక్తి పొందునంతవరకు నిలిచి యుండును. అట్టి సందర్భములందు ముక్తి పెక్కుజన్మల తర్వాత పొందవలసిన విషయము కూడ కాదు. వాస్తవమున మహోన్నత శక్తిసంపన్నుడగు గురువు పైన చెప్పినట్లు సరియైన రీతిలో శిష్యునకు దీక్ష నొసంగినట్లయిన వానితో తెగదెంపులు చేసుకొనుట యన్న ప్రశ్నయే ఉదయించదు

దీక్షోపదేశం అత్యావశ్యకమైన విషయమనడం నిజం. అది లేకుంటే గత్యంతరం లేదు. నిజమైన ఉన్నతగతులను పొందుటకు దీని సహాయం ఆవశ్యకం. ఎవరైనా తనకు తానుగా తనలో ఉన్నత గతి స్థితులను సృష్టించుకొనినట్లైతే అది వేరే విషయం. అప్పటికి కూడా ఆ మహా అనుగ్రహము (great gift) లేకుండ అతడుండి పోవును. దీక్షోపదేశం అయిన తరువాత, తండ్రి తన పుత్రుల కేవిధంగా బాధ్యుడవుతాడో ఆవిధంగా దీక్షోపదేశం కావించిన వ్యక్తి బాధ్యుడౌతాడు. పుత్రుడు ఎంత పెద్దవాడైనప్పటికి అతనిని తన పుత్రునిగానే తండ్రి చెప్పుకుంటాడు. ఆ పితృ సంబంధం అలాగే వుంటుంది. అవును. ఆధ్యాత్మికతలోకూడా తన ఆధ్యాత్మిక వారసులు ఎవరైనప్పటికి వారిని ఆ బంధంనుండి గురువు తృంచి వేయడం ప్రత్యేక సందర్భాలలో జరుగుతుంది కాని యిది మరీ అసాధారణ సందర్భాలలోనే జరుగుతుంది. దానిని నిర్ణయింప గలిగినది గురువు మాత్రమే. అన్వేషకుడి విశ్వాసం పరిపక్వమై అతడు ప్రేమలో తగినంత లోతుగా వెళ్ళినప్పుడు మాత్రమే దీక్షోపదేశం కావింపబడుతుంది. ఇదే దీక్షోపదేశం యొక్క మూల సూత్రం.

**Guru - Knowledge** గురువు-**జ్ఞానము**

అనుభూతికి జ్ఞానము ప్రాథమిక దశ యగుటచే అది అవసరమని, అనివార్యమని అనుకొనువారు కొందరు ఉన్నారు. జ్ఞానము మేధాశక్తిచే సాధింపబడునది. అనుభూతి మేధాశక్తికి అతీతమగు ఆత్మవికాసము. అందువలన నేను వారితో ఏకీభవించను. ఆధ్యాత్మిక శాస్త్ర గ్రంథములందు మన స్థితుల గురించియు వివిధ ఆధ్యాత్మిక దశల గురించియు, చాల చదివి తెలిసికొందుము. కానీ అనుభవ సిద్ధుల విషయమున చాలా

వెనుకబడియుందుము. స్థితుల గూర్చి యితరులతో ఉపన్యసించవచ్చును. మన పాండిత్య గరిమను ప్రతిపాదింపవచ్చును. కాని, అంతర్ముఖముగ మనయందు అనుభవజ్ఞానమే ఉండదు.

## Guru - Mahatma గురువు - మహాత్ముడు

కావున మహాత్ముడనుటకు గాని, యోగియనుటకు గాని శాస్త్ర పరిజ్ఞానము ప్రమాణము గాదు. అట్లే మహాత్ముడు గాని, గురువుగాని యగుటకు నిదర్శనము కేవలము యోగ మార్గమున అతని స్వానుభవములే గాని, వాని అద్భుత శక్తి ప్రదర్శనలు, అసాధారణ ప్రవర్తనలు కావు. మహాత్ముడనగా గొప్ప వ్యక్తియనెడి సామాన్యార్ధము నాకు నచ్చదు. శాశ్వతముగా ఆత్మభావరాహిత్యము గలిగి గర్వము, అహంకారము, ఆధిక్యములనెడి భావములకు అతీతుడై యుండు మహాత్ముని ప్రాముఖ్య రహితునిగానూ, ఉపేక్షింపబడినవానిగానూ నిర్వచింతును.

ఒక మహాత్ముడు సామాన్య ప్రాపంచిక వ్యక్తికి ఏవిధంగాను భిన్నమైనవాడు కాడు. అతడి మనస్సు, ఇంద్రియాలు మాత్రం నిశ్చలమైన స్థితిలో వుండి, అతడి సంపూర్ణ అధీనంలో వుంటాయి. అతడు ప్రపంచంలోని వివిధ ఛాయా వర్ణముల ప్రభావం నుండి విముక్తుడై వుండి, తనదైన ఆ ఒక్క వర్ణ రాహిత్య స్థితిలోనే సదా నిమగ్నుడై వుంటాడు. అతడు ఒక సంతృప్తి స్థితిని, స్థిరత్వాన్ని పొంది శాంతి, నిశ్చలతా వాతావరణాన్ని ఆస్వాదిస్తాడు.

"మహాత్ముడు" అనే పదము అనేక విధాలుగ నిర్వచించబడింది. అందుకు సకారణమైన ఆధారం లేకపోలేదు. కాని దానికి నా నిర్వచనము "స్థితిరహిత వ్యక్తి" (non-being person). అది కొంత వింతగ ఉన్నప్పటికి దానిలో ఎంతో అర్ధం ఉంది. ఇది ఆధ్యాత్మికతను విడిచి వెళ్ళిన వ్యక్తికి సంబంధించునని కూడ వివరించవచ్చు. కాని ఆధ్యాత్మికతను కాంక్షించే వాడికి అది ఆమోద యోగ్యము కాకపోవచ్చు. దాని అసలు అర్థాన్ని వివరించడానికి యింకా లోతుగ వెళ్లినట్లయితే, అది అర్థం కాదేమోనని నా భయం. అందువలన యీ విషయాన్ని యింతటితో ఆపివేయడం మంచిది.

సాధారణంగా మనస్సుకు రెండు లక్షణాలున్నాయి, ఒకటి ఐహికం లేక అనేకత్వానికి దారి తీస్తుంది. వేరొకటి పరతత్వం లేక ఏకత్వానికి దారి తీస్తుంది. వాటియందు సరైన సమన్వయం వుండాలి. రెండింటిలో ఏ ఒక్కదానిపై కూడ అధిక ఆసక్తి చూపిస్తే అది లోపమే అవుతుంది. సాధారణ ఐహిక జీవికి, నిజమైన మహాత్మునికి గల తేడా అక్కడే ఉంది. నిజమైన

మహాత్ముడు అధోముఖంగా ఉన్న మానసిక లక్షణాలను తన యిచ్ఛానుసారంగా ఊర్ధ్వ ముఖంగా మళ్ళించ గలడు. అది సామాన్య మానవుని శక్తికి మించిన విషయం

**<u>Guru - Master గురువు - మాస్టర్</u>**

గురుత్వం యొక్క సనాతన ఆలోచనను ఏ విధంగానూ సమర్ధించాలని నా ఉద్దేశ్యం కాదు. ప్రాణాహుతి అనే యోగ ప్రక్రియ ద్వారా దైవానుగ్రహాన్ని ప్రసారం చేయగల వ్యక్తి మాత్రమే గురువు కావడానికి తగినవాడు.

అద్భుత శక్తిని కలిగివుండి, సాధకునిలో, ఒక్క చూపు మాత్రాన్నే తేజోమయస్థితి కల్పించగలవాడే నిజమైన గురువు. ఆయన మాత్రమే సాధకుని భావనలను చీకటి నుండి వెలుగు వైపుకు మరల్చగలడు. అప్పుడతడి నీచ ప్రవృత్తులు ఆ తేజస్సును గ్రహించడం ప్రారంభిస్తాయి. తేజస్సు వైపునకు అతడి మార్గము మరింత సుగమమై అతని అంతఃశక్తి పనిచేయడం ప్రారంభిస్తుంది. ఆ విధంగా అతని సమస్య పరిష్కారమై ప్రతికూల ప్రభావాలనుండి రక్షింపబడి తన కేది తనకేది లాభమో దానిని మాత్రమే గ్రహిస్తాడు. గురువు యొక్క లయాన్ని అనుకరించడం విశేషకరము. దీనిని అనుకరిస్తే అన్ని దశలనూ అధిగమించ వచ్చును. నేను అదే చేసాను. నా ప్రస్తుతస్థితి పొందడానికి అది సహాయపడింది. అందరికి దానికి కావలసిన సామర్ధ్యాన్ని దైవం అనుగ్రహించుగాక!

ఈ ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో వారు సేవాధర్మాన్ని వదలి గురుత్వాన్ని పొందాలన్న తపనను వెలువరించటం, చాలా విచారించ వలసిన విషయం. మనం లేమినుండి అధికారమునకు, సేవలనుండి నాయకత్వమునకు వృద్ధినొందితిమని చరిత్ర తెలుపుతున్న సత్యము. గురుత్వమను ఆలోచన సేవాధర్మ ఆలోచనతో నిండియున్నది. కానీ సత్పురుషులు ఆ సేవాధర్మమే ఈనాడు వారున్న ఈ స్థితికి కారణమన్న విషయమును విస్మరించారు. ఎప్పుడైతే ఆలోచనా మూలమును విస్మరిస్తారో దాని ఆకృతి పూర్తిగా భగ్నమవుతుంది. అప్పుడు సేవకుడూ ఉండడు, ఆ గురువూ ఉండడు. పరిపూర్ణమైన గురువైనచో, సరియైన శిక్షణతో, తన శిష్యులందు సువాసనలు వెదజల్లి, ఆ సువాసనలు వారిని ఆధ్యాత్మిక వనమునకు .దారితీయునట్లు చేయును

## Guru - Mother గురువును తల్లిగా

గురువును తల్లిగా భావించుట నాదృష్టిలో అత్యంత సముచితమును, శిష్యునకు లాభదాయకమును అగును. మూర్తీభవించిన ప్రేమ, వాత్సల్య భావములే తల్లి. మాతృ హృదయము మాత్రమే తన కొడుకునకు సుఖ సంతోషములను కూర్చవలెనని సర్వదా యత్నించుచు, పుత్రునివలన కలిగిన సకలబాధలను, క్లేశములను ఓరిమితో భరించగలదు. శిష్యునకు ఆధ్యాత్మిక మాతృత్వమును వహించు నిజమైన గురువుయొక్క స్థానము గూడ నట్టిదే. అందుమూలమున, గురువు తన పుత్ర సమానుడగు శిష్యుని ఆధ్యాత్మిక సంక్షేమమును సర్వదా కని పెట్టుకొని యుండును. శిష్యునియెడల గురువునకుగల మాతృవాత్సల్యపూరిత సాన్నిహిత్యము వలననే అతని ఆధ్యాత్మిక గురువునకు అత్యంత సన్నిహితుడైయున్న పరమపిత యొక్క కృప ఆ శిష్యుని వంక ప్రసారితమగును. తల్లి ప్రేమ అందరకును తెలియును. కాని, ప్రజలు గురువు ప్రేమను కొలదిగా మాత్రమెరుగుదురు. దేవుని ప్రేమ అంతకంటే తక్కువగా నెరుగుదురు. తల్లి బాధ్యతలు, నిజమైన గురుని బాధ్యతలు సన్నిహితముగా సమానములే. తల్లి బిడ్డను తన గర్భమునందు కొంత కాలముంచుకొనును. గురువుకూడ ఆధ్యాత్మిక శిశువును తన మానసిక పరిధిలో కొంతకాలముంచుకొనును. ఈ కాలవ్యవధిలో శిష్యుడు, గర్భములోని శిశువువలెనే, గురువునుండి శక్తిని గ్రహించి, గురువుయొక్క ఆధ్యాత్మికయోచనా తరంగములనుండి పోషణను గ్రహించును. కాలము పరిణతి చెందినపుడు అతడు దివ్యలోకమున ప్రభవించును. అటుపై అతని స్వీయ ఆధ్యాత్మిక జీవనము ఆరంభమగును. శిష్యుడు తన సర్వస్వమును గురువునకు సమర్పించి, అతని మానసికావరణమున ప్రవేశించినచో దివ్యలోకమున జన్మించుటకు ఏడుమాసములే పట్టును. కాని, ఈ క్రమము సాధారణముగా చాల ఆలస్యము కావింపబడును. ఏలయన, శిష్యుడు గురుని మానసికావరణములో ఉన్నపుడు తన స్వీయ ఆలోచనలను, అనుభూతులను వదలక అట్లేయుంచుకొనును. ఇట్లు, గురువు స్థానము తల్లిస్థానము వంటిదేయని మనము గమనింతుము. గురువును ఆధ్యాత్మిక జననిగా భావించుట మనయందు ఆధ్యాత్మిక జీవనమునకు ముఖ్యాంశములగు ప్రేమ, భక్తి మరియు శరణాగతులను పెంపొందించును.

## Guru - Personal services గురువు - వ్యక్తిగత సేవలు

గురువులనబడు వారిలో సేవను పెక్కుమంది గురువుల యెడల వ్యక్తిగతమగు ప్రోత్సహింతురు. ఏలయనగా అది వారికి వ్యక్తిగతమగు సుఖమును చేకూర్చి, వారి మిథ్యా గౌరవమును పోషించును గురుని

పాదములు తాకుట చేతను, అవయవముల మర్దన చేయుటచేతను శిష్యునిలో పవిత్ర సంస్కారము లేర్పరుప జాలెడి ఆకర్షక శక్తిధారలు గురువునుండి శిష్యుని చేరునని వారందురు. ఇట్టి ఆచరణమువలన శిష్యుడా గురువునుండి కడు నిర్మలత్వమును, దైవభక్తిని ఆకర్షించుచున్నాడనుట నిజము కావచ్చును. కాని, వారిని నన్నొక ప్రశ్నవేయనిండు. గురువు శిష్యునకట్టి సేవ చేసినచో నిది సాధ్యముకాదా? అట్లుకాదని ఎవ్వరు సాహసించి చెప్పలేరని తలంచెదను. వ్యక్తిగత సుఖసౌకర్యములు తప్ప దీనికి మూలమగు ఉద్దేశ్యము మరొకటి లేదనుట తేటతెల్లము. నా వినమ్రోద్దేశ్యమున ఈ పద్ధతిని కాలావసరమును బట్టి తారుమారు చేసి గురువుతానే శిష్యులకిట్టి సేవలు చేయవలెను. నిజముగా గురువు యొక్క స్థానము కడు వింతయైనది. తానొక గురువని, కాన అనుచరులందరికంటే తాను ఉన్నతస్థితి యందుండు వాడని భావించుట, గురువులో ఉండరాని అతి నీచమగు అహంకారము. భక్తి ప్రేమలతో గురువు సేవయందు తనను తాను వినియోగించుకొనుట శిష్యుని అవసరము. అంతేకాని గురువు అపేక్షింపదగిన హక్కు, విశేషాధికారముగాని కాదు. నాకొక దృష్టాంతము జ్ఞాపకమునకు వచ్చుచున్నది. ఒకమారు, ఎందు చూచినను కానవచ్చెడి యీ తెగకు చెందిన గురువులలో ఒకరిని ఒక మూడుడాశ్రయించి, శిష్యుడు కాగోరెను. తనగురుత్వపు కూటమునకు అధికముగా ఒకరు చేరుటకు గురువు హర్షించి వానికి శిష్యధర్మముల బోధించుట ప్రారంభించెను. "నీవు గురువు పట్ల సంపూర్ణ విధేయతసేవలొనర్చుచుండవలెను. ప్రతి ఉదయమును, సాయంకాలమును అతనికి సాష్టాంగప్రణామము లాచరించి, గురువు నిద్రించిన పిమ్మట పడుకొని, అతడు నిద్రమేల్కొనక పూర్వమే లేవవలెను." పాప మా దీనుడిదియంతయు చేయ తన చేత గాదని అమాయకముగా ఇట్లడిగెను. "మీరు చెప్పినట్లు కచ్చితముగా నడచుకొనని యెడల నేమగును?" దానికిచ్చిన గట్టి ప్రత్యుత్తరము ప్రత్యుత్తరము "నీవు బహిష్కృతుడవై వినాశమొందెదవు." సవినయముగా శిష్యుడిట్లనెను. "అయ్యా! అట్లయిన మీరు నన్ను గురువుగా స్వీకరించితిరేని మీరెంతో దయాళువులగుదురు." గురుశిష్యులమధ్య అసూయా ఘర్షణలు చెలరేగిన సందర్భములు తరచు మనము చూచుచుందుము. ఇదంతయు దేని కారణము చేత ? ఇది కేవలము స్వార్థపరత, వ్యక్తిలాభాపేక్షల మూలముననే. అందుచేత గురువు వీడినవారె యుండవలెను.

## <u>Guru - Preachers గురువు - బోధించువారు</u>

శాస్త్రములు, తదితర పవిత్ర గ్రంథములనుండి ఆర్జించిన జ్ఞానమును ఆధారము చేసికొని బోధించువారు గురువు తెగలో కొంత అభివృద్ధి

సాధించినవారుగా పరిగణింపబడుచున్నారు. వారు మత సంస్థలను, ఆశ్రమములను స్థాపించిరి. అందు వారు తమ అనుచరుల మధ్య రాజవైభవమును అనుభవింతురు. వారు గొప్ప సమావేశములందు ఉపన్యసింతురు. ఏమి చేయవలెనో, యేమి చేయరాదో చెప్పుచు మాయ, జీవ, బ్రహ్మలకు సంబంధించిన సమస్యల గూర్చి విశదీకరింతురు. వారి మత ధర్మోపన్యాసములను ఆలకించుటకు వేలకొలదీ ప్రజలు వచ్చి గుమిగూడి, వారి ఉన్నత భావములను అపార విజ్ఞానమును విని, వారు గొప్ప మహాత్ములని, మహర్షులని భావింతురు. ప్రజలు వారిని పెక్కు చిక్కు ప్రశ్నలడిగెదరు.వారు తాము గడించిన శాస్త్రపరిజ్ఞానమునుండి ప్రత్యుత్తరములు ఇవ్వగల్గినచో ప్రజల మనస్సులలో వారు మహాత్ములుగా తమ గొప్పతనమును ప్రతిపాదించుకొన్నట్లే. అటుపై వారే వారికి గురువులు. కాని, వాస్తవమునకు వారి పాండిత్యము పరీక్షింపబడినది గాని వారి యోగ్యత కాదు. పాండిత్యము గాని, పరిజ్ఞానముగాని మానవుని పరిపూర్ణునిగా చేయనేరవనియు, సరియైన అనుభవ జ్ఞానమే నిజమైన యోగిని గాని, మహర్షిని గాని కావించుననియు మనస్సునందు చక్కగా నాటుకొని యుండవలెను.

## <u>Guru - Professional gurus గురువు వృత్తి యందు ఏకాధికారము</u>

ఈ వృత్తి యందు ఏకాధికారము సాధింపగోరి సన్యాసిగాని, సంసారిగాని విశిష్టవర్గమునకు చెందినవాడు తప్ప నితరుడు గురువు అగుటకు అర్హుడు కాడని వారు ప్రకటింతురు. యోగ్యతాసామర్థ్యములతో నిమిత్తము లేకుండ వారు తాము మతపరముగా ఆజన్మ జగద్గురులమని వాదింతురు. ఈ రోజులలో అసంఖ్యాకులుగా సన్యాసులు గూడ మహాత్ములవలె అభినయించి జగద్గురులమని ప్రకటించుకొనుచున్నారు. జాతికిని, మతమునకును తలవంపులు తెచ్చునట్టి వృత్తి వంచకులు తమ స్వార్థలాభములకై అజ్ఞాన ప్రజలను వంచించుచు పూర్తిగా దండనరహితులై తిరుగాడుచుండుట విచారకరము కాదా ? వారెట్టి అవాంతర ఉపద్రవము కల్పించియుండిరో ప్రజానీకము కనుదెంచి గుర్తించవలసిన సమయము ఆసన్నమైనది. గురుత్వమును అధికారవర్గీయుల ఏకాధికారముగా చిత్రించుట అసంగతము. ఇది వృత్తి గురువులచే ప్రవేశ పెట్టబడినది. ఏ పరిస్థితులలోగాని గురువుతోడి పవిత్ర బంధమును శిష్యుడు తెంచుకోరాదనుట ప్రజాబాహుళ్యము నమ్ముచున్న సూత్రము. ఇది కూడ ఈ మిధ్యా గురువులు తమ స్థానమును సురక్షితము కావించుకొనుటకు అనుసరించు కుయుక్తియే.

కాషాయ దుస్తులను ధరించిన వెంటనే గురువృత్తిని చేపట్టిన అనేక స్వాములవార్లు తమ శిష్యులు తాము చెప్పినదంతటిని శ్రద్ధగా వినినప్పటికి కుక్కతోకవలె వంకర ప్రవృత్తి కలవారుగ మిగిలిపోతున్నారని వాపోతారు. కారణం స్పష్టమే. ఆ స్వామివారు తమ సంకల్పాన్ని ప్రయోగించక పోయి యుండవచ్చును లేదా ఆయన ఆ శక్తి లేనివాడై యుండవచ్చును. కొందరు గురువులు కష్టతరమైన, మానసిక ఒత్తిడిని కలిగించే అనేక పద్ధతులను సాధన చేయమని చెప్పి తమ శిష్యులను వారి ఖర్మకు వారిని వదిలేస్తారు. ఆ పద్ధతుల ఫలితము గురువుకు తెలియదు; శిష్యుడు కూడ తన విచక్షణా జ్ఞానాన్ని ఉపయోగించుటకు శ్రద్ధ వహించడు. ఫలితం శిష్యులకు అంతర స్థాల్యము, బుద్ధి మాంద్యం, స్వేచ్ఛా రాహిత్యం; గురువులకు అవినీతి, పతనం నైతిక నికృష్టత్వం. గురువులకు బోధించుటకు తమకుగల హక్కుపై మాత్రమే ధ్యాస ఎక్కువ; కాని తమ శిష్యుల ఎడల తమ కర్తవ్యబాధ్యతలను గురించి ఏమాత్రం పట్టించుకోరు.

## Guru - Pseudo-religious leaders గురువునకిలీ

నకిలీని అసలుగా చిత్రించే తప్పుడు పద్ధతులను అనుసరించుటయే తమ వృత్తిగాగల వారే దీనికి ప్రధాన బాధ్యత వహించవలసి వుంటుంది. దీనివలన కలుగు దుష్పరిణామములను గురించి ఆలోచించక, వీరు ప్రజల హృదయములలోనికి విషాన్ని ఎక్కించినారు. ఆ విధముగా అమృతమునకు బదులుగా విషము యివ్వబడినది. అంటే ఆదిలోనే ఆధ్యాత్మికత గొంతు నులిమి వేయబడినది. తప్పుడు మార్గదర్శకత్వమువలన వారు తమని తాము నాశనము చేసుకోవడమే గాక, యితరులను కూడా నాశనము చేసినారు అనేది నిస్సందేహము. విద్వత్తుతోకూడిన ఉపన్యాసములు, ఉద్రేకపూరిత బోధనలు, పలువిధములైన చర్చలు- ఇవే ఈ కాలపు ప్రజల మనస్సులను ఆకట్టుకుంటున్నాయి. ప్రజలెట్లా వున్నారో వారికి అటువంటి నాయకుడే లభిస్తాడు. అతని జ్ఞాన ప్రదర్శనకు వారు పరవశులౌతారు. తనవంతుగా నాయకుడు తన ఘనతను మరింతగా వారి మీద ప్రదర్శిస్తూ పోయినాడు. ఆ విధముగా అతడే నిజమైనజ్ఞాని అని గౌరవ పురస్కారములకు అతడే తగినవాడని వారు భావించే స్థితి ఏర్పడినది. అతని జీవితావసరములు, సుఖము క్షేమముగా గౌరవనీయంగా తీర్చబడినవి. అతని శ్రమకు లభించిన ప్రతిఫలం ఇంతే. అతని ఉపదేశాలు, బోధనలు స్వానుభవం మీద ఆధారపడినవా? లేక పుస్తకరూపంలో వున్న యితరుల అనుభవములనుండి గ్రహించినవా? అని ఎవరైనా ప్రశ్నిస్తే, "ఏదైతేనేమి? అదీ జ్ఞానమే కదా!" అని సమాధానమిస్తాడు. జ్ఞానమంటే "బ్రహ్మసత్యం, జగన్మిథ్య" అని అంగీకరించడం మాత్రమేనని కొందరు భావించేవరకు వచ్చింది. అంటే దీని అర్థం: వీరు మామిడిపండు

తీపిని చర్చించుట ద్వారా దాని రుచిని అనుభవిస్తారు. ఆకలిగొన్నవానికి అన్నం అతని ఆకలి తీర్చగలదని చెప్పినంత మాత్రాన అతని ఆకలి తీరుతుందా? రుచిని వర్ణించినంత మాత్రాన వినేవానికి ఆ రుచి అనుభవమునకు వస్తుందా? ఎన్నటికీ రాదు. అయినా ఈ బూటకపు మతనాయకులు తామే నిజమైన జ్ఞానులమని, ప్రజలకు తాము గొప్ప సందేశము యివ్వగలిగినామని గొప్పగా భావిస్తారు. రంగస్థలము మీద రాజుగా నటించినవాడు ఆ తరువాతకూడ తాను రాజుననే అనుకున్నట్లుగా వుంటుంది ఈ బూటకపు ఉపదేశకుల భావన. అతడు నిజమైన రాజువలె ప్రజల మన్ననను పొందగలడా? వారిపై ప్రభావమును చూపగలడా? తన యిష్టం వచ్చినట్లుగా అతడు తనను గురించి భావించుకున్న, అతడు వాస్తవస్థితికి చాలా దూరంలో ఉంటాడు. అటువంటి బూటకపు బోధకుల అసలు విలువ, సాధన స్థాయిలను గుర్తించడము కష్టం కాదు. వారు తమ వాగ్ధాటితోనూ, తర్కవాదాల తోనూ ఇతరుల నోరు మూయించవచ్చుగాని, వీటి అడుగున వుండే అసలు నిజం బయటపడకుండా పోదు. పుస్తకాల తెలివికి మాత్రమే పరిమితమైన ఈ వంచకుల బారిన పడిన ప్రజలను భగవంతుడు రక్షించుగాక! వీరికి అసలైన జ్ఞానముతో పనిలేదు. తమకు అనుభవజ్ఞానం లేకపోయినా, ఏదోమార్గంలో ప్రజలను నడిపిస్తున్నట్లు, వారికి తాము చక్కని బోధనలు చేస్తున్నట్లు నటిస్తారు. జీవితమును గురించి వారు ఆలోచించవలసిన పనిలేదు. ఓర్పు అనేది వారికి అర్థంకాని పదము. తాము భావించే ఋషి జీవితపు ఆదర్శసూత్రములకు సహనం విరుద్ధము. ఇతరులనుండి సేవలు పొందుట వీరిజన్మ హక్కు. కాని అదేస్థాయిలో తాము వారిని సేవించుట వీరి ఘనతకు లోటు. వీరి దృష్టిలో దివ్యజ్ఞానమునకు, మర్యాదపద్ధతులకు, నీతి సూత్రములకు సంబంధము లేదు. వీరి దృష్టిలో జ్ఞానము అస్థిరమనస్కులైన ప్రజలకు ఇవ్వడానికి పనికి వచ్చు విద్యా విషయక ప్రవాహము మాత్రమే. ఆ ప్రవాహమును వారివైపు మళ్ళించడమే వీరి ఏకైక కర్తవ్యం. వారి ఋషిత్వ వ్యక్తిత్వమునకు ఇదే ఘనత అని వారి భావము. అభ్యాసి అంతరంగములో నిజమైన జ్ఞానపు వివిధ స్థాయిలను ఏ విధముగా మేల్కొల్పడమనేది వీరికి ఏమాత్రము పట్టని విషయము. వివిధ గ్రంథులు పరమ రహస్యమును తెలుసుకొనడము, లయావస్థ పొందడం, జ్ఞానపు వివిధ స్థాయిలను విశదీకరించడము, వాటిపై ఆధిపత్యము సంపాదించడము వీరికి అర్థమయ్యేవి కావు. తమకు తాముగా వీటి గురించి తెలుసుకుందామనుకోరు. పోనీ తెలిసినవారిని ఎవరినైనా మార్గదర్శిగా అంగీకరించి, ఆయననుండి తెలుసుకునే ప్రయత్నము చేయరు. ఈ విషయములో అందరూ అందరే అయినపుడు ఎవరివద్దనుండి వీరు తెలుసుకోవడం? గృహస్థ జీవితమును అనుసరిస్తున్నవారికి తాము గురువులమని వీరిభావన. పైగా అట్లని ప్రకటించుకుంటారు కూడా. కాని ఆ గృహస్థులనుండి తామేదైనా తెలుసుకోవాలనుకుంటే, వీరి గౌరవానికి లోటు

అహంకారమునకు దెబ్బ. అసలది వీరి ఆలోచనలోనికే రాదు. ఈ అహంకార, ఆడంబరములే వారిలోని శక్తిని పూర్తిగా కప్పివేసినవి. బాహ్యరూపం చెక్కు చెదరక పోయినా, అసలు యోగ్యత లుప్తమైనది. విషయం ఇలా వుండడం లేక దాని పరిణామాలు కూడా అదేవిధముగా వుండడం జరిగినది. యోగం యొక్క వాస్తవతత్వం లుప్తమై, చిలుకపలుకుల వలె జపించడమే కావలసినదని అనుకోవడము జరిగినది. ఇదే పరిపూర్ణతకు అత్యుత్తమ చిహ్నమని ప్రచారం చేయడం జరిగినది. ఆ విధముగా వారు నిజతత్వమును గుర్తించే స్థితిలో లేకపోవడమేగాక, కనీసం బాహ్య ఆచారాల అనుకరణలో కూడా అసమర్థులైనారు. దీనికి వ్యతిరేకముగా వారిలో విరుద్ధ భావములు స్థిరపడి అవే ఇతరులకు బోధింపబడుట సంభవించినది. వీరు, ఒకవేళ భక్తివైపు మొగ్గితే మానవ గుణ చమత్కారములు ప్రదర్శించేవారు. జ్ఞానమువైపు తిరిగితే నీతినియమాలు లేని వీరి అసలు రంగు బయటపడి వుండేది. తమ దుస్తులను దేనితో తడుపుకున్నారో, దానినే వారు పిండినారు. క్లుప్తముగా చెప్పాలంటే గురువులలోని లోపములనే ప్రజలు తమలో చదంలో సంతరించుకున్నారు. నైతికపటిష్టతలేని వీరి నియమాలకు ఆకర్షితుడైన సామాన్యుడు తన సాధనలో వాటినే అనుసరించినాడు. చివరకు అది వీరిని అధోగతికి తీసుకొనిపోయింది.

నిజమైన జ్ఞానసాధనకు విరుద్ధంగా ఉండు పద్ధతులనే వాస్తవంగా అనుసరిస్తూ, ఇంకా వీరు తాము జ్ఞానులము అనే అహంకారముతో వున్నారు. జ్ఞానమును గురించి ఇతరులు తెలియజెప్ప దానిని గురించి వీరు పట్టించుకోరు. తాము ఏమి చెప్తారో అదే వీరికి ముఖ్యము. ఇతరులనెవరినీ కూడా సరియైన మార్గము తెలియజెప్పుటకు వీరు అంగీకరించరు. తాము పరిపూర్ణ జ్ఞానులమని భావించే వీరి అహంకారమునకు అది పెద్ద అఘాతము కలిగిస్తుంది. తమకు అట్టి అధికారము (జ్ఞానులమని భావించు) కలదనే వారు తమ అంతరంగములో భావిస్తారు. మానవుడు ఏమి సాధించవలెనని ప్రకృతి కోరుకుంటూవున్నదో వీరికి అర్థంకాదు. కారణం: దానితో వీరికి సంబంధం లేదు. కనీసం తమని తాము సరిదిద్దుకునే సమయం వచ్చిందని కూడ వీరికి తెలియదు.

## Guru - Qualities గురువు - గుణములు

పూజ్యస్మృతుడగు నా గురుదేవులు ఇందులకొక తార్కాణము. ఆయన తన జీవితమంతయు తన అనుయాయులను సోదరులుగానే చూచుకొనెను. వారు తన శిష్యులనెడి భావ మొక్కసారియైనను ఆయన మనస్సున తలసూపలేదు. వారికి వ్యక్తిగత సేవల నొనర్చుటకునైన ఆయన సర్వదా సంసిద్ధుడుగా నుండెను. అవేవి వారి దృష్టికికూడ రాకుండా

పలుమార్లు ఆయన యట్లొనర్చి యుండెను. గురువు తన ఆధిక్యమును విడనాడి, తానొక సామాన్య మానవ సేవకుడని భావించుట ఆవశ్యకమని నేననుకొందును. అత్యవసర సందర్భములలో తప్ప గురువు శిష్యులనుండి వ్యక్తిగత సేవలను పొందగోరుట సమంజసము కానేరదు. అది కూడ తాను తన శిష్యుల కెంతవరకు సేవచేయ గురువులనబడు వారిలో సిద్ధమై యున్నాడో అంతమేరకే.

సహాయ అవసరంలో ఉన్న ఎవరికైనా సహాయం చేయడానికి నాహృదయం సదా సంసిద్ధంగా ఉంది. ఆకార్యాన్ని గురువుగా కాక కేవలం మానవాళి యొక్క వినమ్ర సేవకునిగ నేను స్వీకరిస్తాను. సమర్థ గురువులుగా పనిచేసేవారు యిప్పుడూ ఉన్నారు. యిదివరలో కూడ వుండివున్నారు. కాని అందుకు బదులు నేను సేవకునిగ ఉండడానికి, సామాన్య ప్రజల ప్రయోజనానికి సేవకునిగ పనిచేయడానికి యిష్టపడుతాను. దయతో నేను చెప్పినట్లు చేయవలెను. నీ దినదినాభివృద్ధి గురించి, మరియు ఏవైన అడ్డంకులు ఉన్న ఎడల వాటిని గురించికూడ నాకు తెలుపవలెను. సతతస్మరణతో పట్టు విడువక ముందుకు సాగుతున్న ఎడల నీవు గమ్యాన్ని సులభంగ సాధింపగలవని నేను నీకు విశ్వసనీయంగ చెప్పగలను

గురువు తప్పక వ్యక్తిగతవాంఛ, స్వార్థచింత వీడినవాడై యుండవలెను. గర్వాధిక్య భావములు బొత్తిగా లేనివాడై ఉండవలెను. మరియు విశాల మానవకోటికి నిజమైన సేవకుడై పేరుగాని, ప్రఖ్యాతి గాని, ధనముగాని, పొందవలెనను స్వార్థపరమగు దుర్బుద్ధి లేక నిర్మల ప్రేమతో ప్రజలకు బోధించువాడై ఉండవలెను. సాధ్యమైనంతటి అత్యున్నత సీమవరకు అనుభవము సాధించినవాడై యుండి, ప్రాణాహుతి చేయగలశక్తి గలవాడై ఉండవలెను. సంపూర్ణ విజయమును కోరితిమేని అట్టివానినే మన మార్గదర్శిగా నిర్ణయించుకొనవలెను. అనర్హుడగు గురువు యొక్క మార్గదర్శకత్వమునకు తలయొగ్గుట కంటె జీవితాంతము గురువు లేకయే యుండుట మేలు.

గురువు తానొక వినమ్రుడనని భావించుకొని ప్రేమ, సేవభావాలతో ప్రవర్తించడం చాలా అవసరం. అతడు వ్యక్తిగతంగాను, సామూహికంగాను తన సహజీవుల సేవకు తాను పూర్తిగా అంకితం కావాలి. ఆ సేవ ఆధ్యాత్మికమైనది, శారీరకమైనది కూడ కావచ్చు. అతడు ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక సేవలోనే నిమగ్నుడై అవసరమైతే శారీరక సేవ చేయడానికి కూడ అతడు సదా సిద్ధపడి ఉండాలి. అతడు అహంకార, ఆధిక్య, గర్వ భావాలు పూర్తిగా లేని వాడై వుండాలి. అతడు కేవలం సిద్ధాంతాలను బోధించేవాడు. కాక, మానవుడు చేరుకోగలిగిన స్థితియొక్క అంతిమ

అవధివరకుగల దూరాన్నంతటిని ప్రయాణించి అనంతత్వంలో సంపూర్ణలయాన్ని పొందిన అనుభవశాలి అయి ఉండాలి. అటువంటి వ్యక్తి మాత్రమే అభ్యాసిని ఆధ్యాత్మికమార్గంలో తీసికొనిపోవు గురువుగా పనిచేయడానికి అత్యంత అర్హతను కలిగి ఉంటాడు. ఆ సందర్భంలో ఆధ్యాత్మిక శక్తి దానంతట అదే నిరంతరం అతడినుండి ప్రసరిస్తూ అతడి చుట్టూ ఉన్న వారిని ప్రభావితం చేస్తుంది. కాని అటువంటి విశిష్ట పురుషులు ప్రపంచానికి ప్రకృతిచే ప్రసాదింపబడుతారు. ప్రకృతి కార్యంకోసం మాధ్యమముగ పనిచేయడానికి ప్రకృతి యిచ్చాను సారంగ వారు ప్రపంచంలో ఆవిర్భవిస్తారు. సాధ్యమైనట్లైన, లభ్యమయినట్లైన అటువంటి ఉన్నతాత్ముడినే అన్వేషించాలి. అది కానట్లయితే, ఆయన తరువాత లభ్యమైనటువంటి, అందుబాటులో ఉన్నటువంటి ఉన్నత పురుషునితో సంబంధాన్ని పెట్టుకోవాలి. ఆయన విస్తరణ (expansion) లో తను లయమయినట్లయితే అభ్యాసి కూడా అటువంటి విస్తరణనే పొందగలడు.

నీకు అత్యంత సన్నిహితంగా ప్రియముగా నున్న నీలక్ష్యమునకు నిన్ను తీసుకుపోగల మార్గదర్శకులు భారతదేశంలో కొందరున్నారు. అయితే, నీకు తగినవారిని ఎన్నుకోవలసింది నీవే. నీ అన్వేషణలో నీకు ఆ పరమాత్మ మార్గదర్శకత్వం వహించడానికి, ఎవరిలో స్వార్థంలేక, సేవాభావము మాత్రమే ఉంటుందో అక్కడే సత్త్వ ముంటుందని నేను చెప్పక తప్పదు. ప్రత్యేకంగా జ్ఞప్తియందుంచు కోవలసిన మరొక ముఖ్య విషయం: తనలోని అంతర్గత దివ్యశక్తులతో నిన్ను ప్రేరేపించి, నీ కర్తవ్యాన్ని సులభతరము చేయగల వ్యక్తియే నీకు ఆధ్యాత్మికతలో మార్గదర్శకత్వము వహింప సమర్థతగల వానిగా తెలుసుకొని నీవు శ్రద్ధతో ఆయనను అనుసరించాలి. అటువంటి వ్యక్తి లభించినాడంటే నీ జీవిత సమస్య విజయవంతంగా పరిష్కారమైనదనడానికి నిశ్చయమైన గుర్తు. అన్వేషకులైన మీకందరికి అట్టి మార్గదర్శి లభించాలని నా ప్రార్థన. తథాస్తు! మీకు అట్టి మార్గదర్శకుడు లభిస్తే, మీ ఆధ్యాత్మిక ఔన్నత్యానికై ప్రార్థించడం తప్ప నేను చేయవలసినదేమియూ లేదని అనుకుంటాను.

## <u>Real Guru నిజమగు గురువు</u>

భగవంతుడే నిజమగు గురువు లేక ప్రభువు. అతని నుండియే మనము ప్రకాశమును పొందెదము. కాని, ఇప్పుడున్న పరిస్థితులలో సామాన్యమగు తెలివితేటలుగల మనుష్యునకు దైవప్రేరణ స్వయముగా పొందుట బహు కష్టము. కనుక ఆ సర్వశక్తివంతునితో అనుసంధాన మేర్పరచుకొనియున్న మన సహజీవనుడగువ్యక్తి సహాయము అర్థింతుము. ఈ విధముగా తాను గురువునని, ప్రభువునని బయలుదేరినవాడు నిజముగా

భగవంతునికి చెందవలసిన స్థానమును అక్రమముగా ఆక్రమించుకొన్న వాడగుననుట సుస్పష్టము. అందువలననది కేవలము దైవదూషణేగాని వేరుగాదు. కావున అతడు ఆ మహాప్రభుని నామమున మానవ సేవ చేయుచు, తానొక వినయ విధేయతలుగల చిన్న భగవత్సేవకుడే యని తల పోయవలెను. అప్పుడు అహంకారమునకు తావుండదు. ఈ కాలమందు దురదృష్టవశమున విరివిగానున్న అహంకార జనితమగు దుర్గుణములకును తావుండదు. ఈ దుర్గుణములు పొడచూపినచోట సత్త్వము బొత్తిగా నుండదు. కాన, గురువుగాని, బోధకుడు గాని తన హృదయమునుండి స్వాధిక్య, స్వాతిశయ భావములను లేశమైనను లేకుండ పారద్రోలి, తాను వినయ విధేయతలు గల మానవసేవకుడని లేక సహవాసియని భావించవలెను.

## <u>Guru - Role</u> <u>గురు - పాత్ర</u>

మహాసముద్రంలో ఈదడానికి ఈతగాళ్ళు, ఈత రెండూ అవసరము. ఈత నేర్వడం ఈతగాని వంతుకాగా, ఈత నేర్పడం గురువర్యుల వంతు. మనము ఆయన చెప్పినవి త్రికరణశుద్ధిగా అనుసరించే పక్షంలో ఆయన పొందిన ఔన్నత్యపు స్థితులవరకు మనలను తీసుకుపోగల గురువర్యులు లభిస్తారు. అయితే, నిజం చెప్పాలంటే తన దివ్యశక్తులతో మనలను ప్రోత్సహించునట్టి గురువర్యులే ఇప్పుడు కావలసినది. ఉన్నతస్థాయిలలో కొన్ని స్థితులున్నవి. వాటిని మనం అధిగమించవలసి ఉన్నది. నిజానికి మనము కొంతదూరం పోగలము. ఆ తర్వాత అభ్యాసిశక్తి సూక్ష్మ శక్తిని అందుకోలేదు. అతనిని ఎవరైనా ఒక త్రోపు తోస్తే తప్ప ఆ స్థాయిని దాటిపోవడం చాల కష్టం. గురువర్యులు చేసేపని అదే.

మానవ ప్రగతిని నిర్ణయించడంలో గురువు పాత్ర అతి ప్రధానమైనది. అభ్యాసి తన స్వయంకృషితో, ఒక స్థాయి తర్వాత ఉన్నత స్థితులలోనికి ప్రగతి సాధించలేడనే విషయంలో అనుమానం లేదు. ఎందుకంటే, ఆ యాత్రలో అతనికెదురయ్యే సూక్ష్మశక్తిని అతడు అధిగమించలేడు. అధోస్థితులలో కూడా వ్యక్తి తన స్వయంకృషితోనే ప్రగతికై ప్రయత్నిస్తే అది కష్ట సాధ్యమవుతుంది. తనకు మాత్రమే తెలిసిన మానవ చైతన్యము అక్కడ ఉంటుంది. ఒకటి తర్వాతఒకటిగా స్థితులను అధిగమిస్తూ అతడు దివ్య చైతన్యములోనికి పోవలసి వుంది. చివరికది అతనిని ధ్యేయం చేరుస్తుంది.

అదృష్టవశమున మనము సంపూర్ణ ఆధ్యాత్మికతగల గురువును పొందినాము. ఇప్పుడు మన అసమత్య ఆలోచనల ప్రభావమువలన యేర్పడిన భ్రువములను ఛేదించు బాధ్యత ఆయన వహించెదరు. వాటిని

నాశనము చేయుటవలన, మనము సరియైన వాటి తప్పుడు ప్రభావము తొలగింపబడి ఆధ్యాత్మిక స్థితికి సాగిపోయెదము. అన్నిటిని క్రమపరచి మనలను నిజస్థితికి తీసుకొని వచ్చుట గురువు గారి కర్తవ్యము. అందువలన మనకు ప్రారంభములో సంక్రమించిన దివ్యత్వము మనలో చైతన్యమునొందుట మనము గ్రహించనారంభించెదము. గురువు యెరీతిలో ఆరంభించెదరు? ఆయనలోగల పరిశుద్ధమైన దైవత్వమును అభ్యాసీలోనికి ప్రవేశ పెడుదురు. ఎందువలననగా యిది ఆయన పని. సహాయ సహకారముల కొరకు వారు కొన్ని పద్ధతులను సూచించెదరు.

దీనిలో ధ్యానము ముఖ్యమైనది. దీనిలో కూడా వారు అభ్యాసీకి తోడ్పడెదరు. పరిపరి విధములుగా పోవు మనస్సును కేంద్రము వైపు మరల్చుటయే ధ్యానమునకు సరియగు అర్థము. దీనికి హృదయముపై ధ్యానము చేయవలెను. హృదయముపై ధ్యానము యెందులకు చేయవలనను దానికి పుస్తకములలో యిప్పటికే వ్రాసియున్నాను కావున మరల దాని గురించి యిక్కడ చెప్పవలసిన అవసరము లేదు.

వాస్తవముగా చెప్పవలెనన్న, మన సాధనా విధానములో నిద్రాణస్థితిలో నున్న అభ్యాసీలోనికి దైవత్వము ప్రశిక్షకులకు యిచ్చిన పద్ధతుల ద్వారాప్రవేశ పెట్టబడును. సతతస్మరణ అభ్యాసీకి చాలా కాగలదు. గురువు అభ్యాసీలోని దట్టమైన పొరలను తొలగించుట వలన దైవత్వము వికసించుట మొదలిడును. ఈ ఆధ్యాత్మిక స్థితిలో అభ్యాసి వికసించుట మొదలిడును. ప్రశిక్షకుడు తనయందు తనకు నమ్మకము లేకుండా ప్రాణాహుతి యిచ్చిననూ లేదా అభ్యాసీ సున్నితత్వ లోపమువలన అనుభూతి చెందకపోయినను అది అతనికి వెలుగునిచ్చును. మనందరిలోను ఒకే దివ్యశక్తి పనిచేయుటయే దీనికికారణము. అభ్యాసి స్వభావమును మార్చుట ప్రశిక్షకుని ధర్మము. సంస్థలోని ప్రశిక్షకులందరు, గురువులుగా కాకుండా, ఒక తోటి మానవునిగా, అభ్యాసీలకు మంచి సహాయము చేయుచున్నారు. ఇది యింకను అభివృద్ధి చెందుగాక.

**సహజమార్గము మనలోని కేంద్రాల క్షాళనా విధానాన్ని ఉపదేశిస్తుంది. గురుదేవులు కూడ ప్రాణాహుతి ద్వారా ఈ కార్యాన్నే నెరవేరుస్తారు.**

ఇక్కడ గురువర్యుల సహాయం ఇంకా అవసరమే. ఎందుకంటే, బాగా ఈతకొట్టడం అనే ఈ కార్యంలో ఈతగాడి సూక్ష్మాతి సూక్ష్మమైన బలం సహితం శక్తి తరంగాలను సృష్టిస్తుంది. అవి అతడి పురోగతికి అడ్డుగోడను నిలబెడతాయి. కేవలం అనుభవజ్ఞులైన, సమర్థులైన, అనుక్షణం

కనిపెట్టుకొని ఉండే గురువు మాత్రమే ఆ తరంగాలను శాంతపరచడంలోనూ, మెల్లగా ఊతకొట్టే కళను నేర్పడంలోనూ అతడికి సహాయపడతాడు. మెల్లగా ఊతకొట్టడమంటే ఇంచుమించు తేలియాడడమే, కాని అది ఇంకా తేలియాడడం మాత్రం కాదు. ఈ రకమైన ఊత ప్రగతిని అడ్డుకునే కెరటాలను కలుగజేయదు. మెల్లగా ఊతకొట్టే స్థితి కలుగజేసే ఆనందానుభవం ఆపై ప్రగతిని అడ్డుకుంటుంది. గురువు అతడిని అందులోకి జారిపోకుండా ఉంచేందుకు కూడా సహాయపడి, ఇంకా ముందుకు తీసుకువెళతాడు.

## <u>Sadguru</u> <u>దివ్యజ్ఞాని</u>

అనంతంవైపు పుస్తకములో చెప్పబడిన వివిధ జ్ఞానస్థితులపై ఆధిపత్యమును పొందిన వ్యక్తే నిజమైన దివ్యజ్ఞాని. ఈ స్థితులను అధిగమించిన వాడే గురువు కాగల యోగ్యత పొందినవాడు. ఇదికూడా దాటి, ఎవరూ, అరుదుగా కూడా చేరలేని అత్యున్నత స్థితిని చేరినవాడు సద్గురువు అని పిలువబడడానికి అర్హుడు. దాని తరువాత అతని అవగాహనకు అందనిది ఏదీ వుండదు.

## <u>Guru - Search</u> <u>గురు - శోధన</u>

ఆ చిట్టచివరి స్థితివరకు చేరినట్టి శక్తివంతుడైన గురుదేవులకై మనము అన్వేషించాలి. అట్టి గురువులు లభించుట కష్టమైనపనే, కాని, ఉపనిషత్తుల్లో చెప్పినట్లు, అట్టి శక్తివంతుడైన శిష్యుడు లభించుట కూడ అంతకష్టమైనపనే. పరతత్వ సాధనపట్ల తీవ్ర ఆకాంక్ష ఉండే అన్వేషకుని యింటి గడపవద్దకే గురుదేవులు వస్తారు.

ఇప్పుడు, ఉదయించే ధర్మసందేహమల్లా, అలాంటి వ్యక్తిని ఎలా కనుకొనడం? నా అభిప్రాయం ప్రకారం, అటువంటి గురువును పొందే అర్హత ఉన్నదీ, లేనిది వారు నిర్ణయించుకోవాలి. అది కొరవడినప్పుడు దానికి అర్హులుగా సంసిద్ధం చేసుకోవాలి. కొన్ని సమయాల్లో అదృష్టం కలసివచ్చి, కొందరికి అర్హత లేకపోయినప్పటికీ, ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చే గురువు లభించటం తటస్తిస్తుంది. అట్టి సందర్భాలలో అది కేవలం దైవకృప మాత్రమే. నా ఇష్ట వాక్కులను తిరిగి చెబుతున్నాను. " అర్హులైన వారి వేదనతో కూడిన హృదయపూర్వక ఆర్తనలే, గురువును అతని ద్వారం వద్దకు రప్పిస్తాయి." వ్యక్తి తనను తాను అర్హునిగావించుకొనుటకు, తన లక్ష్యమును, తన ప్రస్తుత స్థితిని పూర్తిగా దృష్టిలో ఉంచుకోవాలి. తర్వాత ఆధ్యాత్మిక వికాసమును కలుగచేసే పద్ధతులనూ, మీ లక్ష్యసాధనను,

నిరోధించే వాటిని ఛేదించగలిగే పద్ధతులను అవలంబించుకొనవలెను. ఇవి సత్యాన్వేషణను ఏర్పరుచు మూలవాక్యములుగా గుర్తుంచుకోవాలి. మనలో దేవుని తెలుసుకొనటమే చాలనుకొనేవారే ఎక్కువ మంది కలరు. ఈ అభిప్రాయం సరియైనది కాదు. "దేవుని పొందటం" అనేదే ఆధ్యాత్మికత లోని నిజమైన భావము. ఒక క్రమమైన పద్ధతిలో మనం సాగినట్లయితే అనుభవాలు కలుగుతాయి, పరిణామపు వేళ్ళు మొదటి రోజే నాటుకుంటాయి. అనుభవాలు కూడా మొదట్లోనే ఉంటాయి కాని అవి ఊహాజనితమైన ఆలోచనలతో కూడి ఉంటాయి. అలా అదే క్రమంలో సాగుతూండగా ఆఖరున పొందే అనుభవం వేరే ఏ అనుభవాల అవసరం లేనటువంటిది .

ఖచ్చితమైన విజయానికి అవసరమైన ఏకైక విషయం లక్ష్య సాధన కోసం తీవ్రమైన అశాంతి, ఇది నిజమైన గురువును మీ తలుపు వద్దకు తీసుకువస్తుంది.

ఇప్పుడు మన అసలు స్థితిని పునరుద్ధరించుటకు తగిన వ్యక్తి కొరకు అన్వేషించెదము. పద్ధతులను వెది కెదము. చిట్టచివరకు అన్ని కేంద్రములలోనుగల మూల కేంద్రమును ఆలోచన గాఢముగా తాకినపుడు, ఇంకొకవిధముగా చెప్పవలెననిన, యేదో విధముగా అన్ని కేంద్రములలోను మూల సారమైన ఆధ్యాత్మికతను తాకినపుడు, ప్రతీ చర్యకు ఫలితము వుండును కావున, అది ఒక విధమైన ప్రకంపనలను సృష్టించును. అనగా నిజమైన ఆధ్యాత్మిక తత్వముగల వ్యక్తి వద్దకు అది మనలను తీసుకొని పోవును. దీనికి మనము తక్కువలో వున్నచో, ఆధ్యాత్మిక ముసుగులోనున్న స్థూలమైన వ్యక్తి వైపునకు సాగిపోయెదము. మన తీవ్ర తపన సతత్వప్రాప్తి కొరకే అయినచో మనము ఎల్లప్పుడు సరియగు వ్యక్తిని తప్పక పొందెదము.
అన్ని వస్తువులలోను దాగియున్న సత్ తత్వమును మనము చూడజాలకుండుట మన దురదృష్టము. కావున మనము చైతన్యస్వరూపమును, మన బాహ్యదృష్టితోనే గ్రహింపజూతుము. అయితే నేను సమర్థులైన నా సద్గురువర్యులు యాజ్ఞానుసారము ఆ సత్ తత్వ రహస్యమును వెల్లడిగావించి, ప్రజలందరికీ సమర్పింప గోరుచున్నాను.లోకము మనయందున్నది. మనము లోకమందున్నాము. దీనిలో సందేహము లేదు. అయితే ఈలోకమునకాధారభూతమై దానిలో దాగియున్న సత్ తత్వమునే మనము వెదకవలయును. ధ్యానము మున్నగు నితరసాధనములన్నియు ఈ ప్రయోజనమును సాధించుట కొరకే. భగవంతుడు మనకు గోచరింపకుండ, తన్నుతాను మరుగు పరచుకొనియున్నాడని భావింతుము. అట్లనుకొనుట మనము అప్పుడప్పుడు నక్షత్రములను జూతుము. ఇంకను ప్రయత్నించిన

సూర్యుని తేజస్సును జూడగలము. సూర్యునే దర్శింపగల సమయమును వచ్చును. అయితే మనము సూర్యతేజస్సు మీదనే దృష్టి యుంచినంతకాలము - అనగా దానినే భావించుచుండునంత కాలము యధార్థమైన సూర్యుడు మనకు కనబడకయే యుండును. సకల సృష్టికిని మూలమైన సత్ తత్వమునే మీరందరును చేరవలయునని నేను సత్యముగా హృదయపూర్వకముగ ప్రార్థించుచున్నాను.

## Guru - Selection గురు - ఎంపిక

ఎటువంటి వ్యక్తిని గురువుగా లేక మార్గదర్శిగా ఎంచుకొనవలెనను సమస్యకు పరిష్కారమన్వేషించుట కష్టముకాదు. అంతిమ లక్ష్యముపై మనము చూపు నిలిపినపుడు దాని సాధనకు శక్తిచాలనివానితో మనమెప్పుడును తృప్తిచెందజాలము. ఒక్కొక్క మహాత్ముడును, యోగియును, ఆత్మోన్నతి సిద్ధుల విషయమున ఒక్కొక్క దశను గడించియుండును. భక్తి విశ్వాసములు కలిగి వారిలో ఒకరితో సాంగత్యమేర్పరచుకొని, అతని అత్యున్నతస్థితితో సమైక్యమును సాధించితిమేని మనము కూడ తదనుగుణమగు ఆత్మోన్నతిని పొందుదుము. కనుక మహోన్నత స్థితిని పొందిన వానినే మన గురువుగా ఎంచుకొనుట అత్యంతావశ్యకము.

అందుచేతనే మనము ఎన్నుకొను మార్గదర్శకుడు అత్యంత ఉన్నత శక్తిసంపన్నుడును, తన అసాధారణ బలసహాయము చేత చూపు మాత్రమున చిక్కులను విడదీయగల సమర్థతకలవాడై ఉండవలెను. అట్టివాడు కేవలము పరిపూర్ణత్వమును పొందినవాడు లేక అహంభావము పూర్తిగా తొలగ ద్రోలినవాడు అయివుండవలెను. అందుచే మనము ప్రేమాకర్షణ భావములు కలిగి, అట్టి మహాశక్తి సంపన్నునితో సంబంధమేర్పరచుకొనవలెను. మనమదిలో అతనిగూర్చి ఏ తీరున భావించెదము అన్నది అంత ప్రధానము గాదు. అతనిని మిత్రుడని, గురువని, సేవకుడని, మనకిచ్చవచ్చినట్లు పిలువవచ్చును. కాని అతడు మాత్రము సామాన్యముగా పిలుచునట్లు మన మార్గదర్శకుడుగా, గురువుగానే ఉండును

సమర్థుడైన గురువునెన్నుకొనడం నిస్సందేహంగ మిక్కిలి కష్టమైన పని. నాస్వానుభవం ఆధారంగా యోగ్యతను నిర్ణయించే ఒక సులభ పద్ధతిని నేను మీకు తెలుపుతాను. నీకు ఒక వ్యక్తిని కలయుట తటస్థించినప్పుడు అతడి సాహచర్యం వలన శాంతి, నిశ్చలతా భావం పెంపొందుతున్నదో లేదోనని మరియు మనస్సుపై ఎటువంటి భార ప్రభావాన్ని

కలుగజేయకుండా, మనస్సు యొక్క చంచల ప్రవృత్తులు తాత్కాలికంగానైనా శాంతించినవో లేదోనని అర్థం చేసికోవడానికి ప్రయత్నించాలి. అది ఆ విధంగా జరిగినప్పుడు అతడు నిన్ను మార్గమున ముందుకు తీసుకొని పోవుటకు తగిన వ్యక్తియని నిర్ధారించుకోవాలి. ఇంకొక సమస్య కూడ ఉంది. అది ఏమన అటువంటి గురువు లభించి, అందుబాటులో ఉన్నప్పటికి కూడ, అతడు ఏదో ఒక అద్భుత మహిమను ప్రదర్శిస్తేనే కాని అతనిని

ఆధ్యాత్మికంగా మన సహాయానికి, రక్షణకు అద్భుత మహత్యాల్ని ప్రదర్శించే వాడు, ఆసన ప్రాణాయామాల అసాధారణ గారడీ కృత్యాలు చేసేవాడు, మాయ, జీవము, బ్రహ్మముల తత్వంపై పండితోపన్యాసాల్నిచ్చేవాడు కాక, తన అంతఃశక్తిచే సాధన సమస్యలను పరిష్కరించి, మార్గంలోని అవరోధాల్ని తొలగించి మనకు సహాయపడేవాడు మనకు గురువుగా వుండటం అవసరం. మీలో శాంతి నిశ్చలతాభావాల్ని వృద్ధిచేసి, తన ప్రభావంచే మనస్సులోని నిర్విరామతను సద్దుమణచగలవాని సాంగత్యం అదృష్టవశాన్న లభ్యమైతే అతడు ఇంద్రియాల పరిధికతీతుడని, తన అంతఃశక్తులను ప్రయోగించి మీ జీవిత సమస్యను పరిష్కరించడంలో సహాయం చేయుటకు అర్హుడని తెలుసుకోవాలి. భక్తి ప్రేమలతో అతనితో సంబంధమేర్పరుచుకుంటే మీ స్వభావం కూడ ఆ విధంగానే రూపొందుతుంది.

ప్రతి ఒక్కరు రెండు మూడు సార్లు ఆలోచించడం అవసరం. అభిప్రాయంలో మార్గాన్న మనలను నడిపించే సామర్థ్యం కల వ్యక్తి మనకు తారసిల్లినప్పుడు మొదట అతనితో తగినంత సాంగత్యంఏర్పరచుకుని దానివలన మన మానసిక పోకడలలో ఎంతవరకు మార్పు వచ్చిందో అంటే అవి క్రమంగా సద్దుమణుగుతున్నాయా మామూలు కొనసాగుతున్నాయా పద్ధతిలోనే నిర్ణయించుకోవాలి. మన హృదయంపై అతడి సాంగత్య ప్రభావం చివరకు ఏవిధంగా వుండాలో అదేవిధంగా వుందా లేదా అనే విషయాన్ని అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి. ప్రస్తుత పతనకాలంలో అటువంటి మార్గదర్శకులు, గురువులు లభించడం నిస్సంశయంగా అరుదు. అందులో దానిపై ఆధిపత్యాన్ని కలిగిన వారు మరింత అరుదు.

**Guru - Sermons గురు ఉపన్యాసాలు**

మనము ప్రసంగముల కేగుదుము; గీతోపన్యాసముల విందుము. ప్రతిదినము నియమము తప్పక భగవద్గీతా భాగముల వల్లింతుము. దానిపై గొప్ప పండితులు రచించిన వ్యాఖ్యానములు పఠింతుము. కాని వీటివలన

మనయందెట్టి ప్రత్యక్ష ఫలితము కలుగుచున్నది? మనలో ఏ యొక్క రైనను ఎన్నడైనా అందు పేర్కొనిన స్థితులలో నొక్క టైన అనుభవపూర్వకముగా గడించగల్గిరా? “జగం మిథ్య," "అహం బ్రహ్మాస్మి" యిత్యాదిపదములు వల్లించవచ్చును. కాని పదరూపమున ఉచ్చరించు దాని భావము అంతరంగికముగా అనుభవమున పొందలేదు. గీతలో శ్రీ కృష్ణభగవానుని ముఖాంతరమున విన్నప్పుడు అర్జునుడు అనుభవమున సాధించిన స్థితులు అందులో ప్రసంగించినట్లేవరును సాధించలేదు. మహాభారత యుద్ధప్రారంభ సమయమున కృష్ణపరమాత్ముడు అర్జునునికి బోధించిన దాని వ్యాఖ్యయే యిప్పటి భగవద్గీత. వాగ్రూపమున వివరించిన స్థితులే శ్రీ కృష్ణపరమాత్మ అర్జునుని హృదయమునందు ప్రసరింపజేసెను. తత్ఫలితముగా అర్జునుడు లోపలను, వెలుపలను అంతటను కూడా ఒకేస్థితి విస్తరిల్లి యుండుట ప్రత్యక్షముగా అనుభూతి చెందెను. అట్లు అతడు విన్న ప్రతి శబ్దము నేరుగా అతని హృదయమునకు చేరి శాశ్వత ఫలితము చేకూర్చెను. ఆధునిక గీతాప్రబోధకులు శ్రోతల మనస్సులందు వాంఛిత ఫలితము కల్గించలేకపోవుటకు కారణము గీతయందు వివరించియున్న స్థితులను ప్రసరింపజేయు శక్తి వీరియందు లోపించుటే. గీతలో చర్చించిన వివిధ మానసిక స్థితులు నిజానికి మానవుడు తాను ఆధ్యాత్మిక మార్గమందు పయనించునపుడు లభించు వివిధ దశలే. అవి లోననుండి తమంత తాముగా వికసించును. కాని అపక్వ దశ యందుండువారు అట్టి మానసిక స్థితిని సాధించుటకు సంప్రదాయ పద్ధతులను అనుసరించినచో అంతరంగిక స్థూలత్వము పెరిగి మన పురోగతిని నిరోధించును.

## <u>Guru - Teacher</u> <u>గురువు - ఉపాధ్యాయుడు</u>

మత సిద్ధాంతములలోని నిర్దుష్టతను వివరించగలవాడు గాని, చేయదగినవి, చేయతగనివి నిర్ణయించగలవాడు గాని నిజమైన బోధకుడు కాడు. మనలో రమారమి ప్రతి యొక్కరికిని ఇది చాలినంత తెలియును. గురువునుండి మనకు కావలసినదిం కేమనగా ఆత్మవికాసము కలుగజేయు ప్రేరణయును, యోగమార్గమున పురోగమించు సమయమున అతని ప్రత్యక్షాధారమును, విజయము కోరినచో అట్టి గురువునే వెదకికొనవలెను. కావున మనము ఆధ్యాత్మిక మార్గదర్శకుని నిర్ణయించుకొనునపుడు పరిగణింపవలసినది ప్రాప్తి క్షేత్రమున అతడు సాధించిన విజయములు తప్ప ఆతని పాండిత్యమో, అద్భుత శక్తియో కాదనుట తేటతెల్లము. తాను స్వతంత్రుడైననే నిన్ను శాశ్వత బంధవిముక్తుని జేయగలడు.

**<u>Guru - Types గురువు- వివిధ రకాల</u>**

యిప్పుడు సాధారణంగా మన మధ్యలో జరుగుతున్న ప్రతి విషయానికి బాధ్యులైన పెద్దమనుష్యులలో వివిధ రకాల వారిని గురించి ఆలోచించు. వారిలో కొందరిని గురువులుగా భావిస్తున్నాం.

వారీ క్రింది విధంగా ఉన్నారు.

1. గురు సిప్లి నిమ్న తరగతికి చెందిన గురువు
2. గురు కితాబి గ్రంథపఠన జ్ఞానానికి సంబంధించిన గురువు
3. గురు అజ్లి జన్మతః గురువు
4. గురు ఫజ్లి ఉన్నత శ్రేణి గురువు
5. గురు "అజ్లి-ఫజ్లి" జన్మతః అత్యున్నత శ్రేణికి చెందిన గురువు

నిమ్న తరగతికి చెందిన గురువు భూత ప్రేతాలను ఆరాధించమని చెబుతారు. వారికి కొన్ని మంత్ర శక్తులు తెలుసు.

గ్రంథ పఠన జ్ఞానం కల గురువులు కేవలం గ్రంథాల ప్రమాణం ఆధారంగా యితరులను సాధన చేయమని చెబుతారు. ఆ సాధనల ఉద్దేశంతో వారికి నిమిత్తం లేదు. అవి ఎటువంటి పరిస్థితులలో ప్రయోజనకరాలవుతాయో వారికి సంబంధం లేదు.

జన్మతః గురువులు ఏదో సాధనాపద్ధతులను చేయవలసిందని చెబుతుంటారు. మనుష్యులు సుడిగుండంలో చిక్కుకుపోకుండా ఉన్నట్లయితే వారు ఏదో ఒకానొక రంగంలో పరిపూర్ణత్వాన్ని పొందవచ్చు. కాని ఒకవేళ వారు, సుడిగుండంలో చిక్కుకుంటే,వారిని బయటకు లాగుట అట్టి గురువులు శక్తికి మించిన పని.

ఉన్నతశ్రేణికి చెందిన గురువులకు "ఫజ్లి" అనే పదాన్ని ప్రయోగించాను.వారు ఎల్లప్పుడు దైవకృపానుగ్రహాలను ఆస్వాదిస్తూ వాటిని యితరులను చక్కదిద్దుటకు ఉపయోగింపగల సమర్థులు. ఇంకనూ మరొక తరగతికి చెందిన గురువులు ఉన్నారు.

వారిని "అజ్లి-ఫజ్లి" అని అంటారు. వారిని కనుక్కోవడం మహా కష్టం. అత్యున్నత శ్రేణికి చెందిన యీ గురువు మహెూత్కృష్టమైన ఆ మూలస్థితిని చేరి, నిరంతరం మూలంతో సంబంధాన్ని కలిగి ఉంటాడు. అందువలనే సోదరా, అటువంటి గురువునే మనం అన్వేషించాలి. అటువంటి గురువు

లభ్యం కానట్లయితే మనం “ఫజ్లి" గురువుతోనే నెట్టుకురావాలి. గ్రంథవిజ్ఞానం పై ఆధారపడిన గురువు విషయంలో అన్ని రకాలైన శంకలకు అవకాశం ఉంది. అతడి ప్రవర్తన మంచిది కాక పోవచ్చు కాని ఫజ్లి, అజ్లి-ఫజ్లి, గురువులలో ఇది అసంభవం. దీన్ని ఎన్నిమార్లు చెప్పినప్పటికి నమ్మే మనస్సులేని వారు దీనిని ఎన్నటికి నమ్మరు. కబీరు మాటల్లో చెప్పాలంటే "మొత్తం కుటుంబమే అంధులైనప్పుడు ఎవరిని నేను నమ్మించగలను?”

అజ్లి గురువు (జన్మతః గురువు) విషయానికి వస్తే, అటువంటి గురువు ఆటుపోటులు లేని ఆ మూల స్థితిని కలిగి ఉన్నప్పటికీ, తన అంతరస్థితి నుండి యితరులను ఉద్దీపింపగల సామర్థ్యం అతనికి ఉండదు. కాని ఫజ్లి గురువు దీనిని చేయగలడు. దివ్యానుగ్రహాన్ని అభ్యాసిలోకి పంపగలడు. దీనిలో రెండు రకాలున్నాయి. దివ్యకృప అప్రయత్నంగా అతనిలోకి ప్రవహించినప్పుడు, తన వంతు భాగాన్ని యితరులలోకి పంపుతాడు. ఆ దివ్యకృప ప్రవహించక మునుపు అతడా విధంగా చేయలేడు. ఆ దివ్యకృపను తను లోబరుచుకొని దాన్ని తన యిష్టం వచ్చినప్పుడు యితరుల్లోకి పంపగల సమర్థుడే ఆ కృపను పూర్తి ఎరుకతో యితరుల్లోకి పంపగలడు. మన సహజ మార్గంలో ప్రతి ప్రశిక్షకుడు పూర్తి ఎరుకతో ఆ దివ్యకృపను ప్రసారం చేయగలడు.ఈ శిక్షణా విధానం అటువంటిది.
ఇక అజ్లి-ఫజ్లిని గురించి చెప్పేదేముంది? కనురెప్పపాటులో తాను కోరిన దానిని చేయగల సమర్థుడతడు. అట్టి మహాత్ములు అరుదుగా కనబడతారు.

ఇప్పుడు నా శిక్షణలో ఉన్న సహచరుల విషయంలో, నేను వారిని నా శిష్యులని భావిస్తే నన్ను నేనే అవమానం చేసికొన్నట్లు కాదా ! గురువర్యుల అద్భుత కృపా ఫలితంగా ఎంతో దయతో త్రెంపివేయబడిన ఆ బంధాల ముడిని తిరిగి విధించుకోవడమే అవుతుంది. వారు నా శిష్యులనే భావం నేను గురువుననే భావాన్ని నాలో కలిగిస్తుంది. ఆసందర్భంలో నేనిచ్చే శిక్షణ ఎన్నటికి నిష్కళంకం కాదు, అహంకార భావం నుండి నివృత్తి కాజాలదు.స్థాయికి అప్రతిష్ఠ, అవమానాన్ని తెచ్చేది ఏదైనా నాకు ఆగ్రహాన్నికలిగిస్తుంది. ఆ పరమ ప్రభువు అతి నీచమైన యీ కళంకాన్నిశాశ్వతంగా మన సంస్థనుండి దూరంగా ఉంచుగాక! ఇప్పుడు ఎవరినీ నా శిష్యునిగా భావించకుండా ఉండుట వలన, అతడు అనుచితంగా ప్రవర్తించినప్పటికి నేను లక్ష్యపెట్టనవసరంలేదు. మీరు దీనిని మీహృదయ చక్షువుతో పరిశీలిస్తే, అది అస్తిత్వరహిత భావాన్ని(non-beingness) పెంపొందిస్తుందనే విషయాన్ని గమనిస్తారు. ఆ విధంగా ప్రారంభంనుండే మనం చివరకు చేరవలసిన ఆ భావాన్నిచేపడుతున్నాం.

**Unworthy Guru యోగ్యత లేని గురువు**

మన సంస్థయందు ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చుటకు సాధారణముగా ఈ స్థితియందు గూడ అనుమతి నొసగుటలేదు. తాను గురువునను భావమును లేశమైనను హృదయమునందు చొరనీయకయున్నప్పుడే ఎవడైనను శిక్షణ నొసంగు కార్యమునకు తగును. తన జీవితమున నొకమారైనను తాను గురువునన్న భావము మనస్సునందు పొడసూపినవాడు జీవితపర్యంతము గురువు అగుటకు అనర్హుడగునని నా విశ్వాసము. ఈ భావము కలదనుటే అతడు తన హృదయమున స్వాభిమాన, స్వాతిశయములు కలిగియుండుటను సూచించును. గురువుననెడి భావము పాదుకొల్పుకొన్నచో అది త్వరలోనే దట్టమగు అహంకార రూపమైన గర్వముగాను, అటుపై గురువులో ఉండరాని అతిహీనమగు లోపముగాను పరిణతి చెందును. అందుచేత తాను గురువుగా రంగమున ప్రవేశించక మునుపే ఈ దుర్గుణములను పోగొట్టుకొనుట అవసరము.

నీ గురువు సంస్కార, మాయాహంకార బంధములనుండి విడివడనివాడై యున్నచో నిన్నా బంధములనుండి విడిపించుట అతనికి అసాధ్యము. నీవొక స్థంభమునకును, నీ గురువు మరియొక స్థంభమునకును బంధితులై యున్నచో నీ గురువు నిన్నుబంధవిముక్తిని చేయుటెట్లు సాధ్యము? తాను స్వతంత్రుడుగానున్నవ్యక్తియే నిన్ను బంధముల నుండి విడిపించగలడు. స్వాధిక్యమును పెంపొందించుకొనుటయో, స్వలాభాపేక్షయో ప్రధానోద్దేశ్యముగాగల అనర్హులగు గురువుల మార్గదర్శకత్వమునకు లొంగినవారు అనేక సందర్భములందు ఈ కారణము చేతనే తప్పు దారినిబడిరి. ఇది దృష్టిలో నుంచుకొనియే గురువులు సాధారణముగా తప్పుడు నటనలవలన తమ పదవీ గౌరవములను కాపాడుకొనుటకు తాపత్రయపడుచుందురు. తమకంటె ఎక్కువ పురోగమించినట్టి వారి, ఎక్కువ సాధించినట్టి వారి శ్రేష్టత్వమును అంగీకరించుట వారి అధికార పదవీగర్వములకు అమోఘమగు దెబ్బ. ఇది అనాగరిక అహంకారమే కాని వేరు కాదు. అట్టి గురువును ఆశ్రయించినచో అటువంటి గర్వభావము సంక్రమించును. అది అతినీచమగు స్థూలత్వరూపము. అది ఆధ్యాత్మిక పురోగతికి తప్పక ప్రతిబంధకమగును. ఈ చెడు ఉన్నంతవరకు మోక్షమెన్నడును సాధ్యము కాదు

**Guru - Usurp గురుడు - ఉపొ్పంగించు**

తాను గురువునని, ప్రభువునని బయలుదేరినవాడు నిజముగా భగవంతునికి చెందవలసిన స్థానమును అక్రమముగా

ఆక్రమించుకొన్నవాడగుననుట సుస్పష్టము. అందువలననది కేవలము దైవదూషణేకాని వేరుకాదు

గురువు తాను అధికుడనని, అందరికన్న గొప్పవాడిననే భావాలతో నిండినవాడై ప్రవీణుడైన మార్గదర్శిగా యీ రంగంలో ప్రవేశించినట్లైన, అతడు స్పష్టంగా అసలు గురువైన ఆ దైవంయొక్క స్థానాన్ని ఆక్రమించినట్లవుతుంది. అందువలన, అతడు యితరులకు కావలసినంత మేరకు ప్రయోజనాన్ని చేకూర్చలేడనేది నిశ్చయం.

## <u>Worthy Guru</u> <u>యోగ్యమైన గురువు</u>

సాధారణముగా ఆధ్యాత్మిక బోధకుడు కనీసము బ్రహ్మాండమండలమనెడి (విరాట దేశమనియు పిలువబడు) స్థితివరకైనను పురోగతి సాధించినగాని యితరులకు శిక్షణ ఇచ్చుటకు అర్హుడని తలవరాదు. ఈ స్థూలప్రపంచములోనికి వచ్చుటకు పూర్వము ప్రతివస్తువు ఏ సూక్ష్మరూపము దాల్చియుండెనో ఆ రూపమును పొందినపుడు కలుగు దశయే బ్రహ్మాండమండల దశ. అట్టి స్థితితో అనుసంధానమేర్పరచుకొన్న గురువు నిరంతరము అక్షయశక్తి భాండాగారముతో సంబంధము కలిగియుండును. అట్లుగాక స్థితిని పొందక పూర్వమే ఎవరైనను ఇతరులకు ఆధ్యాత్మిక శిక్షణనిచ్చు పనికి పూనుకొన్నచో అతడు తనయందున్న శక్తిని కోలుపోనారంభించుటే గాక తన శిక్షణలో ఉన్నవారి సంస్కారముల చేతను, స్థౌల్యము చేతను కాలుష్యమొంది తత్ఫలితముగా త్వరలో తానే నాశనము చెందును. మన సంస్థయందు ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చుటకు సాధారణముగా ఈ స్థితియందు గూడ అనుమతి నొసంగుట లేదు.

సామాన్య నియమానుసారంగ ఏవిధమైన సంకల్ప ప్రయత్నం లేకుండానే కాంతి దానంతటదే ప్రవహించాలి. ప్రజలు తమకు తెలియకుండానే ఒక వ్యక్తినుండి ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొంద నారంభించినప్పుడు, అతడు శిక్షకుడుగా చేయబడుటకు అర్హుడు

ప్రశిక్షకునిగా ఉండుటకు నీకు అర్హతలేదని అనుకుంటున్నావు. భావం ఉన్నప్పుడు ఒక వ్యక్తి ప్రశిక్షకుడు కావడానికి ఎంతోకాలం అవసరం ఉండదు. గురువర్యుల కృపవలన అప్పుడు అతనిని ఆ స్థాయికి ఒక్క క్షణంలోనే పైకి తీసికొని రావడం సాధ్యమవుతుంది.

**HABITSఅలవాట్లు**

అభ్యాసి తన చుట్టును గల మోహవలయమును భేదించుటకు అనుకూలముగ తన అలవాట్లను మార్చుకొనవలెను, ఎట్లనగా చెవులు మంచి విషయములనే వినునట్లును, కనులు మంచి దృశ్యములనే చూచునట్లును, హృదయము సద్విషయములపైకి మాత్రమే పోవునట్లును ప్రయత్నించవలెను. ఆ మార్గమును అనుసరించు వానికి ఇటువంటివి మరెన్నో తెలుస్తాయి. హృదయపూర్వకముగ వలను ఛేదించు ప్రయత్నములు చేయవలెను. ప్రతి ఘట్టమునందును దీనికి ధ్యాన సాధనలు గలవు. కాని ప్రతిచోటా అభ్యాసికి దృఢసంకల్పము విశ్వాసము అత్యవసరము.

**HAND AUFS HERZ హృదయం మీద ప్రమాణం చేయి**

"హృదయం మీద ప్రమాణం చేయి." సత్యం కోసం,

**HANKERING కోరికతో**

ఈ విధానంలో ఏకైక పరతత్వమైన ఆ దైవారాధనకు తప్ప మరి దేనికి ఎంత మాత్రం అవకాశం లేదు. దీనితో పాటు దేవుళ్లు, దేవతల ఆరాధనను కొనసాగించడం అనేది ఏమాత్రం సాధ్యం కాదు. దానిని విడిచి పెట్టలేనంత బలహీనత ఎవరికైన ఉన్నట్లయితే, దానిని విడిచిపెట్టమని నేనతడిని నిర్బంధించలేను. కాని అటువంటి సందర్భంలో అతడి ప్రగతికి నేను బాధ్యుణ్ణి కాలేను. అవసరం లేని దానిని విడిచి పెట్టడానికి వారు సిద్ధంగా లేనప్పుడు, యితర మార్గాల కొరకు యితరుల వద్దకు వారెందుకు వెళ్ళవలసి వస్తుంది? వారు యితర మార్గాలు, పద్ధతుల వెంట పడడమే, తామనుసరించే దానిలో వారికి గట్టి నమ్మకం లేదని, తమ హృదయాంతరంలో దానిలో ఏదో తప్పుని, లోపాన్ని గుర్తించారని నిరూపిస్తుంది. సరైన విధానానికి దారి చూపమని కొంతకాలం ఆ దైవకృపకై శ్రద్ధతో ప్రార్థించడమే వారనుసరించదగ్గ ఏకైక మార్గం. ప్రత్యక్ష నిదర్శనం కల సాధన కోసం అనుభవపూర్వకమైన ఆధ్యాత్మిక శిక్షణావిధానాన్ని అనుసరించడం ముఖ్యావసరం. దీనికి మనకు సరైన మార్గదర్శకత్వం కావాలి.

## HANUMAN హనుమంతుడు

రామాయణ కాలములో (రావణాసురుని కోట దహించుటకు) లంకాదహనమునకు సింహళ ప్రాంతమందలి సముద్రజలమున కల్గొన్న ఒకానొక వాయుశక్తిని హనుమంతుడు తన చిచ్ఛక్తి ప్రభావమున నుపయోగించెను. అది యింకను అక్కడ నున్నదో లేదో నవయుగ శాస్త్రజ్ఞులు ప్రయత్నించి చూడగలరు. పాశ్చాత్యులు మహాయంత్ర సహాయమువల్ల చేయుపనిని హనుమంతుడు తన చిచ్ఛక్తిచేతనే యొనర్చెను.

* వివరణకు బాబూజీ జీవిత చరిత్ర చదవండి

## HAPPIEST MAN HAPPIEST MAN

సంతోషం లేని జీవితంలో కూడా సంతోషంగా ఉండేందుకు ప్రయత్నించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ సంతోషంగా ఉండే వాడు సాధువు, మరియు అది అతని యొక్క విధి.

సాధారణంగా ప్రాపంచిక బంధాలే దుఃఖానికి కారణాలు; అందులోను వాటికి అనుచిత ప్రాముఖ్యాన్ని ఎవరిస్తారో వారికి మాత్రమే అవి ఎక్కువ దుఃఖకారకాలు అవుతాయి. మనిషి తన దృష్టిని దుఃఖాలనుండి, క్లేశాల నుండి దూరంగా మళ్లిస్తే బాధించే లక్షణం వాటికి చాల వరకు తగ్గిపోతుంది. అందువలన వాటికి అనుచితంగ అంటి పెట్టుకోకుండా వుండే అలవాటును ఏర్పరచుకోవాలి. అప్పుడు మాత్రమే అతడు అన్ని పరిస్థితుల్లోను సంతోషంగా వుండగలడు.

## HAPPINESSఆనందం

ప్రతి జీవి ఆనందంగా, ప్రశాంతంగా వుండాలనేదే ప్రకృతిలో దాగియున్న సూత్రము. మనము దానికి వ్యతిరేకంగా జీవిస్తే, పరతత్త్వపు ఆజ్ఞను కాదన్నట్లే. మనంతా కుటుంబీకులమే. అయితే ఇతరులపట్ల మన ప్రవర్తనలో సమత కలిగియుండాలి. అంతేగాక డబ్బు ప్రతిచోట మనకు అవసరమే. మన పోషణకు, హాయిగా జీవించడానికి దానిని సంపాదించడం మన విధి. అయితే డబ్బును దానికొరకు మాత్రమే ప్రేమించడం ఒక జబ్బు, నీచమైన కోరిక అని 'డన్స్' అన్నాడు.

జీవితావసరాలు చాలా తక్కువగా వుండాలి. "నిరాడంబరంగా జీవించు, ఉన్నతంగా అలోచించు," అనేది ఒక ఆంగ్ల సూక్తి. బంధములలో యున్నను అనాసక్తితో యుండటమే మనకు కావలసినది.

**HATHA YOGA**

హఠయోగ మెక్కువగా శారీరకాభ్యాసముల శుద్ధిపరచుటకు ఉపయోగపడును. వాటిలో కొన్ని కఠినమును, ప్రయాసకరమైనవి అగును.

" హఠయోగంలో ఆజ్ఞా చక్రము దాటి వెళ్లడం సాధ్యము కాదని నేను మీకు నమ్మకంగా చెప్పగలను. దీనికి తోడు దానిలో వేరొక తీవ్ర లోపం కూడ ఉంది. హఠయోగపు శారీరక అభ్యాసాలతో మనం సాధనను మొదలు పెట్టినప్పుడు, అవి మన శారీరక ప్రయత్నాలనే అహంభావపు ఎరుక ఆద్యంతము మనల్ని వెన్నాడుతూనే ఉంటుంది.

మార్గములో ఎదురయ్యే మరొక కష్టమేమిటంటే ఈ కాలపు ప్రజలకు 'యోగ'మంటే భయం పట్టుకుంది. ఎందుకంటే, ఎప్పుడు యోగాన్ని గురించి మాట్లాడినా, వారి మనస్సులు హఠయోగము, ప్రాణాయామము మొదలైన వాని వైపు మరలును. ఈ విధానములు చాలమందికి అపాయము కలిగించి ఉండవచ్చు.

**HATRED ద్వేషం**

తండ్రిని, తల్లిని, సోదరుని, పుత్రుని తమ శత్రువులుగా భావింపమని ప్రజలకు చెప్పే డాంబిక జ్ఞానులతో నేను ఏకీభవించను. నామట్టుకు నేనా సూత్రాన్ని ఏ విధంగానైనా అనుసరించడానికి ఎన్నడు యిష్టపడను. వారి అభిప్రాయం ఏమైనప్పటికీ వారు ప్రజలను వారి పవిత్రపరమోద్దేశానికి తుదకు భంగం కలిగించే వాటిని బోధిస్తూ చిక్కుల్లోకి లాగుతున్నారని నాఉద్దేశ్యం. ఆ అభ్యాసాన్ని చేపడితే అది ద్వేషవైముఖ్య భావాలను పెంపొందిస్తుంది. అవి మన ఆధ్యాత్మిక పరమోద్దేశాన్ని సమానంగా దెబ్బతీస్తాయి.


దైవం ఏ కులానికి, మతానికి, సంఘానికి చెందదు. అందువలననే మనిషికి మనిషికి ప్రాతిపదికపై భేదభావం వుండరాదు. ఇది ఒక దైవ లక్షణం. దీనిని తనలో మిళితం చేసికోడానికి ప్రతి వ్యక్తి ప్రయత్నించాలి. అట్లు గాక దీనులను, అల్పులను ద్వేష భావంతో హీనంగా చూసినట్లయితే ధర్మ మార్గాన్ని తప్పిన వారమవుతాం. దైవం ప్రతి ఒక్కరిలోను వున్నాడు.

అందుచేతనే ఎవ్వరిని కూడా ద్వేష భావంతో చూడడానికి కారణం లేదు. ఇది అభ్యాసి పయనించే మార్గంలో అతడికి ఎదురయ్యే స్థితులలో ఒకటి.

**HEALTHY ఆరోగ్యంగా**

అనారోగ్యమనే మానసిక భయాన్ని వదులుకోవాలి. నీవు ఆరోగ్యంగా ఉన్నానని భావించుము. అప్పుడు మాత్రమే నీవు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుసుకుంటావు. ఆరోగ్యంగా ఉన్నమనిషి తాను అస్వస్థుడనని సదా భావిస్తూ ఉంటే అతడు కనీసం సగమైన అస్వస్థతకు గురి అవ్వడం తథ్యం. దుర్బలత్వానికి తావు యివ్వవద్దు. ప్రకృతిలోని ప్రతీ దానిని మనిషి కలిగి ఉన్నాడు, కాని అతడు దానిని పరిగణనలోకి తీసికొనడం లేదు. మనిషి తన దృష్టిని ధ్యేయంపైనే తప్పకుండ నిలిపి ఉంచాలి. సాధన విజయవంతం కావడానికి అత్యంతావశ్యకమైన ఆరోగ్యవిషయంలో కూడా అంతే అయి ఉండాలి

**HEART-REGIONహృదయప్రాంతము**




హృదయము రక్త మాంసములతో నేర్పడినది మాత్రమేయని సామాన్యముగా ప్రజలు తలంచెదరు. హృదయమన్న భావమెప్పుడు వచ్చినను, వారు దానిస్థితిని పైవిధముగనే హృదయప్రాంత సమగ్ర పరిశీలనలో యిదియొక పరిమితిని మాత్రమే తెలియజేయును. అది నిజానికి బాహ్యంతర విషయములన్నింటిని ఇముడ్చుకొన్న ఒక విశాలవృత్తము. ఆది మనస్సు తరువాతి స్థితి యంతయు హృదయప్రాంతమునకే చెందును. సమస్త "చక్రములు" దాని పరిధిలోనే నిర్మింపబడినవి. మరొకవిధముగా చెప్పవలెనన్న చక్రములన్నియు హృదయప్రాంతములో ఒక భాగమనవచ్చును. మానవుడు దాటగల సమస్త స్థితులు దానియందు దాగియున్నవి. అధిచేతన (Super Consciousness) అచ్చట గలదు. "సుషుప్తి" దానిలో ఒక భాగము. నీటిలో బాతులవలె

మనమందరము ప్రాంతములో ఆడుకొనుచున్నాము. ఉత్తమగతినొందిన ముక్తజీవులతో పరస్పరము సంభాషించగల స్థితి యిచ్చటనే బయలుదేరును. వ్యక్తిగతమనస్సు ఈ ప్రాంతముననే తన పాత్ర నటించును. అది భగవంతుని ముఖ్య రక్తనాళము. దానిగుండా పోనిచో మనము భగవంతుని చేరలేము. నారదుడీ ప్రాంతమున భగవత్సంకీర్తనము చేయుచుండును.

హృదయప్రాంతమందలి ఉపవృత్తములలో బ్రాకెట్లను (నిరోధకములను) భగవంతుడొసంగి యున్నాడు. అవి సడలుట ప్రారంభించి, వాటి ఉనికి చూసిన తరువాత ఆగిపోవును. చక్రముల ప్రభావమింకెంత మాత్రమునుండదు. అన్ని ప్రతిబంధకములను నీవు తొలగించెదవు. ప్రతి పనికీ ఫలితముండుట సహజముగాన, ప్రతిబంధక మొక్కొటి తొలగనే ఒక్కొక్క ఫలితము వచ్చును. చక్రములలో మూలమూలందున్న కిరణములు అదృశ్యము కాజొచ్చును. సత్యవస్తువుతో పదార్థ సమ్మేళనములో వచ్చిన కాంతి క్రమక్రమముగా తగ్గుచూ పూర్తిగా నదృశ్యమగును.

ఇక ఈ హృదయ ప్రాంతములో మిరుమిట్లుగొల్పు కాంతిగల భాగములు కొన్ని గలవు. కొన్ని సంస్థలలో ప్రజలు కొన్ని సమయములందీ కాంతిని గూడా ధ్యానించెదరు. కాంతినే సరియైనదానిగా తలంచి కుతుహలముగా, పూర్తి సంకల్పముతో వెంబడించెదరు. ఫలితముగా ఈ కాంతి ఎక్కువగా లోపల ప్రవేశించుటకు కల్పించుచున్నారు. కాంతిశక్తి పట్టుటకు స్థలమున్నంతవరకు నిస్సందేహముగా పెరుగును. కానీ నిజము చెప్పవలెనన్న, వారు స్థూలరూపములోనున్న “మాయ” యొక్క అంచున వున్నారు.

కాంతికి నేను “స్థూల”మను పదమును ఉపయోగించాను. శాస్త్రజ్ఞులు దానిని వ్యతిరేకించవచ్చుగాని, కాంతియూ చీకటియూ కాని సత్త్వము దృష్ట్యా వారు సరిగా ఆలోచించినచో మొదటిది రెండవదానికంటే భారమని గ్రహించెదరు. ఇది సామాన్యముగా “త్రికుటి”లోను తరువాతనూ సంభవించును. శరీరము యొక్క పై భాగము ఈ పెద్ద వృత్తముయొక్క చివరనే యున్నది. ఈ పెద్ద వృత్తము యొక్క రంగమటువంటిది. అనుభవింపదగిన అనేక విషయములీ విశాలవృత్తమున గలవు. మాటలతో వానిని చెప్పలేము. ప్రకృతియొక్క వివిధ శక్తులు నిచ్చట నివసించును. అత్రిఋషి యిచ్చట తన బాధ్యత నిర్వర్తించు చున్నాడు. వేలకొలది సంవత్సరములు గడచిననూ, ఈ వృత్తమును దాటి యితడు పైకేగలేదు. అగస్త్యఋషి ఈ ప్రాంతముననే వర్తించుచున్నాడు. ఈ ప్రాంతమును

దాటిన వ్యక్తినుండి వారు ఆజ్ఞలను పొందుచున్నారు. వీరేగాక ఈ ప్రాంతముననే పనిచేయు ఋషులు అనేకులున్నారు. నేనొక ప్రకృతి రహస్యమును చెప్పుచున్నాను. విష్ణుమూర్తిని దైవముగా పూజించుచున్నాము. ఇవ్వేళ వేళ అతని శక్తిని తెలియజేయుదును. అతను సృష్టిని రక్షించుటకై, వివిధ కణములను, సరియైన రీతిలో నుంచుచున్నాడు. అతని కృషియంతయూ ఈ వృత్తములోపలనే యున్నది. ఈ వృత్తమును దాటితినని చెప్పగల దేవుడెవ్వడునూ లేడు. శక్తిని స్వాధీనపరచుకొను సాధనమును చేకూర్చుకొన్నచో, దేవతలకంటే అత్యున్నత దశకు మానవుడు మాత్రమే పోగలడు. నిజానికి మన స్వాధీనములోగల శక్తిచే దేవతలకు, మనమే శక్తిని చేకూర్చుచున్నాము. 'మనము' అనగా ఈ ప్రాంతమును (అనగా హృదయ ప్రాంతమును దాటి మహత్లో చేరినవారు దాటిన వారని నా అభిప్రాయము. అంతేకాదు. ఆదిమనస్సును కూడ దాటినవారని చెప్పవలెను. అప్పటికినీ సరిపోదు. ఆదిమనస్సును దాటికూడ చాలా దూరము కడచిన వారని తప్పక చెప్పవలెను. గురూపదేశము ననుసరించి పెద్దదైన హృదయ ప్రాంతము దాటుట సులభమైయున్నది. కాని ఆ గురువు అన్ని ప్రాంతములను దాటి పైకేగినవాడై మరియు ప్రాణాహుతి శక్తి కల్గినవాడైనచో మాత్రమే అట్టి సమర్ధత గలవాడగునన్నది గుర్తుంచుకొనుము. అభ్యాసి పక్షమున, దృఢ సంకల్పముయన్నది నిస్సందేహముగా కావలయును. ఈ విషయము కన్పించినంత కష్టముగా నుండదు. సూక్ష్మమైన వస్తువును సాధించుటకు అభ్యాసకులు క్లిష్టపద్ధతుల ననుసరించెదరు. అది ఈ మార్గములో ముఖ్యాటంకముగా నున్నది. ఈ పెద్ద ప్రాంతమునకు చేర్చు నిచ్చెనలో క్రింది మెట్లపైనే నారదుడుండును. హృదయ ప్రాంతములో నొకమూల, నిస్సందేహముగా నారదుడు వీణ వాయించుచుండును. హృదయములో నుత్పత్తియగు తక్కువ రకపు శబ్దములో నతడు నిమగ్నుడయ్యెను. ఇంక మిగిలిన పెద్దపెద్ద ఋషుల సంగతి చెప్పదలచుకొనలేదు. వారి నిజస్థితి తెల్పినచో ప్రజలు నా పై విరుచుకొని పడుదురని భయపడుచున్నాను. కాని యతడెవ్వడైన కానిండు, నా ప్రతినిధికి మాత్రము వీరి విషయములు నేను స్పష్టపరచవచ్చును. నేను చాలా విషయములు బయట పెట్టవలసియున్నది. అందులో కొన్ని నా జీవిత కాలములోనే ప్రకాశితమగును. భౌతిక దేహము పోయిన తరువాత కొన్ని బయటికి రాగలవు. హృదయప్రాంతము దాదాపు ఆపాదమస్తకము వ్యాపించియున్నది. భగవంతుని సర్వసృష్టియు ఈ వృత్తములోపలనే యున్నది. ఈ పని విభజింపబడి వివిధ ఇంద్రియములచే చేయబడుచున్నది. హృదయప్రాంతమందలి మధ్య భాగమునకు కిందుగా పోయినచో ఎంతోమంది పనిచేయుచున్నట్లు గమనింపగలము. ఆ పనులు ప్రతి వానికి నియతములైన పద్ధతిలో జరుగును. భగవచ్ఛక్తులను వారిలో

గమనింపగలము. ఆ శక్తులు యధాతధముగా ఉపయోగింపబడును. ఇది యొక పెద్ధ ప్రకృతి యంత్రాగారము.

భౌతికతత్వము నధిగమించి, స్వయంకల్పిత శక్తిని నిశ్శేషము చేసిన, సృష్ట్యాదినున్న స్థితిని నీవు చేరుదువు. దీనినే తిప్పిచెప్పవలెనన్న ఈ హృదయప్రాంతమందలి గ్రంధులను విడదీసికొన్నచో శాంతివ్యాపించి, ప్రాముఖ్యము వహించును. అచ్చటగల ప్రతిదానిలోనూ (ఇప్పుడచట మూలస్వరూపమున్నది) ప్రశాంతత అధికతరమగుట కన్పించును.

నీచేసృష్టింపబడినదేమియు నుండదు. కణములు మొదలగునవి అదృశ్యమగును. మెఱుపు కాంతికూడ తగ్గి క్రమక్రమముగా నదృశ్యమగును. ఇప్పుడు భారమేమియు నుండదు. దాని యందలి సత్యమును గ్రహించుస్థితికి రాని ఆత్మకు ఆ అనుభవము ఊహాతీతమే యగును. ఆత్మకు తన్నుతాను తెలిసికొనవలెనన్న కోరిక ఎప్పుడూ వుండును. కేంద్రముతో ఏకమైనప్పుడే అది సాధ్యమగును. బాహ్య విషయములు (ఈ స్థానమందలి పైపొరలు) ఇక ఎంత మాత్రము నుండవు. ఈ పెద్ధ హృదయ ప్రాంతములో విశ్వశక్తులు (Cosmic Powers) నివసించును. ఈ ప్రాంతముదాటి భగవన్మనస్సు చేరుటకు ముందు భగవత్కృపిలో ఉపయోగించు అనేక శక్తులను పొందగలవు. ఆ శక్తులను గురించి యీ పుస్తకములో నేను చర్చించుటలేదు.

## HEART'S EYE హృదయ చక్షువు

అత్యుత్తమమైనవిగాను, అత్యంత ఫలదాయకంగాను చెప్పబడే సాధనా విధానాలు అనేకం వున్నాయి. నిస్సందేహంగా అవన్ని శాశ్వత సత్వ ప్రాప్తే తమ గమ్యమని చాటుకుంటాయి. కాని యిక్కడ మనం కొంచెమాగి హృదయ చక్షువుతో వాటిని పరిశీలించి అంచనా వెయ్యాలి. 'హృదయం' అనే పదాన్ని ప్రయోగించడానికి కారణం అది కేంద్రమై (Nucleus) ఎటువైపు లక్ష్యం చేయబడుతుందో అటువైపు కంపించే చలనం ఏర్పడుతుంది. మనస్సు పని చేసే రంగం యిదే. మన వివేచనాశక్తిని పెంచుకొనే సాధనం కూడ యిదే. దైవశక్తి దిగిరావడానికి సూక్ష్మశక్తులు యీ మండలంలో క్రియాత్మకం అవుతాయి. ఏదో విధంగా మన ఆలోచన దానితో జతకూడితే సరైన దానిని సంగ్రహించునట్లు దానికి శిక్షణ నిచ్చి, సత్తత్వం వైపుకు మళ్ళిస్తే సమస్య పరిష్కారమవుతుంది. కాని శాశ్వత సత్వ ప్రాప్తిని గురించిన స్పష్టమైన భావం వుంటేనే కాని అది అసాధ్యం.

**HEAT దివ్యాగ్ని**

సృష్ట్యాది నుండియు ప్రజ్వలించుచున్న దివ్యాగ్ని ఇంకను చల్లారలేదు. సృష్టి చేయవలసిన సమయమాసన్నము కాగా నిద్రాణమై యున్న ఆ దివ్యశక్తి 'సృష్టి చేయవలెను' అను సంకల్పరూపమున జాగరితమయ్యెను. ఈ సంకల్ప శక్తిచే సూక్ష్మాణువులు వేడెక్కెను. దీనినుండియే సకల సృష్టి ఉద్భవించెను. ఇట్లు సృష్టి ఆరంభమైన మొదటి దినముననే తొలిపొర ఏర్పడెను. ఎడతెగని ఈ ఉష్ణీకరణ ప్రభావముచే ఆ సూక్ష్మాణువులలో చలనమేర్పడెను. చలనము తీవ్రతరమగు కొలది ఒక పొరపై మరియొక పొర చుట్టుకొనసాగెను. ఈ ప్రకంపనములు అధికమగుకొలది ఆ సూక్ష్మాణువులలో నొక విధమగు స్థౌల్యత (Grossness) అభివృద్ధినొంద నారంభించెను.అస్థిరత్వముగూడ వర్ధిల్లెను. ప్రతి అణువునకును ప్రత్యేక వ్యక్తిత్వమేర్పడి అది తన కార్యము నారంభించెను. ఈ చలనక్రియ అధికమగుకొలది పట్టుకాయచే నావరింపబడిన పట్టుపురుగువలె సత్ తత్వం ఈ పొరలచే చుట్టుకొనబడెను. అందుచే గ్రుడ్డు యొక్క తెల్లని పెంకు మాత్రమే కనబడుచు లోపలి పదార్థము కనబడని విధమున స్థూలములగు పై ఆవరణములు మాత్రము కనబడుచు వానిలో అణగియున్న సత్పదార్థము కనుమరుగైనది. క్రియ ప్రతిక్రియలు ప్రారంభమైనవి. ఆ దివ్యశక్తితో అధిక సన్నిహిత సంబంధము కలిగినవానికి తనవంతుగా ఆ శక్తిలో నెక్కువ భాగము లభించినది. సృష్టికి తొలిదినముననున్న ఉష్ణము మనుష్యునిలో ప్రకటీకృతమై క్రమముగానభివృద్ధి పరిపక్వమై స్థూల రూపముగ పరిణమించినది. ఇట్లు ప్రతిసూక్ష్మాణువు ఆ దివ్యశక్తిచే ప్రభావితమై తన భాగమును గ్రహించి తనలో నిముడ్చుకొనెను.

ప్రకృతిజనితమగు ఉష్ణమునకును, సూర్యునినుండి వెలువడు ఉష్ణమునకును చాలభేదము కలదు. సత్త్వమునుండి వెలువడిన తొలి ఉష్ణమునకు భౌతిక సంసర్గములేదు. కాని భౌతికమగు సూర్యుని వలన జనించిన ఉష్ణమును ప్రకృతిజనితమగు ఉష్ణముతో పోల్చినచో మొదటిది స్థూలతరము. ఈ రెండు ఉష్ణములమధ్య భూమ్యాకాశముల మధ్యనున్నంత అంతరము కలదు. సూర్యునియందలి ఉష్ణము ప్రత్యక్షముగ కనబడుచున్నది. కాని శక్తియందలి ఉష్ణశక్తి నిద్రాణమై యున్నది. రెండింటికి ఉపయోగించు శబ్దము ఒకటే అయినను సూర్యుని ఉష్ణము వెచ్చదనము మాత్రమే, కాని ప్రకృతిజనితోష్ణము ప్రాణప్రవర్తకమై దానిని కాపాడును. ఇదియే ప్రాణశక్తి. ఇట్టి సూక్ష్మ విషయములను విపులముగ చర్చించుటకు తగినమాటలు లేవు. అట్టి చర్చ అసంభవము.

వీలగునంతవరకు దానిని మాటలచే నిర్వచించుటకు ప్రయత్నము వాని మధ్యగల భేదము వ్యక్తిగతమగు అనుభవముపై ఆధారపడి యుండును.

**HEAT OF THE SUN సూర్యునిలోని వేడిమి**

కొలదికాలముగా సూర్యునిలోని వేడిమి క్రమేపి తగ్గుచు వచ్చుచున్నది. సూర్యునిలో వేడిమి తగ్గిపోయినందున భూమి మీద కొంతకాలము పిమ్మట జీవకోటి జీవించుట దుర్భరమై పోవచ్చును. ఇది శాస్త్రజ్ఞులకు తీరని సమస్య అయిపోవచ్చును. భౌతిక శక్తులన్ని వశమందున్నప్పటికిని ఈ సమస్యాపరిష్కారము వారి మేధస్సుకు అందరానిది. ఇప్పుడే ఆ స్థితి వరకు అది తగ్గిపోదని నేను వారికి నమ్మకమివ్వగలను. ఇప్పటి సూర్యుని వేడిలోని తరుగుదల ప్రకృతి పరిణామ క్రమమును త్వరపరచుటకే. ఈ కార్యనిర్వహణకై నియమితుడైన మహాపురుషుడు దానిని ఈ పనికి వినియోగించు కొనుచున్నాడు. ఇది ప్రపంచ నిర్మాణ సర్వస్వమునందు ఆసన్నమైన మహాపరివర్తనమును సూచించు అమోఘమైన గురుతు. దాని తర్వాత సూర్యుడు తన పూర్వపు ప్రకాశమును పొందును. మహాప్రళయ సమయమున మరల నిదే గురుతు కనవచ్చును. కాని, అది చాలకాలము పిమ్మట రాబోవుచున్నది.

**HEAVINESS స్థూలత్వం (భారము)**

స్థూలరూపములగు ఆరాధనలు అంతస్సాంద్రత, మనోభారముల పెంపొందించి మన ఆధ్యాత్మికప్రగతికి గొప్ప ప్రతిబంధకములగును. కాన వాటిని ఆదరించరాదు. వాటిని నిరతము పెరుగుతున్న నమ్మకముతో ఆచరించువారు నిరతానంద సామ్రాజ్యమునకు బహుదూరమై, కపటము, స్థూలములగు ముళ్ళపొదలయందు చిక్కుకొని యుందురు.

ప్రాపంచిక బాధలు హృదయంలో భారాన్ని కలుగ చేస్తున్నాయని వ్రాసావు. నీహృదయం పూవు యొక్క మధుర పరిమళాన్ని కూడా తట్టుకోలేనంతగ క్షాళన కావించబడిందని యిది నిరూపిస్తోంది. అయినప్పటికి బాధలనేవి ఎగిరిపోయే రూపంలో ఉండాలి. వాటిని గురించిన ఎరుక హృదయానికి ఉండకూడదు.

**HINDUISM హిందూ మతం**

స్వామి వివేకానంద చెప్పినట్లు హిందూ మతం యొక్క అతి గొప్ప విశిష్టత ఒకటి ఏమిటన అది ఉన్నతోన్నత జీవితాదర్శాలను పొందడానికి

ప్రజల ప్రతి ఒక్కరి అభిరుచి, మనస్తత్వం, ప్రతిభలకు తగిన విధానాలను, పద్ధతులను అందజేస్తుంది. ఇందుకొరకు, దీనిలో కొందరికి విగ్రహాలు, ప్రతిమల ఆరాధన, యితరులకు దేవుళ్ళు, దేవతల ఆరాధన, ఇంకను యితరులకు సాకార నిరాకార ఆరాధన మొదలైనవి ఉన్నాయి. ఇంకను ఎక్కువ సామర్థ్యము కలవారికి ఇతర మార్గములగు ఉపాసన, భక్తి, జ్ఞానము మొదలైనవి కలవు. ఇంకా ఉన్నతమైన ఆదర్శాల సిద్ధికోసం యోగమార్గం ఉంది. అది వివిధ తరగతులుగ విభజింపబడింది. అందులో హఠయోగం, రాజయోగం కూడ ఉన్నాయి. ముక్తినికాని, సంపూర్ణ విమోచనను కాని పొందడానికి పూర్వం ఉన్న ఋషులు, ప్రస్తుతం ఉన్న ఋషులు దాదాపు అందరు రాజయోగము ఒక్కటి మాత్రమే మానవుడు చేరుకోగలిగిన చివరి స్థితివరకు విజయాన్ని నిశ్చయంగ కలిగిస్తుందనే విషయంలో అంగీకరిస్తారు. సంపూర్ణ విమోచనానికి అంకితమైన ప్రతి ఒక్కడు త్వరగానో ఆలస్యంగానో ఆ మార్గానికే వచ్చి తీరాలి. ఇంతవరకు రాజయోగముగా తెలియబడిన ఆ పద్ధతినుండి అనవసరమైన వాటిని తొలగించి, కొన్ని సవరణలు, మార్పులతో సహజమార్గము రాజయోగ పద్ధతులకు అత్యంత సన్నిహితంగా నడుస్తుంది.

## **<u>HOLI</u>** **<u>హొలీ</u>**

రేపు హొలీ పండుగ దినము. వసంత మహొత్సవములో యెంతోమంది పాల్గొనెదరు. దీనిలో పాల్గొనువారి ఉత్సాహము ఈ రోజునుండి మొదలైయుండును. కాని సోదరా వీరెవరు? వారు ఆటలాడుకొనుటపై యిష్టపడు స్వభావము కలవారు. కాని సోదరా!
యింకొంతమంది దీనిలో పాలు పంచుకొనవప్పటికి దీనిపై మక్కువ గలిగి, మరియు చూచువారు, పక్కనే నిలబడినవారు ఆ రంగుల అందములకు ఆకర్షింపబడుట యెపుడైనను సంభవించినదా. అది తప్పక జరుగునని నేను అనుకుంటాను కాని యెవరికి? ఎవరైతే రంగులను మెచ్చుకొనెదరో వారు. మన యిచ్ఛ దానిని గుర్తించి మెచ్చుకొననిచో ప్రయత్నము చేయవలెను. చూచుటకు కనులున్న వారు నలుపు, పసుపు, నీలము రంగుల నడుమ భేదమును బాగుగాగ్రహించెదరు. కనులకు రంగుల యొక్క నిజస్వభావమైన నలుపు, పసుపు, నీలము మొదలైన వాటి నడుమ భేదమును గుర్తించు శక్తి వున్నంతవరకు, రంగులగురించి వాస్తవ జ్ఞానమున్నదని చెప్పలేము, నేనుఈవిధముగా చెప్పెదను. తన యిచ్ఛలో వ్యత్యాసమున్నంతవరకు, రంగుకు తగిన గౌరవము యివ్వలేదు. ఈ హొలీ పండుగ రంగులనడుమ భేదమును గుర్తించుటకా లేక దైవము యొక్క గొప్పతనము చాటుటకా యనునది నాకు అర్థము కాదు. నీకు నీవే నిశ్చయించుకొనుము. నీవు నన్ను అడిగినచో, దానికి నాక్లుప్తమైన

సమాధానమేమనగా, యెవరైనను రంగులతో ఆడుకొనునపుడు తాను వివర్ణుడవవలెను. ఇపుడు, యేదోవిధముగా నేనుకూడా ఈ హోలీ పండుగ రంగులచేత ప్రభావితమైనచో కొంతనెమలి, కొంతచకోరముగా, తాగిన వానివలె పొందికలేని విధముగా నా సమాధానముండును. అది యేమైయుండును? ఆంగ్ల పదమైన "హోల్(whole)" యొక్క అర్థము పూర్ణము. అందువలన మనలను ఆ పూర్ణము (అనంతుని)తో అనుసంధానించుకొనిన, అదే దృష్టి మనకు కలుగును. అనగా మనలను అనంతునితో అనుసంధానించుకొనిన అదే వర్ణము మనలోను వుండవలెను. ఆ బంధము పదే పదే నెలకొల్పుకొనుచున్నందువలన దాని ఎరుక లేకుండా వుండుటవలన, అపుడు నీ రూపు లేదా ఆకారము యేమిటో చెప్పుము? మనము వెతుకుతున్న లయావస్థయే? మనము హోలీనుండి ఈ పాఠమును నేర్చుకొనిన యెంతబాగుండును.

ఈ హోలీ సందర్భములో నిన్ను అభినందించుటకు నాకు అవకాశమిచ్చెదవా? సోదరా యిది హోలీ సరససంభాషణ. ఇంతకంటె నేనేమి చేయగలను? నా స్వభావము కొద్దిగా యింకను నాలో మిగిలివున్నది. ఆ స్థితి యేమిటి? గ్రామీణ భాషలో ఈక్రింది విధముగా చెప్పెదను.

"నేను నిలుచున్నా, కూర్చున్నా, పడుకున్నా లేదా యేవిధమైన భంగిమలో నున్నా, నేను యెప్పుడూ ఒకే బిందువు (మూలము) వద్దనుందును." అనగా మూలము లేదా గమ్యము మన మనసునుండి పోరాదు. మన మూలము యెల్లపుడు మనసులో నుంచుకొనవలెను. గమ్యమును చేరుటలో యెల్లపుడు పిచ్చి ఆతురత గలవాడే దానిని చేరుకొనగలడు. దీనికన్న వేరొక మంచి విధానము నాకు తెలియదు. దీనిలో పురోగతి చెందినవారెవరైన యిదేపద్ధతి అనుసరించినారు. ఎవరినైనను వెర్రిగా ఆరాధించువాడు, ఆరాధించబడువాడు నిర్విరామతలేకుండా వుండుట సాధ్యముకాదు. సోదరా! బాధ ఉన్నపుడు, స్వస్థతకూడా వచ్చును. మన హృదయములో బాధను మనము పెంపొందించుకోవాలి. ఎవరైనా నన్నడిగితే మన సాధనా పద్ధతులు, శ్రమంతయు దీనికొరకేనని నేను చెప్పగలను. అటువంటి బాధాతప్త హృదయములను నేను చూడగల సమయము వచ్చునా? నాలాంటి భావన నీవు వృద్ధి చేసుకొనినపుడు, అనగా, నేను నీకు యివ్వాలనుకున్న స్థితులకై నీవు ఆత్రుతతో పొందాలనుకొనినపుడు అటువంటి సమయము తప్పకవచ్చును. నీపై నాకుగల ప్రేమవలన నాగురుదేవులపై నాకుగల ఆరాధనాభావము ఫలించి, అటువంటి తీవ్రత నీహృదయములో కలిగించును. ఒక ప్రసిద్ధమైన లోకోక్తిగలదు. ఒక విధవరాలు పునిస్త్రీ పాదములు తాకినపుడు, అపుడు ఆమె రెండవ స్త్రీకూడా తనలాగే మారవలెను అని కోరుతుంది." ఇదితప్ప

నావద్దనుండి యింకనీకు యేమివచ్చును? నీవు నాదగ్గరనుండి యిది తీసుకొనుము. మిగిలినవి దైవము ప్రసాదించును.

**HOMELAND మాతృభూమి**

మన సహచరులలో అత్యధికులు వారి స్వప్రయోజనానికి అత్యధిక ప్రాముఖ్యతనిస్తూ దానియందే నిమగ్నులై ఉన్నారని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. అనేక జన్మలు గడచిపోయినాయి. అయినప్పటికీ మన "మూలము" నకు కి తిరిగి వెళ్ళలేకపోయాము.

ఇప్పటికి కూడ దాని కోసం హృదయంలో ఆకాంక్ష పునరుజ్జీవింపబడినట్లు కనబడడం లేదు. వాస్తవానికి యిదంతా దైవకృపపైనే ఆధారపడి ఉంది. నేను వారికి యివ్వగలిగినంత వరకు వారు దానిని నానుండి పొందెదరు గాక! దానికి పైగా వారి ఆకాంక్ష యింకా కొనసాగినట్లయితే, నేను ఎంతో సంతోషంతో మరింత నైపుణ్యం కల మరొకరిని వెదకికొనమని వారికి సలహా యిస్తాను. జనులు నాకంటే ఔన్నత్యాన్ని పొందేటట్లు చూడడమే నాకత్యంత ఆనందదాయకమైన విషయం. నేనేమిటి, నేనెక్కడున్నాను అన్నది గురువర్యులొక్కరికే పూర్తిగా తెలుసును. నేనర్థం చేసికోగలిగినది మాత్రం యింతవరకే; అది నా స్థితియొక్క అవధిని నిర్ణయించడం నాకు సాధ్యం కాదని, ఇంకా ఎంతదూరం యీదవలసి ఉందో తెలియదని; ఏమైనప్పటికీ, నా సహచరులెవరైనా ఆ తరువాత ఎప్పుడైనా దీనిని పూర్తిగా అర్థం చేసుకున్నట్లయితే అతడు యీ సమయాన్ని సంపూర్ణంగా వినియోగించుకోలేక పోయినందుకు విచారించవలసి వస్తుంది. నేను పదే పదే గుర్తుచేస్తున్నప్పటికీ వారి హృదయాలు ఎందుకు చలించకుండ వుంటున్నాయో నాకాశ్చర్యం కలిగిస్తోంది. ఇది బహుశః నాలోని కొన్ని లోపాల వలన కావచ్చు.

**HUMAN NOBILITYమానవమర్యాద**

మానవుడెల్లపుడునూ భక్తిభావనా పరిధిలోనుండుటయే అతని మర్యాదకు పరమావధి.

**HUMAN PERFECTION మానవ పరిపూర్ణత**

ప్రభువు (Master)ను నిజముగా ప్రభువేయని గుర్తించి తానాతని సేవకు సంపూర్ణముగ నియుక్తుడైన దాసుడనని భావించుటయందే మానవ జీవితమునకు పరిపూర్ణత గలదు. ఇట్లు చేయుటచే ఒక వ్యక్తి తనలో

శూన్యతాస్థితి (Negation) సృష్టించుకొనును. ఈ భావము భగవంతుని దృష్టిని మన వైపునకు ఆకర్షించి ఆయనతో మనకు సంబంధము కల్పించును. ఇపుడు మనము చేయు పనులన్నియు భగవంతునకును, మనకును మధ్యగల సంబంధము విచ్చిన్నము గాకుండునట్లును, ప్రభువుయొక్క గొప్పదనము (ప్రభావము) మన హృదయముపై ముద్రపడి మనము భగవంతుని ప్రత్యక్షదృష్టిలో నుండునట్లును చేయవలయునను భావముతో చేయుదుము.

## HUMANITY మానవత్వం

ఆత్మ పరిపూర్ణత్వంలో దివ్య లక్షణాలు పెంపొందుతాయి. దానికి వేరే దానితో సంబంధం ఉన్నట్లయితే అప్పుడు అది సంపూర్ణ శాశ్వత సత్వప్రాప్తికి సిద్ధంగా ఉన్నట్లు కాదు. జరిగిపోయిన దాని స్మృతి తనకు లేదనే ఎరుక దానికి ఉంది. స్వల్పంగా చక్కదిద్దినట్లయితే అది అగోచరమైన విషయాన్ని తెలుసుకోడానికిసహాయపడుతుంది. శాశ్వత సత్వప్రాప్తి శిఖరాగ్రాన ఉన్నప్పటికి కూడ మానవత్వం మిగిలి ఉంటుంది.

ఒక మహాత్ముడు తన అత్యున్నత ఆధ్యాత్మిక స్థితిలో కూడ, మానవత్వాన్ని పూర్తిగా తుడిచివేయలేడు. ఎందుచేతనంటే అట్టి పరిస్థితిలో జీవితం అంతమవుతుంది. ఈ మానవత్వ పరిమితి ఎల్లప్పుడు ఉంటుంది. అది ఏదోఒక పాత్ర నిర్వహిస్తుంది. అది ప్రకృతి రహస్యం.

దైవము తనను దర్శించి దూరముగానున్న వానిని ప్రేమించును. అనగా సాధకుడు ఎల్లపుడు ఆయనను సతతమూ హృదయములో స్మరణ చేయుచూ ఎల్లపుడు భక్తి భావముతోనుండి, తన మానవ స్థితిని పూర్తి ఎరుకతో ఉంచుకొనియుండవలెనని దీని అర్థము.

అక్కడ నిస్సందేహంగా లయావస్థ ఉంది. కాని ఆ స్థితిలో మనిషి సతత్వంలో లీనమై ఉన్నప్పటికి ఆవలివైపున ఉన్న యీ ప్రపంచంతో కూడ సంబంధం కలిగి ఉన్నట్లు అనుభూతి చెందుతాడు. మానవత్వం ఉండటానికి ప్రకృతి పన్నిన వ్యూహం యిది. ప్రపంచం లేనిదే మానవత్వం మనుగడే అసాధ్యం. ఇది ముఖ్యావసరం కూడ. ఎందుకంటే మనం శాశ్వతంగ కన్నుమూసే వరకు మానవులుగా జీవించడం మన ప్రథమ కర్తవ్యం. ఇది ప్రకృతి రహస్యం.

మార్పులేని అచంచల స్థితిలో ఉన్న వ్యక్తి ప్రాపంచిక పరిసరాల వలన నిస్సందేహంగ చలించబడుతాడు. మనిషి శాశ్వతత్వంలోకి పూర్తిగ

దాటి వెళ్లిపోకుండ నిరోధించడానికి స్వల్ప రూపంలోనైన మానవత్వ బంధము తప్పనిసరిగ మిగిలి ఉండాలి. అత్యున్నత సామర్థ్యం కల వ్యక్తి విషయంలో ఒకటి తరచుగా సంభవిస్తుంది. ఎప్పుడైనా ఒక ఆలోచన వస్తే దాన్ని గురించి సంపూర్ణ శక్తితో ఆలోచిస్తాడు. ఫలితంగా దాని తీవ్రత మరింత వృద్ధి అవుతుంది. నిజానికి మన పని నెరవేరడానికి అవసరమయ్యే మేరవరకే మన ఆలోచనను ఉపయోగించాలి. కుటుంబ భారం మన భుజాలపై ఉంది కావున ఆందోళన మెల్లగా ప్రవేశిస్తుంది. కాని ఆందోళన అవధులను దాటిందని అనిపించినప్పుడు దానిని తాత్కాలికంగా ఆ సమయానికి విడిచిపెట్టాలి.

కేంద్ర ప్రాంతము 'రాజయోగ ప్రభావం' లో నా గురువుగారు చేసిన అద్భుత పరిశోధనను గురించి చెప్పాను. అది మనిషి సశరీరిగానే కేంద్రమండలాన్ని చేరుకోవచ్చునని. మనిషి కేంద్ర మండలాన్ని చేరుకున్నప్పుడు, అతడు క్రింది మండలాలతో కూడ సంబంధం కలిగియుండటానికి ఒక బంధము ఉంచబడుతుంది. ఈ బంధమే కనుక ఉండకపోతే ఆత్మ శాశ్వత శాంతిలో దుమికి, జీవితం అంతమవుతుంది. అందుచే అప్పుడప్పుడు క్రింది మండలాలలోని గాలిని కూడ ఆస్వాదించడం అవసరమవుతుంది. ఈ ప్రపంచంలో కేంద్రమండలాన్ని ఏదోవిధంగా చేరుకుని అత్యున్నత స్థితిలో ఉన్న ఋషికి కూడ ఉండే స్థితి యిదే.

సీత వద్ద ఒక రామ చిలుక వుంది. ఆమె దానినెంతో గాఢంగా ప్రేమించింది. అది మరణించింది. ఆమె తండ్రి జనకమహారాజు తన కుమార్తె సీతను ఎంతో ప్రేమగా చూసుకునేవాడు. అందుచే ఆమె మూలంగా అతడుకూడ దుఃఖం చెందాడు. దానివలన జనక మహారాజులాంటి మహాఋషి ఒక సామాన్య రామచిలుకపై అనుచిత వ్యామోహాన్ని పెంచుకున్నాడనే అభిప్రాయానికి కొందరు రావచ్చు. కాని ఆ అభిప్రాయాన్ని వారే విధంగా సమర్థించినప్పటికి, యితరుల బాధ చూసి దుఃఖం చెందని వ్యక్తి సామాన్యంగా వుండాల్సిన మానవత్వం లేనివాడని లేక వేరుమాటలలో చెప్పాలంటే అతడు మానవుడేకాడని నా నమ్మకం.

## **HUMILITY అహంభావం**

అహంభావం వ్యక్తిలో ఒక లోపము. అది తొలగిపోనంతవరకు వ్యక్తికి తన ఆధారం యేమిటో తెలియదు. వ్యక్తిలో అహంకారము పూర్తిగా తొలగింపబడినప్పుడు వుండేటటువంటి స్థితిని, 'ఆధారము' అనే పదంతో వ్యక్తీకరించడం జరిగిందని నేను భావిస్తాను. ఆ స్థితిలో జీవించడం మానవ

సంస్కారం. ఆ స్థితి కొంచెం స్థూలముగా అయిన యెడల అప్పుడు అది అణుకువ, నమ్రత అనే లక్షణము పరిధిలో ప్రవేశిస్తుంది. ఆ స్థితిని పొందినప్పుడు ఆ వ్యక్తి (Of the Lord) వాస్తవమైన వ్యక్తిగా రూపొందుతాడు. ఆ స్థితిని పొందవలెనంట కొన్ని వందలమార్లు ప్రాణాహుతి ప్రసారము, ప్రార్థనలు నిర్దేశించబడినాయి.

వినయం మరియు సౌమ్యతలో గొప్పతనం ఉంది

అహంకారం సాధించలేని దానిని అణకువ సాధిస్తుంది. అందుచే మనిషి తాను అధికుడు గాని, అల్పుడు గాని, కులీనుడు గాని, కులహీనుడు గాని, బ్రాహ్మణుడు గాని, శూద్రుడు గాని యీ ఉత్తమ గుణాన్ని ఎన్నడు వీడ రాదు.

## HYMNS

మంత్రాలు వల్లించి ప్రార్థనలు మాత్రం చేస్తే అది ఆత్మతో సంబంధం లేక ముఖస్తుతిగా మాత్రమే మిగిలిపోతుంది.

## I AM YOURS నేను మీ వాడిని

మీరు నాకేది ముఖ్యంగా అవసరమని భావిస్తారో దానినే నాకు ప్రసాదించండి" అని వ్రాసావు. అంతేకాక "మీరు తప్పక నాకు ప్రసాదిస్తారని ఆశిస్తున్నాను" అని కూడ వ్రాసావు. నేను నీవాడనైనప్పుడు నాసర్వస్వం నీదేనని దీనికి నేను లౌకికంగా సమాధానం యిస్తాను. నా అసలు కోరిక కూడ నేను అమ్ముడు పోవాలనే. కాని నన్ను కొనే వారెవరు ముందుకు రావడం లేదు. దీనికి కారణము నాకెటువంటి ధరను నేను నిర్ధారించక పోవడమే. నాకెటువంటి వెల లేకుండ ఉచితంగానైనా సరే నన్ను స్వీకరించడానికి ఎవ్వరు యిష్టపడరు. కాలం ఆ విధంగా ఉంది. ఇది కూడ ఒక రకంగా నయమే. ఎముకల గూడును ఎవరేమి చేసుకుంటారు? "ఓ నానక్! ముసలి ఎద్దును పోషించి తిండి పెట్టే వారెవరు?" కావున ప్రియసోదరా! ఇంటింటికి తిరుగుతూ నన్ను నేనే అమ్మజూపుకునే పరిస్థితి లేకుండ చేయడానికి దయయుంచి నన్ను కొనుక్కోవడానికి నీవు సిద్ధం కావాలి.

## IDENTITY అస్తిత్వము

"అస్తిత్వము" (Identity) ఒక సూక్ష్మ భావము వంటిదని భావించడం మేలని నా అభిప్రాయం. అది తరువాత సంకల్పంగా పరిణమిస్తుంది. దాని భావాన్ని సరిగా తెలియచెప్పడం చాల కష్టం. మూలము యొక్క ఎరుకను

మన దృష్టికి ఏది తీసుకు వస్తుందో అదే అస్తిత్వమని భావించవచ్చు; లేక దానిని మూల చైతన్యము యొక్క స్వల్ప స్థూలరూపముగనైన తీసుకోవచ్చు. వేరు మాటల్లో చెప్పాలంటే అది కొద్ది స్థూల ఆవరణచే కప్పబడి ఉన్న సత్ తత్వంమని చెప్పవచ్చు. స్థూల రూపము తన ఉనికికి కారణమైన అతీత వస్తువు ఏదో ఒకటి ఉండాలనే భావాన్ని మన హృదయానికి స్ఫురింపచేస్తుంది. అప్పుడు దానికి కూడ కారణమైనది ఏదో ఒకటి ఉండి తీరాలనే నిర్ణయానికి అది దారి తీస్తుంది. ఈ కారణ కార్యపరంపర ఆ విధంగా కొనసాగుతూ, ఆ పరంపర కూడ ఎరుకనుండి తొలగిపోయే స్థితికి సాధకుడు రావచ్చు. తార్కికంగ దీనికి సైతం ఒక కారణం ఉండాలని కూడ చెప్పవచ్చు. కాని అది అంతా మానవుని ఊహకు అతీతమైన విషయం. అత్యంత సూక్ష్మ స్థితిలో అది అస్తిత్వముగా గుర్తించబడుతుందని చెప్పితే సరిపోతుంది. దేహధారి అయిన ప్రతి ఆత్మ అస్తిత్వాన్ని కలిగి ఉండాలి. ఉన్నత స్థాయిలలో అది మరింత సున్నితము, సూక్ష్మము అవుతుంది. అస్తిత్వము ఎంత సూక్ష్మమైతే,మనిషి తన జీవితంలో అంత శక్తివంతుడవుతాడు. అవతారములకు అస్తిత్వము ఉండదని కొందరి అభిప్రాయం. నేను వారితో ఏకీభవించను. ఎందువలనంటే వారికి అస్తిత్వమే లేనట్లయితే వారు తమకు నియోగించబడిన కార్యాన్ని నెరవేర్చడానికి శారీరకంగ పనిచేయడం సాధ్యపడేది కాదు. తమ కార్యాన్ని నెరవేర్చడానికి వారికి భౌతిక శరీరం అవసరమవుతుంది. అది పెరిగి పెద్దదవుతుండడం జరుగుతుంది. కనుక యితరులకు వలెనే వారికి కూడ “అస్తిత్వము” పూర్తిగా అవసరం.

మహా ప్రళయ కాలము వరకు అస్తిత్వము నిలిచి ఉంటుంది. అప్పుడది తన వ్యక్తిత్వము లేక అస్తిత్వమును వదలి ఒకే ఒక సమిష్టి అస్తిత్వములో విలీనం అవుతుంది. అది తరువాత పునః సృష్టికి కారణమవుతుంది. ఆ విధంగ అంతమయ్యేది వ్యక్తిత్వమే కాని అస్తిత్వము కాదు. మూలము లేక కేంద్రమున నిద్రాణమై ఉన్న క్రియవలనే అది ఆ విధంగా జరుగుతుంది. అక్కడ "ఉన్నది” (being) "లేనిది” (non-being) అను వాటికి మధ్యన ఉన్న వ్యత్యాసము నామమాత్రంగా ఉంటుంది.

విలీన స్థితి, దాని పరిమితులను దాటిన తర్వాత, గుర్తింపు రూపాన్ని సంతరించుకున్నప్పుడు, ఏ ఆలోచనలు వచ్చినా హృదయం నుండి మాత్రమే పుడుతుంది.

**IDOLATRY విగ్రహారాధన**

నా గురువర్యులు చెప్పిన యింకొక రకమైన విగ్రహారాధనను నీకు తెలుపుతాను. ఒక మనిషి కనుక తన అలవాట్లకు బానిస అయినట్లయితే అతడు కూడ విగ్రహారాధకుడేనని ఆయన చెప్పారు. వాస్తవం కాని ఒక విషయాన్ని ఉందని మనం భావిస్తే అది కూడా విగ్రహారాధనే అని నేనింకా ముందుకు పోయి చెబుతాను. ఒక వ్యక్తి తన కుటుంబాన్ని, బిడ్డలను మొదలగు వారిని ప్రేమించినట్లయితే అతడు కూడ విగ్రహారాధకుడే. భౌతిక వస్తువులపై ఆసక్తి కూడ విగ్రహారాధనే. దానిని సంపూర్ణంగా తొలగించడం ఏవిధంగా సాధ్యమవుతుంది? అటువంటి సంస్కారాలను వేటినీ ఆలోచన స్వీకరించకుండ ఉన్నప్పుడుమాత్రమే యిది సాధ్యం అవుతుంది. ఆ సంస్కారం ఒకవేళ వచ్చినప్పటికి, అసంకల్పితంగానే వెనక్కు నెట్టివేయబడుతుంది. కాని చాలవరకు పురోగమించిన తరువాతే అటువంటిది జరుగుతుంది. మనము ఉన్నతంగా పైకివెళ్ళి దానిని అందుకోవాలంటే స్థూల వస్తువులను ఆరాధించడం మానేయాలి. కొందరికి శాశ్వత సత్యప్రాప్తి యొక్క అనుభవం ప్రయోగాత్మకంగా యివ్వడం జరిగింది. అయినప్పటికి వారు శిలా విగ్రహారాధన వదలరు. కొందరి అభ్యాసీల ఉదాహరణలు నావద్ద ఉన్నాయి. వారికి నేను శాశ్వత సత్యప్రాప్తిస్థితిని అనుభవాత్మకంగా చూపించాను. అది క్షణం మాత్రమే అయినప్పటికీ వారు అనుభూతి చెంది, అదెంతో విలువైనదిగా ప్రశంసించారు. కాని వారి విగ్రహాలను వదలుకోవడానికి వారు సిద్ధపడలేదు. దానికి కారణం వారు దానికి అలవాటు పడ్డారు. వారి వివేచన జ్ఞానం కూడ పూర్తిగ మొద్దుబారిపోయింది. వారు విచక్షణా జ్ఞానాన్ని యిదివరకే కోల్పోయారు. అదే వారి పతనానికి కారణం. విచక్షణా శక్తి పోయినప్పుడు భయం ప్రవేశిస్తుంది. వారు విగ్రహారాధనను వదలిపెట్టరు. ఎందుచేతనంటే వారి పూర్వీకులు ఎంతో కాలంగా దానిని చేస్తున్నారు కావున. ఇది ఒక విషయం. మరొక విషయం ఏమిటంటే దానిని వదిలేస్తే, ఏదో విపత్తు తమ మీద వచ్చిపడుతుందని భయపడుతారు. ఇదే మన విషాద గాథ.

**IGNORANCE అజ్ఞాన స్థితి**

ఉన్నత స్థాయిల్లో అనుభవ జ్ఞానం కూడ అంతం అవుతుంది. తారతమ్య భావం దాదాపు పోయి, తెలియకుండానే "అజ్ఞాన స్థితి" వస్తుంది. వాస్తవానికి అదే కారణంగా నేను ప్రాథమిక శిక్షణ నిచ్చుటకు పూర్తిగా అనర్హుడనైనాను. ప్రాథమిక దశలోవుండి నావద్దకు ఆధ్యాత్మిక శిక్షణకు వచ్చేవారు నా నుండి, నా ఆ స్థిని కొంచెంగాకాని లేక కనీసం దాన్ని వారేమాత్రం దానిని పోలిన స్థితిని కాని పొందుతారు. వారు యిష్టపడరు.

అది వారి అభిరుచికి తగినట్టిది కాదు. ఉత్సాహకరం, ఆకర్షణమయం, ఆనంద భరితం అయిన దానిని కోరుకుంటారు. వారు అర్థంచేసుకొనే విధంగా అది అక్కడ ఉండదు. రాబందు మానవుడి భోజనంలోని షడ్రసోపేతమైన వంటకం కన్నకుళ్ళిన మాంసం ముక్కను ఎక్కువ ప్రీతిగా తింటుంది. నేనున్నస్థితికన్న బాగా తక్కువ స్థాయినుండి వారికి ప్రాణాహుతిని యిస్తే నేను చాలా ఆయాస పడతాను. అందుకు కారణం నేనా స్థితికి అలవాటు పడక పోవడం. అయితే నేను అవసరమైనప్పుడు ఒకానొక స్థాయికి దిగిరావచ్చును, కాని అది కూడ ఒకటి రెండు నిమిషాలు మాత్రమే.

## IMITATE అనుకరించు

నా 'గురువర్యుల జీవిత కాలంలో జ్వాలచుట్టూ చేరు దీపపు పురుగులు వలె భక్తులు ఆయన చుట్టూ చేరువారు. దీపం వెలుగుతూండడం వలన ఆ విధంగా జరిగింది. వారు ఆధ్యాత్మిక మార్గంలో పురోగమిస్తూ వుండేవారు. కాని ఆయన అనంతరం పరిస్థితి మారింది. వారిలో ఆరిన ఆ జ్వాలపై తమ అంతరాగ్నితో తమను తాముగా దహించుకోగలిగినవారు అప్పుడు కొద్దిమందే వున్నారు. తనను తేజోమయంగా వుంచుకొని, దానిలో అస్తిత్వం దహింపబడుటకు చాలినంత ప్రకాశాన్ని తనలో సంగ్రహించుకున్న వ్యక్తికే యిది సాధ్యం అయింది. అందరూ అటువంటి వ్యక్తిని అనుకరించాలి. దానివలన ఆ తరువాత తమను తాము దహించు కోడానికి కావలసిన అంతర ఉష్ణం వారికి లోపించకుండ వుంటుంది.

నిజమైన శిష్యుడు తన గురువును అనుకరించడానికి ప్రయత్నించాలని చెప్పబడింది. కాని అదే సమయంలో శిష్యుడు తన గురువు చేయమని ఆజ్ఞాపించిన దానినే అనుసరించాలని, ఆయన వాస్తవంగ చేసేదానిని అనుసరించరాదని పెద్దలంటారు. ఈ రెండు ఆదేశాలను సమన్వయపరచడం ఎట్లా అన్న ప్రశ్న ఉదయిస్తుంది. నిజమైన గురువు అసాధారణ సద్గుణాలను కలిగి ఉంటాడని తెలియబడుతోంది. అవి అతడి బాహ్యానికి, అంతరానికి కూడ సంబంధించి ఉంటాయి. అభ్యాసి ఆ సద్గుణాలను అనుకరించినట్లయితే అతడు అదే విధంగా మారుతాడు. ఈ దృష్టితోనే అభ్యాసి గురువును అనుకరించాలని చెబుతారు. రెండవ ఆదేశంకూడ సరైనదే. గురువు విధించే ఆజ్ఞలను అభ్యాసి అనుసరించాలే కాని గురువు చేసే పనులను కాదు, అని ఆదేశిస్తోంది. గురువు ఆజ్ఞ నిశ్చయంగ ఎల్లప్పుడు అభ్యాసి యొక్క ప్రయోజనానికే. అందువలన దానిని ప్రశ్నించక అనుసరించడమే సముచితంగ ఉంటుంది. ఇప్పుడు ఆ ఆదేశం యొక్క తరువాత భాగమే కొంచెం తికమక పెట్టేటట్లు కనబడుతోంది. నిజానికి అది అటువంటిది కాదు.

కారణం ఏమిటంటే కొన్ని అసాధారణ సందర్భాలలో గురువు సామాన్య క్రమశిక్షణ నియమాలకు వ్యతిరేకంగా నడువలసి వచ్చే పనిని చేపట్టవలసి ఉంటుంది. ఉదాహరణకు వేశ్య వాటిక గుండా వెళ్లమని నాకు ఒకసారి ఆదేశం వచ్చింది. దాదాపు ప్రతి యింటిని శ్రద్ధతో చూస్తూ నేను ఆ వాటికగుండా పోవలసి వచ్చింది. ఎవరైన జరుగుతూ ఉంటుంది. నన్ను అక్కడ చూసి ఉన్నట్లయితే, అతడు నన్ను గురించి ఎటువంటి దురభిప్రాయాన్ని ఏర్పరచుకొని ఉండేవాడు? అటువంటి సందర్భాలు యింకా అనేకం ఉన్నాయి. ఇతరులకు కూడ యిటువంటిదే తరచు కాని ఆ కారణంగా వారెవ్వరు పతనమయ్యారని అర్థం కాదు. మీరందరు మాలిన్యం, అపవిత్రతలనుండి విముక్తి కావించబడిన మార్గంలో పయనించాలని నా కోరిక. కాని విధి వశమున నా మార్గము మురికి, మాలిన్యాల గుండా ఉంది. అక్కడ చివరివరకు కాపాడడానికి ఆ పరమ దివ్య శక్తే కనుక లేకున్నట్లయితే అసహ్యము సులభంగా కలుగుతుంది. నా ప్రపంచమే అటువంటిది. అక్కడే నేను ఉండాలి. అక్కడ ప్రశాంతత ఎంతో కొరవడింది. అయినప్పటికి దానికి బదులుగ మీరందరు ప్రశాంతతలో నివసించాలని నా కోరిక. క్లుప్తంగా చెప్పాలంటే నాకు ఉన్నది యిదే, కేవలం మురికి కాలువలను, కూపాలను చూస్తూ, వ్యధిత హృదయంతో తిరుగుతూ ఉండడం, నేను యీ స్థితిలో ఎంత గాఢంగా చిక్కుకున్నానంటే దానినుండి బయట పడడం నాకు కష్టమవుతుంది. వేరు మాటలలో చెప్పాలంటే ఇది నా జీవితం యొక్క ప్రాథమిక లక్ష్యం అయింది. నా గురువర్యులు ఒకసారి నా స్థితిని గురించి వ్యాఖ్యానిస్తూ మనిషి ఉన్నతంగ ఎంత వెడుతూ ఉంటే అతడి దృష్టిలో నిమ్నత్వం అంత ఎక్కువగా ఉంటుందని అన్నారు. కాని యుగాలు గడచినప్పటికి మానవుడికి అరుదుగ అనుగ్రహించబడే అత్యంత గొప్ప వరము.

## <u>IMPATIENCE ఆతురత, నిర్విరామత</u>

సాధ్యమైనంత తక్కువ కాలములో గమ్యమును చేరవలెనను ఆతురత, నిర్విరామత త్వరితగతిని విజయమును సాధించుటకు తోడ్పడు ప్రధాన అంశములు. మనము నిజస్థితియగు శాశ్వత శాంతిని, అచంచలస్థితిని పొందువరకు క్షణమేని విశ్రమింప రాదు.

ఒకదానియందు గాఢవాంఛ కలిగినప్పుడు సహజముగా దానికొరకే ఆరాటమేర్పడును. కోరినది కైవసమగునంతవరకు శాంతి యుండదు. అందువలన గాఢవాంఛ చాల ముఖ్యమైనది. ఏ తీరుననైనను దానిని అలవరచుకొనవలెను. ఇట్లు శాశ్వత శాంతి ప్రాప్తికి తొలిదశయందే నిర్విరామ ఆతురత మనలో పెంపొందించుకొనవలెను. దేనితో

తెగదెంపులు చేసికొనవలెనో దానినే పెంపొందించుకొనమని నేను చెప్పుట చూడవింతగా తోచవచ్చును. కాని, నిశ్చితముగా త్వరితగతిని విజయము సాధించు మార్గమిదియొక్కటియే, ఈ విధముగా జనించిన నిర్విరామత తాత్కాలికమైనది. అది సాధారణ మానసికావేదనకంటే వేరై సూక్ష్మతరమును, మరింత ఆహ్లాదకరమునై దివ్యశక్తి మనలోనికి ప్రవహించుటకు హృదయ కవాటమును తెరచును. దైవలోకమునకు మన దారిని సుగమము చేయును. నీవొక మనిషిని నీటిలో ముంచినచో అతడు పట్టు విడిపించుకొనుటకు విశ్వ ప్రయత్నము చేయును. నీటినుండి వెంటనే బయటపడవలయునను ఆరాటమతనిప్రయత్నబలమును వృద్ధిపరచుటే యిందుకు కారణము. అతడు నీటినుండి బయల్వెడలునంతదాక విశ్రమింపడు. అదేతీరున తక్షణమే గమ్యము చేరవలెనను తీవ్రతరమగు ఆరాటముతో మూలమున చేయు విశ్వప్రయత్నము అనుభూతి పథమున మన నడకను వేగవంతము చేయును. అంతేగాక సాధ్యమైనంత తక్కువ కాలములో జయము కలిగించును. అదియే సత్వర విజయమునకు సులభతరమును, అతి సమర్థవంతమును అగు మార్గము.

## **IMPEDIMENTS ప్రతిబంధకాలు**

మనం చేయవలసిందంతా ఆ మార్గంలో అవరోధాలైన ముళ్ళు, పొదలను తొలగించి శుభ్రంగా ఉంచడం. మనఃపూర్వక సంకల్పం, తీవ్రమైన భక్తి యీ మార్గాన్ని నిర్మలంగా ఉంచుతాయి. మార్గం నిరాటంకం అయినప్పుడు హృదయం అతనిని ముందుకు నడిపిస్తూనే ఉంటుంది. మనస్సును వెంటాడే విరుద్ధ భావాలే ముఖ్య అవరోధాలు. ధ్యాన ఫలితంగా తాత్కాలిక ప్రశాంతత ఏర్పడితే దాని అర్థం మనం ఒక అడుగు ముందుకు వేసినట్లు. అది కొనసాగుతూ ఉంటే, యీ విరుద్ధ భావాలు అదృశ్యమవడం ప్రారంభమైందని తెలుస్తుంది. అది శాశ్వతస్థితిని పొందినప్పుడు దైవంతో సామీప్య భావం ప్రాధాన్యత వహిస్తుంది.

## **IMPRESSIONABILITY ప్రభావాన్ని కలిగించడం**

ఈ విషయాలు ఏదో ఒక సమయంలో బుద్ధిపై తమ ప్రభావాన్ని తప్పక కలిగి వుంటాయి. అట్లు కాకుండ ఉండటం అనేది అసంభవం. ఉప్పుగనిలోకి ఏది వెళ్ళినా అది ఉప్పుగా అవుతుంది. మన దేశంలో కొన్ని ప్రాంతాలలో నీవు మేధావి వర్గాన్ని కలుసుకునే ఉంటావు. వారు తమ భావాలనే ప్రేమిస్తారు.

## **IMPRESSIONS ముద్రలు**

మనమేపనియైనను హృదయపూర్వకముగ చేసినచో, దాని ముద్ర, మూలముపై బడి బీజరూపమున గురుతులు ఏర్పడి తత్ఫలితము అనుభవించుటచే ఆ గురుతులు తుడిచివేయబడువరకు ఉండును. ఇట్లు కర్మఫలభోగము తప్పనిది. మొదట ఈ ప్రపంచములోనికి వచ్చునపుడు ప్రతివస్తువు ఎంత స్వచ్ఛముగ నుండెనో అట్లే అన్నిటిని స్ఫటికమువలె స్వచ్ఛముగా నుంచుటకు ప్రకృతి ప్రయత్నించును. ఇదియే ప్రకృతి నియమము. ఏ కొద్ది మాలిన్యమైనను దాని ప్రకాశమును కప్పివేయును. ఇదియును ఒక శక్తి యగుటచే ఒక విధమగు ప్రాణమును పొందును. దీనిని మనము చేయు కర్మలతో సంబంధపరతుము. కారణమేమనగా దీనిని మనమే చేయుచున్నామను అహంభావము మనకు గలుగును. ఈ అహంకారమే మన హృదయ ఫలకముపై చెరగని ముద్ర వేయును. ఇట్టి భావములు కొన్ని ప్రోగైనచో అవి పలువిధములగు చుట్టలుగానేర్పడును. దానిలో గల ఊహాజనితమగు ఉష్ణము చురుకుదనమును గల్గించి దానియందు ఒక విధముగ మరుగుటను ప్రేరేపించును. ఇందుచే దానియందలి చైతన్యశక్తి అధికమగునట్టి ప్రవృత్తి దానియందుండును. ఇది ప్రకృతి నియమము. దీనిననుసరించి ప్రతి వస్తువును తన మూలమునకు పోగోరును. ఉష్ణముయొక్క నిరంతర సంయోగము చే దాని సాల్యత దుర్భరమగును. ఆ భారమును వదలించుకొనుటకు అది తన మూలమునకుపోవుట అనివార్యమగును. చిన్న వస్తువులలోనుండి వచ్చిన వస్తువులు సైతము అవకాశము తగినంత యున్నచో వ్యాకోచము చెందును. ఈ పుట్టిన వస్తువులు సహజముగా శక్తివంతములై యుండును. అందుచే వాని విస్తరణ దానికవకాశముగల పరిమాణమును బట్టి శక్తివంతముగ నుండును. ఇట్టి స్థితిలో అది మరియొక మార్గముననుసరించి భోగము కొరకు నియమితమగు ఆవరణములను సైతము ప్రభావితము చేయుచు ఇది బాధ అవకాశములుగల స్థలమునంతయు ఆక్రమించును.

## **IMPULSE ప్రేరణ**

ప్రేరణ ఒక మహోన్నతాత్ముని ద్వారా వస్తున్నట్లయితే అది నిజమైనది అవుతుంది. అప్పుడది ఆ పదం యొక్క కచ్చితమైన అర్థానికి సరిపోతుంది. ఎందువలనంటే, అతడి అస్తిత్వంలోని ప్రతి అణువు అంతిమ స్థితిలో లీనమై పరిపూర్ణ స్థితిని పొంది ఉంటుంది

మన కష్టాలను ఎప్పుడైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్న మన విధానంలో ఉన్న అత్యున్నత స్థాయి కలిగిన మన తోటి జీవులలో ఒకరి నుండి మాత్రమే ఇటువంటి ప్రేరణ కోరబడుతుంది.

**<u>INATTENTIVE</u> <u>అజాగ్రత్త(అశ్రద్ధ)</u>**

ఒక వ్యక్తి చేసే భావనలు లేక యిదివరకే చేసివున్న భావనలు బ్రహ్మాండ మండలంలో తేలియాడుతూ శక్తిగ మార్పును పొందుతాయి. కొన్ని సమయాలలో అవి మనిషి హృదయాన్ని తాకి అతడి సామర్థ్యం, స్వభావాలకు అనుగుణంగ భావముద్రల్ని ఏర్పరుస్తాయి. కాని అతడు వాటిఎడల నిర్లక్ష్య భావంతో ఉన్నట్లయితే వాటి తీవ్రత పోయి అవి యించుమించు ప్రభావ హీనం అవుతాయి.

**<u>INDEBTED</u> <u>కృతజ్ఞతాభావన</u>**

ఎంతో కృపతో నన్ను అనంత సాగరములో యీదునట్లు చేసిన దయామయులైన నాగురువర్యులకు నేను చాల రుణపడి ఉన్నాను. లేనట్లయితే అది కేవలం మరణానంతరమే సాధ్యమై ఉండేది. ఆయన నన్ను దానియందు యింకా ముందుకు తోస్తూనే ఉన్నారు. ఇంతేకాక, ఆయన అనంత సాగరమున తను యీదులాడు మార్గంలో తాను పొందిన దానిని అంతటిని కూడ నాకు అనుగ్రహిస్తున్నారు. ప్రతి సందర్భంలోను పైకి వెడుతూ వుండడం అనంతంగా కొనసాగుతుంది.

నేను చెప్పాలంటే దేవుళ్లు వారిప్పుడు ఏవిధంగా వున్నారో నా గురువర్యులకు నన్ను నేను అర్పించుకోడానికి ముందు కూడ ఆవిధంగానే వున్నారు. కాని నన్ను ఎప్పటికైనా పైకి తీసుకురావడానికి వారిలో ఎవరికి సుముఖత లేకపోయింది. సాధనలో నాకు సహాయం చేయడానికి నా గురువర్యులు మాత్రమే నన్ను ఎంచుకున్నారు. నేను యిప్పుడు ఎవరికి రుణపడి వుండాలి? దేవుళ్లకా లేక నా సమర్థ గురువర్యులకా?

**<u>INDISPENSABLE</u> <u>అనివార్యమైన</u>**

మానవుడు అందుకోగల అత్యున్నత స్థాయి విషయానికి వస్తే, పరమాత్మ కృపతో వ్యక్తి తేజోవలయాలన్నీ దాటి కేంద్ర మండలము (Central Region) లోనికి ప్రవేశిస్తే, అతని శరీరాణువులే శక్తిగా రూపాంతరం పొంది అతనిని అనంతంలోనికి చేరుస్తాయి. అయితే అది అభ్యాసము (సాధన), స్వయంకృషివల్ల మాత్రమే సాధ్యముకాదు. ఉన్నత స్థాయిలలో

పైనుండి క్రిందకు త్రోసే శక్తి పనిచేస్తూ ఉంటుంది. కాబట్టి వ్యక్తి స్వయంకృషితో కొంత పైకిపోయినా క్రిందకు దిగజారుతాడు. అందువల్ల ఉన్నతతర కేంద్రాలలో మన ప్రవేశానికి గురుదేవుల మాస్టర్ సహాయ సహకారములు అత్యావశ్యకములు.

## INDIVIDUALITY వ్యక్తిగత

"మహత్" (Godly Mind) స్థితి నుండి విడివడిన భాగము వ్యక్తిగత మనస్సని (చిత్తమని) పిలువబడును. అది విడివడినదని ఏలయనుకొందుము? ఎందువల్లననగా మార్గము తప్పి వ్యవహరించుచున్న మన వ్యక్తిగత మనస్సుపై మహత్ ప్రభావము లేకుండుట వలననే! మన మనస్సు ప్రాపంచిక విషయములతో నిండి, ఇంతకు పూర్వమేర్పడిన విషయ ముద్రలు మాత్రమే కలిగి, సత్తత్వము నెంత మాత్రమును తెలిసికొనలేము. ఈ ప్రాపంచిక విషయముద్రలు మిక్కిలి శక్తివంతములై మన యింద్రియములపై స్వారీచేయును. పరిసర ప్రాంతములును మనస్సులో స్థానమేర్పరచుకొనును. ఇప్పుడే మనస్సులో ముఖ్యమైనపవిత్రమైన భగద్భావమును జొప్పించితిమేని, ఇంతకు పూర్వముగల విషయముద్రలు పలుచబడ నారంభించి, క్రమక్రమముగ వాని బారినుండి మనము తొలగుదుము. 'మహత్' (Big Mind) స్థితిలోని ప్రభావము కూడ అనుభవింపబడును. ఇట్లే అభ్యాసము చేయుచున్నచో వ్యక్తిగత మనస్సును, చిచ్ఛక్తివంటి దానినిగా తెలిసికొనగలము. నీవెప్పుడేవిధముగ నిశ్చయ భావమును నీ మనస్సులో కల్గియుందువో, అప్పుడా మనస్సు యొక్క వ్యక్తిత్వము పోయినట్లుగా భావింపుము.

## INDUCEMENT ప్రేరణ

నీవు నిజమైన పెద్ద మనిషివని నాకు పూర్తి విశ్వాసముంది. అందువలన నిన్ను ఎవరైనా తమకొరకు దేనినైనా చేయమని అర్థిస్తే, దాన్ని చేయడంలో నీకు నష్టం లేనట్లయితే, నీవు అందుకు తప్పక అంగీకరిస్తావని భావిస్తాను. ఇది మానవ కర్తవ్యంలో ఒక భాగం కూడా. అందువలన నేను నిన్నందుకు అర్థిస్తున్నాను. నా ప్రార్థనను అంగీకరిస్తావని ఆశిస్తున్నాను. అది నాకు లాభదాయకం, నీకు నష్టం లేనిది. నువ్వు పూజ చేయడం లేదు. నేను కూడా నన్ను చేయమని చెప్పినవిధంగా పూజ చేయడం లేదు. కనుక ఈ విషయంలో మనిద్దరం సమానంగానే ఉన్నాము. సమంగా పాపం చేస్తున్నాము కూడా. పూజ చేసేటట్లు ప్రోత్సాహం కలిగించే అనుభవం ఏదో ఒకటి నీకు తప్పకుండా కలగాలని అంటున్నావు. కానీ నేనుకూడా ఎటువంటి పూజను చేయడం లేదు. అందువలన నా కోసం

చెప్పిన విధంగా నేనే దైవంపై ధ్యానం చేస్తున్నట్లు సుమారు అర్థగంట సేపు ఆపకుండా భావించవలసిందని నిన్ను అర్థిస్తున్నాను. ప్రియ సోదరా! నా కోసం ఈ స్వల్ప సేవను నీవు చేయలేవా? నా ప్రార్థనను మన్నించి నాకు తప్పక ఉపకారం చేస్తావని ఆశిస్తున్నాను. నీ చికాకు స్వభావం నిన్ను బాధిస్తున్నట్లు చెప్పావు. అది నీ హృదయంలో పైకి లేస్తున్న చిన్న చిన్న అలల ఫలితంగానే జరుగుతోంది. నీరు ప్రశాంతంగాఉన్నప్పుడు ఇవి మాయమవుతాయి."విలపించే ఓ హృదయమా! నీ అలలలోకి లోతుగా మునిగి చూడు. అప్పుడు అక్కడ వుండేది నీవు మాత్రమే. అక్కడ నది వుండదు, ఒడ్డు ఉండదు."

నేను ఉద్యోగంనుండి విరమించాను. ఇప్పుడు ఇకమీదట నేను ఆ ప్రభువుకే సేవకున్ని. ఆయన సేవ మాత్రమే నిజానికి లాభదాయం, శ్రేయస్కరం. మీరందరూ ప్రేమ భావంతో ఆయనతో సంబంధాన్ని నిలిపి వుంచుకోవాలని నా కోరిక. నీవు కూడా దానినే కోరుతున్నావు. అది చాలా మంచిది. అదృష్టవశమున ఈ కోరిక ఎప్పటికైనా వెళ్ళి ఆదిమూలంతో కలిసినట్లయితే అప్పుడు ప్రతి కోరిక అంతమవుతుంది. ఈ సంబంధాన్ని యింకా యింకా వృద్ధి చేసుకోవాలి. సాధనలన్నీ ఆ లక్ష్యం కోసమే ఉద్దేశించబడ్డాయి. మన కోరికలు అశాశ్వతమైన ఈ ప్రపంచంవైపు తిరిగినప్పుడు, అవి వినాశనానికి కారణమవుతాయి. వాటి ప్రవాహం పరమార్థం వైపు మళ్లినప్పుడు అవి మనల్ని తప్పక ఉజ్జీవింపచేస్తాయి. నీకు స్థిరత్వం కలిగేటట్లుగ నేను ప్రార్థించాలని కోరుతున్నావు. నా ప్రార్థనలు నోటి ద్వారా కాని, వ్రాతమూలకంగా కాని మాటలద్వారా మాత్రమే నిన్ను చేరగలవు. కాని కన్నీళ్ళ కళ్ళనే ముత్యాలతో పొదగబడిన నా హృదయమనే రత్నాల హారాన్ని నీకు అందించాలని నా కోరిక. అది నీలో పెనుతుఫానును సృష్టించుగాక! ఇక్కడ పెనుతుఫాను అన్నది ఎప్పుడో ఒకనాడు తప్పకుండ సముద్రానికి తిరిగి వచ్చే నదీతరంగాలకు వర్తిస్తుంది

## <u>INERTIA జడత్వం</u>

ప్రగతి యొక్క ఉన్నత దశలో నియమ ప్రకారం నిత్యాభ్యాసం చేయడం దాదాపు అసాధ్యమవుతుంది. ఆ స్థితిలో అభ్యాసి దైవంతో తన సంబంధాన్ని సజీవంగ ఉంచుకున్నట్లయితే అతడి అభ్యాసము దానంతట అదే తెలియకుండానే ఎటువంటి ప్రయత్నము లేకుండానే జరిగిపోతుంది. శ్రద్ధ విశ్వాసాలతో ముందుకు వెళ్ళుతున్నట్లయితే మన సంస్థలో ప్రతి అభ్యాసి విషయంలో యిదే జరుగుతుంది. ఉన్నతమైన లయావస్థను పొందినప్పుడు మార్గదర్శకత్వం దానంతట అదే అతడికి లభిస్తుంది. అచేతన స్థితి (దీనిలో అభ్యాసి తాను మృతిని పొందిన వానివలె అనుభూతి

చెందుతాడు) ఒక ఆధ్యాత్మిక స్థితి ప్రజలు దానిని ఆధ్యాత్మికత యొక్క అంతిమ స్థితిగ తీసికొనినప్పటికి, నిజానికి అది ఆధ్యాత్మికత యొక్క ఆరంభమని భావించవచ్చు. ప్రతిఒక్కరు దానిని కాంక్షించి దానితో అనుగ్రహింపబడాలని నా కోరిక.

## <u>'I'NESSనాది అనే తత్వం</u>

ఈ పరతత్వమును చేరు మార్గమును గురించి ప్రస్తావిస్తూ ఋషులు ఇలా చెప్పారు “ఆవల మరీ ఆవల". ఇలా మనము చెబుతుండగా, అంతా బాగానే వున్నట్లనిపిస్తుంది. అయితే మనము ఆచరించ ప్రయత్నించినప్పుడు, విషయాలు కొంత క్లిష్టతరమవుతాయి, ఎందుకంటే తగినంతగా తయారుగాలేము. మన అభ్యాసాన్ని శ్రద్ధగా చేసినప్పుడు 'నేను' అనే చైతన్యము దూరముగాను దగ్గరిగానూ వుంటూ చివరికది సైతము మాయమగును. ఎల్లప్పుడూ మనకు కనిపించు సాధారణ తప్పిదము ఏమిటంటే, అందరూ 'నేను'ను శతృవుగా భావిస్తారు. అది ఒక విరుద్ధ భావము. అది మన ప్రయత్నాన్ని మరీ కఠిన పరుస్తుంది, గమ్యాన్ని చేరుటకు వీలులేకుండా చేస్తుంది. మనము 'నేను'ని గురించి ఆలోచించునప్పుడు, అది మన ఆలోచనా శక్తివలన మరీ దృఢపడుతుంది, యీ ఆలోచనాశక్తి ఏకాగ్రత వలన ఏర్పడినది. 'నేను'ని మరిచిపోవటానికి ప్రయత్నించండి, అది ఎంతో సహాయకారి కాగలదు. ఒకసారి దివ్యత్వము ప్రకాశించినచో, జీవితము పట్ల నిరాసక్తత తొలగిపోతుంది. గతమును నిర్మూలించడ మనేది సహజమార్గములో ఒక భాగము.

## <u>INFINITYఅనంతత్వం</u>

తరువాత స్థితిలో, పరిమితత్వ భావము తొలగింపబడి మనము అనంతత్వంలో నిమగ్నం కాగలము. ఇప్పుడు మనము సరియైన మార్గంలోనికి వస్తాము. మనస్సునుండి పరిమితత్వంను తరిమివేసినపుడు దారి సుగమమవుతుంది. మనం అనంతంలో అనంతంవైపు ముందుకు సాగుతాము. ఫలితంగా అనంతత్వ భావన కూడ వుండదు. ఇప్పుడు సత్త్వము ఉదయిస్తుంది. ఇంకా ముందుకుపోయి మనము సత్వంలోనికి ప్రవేశించినచో 'దర్శనము' మొదలవుతుంది. అయితే ఇది అంతము కాదు. ఇంకా ముందుకు పోవాలి. ఇది కాదు, ఇది కాదు ('నేతి నేతి).

మనము చిట్ట చివరకు అనంతత్వములోనికి ప్రవేశించవలె కాబట్టి మన ప్రగతిని సూచించే గుర్తు ఏదీ ఉండకపోవచ్చు. ఏదో విధముగా మనము మానవుడు చేరగలిగిన అత్యున్నత మజిలీని లెక్కలోనికి

తీసుకోగలిగితే, అప్పుడు, అదే మనకు మార్గము పొడవునా దారి చూపుతుంది. అనంతత్వ నిజతత్వాన్ని మనకు అందివ్వగల గురుదేవులను పరమాత్మ మనకు పంపుతాడు. ఆ విధంగా గాక వ్యక్తి నిజమైన సత్ తత్వాన్ని గురించిన భావనను సరిగా గ్రహించనిచో అతను తన సాధనకు చేపట్టే మార్గాలు, పద్ధతులు అతని ప్రగతికి ప్రతిబంధకాలుగానే నిలుస్తాయి. అందువల్ల తప్పనిసరిగా విజయం కలగాలంటే ధ్యేయాన్ని ప్రాప్తింప చేసుకోవాలనే గాఢమైన తపన కలిగి ఉండుట ఒక్కటే అవసరము. అదే గురుదేవుని నీ గడపవద్దకు తెస్తుంది.

## INFLUENCE పలుకుబడి

దైవం యొక్క ఏకత్వంలో మనకు విశ్వాసం లేదు. మనం కొంత పరిసరాల వలన ప్రభావితమవుతాం, కొంత సాంగత్యం వలన పాడవుతాం. పాశ్చాత్య నాగరికత ప్రభావం కూడ కొంత వరకు ఉంది. ఆ విధంగ యిప్పటికే పతనం అయినాము. తప్పుడు ఆధ్యాత్మిక శిక్షణ మన పతనాన్ని పూర్తికావించింది. ఫలితంగ ఆధ్యాత్మికతనుండి మనం వేలాది మైళ్ళ దూరం విడిపోయాము.

## INNER VOICE అంతర్గత స్వరం

కాబట్టి ప్రస్తుత ప్రాపంచిక జీవనమునకు చక్కగా సరిపడు ఆధ్యాత్మిక శిక్షణయే సామాన్యుల ఆధ్యాత్మికాభివృద్ధికి వలసిన ఏకైక విషయము. అది దురదృష్ట వశమున ఇంతవరకు నిర్లక్ష్యము చేయబడినది. అట్టి శిక్షణ కోసము పలువురి విషయమున వేరొకరి సహాయము అవసరమై యున్నది. ఆ సహాయము గురు ముఖమున లభించును. అతడే మన భాగ్య నిర్ణేత. ఈ సహాయము అందిన వెంటనే ఆధ్యాత్మిక జీవితము జాగృతమయి, ఉన్నత మానసిక శక్తులు మన వృద్ధికి దోహద మొనర్చునట్లు ఉద్బోధితములగును.
అట్టి ప్రేరణ, మన కష్టములను ఎప్పుడైనను పరిష్కరించుటకు సన్నద్ధుడై, మనకు అందుబాటులో వున్నవాడై, మన సహచరులలో ఒకడై మహోన్నత మానసిక శక్తిసంపన్నుడైనట్టి యతనినుండియే పొందనగును. దేవుళ్ళను గాని, క్షుద్ర దేవతలను గాని గురువులుగా భావించి, శరీర ముక్తజీవులను గురువులుగా స్వీకరించి, ప్రేరణా దర్శకత్వముల బడయగోరుట పెక్కు సందర్భములలో చాల ప్రమాదకరము. ఎవరు తమ అంతర్వాణినుండి దర్శకత్వము లభించు చున్నదని అందురో వారి విషయము కూడ అట్టిదే. అంతర్వాణికి ఎక్కువ ప్రాధాన్యము ఇచ్చు వారిని నేను చూచి యున్నాను. మనస్సునందు జనించెడి సమస్త వివాదాస్పద విషయములందును చక్కని మార్గదర్శి యదియని వారు తలతురు. అంతర్వాణియను దానిపై

ఆధారపడి, ఆధ్యాత్మిక రంగమున తప్పుదారి పట్టిన వారి ప్రత్యక్ష ప్రమాణములున్నవి. వాస్తవముగా వారేది అంతర్వాణియని, శరీర ముక్తజీవునినుండి ప్రేరణయని భావింతురో అది కేవలము వారి శిక్షణలేని మనస్సు యొక్క నాటకము. ఈ అవాంఛనీయాచరణము కొంతకాలమనుసరించినచో మనస్సు యోగ్యతకు మించిన శక్తియు, మితిమీరిన చురుకుదనమును కలదై, తానే ప్రశ్నించుకొని తానే సమాధానమిచ్చుకొనుటకు మొదలిడును. దీనిని ప్రజలు యోగానుభవము నందొక దశయనియు, తాము శరీర ముక్త జీవులతో పరస్పరము సంభాషింపగల శక్తి గడించితిమనియు అపార్థము చేసికొందురు. నిజముగా వారు దానికి చాలా దూరమందున్నారు. నిస్సందేహముగా అంతర్వాణి ఎన్నడును తప్పుదారిని పట్టనీయదు. కానిదానిని తెలుసుకోగల అభివృద్ధిని పొందియున్న వారు ఎందరున్నారు? అంతర్వాణిని అనుసరింతుమని గొప్పలు చెప్పుకొను వారిలో పెక్కుమందికి అది వినబడదు. వారు కేవలము మానసిక విచిత్ర ప్రవర్తనా వైఖరి చేత వెర్రి వారలగుచున్నారు. ఆ మనస్సు తనకు తానే దేనినైనను సృష్టించగలదు. అది భయంకర పిశాచములను కూడ వారి దృష్టికి తేగలదు; వృక్షములనుండి శిలలనుండి వింత శబ్దములను వారిచే వినజేయగలదు. దీనికంతకు క్రమశిక్షణారహితమును, మలినసహితమును అగు స్థితియందున్న మనస్సు యొక్క కార్యకలాపములే మూలము. మలవిక్షేపావరణములు అనెడి పొరలను తొలగించి, మనస్సును పరిపూర్ణ సమత్వస్థితికి తెచ్చిన గాని అంతర్వాణి ప్రేరణ గాని, దర్శకత్వముగాని అర్థరహితము. అంతర్వాణి అనుసరించెదమనియు, శరీరముక్తజీవుడి బోధనలనునుండి స్వీకరింతుమనియు డాంబికములు పలుకు పెక్కుమంది ఒనర్చునది నిజముగా వికృతమును, క్రమశిక్షణా రహితమునైన వారి మనస్సుల ఆజ్ఞలను శిరసావహించుటే. అది కేవలము భ్రమ. మనము ఈ దురభ్యాసమును అలవరచుకొంటిమేని అధోగతి పాలగుదుము. అది ఎడతెగని మానసిక వ్యసనములకు, ఉపద్రవములకు దారితీయును.

భక్తులనబడు వారిలో ముఖ్యుడగు నొక పెద్ద మనిషిని నేనెరుగుదును. అతడు తాను రామాయణ కర్తయగు తులసీదాసుని గురువుగా చేసుకొని, అతని ఆత్మతో ప్రత్యక్ష అనుబంధాన్ని సాధించితినని బహిరంగముగా చెప్పుచుండెను. అతడు తానేదో సాధించితినను సంతోషముతో ఉబ్బిపోవుచు కొంతకాలము గడిపెను.

అటు తర్వాత అతనికిని స్వర్గవాసియగు అతని గురువుకును మధ్య పొందిక తప్పెను. అది త్వరలో తీవ్ర కలహమాయెను. అందువలన నిరంతరము అతడు మానసికముగా ప్రహతుడును, పీడితుడయ్యెనని

అతడే చెప్పుచుండెడివాడు. తన్మూలమున మానసిక సమత్వము చెడి, అతడు మిగుల దుఃఖభాగుడాయెను. అతని ఆ దుఃస్థితి రెండు సంవత్సరముల తీవ్ర పరిశ్రమ చేతగాని తొలగిపోలేదు. అప్పుడతడు అదంతా భ్రమయని, ఆత్మవంచనయని, తాను తులసీదాసుని ఆత్మనుంచి వచ్చిన ప్రేరణయని అనుకొన్నదంతయు నిజముగా తన క్రమశిక్షణారహిత మగు మనస్సు యొక్క యింద్రజాలమని గ్రహింపగల్గెను. దుఃఖ భాజనస్థితి తొలగిపోయినందున ఇప్పుడతడు శాంతి నిశ్చలతలు మరల అనుభవించుచున్నాడు. వాస్తవమునకు అంతర్వాణియనగా పరిపూర్ణ పరిశుద్ధస్థితియందున్న మనస్సు యొక్క వాక్కే. మనస్సుననున్న మాలిన్యములను శుభ్రపరచి, పరిపూర్ణ ప్రశాంత సమత్వస్థితికి కొనివచ్చిన గాని అది ఎన్నడును అంతర్వాణిని ప్రతిధ్వనింపజాలదు. నిజానికి పరిశుద్ధ మనస్కుని విషయమున అంతర్వాణియే సదా మాట్లాడును. అతనికి ఉన్నత స్థితులను పొందిన ముక్తజీవుల నుండి ప్రేరణ సంతత ధారగా ప్రవహించును. ఈ విధముగా అది కడు అపాయకరమును, పెక్కు సందర్భములందు దారుణ పరిణామములకు దారితీయునట్టిదియు అనుట స్పష్టము.

## <u>INSPIRATION ప్రేరణ</u>

అంతః ప్రేరణ ఆ దివ్య భాండారం నుండి వస్తుందా, మూలమునుండి వస్తుందా లేక మరే యితర స్థితినుండైనా వస్తుందా అనే ప్రశ్న అస్పష్టమైనదిగ కనబడుతోంది. దానికి సమాధానంగ, నేను నిన్ను శ్వాసకోసం గాలిని ఏ పొరనుండి పీలుస్తున్నావని అడిగితే నువ్వు సరైన సమాధానాన్ని యీయలేవు. నిజానికి యీ ప్రశ్నకు సమాధానం సహజమార్గ తత్వాన్ని అంతటిని విశదీకరిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రేరణ రావడం అనేది మూలమునుండి అవ్వనీయండి లేక యింకే యితర స్థితినుండి అవ్వనీయండి అది అన్వేషకుడి వ్యక్తిగత సామర్థ్యం పై ఆధారపడి ఉంటుంది. ప్రత్యక్ష పరిశీలన ద్వారానే దీనిని నిజంగా నిర్ణయించడం సాధ్యం అవుతుంది. బహుశః వేదాలు దానికి ఏదో సూచనను యిస్తాయి. కాని పండితులు చెప్పిన అనేక వ్యాఖ్యానాలు, భాష్యాలు విషయాలను ఎంతోహీనంగ జటిలం చేసాయి. అందువలన ఎటువంటి కచ్చితమైన నిర్ణయానికైన రావడం చాలకష్టం అవుతోంది. ఫలితంగ అంతిమ పరిష్కారాన్ని యింకా కనుక్కోవలసి ఉంది. నిజానికి సమస్యను విజయవంతంగ పరిష్కరించడానికి కావలసింది సాధనపూర్వక ప్రయత్నంతో కూడిన జీవితం మాత్రమే. దురదృష్టవశాన్న, దీనిని సాధించకుండానే జనులు పరిష్కారాలను సూచిస్తూ ఉంటారు. బహుశః దీని కన్న మహా హాస్యాస్పదమైనది మరొకటి ఏదీ ఉండదు.

## INSTINCT సహజాత ప్రవృత్తి

గురువర్యులచే పరిమితులు విచ్ఛిన్నం చేయబడినప్పటికీ, మానవత్వ భావం యింకా పోదు. సహజ స్వభావం తుది వరకు ఉంటుంది. సహజ స్వభావం (instinct) కూడా లీనమైతే మనిషి ఒక్కసారిగా దేహాన్ని పరిత్యజించాలి. అందుచే ఆ స్థితిలో అతడు పరిస్థితిని అనుసరించి ఇహపరాలు రెండింటిని గమనిస్తూ ఉంటాడు. అందుచే, అనంతత్వాన్ని పొందడానికి అనంత దృష్టి ఉండటం అవసరం. దాన్ని సిద్ధించుకోవడానికి అనుసరించే పద్ధతి కూడ సక్రమమైన పద్ధతి అయివుండాలి.

## INSTRUMENT పరికరము

"దైవానికి మనస్సు లేదు. సత్ తత్వంతో కలపడానికి పరిణతి పొందిన మానవ మనస్సు అవసరం అవుతుంది". ఈ సందర్భంగా నేనింకో విషయం చెప్పవచ్చు. దైవానికి (బ్రహ్మము) కనుక మనస్సు ఉన్నట్లు భావిస్తే ఆ మనస్సుకు కార్య నిర్వహణ కూడ ఉండి తీరాలి. అప్పుడు దైవం (బ్రహ్మము) కూడ తన స్వీయ చర్యల ప్రభావానికి లోనుకావలసివస్తుంది. కాని ఆయన అటువంటి ప్రభావాలన్నిటికి లోనుకాని సర్వ స్వతంత్రుడని సర్వే సర్వత్రా అంగీకరించబడింది. అనగా మనస్సుయొక్క కార్య నిర్వహణ అక్కడ లేదని అర్థం. ఇది చివరకు మనస్సే లేదనడానికి సమానం అవుతుంది. దైవాన్ని గురించి అనేక అభిప్రాయ భావాలు ఉన్న కారణంగా మాత్రమే, ఈ ఆలోచనలో ఈ చిక్కు ఉత్పన్నమైంది. దైవాన్ని గురించి మాట్లాడేటప్పుడు దైవమంటే పరిపూర్ణస్థితిలో ఉన్న బ్రహ్మమని, సర్వాతీతుడని, శక్తికి, చలనానికి, చైతన్యానికి, ఆఖరుకు మనస్సుకు కూడా అతీతుడని నా భావం. ఇప్పుడు ఏ మానవ మనస్సు ద్వారా అది పనిచేస్తుందో, ఆ మనస్సు పూర్తిగా అభావం కావింపబడి వ్యక్తిగతంగ తనదైన కార్య నిర్వహణను కలిగి ఉండదు. దాని మాధ్యమం ద్వారా కార్య రూపంలోకి వచ్చేవి అన్ని దైవసంబంధమైనవే. అందుచేతనే అది దైవానికి పరికరంగా ఉపయోగపడుతుంది.

మనిషి ప్రకృతి యొక్క పనిముట్టు. అతడు అపార శక్తిని కలిగి ఉన్నాడు. ఆ శక్తి వినియోగానికి అవసరమయ్యే పరికరాలు కూడా అతనికి ఉన్నాయి. అద్భుతమైన ఆ అపరికరమే మనస్సు. అది కేవలం మనిషి సొత్తు. మనం పూజించే దేవుళ్ళకు సైతం మనస్సు లేదు. అయితే జంతువులకు మనస్సు ఉందని అంటారు. కాని దాని స్వభావమే వేరు. సంపూర్ణ సజీవ చైతన్యంకల మనిషి యొక్క మనస్సుతో పోలిస్తే అది ఒక

జడస్థితిలో వుంటుందని చెప్పవచ్చు. మనస్సుకు మూలం ప్రథమ "క్షోభ". ఆ క్షోభ సృష్టి నిర్మాణం కోసమై దైవసంకల్పం ఫలితంగా ఏర్పడింది. మానవ మనస్సు యొక్క నిజ స్వభావం అటువంటిది కావున దానిని ఈ కపట గురువులు మానవునికి అత్యంత ప్రమాదకరమైన శత్రువుగా ప్రకటించి తీవ్ర పద జాలంతో దూషించుట ఎంతో అప్రతిష్ఠకరమైన విషయం. దాని యదార్ధ విలువను, గొప్పదనాన్ని వారు పరిగణించరు. అన్నింటిని కార్య రూపంలోకి తీసుకువచ్చే సాధనం వాస్తవానికి అది మాత్రమే. క్షోభ రూపంలో అవతరించినది అదే దివ్య శక్తి. మనిషి యొక్క చిన్న సృష్టిని ఇప్పుడు ఉనికిలోకి తీసుకువచ్చినది సూక్ష్మ రూపంలో ఉన్న అదే శక్తి. ప్రతి వస్తువు మూలంలో అదే శక్తి పనిచేస్తోంది. ఇప్పుడు ఆ శక్తి ఎవరిది? అది దైవానిదా? లేక మానవునిదా? సమాధానం సులభమే. దైవానికి మనస్సు లేదు కావున అది నిస్సంశయంగా మానవునిది. దైవానికి మనస్సు ఉంటే ఆయన కూడ సంస్కార ప్రభావానికి లోనయి ఉండేవాడు. అందువలన తప్పనిసరిగా మానవ మనస్సే మూలంలో పని చేస్తుంది. మానవ మనస్సు అది చేసే చెడును గురించి చాలా వింటూ ఉంటాము. కాని అదంతా ప్రస్తుతం దిగజారిన దాని స్థితికి సంబంధించింది కావచ్చు. నిజానికి, మనస్సు తమ అసలు స్వభావాన్ని కోల్పోయేటంతగా మనమే పాడు చేసాము. అందుచే అది మనకు ఎడతెరపిలేని బాధలకు ఆలవాలంగా తయారయింది. ఆ విధంగా అది ప్రకృతి యంత్రాంగం యొక్క సక్రమ కార్య నిర్వహణకు సహాయపడక పోగా, కేవలం ఒక ఆటంకంగాను, అవరోధంగాను పని చేస్తోంది. అందువలన సర్వ అనర్థాలకు కారణంగా భావించబడే మనస్సును సరిగ ఉపయోగించినట్లయితే అదే ఏకైక నివారణోపాయం అవుతుందనే నిర్ణయానికి మనం వస్తాం.

## <u>INTELLECTUALITY మేధస్సు</u>

ఆనందమయజీవితం గడపడం ఎలా? అనేది ప్రస్తుతము ప్రపంచం ముందున్న ప్రశ్న. సూర్యునికి వెన్నుజూపి ముందుకు పోయినప్పుడే సమస్య వస్తుంది. బుద్ధిబలము తన సంకుచిత పరిధిలోనే పనిచేస్తుంది. ఎప్పుడైనాసరే మనము విశాలదృష్టితోనే వస్తువులను గమనిస్తూ దాని పరిధిని అది అధిగమించేటట్లు దానిని విశాలతరము చేయాలి. పరిధి దాటబడగనే నీవు పరతత్వాన్ని ఆలింగనం చేసు కునేందుకు అవసరమైన ఆవిష్కారం నీలో కలుగుతుంది.

## <u>INTER-COMMUNE అంతర్- సంభాషణలు</u>

ఈనాడు ఉనికిలో ఉన్న యుగపురుషునితో సంసర్గమును సాధించి సంభాషింప కోరుతున్నావని అంటున్నావు. మంచిదే. అందుకు పద్ధతిని నేను నీకు యిదివరకే చెప్పి ఉన్నాను. దానికి దైవాన్ని మనఃపూర్వకంగ ప్రార్థిస్తూ కొంతసేపు ధ్యానంలో కూర్చోవాలి. ఆ యుగపురుషుని భౌతిక రూపము నీ దృష్టికి రావచ్చు. నీ భౌతిక నేత్రాలతో ఆయనను చూడవలెనని కోరిక ఉంటే, ఆయనను గుర్తించాలనే తీవ్ర ఆతృత నీకు ఉన్నట్లయితే అది కూడ సాధ్యమవుతుంది. కాని తగినంత పురోగతిని సాధించిన తరువాత ఆయనతో మాత్రమే సంసర్గించడం (Inter-communing) సాధ్యమవుతుంది. ఆయనను ఎక్కడ అన్వేషించాలనే నీ ప్రశ్నకు సరిగ్గా నీకు పైన అని మాత్రమే చెబుతాను. లేకపోతే నీ భావనా ప్రవాహము ఎంత అత్యున్నత స్థాయివరకు ప్రవహిస్తుందో అక్కడనే అన్వేషించాలని చెబుతాను. “దయ చేసి ఆయనను నాకు చూపండి,” అని కూడ నీవు భావావేశంలో అడగవచ్చు. దానికి నేను చెప్పవలసిందేమిటనగా, నా ఆలోచన యిప్పుడు, యిదివరకు కూడ సదా ఆ విధంగా చేయడానికే మొగ్గి ఉంది. ఆ యుగపురుషుని దర్శనము, దాని ప్రభావాలన్నిటితో కూడ నీకు సాధ్యమయ్యేటట్లు చేయడానికి నేను ప్రయత్నిస్తున్నాను.

ఇచ్చట మూడు స్థానములు గలవు. ఒకటి పైన, రెండవది క్రింద, ఆ రెంటి మధ్యలో నెక్కడో యొక చోట మూడవది యుండును. పై స్థానము రెండవ పటములో ‘A’ అనియు కిందస్థానము ‘B’ అనియు గుర్తింపబడినవి. అచ్చట వివిధములైన మానసిక వృత్తులు (Vrittis), బీజములు సుడివడి యుండును. A, Bల మధ్య నొకస్థానము గలదు. కొంత రాజయోగాభ్యాసానంతరము, దానినొక్కినట్లయిన, ఉత్తమ లోకములందున్న విముక్తజీవులతో సంభాషించ గలవు.

## <u>INTEREST ఆసక్తి</u>

నేను ఖచ్చితంగా చెప్పలేను. ఒకవేళ ఉంటే, యీ విషయాలు వారిలో స్వతస్సిద్ధంగానే వృద్ధిపొంది ఉండాలి. అందుకు వారి హృదయాలలో ఆసక్తి ఉండి తీరాలి. సాధకుడు ఆ లక్ష్యానికి దృఢంగా కట్టుబడి ఉన్నట్లు అతడికి అనిపించినప్పుడు మాత్రమే ఆ ఆసక్తి పెంపొందుతుంది.

## INTRICACIES చిక్కులు

మనము మనలో సమతను పునరుద్ధరించుకున్నాము అని చెప్పడం ఎంత సులభం! అది సులువైనదని అనడంలో సందేహం లేదు, కాని దానిని సాధించి చూపడం చాల కష్టం, ఎందుకంటే: అసమత్యస్థితిలో మనము అనేక చిక్కులను సృష్టించుకున్నాము.

## INTRODUCTION పరిచయం

మన సంస్థలో తొలి ప్రయత్నంలోనే అభ్యాసిలోనికి సత్ తత్వం ప్రవేశ పెట్టబడుతుంది. ఆతర్వాత అతడి పురోభివృద్ధికిది ఒక విత్తనంగా అవుతుంది. గురువర్యులు దానిని జాగ్రత్తగా కనిపెడుతూ ఉండడంవలన అది ప్రతికూల పరిస్థితుల ఉష్టతీవ్రతకు లోనుకాకుండ వృద్ధి అవుతూనే ఉంటుంది. కాని మీ సతతస్మరణచే దానికి నీరు పోసి తడుపుతూ ఉండడం మీరు చేయవలసిన పని. ఆధ్యాత్మికతలో నిశ్చయంగా సత్వర అభివృద్ధినిచ్చే ఏకైక సాధనం అదే.

మన లక్ష్యాన్ని పొందే వరకు ఒక్కక్షణం కూడా విశ్రమించక, వేగంగా ముందుకు పోతూవుండాలి. మనకు సరైన మార్గం దొరికినప్పుడు, దానినే దృఢంగా అంటిపెట్టుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోను దానినుండి దూరం కాకూడదు. అన్ని రకాల స్థూల విధానాలను యాంత్రికమైన అభ్యాసాలను విసర్జించాలి మనం దిన దినమూ తేలిక. అవుతున్నామని గమనిస్తే అత్యంత సూక్ష్మం, తేలిక అయిన దాని వైపుకు సక్రమంగా పురోగమిస్తున్నామని తెలుసుకోవాలి.

## INTUITION దివ్య మనస్సు ,దివ్య దృష్టి

మన తర్కం ద్వారా సత్ తత్వాన్ని చేరుకోవడం అసాధ్యం. వాస్తవానికి సత్ తత్వం భావాతీత ప్రజ్ఞకు సంబంధించిన (వాజాని) విషయం. ఇది పూర్తిగా నిజం. సూఫీలు (ముస్లిం తత్వవేత్తలు) సహజ జ్ఞాన స్థితియైన "వాజ్ దాని"నే నిజస్థితి అని భావిస్తారు. తాత్వికులు దీనికన్నా యింకా ముందుకు వెళ్ళారు. వాజాదా న్ అనేది ఎట్లయినను భౌతిక పదార్థంతో సంబంధం ఉంది. దానిలో "నేను" అనే భావం దాగి ఉంది. వాస్తవానికి దీనికి అతీతంగా ఉన్న స్థితినే నిజస్థితి అని అనాలి. తర్కజ్ఞానం దాన్ని చేరడం సాధ్యం కాదు. వ్యక్తిగత మనస్సునుండి వ్యక్తిగత అస్తిత్వం వెడలి పోయినప్పుడు కేవలం మనస్సే మిగిలి ఉంటుంది. అదొక్కటే ఉంటుంది. అప్పుడు దాన్ని మహత్ అని అనవచ్చు. కేవలం అది మాత్రమే ఆత్మయొక్క యదార్థ స్థితిని

దృష్టికి తీసుకు వస్తుంది. నీవు ఆ రెండవ విషయానికి ఎంత మేరకు ప్రాధాన్యతను యిస్తావో అంతవరకు తర్కం వెళ్లగలదు.

**<u>INVENTION / INNOVATION</u> <u>ఆవిష్కరణ</u>**

గురువుగారైన, ఉత్తరప్రదేశ్లోని ఫతేఘడ్ కు చెందిన సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ గారు కనిపెట్టిన అత్యద్భుత విషయము. దీనిని అభ్యాసము చేయుటకు, దానిలో ప్రవేశించుటకు వారు వీలు కల్పించిరి. ఆధ్యాత్మిక చరిత్రలో నింతవరకూ అంతర్ దృష్టి ప్రసరించినంత మేరలో విషయము ఎప్పుడును కనిపెట్టబడలేదు

నా పూజ్య గురువర్యులు కూడ యీ విధానాన్ని ప్రస్తుత కాలావసరాలకు అనుగుణంగా మార్పు చేసారు. ఆధ్యాత్మిక రంగంలో వారు చేసిన అత్యద్భుత పరిశోధన ఆయన చెప్పినట్లు అభ్యాసి కేంద్ర మండలాన్ని చేరుకోడానికి సంబంధించినట్టిది. నేను నా సమర్థ గురువర్యుల అడుగుజాడలలోనే నడుస్తున్నాను.

మానవుడు కేంద్రమండలంలో ప్రవేశించడం, తన జీవితకాలంలోనే అందులో దులాడడం అసాధ్యమని యింతవరకు తెలియబడుతోంది. భౌతిక దేహంతో ఆ విధంగా చేయడం కలలో కూడ శక్యం కాదని భావించబడింది. ఫతేఘడ్ వాస్తవ్యులైన నా మహోన్నత గురువర్యులు సమర్థగురు మహాత్మారామచంద్రజీ వారి అత్యంత మహత్తరమైన నూతన పరిశోధన వలన అది సాధ్యం అయింది. ఆయన యీ ప్రపంచంలో తన భౌతిక అస్తిత్వాన్ని కొనసాగిస్తూ ఆ అత్యున్నత స్థానంవరకు తన ప్రవేశాన్ని సిద్ధింపజేసికొన్నారు. ఇతరులకు కూడ దానిని సాధించడం సాధ్యమైనది గాను, ఆచరణ యోగ్యమైనది గాను చేసినటువంటి ప్రప్రథమ పురుషుడు ఆయన.

అభ్యాసి తన నిత్యాభ్యాస క్రమాన్ని పాటించకపోయి నప్పటికి కూడ, గురువు యొక్క ప్రాణాహుతి శక్తి సహాయంతో పరిపూర్ణత్వము యొక్క చిట్టచివరి హద్దు వరకు యీ దశలను అతడు దాటగలుగుతాడు. అందుకు అతడు గురువుకు నిజంగా సహకరించాలి.

కాని సామాన్యంగ ఆ స్థితిని అంతటిని ఒక్కసారిగ సంపూర్ణ క్రియారూపంలోకి తీసికొనివచ్చినట్లయితే, అతడి నరాలు, కండరాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉంది. ఈ ప్రక్రియ సహజమార్గ విధానంలో అభ్యాసికి ఎటువంటి శారీరక ప్రమాదము కలుగకుండ ఉండే విధంగా

పూర్తిగా సురక్షితం చేయబడింది. మన సమర్థ గురువర్యుల మహోన్నత నూతన పరిశోధనలలో యిదొకటి. ప్రక్రియ అభ్యాసిపై చాల మృదువుగా ప్రయోగించబడుతుంది. దాని వలన అతడికి ప్రాణాహుతి ద్వారా యీయబడిన స్థితి కొంతకాలము తర్వాత వికసించడం ప్రారంభించినప్పుడు అతడి ఎరుకకు వస్తుంది. అసందర్భంగ పైకి కనబడే అతడి స్థితి దానిని క్రమ దశలలో పొందిన వ్యక్తి స్థితికి కొంచెం భిన్నంగ ఉన్నట్లు కనబడుతుంది. కాని యీ రెండు సందర్భాల్లోను అభ్యాసి మాత్రం జనన మరణ పరంపర నుండి నిశ్చయంగ విముక్తిని పొందుతాడు.

## INVERTENDO వివర్త సిద్ధాంతము

సంధ్యోపాసన సత్వ, తమః సమయములందు మాత్రమే ఏల నిర్ణయింపబడెను? రజోసమయమునందేల చేయరాదు? అను ప్రశ్న ఉదయించును. వివర్త సిద్ధాంతము (Priniciple of Invertendo) అందరకును తెలిసినదే. దానిననుసరించి ఆద్యంతములు రెండును గ్రహింపబడినవి. 'సత్' అనునది ఆది. 'తమ్' అనునది అంత్యము. వీనిని విలోమము చేసినచో ఆదియగు 'సత్' అంత్యముగను, అంత్యమగు 'తమ్' ఆదిగను అగును. మధ్యనుండునది మాత్రము మారక అట్లే యుండును, ఇది ఆద్యంతములను కలుపునట్టి ఆధారసూత్రము.

## INVISIBLE MOTIONS అదృశ్య చలనములు

తీవ్రమైన భక్తి ఎటువంటి విచక్షణకు తావీయదు. ఆ దశకు కొంచెం పైన మానవ హృదయంలోకి దివ్య ప్రేరణలు దిగివచ్చే బిందువు ఉంది. ప్రాచీన ఋషులలో చాల తక్కువమంది దానివరకు ప్రవేశాన్ని కలిగి ఉన్నారు; ఇంకపైన ఉన్న ప్రదేశాలను గురించి చెప్పనవసరం లేదు. నిజానికి దైవాన్ని ఉనికిలోకి తీసుకువచ్చిన అసలు ప్రక్రియ అదే. దీనినే నేను “అదృశ్య చలనములు” అని అన్నాను. అవే ఆ తరువాత సృష్టికి కారణాలయ్యాయి.

## IRONY OF FATE విధి యొక్క వ్యంగ్యం

తన దృష్టి పథంనుండి తొలగిపోయిన తన నిజ స్వభావాన్ని ఈ అనామకుడు మరల పొందవలెనని ఆత్మ ఆకాంక్షిస్తున్నది. సహయాత్రీకులను స్వేచ్ఛా పథములో ముందుకు సాగిపోదామని పిలుపునిస్తున్నాడు. వారు లక్ష్యాన్ని క్షేమంగా చేరడానికి నేను సహాయపడే ఉద్దేశంతోనే నేను నా సహ యాత్రీకులను ఈ విధంగా కోరుతున్నాను.

మొదటి సారి చూస్తే, ఈ భావన మీకు క్రొత్తదిగా తోచవచ్చు, కాని నిదానముగ సమస్యను పరిశీలిస్తే, విధివైపరీత్యం వల్ల, ఎక్కడనుండి నీవు వచ్చినావో, ఆ నీ జన్మస్థానానికే నీవు యాత్ర సాగిస్తున్నాననే నిర్ణయానికి తప్పక వస్తావు.

యోగము భారతదేశమందు ప్రాచీన కాలమునుండి ఆచరింపబడు చున్నది. కాని కొంతకాలము నుండి ప్రజలు స్థూలత్వము నుండి సూక్ష్మతత్వసారమును గ్రహింపగల ఈ యోగసాధనా విధానమును విస్మరించుటవలన ఈ యోగము ఆగిపోయినది. భారతదేశము ఇపుడు తనలోతాను అణగియున్న ఈ ప్రవృత్తియే బయటకు ప్రసరించుచూ ప్రకాశించుచున్నది.

**JAPA జపం**

జపం కేవలం బాహ్యంగా చేసే పని. అలాంటి జపంపట్ల నాకు సుముఖత లేదు. అయినప్పటికీ కొన్ని సందర్భాలలో నేను కూడ జపం చేయమని సలహా ఇస్తాను. కాని అవి మరో రకం జపాలు. నిజానికి ఇవి అభ్యాసి తన అభివృద్ధి కొరకు తానే ప్రయత్నం
చేయవలసినప్పుడు చేపట్టే సాధనాలు.


నేను జపమునకు వ్యతిరేకిని కాను. కాని సాధారణంగ దానిని అనుష్ఠించే విధానాలను నేను అనుమతించను. అసలు అర్థాన్ని గురించి ఏ మాత్రం అవగాహన లేకుండ సంకల్పాన్ని జోడించకుండ ఏవో కొన్ని పదాలను రామచిలుక వలె వల్లించడం జపం కాదు. మన విధానంలో కూడ అవసరమైనప్పుడు కొన్ని సమయాలలో జపం చెప్పబడుతుంది. కాని దాని స్వభావం, చేసే విధానం భిన్నంగ ఉంటాయి. ఉదాహరణకు సామాన్యంగా చేసే సాధనలో గాయత్రీ జపం ఒక అతి ముఖ్యమైన అంశం. కొన్ని సందర్భాలలో యితర జపాలు ఉపదేశించబడినప్పటికి, అనేకులు దానిని అనుష్ఠిస్తారు. దాన్ని చేయవలసిన విధానం యీ క్రింది విధంగా ఉంది. అభ్యాసి ధ్యాన భావంలో కూర్చొని ఆ మంత్రార్థాన్ని దృష్టిలో పెట్టుకుని మానసికంగ ఆ మంత్రాన్ని రెండు, మూడు సార్లు ఉచ్చరించాలి. అప్పుడు అతడు దాని అర్థంపై ధ్యానించడం మొదలు పెట్టాలి. పదాలు సహజంగానే అతడి ఎరుకనుండి వెళ్లిపోయి, భావం మాత్రమే మనస్సులో మిగిలి ఉంటుంది. కొంత కాలం తరువాత, అతడు దానిలో లీనమైనప్పుడు ఆ భావం కూడ అదృశ్యమై పోతుంది. అప్పుడు ఆ ప్రార్థనా భావంలో లీనమై ఉండడం తప్ప మరేదీ ఉండదు. అదే సరైన పద్ధతి. ఈ పద్ధతిలో చేసే జపం అత్యున్నత విలువను కలిగి ఉంది. అభ్యాసియొక్క ఆధ్యాత్మిక పురోభివృద్ధికి అది అపారమైన సహాయ కారి అవుతుంది.

జపాన్ని చేసే సరైన విధానం బహుశః కొద్ది మందికి మాత్రమే తెలిసి ఉంటుందని నా వినమ్రపూర్వక అభిప్రాయం. నా వద్దకు వచ్చే వారిలో అనేకులు దానిని తప్పుడు విధంగా చేయడం వలన తమ హృదయాలలో గట్టిముడిని ఒక దానిని సృష్టించుకున్నట్లు కనబడుతోంది. దానివలన ఘనత్వము, స్థూలత్వముల రూపంలో వారి హృదయాలలో స్థిరపడినటువంటి దాని ప్రభావాన్ని తీసివేయడం నాకెంతో కష్టమైనపని అవుతుంది. కొన్ని సందర్భాలలో సంవత్సరాల పర్యంతం దానిని కడిగివేయలేకపోయాను. సాధనా విధానం సూక్ష్మం కానంతవరకు, అత్యంత సూక్ష్మమైన దానిని సిద్ధింపజేసుకోవడం ఎన్నటికి సాధ్యం కాదు.

## Japa - Mechanicalness జపము - యాంత్రికంగా


జపం ఎట్లా చేయాలో తెలియకనే ప్రజలు చేస్తారు. అట్లే పరమాత్మ తృప్తికి కాక, తమ తృప్తికే ఇతర పూజావిధానాలను వారు అనుసరిస్తారు. మీలో సహజత్వాన్ని సృష్టించాలని నేను కోరుతుంటే, మీరు యాంత్రికతను కావాలనుకుంటారు. ఈ విధంగా మీరు అర్థాన్ని వెనుకవైపునుండి చూస్తున్నారు.

## మూడు బిందువుల జపము:



నీ హృదయంలో దివ్య తేజస్సు కలదని అనుకొనుము. దానిలోని కొంతభాగమును శిరస్సుపై భాగమునకు తీసుకొని వచ్చి “ఓం”అని మానసికంగా ఉచ్చరించుము. దానిని మరల ఛాతీ భాగమునుండి దిగువగా తీసుకొనివచ్చి, ఆలోచనలో ఒక కుదుపును ఇచ్చి 'సత్ అని ఉచ్చరింపుము. ఒక సారి ఉచ్ఛాశ్వ-నిచ్ఛాశ్వములను తీసి వేయుటలో మూడు సార్లు పై విధముగా చేయవలెను. అది ఒక నిరంతర సర్క్యూట్‌లా అయ్యేలా చేయవలెను.

**<u>నాలుగు బిందువుల వద్దజపము :</u>**



ఈ జపంలో 'హరి ఓం తత్ సత్ అను నాలుగు పదములు ఒక నిర్దిష్టమైన బిందువల వద్ధ ఒక నిర్దిష్ట మైన ఆలోచనతో ఉచ్చరించవలెను.
మొదటి బిందువు : రెండు వ్రేళ్ళ నిడివిలో కుడి చను మొన నండి ఛాతీవైపుగా
రెండవ బిందువు : రెండు వైళ్ళ నిడివిలో ఎడమ చను మొన నుండి ఛాతీవైపుగా
మూడవ బిందువు : శిరసు పైన అత్యున్నత భాగము వద్ధ.
పదతి :
1వ బిందువు వద్ధ: "హరి" అని ఉచ్చరించి, ఆనంద పారవశ్యాన్ని ఇచ్చేది భగవంతుడే అని తలచుము.
2 వ బిందువు వద్ధ: "ఓం" అని ఉచ్చరించి, భగవంతుడె మనకు రోజు వారి భుక్తిని ప్రసాదిస్తాడని తలచుము.
3వ బిందువువద్ధ: "తత్ అని ఉచ్చరించి భగవంతుడే ఉన్నత స్థితులను ప్రనాదిస్తారని తలచుము.
మరల 2వ బిందువు వద్దకు వచ్చి "సత్ అని ఉచ్చరించి భగవంతుడే సర్వస్వము. నేను మీకు శరణాగతి పొందుతున్నాను అని తలచుము.
ఒక శ్వాసలో పైన మూడింటిని మూడు సార్లు చేస్తూ సంబంధిత ఆలోచనతో ఒక కుదుపును నిర్ధిష్టస్థానములలో కలుగ చేయాలి.
ఈ జపము చాలా భయంకరమైన  సంస్కారములచే కీడింపు బడువారికి ఎంతో ఉపయోగకరము.

**<u>JIVA జీవము</u>**

వ్యక్తిగత ఆత్మ అయినటువంటి జీవము వ్యక్తిత్వాన్నిధరించినప్పుడు తన ఉనికిని తెలుసుకుంటుంది. ఆ వ్యక్తిత్వమే దాని ఉనికికి ఆధారం అవుతుంది. ఆదిలో జీవము, బ్రహ్మము పరస్పరం పోలి ఉన్నాయి జీవము యొక్క వ్యక్తిత్వమే ఆ రెండింటికి మధ్య భేదాన్ని కలిగించింది. ఇప్పుడు జీవము ఆత్మగా అహంకారము లేక వ్యక్తిత్వములో బంధించబడి ఉనికిలోకి వచ్చింది. అది ఉన్న మండలము కూడ తన ప్రభావాన్ని దానిపై

ప్రసరించడం ప్రారంభించింది. వివిధ వర్ణములు ఒకదాని తరువాత మరొకటి దాని చుట్టూ స్థిరపడి దానికొక కొత్త వన్నెను తెచ్చాయి. ఒకవిధంగా లోపల వివిధత్వము స్థిరపడనారంభించినది. క్రమ క్రమంగా అహంభావము పెరిగి, మరింత దట్టంగాను, సాంద్రముగాను వృద్ధి అవ్వడం ఆరంభించింది. అనుభవాలు, భావోద్రేకాలు, కోరికలు తమ మేరకు అవి దాని స్థూల్యతను ఎక్కువ చేసాయి. ఆ విధంగ జీవము, బంగారు పక్షి వలె, దేహమనే లోహపంజరంలో పూర్తిగా బంధించబడింది. ఇదంతా అహంకార పరిధిలోని సంకల్పాలు, భావోద్రేకాలు, అనుభవాలు, కోరికల క్రియ ప్రతిక్రియల ఫలితంగ సంభవించి దానిని మరింత అపారదర్శకంగా చేసాయి. జీవము యొక్క చరిత్ర అంతా సంక్షిప్తంగా యిదే. అదృష్టవశాన్న తన మూలమును తనకు గుర్తుచేసే వానితో అది చైతన్యవంతమైన సంబంధాన్ని ఏర్పరచుకోవడం సంభవించినట్లయితే, అప్పుడది ఆవరణములను ఒకదానివెంబడి మరొక దానిని వదలివేయడం ప్రారంభిస్తుంది.

## JIVAN MOKSHA జీవన్ మోక్షము

చేతనయే దివ్యకృపకి మాధ్యమంగ పనిచేస్తుంది. చేతనయే కనుక తిరిగితన పరిపూర్ణ స్థితిని పొందినట్లయితే దానినుండి వచ్చే ప్రేరణ కూడ అత్యంత పరిశుద్ధ లక్షణాన్ని, అత్యంత సూక్ష్మ స్వభావాన్ని కలిగి ఉంటుంది. దానిలో విస్తరణను పొందినపుడు, సాధకుడి సంకల్పశక్తి గుప్తశక్తి వైపుకు యింకా పురోగమిస్తుంది. సాధకుడు యింకా తన పయనాన్ని ముందుకు కొనసాగించినట్లయితే అతడు గుప్త శక్తికి అతీతంగాపోయి, జీవన్మోక్ష స్థితిని పొందుతాడు.

కొన్ని విషయాలను కష్టాలని, అసలు మూలానికి విరుద్ధమని అంటాం. వాటికి ఏవిధంగ శక్తి వస్తుందని అడుగవచ్చు. వాటి ఎడల మనం చూపే శ్రద్ధకు తగినట్లుగా చైతన్య శక్తి వాటిని శక్తివంతం చేస్తుంది. ఇదే దానికి సమాధానం. క్రమంగా వాటికి ఎంతో శక్తి ఏర్పడి ఆ విషయాలు మనల్ని, మన ఆలోచనా శక్తిని కమ్మి వేస్తాయి. భక్తి, పూజల విషయంలో కూడ ఇదే జరుగుతుంది. మన దృష్టిని ఆదిమూలమైన దైవం వైపుకు మరల్చినప్పుడు, దైవమే శక్తి కావున ఆ శక్తి భక్తితో కూడ రావడం మొదలెడుతుంది. అప్పుడు దైవశక్తి అనే యీ రెండవ శక్తి క్రిందికి దిగి రావడం ప్రారంభిస్తుంది. ఈ అనావశ్యక విషయాలు వాటంతటఅవే బలహీనం కావడం ఆరంభిస్తాయి. ఈ విషయాలు మన ఆధీనంలోనే ఉంటాయి. కావున మనం వాటికి శక్తిని యిస్తున్నాము. విషయం అనగా దైవభక్తి లేక పూజ దైవాధీనమైనది కావున అది 'అచట' నుండే శక్తిని గ్రహిస్తుంది. దీని తాత్పర్యం ఏమిటి? నిజంగా దైవం ఎడల మనం ఆసక్తిని

చూపితే, యీ విషయాలు అన్నీ చివరకు క్షీణించిపోయి, క్రమంగా శ్రీకృష్ణపరమాత్మ వర్ణించిన ఆ స్థితి ఫలిస్తుంది. ఆ స్థితి ఏమిటి? మనిషి తాను దేనికీ కర్తను కానని భావించడం. ఈ స్థితి వృద్ధి చెంది ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు సంస్కారములు ఏర్పడడం ఆగిపోతుంది. ఈ స్థితిలోకి ఎవరైనా ఎప్పుడైనా ప్రవేశించి ముందుకు సాగినప్పుడు మిగిలేదేమిటి? అందులో ఒక భాగమే జీవన్మోక్షగతి అనగా ఒక వ్యక్తి జీవితకాలంలోనే ముక్తి స్థితిని పొందడం. ప్రజలు అనేక విధాలుగా యీ స్థితిని నిరూపించుటకు ప్రయత్నిస్తున్నారు. ఆ స్థితిని వివరించడానికి యిది ఎంత పెద్ద పదమో! కాని ప్రియ సోదరా! అది ఎంతో తేలిక, సులభం అయిన విషయం. దీన్ని పొందడం మిక్కిలి సులభం. నమ్ము . సులభమైన విషయాన్ని ఎల్లప్పుడు మిక్కిలి అప్రయత్నంగాను, సులభంగాను పొందవచ్చును. ఇదెంతో సులభమైన విషయం, ప్రయత్నిస్తే సామాన్యులు కూడ దీన్ని పొందడం చాల సులభ సాధ్యం. నిజానికి దాన్ని గురించి ఏమీ తెలియని వారే సాధారణంగా యీ స్థితిని పొందే పద్ధతిని గురించి చెప్తారు. అంతే కాదు, వారు నిజంగా ఆధ్యాత్మిక రంగ ప్రవేశం చేసిన వ్యక్తి సాయంతో దాన్ని పొందాలని ఎన్నడు ప్రయత్నించి వుండరు. ఎల్లప్పుడు ఈ విషయం గురించి ప్రసంగించే అనుభవ శూన్యుల నుండి మాత్రమే యీ మార్గాన్ని తెలుసుకోడానికి ప్రయత్నిస్తారు.

వారు ఎక్కువగ వేదికపై ఆసువుగ ఉపన్యాసాలిచ్చే వ్యక్తుల చేతనే ప్రభావితం అవుతారు. చెప్పాలంటే ప్రకృతిపై ఆధిపత్యాన్ని పొందిన వ్యక్తుల అమాయిక హృదయాలలోనే యీ సత్య వస్తువు ఉంది. ప్రజలు యీ విషయాన్ని తెలుసుకోవడం అరుదు. ఎందువలన? సులభమైన విషయాన్ని సులభమైన మార్గం ద్వారా పొందడానికి ప్రయత్నించారు. దేవతలకు కూడా దుర్లభం అయినట్టి అసలైన జీవిత మాధుర్యాన్ని ప్రజలు చవి చూసే ఆ రోజు ఉదయించుగాక! ప్రజలు ఎల్లప్పుడు తమ కష్ట గాధల్లోనే నిమగ్నులై వుంటారు. సమయం ఏకాంతంగా కూర్చొని, నీ సమస్యల కోసం ఎంత శక్తిని వినియోగిస్తావో కనీసం ఆ మాత్రపు శక్తితో దైవాన్ని తలుచుకొనాలి. అప్పుడు ఏమిటి జరుగుతుంది? అపరిష్కృత రూపంలో ఉన్న ప్రాపంచిక విషయాలను తెలుసుకోవడం ఎంత సులభమో అంత సులభంగాను నీవు నీ దైవాన్ని తెలుసుకుంటావు.

**<u>JNANA/JNANI</u> <u>జ్ఞానము</u>** :

సాధారణ అర్ధములో ఈ పదము, భౌతిక మానసిక ఆధ్యాత్మిక విషయముల గూర్చి అవగాహన. ఆధ్యాత్మిక రంగముయందు, ఈ పదమును అది దేనిని సూచిస్తుందో అర్ధముకానంత అగమ్యగోచరంగా ఉపయోగించుట

జరిగినది. సాధారణ ఎఱుక మొదలు అత్యున్నత అంతరంగ జ్ఞానము వరకు ఈ పదమునే వాడుట జరిగినది. ఇది ఎక్కువ అయోమయతకు, దురవగాహనకు దారితీసింది. కొన్ని పుస్తకాలుచదివిన ఒక వ్యక్తి తన గ్రాంథిక జ్ఞానముతోనూ, వాదనాపటిమతోనూ ఇతరులను ఒప్పించగల మరియొక వ్యక్తి, అహం బ్రహ్మాస్మి, సోహం లాంటి ప్రవచనములను పదేపదే పుచ్ఛరించే మరొకడు -వీరంతా వారి అంతరంగస్థితులతో సంబంధము లేకుండగనే, తాము 'జ్ఞానులమ'ని ప్రకటించుకోవడము, దానిని ప్రజలు అంగీకరించడము జరుగుతున్నది. ఒక అభ్యాసి తన సాధనలో వివిధ గ్రంథులలోని ఆధ్యాత్మిక స్థితులగుండా పయనిస్తున్నప్పుడు అంతరంగంలో పొందే అనుభవాలను తెలియ చేసేదే నిజమైన జ్ఞానము. వాస్తవమునకు జ్ఞానమనగా, ప్రతిగ్రంథిలోని స్థితులను వ్యక్తి (అభ్యాసి) తాను ప్రత్యక్షంగా అనుభవానికి తెచ్చుకోవడమే. గ్రంథులు అసంఖ్యాకంగా వున్నవి కాబట్టి, అభ్యాసి పొందిన అనుభవ స్థాయిననుసరించి, అతని జ్ఞాన స్థితులు అనేక రకములుగా ఉంటాయి. అందువలన ఒక వ్యక్తి సాధించినదెంతో నిర్వచించకనే, అతని జ్ఞానస్థాయిని తెలిసుకొనకనే, అతనిని జ్ఞాని అనుట అర్థములేని మాట. ఈ పుస్తకము ద్వారా పాఠకులకు విశదము చేయదలచిన ప్రధాన విషయము ఇదే.

చైతన్యంతో సంబంధమేర్పడి, దాని ఆనంద అనుభవమును చాలా వరకు పొందిన మీదట, శాంతిని వెదికే ఆలోచన మనలో తనకు తానై బయలుదేరింది. పరిశోధన ప్రారంభించగానే, మన మనస్సు ప్రశాంతతపై నిలిచిపోయినది. ఆ స్థితిమరింత ఆనందదాయకమైనదని మనము భావించినాము. కాని ఇంతవరకు అది ఏవిధముగా ఉన్నదీ, కనీసం దాని రుచియైనా మనకు తెలియదు. అనుభూతి మన ఆసక్తిని పెంపొందించి ఇంతవరకు దాని అనుభవము కలుగకపోయిననూ, ఇదేదో ఖచ్చితముగా సాధింపతగినదని భావించుట మొదలైనది. దీనినే మనము 'జ్ఞానము" యొక్క ప్రాథమిక దశ అని ఊహించవచ్చును. ఈ ఎఱుకను ప్రజలు నిజమైన జ్ఞానమని అనుకొనవచ్చును. కాని వాస్తవమునకు ఇది శాంతము లేక ప్రశాంతత అను స్థితి ఒకటి వున్నదనే గుర్తింపును మాత్రమే సూచిస్తుంది. ఈ కొలది ఎఱుక ఏర్పడినంతనే, అతనిని జ్ఞాని అనుట సామాన్యుని స్థాయి. సామాన్యుని దృష్టిలో జ్ఞానమునకు గుర్తింపు యింతే.

చేతన స్థితికి సంబంధించిన విషయమును పూర్తిగా తెలుసుకొని, దాని ప్రభావమును గ్రహించి దానితో మనము లయము చెందినపుడు, దానిని గురించిన సరియైన జ్ఞానము మనకు లభిస్తుంది. ఈ స్థితిని మనము పెంపొందించుకొని, చైతన్యములో (Consciousness) లయమైనపుడు దానిని గురించిన సమస్తము మన ఎఱుకకు వస్తుంది. అప్పుడు మనము

ఆస్థాయివరకు “జ్ఞాని" - అనగా ఆస్థాయివరకు మనకు విశదీకృతమైనది. దానివలన లభించిన ఆనందస్థితి మనమింకనూ ముందుకు పోవునట్లు తరువాత స్థితిలోనికి ప్రవేశించేటట్లు ప్రోత్సహిస్తుంది. మనలోని ధైర్యము మనము నిజ జీవితమువైపు ప్రగతి సాధిస్తున్నామనే సంతోషకర వార్తను మనకందజేస్తుంది. అది ప్రతి 'లయావస్థ పిదప సంభవిస్తుంది. మనము దానియందు ప్రవేశిస్తాము. అది మనము ముందుకు వెళ్ళుటకు దోహదము చేస్తుంది. ఫలితముగా మనము తరువాతి బిందువు వైపుకు కదలుట ప్రారంభిస్తాము. అక్కడ నిర్విరామత (Restlessness) వున్నా, మన సంకల్పము ధృఢముగా వుంటే, మన ప్రయత్నములు హృదయపూర్వకమైనవైతే, ముందు స్థితికంటే ఉన్నతతర స్థితి మనలో తప్పక ఉదయిస్తుంది. నిజానికి అన్నీ మనకు అందుబాటులోనే వున్నాయి కనుక మనము ఎక్కడకూ పోనవసరము లేదనే విషయము వాస్తవమైనా మనము తప్పనిసరిగా చివరిస్థితిని సాధించితీరవలెను. మన అంతరంగములోని విషమును బయటకు లాగగల మంచి మార్గదర్శకుడు లభించినచో అప్పుడు మిగిలేది అమృతము మాత్రమే

మనము ఏ స్థితిలో లయమై వున్నామో దాని సాయుజ్యతను పూర్తిగా పొందివుండడమే దానికి సంబంధించిన వాస్తవజ్ఞానమంటే. అది మనకు ఆ స్థితికి సంబంధించిన ఎరుకను పూర్తిగా ఇస్తుంది. అందుకేదీనిని వాస్తవ జీవితమని, చైతన్యంగల ప్రాణి మాత్రమే అనుభవించగలదని అంటారు. ఈ విధముగా ప్రోత్సహింపబడి మనం ఇంకా అధిక జ్ఞానమును పొందుటకే ఆకాంక్షిస్తాము.

మన ప్రాచీన గ్రంథములలో ఈ జ్ఞానమును గురించి చాలా చెప్పబడి వుందనే విషయము నిజమే కాని, దురదృష్టవశాత్తు తరువాతి కాలపు (బూటకపు) వ్యాఖ్యాతలు తాము తప్పుగా అర్థంచేసుకొనుట వలన, దీని అసలు భావము పూర్తిగా మృగ్యమై పోవు విధముగా తప్పుడు చేసినారు.

## KANTA CHAKRA కంఠ చక్రము


శక్తిని వేరే విధాలలో కూడ ఉపయోగించవచ్చు. ఉదాహరణకు గాన కళకు సంబంధించిన బిందువులను మేల్కొలపడానికి దానిని ఉపయోగించగలం. సరిగ్గా ఎడమ చనుమొనకు కొంచెం పైన దీపక్ రాగానికి సంబంధించిన కేంద్రం ఉంది. మేఘ రాగానికి చెందిన కేంద్రం కుడి చనుమొనకు కొంచెం పైన ఉంది. ఈ రాగాలలో పాటల్ని పాడడానికి అవసరమైన స్వరస్థాయికి యీ బిందువులు లేక ఉపచక్రాలతో సంబంధం ఉంది. దానికి కొంచెంపైగా యింకొక బిందువు ఉంది. అదే కంఠ చక్రంగ

(దుర్గ స్థానము) తెలియబడుతోంది. మనిషి నవ్వే స్వభావాన్ని, ఏడ్చే స్వభావాన్ని పెంపొందించే శక్తి అక్కడ అపారంగ వుంది. గాయకుడు ఒకానొక నిర్దిష్టమైన ప్రభావాన్ని కలిగించాలనుకున్నప్పుడు, ఆ ఉద్దేశానికి నిర్దేశించబడిన ఆ బిందువు యొక్క శక్తితో తన స్వరాన్ని కలుపుతాడు. ఇందాక చెప్పిన బిందువు దుర్గ శక్తితో నిండివుంది. దానిపై ఆధిపత్యాన్ని కలవాడు సామాన్యంగ దానికి ఆపాదించేటటువంటి చర్యలనే ప్రదర్శిస్తాడు. ఈ బిందువు కూడ మాయా స్థానంగ తెలియబడుతోంది.మానవుడి ఆలోచనా ప్రవృత్తి దీన్ని సమీపించినప్పుడుఅతడికి కలలు రావడం మొదలు పెడతాయి. ధ్యానంలో కొన్ని సమయాలలో అభ్యాసి దీనిని స్పృశించడం తటస్థించినట్లయితే అతనికి కలలు రావడం ప్రారంభిస్తాయి. ప్రాణాహుతి పద్ధతి ద్వారా మాత్రమే దాని కార్యాన్ని క్రమబద్ధం చేయడం సాధ్యమవుతుంది.

## KINDLE ప్రేరేపించు

మన మహాత్ములలో ఒక్కరుకూడ కనీసం కనీసం ఒక్క వ్యక్తి హృదయంలోనైనా యింతవరకు ఆధ్యాత్మిక జ్వాలను రగల్చక పోగా వారి బిడ్డలకు ఉపయోగపడి, హృదయం, మెదడు సక్రమంగా పెరగడానికి దోహదం చేసే నేతిని మాత్రం అతి ఎక్కువగా దగ్ధం చేసారు. ప్రాణాన్ని ఆహుతి యివ్వడం ద్వారా మన సంస్థ కనీసం ఒక్క వ్యక్తిలోనైనా ఆధ్యాత్మిక జ్వాలను రగిలించగలిగితే, అది వేయి యజ్ఞాలకన్న మేలైన పని. దీనిని గురించి లోతుగా ఆలోచించినట్లయితే, నీవు అనేక హృదయాలలో ఆ జ్వాలను రగిలించి ఉన్నావని తెలుసుకుంటావు. ఇంకా అనేకులలో యీ జ్వాలను రగిలించగలవని కూడ తెలుసుకుంటావు. నీవు కూడ ఆవిధంగా ప్రభావితుడైనవాడవే. ఏదో సందర్భంగా నేను వ్రాసిన ఒక్క చిన్న వాక్యం నిన్నెంతో ప్రభావితం చేసి, నీలో ఆరిపోయిన జ్వాలను మళ్లీ రగిలించింది. ఇది ఎంతో తేజోవంతమై ప్రజ్వరిల్లి జ్వాలలు బయటకు వెళ్లడం ప్రారంభించాయి. నీవు సరిగ్గానే ప్రారంభించావు. రంగాన్ని సిద్ధం చేయవలసి ఉంది. అది సిద్ధం చేయబడుతోంది కూడ. అటువంటి నీ హృదయానికి ఎదురుగ జ్వాల ఆరిపోయిన హృదయాలు వచ్చినట్లయితే, వాటిలో ఎటువంటి వేడి లేకపోయినప్పటికి, అవి తప్పక రగులుకుంటాయి. నీ కార్యరంగాన్ని విస్తరింపచేయాల్సి వుంది.

**KNOTS గ్రంథులు**




అన్ని మండలాల్లోను, కొన్ని గ్రంథులు వున్నాయి. సృష్టి కొరకు మూలము నుండి క్రిందికి ప్రకృతిశక్తి ధార ప్రవహించినప్పుడు కలిగిన కుదుపులు గ్రంథులను ఏర్పరచాయి. అవి శక్తి కేంద్రాలయినాయి. ఈ ప్రవాహ ధారలగుండా మనం ఈదుకుంటూ పోవునప్పుడు ధ్యానశక్తి వలన ఈ గ్రంథులు వికసించి మన పురోగమనాన్ని మరింత సులభం సుగమం చేస్తాయి. ఇంకా పైకి వెళ్లినట్లయితే గ్రంథుల ప్రభావం తగ్గి, ఎంతో స్వచ్ఛంగా వున్న మండలాన్ని మనం ప్రవేశిస్తాం. ఈ విధంగా మనం దశల వారిగ పయనిస్తూ, మాయ దాదాపు పూర్తిగా నశించినట్టి స్థితిని చేరుకుంటాము. మహామహ ఋషులు కూడా సాధారణంగా యింతవరకే వెళ్లగలిగారు. కాని ఇంకా ఎంతో మిగిలి వుంది. ఆధ్యాత్మిక దృష్టితో పరిశీలిస్తే, మనం దాటినది కేవలం అయిదవ వృత్తమేనని ('సత్యోదయము' యందలి 23 వృత్తములుగల పటము), దాటవలసినవి పదకొండు వృత్తాలున్నాయని మాత్రం చెప్పగలను. మనం యీ పదహారింటిని దాటినప్పుడు, నేను 'రాజయోగ ప్రభావం'లో చెప్పిన కేంద్ర మండలంలో ప్రవేశిస్తాము.

ప్రతి బిందువు వద్ద సాయుజ్యత పొందుట, లయమగుట పరిపాటి అవుతుంది. ఆ క్షేత్రపు విషయ పరిజ్ఞానమునకు చివరి దశే సాయుజ్యత. దీనిలో మనము అవసరమయినంతమేర పరిభ్రమించి, పూర్తిగా అనుభూతి చెందిన పిమ్మట, తరువాతి గ్రంథి మన దృష్టిలోనికి వస్తుంది.

విడచి మరియొక గ్రంథిలోనికి ప్రవేశించునపుడు అభ్యాసి మనస్సుయందు కొద్దిగా భారమును అనుభవించు కారణంగా తమ సాధనను తరచుగా విరమిస్తుంటారను విషయము మనము జ్ఞప్తియందుంచుకొనవలెను. కాని ప్రతి అనారోగ్యానంతరము మంచి

ఆరోగ్యం లభిస్తుందనే విషయమును మనం గమనిస్తే ఈ గ్రంథులను అధిగమించే మన ప్రయత్నమునకు మంచి ప్రోత్సాహము లభిస్తుంది.

**First Knot మొదటి గ్రంథులు**

ఇప్పుడు, ఈ మొదటి ఉపబిందువు (Sub-point) తరువాత వికసించు జ్ఞానస్థితిని విశదం చేస్తాను. మనము తరువాతి బిందువును చేరుటకు ఈ బిందువును దాటినపుడు అంతయూ మార్పు చెందినట్లుగా కనిపిస్తుంది. దానిలో మనము లయమైనపుడు మనలో ఒక దైవికమైన స్థితి (Godly state) ప్రబలమగుట ప్రారంభించును. సారూప్యత ఏర్పడేకొలది సమస్త జడ అజడ పదార్థములన్నింటిలోను దైవాంశ (Divine touch) ప్రతిబింబించినట్లు ఒక విచిత్ర పరిస్థితిని మనము అనుభూతి చెందుట ఆరంభిస్తాము.

ఈ బిందువు యందలి వర్ణింపనలవికానంత ఉద్రేకభావ విస్ఫోటనల కారణముగా, సమర్థవంతమైన గురువు సహాయములేని వారికి, తరచుగా ఒక రకమైన ఉన్మాదస్థితి - 'అవధూత గతి కలిగి అందుమూలముగా అదేస్థితియందు శాశ్వతముగా చిక్కుకొని, ప్రగతి పూర్తిగా శాశ్వతముగా నిలిచిపోతుంది. వాస్తవమునకు జ్ఞానమనే గ్రంథములో మొదటి అధ్యాయమువంటిది ఈ స్థితి; తాము జ్ఞానులమని, ఎరుక గలవారమని డాంబికముగా చెప్పుకొనే వారిలో ఎవరికైనా ఈ అనుభూతి వచ్చిందా? అని ప్రశ్నించి చూద్దాము! మన భావనాశక్తిని ఉపయోగించి ఈ స్థితిని పొందుటకు ప్రయత్నించిన అది కేవలము కృత్రిమముగా మాత్రమే ఉంటుంది, కానీ వాస్తవమైన సహజస్థితి కానేరదు.

ఇప్పుడు మనము తరువాతి ఉపగ్రంథిని చేరినాము. ఈ గ్రంథి యందలి స్థితికి సంబంధించిన ఎఱుక, జ్ఞానము యొక్క రెండవ దశ. మన ప్రేమ, భక్తితో ఈ గ్రంథియందు ప్రవేశిస్తే, పూర్వపు స్థితి కంటే ఇది తేలికగాను, సూక్ష్మతరముగానూవున్నదని గ్రహించగలము. ఈ గ్రంథియందు మనము గమనించునది ఏమిటి? అది, అంతటా అన్నిటా దైవికమైన స్థితి (Godly State) నిండి వున్నదనే విషయమును మనకు తెలియజేసే స్థితి, దీనిలోనికి మనము మరింతగా చొచ్చుకొని పోయినామనినట్లుగా మనలో కొంత సరళత, సహజత్వములు ప్రతిబింబిస్తాయి. ప్రతి బిందువు వద్ద సాయుజ్యత పొందుట, లయమగుట పరిపాటి అవుతుంది. ఆ క్షేత్రపు విషయ పరిజ్ఞానమునకు చివరి దశే సాయుజ్యత. దీనిలో మనము అవసరమయినంతమేర పరిభ్రమించి,

పూర్తిగా అనుభూతి చెందిన పిమ్మట, తరువాతి గ్రంధి మన దృష్టిలోనికి వస్తుంది.

**Second Knot రెండవ గ్రంథి:**

మన భక్తియొక్క తీవ్రత ఇందులోని మనము తప్పనిసరిగా ప్రవేశించునట్లు చేస్తుంది. ఒక గ్రంథిని విడచి మరియొక గ్రంథిలోనికి ప్రవేశించునపుడు అభ్యాసి మనస్సుయందు కొద్దిగా భారమును అనుభవించు కారణంగా తమ సాధనను తరచుగా విరమిస్తుంటారను విషయము మనము జ్ఞప్తియందుంచుకొనవలెను. కాని ప్రతి అనారోగ్యానంతరము మంచి ఆరోగ్యం లభిస్తుందనే విషయమును మనం గమనిస్తే ఈ గ్రంథులను అధిగమించే మన ప్రయత్నమునకు మంచి ప్రోత్సాహము లభిస్తుంది. ఇప్పుడు ఆధ్యాత్మిక అనుభవాల స్థితి మరింత మార్పు చెందుతుంది. ముందున్న సాంద్రత ప్రభావము చెప్పుకోదగినంతగా తొలగిపోయినట్లు మనము అనుభూతి చెందుతాము. సత్త్వస్థితి స్పష్టముగా మనలో గోచరమగుట మొదలగును. పరిపూర్ణమైన పవిత్రత ఇంకా ఇక్కడకు చాలా దూరములో వున్నా, అధికమగునంతగా నిరాడంబరత ఏర్పడుతుంది. తేలికతనము చివరలో ఈ స్థితి అనుభవమునకు వస్తుంది. ఇక్కడ మన ఆత్మస్వరూపము (Glimpses of the soul) గోచరమగుట ప్రారంభమగును. మరియు ఇక్కడ మనకు అనుభవములు తదనుగుణముగానే వుంటాయి. ఈ కారణమువలననే దీనిని ఆత్మస్థానము అంటారు. నిర్మలత, సరళతలు ఈ స్థితిలోని ప్రధాన లక్షణము. కొంతవరకు సమత్వ స్థితి భావన అనుభవములోనికి వస్తుంది. ఇందులో కూడా అసంఖ్యాకమైనఉపబిందువులు వున్నాయి. వాటి వివరణమువలన సాధనకు ప్రయోజనము లేదు, పైగా వాటి మధ్య తేడా వర్ణించుట సాధ్యము కాదు. క్లుప్తముగా చెప్పాలంటే, ఇక్కడ మనకు ఆత్మసంబంధమైన ఆనందస్థితి ముసుగులు తొలగింపబడి మనకు అందింపబడినది. ఈ క్షేత్రపు ప్రత్యేక లక్షణములతో మనకు సంబంధము ఏర్పడుతుంది. మరియు మనము ధ్యానము కొనసాగించుట ద్వారా అందులో లయము పొందవచ్చును. మొదటి ఆవరణము తొలగింపబడి, మనము ఆత్మసౌరభము (Fragrance of the soul) ఆఘ్రాణించుట మొదలైనది. లోన, బయట అంతటా అటువంటి దృశ్యములే కనిపిస్తాయి. ఈ స్థితిని పూర్తిగా సాక్షాత్కరింప చేసుకొంటేకాని మనకు జ్ఞానము లభించిందని చెప్పలేము. మానసిక ఏకాగ్రతా బలముతో దీనిని వృద్ధి చేసుకొనుటకు ప్రయత్నిస్తే, అది మోసము మాత్రమే అవుతుంది. అసాధారణ మానసిక దృశ్యాలు గోచరమౌతాయి. సందేహము లేదు. కాని ఇవి మన భావనా శక్తి ప్రయోగఫలితముగా ఏర్పడినవే కాబట్టి అవి మనలను

విడిపించుకొనేందుకు వీలులేనంతగా గట్టిగా బంధించి, మనలను వలలో ఇరికించు బంధములుగా మాత్రమే పనిచేస్తాయి. ప్రారంభమునుండి చివరవరకు సరియైన విధానమును సాధనా పద్ధతిని అనుసరించు వాడే వాస్తవమునకు నిజమైన సాధకుడు.

రెండవ గ్రంథి ఆత్మ క్షేత్రమును పూర్తిగా ఆవరించివున్నది. దీనిలో అనేక ఉపబిందువులు పొరల రూపములో ఒకదానిపై ఒకటి స్థిరముగా ఏర్పడి వున్నాయి. ఈ క్షేత్రమునుండి విడివడాలంటే మనము ఈ పొరల (ఆవరణల) నుండి బయటపడవలెను. మనమిప్పుడు ఏదోవిధముగా ఈ పొరలనుండి బయటపడి, దైవకృప వలన తరువాత స్థితికి చేరుకొంటాము. దివ్యజ్ఞానపు తరువాతి స్థితిని మనము చేరినామంటే, అంతకు మునుపు మనము దాటి వచ్చిన స్థితులకు సంబంధించినంతవరకు జ్ఞానులయినామని అర్థము.

**<u>Third Knot మూడవ గ్రంథి:</u>**

మనకిప్పుడు కనిపిస్తున్న అన్ని వస్తువుల మూలతత్వముల సమ్మేళనమే సృష్టి నిర్మాణము. ఇక ఇప్పుడు తరువాతి స్థితి వస్తుంది. నిజమైన భక్తుడు తన నిజమైన ప్రేమతో అందలి వేడిమిని సమన్వయము చేసుకుంటాడు. ఇక్కడ మీకు నేను మరియొక విషయమును తెలియజేస్తాను. అది ఏమంటే సృష్టి మొదట్లో ఈ ప్రవాహములన్నీ దేనినుండి ఉద్భవించినవో ఆ మూలము, అప్పటికింకా పదార్థముతో మిశ్రమము చెందలేదు కనుక చల్లగా వున్నది. ప్రవాహములు బయటకు వచ్చినపుడు కుదుపులను కలిగించి, అవి అనేక రెట్లు పెరుగుతూ పోయినవి. ఏ బిందువునుండి సృష్టి క్రమము మొదలయినదో అక్కడే ఈ కుదుపులు ఎక్కువగా సంభవించినవి. దీనిని మరింత స్పష్టముగా అర్థము చేసుకొనుటకు, దీనిని మూడు భాగములు చేసి పరిశీలిద్దాము. తన చర్యలవలననే తనలో ఉష్ణము ఉత్పన్నమగునంతవరకు ఈ శీతల స్థితి కొనసాగింది.

అందులోనుండి వేడిమి ఉత్పన్నమయినప్పటినుండి ఇది వేరే రూపములో ధరించుట ప్రారంభించింది. ఇది కేంద్ర భాగము. ఈ కేంద్ర భాగమే మనలో గ్రంథి రూపములో నిలిచిపోయినది. అందులో కొన్ని ఆవృత్తములవుతున్న వలయములను మనము చూస్తాము. మీకు వాస్తవ విషయమును ఉన్నదున్నట్లుగా తెలియజేస్తున్నాను. ఆ అసలు మూలతత్వమే ఇప్పుడొక గ్రంథి రూపము దాల్చివున్నది. అసంఖ్యాకమైన క్రియప్రతిక్రియల మూలమున ఇది సాంద్రత చెంది (గుమిగూడి),

పదార్థముగా మారిపోయినది. మనమిప్పుడు భావన ద్వారా అందులో లీనమై, ఇంకనూ ముందుకు పోవడానికి తగు ప్రయత్నములో దాని చుట్టూ పరిభ్రమిస్తున్నాము. మన తీవ్ర ఆకాంక్ష ద్వారా గ్రంథిలోని నిజస్థితితో ప్రత్యక్ష సంబంధము కలిగించుకొనినపుడు అది అగ్నితత్వమునకు సంబంధించి వున్నదని గుర్తిస్తాము. ఇందులో లయము చెందుటవలన అభ్యాసి అగ్నితత్వము మీద ఆధిపత్యమును సంపాదిస్తాడు. ఉపకేంద్రమును దాటగానే, దాని మౌలిక ప్రజ్ఞను మనము చేరుకొంటాము. ఇంకనూ ముందుకు పోయి ఈ గ్రంథి స్థితిని పూర్తిగా అవగాహన చేసుకొనుటకు, ఇది సోపానంగా పనికి వస్తుంది. దీనిలో లయం చెందుటవలన ఈ క్షేత్రపు స్థితుల జ్ఞానము మనలో ఏర్పడినది. ఇది ఇప్పుడు మనది. దానిపై మనము ఆధిపత్యము సంపాదించినాము. ఈ స్థాయివరకు జ్ఞానులు మైనాము. జ్ఞానమంటే అదీ నిజమైన అర్థము. జ్ఞానియొక్క నిజస్థితి ఇది.

**<u>Fourth Knot</u> <u>నాల్గవది గ్రంథి:</u>**

మనము ప్రయాణము కొనసాగించి, తరువాతి ఉన్నతతర గ్రంథిలోనికి ప్రవేశిస్తాము. ఇక్కడ అగ్ని స్థితి అదృశ్యమైనది. అంటే మనము ఇంతకు మునుపు స్థితికి పూర్తిగా భిన్నమైన స్థితి, జలస్థితికి, చేరినామని అర్థము. ఇక్కడి లయస్థితిలో స్థిరపడితే, అప్పుడు ఎంత పరిభ్రమించినా ఈ తత్వముపై మాత్రమే మనకధికారము లభిస్తుంది. పరతత్వమును అన్వేషించుటకు కావలసిన ఆకాంక్షను తీవ్రతరము చేయడమే జ్ఞానము మనకిచ్చే సహాయము. ఈ ఆకాంక్ష (అన్వేషణ బుద్ధి) లేకపోతే, లేదా తక్కువైతే, సరియైన మార్గములో సత్త్వముకై తపించకపోయినచో, అభ్యాసి ఈ బిందువువద్దనే నిలచిపోయి మహాత్యములను ప్రదర్శించుట మొదలు పెడతాడు. ఈ గ్రంథిలోని స్థితిని పూర్తిగా అనుభూతిలోనికి తెచ్చుకోవాలంటే ప్రతి లయస్థితి తరువాత కలుగు సారూప్యతను పొందుటకు సహాయపడు పరమసత్త (Absolute Reality) కై తపన కలిగివుండుట అవసరము. మన ధ్యేయము అనంతత్వము కాబట్టి, మనము ఈ గ్రంథిపై ఆధిపత్యము సంపాదించిననూ, ఆ శక్తిని మహత్యముల రూపములో ఉపయోగించవలెనని అనుకోము. విశాలమైన జలక్షేత్రము ఎదుట వున్నపుడు, ఒక వ్యక్తికి కలిగే ప్రసన్నతతో కూడిన శాంతివంటిది ఈ గ్రంథియందు వుంది. ఇక్కడి స్థితితో సాయుజ్యత పొంది అభ్యాసి దీనికి సంబంధించిన పూర్తి జ్ఞానమును సంపాదిస్తాడు.

**<u>Fifth Knot</u> <u>ఐదవ గ్రంథి</u>**

వెదకుటకు, ఆకాంక్షకు మధ్య చాలా తేడా వున్నది. రెండింటిలోనూ ఆకాంక్షయే చాలా యోగ్యమైనది. మన ఆకాంక్షే మనలను మునుపు దాటి వచ్చిన గ్రంథులన్నిటికంటే ఉన్నతమైన గ్రంథికి చేరుస్తుంది. మనమిప్పుడు ఈ గ్రంథికి చేరి, అందులో పరిభ్రమిస్తూ అనుభవపూర్వకముగా ఇక్కడి స్థితులను తెలుసుకొంటున్నాము. ఇప్పుడు దీనిపై మనకు స్థిరత్వము ఏర్పడి, ఇందులో లయమగుటకు అవసరమగు స్థితిని మన ఆకాంక్ష అందించింది. దీనివలన ఒకరకమైన విచిత్ర ప్రకృతిగల ఈ గ్రంథిని అనుభవించే అవకాశము మనకు లభించినది. ఈ దశను చేరుసరికి మనకు వాయుతత్వము మీద ఆధిపత్యము లభిస్తుంది కాని, యిక్కడ వాయువు కొంత మార్పుచెందినది. అది పెనుగాలిలా వున్నట్టుండి వీచదు. అలజడి లేకుండా ప్రశాంతముగా వుంటుంది. ఈ స్థానములో అభ్యాసి తరచుగా రెండు స్థితులను పొందుతాడు. ఈ జ్ఞాన స్థితినుండి నిజస్థితికి కదలి వెళ్ళుచున్నపుడు, కొన్ని సందర్భములలో అతనికి విచార భావన కలిగి కన్నీరు వస్తుంది. కొన్ని మార్లు అభ్యాసికి ఉద్వేగపూరితమైన నవ్వు, ఏడుపు కలుగుతాయి. మన సాధనా విధానంలో అభ్యాసి యిక్కడ చాలా సేపు వుంచబడడు. గురుదేవుల శక్తితో అతనిలో సాయుజ్యస్థితి (Identicality) ఏర్పరుచబడి ముందుకు తీసుకొనిపోబడుట జరుగుతుంది. ఈ విధముగా యిప్పుడు అభ్యాసి ముందుకు పోవలసిన సమయము వచ్చింది. దీనితో పిండప్రదేశమునకు (భౌతిక క్షేత్రమునకు) చెందిన పరిపూర్ణజ్ఞానము లభించింది.

ప్రతి గ్రంథికి ప్రత్యేకమైన ఒక నాదం వుంటుంది. గ్రంథి ఔన్నత్యమును బట్టి నాదము యొక్క శ్రావ్యత మారుతూవుంటుంది. పైకి వెళ్ళుకొలది అది సున్నితంగా, మరింత సున్నితంగా మారుతుంది. అభ్యాసి తన దృష్టిని ఈ నాదంపైన కాని లేక వాటి ఉదాత్త అనుదాత్త స్వరాలపైనగాని కేంద్రీకరిస్తే అతనికి సిద్ధులు (మహిమలు ప్రదర్శించే శక్తులు) లభిస్తాయి. ఈ పై అయిదు గ్రంథులలోని నాదాలలో కొద్దిగా తేడాలున్నా, పరస్పరం సామ్యం వున్నది. దీనినే 'పంచాగ్ని విద్య అంటారు. దీనిపై రావణునికి పూర్తి ఆధిపత్యం వుండేది. కాని మిత్రులారా, ఎవరినీ రాక్షసునిగా తయారు చేయుట నా వుద్దేశ్యము కాదు. కాబట్టి వీటిగురించిన రహస్యమును బయట పెట్టదలచలేదు. ఎవరైనా ఆ విధముగా కావాలనుకొన్నవారు ప్రయత్నించవచ్చును. ఈ కేంద్రములో తమకుతాముగా ప్రకంపనములు ప్రతిధ్వనిస్తున్నట్లుగా అనిపిస్తుంది.

స్థితిలోని మార్పు ననుసరించి ధ్వని తీవ్రముగా గాని, మందంగా గాని వుంటుంది.

**<u>Sixth Knot</u> <u>ఆరవ గ్రంథి:</u>**

మనమిప్పుడుబ్రహ్మాండ మండలములోనికి ప్రవేశించినాము. ఇది ఆరవగ్రంథి. ఇక్కడనుండే బ్రహ్మాండ మండలము మొదలవుతుంది. ఇక్కడ మీకొక విషయము చెప్పుట అసందర్భము కాదనుకొంటాను. అది ఏమంటే: పిండ ప్రదేశమును అధిగమించి బ్రహ్మాండ మండలములో అడుగు పెట్టిన వ్యక్తి భూమిపై జన్మించుటకై తిరిగిరాడు. ఇంతవరకూ లభించిన జ్ఞానమునకు ఫలితం యిదే. ఇప్పటినుండి అనుభవాల స్వరూపము మారుతుంది. పదార్థముల ప్రభావము చెప్పుకోదగినంతగా పలుచబడి పోతుంది. ఆ గ్రంథినుండి ముందుకు మన ప్రయాణము ఇంతకు మునుపు చెప్పినట్లుగా మామూలు పద్ధతిలోనైనా కావచ్చును, లేదా సమర్థుడైన గురువు లభించిన ఆయన సహాయముతో త్వరితగతిలోనైనా కావచ్చును. సమర్థుడైన గురువు అభ్యాసిని అవసరమైన దానికంటే ఎక్కువకాలము ఏ గ్రంథిలోనూ వుంచడు. కాబట్టి అభ్యాసిలో ఆయాగ్రంథులలోని స్థితులను తానే సృష్టించి తరువాతి గ్రంథికి తీసుకొని వెళతాడు. స్వతంత్రముగా సాధన చేసేవారు కూడా మామూలుగా సాయుజ్యత పొంది లయమగుట ద్వారానే ముందుకు పయనం సాగిస్తారు. కాని, వీరు ఇందులోని ఆకర్షణలకు లోబడి ముందుకు వెళ్ళుటకు ఇష్టపడక అక్కడే నిలిచి పోయే ప్రమాదము తరచుగా సంభవిస్తూ వుంటుంది. ఈ గ్రంథిలో కావలసినంత వెలుగువున్నా కొద్దిగా అస్పష్టత (పొగమంచు కమ్మినట్లు) కూడా వుంటుంది. ఈ గ్రంథియందలి స్థితితో సాయుజ్యత చెందినపుడు, పొగమంచుకరిగిపోయివెలుగుమాత్రం మిగులుతుంది. మూలమునుండి వచ్చు శక్తిని అంతటా పంపిణీ చేసే కేంద్రమిదే. పిండ ప్రదేశమునకు కూడా శక్తిని సరఫరా చేస్తుంది.

**<u>Seventh Knot</u> <u>ఏడవ గ్రంథి:</u>**

మనమిప్పుడు ఏడవ గ్రంథిని చేరినాము. ఇది పూర్తిగా బ్రహ్మాండ మండల క్షేత్రములో వున్నది. దీనిని విరాట్ క్షేత్రము అని కూడా అంటారు. దీని ఘనతను గూర్చి ఏమని చెప్పేది? ప్రతి అభ్యాసి ఈ స్థితికి వచ్చునట్లు దైవము అనుగ్రహించు గాక! తాము ఇంకనూ ముందుకు పోగల అవకాశముందను శుభవార్త వీరికి లభించుగాక! ఇక్కడ పవిత్రత దైవభక్తి భావనలు అధికంగా వుంటాయి. అయిననూ పదార్థ ప్రభావము వుండనే వుంటుంది. మహాభారత యుద్ధంలో ప్రయోగించిన అణుశక్తి చాలా గొప్పది.

ప్రతియోగి శక్తివంతమైన విద్యుచ్ఛక్తిపై పూర్తి ఆధిపత్యం కలిగి వుంటాడు.ఇట్టిశక్తి ఈ గ్రంథియందు అధికాధికంగా వున్నది. పూర్వకాలములోని యోగులలో ఈ మహాశక్తి లేని యోగులు బహుశా చాలా కొద్దిమంది మాత్రమే యుండివుంటారు. ఇది చాలా రమణీయంగా, ఆకర్షణీయంగా వుంటుంది కనుక అభ్యాసి తరచు ఇక్కడే నిలచిపోతాడు. తత్ఫలితంగా అతని ప్రగతి కుంటుపడుతుంది. ఇది ఇంత అమోఘంగా కనిపించినా యోగి దృష్టిలో ఇక్కడి స్థితి శిశువుచేతిలో ఆటబొమ్మ వంటిది. దూర్వాసమునిలో ఈ శక్తి అవధులు మించి వుండేది మరియు ఇతరులను తబ్బిబ్బుపరచి కన్నీరు తెప్పించే రుద్రశక్తితో సంబంధము కలిగి వుండేది. భారతీయులకు ఋషులంటే అత్యంత గౌరవం. అందుకే దూర్వాసమునిని రుద్రావతారంగా భావించారు. ఆధ్యాత్మిక రంగములో దూర్వాసుని వాస్తవస్థితిని గూర్చిగాని అంతవ్యతిరేక పరిణామముతో ఆయన తన జీవితధ్యేయమును ఎంతవరకూ సాధించినారనే విషయం కాని నేను వ్యాఖ్యానించదలచలేదు.

ఈ క్షేత్రము అక్షయశక్తి తరగని శక్తికి నిలయం. పిండప్రదేశములోని ప్రతియొకదానికి ఇక్కడనుండే శక్తి అందజేయబడుతుంది. ఇక్కడ సమస్తమూ సూక్ష్మాతి సూక్ష్మరూపంలో (పరమాణు రూపంలో) వుంటుంది. ఈ ప్రాంతపు జ్ఞానము మనకు లభించగానే, ఇక్కడ ప్రత్యక్షముగా వున్న సర్వశక్తుల విషయము అవగతమౌతుంది. ఇందులో మనము లయము చెందుట ప్రారంభముకాగానే మనలోని ప్రతిబిందువులోనూ విద్యుత్ వంటి శక్తి వున్నట్లు అనుభూతి చెందగలము. ఇప్పుడు, ఈ గ్రంథిలో మన వ్యాపకత మొదలవుతుంది. విశ్వమంతా వ్యాప్తి చెందిన అనుభూతి మనము పొందుతాము. ఎందుకంటే, దీనిలో మన వ్యాప్తికి తగినట్లుగానే పిండప్రదేశములో మన వ్యాప్తి కలుగుతుంది. ప్రకృతి ధర్మాన్ని తాత్కాలికంగానైనా స్తంభింపచేయుటకు యోగులు దీనిని ఉపయోగించవచ్చును. ఎటువంటి మహాకార్యమైనా నెరవేర్చుటకు ఈ యోగశక్తిని ఏ విధంగానైనా ఉపయోగింపవచ్చును. ఈ గ్రంథిలో పూర్తిగా లయమైన వ్యక్తి భయంకర మారణాయుధాలు సైతం నిర్వీర్యం చేయగలడు. భూమి మీద భౌతికంగా సంభవించు సంఘటనలన్నీ ముందుగానే ఇక్కడ సూక్ష్మరూపంలో సంభవిస్తాయి. భవిష్యత్తులో భౌతిక ప్రపంచములో సంభవింపబోయే వాటిని ఇక్కడ ముందుగానే తెలుసుకోవచ్చును. మనకు సునిశితత్వం వుంటే విశ్వాన్ని పరిపాలించే మహాశక్తులన్నింటినీ ఈ బ్రహ్మాండమండలము లోనే అతిచిన్న బిందువుల వద్దనే చూడగలము. మారణాయుధాల ఉత్పత్తికి ఈ శక్తులను అనుసంధానించు ప్రయత్నము ఆధునిక శాస్త్రవిజ్ఞానము తీవ్రముగా చేయవచ్చును. కాని దివ్యత్వము కంటెనూ భౌతికమైన వాటిపట్లనే దృష్టి కలిగిన పాశ్చాత్య నాగరికతకు

వంతపాడే వారు మాత్రమే ఇట్టి పనికి పూనుకొనవచ్చును. అయితే, యోగి మరియొక విధముగా ఆలోచిస్తాడు. మూలతత్వ గ్రాహ్యతే ధ్యేయంగాగల యోగి, ఈ శక్తులను విశ్వ కళ్యాణమునకు ప్రజాక్షేమమునకు మాత్రమే వినియోగిస్తాడు. అప్పుడప్పుడు ప్రకృతియే ఈ శక్తులను వినాశమునకు వినియోగించు సందర్భములు లేకపోలేదు. ఈ గ్రంథిని పూర్తిగా తిరిగిరావడానికి వేలకొలది సంవత్సరాలు కూడా సరిపోవు. సమర్థుడైన గురువు లభించి, ఆయన తనశక్తిచే మనలనూ అతి తక్కువ కాలంలో పూర్తిగా సందర్శించేటట్లు చేయగలిగితేనే ఇది సాధ్యపడుతుంది. ఈ వివిధ గ్రంథులను దాటి ధ్యేయం చేరుటకై మనకు అట్టి మార్గదర్శి అత్యవసరము. ఆయన ఇక్కడినుండి కాంతిని (వెలుగు) గ్రహించి, అన్ని ప్రాంతములకు పంపిణీ చేస్తారు. చంద్రుడు, నక్షత్రములు, గ్రహములు – ఇవన్నీ ఇక్కడనుండే వెలుగును పొందుతాయి. ఈ గ్రంథికి సంబంధించిన అత్యధిక జ్ఞానము పొందు వుద్దేశముతో దీనియందు పూర్తిగా సంచరించుటకై దీనితో సాయుజ్య, లయ స్థితులను పొందుట మరియు ఈ గ్రంథితో లయావస్థ పొందుట మనకు అత్యావశ్యకము. ఈ కేంద్రములో తరచుగా చాలామంది ప్రగతికి అడ్డుగోడయిన అవధూత గతినుండి ఉన్మాదపు ఉద్రేకమును పొందుతారు. ఏదిఏమైనా సాయుజ్య లయస్థితులు మనము పొందినపుడు పరిస్థితులు మారుతాయి. మరియు ఈ కేంద్రమునకు సంబంధించిన జ్ఞానము లభిస్తుంది. అయితే పవిత్రత భావన ఇంకా వుంటుంది. కాని ఇందులో వున్న కొంత తీవ్రత, ఇందులో కొంత శక్తి వుందన్న విషయమును బలపరుస్తుంది. తాము జ్ఞానులమని ప్రకటించుకున్న వారిని, ఈ విషయములో వారికెంత జ్ఞానమున్నదని ప్రశ్నిస్తే ఏమంటారు? నిజం చెప్పాలంటే వారిలో నిజజ్ఞానస్థితి ఉదయించనే లేదు. తామేస్థితిని అందుకొనియుండక పోయినా కొందరు తాము వాటిని పొందియున్నట్లు అవాస్తవరూపములో కనిపింప ప్రయత్నించడము శోచనీయము. అవి, వారు వాస్తవమును తప్పుగా అర్థము చేసుకున్నందువల్లనైనా కావచ్చును లేదా తమ ఘనతను యితరులకు ప్రదర్శించుటకు వేసిన ఎత్తుగడైనా కావచ్చును. సమ్యక్ దృష్టి, దూరదృష్టి కలవారు అరుదు అనేది నిస్సందేహము, కాని ఏ ఒకరో అటువంటి వ్యక్తి వున్నా వారు అతనిని ఆ విధముగా అంగీకరించరు, అతడు చెప్పేది నమ్మరు, పైగా అందరూ ఏకమై తమ అల్లరితో అతని న్యాయమైన వాక్కును వినపడకుండా చేస్తారు.

వర్ణనలకు అందని ఎంత చక్కని ప్రదేశమిది! దీనిని గురించి పూర్తిగా తెలియజేయుటకు అనేక సంపుటాలు పడతాయి. ఇక్కడ మరొక విషయమును తెలియజేస్తాను. ప్రాచీన గ్రంథములలో అమోఘముగా గొనియాడబడిన శ్రీకృష్ణుని సుదర్శన చక్రము ఈ గ్రంథిలోని శక్తినే

కలిగియుండేది. నేనిప్పుడే గ్రంథిని మరింత పరిశోధించి మరిన్ని విషయాలు తెలియజేస్తాను. ఇందలి గుహ్యముల లోనికి అభ్యాసి ప్రవేశిస్తే అమోఘమైన శక్తులు వలయాలుగా పరిభ్రమించుట గమనిస్తాడు. అత్యంత గరిష్టములైన వస్తువుల పైన వీటిని ప్రయోగిస్తే, అవి వీటి ప్రభావము వలన కంపించి పోవడమే గాక ముక్కలు ముక్కలై పోతాయి. వీటికి అంత అధికమైన చలన, ఛేదన శక్తులు వున్నాయి. ఈ గ్రంథిలోనికి పూర్తిగా ప్రవేశించిన అభ్యాసికి ఇంకా అనేక విషయాలు అనుభవం లోనికి వస్తాయి.
ఈ శక్తి ఏ విధంగా వుత్పత్తి అవుతున్నది? అనేక గ్రహాలు ఒకచోట కూడినపుడు అవి తమతమ స్థానములలో నిలుచుటకు ఒక శక్తిని ఉద్భవింప చేస్తాయి. ఈ గ్రంథిపై ఆధిక్యత పొందిన వ్యక్తికి ఇటువంటి శక్తులు లభిస్తాయి. ఒక స్థితిపై అధిపత్యము వహించుట అంటే, ఔషధం దేహంలో మిళితమైనట్లు ఆ స్థితిలో లయమగుటయే.

ఈ స్థితి మనదైనపుడు దీనికంటెనూ కొంత పైగా మరియొకటి మనకు ఎదురౌతుంది. దీనిని నేను మహాకాలచక్రం అన్నాను. నక్షత్రములను, గ్రహములను వాటి స్థానములో వుంచే శక్తిని ఈ చక్రమే సృష్టిస్తుంది. శ్రీకృష్ణుని చక్రముకంటే ఇది చాలా ఎక్కువ శక్తి ప్రభావము కలది. దీని ముందు ఆ చక్రము సూర్యుని ముందు దివిటీ వంటిది. సమస్త విశ్వమును పరిపూర్ణముగా మార్చుటకై ఈ అత్యంత శక్తివంతమైన సాధనం వుపయోగపడుతుంది. ఏడవ గ్రంథి అంతమగుచోట ఈ శక్తివున్నది. ఆ కాలంలో తగు అవసరం లేని కారణముగా, శ్రీకృష్ణుడు కూడా దీనిని కలిగి యుండలేదని, తగిన క్షమార్పణలతో మీకు నేను తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఆ సమయం అసన్నమయినది. ప్రకృతి ఈ కార్యమును ఎవరికో అప్పగించి వుంటుంది. మనస్సుకు హత్తుకునేటట్లు మీకు నేను మరొక విషయము స్పష్టపరుస్తాను. ఇది కొందరికి తీవ్ర ఆఘాతము కలిగించవచ్చును. అయినా నిజం బయట పెట్టక తప్పదు. "అహం బ్రహ్మాస్మి" (నేనే బ్రహ్మను) అనేది ప్రస్తుత కాలంలో అత్యున్నత స్థితిగా, దీనిని అర్థం చేసుకున్నవారే దివ్య సంపన్నులుగా, మహాజ్ఞానులుగా భావింపబడుతూ వున్నది. కాని ఈ స్థితి తమలో వాస్తవంగా నెలకొని వున్నదని వీరెవరైనా గుండెపై చేయి పెట్టుకొని చెప్పగలరా! గోధుమ రుచిని వర్ణిస్తూ, ఇది కొద్దిగా తీపిగా వుంటుంది అని అంటే దాని రుచి వినేవారికి పూర్తిగా అవగతమౌతుందా? కాదు. దానిని అతడు తింటేనే తప్ప దాని రుచి పూర్తిగా తెలియదు. ప్రస్తుత జ్ఞానులు విషయం కూడా ఇలాగే వున్నది. ప్రత్యాక్షానుభవం లేకుండా పుస్తకాలు తిరిగేసినంత మాత్రముననే వీరు సిద్ధాంతములు ప్రకటిస్తున్నారు. ఈ దయనీయ స్థితిని గురించి నేను సత్యోదయము (Reality at Dawn) అనే గ్రంథములో కొంత తెలియజేయడం జరిగింది. ఇక్కడ క్లుప్తముగా మరికొంత సమాచారమును తెలియజేస్తాను.

ప్రతి గ్రంథిలోనూ శరీరము, ఆత్మ కలుసుకునే స్థితిలో "అహంబ్రహ్మాస్మి" భావన అనుభవములోనికి వస్తుంది. కాని ఈ గ్రంథివరకు చేరిన తరువాత ఈ అనుభవము మరింత సుస్పష్టము, వాస్తవమైనది అగును మరియు ఈ అనుభవమును అతనిలో సజీవముగా వుండునట్లు చేయుటకు, అతని మానసిక స్థితి అప్పుడు దీనితో సమన్వయం చెందుతుంది. సూర్యుని వెలుగు, వేడి; చంద్రుని కాంతి, చల్లదనం; నక్షత్రాల వెలుగు - ఇవన్నీ తనవేననిపిస్తుంది. ఎవరైనా రాముని, కృష్ణుని లేదా ఇతర మహాత్ములను గురించి మాట్లాడితే, అదంతా తనను గురించే మాట్లాడుతున్నారని నిస్సందేహముగా అనిపిస్తుంది.

ఈ అనుభవాలు కొనసాగి, అతనిస్థితి పరిపక్వమైనపుడు మరియొక పరమరహస్యం బయటపడుతుంది. ఈ స్థితితో మనము సన్నిహిత సంబంధము ఏర్పరచుకొనినపుడు అంటే మనం అనుభవములలో లయమైనపుడు (చేసినపుడు), మన దృష్టి ఉన్నత గతులవైపు తిరిగి, అది 'యథాతథం' (అది అదే) అనే భావమును మనలో రేకెత్తిస్తుంది. ప్రతి లయావస్థలోనూ ఇదే భావన కొద్దిగా కలుగుతూ వుంటుంది, కాని ఇక్కడ మరింత స్పష్టముగా కనిపిస్తుంది. దీనికి కారణము మనమిప్పుడు విశాల దివ్యక్షేత్రములో ఈశ్వరీయ మండలంలో ఉండడమే. మనము ఇంకా ముందుకు పోయి, "అది ఏమిటో అదే" (It is what it is) స్థితిలో లయమౌతే, మనకు "అంతా అతనినుండే" అనే అనుభవం తప్ప మరేమీ వుండదు.

అసంఖ్యాక దశలు కల, ఈ గ్రంథి చాలా విశాలమైనది. ఇందులోని మరియొక విశిష్ట విశేషం ఏమిటంటే ఇందులో బాగా ప్రగతి సాధించిన అనంతరము అభ్యాసి బాహ్యవస్తువులను గమనిస్తే దాని భౌతిక ఆకారం ఎదుట కనబడుతున్నా అది అక్కడ వున్నఅనుభవం అతనికి కలుగదు. అంటే దాని ఉనికికి సంబంధించిన ముద్రలు అతని హృదయంలో ఏర్పడవు. ఈ క్షేత్రమునకు సంబంధించిన ప్రధాన లక్షణం మాత్రమే నేను తెలియజేసినాను. దీనిని పూర్తిగా తెలుసుకోవాలనే శ్రద్ధాశక్తులు అభ్యాసి కలిగివుంటే, తీసుకుని వెళ్ళగల సమర్థుడైన మార్గదర్శకుడు లభించి, ఈ గ్రంథిలో సాయుజ్యస్థితి పరిపక్వదశకు వచ్చినపుడు, తరువాతి గ్రంథికి చేరుకుంటున్నాననే శుభవార్త అతనికి అందుతుంది.

## **Eighth Knot ఎనిమిదవ గ్రంథి:**

మన తపన మనలను ఇప్పుడు ఎనిమిదవ గ్రంథికి చేర్చింది. ఇక్కడ దృశ్యమంతా మారిపోతుంది. ఏడవ గ్రంథిలో మనం అనుభవించిన స్థితి ఇక్కడ మరింత సూక్ష్మరూపంలో దర్శనమిస్తుంది. అభ్యాసికి, ఈస్థితిలో,

ప్రపంచమంతా కలగా లేదా ప్రకృతియొక్క క్రీడారంగముగా (లీల) అనిపిస్తుంది. వైరాగ్యభావన- దేనితోనూ మానసిక సంబంధములేని స్థితి (Dissociation) తీవ్రతరమౌతుంది. తరువాత, వైరాగ్యంకూడా తీవ్రతలేకుండావుండి, దాని స్వరూపమును మార్చుకొంటుంది. మరియు అప్పుడే అది సంపూర్ణమైనదిగా అంగీకరింపబడుతుంది. ఇక్కడ అంతయూ అత్యంతతేలికగా అనిపిస్తుంది. భావన తన భారమును కోల్పోతుంది. మరియు అభ్యాసి శాంతిని, స్థిరత్వమును ఆనందించుట మొదలు పెడుతాడు. పరమానందకరమైన ఈ శాంతస్థితే కొలది కాలంలో సత్ తత్వము (Reality) గా పరిణామం చెందుతుంది. కాని ప్రియ సోదరులారా! ఈ నిశ్చలస్థితిలో కూడా ఆమూలతత్వగ్రాహ్యతకై (Realization of Ultimate) నిర్విరామ తపన (Restless craving)ను అనుభవము చెందువాడే నిజమైన అన్వేషి. వాస్తవమునకు ఇదే మన మార్గములోని ముళ్ళను, అడ్డంకులను తొలగించి ప్రగతిని సులభతరం చేస్తుంది.

ఈ విశ్వమంతయూ స్వప్నమని (World as dream) దానిని విధముగానే మనము భావించాలని పదేపదే మనకు చెప్పబడుతున్నది. కాని ఈ ప్రచారకులంతా దీనిని తీవ్రంగా నొక్కిపలుకుతున్నా, నా దృష్టిలో ఈ పుస్తకాల పురుగులు ఈ స్థితిని సాధించనేలేదు. నిజానికి, సరియైన సాధన వలన వ్యక్తి ఈ స్థితికి చేరితే, అది దానంతట అదే ఏర్పడుతుంది. మనస్సును బలవంతం చేసి ఈ స్థితిని ఒప్పుకునేటట్లు చేస్తే, అది మోసపు తంత్రమవుతుంది. అది సత్త్వమునకు బహు దూరము. వాస్తవానికిది ఒక యాత్రికుడు తన ప్రయాణములోని ఒకానొక దశలో పొందే స్థితి మాత్రమే. ఈ భావనను మనము కృత్రిమ పద్ధతిలో సాధించ కోరుకుంటే, లేదా దానికి సంబంధించిన జ్ఞానమును మనము సాధించినామని కాని విశ్వం స్వప్నం అనుదాన్ని సాధించినామని నిర్ణయించుకుంటే అది మనలను మనమే మోసము చేసుకున్నట్లే. ఈ గ్రంథి ప్రత్యేకత ప్రశాంతత. దీనిలో మనము లయమైనామంటే ప్రశాంతతను మనలో పూర్తిగా గ్రహించుకున్నట్లే. ఈ స్థితినుండి సాయుజ్యస్థితిని పొందుటకొరకు బయటపడినపుడు, మనకు ఆ స్థితియొక్క పూర్తి అనుభూతి లభిస్తుంది. మండు వేసవిలో బాగా ఎండలో తిరిగిన వ్యక్తి చన్నీటి స్నానము చేసినపుడు పొందే ప్రశాంతస్థితివంటి స్థితి (Freshness) మనమిక్కడ పొందుతాము. అక్కడి జీవనంలో జీవించిన తరువాత, అంటే దానితో సాయుజ్యత పొంది, అక్కడి జీవనస్థితిలో లయముకూడా అయిన తరువాత లభించుస్థితి మనము తరువాతి గ్రంథిని చేరుతున్నామనే శుభవర్తమానం మనకు తెస్తుంది

**Ninth Knot తొమ్మిదవ గ్రంథి:**

ఇప్పుడు మనము తొమ్మిదవ గ్రంథిలో ప్రవేశించినాము. అనుభవముల రూపం ఇక్కడ మరింత మారుతుంది. 'భూమ' స్థితి - పరతత్త్వము (Absolute) తో నిజమైన సంబంధము ఏర్పడుట మొదలయ్యే బిందువును మనమిప్పుడు చేరినాము. వేరే ప్రపంచములోనికి క్రొత్తగా జన్మించినట్లు భావించునటువంటి స్థితిలోనికి ప్రవేశించినాము. ఇప్పుడు మనమీ స్థితిలో వ్యాప్తిచెందుట ప్రారంభమయి, దానితోపాటు మనము ఇప్పుడు పునర్జన్మించిన క్షేత్రము ఎవరికి చెందినదో, దానికి సంబంధించిన జ్ఞానమును పొందుటకూడా ప్రారంభిస్తాము. మన భావన దానిని పూర్తిగా చైతన్యవంతముగా అర్థము చేసుకొనుటకై దారి తీస్తుంది. మరియు మనస్సు భగవంతుని సమక్షమును గుర్తిస్తుంది. ఆయన సమక్షము (His presence) అభ్యాసిలో ఎంతలోతైన గుర్తులను (Impression) వేస్తుందంటే అంతరంగంలో ఎఱుక లేకుండగనే పూజించుట ప్రారంభమవును. మనము ఈ స్థితియందు ప్రవేశించకముందే ప్రాపంచిక సంబంధమైన వ్యక్తిగత చర్యలన్నీ ఇంచుమించుగా శూన్యమవుతాయి, మరియు ప్రభువునకు భృత్యునకు (Servant) మధ్యగల సంబంధము మాత్రమే దృష్టియందు నిలచియుంటుంది.

ఆయన సమక్షమునకు సంబంధించిన పూజాపురస్సరమైన జ్ఞానముతో పాటు, "ఆయన ప్రభువు, మనము ఆయన భృత్యులం" అను భావన ప్రధానముగా ఈ గ్రంథిలో గోచరమవుతుంది. ఈ దశలో మన స్వభావమే మారిపోతుంది. అత్యంత వినమ్రభావన, వర్ణించనలవికాని హృదయ మార్దవం కలుగుతుంది. ఇతరుల పట్ల ద్వేషము, శత్రుత్వము వంటివి పూర్తిగా తొలగిపోతాయి. దివ్యజ్ఞానము యొక్క మొట్టమొదటి అధ్యాయము వాస్తవమునకిక్కడ ఆవిష్కృతమవుతుంది. ఈ బిందువు నుండి మన అస్థిత్వమునకు సంబంధించిన భావన కరిగిపోతుంది. మనము ఇందులో మరింతగా ప్రవేశించే కొలది మన అస్థిత్వమును తొలగించుకొనే ప్రయత్నములో మరింత విజయవంతమవుతాము. మరికొంత విశదముగా ఇక్కడి పరిస్థితిని గురించి వివరించుటకు నేను హనుమంతుని స్థితిని ఉదాహరణముగా పేర్కొంటాను. అతనికి గల ఆంతరంగిక శక్తులను ఎవరైనా జ్ఞాపకము చేస్తేనే ఆయన ఎఱుకకు వస్తాయి. కాకుంటే వాటిని ఆయన పూర్తిగా మరచి ఉండేవారు. ప్రతిగ్రంథివద్ద పొందు లయావస్థ, సారూప్యతలను పొందుతూ మనమింకనూ ముందుకు పోవలసి వున్నది. ఈ స్థితులలో మనము సాయుజ్యత పొంది అవి మరలా లయమయ్యే స్థితి కలిగినపుడు మనము తరువాత గ్రంథిని చేరుతున్నామనే సంతోషం కలుగుతుంది.

## **Tenth Knot** **పదవ గ్రంథి:**

మనమీ పదవ గ్రంథిని చేరగనే పూర్వపు గ్రంథిలోని స్థితులదశ మారుతుంది. ఈ ప్రపన్నతకు పరిపక్వము, అతని నెలవు మనదిగా భావించే అలవాటుకలిగి వుంటాము. అంటే మనలో "ప్రభుదశ" మొదలవుతుంది. కాని ఈ స్థితి మనపై రుద్దబడినట్టిది కాదు, ఆ ప్రదేశపు స్వాభావిక స్థితి ఇది. ఇచటకు చేరిన అభ్యాసికి, అతడు ప్రభువుతో పెంచుకున్న అత్యంత సాన్నిహిత్యం ఫలితమును చూచినపుడు ఒక వ్యక్తి తరచు ప్రవాహపు అలలు చూచినపుడు తన హృదయంలోనే గంతులు వేస్తునట్లుగా ఎట్లు అనుభూతి చెందుతాడో అలాగే యీ స్థితిలో తనను తాను పూజ్యభావనతో సన్మానించు కోవాలనే భావన ఏర్పడుతుంది. దీనినే మరోవిధముగా చెప్పాలంటే మంచి గంధపు పరిమళం ఆఘ్రాణించే ఆనందం పొందాలంటే, ఆ చెట్టు దగ్గరకే వెళ్ళవలసివుంటుంది. కాని దాని గంధమును తన నొసటికే పూసుకుంటే, దానికి అతడు సన్నిహితము కావడమే గాక చెట్టువద్దకు వెళ్ళినప్పటి సువాసననే అనుభవిస్తాడు. ఇప్పుడు మనం ఆయన సన్నిధి యందున్నాము, మరియు అచ్చటినుండి వస్తున్న చల్లని గాలిని అనుభవిస్తున్నాము. తన కోసం ఎవరో భృత్యుడు ఎదురు చూస్తున్నాడని ప్రభువు కూడా గమనించుట మొదలవుతుంది. సృష్టికర్తగా భగవంతుని పని ఇక్కడ ముగుస్తుంది. ఇంతకు మించి సృష్టికర్తకు సంబంధం ఉండదు. తదుపరి 'భూమ' (The Absolute) పరతత్వముతో సంబంధము ప్రారంభమయి మోక్షప్రాప్తి కలుగుతుంది. ఈ స్థితి అరుదుగా గాని లభించదు. ఇచట వాయువు ఊపిరి పోసుకోదు, అనేదానికంటే అలాంటి వాయువు ఎంతో కష్టతరసాధ్యమని చెప్పవచ్చును. అది యిచ్చట తన మూలతత్వముగా మారుతుంది అనటం సబబు. దీని ద్వారా మనం పయనింపవలసి వుండి, ఆ మూలతత్వం ఏమిటి? దానిని 'శూన్యం' అనుట సరికాదు, భూమ స్థితి యొక్క ప్రతిబింబ స్థితి అనడమూ సరికాదు. ఎందుకంటే ఈ స్థితులన్నీ దానికంటే స్థూలతరములు. సాధ్యమైనంత ఖచ్చితముగా చెప్పాలంటే 'భూమ' స్థితి వున్నదని ఆ స్థితియొక్క ఉనికికి సంబంధించిన భావన మన హృదయాలలో ఉండి శాశ్వతమైన అఖండమైన అస్థిత్వమువైపు మనము పయనించవలసి వుందనేది యీ ఆధ్యాత్మికస్థితి. అప్పుడు మాత్రమే మనము తరువాతి గ్రంథిని సమీపిస్తున్నామని అర్థం చేసుకోవలసి వున్నది.

## **Eleventh Knot పదునొకొండవ గ్రంథి:**

మనము పదునొకండవ గ్రంథిలో ప్రవేశించినాము. తెరలు తొలగిపోయి అనంతత్వము గోచరమవుతుంది. మన వశంకాని నిస్సహాయతను అనుభవిస్తాము. నిరంతరం ఆయనకై తపన దానితోపాటు తత్సంబంధమైన వేదన అనుక్షణం కలుగుతాయి. ఆయన లేనిదే శాంతిగాని, విశ్రాంతి గాని వుండదు. నిజం చెప్పాలంటే ప్రశాంతత మనలను వదలిపోయింది. దీని స్థానంలో మిగిలియున్న స్థితిని శాంతి లేని శాంత స్థితి అనుట భావ్యం. ఇదీ ఈ గ్రంథి వాస్తవస్థితి. ఈ స్థితినే మనము అనుభవించి చివరకు అందులో లయమవుతాము. ఇప్పుడక్కడ ఇంకేమి మిగిలింది? గమ్యం చేరాలనే తపన వేదన తప్ప మరేమీ లేనట్లే. ఈ తపనే మనలను అంటిపెట్టుకుని, మన పురోగతికి సహాయకారి అవుతుంది. అనంతత్వంలో లీనమయిన సాయుజ్యత స్థితి పొందుచున్నపుడు యిది అంతమవుతుంది. అది కూడా లయమైనపుడు మనం అత్యంత సూక్ష్మమైన సాయుజ్యస్థితికి చేరినామన్నమాట - ఇది మనం పంద్రెండవ గ్రంథికి చేరినామని సూచిస్తుంది.

## **Twelth Knot పంద్రెండవ గ్రంథి:**

మనమిప్పుడు పంద్రెండవ గ్రంథిని చేరినాము. అక్కడేముంది? వివిధ దశలలో పొందిన సాయుజ్యతలు లయావస్థలు లీనమయ్యే (లయమయ్యే) బిందువు ఇది. ఇక్కడ మనము ప్రక్షాళితమైన సాయుజ్యత స్థితిలో ప్రవేశిస్తాము. ఇక్కడి స్థితి అత్యంత స్వచ్ఛముగా వుండి సరళత్వముకూడా నూరు రెట్లు స్థూలముగా కనిపిస్తుంది. ఇంకా ముందుకు పోతే లభించే స్థితిని వర్ణించుటకు తగిన పదము ఒకవేళ లభ్యమయినా అది సరళత్వముకంటే కూడా అధిక రెట్లు భారవంతమౌతుంది. మనమిప్పుడు ప్రక్షాళితమైన సాయుజ్యతతో ముందుకు పయనించి క్రొత్త అస్థిత్వపు రూపమును దర్శించుట ప్రారంభిస్తాము. దీని అనుభవము మనకు తరువాతి గ్రంథిలో లభిస్తుంది.

## **Thirteenth Knot పదమూడవ గ్రంథి:**

ఈ పదమూడవ గ్రంథిని చేరగానే సర్వత్రాశాశ్వత అస్థిత్వమును అనుభవించుట అప్రధాన గ్రంథులు అసంఖ్యాకంగా వుండుటవలన వాటిమధ్య తేడాలను తెలియజేయుటకు తగిన పదసామగ్రి లేనందువలన, నేను ప్రధాన గ్రంథులను మాత్రమే పేర్కొని విశదపరచినాను, ఇంతవరకు (ఆయా గ్రంథులలోని స్థితిగతులను) వర్ణించడానికి పదజాలం

కృషిచేసింది. మన యాత్ర ఇంకా ముందుకు కొనసాగుతుంది కాని ఇక మీదటి స్థితులను తెలుపుటకు ఈ పదజాలముతో వీలుకాదు. అనేక గ్రంథులు మన మార్గములో ఎదురౌతాయి. వాటిలో ప్రతిచోటా సాయుజ్యతలు, లయావస్థలు పొంది ముందుకు పోతాము. ఈ దశకు చాలా ముందే మాయస్పర్శతొలగుతుంది. అలాగే అహంకారమూనూ. ఏమాత్రము ఉత్సాహముండదు. అయినా ప్రయాణం ఆగదు. ఇంకా ముందుకుపోతే దీని రూపం పూర్తిగా మారిపోతుంది. ఎన్నో వేల సంవత్సరముల కృషి, శ్రమల వలననే ఈ స్థితి లభిస్తుంది. కాని సమర్థుడైన గురుదేవులు లభిస్తే అతి త్వరలో మనము ముందుకు పోవడం సాధ్యపడుతుంది. అటువంటి సమర్థసద్గురువు లభించిన నాడు సులభంగా ప్రతిగ్రంథిని అధిగమించి, జ్ఞానమునకు అంతిమ అవధియైన అనంతసాగరపు తీరములు చేరగలము.

ఈ పైన తెలిపిన విషయములను తమ స్వానుభవముతో తులనాత్మకముగా పరిశీలించమని నేను అందరినీ కోరుతున్నాను. అప్పుడు మాత్రమే వారికి వాస్తవమైన జ్ఞానమంటే ఏమిటి, అది ఎక్కడ పరిసమాప్తమౌతుంది అనేది విశదముగా తెలుస్తుంది. దాని అనుభవములు ఎక్కడ అంతమవుతాయో, అక్కడ దాని కార్యం ముగుస్తుంది. అప్పటి స్థితి ఏమీ తెలియని అమాయకపు శిశువు స్థితి వంటిది. అనంతసాగరపు తీరము చేరుసరికి మనస్థితి వాస్తవంగా యిదే. ఈ స్థితి జ్ఞానరహిత స్థితికి చెందిన రంగములోనిది. వాస్తవ జ్ఞాన స్థితి యిదే. ఆ స్థితి చివరి దశ ఇదే.

## <u>KNOWER తెలిసినవాడు</u>

శాశ్వత సత్య ప్రాప్తి స్థితిని పొందిన వాడు ఆధ్యాత్మిక రంగంలో తిరుగులేని సంకల్పశక్తిని పెంపొందించుకుంటాడు. అతడు మరచిన స్థితిలో (State of forgetfulness) వున్నప్పటికీ ప్రపంచంలోని విజ్ఞానశాస్త్రాలన్నిటినీ తెలిసినవాడుగా (పరిమిత భావంలో) వుంటాడు. దైవం సర్వవిషయాలు తెలిసినవాడు. ఆయనలోలీనమైవున్న వ్యక్తి కూడ సర్వం తెలిసినవాడై (మానవ పరిమితులకు లోబడిన విషయం గుర్తుంచుకోవాలి) వుండాలి.

## <u>KNOWLEDGELESSNESS జ్ఞాన రహితము</u>

ఒకవేళ "లేకుండుట' (Not to be) యే జరిగెనేని లోకము యొక్క అస్తిత్వమే లేకపోవలయును. దీనిని ఆధ్యాత్మిక దృష్టితో పరిశీలించినచో "ఉండుట' అనునది 'ఆత్మ' యొక్క ఉనికియే. అయితే ఆత్మ లేకుండుట (non self) యను అనాత్మ భావమునకు జేరి యాలోచింతుమేని, ఉండుట

(To be) అస్తిత్వమునకు(Annihilate) లేకుండుట స్వస్తిజెప్పి యను దాని యదార్థ స్థితి వరకు వెళ్లవలసియున్నది. దీని యర్థము "జీవితము కాని జీవితము' (Life without life) అగును. "మనము ఉన్నాము". "మనము లేము' ఇట్లు ఉండుట లేకుండుటకు మూలమైన ఒక భావము (One in Himself) మనలను ఒకానొక స్థితికి గొనివచ్చును. అదియే - జ్ఞానము. ఆ జ్ఞానము తనంతటి తానే బహిరంగపరచినపుడు అది 'అజ్ఞానము' మాత్రమే. ఆ స్థితి యందు వ్యక్తి యొక్క కోర్కెల సముదాయమనెడి నివాసమంతయు ధ్వంసమైపోవును. విషయలిప్తమైన వ్యక్తిత్వమనెడు (Besmeared individuality) గిన్నె బ్రద్ధలైపోయి తన యందేమియు ఉంచుకొనుటకు యోగ్యత లేనిదగును. రూపు రేఖలు చెడి పాడుబడిన వంటిదగునని భావము.

జ్ఞాన రహిత స్థితి మాత్రమే సహాయము చేయును. జ్ఞానియైన వ్యక్తికి, తానీ సాగరంలో మునకవేయగనే తన జీవితము వుండదనే విషయము తెలుసుకాబట్టి, అతడు ఇందులో మునక వేయకపోవడం స్వాభావికమే (ఆశ్చర్యకర విషయం కాదు.) ఇక ఇప్పుడు అందులో ముందుకు కొనసాగడం తప్ప మరేమీ లేదు. తన పరిష్వంగములోకి తీసుకొను ఒక మహాపురుషుని ఒడిలో శరణుపొందుటయే ఏకత్వము పొందు మార్గము. తన చెంతకు చేర్చుకొని తనలో ఇముడ్చుకొనగల ఒక మహాపురుషుని శరణాగతి పొందుటయే ఆయనతో ఏకత్వమును (లయావస్థను) పొందు మార్గము.

## <u>KOSA / KOSHAకోశం</u>

ఉన్నత సిద్ధులను కలిగి ఉన్న మహాత్ములు సామాన్యంగ మనోమయకోశం నుండి విముక్తిని పొందుతారు. దాని అర్థం వారికి మనస్సు ఉండదని కాదు. క్రిందన ఉన్న ప్రపంచానికి వారిని కట్టి పెట్టి ఉంచిన ఆవరణను వారు పూర్తిగా తొలగించుకున్నారని దాని అర్థం. ముక్తి స్థితిలో మనిషి అయిదు కోశాల నుండి విముక్తుడవుతాడు. అట్లు కాకపోతే, అతడి అసలు స్వరూపం దృష్టిలోకి రావడం సాధ్యం కాదు. శాశ్వత సత్వ ప్రాప్తికి యీ కోశాలనుండి పూర్తిగా విముక్తిని పొందడం చాల ముఖ్యమైన అంశం. అది కూడ ఒక మనిషి జీవితకాలంలోనే సాధ్యం. సాధకుడు తన అంతిమ ధ్యేయము లేక లక్ష్యానికి దృఢంగా అంటి పెట్టుకుని ఉన్నట్లయితే యీ విషయాలన్నీ క్రమంగా వస్తాయి. ఈ కోశాలను బలవంతంగ ఛేదించడానికి ప్రయత్నిస్తే అది తీవ్రమైన పొరపాటు అవుతుంది. ఎందుకంటే, ఆ సందర్భంగా అతడు అసలు ప్రయోజనానికి దూరమైపోతాడు.

ఆనందమయనేది ఒక కోశం. అది శూన్యము లేక సున్నగ వర్ణించబడినట్టి పరతత్వ స్థితి మాత్రం కాదు. ఆనందమయ కోశం పంచ కోశాలలో ఒకటి. ఈ కోశాలన్ని నిస్సందేహంగ అవధులున్న పరిమితులు. ఆధ్యాత్మిక గ్రంథాల ప్రామాణికంగా కూడా అది నిజం. ఆనందమయ కోశం ఒక స్పష్టమైన పరిమితి కావున దానిని పరతత్వ స్థితిగ తీసికొనలేము. వాస్తవ విషయానికి అది ఆనందంతో సహా అన్నింటికికూడ అతీతమైనట్టిది. దీనిపై ఎక్కువ వివరణలు ఈయదలుచుకోలేదు. నీ ఆనందమయ కోశం విచ్ఛిన్నం అయిన తరువాత నీకు వచ్చిన స్థితిలో నీ స్వీయానుభవాలు ఈ విషయాన్ని గురించి తగినంత వివరణను యిస్తాయి.

## **KUNDALINI కుండలిని**

చక్రాలను, వాటి ఉపబిందువులను శుభ్రపరచి చైతన్యము కావించి చివరకు కుండలినిని కూడ చేపట్టి ఉన్నతంగా పైకి వెడుతాము. కాని అభ్యాసికి తనకుగా కుండలినితో పని లేదు. అదికేవలం గురువర్యులు చూసుకొనే విషయం.

## **LACK OF EARNESTNESS గంభీరత లేకపోవడం**

కొన్ని అరుదైన అసాధారణ సందర్భాలను మినహాయిస్తే, దాదాపు అందరి విషయంలోను వారి ఆధ్యాత్మిక పురోభివృద్ధికి అవసరమైన ప్రతిదానిని నేనే వారిలోకి చొప్పించవలసి ఉందని నా అనుభవం నాకు తెలుపుతోంది. అయినప్పటికి ఒక్కక్షణమైన నా దృష్టిని మళ్లించినట్లైతే ప్రతి ఒక్కరు దిగజారిపోతున్నట్లు కనపడుతోంది. ఇది ఆసక్తి లేక పోవడం వలనే కాని మరి దేనివలన కాదు.

## **LADIES స్త్రీలు**

వివిధరకాలైన విధుల్ని స్త్రీలు నిర్వహించవలసి వస్తుంది. అందువలన వారి విషయంలో పూజకు కాలనియమం వీలు పడదు. ఈ కారణంగా వారి విషయంలో దీన్ని గురించి నిర్బంధం చేయలేదు. కాని వారి తీరిక సమయాన్ని అందుకోసం వినియోగించవచ్చు. అది వారి విషయంలో ప్రత్యేక మినహాయింపు. అంతేగాక, దైవాజ్ఞానుసారంగ తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నామనే భావంతో వారు యింటి పనిని చేసుకుంటే అదంతా పూజగా మారి అప్రయత్నంగానే ఎల్లప్పుడు దానితోనే ఉంటారు

## లాలాజీ

1873వ సంవత్సరములో వసంతపంచమి శుభదినాన గురువర్యుల దివ్యాత్మ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రమునందలి ఫతేఘడ్ లో సమర్థ గురు మహాత్మా శ్రీ రామచంద్రజీ వారి భౌతిక రూపంలో భువిపై అవతరించింది. ఆ శుభదినం సంవత్సరంలో అత్యంత ఆహ్లాదకరమైన వసంతఋతువుతో మనోహరంగా సమన్వయమై ప్రతి హృదయంలోను నవ వసంత శోభను చిగురింపజేసింది. ఆయన అవతరణచే ప్రారంభమైన యీ ఆనందపూరిత సమయం ఆధ్యాత్మిక చైతన్యంలో ఒక నూతన శకాన్ని ప్రవేశపెట్టింది. మానవ జీవిత సమస్యకు అనుభవ పూర్వక పరిష్కారమును అది అందజేస్తుంది. ఆధ్యాత్మిక రంగంలో వారు తీసికొని వచ్చిన యీ అద్భుత చైతన్యం మన మనస్సు గుర్తుచేసికొన్నప్పుడు మన హృదయాలు ఆనందంతో పరవశిస్తాయి. మహోన్నత ఋషులను సైతం కలవర పెట్టిన జీవిత సమస్యకు ఆయన ఒక సులభ పరిష్కారాన్ని యిచ్చారు. ప్రత్యక్షానుభవం మాత్రమే నేనిక్కడ చెప్పే విషయంలో గల నిజాన్ని నిరూపిస్తుంది.

ఆధ్యాత్మిక ఔన్నత్య మహోన్నత శిఖరాలపై భారత దేశం ఒకానొకప్పుడుండేది. మతం, ఆధ్యాత్మికతలకు తాను జగద్గురువునని అది చాటుకున్నది. కానీ కాలగమనంలో పతనావస్థ ప్రవేశించి దాదాపు ప్రతిదానిని పోగొట్టుకుంది. కాల క్రమేణా యిదివరలో మననుండి ఆధ్యాత్మికతను గురించి నేర్చుకున్నవారు కూడ మనకు మార్గదర్శకులమని చెప్పుకొనే హీనస్థితికి దిగజారినాము. పరిస్థితిని చక్కదిద్ది సరిచేయడానికి మహాత్ములు అప్పుడప్పుడు ప్రయత్నించారు. కాని వారి ప్రయత్నాలేమైనప్పటికీ మొత్తంపై పరిస్థితి మరింత దిగజారుతూనే వచ్చింది. తుదకు మనం ప్రతి దానిని పోగొట్టుకోవడమే గాక దాని గురించే పూర్తిగా మరచినాము. ఇప్పుడు అదేదైనా మన దృష్టికి వస్తే అది మనకు పరాయి వస్తువుగ కనబడుతోంది. దానిని నమ్మడానికి కూడ మొగ్గు చూపడం లేదు. ఏదైమైనా, చాలా కాలంనుండి, మరుగున పడివున్న యీ ఆధ్యాత్మిక శాస్త్రాన్ని పునరుజ్జీవింప చేయడానికే కాక, దానిని మరల మన అనుభవ జ్ఞానానికి, అవగాహనకు తీసికొనిరావడానికే సమర్థ గురుదేవులీ ప్రపంచంలోకి వచ్చారు.

ఆ విధంగా మానవాళి ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి, మోక్షం కొరకు పరితపించే ఆత్మల విమోచనానికి ప్రాణాహుతి అనే యీ పురాతన యోగ పద్ధతి ద్వారా దైవమార్గాన సామాన్య జనులనుద్ధరించడానికి సమర్థ గురువర్యులవతరించారు. ఈ పద్ధతి మిక్కిలి ప్రాచీనమైనట్టిది.

అయినప్పటికీ తరువాతి కాలంలో పూర్తిగా మరువబడింది. హైందవ ఋషులే యీ హిందువులకీనాడు పద్ధతికి మూల పురుషులు. అటువంటిది అది లేకుండా పోయింది. ఈ మహోన్నత సేవకే యీ సంస్థ ఉంది. యీ సంస్థ కార్యకర్తలకు, ప్రశిక్షకులకు ధన, కీర్తి, ప్రతిష్ఠలకై ఎటువంటి స్వలాభాపేక్ష లేదు. వాస్తవానికి నిజమైన ఆధ్యాత్మిక గురువు యొక్క ప్రధాన కర్తవ్యాలలో యిదొక్కటి. కాని యీ యదార్థాలను ఎవ్వరూ కూడా గుర్తించక పోవడం విచారకర విషయం. దానికి కారణం ప్రత్యేక వస్త్ర ధారణ, జీవిత విధానంలో ఒక విశిష్టత లేకపోవడం వలన మనం వారికి గంభీరంగా కనపడం.

నా గురువర్యుల సామర్థ్యం మాటల్లో చెప్పనలవిగాదు. ఆయన యోగ్యతలన్నింటిని వివరించడం సూర్యుని ముందు దివిటీని వెలిగించడం వంటిది. యదార్థ భావంలో అయన సమర్థ గురువని చెప్పితే సరిపోతుంది. మానవ జీవితాదర్శాన్ని, కష్ట దుఃఖాలతో నిండివున్న యీ సాధారణ ప్రాపంచిక జీవితంలోనే దానిని సాధించగల నిశ్చయకరమైన పద్ధతిని ఆయన ప్రజల దృష్టికి తీసికొని వచ్చారు. ఆయన తెలియజెప్పిన యీ పద్ధతి మహోన్నతస్థితివరకు మనం సులభంగా ప్రవేశించేలా చేస్తుంది. దీనికై యిదివరలో గృహాన్ని, సంసారాన్ని, ప్రాపంచిక జీవితాన్ని త్యజించి సన్యాస జీవన పద్ధతిని చేపట్టవలసి వచ్చేది. సహజమైన యీ సాధనా ప్రభావాన్ని గురించి ప్రజలు విశ్వసించేటట్లు నచ్చచెప్పడమే కాకుండా ఆయన ఆధ్యాత్మిక పథంలో అత్యున్నత స్థాయివరకు వారిని విజయవంతంగా నడిపించారు కూడా.

ఆయన వెలుగులోకి తీసికొని వచ్చిన యీ సాధనా విధానం మన ప్రాపంచిక కర్తవ్య బాధ్యతలను తగురీతిగా నెరవేరుస్తూనే అత్యున్నత ఆధ్యాత్మిక పురోగతికి సులభ పద్ధతిని అమర్చింది కూడా. శ్రీ కృష్ణ పరమాత్మ కాలంలో వాడుకలో వున్న సాధన యొక్క తత్వసారం యిటువంటిదే. దీని ద్వారానే ఆయన తన కాలంలో ఆధ్యాత్మిక శిక్షణనిచ్చారు. కాలగతిన ఆ విధానం మరుగున పడిపోయి పూర్తిగా లేకుండా పోయింది. ఇప్పుడా ప్రాచీన పద్ధతి మన సమర్థ గురువర్యులచే పునరుజ్జీవింపబడి, నూతన శోభతో వెలుగులోనికి వచ్చింది. నిస్సందేహంగా ఆయన ఈ పరమోద్దేశం కొరకే ప్రపంచంలో అవతరించారు. ఆయన సాహచర్య అదృష్టం లభించిన వారు ధన్యులు. ఆయన సకల లోపరహితుడు. ఈ విషయంలో ఆయనకెవరూ సాటిలేరు. అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మానవాళికి ఆయన చేసింది నిజంగా మాటలకతీతం. తనతో సంబంధం ఏర్పరచుకున్న వారందరిలోనూ శూన్యతా స్థితి భావాన్ని కలిగించి ఒక నూతన జీవితాన్ని ప్రసాదించారు. మానవ అస్తిత్వాన్ని విముక్తి కావించుటకది సరిపోతుంది.

అత్యున్నతమైన దానిని పొందుటకు తిరుగులేని ఫలితాన్నిచ్చే అనుభవ పూర్వక పద్ధతిని ఆయన ప్రవేశపెట్టారు.

అటువంటి శక్తి సామర్థ్యాలున్న మహా పురుషులు వాస్తవానికి చాలా అరుదు. అయినప్పటికి వారు ఎల్లప్పుడూ ఉన్నారు. భవిష్యత్తులో కూడా ఉంటారు. కాని వారిని తెలుసుకోవడం నిజంగా కష్టం. అది కొంత వరకు మన పూర్వ జన్మ సంస్కారాలపై కూడా ఆధార పడుతుంది. ఇంకొక ఇబ్బంది కూడ ఉంది. ఏదో విధంగా అటువంటి మహాత్మునితో సంబంధం కలిగినప్పటికీ, చాలామంది ఆయనను ఆవిధంగా స్వీకరించుటకు యిష్టపడరు. దానికి కారణం ఆయన వద్ద ఏ ఆకర్షణ లేక పోవడమే. ఇదంతా వారు మాయా ప్రభావంలో చుట్టుకొని వుండటం వలన; అది అటువంటి స్వభావం కల వస్తువులకే వారిని అంటిపెట్టుకొని ఉంచుతుంది.

పూర్వకాలంలో గురువులు తమ శిష్యులలో దివ్యజ్ఞానాన్ని పొందే సామర్థ్యాన్ని, అర్హతను పెంపొందించుటకు వారినుండి ఎక్కువగా వ్యక్తిగత సేవను కోరేవారు. అది లేకుండా లేశమైనా ఆధ్యాత్మికతను వారికి నేర్పేవారు కారు. కాని మన సమర్థ గురువర్యులు మానవుని నిస్సహాయస్థితిని గమనించి తమ అభ్యాసీలనుండి అపార కృపచే యీ నిబంధనను వదిలేసారు. వ్యక్తిగత సేవను ఆయన తన జీవితంలో ఎన్నడు స్వీకరింపలేదు. అంతేగాక అభ్యాసీల అవసరకాలంలో ఆయనే వారికి శారీరక సేవను అర్పించారు. ఆ విధంగా ఆయన తన జీవితమంతా మానవాళి సర్వతోముఖ సేవకై అంకితమయ్యారు.

## <u>LATENT MOTION అదృశ్యచలనము</u>

అదృశ్యచలనము శక్తినుత్పాదనము చేయగా అది బహిర్గతమై ఒక పదార్థమును సృష్టించును. అది యర్థమగుటకై చేప గుడ్లవలె నుండు నని చెప్పవచ్చును. అదృశ్యచలనములు ఉత్పత్తిచేసిన సమీకృతశక్తి సంపత్తి ఆ గ్రుడ్లవంటి వానిలో నుండును. ఇప్పుడు ఈ మూడును కేంద్రము, అంతర్గత చైతన్యము (గ్రుడ్లవంటివి) ఒకదానికొకటి విడిగా గుర్తింపలేనంత సన్నిహిత సంబంధము కల్గియున్నవి. ఈ మూడును పైకొకటిగనే కన్పించును

సృష్టికి పూర్వము సర్వమును అచేతన స్థితిలోనుండి దాని మూలమునందు విలీనమై, వ్యక్తిత్వమును గోల్పోయి, అవి మూలముతో నైక్యమై యున్నను వాని భావముద్రలు మాత్రము అట్లే నిలచియుండెను. ఏ సత్ తత్వము యొక్క నీడయందు అవి ప్రళయాంతమువరకుండెనో దాని

ప్రభావముచేతనే వాని ఉనికి యున్నంతకాలము ఆ భావముద్రలు నిలచియుండెను. ఈ సంస్కార ప్రభావము తమలోనికి గ్రహించుట ఎంతకాలము కొనసాగెనో నిశ్చయించుట మానవుని ఊహకతీతమైనది. కనీసము సృష్ట్యారంభమునుండి వాని అస్థిత్వ కాలమంతయు ఇది తప్పక కొనసాగియుండును. మూలశక్తి యొక్క కదలిక (క్షోభ) నుండి కలిగిన సంచలనమేగాని ఈ అనుభవము వేరుగాదు. ఇట్లు ప్రభావితమైన ఈ అస్థిత్వము నిశ్శబ్దముగా క్రియాత్మకమై ఇట్లే అనంత కాలము కొనసాగెను. దీనినే 'భూమ' (కేంద్రము) లోని అదృశ్యచలనమందురు. కేంద్రమున సాంద్రముగనున్న ఈ అదృశ్యచలనశక్తి పునఃసృష్టిరచనకై వెలుపలకు ప్రవహించుటకు మార్గము నేర్పరచుకొనెను. అపుడే మనుజుడుద్భవించెను. ఏ దివ్యశక్తినుండి మనుజుడుద్భవించెనో అట్టి మూలమునకు మరల చేరవలెననెడి గుప్తమగు ఆర్తి, ఆకాంక్ష అపుడే ఉద్భవించుట ప్రారంభించెను

**<u>LAYAVASTHAలయావస్థ:</u>**

సంపూర్ణ లయస్థితి. వాస్తవమునకు లయమగుట అంటే, ఒక కేంద్రములో లేదా గ్రంథిలో అభ్యాసి ప్రవేశించి అక్కడి స్థితిలో స్థిరత్వమును పొందుట, తగినంత సాధన చేసిన తరువాత అభ్యాసి ఒకానొక గ్రంథియందు ప్రవేశించి ఆ ప్రదేశమునకు సంబంధించిన పూర్తి అనుభవమును పొందుటకు అతడు దానియందు పరిభ్రమిస్తూ, కొంతకాలము ఆ ప్రదేశమంతా సంచరిస్తాడు. తద్వారా అక్కడి స్థితిని తనలోకి గ్రహించుట (Absorb) ప్రారంభిస్తాడు. దానితో అతడు పూర్తిగా సంతృప్తము కావింపబడినపుడు దానితో అతని లయస్థితి(Merging) ప్రభావితములోనికి వస్తుంది. దీనినే లయావస్థ అంటారు. కాని ఇప్పటివరకు మనము చేరిన స్థితికి చెందిన ఎఱుక కూడా మనలో ఉంటుంది. ఈ ఎఱుక ఉన్నంతవరకు, లయస్థితి పరిపూర్ణ, పరిపక్వత కలిగి ఉన్నట్లు చెప్పలేము. దీనికొరకు అతను ఇంకనూ ముందుకు పోయి 'సారూప్యత' అని చెప్పబడు స్థిరమైన స్థితిని పొందవలసి వున్నది. ఇది కూడా చివరి స్థితి కాదు. లయస్థితి, సారూప్యతల గుర్తులు(impressions) సూక్ష్మతరమైన స్థితి "సాయుజ్యత"ను చేరవలసి వుంది.

**<u>LAZY సోమరి</u>**

మీలో కొందరు తమ సోమరి అలవాట్లను అధిగమించడానికి ప్రయత్నించడం లేదని తెలిసి నేను విచారిస్తున్నాను. ధ్యేయము మీ మనస్సులో యిప్పటికి కూడ గాఢంగా నాటుకొనలేదనే నిజాన్ని యిది

స్పష్టంగ సూచిస్తుంది. అది మీ దృష్టిలో ప్రధానంగా వుంటే యీ విషయంలో మీరు మీ కర్తవ్యాన్ని తప్పించుకోవడం అసాధ్యం.

సోమరితనం కూడ పుట్టవ్రణాన్ని (cancer) పుట్టిస్తుందనే విషయం నా వింత అనుభవం. సోమరితనం అంటే స్వార్థానికి లొంగిపోవడమే నన్న అభిప్రాయానికి వచ్చాను. మరో మాటలో చెప్పాలంటే ఆధ్యాత్మికాభివృద్ధికి ఆత్మహత్యా సదృశమైన స్వార్థానికి సోమరి లొంగిపోతాడు. నేను కూడా చాలా సోమరినే. కాని యిది నా ఇంటి పని విషయంలో మాత్రమే.

## **LEARNING నేర్చుకోవడం**

శాస్త్ర విజ్ఞానం, పాండిత్యాలకు వాటి ప్రాముఖ్యత వాటికి వుంది. అవి ఉన్నవారు తరచు ఉన్నతంగా గౌరవింపబడతారు. నాకు కూడా వారి ఎడల గౌరవం ఉంది. ఆ కారణంగానే సాధారణంగా నేను వారికి సకల లాంఛన పద్ధతులలో అగ్రాసనాన్ని యిచ్చి వారి ఎడల అణకువతో ప్రవర్తిస్తాను. కాని నామట్టుకు నేను శాస్త్రజ్ఞానాన్ని ఎన్నడు కాంక్షించలేదు. అయినప్పటికి నిర్మొహమాటంగా చెప్పాలంటే ఏ విషయంలోను నాకు శాస్త్రజ్ఞానం లేదని అనుకోను. అది నాకు సంపూర్ణంగా ఉంది. దానికి కారణం నా సమర్థగురుదేవులు తనకున్న ప్రతీదానిని నాకు ప్రాణాహుతి ద్వారా ప్రసారం చేసారు; అందులో శాస్త్రజ్ఞానం కూడా ఉంది. ఆ కారణంగా అత్యంత నిమ్న స్థాయినుండి మహోన్నత స్థాయి వరకు గల అన్ని రకాల శాస్త్ర జ్ఞానం నాకు అపారంగా వుందని భావిస్తాను. కాని దానిని వెల్లడించుటకు సాంకేతిక పదజాలాన్ని ఉపయోగించ లేకపోవచ్చు. నాగురువర్యుల నుండి నేననుకరించిన సాధు ప్రవృత్తి, స్వభావాలే దానిని పొరతో కప్పివేసి వుంచాయి.

## **LEISURE తీరిక**

నీ జీవితంలోని సంఘటనలను వివరిస్తూ నాకు తీరికలేనట్లయితే యికపై వాటిని చదవవద్దని నన్ను కోరావు. దానికి సమాధానంగ, నా స్వీయ సృష్టినుండి నాకు తీరిక లభించిన కారణంగ నాకు సరిపడినంత తీరిక ఉందని చెప్పగలను. అందువలన యిప్పుడది పూర్తిగా మీదే. నువ్వు వివరించిన సంఘటనలు జీవితంలో సామాన్యంగ సంభవిస్తాయి.

## LEISURE HOURS తీరిక సమయం

నీ తీరిక సమయాలలో "భగవంతుని సర్వవ్యాపితత్వముపై" నీ ఆలోచనను నిలిపి నీకు సమయం ఉన్నంతవరకు ఆలోచనలోనే వుండుటకు ప్రయత్నించాలి. ఇది సతతస్మరణగాను మరియు వినోద కాలక్షేపంగాను, ఈ రెండు ప్రయోజనాలను నెరవేరుస్తుంది. ప్రతి ఒక్కరు దీనిని శ్రద్ధతో అనుసరించాలి.

నా తీరిక వేళల్లో నా శిక్షణలో వున్న అభ్యాసీలను నిర్మలం కావించడంలోనే ఎక్కువగా నిమగ్నుడనై వుంటున్నాను. అది వారిలో సర్వావస్థల్లోనూ దైవ స్మరణను పెంపొందిస్తుంది. ఈ సేవ నాకు దైవారాధనకు సమానం, అందుచే అది నా ప్రథమ కర్తవ్యం. కాని అది చాలా విసుగు కలిగించే పని. అందుకు ఎక్కువ కాలం అవసరమవుతుంది. అది బహుశ అభ్యాసి సహనాన్ని అంతరింప చేస్తుంది.

## LIBERATED SOULS ముక్తజీవులు

ముక్తజీవులు జ్ఞానస్థితినిగాక (Actual Consciousness) దానిని పొందగలశక్తిని మాత్రమే కల్గి యుందురని కొంతమంది తత్వవేత్తలు వెలిబుచ్చు నభిప్రాయము సరికాక పోవుటయే గాక పెడత్రోవకూడ పట్టించును. ముక్తజీవులు జ్ఞానము (చిత్) మరియు శక్తి (Potentiality) రెంటిని వారి యిష్ట ప్రకారము ఉపయోగింప వీలుగా అభివృద్ధి చేసికొందురనుటలో సందేహము లేదు. కాని వారా రెంటికి పై స్థానములో నుందురు. అప్పుడు మాత్రమే ముక్తి లభించును. నీలో అభివృద్ధి పొందిన శక్తి (Potentilaity) యున్న యెడల, శూన్యత్వ భావమునుండి సుదూరముగా నున్నట్టి దేదియో పొందితివని యర్థము.

కేంద్ర ప్రాంతములో వారీదులాడుదురు అది అపరిమిత విశాల వ్యాపితము అనంతము. పైన చెప్పిన మృత్యు రూపములో మహాప్రళయము వచ్చు సమయమున మాత్రమే ముక్తజీవులు అస్తిత్వములు కోల్పోవుదురు. కేంద్రమగు 'C' అను గుర్తునకు చుట్టునుగల ప్రదేశము ముక్తజీవులు చేరి యీదులాడు సరియైన స్థలము. ఇది యెంత విశాలమైనదంటే ఆది కాలమున ప్రపంచోద్భవ సమయమున మొట్టమొదటి ఋషి అందీదులాడుచు, ఇప్పటికిని దానిమధ్య భాగమును చేరుకొనలేదు. నేను చెప్పిన యీ విషయమును ఉత్తమ దివ్యదృష్టి గల వారు, అనగా కేంద్ర ప్రాంతములో ప్రవేశించిన వారికి వుండదగుస్థితి కలవారు సరిచూచుకొనవచ్చును.

## LIBERATION మోక్షము

మన ముందున్న సమస్య బాధాదుఃఖముల నుండి తప్పించుకొనుట కాదు; బాధా దుఃఖములకు అసలు కారణమైన సంస్కారబంధమునుండి విమోచనము పొందుట సంస్కార బంధమునుండి విడుదల పొందుటే మోక్షము. మోక్షము కంటె భిన్నమైన తాత్కాలిక జన్మరాహిత్యము (Salvation) పునర్జన్మ క్రమము యొక్క అంతము కాదు. అది యీ భ్రమణమునందొక తాత్కాలిక విరామము మాత్రమే. అది కొంతకాలము వరకే యుండెడి జననమరణ క్రమమునందలి అల్పవిరామము, దాని తర్వాత మనము మరల భౌతిక రూపము ధరింతుము. మనము మోక్షమును పొందిననే గాని అనంతమగు పునర్జన్మవృత్తము విచ్ఛేదము కాదు. అది మన సమస్త బాధ, దుఃఖముల పరిసమాప్తి. మోక్షము కంటె తక్కువైన దేదియు మన గమ్యము గాజాలదు. అట్టిమోక్షమునైనను జీవిత చరమ గమ్యముగా గల వారిని మనము కొలది మంది మాత్రమే చూచెదము. ఈ గమ్యము కూడ ఆధ్యాత్మికోన్నతి యందు ప్రథమ సోపానమే. ఈ మట్టమునకంటే మనము క్రిందనున్నచో జీవితసమస్య పూర్తిగా పరిష్కారము కాకుండును. మోక్షము వలదనువారు కొందరున్నారు. మరల మరల ఈ భువిపై పుట్టి భక్తిపాటించుటే వారభిలషింతురు. వారి జీవితలక్ష్యము అనిశ్చితము, అనిర్దిష్టమును. భక్తికి అతీతమైన దేదియు వారు తమ లక్ష్యము కాదందురు. వాస్తవముగా వారు భక్తుని స్థితికి సంబంధించిన సమ్మోహక ప్రభావముచే ఆకర్షింపబడి అట్టి స్థితియందు కలకాలము చిక్కువడియుండుటకు ఇష్టపడెదరు. తమ తృప్తికొరకే వారట్లు చేయుదురు. చిక్కులలో ముడిపడి యున్నంత కాలము శాశ్వత బంధమునుండి విడుదలపొందుట అసంభవము. బంధవిముక్తియే ఆత్మ యొక్క సహజవాంఛ. బంధములనుండి తన్నుతాను విడిపించుకొనుటకు ఇష్టపడని వానికి పరిష్కారము లేదు

దివ్య పురుషుని ఉనికి కారణంగ ముక్తి యీనాడు చాల సులభం అయింది. సామాన్యముగ ప్రజల భావం ముక్తికి అతీతంగ పోదు. దానినే వారు మానవునికి సాధ్యమగు అంతిమ అవధిగా భావిస్తారు. కాని అది తప్పు అభిప్రాయము. వాస్తవానికి ముక్తి అనేది దివ్య పథంలో అత్యంత నిమ్న సిద్ధి. అందువలన అది పసిబిడ్డ ఆడుకునే ఆటబొమ్మ వంటిది మాత్రమే. దానిపై సాధించవల్సినది యింకా చాలా ఉంది. అనంత సాగరం యింకా ముందున ఉంది. అది ఒక అనంత విస్తారము. నీ దృష్టిని "దాని" పై మాత్రమే నిలిపి ఉంచి దానిని కనుగొనడానికి మరింత ముందుకు పయనించాలి.

మతపరమైన సాధనల్లో అనేకమైన వాటికి సామన్యంగ మోక్షమే అంతిమ ధ్యేయంగా భావించబడుతోంది. కాని మోక్షాన్ని రెండు విధాలుగ అంటే తాత్కాలిక జన్మ రాహిత్యంగాను, ముక్తిగాను వివరించవచ్చు. తాత్కాలిక జన్మ రాహిత్యం అంటే జనన మరణాల సామాన్య క్రమంలో అదొక తాత్కాలిక విరామ స్థితి. జనన మరణ సామాన్య క్రమంలోని యీ తాత్కాలిక విరామ స్థితి సాధకుడు పొందిన స్థితిని అనుసరించి భిన్నమైన కాలపరిమాణాలకు విస్తరించి ఉంటుంది. ఆకాలంలో ఆత్మ పునర్జన్మ లేకుండ స్వేచ్ఛను అనుభవిస్తుంది. కాని ఆ గడువు ముగిసిన తరువాత, అది మళ్లీ భౌతిక రూపాన్ని పొందడానికి ఈ ప్రపంచంలోకి తిరిగివస్తుంది. ముక్తి విషయం అట్లుగాదు. ఒక్కసారి దాన్ని సాధించినపుడు, ఆత్మ మళ్లీ భౌతికరూపాన్ని పొందడానికి అవకాశం మిగిలి ఉండదు. ముక్తి అనేది అక్షరాల జన్మ, పునర్జన్మల పరంపర యొక్క అంతమే.

## **<u>LIFE జీవితము</u>**

అందువల్ల కొందరు జీవితమనగా భోగాలను అనుభవించవలెను అని, మరికొందరు జీవితము విసుగు కలిగించేది అని భావిస్తారు. ఇక్కడ జీవితము అంటే ఏమిటి? అనే ప్రశ్న కలుగుతుంది. అది ఒక అస్తిత్వస్థితి. మనము జీవించి ఉన్నంతవరకు అది శాశ్వతంగా దివ్య అస్తిత్వంతో సన్నిహిత సంబంధం కలిగి, దాని పరిమళాన్ని అన్ని దశలకూ వ్యాపింపజేస్తుంది.

జీవితానికి అర్థము ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తారు. కొందరి దృష్టిలో జీవితము నిరర్థకము. కాని అట్టి భావము ఆత్మహత్యా సాదృశ్యము. జీవితము అర్థవంతము ఏలన దానితోపాటు, ఒక శక్తి కలుగుతుంది. ఎవరైతే దానిని తమలోనే ఉంచుకోవాలని భావిస్తారో వారికది అమూల్యమైనది అనే విషయాన్ని అది గుర్తు చేస్తుంది. జీవితానికి ఆరంభము ఆధ్యాత్మిక జీవితమువైపు మరలడమే కాగలదు. జీవితంలోనే గుప్తంగా ఉంచబడే "జీవితంలోని జీవితము" దాని యొక్క అత్యున్నతస్థితి. మనము జీవించవలసిన అట్టి జీవితం కొరకు ప్రయత్నిద్దాము. మన అభ్యాసము అంతా ఆ జీవితానికి దాని చూపుతుంది.

ఇప్పుడు "జీవితానికి ఏదైనా అర్థం ఉందా?" అనే నీ ప్రశ్నను దానిని గురించి నీకు కొంత భావం గురించి ప్రస్తావిస్తాను. ఏర్పడడానికే నేనొక పద్యాన్ని యిక్కడ ఉదహరిస్తాను.

"జీవితమంటే జీవచైతన్యం; నిర్జీవ హృదయం కలవారికి దుర్దశే ప్రాప్తిస్తుంది. దాని కవితా భావం ఏమైనప్పటికి, నేనిచ్చిన యీక్రింది వివరణతో నా అభిప్రాయం స్పష్టమవుతుంది. జీవ చైతన్యమంటే ఏమిటి? అది హృదయంతో జీవించడం. అది ఎటువంటి జీవితం అవుతుంది? "నీహృదయాన్ని మరొకరికి అర్పించుకో. అప్పుడు మిగిలి ఉండేది కేవలం జీవితమే," అని నేను ఒక్క మాటలో చెప్పవచ్చు. "జీవితము" అనే పదాన్ని గురించి తరచి తరచి ఆలోచిస్తే జీవనంతో సంబంధాన్ని కలదే జీవితము అనే నిర్ణయానికి వస్తావు. అనగా యీ జీవితానికి సంబంధించి ఉన్న ఒక విధమైన జీవనము ఏదో తప్పక ఉందని నేను చెప్పినది స్పష్టపరుస్తోంది. ఆ విధంగానే ఈ జీవితం ఏ జీవనముతో సంబంధం కలిగి ఉండాలని కోరుకుంటుందో అది శాశ్వతమైనది, నాశనము లేనిది అని స్పష్టమవుతోంది. మనం మన జీవితాన్ని ఆ జీవితములో లయం చేసినట్లయితే అప్పుడు అది నిజమైన జీవితం అవుతుంది. అక్కడ ఆనందము కాని, విచారము కాని, వినోదము కాని ఉండదు. మిమ్మల్ని అందరిని ఆ జీవితానికి తీసికొని పోవాలని నా ఆకాంక్ష. నేను చెప్పినట్లుగ కేవలం అది మాత్రమే జీవిత గమ్యం. "నీ హృదయాన్ని యింకొకరికి అర్పించు,' అనే వాక్యానికి నీవెటువంటి అర్థాన్ని యిచ్చినప్పటికి అది ప్రేమ భావంతో కలిసి ఉంటే సరైనదే అవుతుంది. కాని సత్ తత్వమును కేవలం వివరణల ద్వారా తెలియజేయడం ఎన్నటికి సాధ్యం కాదనే విషయం స్పష్టం. ఎందువలనంటే అది మనస్సుతో గ్రహించడానికి చాల అతీతంగా ఉండేటటువంటిది. ప్రాపంచికతతో కప్పివేయబడిన మన అసలు అస్తిత్వాన్ని, అర్థంలేని వినోదాకర్షణల వైపు మొగ్గి వున్న మన హృదయాన్ని, సరైన దిశలో మళ్లించాలనే, దీన్నంతటిని వ్రాయడంలో నాకు గల ఉద్దేశం. జీవితంలో చేయవలసినదంతా యిదే. హృదయం దైవానికి చెందాలి, నీవు నీకే చెందాలి. ఈ విధమైన జీవితం వలన నీకేది వస్తుందన్న ప్రశ్నకు "సమాధానంగ వెనుక ఒక ఉద్దేశం ఉన్నప్పుడే లాభాన్ని పొందాలనే ప్రశ్న ఉదయిస్తుందని నేను చెబుతాను. కాని హృదయమే మనది కానప్పుడు ఉద్దేశమన్న ప్రశ్న తలెత్తదు. అప్పుడు నీవు పొందేదేమిటి? నిజంగా నీకేది చెందుతుందో దానిని మాత్రమే. ఈ జీవితానికి పూర్వం నీకు నిశ్చయంగా యింకో జీవితముండేది. దాని ఫలితంగానే నీవు యీ జీవితంలోకి వచ్చావు. నీ పూర్వ జీవితం నీకు యిప్పుడు మళ్లీ కావాలంటే అది అసాధ్యం. రాబోయే జీవితాన్ని గురించి కూడ చింత అవసరం లేదు. కారణం నీ మనస్సును, హృదయాన్ని వేరొకరికి అర్పించినావని చెప్పావు కావున.

అన్ని ప్రాయములు, ప్రాంతాలకు చెందిన ఆయన బిడ్డల యొక్క సంక్షేమం కొరకు, సర్వశక్తిసంపన్నుడైన గురువర్యుల మార్గంలో

పయనించు మన కార్యక్రమాన్ని సమీక్షించటానికి మళ్ళీ సమావేశమైనాము. కి లయావస్థలోని "రుచిలేని రుచిని"

మనము జీవించే ప్రపంచంలోని నా సోదరీ సోదరులంతా చవి చూడవలెనని నేను కుతూహలంతో ఎదురు చూస్తున్నాను. అప్పుడే మీరంతా మన పద్ధతి యొక్క ప్రభావాన్ని గ్రహించగలరు. జీవితము జీవితము కాదు. దానికి మించి ఏదో ఉన్నది. ఆయన యెడలనే భక్తిగలిగి ఉంటే మనమందరము ఇంకా మెరుగైన రోజులను చూడగలమని విశ్వసిస్తున్నాను

ఇక్కడ ఉన్నవారేకాక సర్వమానవాళి నిజమైన జీవిత పరమార్థాన్ని పొందాలన్నదే నా జీవితాశయము. ఇదే నేను ఎప్పుడూ చెబుతున్న 'జీవితంలో జీవనము'. మీలో చాలామంది ఈ పూతోటలోని అందాలను వీక్షించలేదు, వాటి సువాసనలను గ్రోల లేదు. వాటిని పూర్తిగా మీరందరూ అనుభవించాలని ప్రార్థిస్తున్నాను. దీన్ని పొందటానికే ఆనాటి చక్రవర్తులు, రాజ్యాలు వీడి, తపోనిమిత్తమై అడవులకు వెళ్ళారు. కాని 'సహజమార్గము' ఈ సంసారిక జీవనం సాగిస్తూ, ప్రతిపనికూడా తపోమార్గంలోని భాగంగా మారుతూ మన దారిని సుగమం చేస్తూ సాగుతుంది. ఉన్నత లక్ష్యమైన పరతత్వం పొందడానికి ప్రయత్నిస్తాము.

జీవించటములో ప్రత్యేక అర్థము కలదు. కేవలము జీవించటమే కాదు ఆ అత్యున్నతమైన దానిని సాధించుటలోనూ అర్థమున్నది. ఒకడు జీవించి వుండగానే అత్మయొక్క తపన చాలా బాగా తృప్తి పరచబడగలదు. చెలియలికట్ట ఎక్కడున్నదో ఎవరికీ తెలియదు. నా గురువర్యుల శిక్షణలోని విశిష్టత ఏమనగా ఆ ఆధ్యాత్మిక జీవనము పెరుగుతున్న సామర్థ్యముతో కూడిన ప్రాపంచిక జీవనమునకు సమాంతరముగా నడుస్తుంది. మనస్సును క్రమబద్ధము చేయటము గురువర్యుల బాధ్యతగాగల ఒక పద్ధతితో నీవు సంబంధమేర్పరచు కొనటానికి నీవు నిశ్చయించి యుండిన యెడల, దయచేసి నిజాయితీతో సాధన చేయటానికి ప్రయత్నించుము, మరి కొంతకాలము అయినంతనే నీదగు ఆ అనుభవమును పొందగలవు. ఆధ్యాత్మికములో, అంతరాయమంటూ లేదు, అక్కడ శ్రద్ధ మరియు ఆ పరతత్వప్రాప్తి నొందుటకు కావలసిన తపన వుంటే చాలు. ఈతి బాధలు మరియు మానసిక రుగ్మతలు ఆధ్యాత్మికముపై ప్రభావము వహింపజాలవు. నా గురువర్యులు నిస్సందేహంగా ప్రకటించినదేమిటంటే: "సాధన నీ బాధ్యత అయితే ఆధ్యాత్మికము నా బాధ్యత".

## LIGHT తేలికగా

అభ్యాసి తనను తాను తేలికగా భావించడం ప్రారంభిస్తే, అతను అభివృద్ధి చెందుతున్నాడని అర్థం, ఎందుకంటే ఆ సందర్భంలో అతను దేవుడు ఉన్న స్థితికి వెళుతున్నాడు. కాంతి అంటే ఒకరి స్వంత ఆలోచనల బరువును కోల్పోవడం. కాబట్టి నిజమైన కాంతి నిజమైన పదార్థాన్ని లేదా మరింత సముచితంగా, పదార్థం లేని పదార్థాన్ని మాత్రమే సూచిస్తుంది.

## LIKES AND DISLIKES ఇష్టాలు మరియు అయిష్టాలు

ఏదో నచ్చడం అంటే అహంభావం. కాబట్టి, ఇష్టాలు మరియు అయిష్టాల కంటే పైకి ఎదగాలి.

## LIMITATION పరిమితి

ప్రకృతి శక్తి అపారమైనది. మానవుడు తన ఆలోచన ఒకానొక వలయంలో బద్ధమై ఉన్నట్లు తెలుసుకున్నప్పుడు "పరిమితి" అనే శబ్దం అతడి గ్రహణలోకి వచ్చింది. అందువలనే తన శక్తి పరిమితమైనదని అతడు నిర్ణయించుకున్నాడు. ఈ భావం తనకు అతీతంగ అపారమైనదని భావించబడే ఏదో ఉన్నత శక్తి లేక మహత్తర శక్తి ఉందనే భావాన్ని అతనిలో కలుగజేసింది. మన కార్యరంగం చాల సంకుచితమైనదని మనం భావించినప్పుడు యీ ద్వంద్వ భావం తలెత్తింది. ఆధ్యాత్మిక ప్రగతి యొక్క ఒకానొక దశలో ఈ భావం మనస్సునుండి విధిగా తొలగింపబడాలి. ఆ విధంగా జరిగినప్పుడు మనం పరిమితికి లోనై ఉన్నామనే భావం కూడా పోగొట్టుకోవడం మిక్కిలీ సాధ్యము. పరిమితికి లోనై ఉండడం, పరిమితులకు అతీతమై ఉండడం అనే యీ రెండు భావాలు మనస్సు నుండి కడిగివేయబడినప్పుడు, మనం నిజంగా పరిమితులనుండి విముక్తిని పొందుతాము. పరిమితులనేవి దేనికి లేవో, పరిమితమైన వాటికి ఏది అతీతమో 'దాని'తో ఆత్మ (Self) కలుపబడింది. అదృష్టవశమున ఆ ఉన్నత స్థితినుండి ప్రాణాహుతి లభించడం సంభవించినట్లైతే అప్పుడు పై సిద్ధి తప్పక సాధ్యము; అనుభవాత్మకము అవుతుంది.

నీ ఆనంద స్థితి భారంగా ఉందని చెబుతున్నావు. అనగా నీ సంబంధం కేంద్రములో (లేక అజ్ఞాన కేంద్రంలో కలుపబడిందని ఇది నిరూపిస్తోంది. అది పరిమితి కారణంగానే జరుగుతుంది. దాన్ని భారం అనడం కన్న విసుగు అనడం మరింత ఔచిత్యంగ ఉంటుంది.

నువ్విప్పుడు బాగా ఎత్తైన ప్రదేశంలో సంచరిస్తున్నావు కావున నీకు ఆహ్లాదకరమైన పిల్లవాయువు కావాలి. విసుగు అంటే అర్ధం అదే. శాంతి ఎన్నటికి నిరుత్సాహ పరచదు. దానికి కారణం పైన తెలిపాను. రెండు కళ్ళూ పోవడానికి బదులు ఒక కన్నునే పోగొట్టుకున్న వాడు అదే మేలని భావించి యిష్టపడతాడు. గుడిసెలో నివసిస్తున్న వానికి అదృష్టవశాన ఒక మంచి సౌఖ్యమైన గృహం లభించినపుడు అతడు దాన్నెంతో యిష్టపడతాడు. కాని చాలాకాలం ఆ యింట్లో నివసించిన తరువాత దానికి అలవాటుపడినప్పుడు దానికన్న కూడ మేలైన గృహాన్ని గురించి ఆలోచించనారంభిస్తాడు. నువ్వెందుకు విసుగును, మందకొడితనాన్ని అనుభవిస్తున్నావో తెలియ చెప్పడానికే యీ వివరణంతా. "ఈ స్థితినుండి బయటపడాలని నా మనస్సు కోరుతున్నట్లనిపిస్తోంది; అందుచేతనే నామనస్సు యింకా సంసిద్ధంగా లేకపోయి అయినా ఉండాలి లేదా అది నిజమైన, ప్రశాంతత, ఆనందాల స్థితులు కాకపోయి ఉండాలి," అని వ్రాసావు. మనస్సు సహజ లక్షణం, మంచి విషయాలన్ని అనుభవించడమే, అది భౌతికమైనది కావచ్చు; ఆధ్యాత్మికమైనది కావచ్చు. అందుచే దాని దృష్టికి వచ్చేది ఏదైనప్పటికి ప్రశాంతత కాని, ఆనందం కాని దానితో అనుబంధాన్ని కలిగి ఉంటుంది.

## LIMITLESSNESS అపరిమిత

ఆ అత్యున్నత స్థితి అనుగ్రహింపబడిన వ్యక్తి దైవేచ్ఛకు పూర్తిగా విధేయుడై వుండడం అనేది నిశ్చయం. గురువు ద్వారా దైవేచ్ఛ సర్వవిధాల అతడిలో పని చేస్తుంది. అదెంతవరకంటే, దాన్నుండి అతడొక్క క్షణం కూడ దూరం కాలేడు. తన గురువుకు పరిపూర్ణంగా తనను అర్పించుకోగల వాడే ఆ అత్యున్నత స్థితికి అర్హుడవుతాడు. కాని యిది కూడ ఆపై ప్రవేశించాల్సిన అనంతత్వ స్థితి యొక్క ప్రారంభమే. సంగ్రహంగా చెప్పాలంటే యింకా ఎంత దూరం వెళ్ళాల్సి వుందో నిర్ణయించడం ఏ విధంగాను సాధ్యం కాదు

## LIVING DEAD జీవన్మృతత్వము

మనిషి తన దృష్టిని పూర్తిగా దైవం వైపుకు మరల్చినప్పుడు మాత్రమే వైరాగ్యము రావడం సాధ్యమవుతుంది. ఆ విధంగా జరిగినప్పుడు, మనిషి తన యందు, తనకు సంబంధించిన ప్రతి విషయమునందు కూడ ఆసక్తిలేని వాడవుతాడు. ఆవిధంగా అతడు శారీరక ప్రజ్ఞనే కాక తరువాత ఆత్మ ప్రజ్ఞను కూడ పోగొట్టుకుంటాడు. అప్పుడు మిగిలి ఉన్నది "మృత రూపంలో ఉండడము" లేక "జీవన్మృతత్వము" తప్ప వేరొకటి కాదు.

సున్న (శూన్యం) యొక్క అర్థం ఇతరులకు తెలిసినంతగా నాకు తెలియక పోవడం అనేది సాధ్యమే. ఎందువలనంటే సున్న మరొక సున్న యొక్క స్థితిని తెలిసికోలేదు. అదేవిధంగ మృతి చెందినవాడు శవం యొక్క స్థితిని తెలిసికోలేడు. ఒకవిధంగా దాన్ని సమస్తద్వంద్వాలు అదృశ్యమై మనం జీవన్మృతుల వలె తయారైన స్థితిగా చెప్పవచ్చు. లేదా, సమస్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోవునంతగా మనం సత్ తత్వంలో లయమై పోతామని చెప్పవచ్చు. సత్ కు, దాని అనుసరణకు మధ్యగల తేడాను తెలిసికోము.

**<u>LIVING STONES సజీవ రాళ్ళు</u>**

ప్రతి వస్తువును తన రూపమును పోలిన నీడనే ప్రతిబింబింపజేయును. వస్తువు సూక్ష్మమగుచో ప్రతిబింబము కూడ సూక్ష్మ లక్షణములు కలిగి యుండును. మనము స్థూలవస్తువుపై దృష్టిని కేంద్రీకరించినచో అంతర్ముఖముగా స్థూలత్వమును పొందుదుము. పవిత్ర గ్రంథముల నుండి చదివి నేర్చుకొనిన బోధకులు సమస్తమును స్థూలరూపమున బోధించుటచే అజ్ఞాన ప్రజలకు దారుణాపకారము జరిగినది. ఇది మనస్సు యొక్క వివేచనా శక్తిని నాశము కావించును. ఇట్టి భయంకరమైన స్థితిని వృద్ధిచేసికొన్నవాడు శాశ్వత దుర్గతివారిని తమ సంకుచిత పొందినవాడే. అతడు విశాలదృష్టి పథమును కోల్పోవుటచే అతని పురోగమన శక్తి రూపుమాసిపోవును. కార్యరంగమే సమస్తమనియు, సమగ్రమనియు భావించు కూపస్థ మండూకములతో పోల్చవచ్చును. పరిమితమై, మార్గరహితమైన గోళాంతరమున వారు నిరంతరము పరిభ్రమించు చుందురు. జీవితాంతము వారదే స్థితియందు కొట్టుమిట్టాడు కొనుచుందురు.

భగవంతుని గూర్చిన కథలు, దృష్ట్యాంతములే వారికి చాలును. చాలాకాలము ఈ తీరుననే రోజు రోజుకు పటుతరమయ్యెడి ఆలోచనలతోనవి నిండి వారి మెదడులోని జీవకణములు దెబ్బతినును. తుదకు నాడీమండలమే విఘాతము చెందును. బాహ్య అస్పష్టత లోనికి ప్రవేశించి తనపని పూర్తి కావించును. వారిప్పుడు అంతర్బాహ్యముల రెంటియందును పూర్తిగా అపారదర్శకత కలిగి దివ్యప్రకాశము ప్రసరించ వీలులేనిస్థితి యందుండుదురు. వారి ఆత్మోన్నతి మార్గములన్నియు మూయబడి యుండును. అట్టివారిని సజీవపాషాణములని పిలువవచ్చును. వారీరీతిని వృద్ధిపరచుకొన్న కఠినస్థూల్యము ఉన్నత సూక్ష్మ లక్షణ లక్షితమైన దేనితోను అత్యల్ప సంబంధము కూడ కల్గియుండనీక వారిని అట్టి భావములకు దూరమునందే యుంచును. ఈ స్థౌల్యము ప్రభావమున వారు

మంత్రబద్ధులవలె కట్టువడి యుందురు. అదొక ఆధ్యాత్మికదశగా వారు భావింతురు. కాని, వాస్తవమునకు వారట్టిస్థితికి బహుదూరం ముందు న్నారు. ఆధ్యాత్మిక సాధనకొరకు నా వద్దకు వచ్చువారు ఇటువంటి పద్ధతులను అనుసరించుటచే వారి హృదయములందు కలిన కఠిన స్థాల్యమును పోగొట్టుట యనునది చాల దుష్కరమును, ప్రయాసయుక్తమునగు కార్యమని అనుభవము తెల్పుచున్నది. అట్టి ఆత్మబంధములనుండి ముక్తి పొందగోరువారు అటువంటి మతిహీన పద్ధతుల ఫలితముగా మనస్సును ఆవరించిన స్థాల్యపు పొరలను తొలగించుకొనవలసి యున్నది.

## LOKAS లోకములు

పాపాత్ములకు నరకం; అజ్ఞానులకు స్వర్గం; అమాయకులకు బ్రహ్మలోకం ఉన్నాయి. కాని విజ్ఞులకు, పండితులకు వారు స్వయంగా నిర్మించుకున్న కృత్రిమ స్వర్గం ఉంది; దుర్బలులకు ఈ అశాశ్వత ప్రపంచం ఉంది. ఈ దుర్బలులు ఎవరై ఉంటారు? వారు స్వశక్తిపై ఆధారపడని వారు, ఆత్మ విశ్వాసం లేని వారు మాత్రమే.

పై విభాగాలు సరైనవని అనుకుంటాను. నేను దీన్ని వివరిస్తే, అనేక పుటలు కావలసివస్తుంది. అందుచేతనే యీ వివరణను మీకే వదిలేస్తున్నాను

## LONGING వాంఛ ,కోరిక

మనకు లక్ష్యప్రాప్తియందు వాంఛ గాఢమైనచో మన ప్రయత్నమునకు, పురోగతికి నిర్లక్ష్యభావములడ్డు రావు. పూర్వకాలపు మహాత్ముల చరిత్రలను పరిశీలించినచో సత్ తత్వ ప్రాప్తికై జీవన సౌఖ్యములన్నింటిని వారు త్యజించిరని కనుగొందుము. వారు తమ హృదయముల అత్యంత ప్రియమైన వస్తువును పొందుటకే అన్ని రకముల బాధలు పడుచు నిష్ఠాగరిష్ఠమును, తపోనియతమును అగు జీవితములు గడిపిరి. గమ్యమును చేరవలెనను గాఢ వాంఛ వారిని ఇతరముల లెక్కచేయనీయ లేదు. ఎదుర్కొనవలసి వచ్చిన బాధలను, భంగపాట్లను లక్ష్యపెట్టక వారు తమ మార్గమున దృఢముగా నడచిరి.

సాధనీయ వస్తువులందట్టి గాఢవాంఛ, లక్ష్యసాధనమునందంతటి దృఢసంకల్పము విజయప్రాప్తికి అత్యంత ఆవశ్యములు. సాంసారిక జీవితమున వ్యసనవ్యాకులములతో కూడినట్టి దుఃఖస్థితియందున్నను, దృఢసంకల్ప విశ్వాసములతో దైవమువైపు దృష్టి మరల్చినచో ఆధ్యాత్మిక

రంగమున నీవు విజయము గడించగలవని నమ్మకముగా చెప్పుచున్నాను. నీవెంత తీరికలేని జీవితము గడుపుచున్నప్పటికి అది నీ దారికి అడ్డురాదు.

నీ ఉత్తరం నాకెంతో సంతోషాన్ని కలుగజేసింది. ఈ అల్పుణ్ణి గురించి ఎవరో ఒక ప్రేమికుడు తలుస్తున్నాడని భావిస్తాను. ఏమైనప్పటికి యిది నాకు అంత స్వల్ప విషయం కాదు. బహుశః నేను చేసే సేవలు నీ హృదయంలో తపనను వృద్ధి చేసే స్వభావం కలిగినవై ఉండవచ్చు. కాని నీవు, నేను యిద్దరం దానికోసం వేచి ఉండవలసి వస్తుంది. ప్రశాంతత ఒక హృదయంనుండి యింకో హృదయానికి ప్రసారం కావింపబడుతుంది.

నీవు ధ్యానాన్ని యింతవరకు ప్రారంభించకుండా ఉంటే దయచేసి యిప్పుడు ప్రారంభించు. దైవము నిన్ను అనుగ్రహించు గాక! నా గురించి నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. ఎందువలనంటే కేవలం చెప్పుకోవడమే మాన్సూర్ను ఉరికంబానికి పంపింది. ఆ రోజులు యిప్పుడు లేనప్పటికి, జనులు అపరిపక్వ దృష్టితో నన్ను అంచనా వేసే అవకాశం ఉంది. నీ హృదయమనే త్రాసులో నన్ను తూచి సత్యాన్ని తెలుసుకుంటావని నేనాశిస్తున్నాను. ప్రియ సోదరా, ఉత్తరాలలో నేను వ్యక్తం చేసిన అభిప్రాయాలను నీ హృదయంలోకి తీసుకున్నావు. అప్పుడు మరి వాటిని వ్రాసిన వ్యక్తిని నిర్లక్ష్యం చేయడం విచారకరమైన విషయం కాదా? నీవు సంకల్పించిన వెంటనే పని దానంతటదే ప్రారంభమవుతుంది. ప్రార్థన చేయి. దానిలో మునిగి ఉండడానికి ప్రయత్నించు. అది ఎంతవరకంటే భిక్షాపాత్ర మాత్రమే చేతిలో ఉండి, భిక్ష అడగడం కూడ తెలియని స్థితిలోకి వెళ్ళిపోవాలి. అటువంటి స్థితిని నీవు సృష్టించుకుంటే నీ ప్రార్థన ఎన్నటికి అలక్ష్యం చేయబడదు. ప్రేమతో వెక్కి వెక్కి ఏడ్వడాన్ని, విలపించడాన్ని అభ్యాసం చేయాలి. అది నిజంగా రాకపోయినప్పటికి కృత్రిమంగానైనా చేయాలి. ఇది చేసి ఫలితం చూడు

**LORD KRISHNAశ్రీకృష్ణపరమాత్మ**

శ్రీకృష్ణపరమాత్మకు ఎవరినుండి తేజో ప్రకాశం వచ్చింది; అనే ప్రశ్న వేస్తే, ఆయన స్వయం ప్రకాశకుడని సమాధానం యిస్తాను. కాని అప్పుడు ఆ జిజ్ఞాసువు తాను, తదితరులు కూడ స్వయం ప్రకాశకులమని, అంతటితో తాత్విక పరిశోధన అంతా పరిసమాప్త మైందని భ్రమించి తప్పుదారిపట్టనవసరం లేదు. హృదయ తపనకు తర్క సంబంధమైన ఊహ చింతనలు ప్రత్యామ్నాయములు కావు. తర్కం ఎక్కడో ఒకచోట ముందుకు పోయే మార్గం లేక ఆగిపోయినప్పటికి హృదయం సంతృప్తి నొందదు.
వివరణకు బాబూజీ జీవిత చరిత్ర చదవండి

**LOVE ప్రేమ**

నా సహచరులు వారిలోనట్టి ఆవేదనను కలిగించు పద్ధతిని గూర్చి పలుమారులు నన్నడిగిరి. గాఢమగు ప్రేమ తనంతటతానుగా వారియందట్టి నిర్విరామత కలిగించునని చెప్పుచున్నాను. మనము గాఢముగా ప్రేమించినప్పుడు సహజముగా ప్రేమించిన వస్తువు యొక్క సామీప్యమును పొందుటకు ఆరాటపడుదుము. ప్రాపంచిక వస్తువునొక దానిని అధికముగా ప్రేమించినప్పుడు దాని తలపు మనస్సునందు మాటిమాటికి వచ్చును; దానినిగూర్చి పలుమారులు తలపోయుదుము. మన హృదయమునందు దివ్యప్రేమను పెంపొందించుకొనవలెనన్న మనము చేయవలసినదంతయు ఈ పద్ధతిని తారుమారుచేసి ఆచరించుటయే. మనము దేవుని పలుమార్లు కాని, దినములో ఎక్కువ భాగమునగాని జ్ఞప్తియందుంచుకొన్నచో మనమాతనియందు అప్రయత్నముగానే ప్రేమను అభివృద్ధిపరచు కొందుము, దానిని మనము హృదయపూర్వకముగా కొనసాగించిన, మన హృదయమునందది అతిత్వరితముగా దేవునిలో ఐక్యము నొందవలెనన్న ఆరాటమును మొలకెత్తించును. దేవునియందు ప్రేమ పెంపొందించుకొనుటకు మరొక మార్గము నాటకమున నటించునట్లు ప్రేమికుని పాత్ర ధరించి నటించుటే. కాని, యిది సూక్ష్మపద్ధతుల కసమర్థులగువారికే. ఈ పద్ధతి కృత్రిమమైనప్పటికీ కొలదికాలములోనే వాస్తవానుభూతికి దారితీసి, వాస్తవిక ప్రేమాను భూతులు, ఆరాటము హృదయమును ఆందోళనపరచనారంభించును

ప్రేమను పెంపొందించుకొనే ఏకైక మార్గం సతతస్మరణ. నిత్య కార్యకలాపాలను నిర్వర్తించేటప్పుడు నీవు వాటిని దైవాదేశాలకు విధేయుడవై నిర్వహించుచున్నట్లుగాను, అందువలన అది నీ కర్తవ్య భాగంగాను భావించాలి. ఈ సులభ పద్ధతిని సరైన భావంతో అనుసరించినట్లయితే అది పరతత్వముతో మీరు అనునిత్యం సంబంధాన్ని కలిగి వుండేలా చేస్తుంది. దానివలన మరొక ప్రయోజనం కూడా ఉంది. నీకు యికపై సంస్కారాలు ఏర్పడకుండ ఆగిపోతాయి. సతత స్మరణ దైవంతో సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తుంది. అదే భక్తిగా పరిణమిస్తుంది. సంకల్పంలోని వేడిమి ఉద్వేగాన్ని ప్రేరేపించడమే దీనికి కారణం. నీవు దీనిని ఒక అలవాటుగా మార్చుకున్నట్లయితే నీలో ప్రేమ ఎంత త్వరగా వృద్ధిచెందుతుందో గమనిస్తావు. ఇదే వాస్తవానికి ఆధ్యాత్మిక జీవితంలో ఒక ముఖ్యాంశం

కాని నావంటి వాడి విషయం గురించి చెప్పాలంటే యీ ధ్యేయంతో నేనీ రంగంలో ప్రవేశింపలేదని మీకు నమ్మకంగా చెప్పగలను. నాకు అటువంటి ఉద్దేశము కాని ఆశయం కాని లక్ష్యం కాని లేదు. నేను అన్వేషించే దానిని తప్ప మరే వస్తువును నా దృష్టిలో పెట్టుకోలేదు. నా గురువర్యులైన ఆయనను మాత్రమే అపేక్షించాను. ఆయనే నా సర్వస్వం. మరేదీ నాదృష్టిలో లేదు. కేవలం అయన రూపమే నా హృదయంతరాలంలో పాతుకుపోయి వుంది. ఆయన రూపం తప్ప మరి దేనిని నేను ఎన్నడు చూడలేదు. ప్రాపంచిక ఆనంద సౌఖ్యాలను కాని స్వర్గానంద సౌఖ్యాలను కాని నేనెన్నడు కాంక్షించలేదు. నాకు భగవంతుని ఎడల సంపూర్ణ నిరాసక్త భావం ఉండేది. నేను కాంక్షించినదంతా ఆయన గమ్యం వంటి దానిని సిద్ధించుకోవడమే. అంతకు తక్కువది కాని, మించినది కాని కాదు. నాకు ఈశ్వర ప్రాప్తికై పూర్తిగా ఎటువంటి కోరిక ఉండేది కాదు. సామాన్య భావంలో అది నేను చేసిన దైవాపచారమే కావచ్చు. నేను ఆయనపై ప్రేమతో ఎంత పిచ్చి వాడినయ్యానంటే అన్ని విషయాలను గమనించే శక్తిని కూడ పోగొట్టుకున్నాను. ఇది అంధ విశ్వాసమని జనులు ఖండించవచ్చును. కాని ప్రేమోన్మాదం నన్ను దానివైపుకు ఆకర్షించింది. ఆనందం యొక్క ఆనంద స్థితికి (blissful stage) మారుగ ప్రేమయొక్క అంధకార స్థితిలోనే తిరుగులాడుట నాకు ప్రీతికరమైంది. కాని దీనిని నాకు మాత్రమే ప్రత్యేకంగ పరిమితం కావించి ఉంచదలుచుకున్నాను. మరెవ్వరిని యీ ఉన్మాద మార్గాన్ని అనుసరించమని ప్రేరేపించను. ఆయన ప్రతి హావభావం నాకొక దేవరహస్యపు వెల్లడి. ఆయన ప్రతి వాక్కు ఒక ఆధ్యాత్మిక గ్రంథం. ఆయన ప్రతి చర్య "గ్రాహ్యాతీతము" (unknown) యొక్క వివరణ. నాకు ఎంచుకోవడం, యిష్టపడడం అన్న ప్రసక్తే లేదు.

ఆఖరుకు మంచి చెడుల విచక్షణా జ్ఞానం కూడ నాకు లేదు. ఆయనకు సంబంధించిన ప్రతీది నాకు అది ఉండవలసినట్లే, ఉందని అనిపించేది. నేను ఆయన యిచ్చకు సంపూర్ణ విధేయుడనై ఉన్నాను. ఒక్క క్షణం కూడ వేరే విధంగా ఎన్నడు తలవ లేదు. నేను అక్షరాల యీ క్రింది భావాన్ని పాటించాను.

"నీ ఆధ్యాత్మిక గురువు నీ ప్రార్థనపు కంబళిని మద్యంతో తడుపమని చెప్పిన, ఆ విధంగానే చేయుము; ఎందువలన అనగా ఆదూరాన్నంతటిని ఆయన స్వయంగా పయనించినవాడవ్వడం కారణంగ మార్గంలోని అన్ని ఒడిదుడుకులను గురించి ఆయన బాగా తెలిసిన వాడు.

నా విషయంలో ఇదొక తీవ్రమైన దోషం అని ఎవరైన భావించవచ్చు. దానికి నా సమాధానం చాల క్లుప్తంగ ఉంటోంది. అది మజ్నువలె నేను కూడ ప్రేమ అనే పిచ్చిలో నన్ను నేనే మరిచాను. మజ్ను ఎటువంటి వాడో లైలా యొక్క దృష్టినుండే నిర్ణయించడం చాలా ఉత్తమం. నాకు నా ప్రణయ మూర్తి అయిన లైలాతో మాత్రమే సంబంధం ఉంది. ఒక్క మాటలో నన్ను గురించి, నా స్థితి గురించి యివ్వగల వివరణ యిదే. కాని యితరులను అదే ప్రేమమార్గమును అనుసరించమని ఒత్తిడి చేయను.

ప్రేమ సర్వత్రా ప్రస్తుతించబడుతుంది. మహాభారతంలో ఒక కథ వుంది. శ్రీకృష్ణపరమాత్మ విదురుడు యింటికి వెళ్ళినప్పుడు విదురుడి భార్య వివస్త్ర అయి స్నాన మాచరిస్తోంది. శ్రీకృష్ణుడి గొంతు విని ఆనంద పరవశంలో ఆమె తలుపు తీసి బయటకు వచ్చింది. శ్రీకృష్ణుడు తనపై వస్త్రాన్ని తీసి ఆమెకు కప్పాడు. ఆమె ఆయనకు అరటిపండ్లు తినిపించింది. ఆ పారవశ్యంలో ఆమె పండును విసిరేసి తొక్కనే ఆయనకు యిచ్చింది. విదురుడు వచ్చి ఆమె చేస్తున్న పని ఏమిటో ఆమెకు గుర్తు చేసాడు. అప్పుడామె స్పృహలోకి వచ్చి ఆయనకు పండును తినిపించడం ప్రారంభించింది.

అప్పుడు కృష్ణ పరమాత్మ తొక్కను తిన్నప్పుడున్న రుచి పండును తినడంలో లేదని చెప్పడం జరిగింది. భక్తి, ప్రేమలు అంతగా ఆవహించినప్పుడు, ఆధ్యాత్మికంగా కొంచెం పురోగమించిన వారు కూడ విదురుడు భార్యకు వచ్చిన స్థితిని అనుభవం చెందుతారు.
నేను చిక్ మంగళూరు తప్పనిసరిగా వెళ్ళి తీరాలని శ్రీ 'x' వ్రాయడం జరిగింది. కాని నా ఆరోగ్యం నిరర్థకమైన యీ ప్రయాణపు శ్రమను తట్టుకొనే పరిస్థితిలో లేదు. నేనక్కడికి వెళ్లడంవలన ఆయనకు యోగ్యత లభిస్తుందని అనుకుంటున్నాడు. కాని నిజానికి అది "రాకత్" వలనే పొందవచ్చు. దీని అర్థము నీకు తెలుసు. క్లుప్తంగా చెప్పాలంటే ప్రార్థన, భక్తి వలనే యోగ్యతను సంపాదించడం జరుగుతుంది.

కొంతకాలం ఈ ప్రాముఖ్యరహితుని వద్ద ఉండి నీవు నిజంగా నీలో ఒక స్థితిని సృష్టించుకున్నావు. అది యింకా వృద్ధి అయితే దానిని సర్వాన్ని విలీనం చేసుకోగల ప్రేమగ వివరించవచ్చు. నీవు ఎక్కడికి వెళ్లినా గాఢమైన ప్రభావాలను సృష్టించడానికి కారణం యిదే. సంస్థకు నీవు యింతవరకు చేస్తున్న సేవలకు నేనెంతో సంతోషించాను. త్వరలోనే నీకు విజయం కలుగుతుందని నమ్మకం.

ప్రేమ ద్వేషాలు రెండూ ఒకటేనని నేనంటే ఆశ్చర్యపోకండి. ప్రేమ అనుకూల భావన అయితే ద్వేషం ప్రతికూల భావన. అత్యంత దయా దాక్షిణ్యాలుగల పరమాత్మను స్మరించడానికి ప్రజలు ఇష్ట పడక పోవడం చాలా వింతగా వుంది. ఆయన చర్యలన్నీ మనకు చాల మంచి చేసేవి. భగవత్స్మరణము లాభం లేని వ్యాపకమని ప్రజలనుకుంటారు కాని అతిపెద్ద కర్మాగారము నుండి లభించగలిగే దానికంటే దీనినుండి కలిగే లాభమెక్కువని నేనంటాను.

ప్రేమ ప్రతి కార్యమును సులభతరము గావించును. మానవుని అంతిమ లక్ష్యమునకు జేర్చు మార్గమును సుగమము గావించు నిమిత్తము, ఈ ప్రేమయే గురువర్యుల కృపావృష్టిని గురిపించి ప్రశస్తము గావించగలదు. సోక్రటీసు ప్రకారము "ప్రేమ దివ్యసుందర ప్రాప్తి కొరకు, మానవాత్మకు ఆకలి యగును". కాని నా యభిప్రాయము ప్రకారము సత్త్వము జేరుకొనుటకు ప్రేమ అంతర్యమైన మేలుకొలుపు. అందరినీ ప్రేమించు ఆయనను ప్రేమించుము. ఆ విధముగా ప్రేమించు ఆయన ద్వారా ప్రతివారు స్వతహాగా ప్రేమించబడుదురు. తథాస్తు!

నిజమైన ప్రేమ ఉంటే శరీరంలోని ప్రతి అణువు ఏడు సంవత్సరాలలోనే మార్పు చెందాలి. శిష్యుడు తన సర్వస్వమును గురువునకు సమర్పించి, ఆయన మానసికావరణమున ప్రవేశించినచో దివ్యలోకమున ప్రవేశించుటకు ఏడు మాసములే పట్టును.

## LOWLINESSనిమ్నత్వమును

తన నిమ్నత్వమును గుర్తించినవాడుమాత్రమే ఎత్తును అధిరోహించగలడు.

## MACROCOSM బ్రహ్మాండము

"సహస్ర దళ కమలము' ఇది "విరాట్ వేయి రేకుల పద్మమువైపు పయనిస్తాము. అది మండలము. ఈ బిందువు నుండే మహాభారత యుద్ధ సమయమున అర్జునుని దృష్టికి "విరాట్ రూపము" తీసికొని రాబడింది. అది బ్రహ్మాండము. సహస్రారం గుండా మన యాత్ర పూర్తయిన తరువాత మనం తల వెనుకన ఉన్న ఉబ్బెత్తు భాగాన్ని చేరుతాయి. ఈ బిందువునకు పయనించే మార్గంలో మనము వివిధ కేంద్రాల గుండా పోతూ వాటిని దాటుతాము. వాటికి ఉండే ప్రత్యేక లక్షణములు వాటికి ఉన్నాయి.

## MADNESS ఉన్మాదం

నామట్టుకు నేను నా పద్ధతిలోనే ఆ సమస్యను ఒక సహజీవిపై ప్రేమోన్మాదాన్ని అవలంబించడం ద్వారా పరిష్కరించాను. ఇంకొకరికి కూడ యిదే పరిష్కారం కావచ్చు. కాని అది గురువర్యుల వంటి అమోఘ, మానవాతీత, దివ్య గురువు నిజంగా లభించినప్పుడు మాత్రమే జరుగుతుంది.

నేనెటువంటి ఉన్మాదాగ్నిలో దహింపబడుతున్నానో అట్టి దానినే మీలో రగల్చాలనే ఉద్దేశంతోనే మీకు దీన్నంతా దాపరికంలేకుండ వెల్లడిస్తున్నాను. కాని దైవం తనకుతానుగా ఎవరిని పైకి లాగునో అతడే యీ అన్వేషణలో విజయం పొందుతాడు. ఈ విషయంలో నేను వెల్లడించిందంతా ప్రజలనుండి అధికమైన మెప్పుపొందుతోంది. కాని వారు తమకు తాము ఏంచెయ్యాలో అనే దాన్ని గురించి కనీసం ఆలోచించకపోవడం నాకు విచారాన్ని కలిగిస్తోంది. అయినప్పటికి, నా శక్తికొలది వారికి సేవచేయడానికి నేను ఎల్లప్పుడు సిద్ధంగానే వున్నాను.

"లైలాను మజ్నూ కళ్ళతో చూడు" అనే పర్షియన్ సామెత ఒకటుంది. అంటే లైలా అనాకారి పిల్లకావున ఆమెను చూడ్డానికి మజ్నూ కళ్ళు మాత్రమే కావాలి. అదేవిధంగా దైవాన్ని చూడాలంటే అట్టి ఉన్మాదపు చూపులే కావాలి.

## MAHA-KAL-CHAKRAమహాకాలచక్రం:

(అనంతుని చక్రం - Wheel of Supreme):- శ్రీకృష్ణుని సుదర్శన చక్రము అందరకు తెలిసినదే. అది ఒక ప్రకాశవంతమైన చక్రంగానూ చేతివ్రేలికి తగిలించుకొని త్రిప్పి, కావలసిన చోటికి పంపగల పళ్ళెము వంటి వస్తువని తెలుపబడినది. ఈ కారణము వలననే దీనిని భగవాన్ శ్రీకృష్ణుడు వ్రేలికి తగిలించుకొనే చక్రమని (finger wheel of Lord Krishna) అంటారు. విశ్వవ్యవస్థలో తదనుగుణమైన మార్పుతెచ్చుటకై భగవాన్ శ్రీకృష్ణుడు చాల శక్తివంతమైన ఈ చక్రమును ఉపయోగించుట జరిగింది. దీనియందు విరాట్ క్షేత్రపు పూర్తిశక్తి ఇమిడి వుంది. వాస్తవమునకు సుదర్శన చక్రం పళ్ళెము వంటి భౌతిక పదార్థము కాదు. కాని చక్రాకారములో పరిభ్రమించు సూక్ష్మతర శక్తి అది. దీనిపై శ్రీకృష్ణునకు పూర్తి అధికారము వున్నది. మహాకాలచక్రం ఇంతకంటేనూ మరింత శక్తివంతమైనది. కాలశక్తితో ఇది ప్రేరేపింపబడుతుంది. చాలా గొప్ప కార్యము నిర్వర్తించుటకు, అరుదైన పరిస్థితులలో, తప్పనిసరి అయినపుడు ఇది అవతరిస్తుంది. శ్రీకృష్ణుడు భూమిపై అవతరించిన నాటి పనికంటే నేడు

విశ్వమును పూర్తిగా క్షాళన (Overhaul) చేసే కార్యము చాలా భారమైనది. అందువలన మరింత అధికమైన మార్పు తెచ్చుటకై మరింత శక్తివంతమైన ఈ చక్రమును ఉపయోగించుటకు ఇప్పుడు కాలం పూనుకొన్నది. ఈ కార్యమును సాధించుటకై ఈ శక్తిని తన అదుపాజ్ఞలలో వుంచుకున్న దివ్యపురుషుడు అప్పుడే భూమిపై అవతరించి తన కార్యాన్ని కొనసాగిస్తున్నాడు.

## <u>MAHAMAYA మహామాయ</u>

దివ్యావతారములగు శ్రీ రామ, శ్రీకృష్ణుల దృష్టాంతములు మన ఎదుటనున్నవి. భక్తి విశ్వాసములతో వారిని ఆరాధించి మనము వారితో ఐక్యము పొందగోరుదుము. అనాలోచితముగా అదియే మన జీవితలక్ష్యమై పోవును. అప్పుడు వారి స్థితివరకు మాత్రమే పురోగతి సాధించగలము. అవతార పురుషులు శ్రీరామ, శ్రీకృష్ణులు ప్రకృతి కార్యములు నిర్వహించుటకై అతీతశక్తులను గలిగిన విశిష్ట మూర్తులై అవతరించినవారు. వివిధ ప్రకృతిశక్తులపై వారికి సంపూర్ణాధికార ముండినది. వారెప్పుడైనను వారికి ఉచితమని తోచినరీతిని వాటి నుపయోగించ గలిగియుండిరి. వారు నెరవేర్చవలసిన పనితీరున కనుగుణముగా వారి చేష్టలు పరిమితమై యుండెడివి. సూక్ష్మరూపములో వున్న దైవికశక్తి మయమగు మహామాయ యను స్థితినుండి వారవతరించిరి. అందుచే వారు అత్యంత శక్తివంతులు. అందుమూలముననే వారి జీవితకాలమున వారిద్వారా మహోత్కృష్ట ఫలితములు అనుభూతములయ్యెను. కాని మానవ సాధ్యమగు మహోన్నత స్థితి మహామాయ స్థితి కంటె మిక్కిలి అతీతమైనది. అది ఆ స్థితికంటే మహోన్నతమైనది. పెక్కుమంది పాఠకులకిది ఆశ్చర్యజనకము కావచ్చును కాని యిది సందేహాతీతమగు సత్యము.

ఒక పదానికి ముందు “మహా” అనే దానిని చేర్చడం వలన, అది ఆ పదంలో యిమిడి ఉన్న భావం కంటే ఉన్నతమైన స్థితిని సూచిస్తుంది. ఉదాహరణకు “మహా” అనే దానిని "మాయ" కు చేర్చినట్లయితే మాయ యొక్క సాధారణ స్థాయికి అతీతంగా ఉండే స్థితిని సూచిస్తుంది. “మాయ” అనే దానిని ఒకానొక మండలంలోని పరిమితులలో ఉన్నటువంటి విషయంగ తీసుకొనవచ్చు. కాని దానికంటే అతీతంగ వెళ్లినప్పుడు “మాయ” కరిగి పోతుంది. అప్పుడది “మహామాయ గ తెలియబడుతుంది. ఏమైనప్పటికి దానిని గురించిన సరైన అవగాహన అసాధ్యం. వాయు మండలపు చివరి హద్దుకు అతీతంగ వెళ్లినప్పుడు మాత్రమే వాయుమండలాన్ని గురించి నిజమైన అవగాహన సాధ్యమవుతుంది. కాని అప్పుడు కూడ హద్దులను తెలిపే కచ్చితమైన రేఖను నిర్ణయించడం చాల

కష్టమవుతుంది. ఎందువలనంటే ఆ స్థితి క్రమ క్రమంగా కరిగిపోతూ మార్పును పొందుతుంది. గాలిలో ఒక బంతిని ఎత్తుగా విసిరినావనుకో; అది నీకు బాగా కనబడుతున్నప్పటికి, అక్కడ అది కచ్చితంగా ఏ స్థానంలో వుందో నువ్వు నిర్ధారించలేవు. అనంతం నుండి వచ్చేది ఏదైనప్పటికి దానికి కనీసం ఏదో విషయంలో ఆ అనంతపు లక్షణం ఉండి తీరుతుంది. ఇప్పుడు దానిని గుర్తించేటట్లు చేసేది సాధారణంగా ఆలోచనే అని నిస్సందేహంగా చెబుతారు. కాని నిష్కర్షగా దాని భావాన్ని అర్థం చేసుకుంటే అది భావన కూడా కాదు; అది కచ్చితంగా దానికి వేరుగ ఉండేటటువంటిది. స్థూలంగ, అది చాలవరకు “అతీత భావన” (thought out) అనే దానికి సరిపోతుంది. వేరు మాటలలో చెప్పాలంటే యీ రెండూ అనగా “భావన”, “అతీత భావన" పరస్పరం కలిసి వెడుతూ ఉంటాయి. వ్యవహారానుకూలానికి భావనే దానిని గుర్తిస్తుందని చెబుతాము; కాని అప్పుడు దాని యదార్ధస్థాయిని నిర్దేశించడం చాల కష్టం అవుతుంది. మనం ఆ విధంగా చేయడానికి ప్రయత్నిస్తే అనంతమైన దానిని పరిమితమైన దానిని మార్చడమే మన ఉద్దేశమని అనిపిస్తుంది. అటువంటప్పుడు “మహామాయ” మండలం యొక్క స్థానాన్ని కచ్చితంగా నిర్ణయించడం ఏ విధంగ సాధ్యమవుతుందని నీకు నువ్వే ఆలోచించుకోవాలి. అర్థం చేసుకోడానికి అది ఒక మండలం మాత్రమేనని చెబితే సరిపోతుంది.

**<u>MAHAPRALAYA మహాప్రాళయ</u>**

దానిని గూర్చి యిచట చర్చించను. పాఠకుల అభిరుచిని గుర్తించి ఈ సందర్భమున నొక విషయము మాత్రము ప్రకటింతును. మహా ప్రళయ కాలమున ధ్రువనక్షత్రము తన స్థానము నుండి కొన్ని డిగ్రీలు దూరమయి, కొంత వేడిగానగును. వాయురూపమున ఒక ప్రబలమైన శక్తి దాని నుండి పుట్టి తుదకు ప్రపంచమును, నాశనమొనర్చి వైచును. వినాశన కార్యము ఉత్తర ధ్రువమందు ఆరంభమగును.

**<u>MAKING OF MAN మానవుని సక్రమ నిర్మాణము</u>**

మానవుని సక్రమ నిర్మాణము సరియైన శిక్షణా విధానపు సహజ ఫలితము. సర్వేంద్రియములను, సర్వమానసిక శక్తులను తగిన మితతత్వముతో ప్రయోగించుట ద్వారా చక్కని మానసిక రూపకల్పన మొనర్చుటలోనే సక్రమ నిర్మాణమనునది కలదు. ఈ విధముగా సమర్థవంతుడగు గురుని మార్గదర్శకత్వమున పొందెడి సరియైన శిక్షణయే మన సక్రమ నిర్మాణమందు అన్నిటికన్న ప్రధానాంశము. అదిలేక ఆధ్యాత్మికమున ఉన్నతోన్నత స్థితుల పొందుట అసాధ్యము.

అధ్యాత్మికతను ప్రసాదించడం నా గురువర్యుల వంటి ఉన్నత ప్రతిభాశీలి అయిన మార్గదర్శకునికి నిజానికి ఎంతో కాలం పట్టదు. అభ్యాసిగ రూపొందేటట్లు చేయడానికే అత్యధిక కాలం పడుతుంది భక్తి, విశ్వాసాలతో మన అభ్యాసాన్ని కొనసాగించాలి. అప్పుడు కోరిన వస్తువు దానంతట అదే మన దగ్గరకు వస్తుంది.

దేహ నిర్మాణాన్ని క్షాళనం చేయడానికి అనేక నెలలు తీసుకుంటుంది. ఒకరు పెద్దగ అనుభవం కలుగకపోవడానికి కారణం యిదే. మనిషిని సరిదిద్దడానికి ఈ నిర్మలీకరణం తప్పని సరిగా అవసరం. నా దృష్టి ఎల్లప్పుడు దీనిపైనే ఉంటుంది. పూజ్య లాలాజీవారి ఆదేశం కూడ యిదే. శ్రీ మరియొకరు సహజంగ ఎక్కువ పరిశుద్ధంగా ఉన్నాడు. అందుచేతనే అతడు అతి తొందరలో లాభాన్ని పొందాడు.

**<u>MANమానవుడు</u>**

మానవుని మూలం విశ్వం యొక్క మూలం వంటిదే. అదే క్షోభ ప్రథమ చలనముగా (Primary Stir) తెలియబడుతోంది. అదే చలనాన్ని, చేతనను రేకెత్తించింది. క్షోభ యొక్క ప్రతిబింబమే మానవునిలోను, యితర ప్రాణులలోను కూడ వుంది. అది అక్కడ లేనట్లయితే ఎటువంటి చేతన సాధ్యమై వుండేది కాదు. మానవునిలో క్షోభయొక్క ప్రతిబింబం మనస్సుగా తెలియబడుతోంది. ఉనికికి అది అత్యంత ముఖ్యమైన అంశం. క్రింది ప్రదేశమైన పిండదేశంలో అది పిండ మనస్సుగాను, బ్రహ్మాండమండలంలో బ్రహ్మాండ మనస్సుగాను తెలియబడుతోంది. యింకా ఉన్నతస్థాయిలలో అది మరింత సూక్ష్మం (Refined) అవుతుంది. ఒక్కొక్క స్థాయిలో వుండే స్థితి యితర స్థాయిల్లో వుండే స్థితికి భిన్నంగా వుంటుంది

భగవంతుడు మానవుని తన ఆకారములోనే సృష్టించె నని ఈ విషయములో సామాన్యముగా విశ్వసించబడుచున్నది. ప్రపంచములో అన్ని మతములు, తత్వములు, శాస్త్రములు ఏకాభిప్రాయమునే కల్గియున్నవి. అనగా చేతులు, కాళ్ళు మొదలగు అవయవములతోను, చర్మ మాంసాదులతోను కల్గిన మానవశరీరము వంటి భౌతిక శరీరమే దైవమునకు వున్నదనికాదు. దాని సరైన అర్థము, మనుష్యునిలోగల వివిధములైన శక్తులు ప్రకృతిలో కన్పించు క్రమములో నున్నవనియే.

ఒక కవి యిట్లు చెప్పినాడు:

"యహ్ జో సూరత్ హై తేరీ
సూరత్-ఇ-జనాన్ హై యహీ!
యహీ నక్షా హై యహీ రంగ్ హై
సమాన్ హై యహీ!"

"ఆ ప్రేమమూర్తి ఆకారము వంటిదే నీ ఆకారము. దాని ఆకృతి, రంగు, సర్వము నీవంటిదే!"

మనిషి మొదట భౌతిక రూపాన్ని ధరించినప్పుడు తన అస్తిత్వము యొక్క నిజ స్వభావానికి వ్యతిరేకమైన వస్తువును తనతోకూడ తెచ్చుకున్నాడు. అనగా వ్యతిరేకాలైన యీ రెండు ఒకదానితో మరొకటి పెనవేసుకుని ఒక సరైన రూపాన్ని యిచ్చాయి. అది అగ్ని, జలము కలియడం వలన ఏర్పడిన భగ్గుమనే శబ్ద రూపంవలె కనపడింది. దానికి వాయు ప్రసరణ తోడైనప్పుడు అది లోపల రగులుకుంటూ ఆ భగ్గుమనే శబ్దానికి వున్న శక్తిని అధికం చేసింది. ఆ భగ్గుమనే శబ్దం, శక్తి ఆత్మతో అనుసంధానం కావడం వలన ఏర్పడిన చర్య మాత్రమే కాని వేరొకటి కాదు. ఆవిధంగా అది పంచ భూతాల ప్రదర్శనను చూపుతుంది. సత్త్వం కంటికి కనపడకుండ పోయింది. వస్తువులను సక్రమంగ వినియోగించక పోవడం ఏ విధంగా పరిణమించిందో ఊహించండి. ఈ అధఃపతనానికి మూలాన్ని తెలిసికోడానికి మనం కారణాన్ని, దాని ఫలితాన్ని కాని లెక్కలోకి తీసికోలేదు.

అనేక మంది ప్రజలు చీకటిలోనే తడవులాడుకుంటున్నారు. వారు రాళ్లు దైవానికి ప్రతినిధులుగ నిలుస్తాయని భావిస్తారు. వారు విచక్షణా జ్ఞానాన్ని పోగొట్టుకొని ఉన్నారు. మనిషికి, మనిషికి మధ్యన, మనిషికి, యితర జీవులకు మధ్యన ఉన్న తారతమ్యాన్ని వారు గుర్తించలేకపోతున్నారు. మనిషి అనగా ఎవరు? మానవత్వంతో నిండిన వాడే మనిషి. సరైన అర్థంలో ఒక మనిషిని అతడు ఏవిధంగా ఉండాలో అటువంటి మనిషిగా చేయగలవాడే అసలైన మనిషి. అతడే యదార్థమునకు సంపూర్ణ మానవుడు. అతడు అటువంటి వాడని ఏవిధంగా నిర్ణయించగలము? అతడు అసమాన అసాధారణ విషయాలను ప్రదర్శించే మాంత్రికుడు గాని, ఇంద్రజాలకుడు గాని కాజాలడు. కాని భక్తులలో అటువంటి ఇంద్రజాలకులు అనేక మంది ఉండవచ్చు. వారు కనిష్ట ప్రమాణంలో కూడ నిజానికి భక్తులు కారు. అయినప్పటికి వారావిధంగా నటించే కపటులు. వారి జపమాలలోని ప్రతి పూసను పట్టుకుని "రామ్, రామ్" అని అంటూనే ఉంటారు, కాని వారి హృదయం మాత్రం భావంనుండి ఎక్కడో తిరుగులాడుతూనే ఉంటుంది.

గురువు నెన్నుకునే విషయంలో చివరి నిర్ణయానికి వచ్చేముందు, ఆధ్యాత్మిక మార్గంలో అనుభవ సిద్ధులకు సంబంధించి, ఆయన శక్తి సామర్థ్యములందు సంపూర్ణ విశ్వాసముండాలి. అందుకు ప్రత్యక్ష మార్గంలో పరిశీలన, అనుభవముల ద్వారా విషయాలను నిర్ణయించడానికి ఆయనతో సతత సాంగత్యము కలిగి ఉండాలి. ఆ విధంగా నమ్మకము కలిగినప్పుడు ఆయనను విశ్వాసపూర్వకంగా నమ్మి, ఆయనపై దృఢంగా ఆధారపడాలి. సాధన విజయవంతమగుటకు యిది అత్యావశ్యకము. క్రమ క్రమంగా ఆధ్యాత్మిక జీవితంలో అతిముఖ్యాంశమైన విశ్వాసం వృద్ధి చెందనారంభిస్తుంది. సాధకుడి దృష్టిలో గురువు రూపం ప్రధానంగ ఉండడంతో పాటు, దాని వెనుక ఆయన స్మరణ ఉంటుంది.

వస్తువులు ఆవిర్భవిస్తూ, నశిస్తూ ఉంటాయి. వాటి రెండింటికీ మధ్యనున్నదే వాస్తవమైన స్థితి. మన ఈ మార్పులేని స్థితి ఆధ్యాత్మికతకు అంతిమస్థితి. ఈ స్థితిని తెలుపడానికి ఏమీలేని స్థితి (శూన్యస్థితి) అనవచ్చు. తుదకు వ్యక్తిస్థితి అంతటినీ శూన్యపరచడం జరుగుతుంది. అప్పుడు వ్యక్తి నిజమైన మానవుడు అవుతాడు. "మానవు" ని నిర్వచించడం కష్టము. కాని మనము "నిజమైన" అనే పదాన్ని చేర్చినప్పుడు అది మానవుడు చేరవలసిన స్థాయిని సూచిస్తుంది.

## <u>MANIA ఉన్మాదం</u>

ఒకే సంకల్పం, ఒకే ధ్యేయం, ఒకే మార్గం దృష్టిలో ఉండి తీరాలి. అది దైవం (Divine) తో సంబంధాన్ని కలిగి ఉండాలి. ప్రతిఒక్కరు అటువంటి ఉన్మాదస్థితిని తనలో పెంపొందించుకోవాలని నా కోరిక. అప్పుడు మాత్రమే తను ఆకాంక్షించే ""దాని" (That) యొక్క దర్శనాన్ని అతడు బహుశః పొందగలడు.

## <u>MASTER మాస్టర్</u>

అత్యున్నతమైన నైతిక మరియు ఆధ్యాత్మిక విలువలతో కూడిన అత్యంత నిరాడంబరత మరియు సమతౌల్య స్థితిలో మరియు అత్యున్నత స్థాయిని కలిగి ఉన్న వ్యక్తి. అతని సహవాసం ఒకరిలో శాంతి మరియు ప్రశాంతత యొక్క అనుభూతిని ప్రోత్సహిస్తుంది మరియు అతని ప్రభావంతో మనస్సు యొక్క చంచలత్వం నిశ్శబ్దం అయినట్లు అనిపిస్తుంది. అతను ఇంద్రియాల పరిమితిని అధిగమించాడు. ప్రేమ మరియు భక్తితో అతనితో మిమ్మల్ని మీరు కనెక్ట్ చేయడం ద్వారా మీరు

కూడా తదనుగుణంగా రూపాంతరం చెందడం ప్రారంభిస్తారు. ఇంతకు ముందు చీకటి వైపు మళ్లిన అతని ధోరణులు గ్రహించడం ప్రారంభించేంత వరకు అతని ఆలోచనను చీకటి నుండి వెలుగులోకి మళ్లించి, ఒక చూపులో ఆశావహులో కాంతి స్థితిని సృష్టించగల అద్భుతమైన శక్తిని కలిగి ఉన్న అతను మరియు అతను మాత్రమే నిజమైన రుచిని కలిగి ఉంటాడు. వాటిలోని ప్రకాశం. అతను బ్రహ్మనిష్ఠగా ఉండటం ద్వారా తన అంతర్గత శక్తి ద్వారా మనలను ప్రోత్సహించగలడు మరియు మనం త్వరలో నిజమైన జీవిలో ఉండగలుగుతాము. దారిలోని చిక్కుల నుండి మనలను గట్టెక్కించే ఏకైక శక్తి ఆయనే.

మాల్ (స్థూలత్వం), విక్షేపం (చంచలత్వం) మరియు అవరాన్ (కవచాలు) తొలగించడం ద్వారా వ్యవస్థను శుభ్రపరచడానికి నేను మాస్టర్ హాజరవుతున్నాను మరియు ఆధ్యాత్మిక వృత్తిలో అభ్యసికి గొప్ప సహాయం. ఆధ్యాత్మిక శిక్షణ కోసం మీరు గురువు వద్దకు వెళ్లినప్పుడు, అతను మీకు కొంత ఉపయోగపడతాడని మీరు విశ్వసిస్తారు. మీరు అనుభవించినప్పుడు, విశ్వాసం అభివృద్ధి చెందుతుంది.

ఏదో ఒకవిధంగా, మనం సమర్థుడైన మాస్టర్‌ని పొందినట్లయితే, విషయాలు సులభంగా సాధించవచ్చు. ప్రసారం ద్వారా అభ్యసి యొక్క పూర్తి పరివర్తనను తీసుకురాగల సమర్థుడైన మాస్టర్. ఒక గురువు స్వయంగా పరమాత్మలో కలిసిపోవాలి. అతను నిజంగా మాస్టర్. అలాంటి గురువుని పొందితే సంవత్సరాలు ఆదా అవుతాయి. అలాంటి మాస్టర్‌ను పొందడం చాలా కష్టమని ప్రజలు చెబుతారు. కానీ యోగ్యుడైన శిష్యుడిని పొందడం కూడా అంతే కష్టమని నేను చెప్పగలను.

ఔత్సాహికుని యొక్క నిజమైన కేక మాస్టర్‌ను అతని ఇంటి వద్దకు తీసుకువస్తుంది. మేము క్రిందికి వచ్చాము, ఇప్పుడు మనం పైకి వెళ్తున్నాము, తద్వారా ప్రకృతి యొక్క సూక్ష్మ శక్తులను చేరుకోవడం మరియు వాటిని పొందడం శిష్యులకు అంత సులభం కాదు. అక్కడ మాస్టర్ ఖచ్చితంగా అవసరం. ఒక వ్యక్తి స్వయం కృషితో ఏదో ఒక దశకు చేరుకుని, అతను పైకి వెళ్లలేకపోతే, ఒక విధమైన స్థూలత్వం లేదా, ఉస్పెన్స్కీ ప్రకారం, ఒక వక్రత ఏర్పడుతుంది. ఉస్పెన్స్కీ ఈ విషయం చెప్పకముందే నా మాస్టర్ కూడా చెప్పాడు.

దృష్టిలో ఒక విస్తారమైన జనసాంద్రత ఉన్న ప్రాంతం ఉన్నట్లు అనిపిస్తుంది, దాని దృష్టిలో హృదయం తనను తాను యజమానిగా తీసుకుంటుంది మరియు నా కళ్ళు తన ప్రజలపై రాజు వలె తిరుగుతాయి. ఆ ప్రాంతం యొక్క శ్రేయస్సు మరియు రక్షణ ఎల్లప్పుడూ మనస్సులో

ఉంటుంది మరియు నా ఆలోచన సహజ మార్గంలో సమతుల్య స్థితిని వ్యాప్తి చేస్తుంది. ఆ ప్రాంత నివాసులతో ఉన్న అనుబంధాన్ని నేను హృదయం ద్వారా అనుభూతి చెందాను, అంటే ఈ వ్యక్తుల బంధాలు హృదయంతో మరియు నాతో ముడిపడి ఉన్నాయి. నా స్థితి మాస్టారుగా ఉన్నట్లుంది; కానీ అహంకారం లేదా అహంకారం ఏమీ లేదు. ప్రేమ యొక్క నిప్పు విపరీతంగా ఉత్పత్తి చేయబడింది మరియు గురువు సమక్షంలో నేను హాజరు కావడం తప్ప మరేమీ నన్ను సంతోషపెట్టలేదు. నా గైడ్ మరియు టీచర్‌పై నమ్మకం చాలా పెరిగింది కానీ అంతరించిపోయింది.

మనం ప్రారంభించే మరియు మనం ఒత్తిడికి గురిచేసే ప్రక్రియ, పరిపూర్ణతను పొందిన మరియు అతనిలో ప్రసార సామర్థ్యాన్ని కలిగి ఉన్న యజమాని యొక్క శక్తి మార్గదర్శకత్వంలో హృదయంపై ధ్యానం చేయడం. అతని నుండి ఆధ్యాత్మిక తరంగాలు మన హృదయంలోకి ప్రవహిస్తూనే ఉంటాయి, మనల్ని రోజురోజుకు ప్రశాంతంగా మరియు ప్రశాంతంగా చేస్తాయి. మనం ధ్యానంలో లోతుగా పాతుకుపోయినట్లయితే, మనం కోరుకున్న అంతరంగిక విషయంతో మన లింక్‌ను కలుపుతాము. కోర్సు యొక్క భక్తి సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు మార్గాన్ని సుగమం చేస్తుంది. మనం మన హృదయాన్ని నిష్ణాతులైన శక్తికి లక్ష్యంగా చేసుకుంటే, మనం లోపల విస్తరించడం ప్రారంభిస్తాము, దాని ఫలితంగా దీర్ఘకాలంలో మనం దైవిక సామ్రాజ్యం అంతటా విస్తరించి ఉన్నాము. మధ్య ప్రాంతం నడిబొడ్డున స్థిరపడిన వ్యక్తి తన సంకల్ప బలంతో చేయగలిగితే, ఇతరులు ఆయుధాల బలంతో చేయలేరు.

## MASTER CELL మాస్టర్ కణం

మిగిలిన వానికంటె నొక కణము పెద్దదై ప్రకాశవంతమై యున్నది. దానిని గురుకణమని పిలువవచ్చును. అది సరిగా మనము నివసించు ప్రపంచముతో సూటిగా కలిసి ఆధిపత్యము వహించియున్నది. అందుచేతనే మన లోకములోనున్న వ్యక్తుల వంటివారు మిగిలిన లోకములలో కనిపించనే కన్పించరు. మనము గురుకణముతో సంబంధించి యుంటిమి. అందుచేనచ్చట నేశక్తికలదో ఆ శక్తినే మనమును కల్గియుంటిమి.

మొదటి కుదుపులో గురుకణము ఏర్పడినది. అన్నిశక్తుల సమీకరణ విజృంభణముగను, కల్గినవగుటచే దానియంత శక్తివంతము ఉండలేకపోయినవి. ఇది చిచ్చుబుడ్డి ఉదాహరణముతో మీకు స్పష్టముగా తెలియును. ముఖ్య ప్రవాహము సూటిగా మిక్కిలి వేగముగా బయటికి

వచ్చును. మిగిలిన అగ్నికణములు, ఆ వేగమును శక్తిని కల్గియుండవు. కాని వానినన్నిటిని కలిపి చూచినపుడే అగ్నివృక్షమో లేక అగ్నికణముల ప్రవాహమో ఏర్పడును.

కేంద్రాధఃప్రాంతము జీవితమునకు సారములేక ఆధారము ఐనట్లే చిన్నచిన్న కణములన్నియు, ఒక పెద్దదానిలో చుట్టబడి, పెద్దకణముతో సంబంధముకల్గి యున్నవి. ఆ పెద్దకణమే గురుకణమని పిలువబడుచు వీనియన్నింటికి సారభూతమై యున్నది. అది ఒక సముద్రపు పెద్ద నీటిబొట్టు. దాని చుట్టూ యాదులాడుచున్నటువంటిది ఆ సముద్రపు నురుగు. మరొక విధముగ చెప్పవలెనన్న దీనితో బంధింపబడిన ప్రపంచములకిది శక్తి నిలయము. గురుకణమున కూడ నట్టి కెరటమేకలదై దానిశక్తి మిగిలిన కణములకు కూడ వర్తించునట్లు ఎరుంగుదురు. ఇది ప్రథమ చలనమున కల్గిన మీగడవంటిది. గొప్ప వ్యక్తులెప్పుడును ప్రపంచములో నుండుట మనకు విదితమే! ఈ ప్రపంచములో పుట్టిన ఋషులు, ఆదిమూలమునుండి కేంద్రప్రాంతములోని కంపనముల రూపములోవచ్చు సూచనల ననుసరించి మిగిలిన ప్రపంచములను గూడ క్రమపఱుచుచుందురు.

## MASTER'S APPEAL మాష్టర్ విజ్ఞప్తి

నేనత్యం వార్ధక్య దుర్బల కాయుడను. అయినను యదార్ధమగు శాంతిని, మానవత్వమునకు సన్నిహితము గావించుటకు మిక్కిలిగ ప్రయత్నించుచున్నాను. నా యెదుటనున్న కార్యసాధనయందు నేను యోగ్యులైన స్త్రీపురుషుల సహకారమును గోరుచున్నాను. ఈ లోకము స్వర్గమగుననుటలో సంశయములేదు అయితే అందులకు దృఢమైన పరిశ్రమ అవశ్యకము. మన యధీనమందుడునట్లు దివ్యత్వము ఎల్లవేళలయందును మనలో గట్టిపట్టు మాత్రముండవలెను. నేనెప్పుడును నిరాశుడను కాలేదు. నేను ఒంటరిగానే నా కర్తవ్యమునందు నిమగ్నుడనై యుంటిని. అట్టి దీక్షా ఫలితమే నేడు మన కళ్ళెదుట నున్నది. నా సమర్థ గురువర్యుల దివ్య హస్తము నా వెనుక వెలుగొందుచుండ నేనెల్లప్పుడును ఆత్మవిశ్వాసపూరితుడనై యున్నాను. మీ యందరినుండియు నేను ఇట్టి ప్రయోజనమునే ఆశించుచున్నాను.

## MASTER'S LOVE గురువర్యులపై ప్రేమ

దైవ ప్రేమ స్థానంలో గురు ప్రేమకు సంబంధించిన నీ అభిప్రాయం ఎంతో సరైనది. ఒక సారి ఒక అభ్యాసిలో దైవ ప్రేమను పెంపొందిస్తూ

ప్రాణాహుతిని యిస్తుండగా, నా గురువర్యులు దానికి బదులుగ అతడిలో గురుప్రేమను నింపమని నన్ను ఆదేశించారు. నా బిడియపు స్వభావం నన్నా విధంగా చేయనీయదు. ఎందువలనంటె, ఆ విధంగ పూజింపబడాలనే కోరిక నాలో ఉందని ఎవరైన అనుకుంటారేమోనని నా భయం. అనేక యితర సంస్థలు, కపట గురువులు, డాంభికాలు పలికే గురు వేషధారులు కూడ దీనిని ఏమాత్రం సంకోచం లేకుండ బోధించడమేకాదు, నిర్బంధిస్తారు కూడ. సిద్ధాంత రీత్యా దానిలో ఎటువంటి తప్పులేదు. అయినప్పటికి ఆచరణకు వచ్చేటప్పటికి యీ పద్ధతికి అర్హులైన వారు బహుశః ఎవరూ కూడ కనపడరు. అటువంటి సందర్భాలన్నింటిలోను ఫలితము సాధారణంగ గురువు, శిష్యుడు యిద్దరు కూడ మరింత స్థూలత్వంతో నింపబడుతారు. అత్యంత అప్రతిష్ఠకరమైన యీ దోషంనుండి నా సమర్థ గురువర్యులు నన్ను కాపాడారు. ఆయన మనందరిని దానినుండి ఎల్లప్పుడు రక్షించు గాక!

## <u>MASTER'S MESSAGE గురువర్యుల సందేశం</u>

భారతదేశంలో చాలామందికి ప్రాణాహుతి అంటే ఏమిటో తెలియనంతగా కాలం మారిపోయింది. చాలా వరకూ అంతరించి పోయిన మూలానికి నా గురువర్యులే వెలుగును ప్రసాదించినారు. మానవాళికి ఆయన సందేశం ఏమిటి అంటే ఏమంటే “ఓ బంధితులారా, ఇప్పుడు విముక్తులు కావడానికి ఇక ప్రయత్నించడం మొదలు పెట్టండి”.

గురువర్యుల సందేశాన్ని ఉద్ఘోషిస్తు "ఓ నిద్రిస్తున్న ప్రజానీకమా, మేలుకోండి, ఇదే సంధ్య వేళ!”. మార్పు అనునది, బహుశః, ( రాత్రి కి రాత్రే) ఉన్న( ఫణంగా) విధాన వెంటనే కలుగక పోవచ్చును.

"యెడబాటన్న ప్రశ్నయే లేదు. మనందరము అతిదగ్గరవుతున్నాము. ఇది అందరికి ఒక సందేశము.”

## <u>MASTER'S PLEASURE మాస్టర్స్ ఆనందం</u>

నా అనంతరం నా స్థానంలో మీ అందరికి నేను చేస్తున్నట్లే ఆధ్యాత్మికోన్నతిని యివ్వడానికి ఒకరు నిశ్చయంగ ఉంటారు. అయినప్పటికి నా జీవిత కాలంలోనే మిమ్మల్ని ప్రగతి యొక్క అత్యున్నతాగ్రమున చూడడం నాకు అత్యంత సంతోషకారక మవుతుంది.

## MASTER'S POWER గురువర్యుల శక్తి

ఇక్కడ దైవానుగ్రహం వలన గురువర్యుల శక్తి మాత్రమే అంతటా పని చేస్తోంది. దాని వలన హాని జరగడానికి ఎటువంటి అవకాశం లేదు. నీకు ఎటువంటి కష్టం కాని, చిక్కు కాని, భరింపజాలని భావోద్రేకం కాని ఉన్నట్లయితే, ఏ సమయంలోనైనా, ఎక్కడయినా ఆయనకు ప్రార్థన మూలంగ తెలియజేయి. అది తక్షణమే పోతుంది. అది నాకు తెలుస్తోందో లేదోనని చింతించవద్దు. నీ ఉద్దేశం ఏదోవిధంగా నెరవేరుతుంది.

మన ప్రగతి మార్గంలో ఒకదాని వెంబడి మరొకటిగా అనేక విభిన్న పరిస్థితులు యీదశలో వస్తాయి. కాని అక్కడ నెలకొని వున్న పరిస్థితి ఎట్టిదన అభ్యాసి స్వప్రయత్నంచేతనే ఆదశను దాటి తరువాతి దశకు చేరడానికి యత్నిస్తూ అక్కడ దివ్యశక్తి యొక్క ప్రవాహ బలాన్ని తట్టుకొనే శక్తిలేక వెంటనే క్రిందకు జారుతాడు. సమర్థుడైన గురువు యొక్క శక్తి మాత్రమే అతడిని నిలిపివుంచి దానిని అధిగమించునట్లు చేస్తుంది. మరీ ఉన్నత దశలలో ప్రవాహ బలం మరింత అధికమౌతుంది. దానికి కారణం దైవశక్తి యింకా సూక్ష్మమై ఉంటుంది. సహజంగా ఆ సూక్ష్మశక్తి మరింత బలీయమౌతుంది.

సూక్ష్మమైన ఈ శక్తి చాలా శక్తివంతమైనది. కాబట్టి అభ్యాసి ఉన్నత స్థితులలోనికి పైకి చేరుకునే దానికి స్వయంగా ఎంత ప్రయత్నించినా బలవత్తరమైన ఈ శక్తి ప్రవాహమువల్ల అతడు క్రిందికి త్రోసివేయ బడతాడు. ఆ సందర్భాల్లో ఈ ప్రవాహము మధ్యనుండి అభ్యాసిని
పైకి లాగి సత్తత్వ దర్శనాన్ని అతడు పొందేటట్లు చేయగలిగింది, గురుదేవుల చైతన్యశక్తి మాత్రమే.

## MASTER'S PRESENCE మాస్టర్ యొక్క ఉనికి

నియమిత కాలంలో ధ్యానానికి కూర్చొనాలనే నీ కోరిక ప్రబలమై వృద్ధి చెందడం నాకు సంతోషకరంగా ఉంది. ఇది నిస్సందేహంగ ఉత్సాహాన్ని కలిగించే ఒక శుభసూచకము. కాని ప్రియ సోదరా, నీవు నన్ను మాత్రం అలక్ష్యము చేస్తావని నేననుకోవడం లేదు. నీవు నన్ను వదలకుండ ఉండడానికి నిర్ణయించుకుంటే, నేను ఎల్లప్పుడు నీ పక్కనే ఉండడాన్ని నీవు గమనిస్తావు. సకాలంలో అది నీకు అనుభవానికి వస్తుంది.

## MASTER'S WORK - OBSTACLES మాస్టర్స్ వర్క్ - అవరోధాలు

నాకు మరొక యిబ్బంది కూడ వుంది. అది నాకాలంలో ఎక్కువ భాగం మీ అందరి కోసం వినియోగించబడుతోంది. దీనివలన సాధారణమైన దైవకార్యానికి వినియోగించడానికి చాలినంత సమయం నాకు దొరకడం లేదు. ఆ విధంగా అనవసరంగా నా కాలాన్ని వినియోగించుకునే వారెవరు? వారిలో ఎక్కువమంది తమలో నిజానికి స్వల్ప మాత్రమైన దైవ కాంక్ష లేనివారే. సరైన రీతిలో వారు 'విధేయులై' వుండగలిగినట్లయితే నా సమయంలో ఎక్కువ భాగాన్ని మిగుల్చుకోవడం సాధ్యం అవుతుంది. నిస్సందేహంగా వారు దాన్ని పొందాలని కోరుకుంటారు. కాని దానికి భక్తి ప్రేమలతో అర్పించుకోడానికి యిష్టపడరు. అయినప్పటికి నా మట్టుకు నేను దానిని ఏ మాత్రం లెక్క చేయను. ఎందువలనంటే నేను దానికే నియోగింపబడినానని భావిస్తాను. కావున నా సేవలన్నింటికి నాపై వారు ఏమాత్రమైన జాలి చూపెడితే, నా సమయంలో కొంతభాగమైన మిగుల్చుకొని యిత వ్యవహారాలకు నన్నునేను వినియోగించుకోగలను. అభ్యాసి తాను ఎట్లుండవలెనో ఆ విధంగా తయారయినట్లయితే, అతడు నానుండి దానిని తనంతట తానే గ్రహించడం మొదలెడుతాడు.

## MATERIALISTS భౌతికవాదులు

ఆధ్యాత్మిక సాధన కోసం వచ్చినామని చెప్పుకునే వారిలో అనేకులు ఆంతరంగిక భౌతిక ప్రయోజనాలను ఆశించిన వారే. అవి తమ అభిరుచికి, అభీష్టానికి అనుగుణంగ సరిదిద్ధ బడాలని వారు కోరుతారు. వారు వాటిని పొందకపోతే, తెంచుకుని బయటకు వెళ్ళిపోతారు. ఒకవేళ పొందినప్పటికి, వారి ప్రయోజనం నెరవేరింది కనుక సాధనను కొనసాగించరు. అటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

## MAYA మాయ

మన పద్ధతి ఎంత సరళమైనదంటే యీ కారణం చేతనే కొన్ని సమయాలలో దాని నిజమైన అంతరార్థాన్ని ప్రజలు గుర్తించడం చాల కష్టమవుతోంది. ప్రజలు భగవంతుణ్ణి ఆయన ఎట్లున్నాడో ఆ విధంగా సరిగ్గా గ్రహింపక తమ అభిరుచులకు, అభీష్టాలకు అనుగుణంగా మనస్సులలో సృష్టించుకున్న అనేక కృత్రిమ కల్పనారూపాలలో యిమిడ్చి ఆ విధంగ ఆయనను పూర్తిగ మాయా కోశంలో పడవేయడం వలన కష్టాలు ఉత్పన్నమవుతాయి. వారు ఆయనను ఆ విధంగానే ఆరాధిస్తారు. దాని ఫలితంగ వారే మాయలో చిక్కుకుంటారు. వేరు మాటలలో చెప్పాలంటే

వారు స్థూల రూపంలో ఉన్న మాయను ఆరాధించినవారవుతారు. ఇప్పుడెవరైన వారికి దీనిని వివరించడానికి పూనుకుంటే, అతడు తమను మోసగించ ప్రయత్నిస్తున్నాడని భావించి పారిపోతారు. అనేక మాయా వర్ణములలో తమకు తాముగ అద్దబడి వారి అభిరుచులకు అనుగుణంగ పలువన్నెల విషయాలను అందజేసే మహాత్ములనే ప్రజలు ఎక్కువగా మెచ్చుకుంటారు. అత్యంత ముఖ్యమైన యీ వాస్తవాల ఎడల శ్రద్ధ వహించక ముక్తి ఎవరికి లేదో వారినుండే దానిని పొందాలని అన్వేషించడం వారు సామాన్యంగా చేసే పొరపాటు. నిజానికి వారిలో అనేకులకు ముక్తి కొరకై ఎటువంటి కోరిక లేదు. వారు తమ ప్రాపంచిక లక్ష్యాలు నెరవేరడానికి మాత్రమే దేవుళ్లను, దేవతలను అంటిపెట్టుకుని ఉంటారు. దైవాన్ని ఆరాధించే వారు కూడ కొందరుండవచ్చు. అది ఏదో సందర్భంగా మాత్రమే అది కూడకేవలం వారి స్వార్థ ప్రయోజనాలకే. వాస్తవానికి వారు యీ విధమైన ఆధ్యాత్మిక శిక్షణను పొందడానికి అర్హులు కారు. దానికి సమర్థులూ కారు. యదార్థానికి మనం 'ఐక్యత' వైపు పయనిస్తుండగా వారు మరొక ప్రక్క 'వైవిధ్యము' వైపుకు పయనాన్ని కొనసాగిస్తూ ఆలోచనా ప్రవాహాన్ని అనేక భిన్న మార్గాలలో నడిపిస్తున్నారు. ఆ విధంగ మన భావనా శక్తి విభిన్న మార్గాలలో ప్రయోగింపబడడం వలన బలహీనమై భగ్నం కాబడి శాశ్వత సత్యప్రాప్తికై మన ప్రయత్నాలు వైఫల్యం చెందుతాయి. సాధారణంగా అటువంటి వ్యక్తులను మన సత్సంగంలో చేర్చుకోను. ఎందువలనంటే, వారికై నా శ్రమంతా నిష్ఫలం అవుతుందని నా నమ్మకం. దాని ఫలితంగా వారి కొరకు నా కాలాన్ని వృధా చేయడంకంటే ఆధ్యాత్మిక ప్రయోజనం కోసం తపించే యితరులకు దానిని ఉపయోగించాలి.

వివిధములైన భౌతికావసరముల సమకూర్చుకొను ప్రాకులాటలో తగుల్కొనియున్న పెక్కురు కఠినమును, దుఃఖభాజనమునునగు జీవితము గడుపుచున్నారు. అట్టివారు వారి జీవిత సమస్యలతో నెంతవరకు సతమతమగుచున్నారనగా వారు నిర్లక్ష్యము చేయరాని అతిప్రధాన జీవితావసరమును గాని, ఆర్థికలాభమును గాని పోగొట్టుకొనిననే తప్ప భక్తి ప్రపత్తులకు తమ కాలము వినియోగించ లేమని నమ్ముచున్నారు. ఈ భావము వారిని ధర్మపథమునుండి దూరమొనరించును. కొన్నివేళల వారీ విషయము గమనించినట్లు కనిపింపవచ్చును. కాని, వారి మనస్సులు ప్రతిక్షణము అసంఖ్యాక ప్రాపంచిక జీవిత సమస్యలగూర్చి ఆలోచించుటయందే లగ్నమై యుండును. ప్రగాఢ సంతాపమునందో, దుఃఖమునందో మునిగి యున్నపుడుతప్ప వాటిని కారణమేమన, నిరతము వారి దైవమువైపు మరలించుట లేదు. దృష్టిలో నిలిచియుండు ప్రాపంచిక లాభమునకే వారు ప్రాథమిక ప్రాముఖ్యమిత్తురు. ఇట్లు వారు మాయలో చిక్కువడి, ఎప్పుడును అందుండి బయటపడవలెనని ఆలోచింపరు.

మాయావలయము. సాధారణముగ దీనియందే మనుజులు చిక్కుపడి వారి క్రియాకలాపములను చేయుచుందురు. వేరే మాటలలో చెప్పాలంటే రూపకల్పనకు ఇదియే హేతువనదగును. మనుజునిలో గూడ ఇది అభివృద్ధినొంది ధృఢమైన గ్రంథుల రూపమున పరిణమించినది. వాటి నిప్పుడు విశేషమగు సంకల్పబలముచే తప్ప భేదింప వీలుగాదు. ఈ గ్రంథి చిక్కివలయములందు ఉపరితలమునందే ఫాల్యము ప్రతిబింబించునట్టి రూపమును మనుష్యుడు ధరించుచున్నాడు. బాహ్యావాతావరణము, పరిసరములు గూడ దీనిపై తమ ప్రభావమును చూపును. ఈ ప్రభావమువలన ఉద్భవించిన క్రియ ప్రతిక్రియల (Actions and Reactions) ఫలితముచే చెడునుండి మరింత చెడుగా మార్చబడినది. ఈ నిరాడంబరత పరిసర ఇవన్నియు కలసి ఒక వలవలె నేర్పడగా మనుజుడు దానిలో స్వయముగ చిక్కుబడి పోవును.

మన మనస్సులో ఈ గొప్పవిశ్వమునుగూర్చి యొక భావమున్నది. మనందరికీ తెలిసినట్లు అది భగవంతుని భౌతిక వికాసము. సాధారణముగా మార్పులేని పరమసత్తనుండి వేరుగా గుర్తించుటకు దానిని మాయగా పరిగణింతుము. ఏవో కొన్ని కారణములను ఆధారము చేసికొని, మాయను పలు విధముల నిర్వచింప యత్నించిరి. నిజముగా దైవశక్తియే ఈ సృష్టినంతను వివిధ రూపములలోను, వివిధాకృతులతోను ఏర్పడజేసి సక్రమముగా నెరవేరునట్లు చూచుచున్నది. మనము అన్నివేళల ఈ అనంత శక్తిచే పరివృతులమై యున్నాము. మన కార్యకలాపము లన్నింటిలోను దాని ప్రభావము కనపడును. ఒక్కొక్కమాటు మనదృష్టికి వచ్చిన ఒక వస్తువునో మరియొక వస్తువునో సత్తత్వమని భావించి, దాని నంటి పెట్టుకొని మాయాగోళమున మనము పరిభ్రమించుచున్నారము. మన యింద్రియములు, భావములు, ఉద్రేకములు దానికి క్రొత్త రంగు పులిమి, మన చేతలను తదనుగుణముగా రూపొందించును. మూల మందున్న మార్పులేని సత్తత్వమువైపు మనదృష్టి మరలు నంతవరకు ఉద్ధరించబడుదుమను ఆశయే లేక మాయాజాలమున మనము చిక్కువడి వుందుము. మాయనుండి సూటిగా జనించిన ఈ విశాల భౌతిక సృష్టివృత్తము అనంతము. అందులో మనము చక్రము అంచువలె ఎడతెగని చలనముతో పరిభ్రమించుచు కీలకస్థానమునుండి మరి మరి దూరమైపోవుచుందుము. ప్రతివృత్తమునకు కేంద్ర మెట్లుండునో అట్లే ఈ విశాల సృష్టి వృత్తమునకు కూడా కేంద్రము గాని, ఆధారము గాని వుండవలెను. దానిని కనుగొనగల్గితిమేని మన సమస్యా పరిష్కారమునకొక ఆధారము దొరికినట్లుగును.

ప్రకృతియందలి భౌతిక వస్తుసముదాయ వ్యక్తీకరణము సృష్టి యందలి మూడవ అంశమునకు సంబంధించినది. మనుజులు పలువిధములగు కోరికలను గోరుచు దీనిలో చిక్కుబడియుందురు. సాధారణముగా కాంతియుతమును ప్రకాశమానమునునగు వస్తువు. మన నేత్రములు నాకర్షించును. దానినే మనము 'సత్' అని భ్రమించి అపార్థము చేసికొందుము. ప్రకాశమానమగు నిది మాయయే గాని వేరుగాదు. దీనినిగూర్చి ఎక్కువగ మాటలాడువారు సత్యమునకు చేరువగ లేరు సరిగదా ఆధ్యాత్మిక పరిధికిని మిగుల దూరముగ నున్నవారే.

మనం నిత్యం కల్పించుకుంటున్న సుఖదుఃఖాల సంస్కారాలు మన ఆలోచనల యొక్క వివిధ వర్ణచాయలు మాత్రమే. అవి ఒకదానికి ఒకటి భిన్నమైనవి కావు. కాని మన ఊహాశక్తులు పనిచేయడం వలన అవి ఆవిధంగ వర్ణపూరితం అయ్యాయి. ఉదాహరణకు దయ్యాలు ఉన్నాయనే సిద్ధాంతం ఉంది. అవి నిజమైనవి కాని, కల్పించుకున్నవి కాని; అవి ఒకరిని భయపెడతాయి, మరొకరిని భయపెట్టవు. దయ్యాలంటే భయపడేవారు తరుచుగ వాటివలన హానికి గురవడాన్ని చూస్తాము. కాని వాస్తవానికి వారు ఆ దయ్యం ద్వారా తమకు తామే హానికి గురవుతున్నారనేది నిజం. అదే మాయను దయ్యంగా భావిస్తే, మనకు అపకారం చేసేది నిజంగా మాయ కాదు; మాయే కారణమని మనకు మనమే అపకారం చేసుకుంటున్నాము. మాయయొక్క అద్దం లాంటి ఉపరితలంపై మన యీ నావ తేలుతూ మనల్ని గురువర్యులకు బహూకరించడం కోసం లోనికి తీసుకోడానికి తన రెండు రెక్కలను చాస్తోంది. ఈ మాయా జాలమే లేకుంటే ప్రపంచంలో మన ఉనికి ఎన్నటికీ సాధ్యం కాకపోయి ఉండేది. అటువంటి యోగ్యమైన, విలువైన వస్తువును ఎన్నడైన నిందించడం, దూషించడం తగునా? ఆ విధంగా చేసేవారు దాని విలువను, ఉపయోగాన్ని సరిగ్గా అర్థం చేసికోలేకపోతున్నారు. ఈ కారణంగానే అది వారికి వికృతరూపంలో కనబడుతోంది. దాని తేజోవంతమైన భాగంతో మనం సంబంధం పెట్టుకున్నట్లయితే, అది మనల్ని యింకా తేజోవంతంగ చేస్తుంది. మాయ నుండి విడిపోయినతరువాత మనం యిక్కడ ఉండవలసిన అవసరం ఏమీ లేదు. కాని ఒక్కటే అయినటువంటి ఆ “సత్” కే దృఢంగ అంటిపెట్టుకుని ఉండడం సరైన మార్గం. ప్రతి యితర విషయం ఏమాత్రం ప్రాముఖ్యతలేనటువంటిదని భావించి అలక్ష్యంచేయాలి. ఈ విధంగ మన లక్ష్యానికి అవసరమైన ప్రతీది దానంతట అదే అనుసరించి వస్తుంది. సమస్యకు అదే అత్యంత సులభమైన పరిష్కారం.

## MAYA-MOHA మాయ-మోహ

సాధనకు నిజంగా అవసరమయ్యేది మాయామోహ భావాలను అణచడం. కాని ద్వేషం, విముఖత రెండూ ప్రేమకు సరిగ్గా వ్యతిరేకమైనట్టివి. వ్యామోహం కూడ అదే తరగతికి చెందుతుంది. ఇంకా ఔచిత్యంగా చెప్పాలంటే, అది అదే విషయానికి వేరొక చివర కొన వంటిది. ఆవిధంగా వ్యామోహానికి బదులు దానికి వ్యతిరేకమైన వైముఖ్య, ద్వేషభావాలను నింపితే అది అర్థరహితం అవుతుంది. ఆవిధంగా చేయుటవలన మాయామోహ భావాలనుండి ఎన్నటికిని విముక్తి కాజాలము. దానిని సక్రమంగా భర్తీ చేయగలిగేది ఆకర్షణ, వికర్షణలు రెండూ వుండని కర్తవ్య పరాయణత మాత్రమే. అందుచే తండ్రిని తండ్రిగాను, తల్లిని తల్లిగాను, పుత్రుని పుత్రుడుగాను ఆదరిస్తూ వారి ఎడల తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించడంలో తప్పేమీ లేదు. అప్పుడతడికి రెండు భావాలూ ఉండవు. వాస్తవానికి అది నిజంగా వుండవలసిన విధంగా వుంటుంది.

## MEANS

మన లక్ష్యమును నిర్ణయించుకొన్న తర్వాత దానిని అనుభవమున సాధించుటకు సాధనోపాయములు కనుగొనుట తదుపరి సమస్య. మహాత్ములు, బోధకులు ఈ విషయమును కూలంకషముగా చర్చించి యున్నారు. వారనేక సాధనా పద్ధతులను నిర్దేశించియున్నారు. ఇవి వారు నిర్ణయించిన అంతిమలక్ష్యమును సాధించుటలో సహాయ కారులు. కాని, పరబ్రహ్మస్వరూపుడగు భగవంతుని పొందుటకు మనము ఉపయోగించు సాధనోపాయములు సంపూర్ణ లయావస్థకు కొనిపోవునవియై యుండవలెను.

మతసంబంధ శక్తి ఏదో ఒక రూపంలో, నిరంతరము ప్రవహిస్తున్న దేశము మనది. జీవిత లక్ష్యాన్ని సాధించడానికి విభిన్న మార్గాలు అనుసరింపబడుతున్నవి.మనలను నిజమైన జీవిత సారములో కలిసిపోవుటకు తోడ్పడు సాధనములే సరియైనవి. ఏ పరతత్వము నుండి మనము క్రిందకు దిగి వచ్చినామో, దానితో ఒకటై యుండుటయే మన పుట్టుక పెంపుదలలోని ఉద్దేశము. మనతోబాటు మనము ఆ అనంతత్వ సారాన్నే తెచ్చుకున్నాము. ఆ అనంతత్వంలో లయమయ్యేందుకు అవసరమైన భావనా స్వేచ్ఛకై మనము దానితో అత్యంత సన్నిహితంగా ఉండడానికి ప్రయత్నించవలెను. దీనిని మనము ఉపేక్షచేస్తే మూలములో అనంతమైయున్న సత్తత్వముతో గాక, భావనా చేతనతోనే ఉండిపోతాము.

మంత్రాలు వల్లించి ప్రార్థనలు మాత్రం చేస్తే అది ఆత్మతో సంబంధం లేక సాధారణ ముఖస్తుతిగా మాత్రమే మిగిలిపోతుంది.

వాస్తవానికి, నీ పరిష్కారం ప్రక్కనే ఉన్నా మహామహాబోధకులు, ఉన్నత స్థితుల సాధనకు ఏవేవో మార్గాలను పద్ధతులను సూచించడానికే ఎప్పుడూ చాలా చురుకుగా యోచించినారు. అంతరాత్మను చేరుటకు మార్గమే దైవమును చేరడానికి కూడ అతి దగ్గరి మార్గము. జీవిత లక్ష్యాన్ని సాధించడానికి అత్యంతసులువైన మార్గాన్ని అందించి, నాపూజ్య గురుదేవులు - ఫతేఘడ్ వాస్తవ్యులు సమర్థగురు మహాత్మ శ్రీ రామచంద్రజీ మహారాజ్ గారు, ఈ విషయంలో మానవాళికి అద్భుత సేవ చేసినారు. వారు సూచించిన సాధనా మార్గాలు ఎంత సులభమైనవంటే, ఆ సౌలభ్యమే, అవి సామాన్యుల అవగాహనకు రాకుండా, వాటికి ముసుగైనది. సూక్ష్మాతి సూక్ష్మ వ్యక్తిత్వాన్ని ప్రాప్తింపచేసుకొనేదానికి సూక్ష్మములైన మార్గాలే అవసరము.

పరమాత్మ సరళుడు, సూక్ష్మాతిసూక్ష్ముడు. అత్యంత సూక్ష్మ మైన పరమాత్మను సాక్షాత్కరింప చేసుకొనుటకు దానికి తగినట్లుగానే సరళము, సూక్ష్మ మైన సాధనా మార్గములనే అనుసరించవలెను.

సహజమార్గ పద్ధతి, లేక సత్ తత్వ ప్రాప్తికి సహజమైన మార్గములోని ముఖ్యాంశములను కొన్నింటిని నేనీనాడు మీ ముందుంచుతున్నాను. ప్రాపంచిక జీవితంలో సాధారణ నిత్యకృత్యానికనువుగా సులభంగా మలచుకోగలిగే అత్యంత సరళ, సహజ పద్ధతులలో యీ విధానం నడుస్తుంది. మనస్సును, ఇంద్రియాలను అణచివేసే ఉద్దేశంతో చేసే కఠోర తపోనియమాలను, శరీరాన్ని శోషింపచేసికొనే విధానాలను వేటినీ యిది అనుమతించదు.

సహజమార్గ విధానం ఎంత సరళమైందంటే ఈ కారణంగానే ప్రజలు దీనిని బాగా అర్థం చేసుకోలేదు. వారు శాశ్వత సత్వప్రాప్తి చాలా కష్టమైనదని, దానికనేక జన్మల, యుగాల తరబడి పట్టువీడని శ్రమ అవసరమనే భావంతో వుంటారు. అయితే సత్ తత్వాన్ని గురించి అస్పష్ట భావాలతో నిండియుండి, దానిని సిద్ధింపజేసుకోవడానికి క్లిష్టమైన పద్ధతులననుసరించే వారికి అది కష్టం కావచ్చు. వాస్తవానికి మానవుడు కాంక్షించే ఆ సత్ తత్వ ఎంత సరళమైనదంటే దాని సరళత్వమే దానికి అడ్డుతెర అయింది. సరళమైన దానిని సరళ పద్ధతులద్వారానే సాధించగలం. అందువలన సరళమైన దానిని పొందడంలో నిశ్చయంగా విజయాన్ని కలిగించేవి అత్యంత సరళ విధానం మాత్రమే.

నేలపై నుండి సూదిని వ్రేళ్ళతో సులభంగా ఎత్తగలం. కాని దానికై బరువులెత్తే యంత్రాన్ని (క్రేన్ను) ప్రయోగిస్తే అది అసాధ్యమౌతుంది. శాశ్వత సత్వప్రాప్తి విషయం కూడ సరిగ్గా అటువంటిదే. అందుచే అత్యంత సరళమైన శాశ్వత సత్వప్రాప్తికి చెప్పబడిన అస్తవ్యస్త విధానాలు, క్లిష్ట పద్ధతుల వలన ప్రయోజనం నెరవేరదు. పోగా అవి సాధకుడు తనకు తానుగా సృష్టించుకొనిన చిక్కులలో జీవితపర్యంతం ఇరుక్కొనేటట్లు చేసి బయటకు రాకుండా చేస్తాయి. వాస్తవానికి శాశ్వత సత్వప్రాప్తి అంటే నరాలు, కండరాలతో ఆటలపోటీ కాదు; కఠోర తపోనియమాలు శోషణతో కూడి వున్న శారీరక యత్నమూ కాదు; అంతఃస్థితి తన యథార్థ స్వరూపానికి మార్పునొందుటయే శాశ్వత సత్వప్రాప్తి. దానినే సహజమార్గం పరిగణనలోకి తీసుకొంటుంది. అనవసర విషయాలను పరిగణలోనికి తీసుకొనదు.

స్థూల్యతను మరింతగా పెంచే మార్గాన్ని మనము ఒకవేళ అనుసరిస్తే సత్ తత్వ దర్శనానికి మనము చాల దూరంలో ఉండిపోతాము.

## MEAT EATING మాంసాహారాన్ని తినడం

ఆధ్యాత్మికపరుడైన వ్యక్తి మాంసాహారాన్ని తినకూడదని నా గురువర్యులు చెప్పుతుండేవారు. నేను అదే పద్ధతిని అనుసరిస్తాను. నిజానికి మాంసాహారాన్ని అలవాటుగా తిన్న మహాత్ములు వున్నారు. మాంసాహారాన్ని వదులుకోవాలి.

## MEDITATIONధ్యానము

అభ్యాసకులకు విజయము పొందుటకు గల రహస్యమును తెలియజేయుటకై యింకనూ కొన్ని వాక్యములు చెప్పుచున్నాను. ధ్యానమన్నది ఆధ్యాత్మికతకు పునాదివంటిది. నిజమైన గమ్యస్థానము ముందుంచుకొని ధ్యానము చేసిన, మీరు తప్పక గమ్యస్థానము చేరుదురు. గమ్యస్థానము దగ్గరకు చేర్చు అనేక మార్గములు గ్రంధములందు వివిధములుగా తగినంత చర్చింపబడి యున్నవి. సరిగా నడిపింపబడినచో గమ్యస్థానము చేర్చుటకు సహాయపడు బాహ్యశక్తులుకూడ కలవు.

ఏదో ఒక విధముగ భగవంతుని చేర వారు కృతనిశ్చయులై యున్నచో, గురుకృప వారిపై పనిచేయును. ఈ సందర్భములో, ఆవరించియున్న పొరలను చీల్చి, చిక్కులను తొలగించగల 'ప్రాణాహుతి' శక్తి గల గురు సహాయమువల్ల మాత్రమే వారి పరిస్థితి చక్కబడునని చెప్పగోరుచున్నాను. అలంకారికముగ పద్మములని (Lotuses) పిలువబడు

చక్రముల (Chakras) పై ధ్యానము చేయవలసినదిగా అభ్యాసికి చెప్పబడును. రాజయోగ ప్రాథమిక దశలో ధ్యానము చేయవలసిన అవసరమేమియని కొందరు ప్రశ్నింపవచ్చును. సమాధానము సులభము, స్పష్టమునై యున్నది. చంచల స్వభావమునకు అలవాటుపడిన మన వ్యక్తిగత మనస్సును ఒక స్థానములో నిల్పుటకు ప్రయత్నించుచున్నాము. ఈ అభ్యాసము వలన మన వ్యక్తిగత మనస్సును సరియైన మార్గములో ఉంచుచున్నాము. ఎందువల్లననగా అది దీని స్వభావమును మార్చుకొనుచున్నది. దీని యనంతరము సహజముగా మన ఆలోచనలు తప్పుడు మార్గమునకు పోవు.

ధ్యానములో హృదయమందు దృఢ సంకల్పము కల్గియుందుము. అది దాని పరిసరములకును వ్యాపించును. అక్కడనుండి మన సంకల్పము శరీరమందలి చక్రములకన్నింటివరకు వ్యాపింప నారంభించును. ఆ విధముగ అన్ని చక్రములు ప్రకాశింప నారంభించును. మన సంకల్ప వృత్తము వివిధ ప్రాంతముల గుండా బోవుచు చిట్టచివరకు అత్యంత అంతర్గత వృత్తమున నిమగ్నముగానారంభించును. అచ్చుట కొన్ని సమయములందు మిరుమిట్లు గొల్పు కాంతిని చూడగలము. ఎందువల్లననగా నీ హృదయమునుండి ప్రస్తుతము నీవున్న స్థానమువరకు నీవొక మార్గమేర్పరచుకొంటివి. ఆ తరువాత నీవు పురోగమించుచున్న కొలది ఆ కాంతి అదృశ్యమై పోవును. అంతేకాక వివిధ మాయా స్థితులతో నీకు సంబంధము కల్గును. ఆ మిరుమిట్లు గొల్పు కాంతి అచ్చుటనే ఉండును. దానిని దాటగానే పూర్తి ప్రశాంత వాతావరణములో నున్నట్లు తెలిసికొనగలము.

ఇచ్చుట భగవత్సామ్రాజ్యము ప్రారంభమగును. ఆ తరువాత వివిధములైన స్థితులగుండా మనమందరము పోవలసియున్నది. అవియన్నియు ఈ సందర్భమున ధ్యానము అను శీర్షిక క్రింద చర్చించుట అనవసరమగుటచే విడిచి వేయుదుము. ఇప్పుడు నీ ధ్యానము నిన్ను ముఖ్య గమ్యస్థానమునకు తీసికొనిపోవుచున్నది. హఠయోగాభ్యాస మిట్టి ఫలితము నీయజాలదు. 'ఆజ్ఞా' చక్రము తరువాత అది పని చేయదు. రాజయోగములోని భాగమైన ధ్యానము మాత్రమే నిన్ను చివరివరకు తీసికొని పోవును. కేంద్రమును జేరుటకు అన్యోపాయము లేదు. కేంద్రమునుండి వచ్చిన యొక సంకల్పమే యింత పెద్ద ప్రపంచమును సృష్టించినదని తెలిసికొంటిమి. మన చెడు ప్రవర్తనచే పాడైపోయినను, అట్టి కేంద్రశక్తియే మనయందును గలదు.సహజమగు ఆ శక్తినే మనముపయోగించెదము. ధ్యానము ద్వారా ఆ శక్తినుండియే

పనిచేయుదుము. ఈ విధముగా సహజముగా, ప్రకృతి శక్తితోనే ముందునకు సాగుదుము.

మనము ధ్యానించు సమయమున మనలోని కేంద్ర శక్తి జాగృతమగును. మూగుచున్న మేఘములనది తొలగించి, నశింపజేయును. అభ్యాసికి మాత్రమే అది తెలియును. అనుభవపూర్వకముగా మాత్రమే యిది తెలియనగును. వెంటనే శాశ్వతానందమున ఈదులాడుచున్నట్లు గమనింపగలవు. సర్వము నిక్కడ అంతమగును. ఇచ్చట ప్రపంచముతో సంబంధముండదు. మనస్సు శిక్షితమైనది. దానియంతటనదే క్రమబద్ధమగును. ఇంద్రియములు వశము కానారంభించును. వానిపై నీకాధిపత్యము వచ్చును. నీపై నీకు ఆధిపత్యమనగ, ప్రకృతిపై ఆధిపత్యమన్నమాట. మార్గము సుగమము కాగానే, ప్రకృతి యొక్క కార్యము నీ ఆధీనములో నున్నట్లు కనుగొనగలవు. అనగా నీయంతట నీవే పని ప్రారంభింతువు.

మేము నొక్కి చెప్పుచున్న పద్ధతి సమర్థుడైన గురుసహాయమున హృదయముపై ధ్యానించుటతో ప్రారంభమగును. ఆ గురువు పరిపూర్ణత పొంది 'ప్రాణాహుతి' శక్తి కలిగినవాడై యుండును. అట్టి గురువు మన ఆధ్యాత్మికాభివృద్ధికి ఆటంకములను తొలగించును. అతనినుండి వచ్చు ఆధ్యాత్మికపు కెరటములు మన హృదయము లోనికెడతెగక ప్రవహించి రోజురోజునకు మనలో ప్రశాంతతను పెంచును.

సామర్థ్యముగల గురువు యొక్క ఎకైక మార్గము మార్గదర్శకత్వమున ధ్యానాభ్యాసమును చేయుటయే. నిరంతర ధ్యానాభ్యాసము చేత మనస్సు నిశ్చలమును, ప్రశాంతమును అగును. కూడని తలపులు బాధించుట మానివేయును. ప్రారంభదశయందు సాధకులు ధ్యాన సమయమున నిలకడలేని మనస్సంచారము గూర్చి పెట్టుకొను మొఱలు నేను తరచు వినుచుందును. ధ్యానాభ్యాసమునందు తొలినాటినుండి మనస్సు నిశ్చలమైయుండవలెనని వారాసింతురు. వివిధ భావములు, యోచనలు మనస్సున తిరుగాడుట చూచి వారు మిక్కిలి కలతనొందెదరు. వారికి నేనొక విషయము విశదపరచవలెను. మనస్సుయొక్క నానావిధములైన కార్య కలాపములను చక్కదిద్దుటే మన ప్రయత్నము కాని మనస్సును పనిచేయని స్థితియందుంచుట కాదు. అది సహజముగా పనిచేయు చుండుట ఆపగోరము. దానినొక క్రమబద్ధమును, సుశిక్షితమునగు స్థితికి కొనిపోజూతుము. కొట్టతొలినుండియు మనస్సు యొక్క పోకడలను ఆపగలిగియుండినచో మనము జ్ఞానసాధన చేయవలసిన అవసరమే యుండదు. ఆ ఉద్దేశ్యమును సాధించుటకు ధ్యానమే మార్గము. దాని సహజ

ఫలితముగా అనతికాలములోనే మానసిక కేంద్రీకరణ సిద్ధించును. ధ్యానకాలమందంతయు మనస్సున ప్రవేశించెడి అన్యోద్దేశ్యములను, యోచనలను నిరాదరణ చేసి, ధ్యానము సాగించుటయే యిందుకు తగు పద్ధతి.

సాధారణముగా ధ్యాన సమయమున అసంఖ్యాకములగు ఆలోచనలు మనస్సున చొరబారునని అనేకులు మొరపెట్టుదురు. వారు తమ మనస్సులను నిశ్చలస్థితికి తీసుకురానంతవరకు వారి సాధనలో లోపమున్నదని వారనుకొందురు. కాని, అది సరికాదు. మనము ధ్యానము చేయుచున్నాము కాని, మనస్సును కేంద్రీకరించుటకు సాధన చేయుటలేదు. ధ్యానకాలమున మన మనస్సును కలతపెట్టు అన్యాలోచనలను సరకు చేయక తదేకముగా ధ్యానముతో సాగిపోవలెను. ఆలోచనా స్రవంతి మన నిలకడలేని చేతన మనస్సు యొక్క కార్యకలాపముల వలన ఉత్పన్నమగుచున్నది. మన చేతన మనస్సు ఆలోచనలను రూపొందించుకొనుచు అటునిటు తిరుగాడు చున్నను మనము అంతశ్చేతన మనస్సుతో ధ్యానమునందు లగ్నమై యుండవచ్చును. దీనివలన మనకు కలిగెడి నష్టమేమియు లేదు. వలసినంత సాధన చేయగా క్రమేణా చేతన మనస్సు కూడ చక్కగా రూపొంది అంతశ్చేతన మనస్సుతో సమ్మేళనము సమకూర్చుకొననారంభించును. ఇట్లు సాధించిన ఫలితము లోతుగా నాటుకొనిపోయి చిరకాలముండునట్టిది. చివరకు ఆత్మలక్షణమగు ప్రశాంతతయే ప్రధానమగును.

ధ్యాన కాలంలో యితర ఆలోచనలు వచ్చిన ఎడల వాటిని లక్ష్యపెట్టరాదు. వాటిని వస్తే రానిండు. కాని మీరు మాత్రము మీ పనినే కొనసాగించాలి. ఉదయం మిక్కిలి సహజమైన పద్ధతిలో సుఖాసనమున ఒక గంట కూర్చొనవలెను. ఈ పద్ధతిలోని తత్వము కావాలంటే దానిని మీకు కొంతకాలము తరువాత తెలియపరుస్తాను. మీరు ధ్యానము మాత్రమే చేయాలి. ధ్యానంలో సాధారణంగా వచ్చే భావాలు, ఆలోచనలతో పెనుగులాడ కూడదు.

ఏకాగ్రత అనేది ధ్యాన ఫలితంగా వస్తుంది. ధ్యానానికి ఏకాగ్రత కావాలని కోరుతూ అందుకు మనస్సును నిర్బంధించేవారు సాధారణంగ అపజయాన్నే పొందుతారు. ఈ పద్ధతులను అభ్యసించే కాలంలో, మనస్సును అతిగా నిర్బంధించక మామూలు పద్ధతిలోనే కూర్చోవాలని గుర్తుంచుకోవాలి. ఉదయాన్న మిక్కిలి సహజ పద్ధతిలో ఒక గంట సేపు సుఖాసనమున కూర్చొనాలి. ధ్యానానికి అరుణోదయ కాలంలో కూర్చొనడం మంచిది. అది సాధ్యము కాకపోయినట్లయితే, అభ్యాసికి అనుకూలమైన ఏ నిర్ణీత సమయాన్నయినా కూర్చొనవచ్చు. బాహ్య విషయాలవలన

కలతచెందక మీ పనిని మీరు కొనసాగించాలి. అభ్యాసమును మరింత నిమగ్నతతో సాగించాల్సిన అవసరాన్ని మీరు గుర్తించడానికి అవి ఒక విధంగా సహాయపడుతున్నాయని భావించాలి.

మీరు ఎంత సమయం అయినా ధ్యానం చేయవచ్చు కానీ మానసిక అలసట ఉండకూడదు.

నిర్దేశించిన విధంగా నీవు ధ్యానము తప్పక చేయాలని చెబుతాను. కనీసం కొంతకాలమైన, అదికూడ కేవలం ప్రయోగం కొరకు చేయాలి.నీవు ఏదీ చేయలేకపోయినట్లయితే నీ మనస్సులో నేను (రామచంద్ర) నీ ఆలోచనలో మునిగి ఉన్నానని మాత్రం ఊహించుము. నీ తీరిక ఘడియలలోను, నడచుచున్నప్పుడు, ఏదైనా శారీరక పరిశ్రమ చేస్తున్నప్పుడు యీ విధంగా చేయి. ఇది పూజ కాదు; ఎటువంటి సాంప్రదాయకబద్ధమైన తంతు కాదు. శరీరసంబంధమైన ముద్రల ప్రభావము లేకుండ హృదయాన్ని నిర్మలంగ ఉంచుకోడానికి, ఇంద్రియాలను వాటి లక్ష్యాన్నుండి మళ్ళించి అంతర్ముఖంగ లోపలికి మరల్చడానికి గల పద్ధతిని తెలుసుకోవాలని కోరుతున్నావు. దీనికి సమాధానంగా, ధ్యానం మాత్రమే యీ విషయాలన్నింటికి సరిపోతుందని నేను చెప్పగలను.

హృదయాన్ని రెండు భాగాలుగా విభజించాను. దాని వివరాల జోలికి పోదలుచుకోలేదు. అవి అభ్యసించి అనుభవాత్మకంగా గ్రహించ వలసిన విషయాలు. అయితే సంస్థలోని ప్రశిక్షకుల (Trainers) కు వారు చేయవలసిన పని అంతా వాటితోనే ఉంది. కనుక యివి పూర్తిగా స్పష్టం కావింపబడినాయి. వివిధ ప్రకృతి శక్తులు హృదయంలో దాగి ఉన్నాయి. వాటినుండి సంప్రాప్తించిన శక్తి దుర్వినియోగం కాకుండా ఉండడం కోసం అది వెల్లడి కానటువంటి రహస్యంగా ఉండిపోయింది.

నిమ్నస్థితిలో ఉన్న హృదయం పరివర్తన మార్గాన్ని ఏ విధంగా అవలంబిస్తుందో అనేది అంత సులభంగా అర్థం కాని సమస్య. ఈ పరమ రహస్యాన్ని వివరించడానికి మాటలు దొరకవు. దానిని "మారిన దశ, జీవిత పరిణామం" అని మాత్రమే చెప్పగలను. అప్పుడు హృదయం దుష్టమానసిక కార్యకలాపాల నిలయంగా కాక, ప్రకృతి కార్యరంగంగా మారుతుంది. సర్వము సత్ అవుతుంది. హృదయం కూడ, శారీరకంగా దాని స్థానంలో అది ఉన్నప్పటికి, మారుతుంది. 'L' 'U'గా మారుతుందని చెబితే అది మరింత అర్థం కాని విషయం. కాని దానిని విశదీకరించడానికి "నిశ్శబ్దం" అనే మాట మాత్రమే బాగా సరిపోతుంది. పుస్తకాన్ని మరో మాటు చదవమని

అర్థిస్తున్నాను. నీవు ఆవిధంగా చేస్తే, దానిలో నీ సంశయాలన్నింటికి సమాధానాలు నాకు అత్యంత ప్రీతిపాత్రమైన అభిప్రాయాన్ని మీ ముందు వ్యక్తం చేస్తున్నాను. ఈ జగత్తు ఏ విధంగా ఉద్భవించిందో ఆలోచించడానికి మారుగా దానిని సృష్టించిన ఆ పరమాత్మను (Being) శ్లాఘించాలని నేను చెబుతాను. ఈ అద్భుతమే సృష్టి ఏవిధంగా ఏర్పడిందో మీకు వెల్లడిస్తుంది. కాని ఎప్పుడు? సత్ అయిన ఆ పరమాత్మని (Real Being) ఆయన యదార్థ స్థితిలో తెలుసుకున్నప్పుడు మాత్రమే.

పగటి పూట ధ్యానం చేయడానికి వీలుకానప్పుడు నీవు పడుకునేటప్పుడు గా లేక అర్ధరాత్రి అయిన కొంత నిద్రించిన తరువాత పరిసరాల నిశ్శబ్దంగా ఉన్నప్పుడు కాని చేయవలెను. అటువంటప్పుడ సాయంకాలం చేయవలసిన నిర్మలీకరణపద్ధతిని మొదట చేయవలెను సుమారు పదిహేను నిమిషాలు దానిని చేసిన తరువాత, నిర్దేశించిన ప్రకారం ధ్యానాన్ని సుమారు ఒక గంట సేపు చేయుము.

ధ్యాన వస్తువు సూక్ష్మ మైనదైన దానిపై చేసే ధ్యానము సూక్ష్మ మైనదనే విషయము అందరూ అంగీకరించినదే. అందువలనే సహజమార్గములో, హృదయములో దివ్యజ్యోతి ఉన్నదనే భావనతో మాత్రమే ధ్యానము చేయవలెనని మనము సూచిస్తాము. ఉపనిషత్తులు కూడా దీనిని స్థిరపరుస్తున్నవి. దివ్య తేజస్సు శక్తి ప్రసారము (ప్రాణాహుతి) ఆధారంగా ఈ విధానము రానురాను సూక్ష్మతరంగా మారి చివరకు సూక్ష్మాతి సూక్ష్మమౌతుంది.

హృదయంపై ధ్యానం అనేది అత్యంత సులభమైన పద్ధతి అని ఆయన ఉపదేశించారు. ఇది యి సంస్థలో అనుసరించబడుతోంది. ఇతర చోట్ల నాసికాగ్రం, భ్రూమధ్యము మొదలైన కొన్ని యితర స్థానాలపై ధ్యానం చేయమని బోధిస్తారు. అవి కూడ కొంతవరకు ఉపకరించవచ్చు. కాని నా అభిప్రాయంలో హృదయంపై ధ్యానం అత్యంత సులభము, ఫలప్రదము అయినట్టిది. "రాజయోగ ప్రభావం"లో యీ విషయాన్ని తగినంతగ చర్చించి యున్నాను. మనం యింత వరకు బాహ్య విషయాలపై లగ్నమై ఉన్నాం. కాని యిప్పుడు మనస్సును లోనికి మరల్చి అంతర్ముఖులం కావాలి. మన ప్రయత్నాలలో విజయాన్ని పొందినప్పుడు మనం స్వతస్సిద్ధంగానే ఆధ్యాత్మికానుభవాలను పొందడం ప్రారంభిస్తాం. ఆధ్యాత్మిక మార్గంలో మన ప్రయాణం నిరాటంకంగా సాగిపోతుంది.

సాధారణంగా మీకు హృదయ స్పందనలు కలిగేచోట హృదయంపై ధ్యానం చేయమని నేను సలహానిచ్చెదను. దాని దృశ్యం హృదయ

మండలం అంతా విస్తరింప చేయాలని నా ఉద్దేశం కాదు. అందుచే అభ్యాసి పైన చెప్పినట్లుగ, ధ్యానం చేయడానికి హృదయాన్ని తెలుసుకోవాలి,

సహజ మార్గ విధానం పరతత్వంకు మిక్కిలి సన్నిహితంగా వుండి, సూక్ష్మపద్ధతులపై నడుస్తుంది. అందుచేతనే యిది ఎంతో సరళం, సహజం అయినప్పటికీ సామాన్యులు అర్థం చేసికోలేరు. దివ్య జ్యోతి ఉందనే భావంతో హృదయంపై ధ్యానించమని అది నిర్దేశిస్తుంది. కాని విద్యుత్కాంతి లేక చంద్రకాంతివలె ఏదో ఒక రూపంలో ఆ జ్యోతిని చూచుటకు ప్రయత్నించవద్దని అభ్యాసిని ఆదేశిస్తుంది. అట్టి సందర్భంలో అక్కడ కనబడే జ్యోతి నిజమైనదికాక, అతడి మానసిక కల్పనే అవుతుంది. అభ్యాసి దానిని దివ్యభావనతో కూడిన ఒక ఊహగా మాత్రమే తీసికొని ముందుకు సాగాలని చెబుతాము. అప్పుడది అత్యంత సూక్ష్మమైనది అవుతుంది. దాని ఫలితంగా అది మనం పొందవలసిన అత్యంత సూక్ష్మమైన దాని పై ధ్యానం చేస్తాం. ప్రతి మహాత్ముడు దానికి "జ్యోతి" అనే పదాన్నే ప్రయోగించాడు. సతత్వానికి అదే అత్యుత్తమ పదం కావున నేను కూడ దానిని ప్రయోగించక తప్పదు. కాని దానివలన కొంత చిక్కు సమస్య ఏర్పడుతుంది. "జ్యోతి" అని అనగానే కాంతిమయ భావం ప్రముఖంగా కలుగుతుంది. దానిని మెరిసే కాంతిగా తీసికుంటాం. అసలైన ఆ జ్యోతికి అటువంటి స్వభావం ఏదీలేదు. అది కేవలం ఆ సత్పదార్థానికి, మరింత యుక్తంగా చెప్పాలంటే "పదార్థ రహిత పదార్థం"కు చెందుతుంది. మన పద్ధతిలో అభ్యాసి ఒక్కొక్కప్పుడు జ్యోతిని నిస్సందేహంగా సందర్శిస్తాడు. కాని మెరిసే కాంతి ప్రారంభంలో పదార్థం శక్తితో సంయోగం చెందినప్పుడు కనబడుతుంది. వేరు మాటలలో చెప్పాలంటే శక్తి పనిచేయడం ప్రారంభించినదని చెప్పడానికి ఇది ఒక సూచన మాత్రమే. నేను "రాజయోగ ప్రభావం" లో చెప్పినట్లు నిజమైన ఆ జ్యోతి అరుణోదయవర్ణంగాను, లేక వర్ణరహిత స్థితి యొక్క అసమగ్ర ప్రతిబింబంగాను వుంటుంది.

**<u>Meditation - Attract ధ్యానం - ఆకర్షించు</u>**

హృదయంలో దివ్యజ్యోతి ఉందని భావించడమే హృదయంపై ధ్యానం చేసే పద్ధతి. ఈ పద్ధతిలో ధ్యానాన్ని ప్రారంభించినప్పుడు కేవలం ఒక్కసారి మాత్రమే లోపల ఉన్న దివ్యజ్యోతి మిమ్మల్ని ఆకర్షించుచున్నట్లు అనుకోవాలి. మీరు మాత్రము మీ పనినే కొనసాగించాలి.

## Meditation - Contemplation ధ్యానం - ఆలోచన

పూజ పూర్తి చేసిన పిదప సాధకుడు తన స్థితిపై మననము చేసుకొనవలెను. ఇది సాధకుని సునిశితత్వము వృద్ధిచెందుటకు సహాయపడును.

## Meditation - Divine Light ధ్యానం - దివ్య కాంతి

సహజమార్గ విధానం పరతత్వానికి మిక్కిలి సన్నిహితంగా వుండే అతి సూక్ష్మ పద్ధతి. అందుచేతనే అదెంతో సరళము అయినప్పటికీ సామాన్యులు దానినర్థం చేసికొనలేరు. దివ్యజ్యోతి ఉన్నదనే భావంతో హృదయంపై ధ్యానం చేయమని అదినిర్దేశిస్తుంది. కాని జ్యోతినేరూపంలోను చూడ్డానికి ప్రయత్నిఆదేశిస్తుంది కూడా. అయినప్పటికీ అతడా విధంగా చేస్తే విధి వశాన్నజ్యోతి కనబడవచ్చు. అప్పుడది మానసిక కల్పనే గాని నిజమైన కాదు. దానిని కేవలం ఒక భావనా రూపంగా తీసికోవాలి. అటువంటప్పుడది అత్యంత సూక్ష్మంగా ఉంటుంది. ఆ విధంగా మనం అత్యంత సూక్ష్మమైన దానిపైనే ధ్యానం చేస్తాం. ప్రతి మహాత్ముడు దానిని జ్యోతిగానే వర్ణించాడు. దానికి బాగా సరిపడే పదమదొక్కటే, కావున నేను దానిని ప్రయోగించక తప్పలేదు. కాని అది కొన్ని చిక్కు సమస్యల్ని సృష్టిస్తుంది. జ్యోతి అనగానే ప్రముఖంగా కాంతి భావం కలుగుతుంది. దానిని ప్రకాశవంతంగా మెరిసే వస్తువుగా తీసుకుంటాం. అసలైన దివ్యజ్యోతిని అ భావంలో తీసుకోకూడదు. దానిని "కాంతిలేని జ్యోతి" అని వర్ణించవచ్చు. అసలైన ఆ వస్తువుకిది వర్తిస్తుంది. ఇంకా సరిగ్గా చెప్పాలంటే అది చీకటి వెలుగుల కతీతమైన వస్తువు. మన సాధనా విధానంలో కూడా అభ్యాసి అప్పుడప్పుడు కాంతిని దర్శిస్తాడు. కాని మొదట్లో పదార్థం శక్తితో సంయోగం చెందినప్పుడు మాత్రమే అది సంభవిస్తుంది. అనగా శక్తి పనిచేయడం ప్రారంభించిందనడానికి అది సూచన. ఇదే కాక కాంతి మన గమ్యం కాదు. కాంతి మనకు బాహ్యముగా గాని లేదా అంతరంగముగా గాని కనిపించిననూ అది శాశ్వత సత్యప్రాప్తి సిద్ధించిందనుటకు సూచన కాదు.

## Meditation - Heart

మెదడు మాత్రమే ప్రతిదాని గురించి ఆలోచిస్తున్నప్పుడు మనం హృదయాన్ని ఎందుకు ధ్యానిస్తాము? హృదయం అనేది మనస్సుకు పని చేసే క్షేత్రం, మరియు శరీరంలో మరియు మెదడులో ఉన్న అన్ని పాయింట్లు, దాదాపు అన్నీ, గుండెలో కనిపిస్తాయి మరియు దానిపై ధ్యానం

చేయడం ద్వారా, ఆ పాయింట్లన్నింటినీ శుద్ధి చేయడంలో ఇది సులభతరం చేస్తుంది.

మనస్సు ఎప్పుడూ అలాగే ఉంటుంది. ఇది మనస్సు యొక్క కార్యాచరణ క్షేత్రంగా, సరిగ్గా అమర్చవలసినది హృదయం.

ఇది ఏవిధముగా సంభవించినదను విషయమును అర్థం చేసుకొనుట కష్టము కాదు. జడ అజడలను రెండింటినీ బంధించి వుంచిన అనుసంధానము దాని మూలము. ప్రకృతిలో విషమూ దానికి విరుగుడూ సాధారణముగా ప్రక్క ప్రక్కనే వుంటాయి. మనం జడత్వ స్థితిలో వున్నప్పుడు స్వాభావికముగానే అజడత్వస్థితిని గురించి ఆలోచిస్తాము. ఎందుకంటే అచేతన మూలములో వున్నది చేతనయే. అంతేగాక వీటి రెండింటికీ అంతర్గత సంబంధము వున్నది. మన మనస్సులో మెరిసిన మొదటి భావన మనం చేతనవైపు సాగి పోవాలని. ఇదే మన ప్రగతికి మొదటి మెట్టు అయినది. ఎత్తులో గాని, చాలా లోతులో గాని వున్న వస్తువును మన దృష్టి సరిగా గ్రహించలేదనే విషయము అందరికీ తెలిసినదే. కాని మానవుడు మధ్యస్థితిలో వుంచబడినందువలన మధ్యస్థగతి లేదా సమస్థితి ఇతనికి వచ్చినది. మనలో ఆ మధ్య బిందువు ఏమై వుంటుంది? అదే హృదయము. ఈ బిందువు వద్దనే మనము చేతన, అచేతనముల అనుసంధానమును స్పష్టముగా అనుభవింపగలము. ఇందువలననే హృదయము మీద ధ్యానము చేయుట బహు ప్రయోజనకారి. మనకై మనమే పూనుకొనినామో లేక పరిస్థితులే మనలను ఆ వైపునకు త్రోసినవో, కారణమేమైనా, మనం చైతన్యం వైపు మొగ్గు చూపుతున్నాము. కాని చైతన్య భావము వున్నంతవరకు ప్రాపంచిక భావన వుంటుంది. దీనినే బూటకపు ద్రష్టలు జ్ఞానమని అన్నారు.

మనము సామాన్యముగ హృదయమందు ధ్యానము నిల్పెదము. హృదయము రక్తప్రసారణ కేంద్రము. రక్తమును పరిశుభ్రము చేసి వివిధ నరములకు, కణములకు అది ప్రసారము చేయును. ఇప్పుడు ధ్యాన కేంద్రముగా హృదయమును తీసికొన్నాము. శరీరమున ప్రవహించు రక్తమంతయు తత్ప్రభావము కల్గియుండును. మన ఆలోచనలవల్ల, వ్యవహారముల వల్ల ఏర్పడిన స్థౌల్యము కరగిపోవును. హృదయముపై ధ్యానము నిల్పిన మొదటి దినముననే మనము పొందగల మొదటి లాభమిది.


శరీరమునందలి కొన్ని అవయవములను నీవు ఎరుంగుదువు. గుండె కొట్టుకొనుట నీకుతెలియును. ఉచ్ఛ్వాస నిశ్వాసములను గుర్తింపగలవు.

వీనియన్నిటిని కొన్ని అవయవములు పనిచేయుచుండుటతో ముడిపెట్టెదవు. ఈ అవయవములన్నియుశరీరమందలి వివిధ స్థలములలో అమర్చబడినవనియు మీకు తెలియును. కాలేయము, హృదయము, ఊపిరితిత్తులు అననేమియో మీకు తెలియును. మీరు నిజముగా స్థూల శరీరము యొక్క పాత్రతో ఏకమై అభినయించుచున్నారు. ఇది తప్ప మీ మనస్సులో ఏమియూ నుండదు. నిజమైన వస్తుతత్వములు మీకు తెలియవు. ఈ నాటకములన్నియూ ఎక్కడ ఆడబడుచున్నవో మీకు తెలియవు. మీ భావములలోనే మీరెగురుచున్నారని మీకు తెలియదు. మీకు మీరే మార్గమును పూర్తిగా తప్పి చెడిపోయితిరి. ఇవన్నియూ ఎందువలన సంభవించినవి? అట్టి భావములు మనస్సులో మెరయనేల? వాని రాకకాధారమేమి? వీని కళ్ళెములన్నియూ నెవరి హస్తములందున్నవి? లేక వీని పరిపాలకుడెవ్వరు? హృదయమేగాని మరెవ్వరునూ కారు. మీకు మీరే హృదయమును ఈ విధముగా మార్చుకొని ఇట్టి ఫలితములను గొనిదెచ్చుకొంటిరి. దీని తరువాత ఫలితము కలతచెందుటమాత్రమే!

ఈ ఆలోచనలన్నియూ హృదయమువలన కలుగును. తరువాత మీ ప్రవర్తనలన్నియూ హృదయముచేత మాత్రమే ఆజ్ఞాపింపబడి క్రమపరుపబడును. మొట్టమొదటనే తెలివితక్కువగా చేసినచో చెడిపోవుటకునూ, తెలివిగా చేసినచో బాగుపడుటకునూ, హృదయమే బాధ్యత వహించును. అనగా అన్నింటికీ హృదయమేయజమాని. దానికదే అదుపులో పెట్టుకోగల వ్యవస్థ. మీలోగల హృదయ పరిస్థితి యిట్టిది. వివిధ మార్గములలో చిత్రవిచిత్రముగా అది పనిచేయుచున్నది. సృష్టి చేయు సంకల్పముతోనున్న సర్వశక్తిమంతుని ముఖ్య రక్తనాళము దానిగుండా పనిచేయుచున్నది. మీ హృదయము లోలకమువలె కొట్టుకొనుటకు కేంద్రాధోభాగమున అదృశ్యచలన ఫలితమేగాని అన్యము గాదు. అట్టి అదృశ్యచలనములతో సంబంధము కలిగియుండుటచే యధాశక్తిగా తన స్థలములో హృదయమును అట్టి పనియే చేయుచున్నవి. ఆ విధముగా కేంద్రాధోభాగమున అదృశ్య చలనము చేయు పని ఎట్టిదో దాదాపు యిదియునూ అట్టిదే! ఓహో! చూడుడు! భగవంతుని అదృశ్య చైతన్యమునకు దృశ్యమాన రూపమిదియే! ఇది మహాసముద్రపు నీటిబొట్టు. ఇదియూ కేంద్రము నుండి వచ్చిన యొక అంశము మాత్రమే. పరిమిత భావముతో ఆ శక్తియే యిది. చైతన్యము అనంత శక్తివంతమైనది. పరిమితి మీ సంకుచిత స్వభావ ఫలితముగ నేర్పడినదే. అదృశ్య చలనములు ప్రపంచ సృష్టికి ప్రధాన నాళమునుండి అవతరించి, విశాలాకాశ వృత్తమునందు తుంపరలుగా వ్యాపించినవి. నిస్సందేహముగా వృత్తాకారములో తిరుగు ఈ చలనములు ప్రపంచమునేర్పరచినవి. మన చుట్టునూ 'సర్వ శక్తిమంతునిచే సృష్టింపబడిన ఆకృతులను అదృశ్య చలనములే అని గ్రహింపగలము. ప్రపంచములోనికి అత్యద్భుత

ఫలితములను దెచ్చిన ఆ మహాశక్తితో మనకు సంబంధము గలదని యిది స్పష్టము చేయును. ఆ విధముగా ప్రపంచములోని సర్వ పదార్థములు ఒకదానికొకటి సంబంధము లేనట్లు కన్పించినను, తుదకివి యన్నియూ ఆ ఒకే వస్తువునకు సంబంధించియే యున్నవి. విశాలవృత్తము గుండా సంచరించు వానిలో మన హృదయముగూడ నొక భాగమని గ్రహింపగలము. మన సంకల్పశక్తి చేతనే మనము పరిమితులను కల్పించుకొంటిమి. అందుచేతనే మన హృదయము యొక్క అంతర్ వృత్తము, పైన చెప్పిన వానినుండి విడివడినట్లు కనుగొందుము. ప్రతీది ఈ ప్రాంతములో నుండునదే. జీవరాశులన్నియూ మార్పునొంది వాటి మూలమును చేరుకొన్నప్పుడు ప్రళయమువచ్చును.

**Meditation - Points A and B ధ్యానం - పాయింట్లు A మరియు B**




ఆ ఆలోచన మొదటగా 'A' లో పుట్టును. 'A' వద్ద పునః పునః ఏది ఆలోచించినను దానికి తగినట్లుగానే నీ విధి మారును. 'B' వద్ద సమస్త విషయ వాంఛలు పోయినట్లు ధ్యానించిన ఫలితము చాల తక్కువ కాలములో పొందగలవు. అది యనుభవము ద్వారా తెలియవలెనేగాని దానిని ఊహించనైనా ఊహించలేవు. సత్యపథము పద్ధతిలోని అభ్యాసకులు ఈ స్థానములపై అభ్యాసముచేసి గమనార్హమైన యభివృద్ధిని సాధించుచున్నారు. ఈ రెండు స్థానములపై సాధన క్రమపద్ధతిలో జరిగినచో, కోరికలు తొందరలో నశించును. A, Bల మధ్యనున్న ఒక స్థానము సరిగా నుపయోగింపబడనిచో నాశనము తటస్థించును గాన ఆ స్థానము రహస్యముగా నుంచబడినది. అందుచే నేనాస్థానమును బహిర్గతము చేయుటలేదు.

## Point 'A' పాయింట్ 'A'

A, B స్థానములను సరియైన కొలతలతో తెలుపుచున్నాను. శరీరమందలి ఎడమ భాగమున అనగా ఎడమ ఊపిరితిత్తికి అడుగు భాగమునకు దగ్గరగా హృదయమున్నది. ఎడమ చనుమొనకు తిన్నగా కుడివైపుగా రెండు వేళ్ళ దూరము కొలువుము. అక్కడనుండి సరిగా క్రిందకు మూడు వేళ్ళ దూరము వరకు సాగుము. ఇది A అను స్థానము. A నుండి తిన్నగా క్రిందకు రెండు వేళ్ళ దూరము వెళ్ళుము. నీ క్రింది ప్రక్క ఎముకకు సరిగాపైన B అను స్థానమును కల్గొందువు. కొలతలు ఎవరివేళ్ళతో వారే తీసికొనవలయును.

ఆ ఆలోచన మొదటగా 'A' లో పుట్టును. 'A' వద్ద పునః పునః ఏది ఆలోచించినను దానికి తగినట్లుగానే నీ విధి మారును.

## Point 'B' పాయింట్ 'B'

A నుండి తిన్నగా క్రిందకు రెండు వేళ్ళ దూరము వెళ్ళుము. నీ క్రింది ప్రక్క ఎముకకు సరిగాపైన B అను స్థానమును కల్గొందువు. కొలతలు ఎవరివేళ్ళతో వారే తీసికొనవలయును.

'B' వద్ద సమస్త విషయ వాంఛలు పోయినట్లు ధ్యానించిన ఫలితము చాల తక్కువ కాలములో పొందగలవు. అది యనుభవము ద్వారా తెలియవలెనేగాని దానిని ఊహించనైనా ఊహించలేవు

## 9.00 P.M.Prayer 9.00 గం.ప్రార్థన

మన సత్సంగములో నేనొక విషయాన్ని ప్రవేశ పెట్టదలుచు కున్నాను. సరిగ్గా రాత్రి తొమ్మిది గంటలకు ప్రతి అభ్యాసీ అతడు ఎప్పుడు ఎక్కడున్నా సరే తన పనిని ఆపి పదిహేను నిముషాల పాటు సోదరీసోదరులు ఎల్లరు భక్తి ప్రేమలచే నింపబడుతున్నారని నిజమైన విశ్వాసం వారిలో దృఢంగా వృద్ధి చెందుతోందని ధ్యానం చేయాలి. దాని విలువ అపారమైనది. దీనిని వారి ప్రత్యక్షానుభవంతో మాత్రమే తెలిసికొనడం సాధ్యం అవుతుంది.

**Meditation - Form ధ్యానం - రూపం**

మనము సహజముగా మానవాకారమును ధ్యానింపవలసినదిగా నొక్కి చెప్పుదుము. బహుశః విమర్శకులు దానిని ఆధ్యాత్మికానుభూతికి ఆత్మహత్యవంటి దానినిగా పరిగణింపవచ్చును. ఆ ధ్యానింపబడు మనుష్యుడు ఒక ప్రత్యేక తరగతికి చెందినవాడై, ఆధ్యాత్మిక శిక్షణ నిచ్చుటకై నిర్గుణ బ్రహ్మనుండి వచ్చిన వాడైనను లేక స్వయంకృషితో, శిక్షణ నిచ్చుటకు తగిన ఆధ్యాత్మిక పరిణతి పొందిన వాడైనను నష్టముండదు. మనము ఉత్తర ప్రదేశ్, ఫతేఘడ్కు చెందిన సమర్ధగురు శ్రీ మహాత్మా రామచంద్రజీ మహారాజ్ గారిని ఉదాహరణగా తీసికొందుము. ఈయన విషయము కొలది కాలములోనే ప్రకాశితమై ప్రపంచము ఆ తరువాత నెల్లపుడును ఆయనను గుర్తుంచుకొనును. ఆయన ప్రకృతితో ఏకమై యున్నారు. అట్టి గొప్ప మహాత్ముని ధ్యానించిన యెడల మనము వెదకుచున్న వస్తువు దానియంతట నదే వచ్చును. గణిత పద్ధతిలో చెప్పవలెనన్న A, B కి సమానమై, C. A తో సమానమైన, C, B తో సమానమగును. అట్టి వారిని మీరు గురువుగా ఎన్నుకొన్నచో మీ జీవిత సమస్య సులువుగా పరిష్కరింపబడును. నేనొక ఉదాహరణ మిచ్చెదను. అర్జునుడు కృష్ణుని "నిన్ను పూజించువారు కొందరు, భగవంతుని పూజించువారు కొందరు. ఇందులో ఎవరు గొప్ప యోగులు?" అని యడిగెను. శ్రీ కృష్ణ భగవానుడు "స్థిర విశ్వాసముతో నన్ను పూజించు వారు ఉత్తమయోగులు. సర్వవ్యాపి, సర్వజ్ఞుడు, సర్వశక్తివంతుడునైన నిర్గుణ బ్రహ్మనుపాసించువారు ఎక్కువ కష్టపడవలసి వచ్చును. ఎందువల్లననగా, నిజానికి ఈ మార్గము అతి కష్టము. స్వయంకృషితో నొక వ్యక్తి దీనిని దాటుట దుస్సాధ్యము" అని సమాధానమిడెను. మన ధ్యేయ వస్తువగు, అట్టి మహాత్ముని ప్రేమించితిమేని, అతనికి అత్యద్భుత శక్తులుండుటచే, ప్రకృతి శక్తి అతని గుండా మనకు ప్రసరించును. చెడు ప్రవర్తన చే పాడైన మన భావములు, అనుభవములు, స్వస్వరూపముల దాల్చి పరమ పవిత్రములగును. స్వస్వరూపములనగా మొదటగా మానవాకారమును దాల్చునప్పటి స్థితులని నా యభిప్రాయము. మన లోక వ్యవహారములు అనియతములగుట చేతను, మనస్సు శిక్షణ లేనిదగుట చేతను, అట్టి మహాత్ముని లేక మహానుభావుని శరణు వేడెదము.

గురువు పరమ పరతత్వముతో ఐక్యముసాధించిన గొప్ప దివ్య పురుషుడైనచో అతని రూపమును ధ్యానించుట శిష్యులకు అత్యంత ఉపయోగకారి. పైకి చూచుటకు అతని శరీరము స్థూలాకారము ఐనప్పటికిని గుణవిశేషమున అతని అంతరాత్మవలె నిజముగా సూక్ష్మమును, శుద్ధమునునైనది. అట్టి గురువు రూపమును ధ్యానించినచో నీవు నీ

స్థాల్యమును పోగొట్టుకొనుట ప్రారంభించుటేకాక నీలో అతని అంతరాత్మయొక్క అత్యంత సూక్ష్మ స్థితిని సాధించ మొదలిడుదువు. దృష్టియందుంచుకొన్న రూపము, కొలదికాలము పిమ్మట మాయమై పోవును. క్రమేపి, నీవు పరిశుద్ధ సత్యరంగమున కాలిడుదువు. "శ్రీ రామచంద్ర దశాదేశములు" అను నా పుస్తకమునందు, ఒక వస్తువును కొంతకాలముపాటు ఎడతెగక చూచినచో దృష్టినుండి ఆకారమెట్లు మాయమగునో చర్చించి యున్నాను. ఈ రీతిగా సహజముగానే అటుపై బాహ్యరూపమునుండి అంతరముగా పయనింతుము. సర్వమును అదృశ్యమై సత్యాంశమును చేరుకొందుము.

నా ఉత్తరాలు కొన్నింటిలో నా గురువర్యులకు "హృదయం మరియు ఆత్మ" అనే పదాలను తరచు నేను ఉపయోగించానని చెప్పడం అప్రస్తుతం కాకపోవచ్చు. అది చాల సహజరీతిలో జరిగింది. అలంకార ప్రాయంగ చెప్పాలంటే, ఆయనే నా ప్రేమకు ఏకైక లక్ష్యమని నేను చెప్పవచ్చు. వాస్తవానికి నేను కేవలం ఆయననే, ఆయనను మాత్రమే తప్ప విముక్తిని గాని లేక అటువంటి విషయాన్ని దేనినైనా గాని ప్రేమించినవాడిని కాను. ఇతరులను అదే మార్గాన్ని అనుసరించమని నేను ప్రోత్సహించినట్లయితే అది నా యొక్క దురంహకార పూరిత చర్య కాకుండాపోతుందా? ఎందువలనంటే ఆరాధింపబడాలి, పూజింపబడాలి అనే కోరిక నా హృదయంలో ఉందని అది సూచిస్తుంది. నా గురువర్యులు ధ్యానింపబడడానికి అత్యంత యోగ్యులు. కావున వారు అందుకు అర్హులనడంలో సందేహం లేదు. ఆయన సంపూర్ణంగ అహంకార భావాలు, కోరికలు, ప్రాపంచిక బంధాలనుండి విముక్తి పొందిన ఆత్మనిష్ఠులు. "ఆత్మనిష్ఠ" (devoted to his own self) అనే పదం ఉన్నత శ్రేణికిచెందిన ఒకానొక ఆధ్యాత్మిక స్థితికి సంబంధించినది. సామాన్యంగా అది మానవునికి అనుగ్రహించబడదు. ఈ కారణంగానే నేను ఆయనను సాధ్యమైనంత గాఢంగా ప్రేమించాను. సంపూర్ణంగ ఆయనలో నన్ను నేను లయం చేసుకోడానికి హృదయ పూర్వకంగ ప్రయత్నించాను. అదే నా జీవిత సాధన అయింది. దానికి కారణం అద్వితీయుడు, సాటిలేని వాడు అయినటువంటి గురువర్యుని నేను పొంది ఉన్నాను. దానినుండి సాధించిన ప్రయోజనాలను వివరించడానికి నాకు మాటలు చాలవు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన అనంత కృపాసాగరం. అందులోనే మనమందరం లీనం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో అది ఏవిధంగ సాధ్యం కాగలదో యీ క్రింది దృష్టాంతము వలన స్పష్టం చేయవచ్చు. నిన్ను "C" గాను, నన్ను "B" గాను భావించు. ఇప్పుడు "C" అనే వ్యక్తి "B"లో లయం కాగా "B" అప్పటికే "A" అనే వ్యక్తిలో లయమై ఉన్నాడు. దాని వలన అప్పుడు "C" అంతిమ లక్ష్యమైన "A" లో లయాన్ని సాధించినట్లుకాదా? నా గురువర్యుల వంటి

మహోన్నత పురుషుడు లభించకపోవడం వలన, అందుబాటులో లేకపోవడం వలన మనకు చేరువలో ఉన్న ఆయన తరువాతి ఉత్తమ పురుషుని మనం పూర్తిగా వినియోగించుకోవాలి.

మనస్సునేవిధంగ లగ్నం చేసి ఉంచాలి అనే విషయంలో, నా అభ్యాస కాలంలో నేనేం చేసేవాడినో మీకు వివరిస్తాను. ఈ నాటి వలెనే, అప్పుడు కూడ నా గురువర్యులే నా సర్వస్వం. హృదయం లోపల వెలుపలకూడ వారి రూపాన్నే ధ్యానించే వాడిని. నీవు ఆయనను చూడనందున దీనిని ఆచరించమని నీకు చెప్పను. ఈ విధానమువలన నాకు కలిగిన లాభము మాటలలో చెప్పనలవి కానిది. పతంజలి "యోగ దర్శనము" లో 37వ సూత్రం (వీతరాగ విషయం వా చిత్తమ్ |. 37) దీనిని పూర్తిగా బలపరుస్తోంది. అయినప్పటికి కొందరికిది అభ్యంతరకరం కావచ్చు. మహాత్ముల చిత్రాలపై ధ్యానం చేయడానికి నేను అస్సలు ఇష్టపడను.

నా జీవితంలో అధిక భాగాన్ని నేను సతతస్మరణకై అంకితం చేసాను. కృప వాత్సల్యములతో పెంచిన నా గురువర్యులు ఫతేఘడ్ వాస్తవ్యులు సమర్థగురు మహాత్మ శ్రీ రామచంద్రజీ మహారాజ్ వారి పవిత్ర పాదాల వద్దకు ప్రవేశం పొందినప్పుడు నా వయస్సు ఇరవై రెండు సంవత్సరాలు. అప్పటి నుండి సదా నా గురువర్యుల భక్తిపూర్వక ఆరాధనే నా జీవితపు ఏకైక లక్ష్యం, ప్రధానమైన అన్వేషణ అయ్యింది. ఇది మొదటి నుండి ఈ చివరి వరకు (అనగా నా ప్రస్తుతస్థితి వరకు) కొనసాగుతోంది. ఆరాధనా లక్ష్యముగా వారినే నా హృదయములోకి తీసుకున్నాను. ఇతరులెవ్వరిని కూడా నా దృష్టిలోనికి ఎన్నడూ తీసికొనలేదు. ఇప్పుడు కూడా తీసికొనను. యీ భావాన్ని దైవం శాశ్వతంగా నిలిపి వుంచుగాక! నా గురువర్యుని తప్ప మరెవ్వరిని నేను స్వీకరించలేదు. ఆయనపైగాక మరెవ్వరిపైనను ఆధారపడలేదు. ఇది నిజమైన శిష్యుని ప్రాథమిక కర్తవ్యము. విజయానికి ఏకైక కీలకము. హృదయంనుండి మాలిన్యాలను తొలగించి, సకల అవరోధములను అధిగమించుటకు సహాయపడే సాధనం అదొక్కటే. ఇది గ్రంథులను వికసింపజేస్తుంది. నిజానికి సమస్త సాధనల యొక్క యదార్థ సారం యిదే. ఒకసారి దానిని రుచి చూసినవాడు జీవితంలో ఎన్నటికి దానిని వదులుకోడు. అంతేగాక మరే వైపునకు మొగ్గడు. మన పూజ్య గురువర్యులు,మహా ఋషులందరూ అనుసరించిన విజయవంతమైన విధానమిదే. నాకు సంబంధించినంతవరకు, నా దైనందిన చర్య అంతటా ఈ పద్ధతి హృదయంలో దానంతట అదే కొనసాగి శాశ్వతంగా అలవాటుగా మారింది. క్లుప్తంగా, నా జీవితాధారం అదే. ప్రస్తుతం నా ఆధ్యాత్మిక ఔన్నత్యం వరకుగల అన్ని దశలను అధిగమించడానికి అది తోడ్పడింది. అందువలన నా జీవితానుభవం ఆధారంగా విజయవంతమైన ఫలితాలను,

గురువు యొక్క సంపూర్ణ సహాయాదరణలను నిశ్చయంగా కలిగించే ఏకైక పద్ధతి యిదేనని నేను గట్టిగా చెప్పగలను. గాఢంగా నాటుకునేటటువంటి దాని ప్రభావమును మీరందరూ సాధన పూర్వకంగా అనుభవించాలని నా కోరిక. ఈ పద్ధతిని అవలంబించాలని కోరేవారు దాని వివరాలను స్వయంగా అడిగి తెలుసుకోవచ్చును. ఇందులో అనేక దశలు వున్నాయి. అభ్యాసీ ఒక్కొక్క దశను అధిగమించినప్పుడు దాని తరువాత దశను గురించి అడుగవచ్చును. అంతేగాక సాధనామార్గంలో అతని అనుభవాల దశలగురించి తెలుపుతూ వుండవచ్చును. ఈ విధానాన్ని నా గురుదేవులు వారు జీవించివున్న కాలంలో నాకు తెలియజెప్పారు. కాని ఈ సందర్భంగా దృష్టిలో వుంచుకోవలసిన అత్యంత ముఖ్యమైన విషయం ఒకటుంది. అభ్యాసి దీనిని అనుసరించడానికి పూనుకున్నప్పుడు ఎటువంటి వ్యక్తినుండి ఈ విధానాన్ని స్వీకరించాలో నిర్ణయించుకోవాలి. దీనికి నా గురువర్యుల దృష్టాంతం యిప్పటికే మన ముందుంది. పరిపూర్ణమైన సమత్వము మరియు సమతూకపు స్థితిలో లయమైన వారే దానికి అత్యంత అర్హుడైన వ్యక్తి. అటువంటి వారినే ఈ విధానానికి ఎంచుకోవాలి.

ఆధ్యాత్మిక శాస్త్రంపై ఆధారపడివున్న, ఈ అద్భుత పద్ధతి అభ్యాసీకి అపారమైన విలువగలిగినట్టిది. నా విషయంలో ఈ పద్ధతి దానంతట అదే ప్రారంభమయింది. వాస్తవానికి ఈ పద్ధతిలో గురువు రూపాన్ని ధ్యానించడం పరోక్షంగా కనబడుతుంది. అందువలన ధ్యానానికై చేపట్టే రూపం మహోత్కృష్టమైన సకల ఆధ్యాత్మిక విలువలతో అనుగ్రహింపబడినట్టి మహాసమర్థుడైన వ్యక్తిదై వుండటం ముఖ్యావసరం. అట్టి సందర్భంలో ఈ పద్ధతి అభ్యాసీలో అటువంటి సద్గుణాలు పెంపొందడానికి ఉపకరిస్తుంది. ఈ విధానం ఒకానొక వైజ్ఞానిక శాస్త్ర సూత్రంపై ఆధారపడింది. అభ్యాసి ధ్యానం చేసేటప్పుడు అతడి భావనలు హృదయంలో శూన్యతను సృష్టిస్తాయి. ప్రకృతి ధర్మం ప్రకారం సమతుల్యస్థితి కొనసాగాలంటే ధ్యానం దేనిపై చేస్తున్నాడో దాని శక్తిచే ఆ శూన్యత నింపబడటం ప్రారంభమౌతుంది. అది జరుగుతూ వున్నంతకాలం ఆ శక్తి దానంతట అదే ప్రవహిస్తూ వుంటుంది.

అందుకు మనం మన దాని రూపాన్ని వీక్షించడానికి ప్రయత్నించము. మనం నిర్గుణ పరతత్త్వాన్ని సమీపించవలసి ఉంది. ఎదుటనున్న ఆ గురువు రూపాన్ని స్వీకరించాలి. కాని అది కూడా, ఆ గురువు అత్యున్నత సమర్థుడని సర్వత్రా ఆమోదింపబడినప్పుడు మాత్రమే జరగాలి. ఆయన అత్యంత పూజనీయులైన నా ఆధ్యాత్మిక పితృదేవుని వలె దైవంలో సంపూర్ణ లయావస్థ స్థితిని పొందినవాడై ఉండాలి. 37వ యోగ సూత్రంలో పతంజలి కూడా ఇదే చెప్పాడు. ఈ విధానంలో మనకు

ఎదురయ్యే నాలుగు స్థితులను 'రాజయోగ ప్రభావము'లో వివరించాను. ఆఖరు స్థితి అహంకారాన్ని దాదాపుగా అంతమొందిస్తుంది. ఇది తిరుగులేని విధానం. నా ఆధ్యాత్మిక జీవితమంతటా నేను దీనినే అనుసరించాను. అటువంటి గురువు లభించినప్పుడు ఆయన రూపంపై ధ్యానం చేయవచ్చు. లేనట్లయితే సూటిగా ఆ భగవంతుని ప్రార్థించే విధానమే అన్నిటికంటే ఉత్తమం

గురువునే ధ్యానవస్తువుగా స్వీకరించుపద్ధతి నిస్సందేహముగా శక్తివంతమైనదే కాని, ఆ గురువు నిజముగా నున్నత శ్రేణికి చెందినవాడై, అనంతములో లీనమై, ప్రకృతి స్వరూపునిగా మార్పు చెందియున్నపుడు మాత్రమే శక్తివంతమగును. అన్యధా యైనచో
అభ్యాసికి వ్యతిరేక ఫలితములు కల్గి వాని అంతిమోద్దేశ్యమునకు అభ్యంతరము కలుగును.

## <u>Meditation -Retain ధ్యానం - నిలుపుకొనుట</u>

పూజ ముగించిన తర్వాత స్థితిని చూడాలి లేదా ఆలోచించాలి. ఇది అతనికి సున్నితత్వాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.

ధ్యానమువలన మనకు లభించిన ఫలితమును దినములో ఎక్కువ సమయము నిలుపుకొనుటకు ప్రయత్నము చేసి అదే స్థితిలో మనము యుండగలినంత సమయము ఉండిన, ఒకవిధముగ దైవము యొక్క సతతస్మరణలో యుండి మన పురోగతి సులభముగా వేగవంతమగును

## <u>SPECIAL MEDITATION ప్రత్యేక ధ్యాన పద్ధతి</u>

వ్యక్తి విసుగు చెందని ఏ రకమైన ఆసనము లోనైనా కూర్చొనాలి. నా ఉద్దేశ్యము ఆసనము సులభంగా ఉండాలి. అప్పుడు ధ్యానము: మొదటి వ్యక్తి ఇంద్రియములు పూర్తిగా క్షాళన చేయబడినవి అనియు మఱియు జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములు తమ అసలు లక్షణములు పొందిన వనియు ధృఢ భావమును కలిగి ఉండాలి. వ్యక్తి ఇది సాధింపబడినదని దృఢ సంకల్పము కలిగియుండాలి. ఒక్క నిమిషము పని ఇది. పూర్తిగా క్షాళన పొంది వ్యక్తి 'అంతిమ సత్యము' యొక్క గోళము లోనికి ప్రవేశించడమే దీని ప్రయోజనం. దీని తర్వాత రెండో దశలో అన్ని పంచేంద్రియములు దృష్టి, శ్రవణం, వాక్కు, స్పర్శ, మరియు ఘ్రాణము, తమ అసలైన సారములో లయత్నం పొందినవి మరియు ఆ పరిపూర్ణ లక్షణము ఏదైతే అచట గమ్యము వద్ద ఉన్నదో మరియు గమ్యమై ఉన్నదో అవి తమ

స్థానము స్వీకరించినవి మరియు వ్యక్తి అదే స్వభావపు రూపును తనలో అభివృద్ధి చేసుకున్నాడు అనే భావనను కలిగి యుండాలి.

**Meditation – Thoughts ధ్యానముఆలోచనలు**

అవాంఛిత ఆలోచనలను ఆహ్వానించని అతిథులుగా పరిగణించండి మరియు వాటిని పట్టించుకోకుండా ఉండండి, అవి ప్రాధాన్యతను పోగొట్టుకొను.

ఆలోచనలను నిలుపుటకై, వాటిపై శ్రద్ధ చూపినపుడు సహజముగా మన ఏకాగ్రత వాటిపై వుండి, తద్వారా శక్తిని పుంజుకొని ధృడతరములవుతాయి.

నా సహచరులు యిచ్చే ఫిర్యాదుల వల్ల మీ అందరికీ ధ్యానంలో వచ్చే ఆలోచనల గురించి చెప్పాలనుకుంటున్నాను. ధ్యానము చేసేటప్పుడు వచ్చే ఆలోచనలు వీధిలో ఆడే పిల్లల వంటివి. మీ దృష్టి ఆలోచనలపై లేనప్పుడు, అవి మీ పై ఏ మాత్రం వాటి ప్రభావాన్ని చూపవు. అసలుఅవి మనను కలవరపరచవు. మనమే ఆ అనుభూతి పొందుతాం. ఆ ఆలోచనలపైకి దృష్టి కేంద్రీకరించకుంటే సరిపోతుంది. పిలవని పేరంటానికి వచ్చిన అతిథులని వదిలేస్తే సరి. అవి పడటానికి లేచే కెరటాలవంటివి. అవి తమ స్థానంలోంచి వైదొలగి, ఆ స్థానాన్ని, దైవత్వంకోసం వదలి వెళ్ళిపోతాయి. ఎప్పుడైతే ధ్యానంలో పటుత్వం, తెరలను ఛేదిస్తుందో అప్పుడు, అక్కడి కొద్దిపాటి శూన్యత ఈ ఆలోచనలను ఆకర్షిస్తుంది. ఆలోచన ఎగసినపుడు, ఏకాగ్రత లోపిస్తుంది. ఆలోచనలు మొనతో జోక్యం చేసుకొనవు. మీరే వాటితో జోక్యం చేసుకొంటారు. కొందరు భయాన్ని, కొందరు ప్రేమను వ్యక్తపరుస్తున్నారు. ప్రేమ, భయాలు రెండూ ఒకే కేంద్రమునుండి వచ్చినవి. మన లౌకికమైనవిషయాలలో పడితే అవి భయాన్ని కలుగజేస్తాయి. కానీదివ్యత్వమువైపు మన దృష్టి మరలినప్పుడు దైవత్వమే గోచరిస్తుంది. ఈ రెండూ అత్యంత అతిశయమైనవి ఎందుకంటే యివి ఒకే కేంద్రానికి చెందినవి. కాని మనం తెలివిగా మంచిదానిని తీసుకొని చెడును వదలివేయాలి. ఇది అంతా మన మంచి కొరకే.

దైవము యొక్క సర్వవ్యాప్తముపైన లేదా దానిని పోలినదానిపై ధ్యానము లేదా నిధిధ్యాసనము చేయుట మొదలిడిన వెంటనే ఆలోచనలు వుదయించుచున్నవని జనులు తరచుగా ఫిర్యాదు చేయుట నాకు బోధపడని విషయము. ధ్యానసమయములోను లేదా యితరసమయములందు వచ్చు ఆలోచనలను పట్టించుకొనవలదని

అభ్యాసులందరికి నా నిర్దిష్టమైన ఆదేశము. అవి పోవుటకే బైటకు వచ్చును. పూర్తి ఆలోచనారహిత స్థితి సాధ్యము కాదు.

అవాంఛనీయమగు యోచనలనుండి తప్పుకొనవలెనననిచో వాటిని పిలువని పేరంటముగా భావించి నిరాదరణ చేయుటయే అన్నిటికంటెను మేలైన మార్గము. అప్పుడవి నీరుపోయని మొక్కలవలె వాడిపోవును. చివరికా పవిత్రోద్దేశ్యమే ప్రధానముగా నిలిచియుండును. దీనిని సాధించుటకు ఏకైక మార్గము సామర్ధ్యముగల గురువు యొక్క మార్గదర్శకత్వమున ధ్యానాభ్యాసమును చేయుటయే.

నీ ఆలోచనలను, భావాలను ఆహ్వానింపబడని అతిధులుగా భావించుము. అప్పటికి కూడ అవి నిన్ను యింకా బాధిస్తుంటే అవి నావని నీవి కావని మాత్రం అనుకోవాలి. ఈ పద్ధతి చాల ఫలవంతమైనది. ఆశించిన ఫలితాన్ని యివ్వడంలో అది ఎన్నటికి విఫలం కాదు.దీనివలన నీకు కలిగిన ఫలితాలను నాకు  తెలుపుతూ వుండాలి. ఆలోచనలను ఒక్క క్షణంలో నిలిపివేయడం సాధ్యమే కాని అది మనకు ప్రయోజనకరం కాదు. ఎందువలనంటే, ముక్తిని పొందడానికి, పూడ్చబడిన ఆలోచనలను వాటి “భోగము” పూర్తి అయిన పిమ్మట బయటకు నెట్టి వేయడం అవసరం.

అనేకమంది అభ్యాసీలు సాధనను ప్రారంభించినప్పటికిఆలోచనలు, వస్తున్నాయని సతతము తమ బాధను మొరపెట్టుకుంటారు. దీనికి బాధ్యులెవరు? నేనా లేక అభ్యాసీయేనా? నామట్టుకు నేను అభ్యాసి ఎక్కువ వ్యాకులం చెందుతాడేమోనని అతడి మనస్సునుండి వ్యతిరేక ప్రభావములను బయటకు లాగివేస్తూనే ఉంటానని నిశ్చయముగ చెప్పగలను. కాని నా దృష్టిని తమ వైపుకు కనీసం ఆకర్షించని వారిని గురించి నేనేమి చేయగలను?

****************

Note:

చనిపోయిన మాష్టర్ నుంచి ఏమి రాదు అని పదేపదే చెప్పడంలోని అంతరార్థం?. 1983 నుంచి 2014 దాకా అంటే 31 సంవత్సరాలు శ్రీ పార్థసారధి రాజగోపాలాచారి గారిని గురువుగా తీసుకుని ఆయనచే అప్పగించిన బాధ్యతలు, పదవి పోంది చనిపోయిన వారి నుంచి ఏమి రావు అనడం కడు హాస్యాస్పదం. చారి గారు బాధ్యతలు అప్పగించక పోతే ఆయన స్థానం ఈ సంస్థలో శూన్యం, ఇప్పుడు వచ్చిన పేరు ప్రఖ్యాతులు శూన్యం. చారి గారి శిష్యులకు ఇప్పుడు ప్రసారం చేయబడుతున్నా విధానంలో ఏవిధంగా మార్పులు చెందుతున్నాము అన్నతెలియని స్థితికి చేరుకున్నారు. ఇది ఒక రకమైన ఇంద్రజాల విద్య. అందుకే ఏవిధమైన మార్పు తెచ్చిన చెప్పిన ప్రవేశ పెట్టిన ఆలోచన చేసే విజ్ఞత కోల్పోయినారు.

ఈనెల 30వ తేదీన షాజహాన్ పూర్ లో బాబూజీ గారు కట్టిన ఆశ్రమంలో ఆయన జన్మదిన వేడుకలు జరగకుండా మూసివేస్తున్నారు, ఈ సంవత్సరం శ్రీ పార్థసారధి రాజగోపాలాచారి గారి జన్మదిన వేడుకలు చెన్నై ఆశ్రమం మూసివేయకుండ జరుపుకునే విధంగా చూసుకో వలసిన బాధ్యత చారి గారి శిష్యులుగా మీ విధి. శ్రీ పార్థసారధి రాజగోపాలాచారి గారి పుట్టిన రోజు వేడుకలు చేసుకుని మీ గురువు గారు రుణం తీర్చుకునేందుకు ప్రయత్నం చేయండి. వారి పుస్తకాలు soft copies చేసి భావితరాలకు అందించండి. వాటిలో ముఖ్యమైనవి educational series పుస్తకాలు అయిన అందుబాటులోకి తీసుకురండి.

మళ్ళీ సంవత్సరం నుంచి లాలాజీ గారి జన్మదిన వేడుకలు చేయకపోయిన ఆశ్చర్యం పడనవసరం లేదు. చచ్చిన వారికి జన్మదిన వేడుకలు ఏమిటి? మనపిచ్చి గానీ.

ఆంగ్లేయుల పరిపాలన కాలంలో మన గ్రంధాలను వాళ్ళు రచనలుగా మార్చుకుని, కళాకారుల చేతి బొటన వేలును తీసి హిందూ సంస్కృతి సంప్రదాయాలు అడగదొక్కరు. ముస్లింలు దండయాత్ర చేసి హిందూ దేవాలయాలను పడుకోట్టి వాటిపై వారి మసీదు కట్టినట్టు ఇప్పుడు బాబూజీ కట్టిన ఆశ్రమాలు, ఆధ్యాత్మిక విధానలు వారికి అణుగుణంగా మార్చి చెపుతున్నారు. ఈసందర్భంగా బాబూజీ గారు వారి రచనలో చెప్పినది మీకు గుర్తు చేస్తున్నాను

" Souls in the universe is constant, unliberated souls take rebirth until Mahapralya,".

Present days animals' number is reducing, those animals' souls as per the theory of fitness for survival they are reborning as human beings with their animal tendences. Like wise other souls are also taking rebirth in India because their previous births may be in India or their desire. One more thing we must

consider India is free place to survive without any restrictions. This is the reason and proof for increasing human population in India.

I think present soul is not a Spiritual soul, it is fulfilling its designed destiny.

- బాబూజీ మహారాజ్ కోర్టులో పనిచేసినప్పటికీ; ఆయన కోర్టులో తన ఆధ్యాత్మిక స్థానం కోసం పోరాడలేదు.


- ఆదిశంకరాచార్య విషయంలో, అతను తన వ్యవస్థ యొక్క సమర్థత గురించి ముఖాముఖి చర్చ చేసి చర్చలో ప్రత్యర్థులను ఓటమిపాలు చేసారు .

- మన బాబూజీ మహారాజ్ కోర్టులో పనిచేసినప్పటికీ, మన సహజమార్గ వ్యవస్థపై ఆయన పైన చెడు ప్రచారం చేసిన, ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై కేసులు పెట్టలేదు. ఆ ప్రజల కోసం ప్రాణాహుతి ప్రసారం చేసి వారిని మార్చారు. ఇదే నిజమైన ఆధ్యాత్మికత.

మా పూజ్య ఆధ్యాత్మిక గురువు దేవులు బాబూజీ మహరాజ్ గారు అందింది, నాచే ఆచరింప చేసిన సహజమార్గ ఆధ్యాత్మిక సాధన విధానానంలో ఏవిధమైన మార్పు లేకుండా ఈ తరం వారికి, రాబోవు తరాలు వారికి అందించడం వారి ఆజ్ఞలు మేరకు ఆయన శిష్యునిగా నా బాధ్యత.



# సహజమార్గము జన్మస్థలం


Holy Lotus Feet